37360

[illegible] Naidu,
Tirupati, 1944.

[illegible] [illegible] Naidu,
M.A., B.O.L., Vidwan
Professor of Telugu,
S.V. COLLEGE, TIRUPATI.

SH-5

S. Veeraswamy naidu, 1944
37

శ్రీ ర స్తు.

అప్పకవీయము

DONATED BY
Dr. S. VEERASWAMY NAIDU, M.A., Ph.
Retd. Professor, S. V. College
TIRUPATI

కాకునూరి అప్పకవివిరచితము

రావుసాహేబు

గిడుగు రామమూర్తిపంతులు, బి. ఏ., గారిచేతను

శ్రీమాన్ ఉత్పల వేంకటనరసింహాచార్యులుగారిచేతను

పరిష్కృతము.

(క్రొత్తకూర్పు.)

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1934

All Rights Reserved.

A

PLACED ON THE SHELF

Date...

O35, ...

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE 'VAVILLA' PRESS,
Madras.—1934.

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE.
Acc No. 37360
....
TIRUPATI.

ప్రకాశకవిజ్ఞప్తి.

అప్పకవీయమువంటి ఛందశ్శాస్త్రము వేఱొకటి గానరాదు. అప్పకవికిఁ దరువాతి మహాకవులందఱు దానినే ప్రధానముచేసికొని గ్రంథములువ్రాసిరి, వ్రాయుచున్నారు, వ్రాయఁగలరనుట నిర్వివాదాంశము. భాండాగారములు, అచ్చుకూటములు లేని యాకాలములో నెన్నియో సద్గ్రంథముల సంపాదించి చక్కఁగా విమర్శించి లక్ష్యముల సంగ్రహించి కల్పద్రుమసదృశమగు శాస్త్రమును వ్రాసిన మహాకవి కెల్లరము కృతజ్ఞులము గావలయుఁగదా! దీనికిం బూర్వము ఛందశ్శాస్త్రములు లేకపోలేదు. వానియందిన్ని విషయములు లేవని చెప్పకతప్పదు. కాఁబట్టియే యీమహాకవి యోపికచే గ్రంథములఁ బరిశీలించి యాంధ్రలోకమునకు మహోపకారమొనరించి కృతకృత్యుఁడై శాశ్వతయశఃకాయవిరాజితుఁడయ్యెను.

ఈయప్పకవీయమును బలువురు ముద్రించిరి. మేమును గొంతకాలము క్రిందట ముద్రించితిమి. తరువాత దాళపత్త్రగ్రంథములఁ బరిశీలించి యీపాఠముల ముద్రించిన మేలనితోఁచినది. విశాఖపట్టణమున శ్రీపరవస్తువారియింట నొకప్రతియు, పెండేలవారి దొకప్రతియు, మాయింటఁ గొన్నితరములనుండియున్న ప్రతియు నీముద్రణమున కాధారములు. ఈమూఁడుప్రతులలో మాతండ్రిగారు పైతృకధనముగ గౌరవించుచున్న తాటియాకులప్రతియే ప్రాచీనతమము. ఈమూఁడుప్రతులలోఁగలుగు పాఠభేదములను గ్రిందముద్రించితిమి. ఈప్రతులను జక్కఁగాఁ బరిశీలించినవారు బ్ర॥ శ్రీ, శ్రీమాన్ ఉత్పల నరసింహాచార్యులవారును, మ॥ రా॥ శ్రీ॥ రావుసాహెబు గిడుగు రామమూర్తి పంతులుగారును అని సంతోషముతోఁ దెలుపుచున్నాము. వీరు కడుం గడు శ్రద్ధమై యిందలి పాఠభేదములఁ బరిశీలించిరి. వీరి పట్టుదలచేతనే యిన్ని పాఠభేదములతో నీకూర్పు సాగినది. పూర్వముద్రణమునకు నిప్పటిముద్రణమునకుం గలభేదములు పాఠకులు గ్రహించి మా శ్రమను సఫలముచేయుదురని వారకకోరుచున్నాము.

తండయార్పేట, చెన్నపురి.
1922-వ సంవత్సరము.

ఇట్లు,
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

విషయసూచిక.

విషయసంఖ్య.		పుటసంఖ్య.
	ప్రథమాశ్వాసము.	
1	పీఠిక	1
2	బ్రహ్మాదిస్తవము	3
3	కవిస్తుతి	4
4	గురుస్తుతి	4
5	స్వప్నప్రకారము	5
6	భగవద్వాక్యము	6
7	గ్రంథప్రభావము	,,
8	కర్తృవంశావతారము	8
9	కవివిచారము	11
10	షష్ఠ్యంతములు	12
11	భాషాపరిచ్ఛేదమూలసూత్రంబులు	13
12	పూర్వగ్రంథనామసంగ్రహము	14
13	ప్రబంధమహిమ	,,
14	కావ్యభేదంబులు	16
15	శబ్దార్థలక్షణాలంకారసీసమాలిక	17
16	శబ్దార్థదోషసీసమాలిక	19
17	వాక్యలక్షణము	20
18	రసవివేకము	,,
19	పంచవిధభావసీసమాలిక	,,
20	శృంగారరససీసమాలిక	21
21	అష్టరససీసమాలిక	22
22	నాయకనిర్ణయసీసమాలిక	24
23	సుకవిమాహాత్మ్యము	25
24	సత్కవిలక్షణము	,,
25	సప్తవిధకవులు	,,
26	కుకవినిరసనము	26
27	కవితాప్రశంస	,,

విషయసంఖ్య.		పుటసంఖ్య.
28	దేశభాషావిశేషంబులు	27
29	భాషాష్టకోత్పత్తివివరణము	28
30	ప్రకృతివికృతిభేదంబులు	30
31	తద్భవస్వరూపము	,,
32	ప్రాకృతవ్యాకరణసూత్రంబులు	31
33	త్రిలింగశబ్దతద్భవము	38
34	ఆంధ్రభాషాభేదచతుష్టయము	,,
35	తజ్జలక్షణము	,,
36	తత్సమలక్షణము	,,
37	దేశ్యలక్షణములు	39
38	ఆంధ్రదేశ్యభేదంబులు	,,
39	పూర్వకవిసమయసిద్ధపదంబులు	40
40	గ్రామ్యపదలక్షణము	41
41	అగ్రామ్యపదలక్షణము	,,
	ద్వితీయాశ్వాసము.	
42	వర్ణపరిచ్ఛేదమూలసూత్రంబులు	44
43	వర్ణసంజ్ఞలు	46
44	వర్ణోత్పత్తిస్థానంబులు	47
45	శుద్ధాంధ్రలిపిలేఖనక్రమము	48
46	అనుస్వారనిర్ణయము	,,
47	స్వరగుణితము	51
48	పంచాశద్వర్ణనిర్ణయము	52
49	ప్రాకృతోనాక్షరపరిగణనము	55
50	ఆంధ్రభాషావర్ణసంఖ్య	,,
51	క్రారకొమ్ములు	56
52	ఋత్వాక్షరంబులు	57
53	వక్రభేదంబులు	,,

విషయసంఖ్య.	పుటసంఖ్య.
54 వ్యంజనలోపము	58
55 ఓదాదేశహ్రస్వంబులు	60
56 వక్రభేదంబులు	62
57 కవర్గాక్షరభేదంబులు	,,
58 చవర్గాక్షరభేదంబులు	63
59 టవర్గాక్షరభేదంబులు	66
60 తవర్గాక్షరభేదంబులు	70
61 రేఫభేదంబులు	75
62 రేఫాక్షరసీసమాలిక	,,
63 హ్రస్వాక్షరములమీఁది రేఫములకు రూపములు	79
64 దీర్ఘాక్షరములమీఁది రేఫములకు రూపములు	81
65 ఱకారసీసమాలిక	83
66 కుఱుచలమీఁది ఱకారములకు రూపములు	86
67 నిడుదలమీఁది ఱకారములకు రూపములు	90
68 లకారభేదంబులు	95
69 వకారభేదంబులు	,,
70 లఘ్వలఘుభేదంబులు	,,
71 రేఫలోపము	98
72 క్రారవడులకు లకారవకారములకు గలభేదము	,,
73 నూపులోనగువాని భేదంబులు	99
74 సకారభేదంబులు	,,
75 హకారవివేకము	100
76 కావ్యాదిగ్రామ్యవర్ణంబులు	,,
77 వర్ణాధిదైవతంబులు	,,
78 వర్ణలింగంబులు	101
79 వర్ణములకు నల్పప్రాణ మహాప్రాణంబులు	,,
80 వర్ణములకు దేవమనుష్య తిర్యగ్రౌరవగతులు	,,
81 వర్ణములకుఁ బ్రత్యేకఫలములు	101
82 వర్ణంబులకు బీజచక్రము	102
83 బీజాక్షరచక్రోద్ధారణము	,,
84 వర్ణనక్షత్రాదులు	103
85 నక్షత్రాధిపతులు	104
86 నాయకాక్షరకూటంబులు	106
87 అక్షరకాంతికూటములు	,,
88 అక్షరకులకూటము	107
89 స్నిగ్ధరూక్షాక్షరంబులు	,,
90 అక్షరచక్రకూటము	,,
91 స్నిగ్ధాదిచక్రకూటము	,,
92 అరివర్ణచక్రోద్ధారణము	108
93 అక్షరదేవారిగణకూటము	,,
94 గణనిర్ణయము	109
95 యోనినిర్ణయము	,,
96 లింగనిర్ణయము	110
97 అక్షరనక్షత్రదూరము	,,
98 అక్షరరాశికూటము	,,
99 రాశినిర్ణయము	,,
100 అక్షరగ్రహకూటము	111
101 రాశ్యధిపతులు	,,
102 గ్రహమైత్రీనిర్ణయము	,,
103 కృత్యాదివర్ణద్వయయోగ లక్షణములు	112
104 గ్రహకాంతికూటము	,,
105 గ్రహవర్ణంబులు	,,
106 బీజాక్షరకూటము	113
107 బీజమైత్రీ నిర్ణయము	,,
108 అరివర్ణశోధనచక్రకూటము	,,
109 ప్రశస్తకూటంబులు	,,
110 సంయుతాక్షరవిశేషము	,,
111 శ్రీకారప్రభావము	114
112 కృతిముఖప్రశస్తంబులు	,,

విషయసంఖ్య. పుటసంఖ్య.

113 తత్తత్స్థానప్రయోగనిషిద్ధాక్షరంబులు 115
114 దోషప్రభావము 118
115 గుణావగుణబాహుళ్యవిశేషంబులు ,,
116 మాతృకార్చనావిధానము 119
117 మాతృకానిర్ణయము 120
118 న్యాసప్రకారము ,,
119 విప్రమాతృకాపూజామంత్రః 121
120 రాజమాతృకార్చనమంత్రః ,,
121 వైశ్యజాతిమాతృకారాధనమంత్రః 122
122 శూద్రమాతృకారాధనమంత్రః ,,
123 వాగ్దేవతాధ్యానముక్తం 123
124 ప్రబంధోపక్రమశుభకాలంబులు ,,
125 సారస్వతౌషధంబులు 125

తృతీయాశ్వాసము.

126 యతిభేదములు 128
127 స్వరవళులు 129
128 స్వరమైత్రివళులు ,,
129 స్వరప్రధానవళులు ,,
130 లుప్తవిసర్గస్వరవళులు ,,
131 ఋవళి 130
132 ఋత్వసంబంధవళులు 131
133 ఋత్వసామ్యవళులు 132
134 వృద్ధివళులు ,,
135 వ్యంజనాక్షరవిరతులు 133
136 ప్రాణివిరామములు ,,
137 వర్గయతులు 134
138 బిందుయతులు ,,
139 తద్భవవ్యాజవిశ్రమములు ,,
140 విశేషవళులు 135
141 అనుస్వారసంబంధయతులు ,,
142 అనునాసికాక్షరయతులు 136

విషయసంఖ్య. పుటసంఖ్య.

143 మువిభక్తియతులు 13
144 ముకారయతులు 13
145 మవర్ణవిరామములు ,,
146 ఋజుప్రత్యేకభిన్నయతులు 13
147 పెఱయతి ,,
148 ఏకతరయత్యభేదవిరతులు 13
149 అభేదవర్గయతులు 14
150 ఊష్మవిశ్రాంతులు ,,
151 సరసపదులు ,
152 సంయుక్తవిశ్రామములు 14
153 యతినియతి
154 అంత్యోష్మసంధిపదులు
155 వికల్పవిరమణములు 1
156 ఉభయవళులు 1
157 పరరూపవిరతులు
158 ప్రాదియతులు : ఉపసర్గలు 1
159 నిత్యసమాసవిశ్రాంతులు 1
160 క్యజ్ప్రత్యయాంతములు 1
161 దేశ్యనిత్యసమాసవిశ్రాంతులు 1
162 నిత్యయతులు 1
163 రాగమవిభాగనామాఖండవిశ్రమములు 1
164 పంచమీవిభక్తివిరామము 1
165 కాకుస్వరవళులు
166 ప్లుతయుగవిశ్రామములు 1
167 ప్రాసయతులు
168 అగ్రాహ్యసంబంధవళులు
169 అగ్రాహ్యవర్ణచతుష్టయవళులు
170 అగ్రాహ్యభేదవర్గయతులు
171 ప్రాసపూర్వాక్షరనిర్ణయము
172 ప్రాసాక్షరస్వరమైత్రి
173 ప్రాసభేదంబులు
174 సుకరదుష్కరప్రాసాదులు

విషయసంఖ్య.		పుటసంఖ్య.
227	సప్తదశచ్ఛందోజాతవృత్తలక్షణములు	240
228	అష్టాదశచ్ఛందోజాతవృత్తలక్షణములు	242
229	ఏకోనవింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు	243
230	వింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు	244
231	ఏకవింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు	246
232	ద్వావింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు	247
233	త్రయోవింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు	249
234	చతుర్వింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు	250
235	పంచవింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు	251
236	షడ్వింశతిచ్ఛందోజాతవృత్తలక్షణములు	,,
237	ముఖ్యగౌణవృత్తాదిలక్షణములు	252
238	స్వస్థానవిషమవృత్తవివేకము	254
239	పరస్థానార్ధసమవృత్తవివేకము	255
240	పరస్థానవిషమవృత్తవివేకము	256
241	సర్వపరస్థానవిషమవృత్తవివేకము	257
242	మాలికావృత్తవివేకము	259
243	దండకాదులు	260
244	జాత్యుపజాతినిరూపణము	262
245	కందషట్కాభిధానంబులు	,,
246	పంచవిధాక్కరంబులు	264
247	మంజరీప్రభృతులు	265
248	నవవిధరగడలు	266
249	యక్షగానలక్షణము	267
250	ఉదాహరణలక్షణము	268
251	సీసలక్షణము	274
252	గీతులు	276
253	బిరుదులు	277
254	చిత్రకవిత్వము	278
255	బంధకవిత్వము	281
256	గర్భకవిత్వము	293
257	కల్పితకల్పవల్లీప్రహరణకలిత	294
258	కందగర్భమణిగణనికరాదులు	297
	పంచమాశ్వాసము.	
259	సంధిపరిచ్ఛేదమూలసూత్రంబులు	302
260	ద్రుతప్రకృతికసంజ్ఞ	305
261	కళాప్రదేశములు	306
262	సంధివివేకము	307
263	స్వరసంధిలక్షణము	,,
264	ద్రుతప్రకృతికస్వరసంధిలక్షణము	308
265	వ్యంజనసంధి	,,
266	అకారాదిసంధులు	309
267	భూతార్థక్రియాదిసంధులు	310
268	తద్ధర్మార్థక్రియాదిసంధులు	312
269	ఔపవిభక్తికములు	318
270	అనౌపవిభక్తికములు	319
271	మువిభక్తిలోపాదులు	,,
272	కల్పితకల్పవల్లీసమాసలక్షణసీసమాలిక	327
273	కరదృతకరుహేత్యాదిపద్యవ్యాఖ్యానము	328
274	గర్భవృత్తాదులు	330

అప్పకవి ఉదాహరించిన గ్రంథములు

అందులోని పద్యములు.

	ఆ.	ప.
అథర్వణాచార్యుని విరాటపర్వము:—		
క. ఆకర్ణ్యదురాలాపము	3	142
తే. ధాంధమిత	5	155
ఆ. ధర్మతనయ	3	124
క. శ్రీకంఠు	3	141
అనంతుని ఛందము:—		
తే. అఱయనంగను 1-101	3	193
తే. ఒరులనమ్మయ్య 1-120	3	228
క. కాకుస్వరయతి 1-95	3	94
క. ధరనెక్కటి 1-118	2	237
ఆ. నాస్తియనక 1-99	3	175
ఉప. పినాకికోదండము 2-35	2	131
తే. పేర్చిపొల్లనకారంబు 1-51	5	156
గీ. మరునితండ్రి 1-119	2	238
క. యరలవలంతస్థలు 4-124	2	54
క. ళశలకుభేదము 4-125	2	55
అష్టమహిషీకల్యాణము:—		
ద్వి. ఇంతులమేల్బంతి	3	174
అహోబలమాహాత్మ్యము:—		
క. నినునాశ్రయించి	2	89
ఆదిపురాణము:—		
మ. ఒకనాఁ డిందుధరుండు *	3	118

	ఆ.	ప.
ఆముక్తమాల్యద (విష్ణుచిత్తీయము)		
శా. ఆనిష్ఠానిధి 1-84	3	147
చ. కదళిగభీర 1-83	2	167
ఉ. కందరనీలవర్ణ 5-158	3	351
మ. గురుగుంజెంచలి 4-134	3	139
మ. గృహసమ్మార్జనమో 2-91	3	36
తే. తిరుగుదు 1-41	3	35
క. తునియలు 1-35	3	150
మ. దవధూమంపు 2-84	2	61
ఉ. ఘూనిముకుందు 1-4	1	131
	2	76
చ. మలచిపయోజ 1-52	3	153
ఉ. వేలినమేడ 1-62	2	257
మ. స్ఫుటభూయోహ్రుతి 4-145	2	102
చ. హితులుభిషగ్గ్రహ 4-273	3	31
ఉత్తరహరివంశము:—		
శా. నాతోమార్కొన	3	319
కవికర్ణరసాయనము:—		
మ. అమరీవిభ్రమ	3	295
తే. దానగుణశాలి	3	318
కవిగజాంకుశము:— †		
క. ఒదుగుచు	2	166
సీ. జిలుగుచందురు	2	398

* ఇది సోముని ఉత్తరహరివంశములోనిది.

† ఇది గౌరనపుత్త్రుఁడు భైరవుఁడు వ్రాసినది; 8 తాటాకులు మాత్రమే గలదు.

	ఆ.	ప.
కవిజనాశ్రయము:—		
క. ధరజఝలను సం. 72	2	236
క. చెఱియంగా సం. 4	2	200
ఉ. మానుగవిశ్రమాక్షర సం. 66	3	184
కవిలోకసంజీవని:—		
తే. తాయెతులు నుయ్యేలయు	2	187
కళాపూర్ణోదయము:—		
మ. అకటాయేమని 4-112	3	251
చ. అదిశత 4-56	2	169
శా. ఆవాలుంగనుదోయి *	3	374
ఉ. ఏయెడ 1-92	3	362
కాకుత్‌స్థవిజయము:—		
శా. మారుండద్భుత	3	376
కావ్యచింతామణి:—		
ఆ. కృష్ణుఁడిచ్చు	3	220
కావ్యాలంకారచూడామణి:—		
ఉ. దీపులఁద్రుంచు 7-65	3	143
ఉ. ధన్యుఁడు విశ్వభూ 7-68	3	155
క. సీకరవాలము 7-66	3	160
క. భావమెయించుక 2-22	2	69
ఆ. అజ్జులాడియాగి 7-46	2	240
క. లరమణవ 7-44	2	239
కాశీఖండము:—		
తే. అప్పటికి 2-201	3	219
ఉ. కంటికినిద్ర 1-108	2	99
క. త్రిణయను 2-150	3	335
సీ. నైషధాది 1-13	2	227
కాళహస్తిమాహాత్మ్యము:—		
ఉ. తానుగుమార 1-42	3	151
మ. ప్రణతుల్‌ సేయుచు 1-109	3	334
సీ. బిజమాడుదేవర	1	70
కూర్మపురాణము:—		
తోటక. తాలిమిదూలిన	3	371
చంద్రభానుచరిత్రము:—		
సీ. ఒకయింతి 1-89	2	190
చంద్రికాపరిణయము:— †		
ఉ. అంతటరుక్మబాహు	3	183
ఉ. జంగమరోహణా	3	129
ఉ నాకెముసూడ	2	165
చమత్కారమంజరి:—		
మ. ధరలోనన్‌ ద్విజరాజ	2	182
ఉ. బంగరుదుప్పటంబు	3	92
చమత్కారరామాయణము:—		
క. ఓశశిముఖి	3	163
క. నిన్నుఁజెఱ	3	239
చారుదేష్ణచరిత్రము:—		
గీ. అచ్చరలు	3	171
క. ఈలలన	3	217
చిత్రభారతము:—		
ఉ. ఆయమరాచలంబు	2	228
చ. చదివినవారికి	2	168
క. తదనంతరంబ	2	85
తే. నకులసహదేవులార	3	67

* ఈ పద్యము కళాపూర్ణోదయమందు కనబడదు.

శృంగారశాకుంతలములో ఉన్నది. చూ. 2. 187

† ఇది ఏచంద్రికాపరిణయమో తెలియదు. మాధవరాయప్రణీతమైన చంద్రికాపరిణయములో ఈపద్యములులేవు. వీటిలో మొదటిది చంద్రభానుచరిత్రలో కలదు.

	ఆ.	ప.
జైమినీభారతము:—		
తే. తంద్రితరమున	3	28
తే. మట్టిమాత్రంబె	3	176
తే. మానిజల్పిత	3	178
***త్రిపురాంతకదేవుని యుదాహరణము:—**		
ఉ. ఆరడియాన	2	214
త్రైశంకవోపాఖ్యానము:—		
క. ఝషకేతువ్విషునకు	3	330
క. ఢుంఠీశు	5	154
దేవకీనందనశతకము:—		
మ. చతురంభోధిపరీత	3	209
దేవీవిజయము:—		
తే. వాక్త్రిణేత్రాంగ	3	320
నృసింహపురాణము:—		
క. అది యట్లకాదె 4-32	2	84
తే. అదిరిపాటున 3-69	2	82
సీ. పా. ఏదేవులీల 2-30	3	30
చ. కడిదివరంబు 2-135	2	159
సీ. క్రూరకిల్బిష 2-35	2	67
మ. ధరణీమండలి 3-141	2	208
సీ. పరమాత్మపదముల 1-54	2	201
తే. పొగడమ్రాకుల 2-69	2	202
తే. పొదవియొండొండ 3-80	2	83
ఉ. పొందవుదుఃఖముల్ 2-31	2	91
క. మీఱిన 1-95	1	216
సీ. వడిగాలిసుడిసిన 2-14	2	158
క. వేదములాదిగ	6	354
ఉ. శ్రీస్తనకుంకుమ 2-37	2	108
చ. శ్రుతిమతధర్మ 1-46	2	68
చ. సురుచిరహాస 3-97	1	86
నైషధము:—		
చ. అడిగితినొక్కనాఁడు 2-58	2	183
గీ. అధికరోషకషాయిత 2-82	3	165
సీ. ఒంటికాలనునిల్చి 1-100	2	81
క. కాదంబరిద్రావింతురు 7-120	1	96
చ. కెరలిమహాసివేము 1-50	1	87
క. కైలాటరాయ 1-110	3	279
సీ. పా. చదలేటిబంగారు 2-49	2	130
చ. చిలుకలుగూయునో 4-24	3	370
మ. పవిసంగంబున 3-34	2	113
మ. బలభిద్వహ్నిపరేత	5	66
సీ. పా. వితతనవద్వయద్వీప 1-44	3	144
పద్మపురాణము:—		
క. శ్రీకరచక్రాంకితులగు	3	321
పరమయోగివిలాసము:—		
సీ. పా. నిగమచోరకుని 2-104	3	66
పాండురంగమాహాత్మ్యము:—		
సీ. గీ. సఖులుపరిహాసకులు 3-10	2	142
పారిజాతాపహరణము:—		
ఉ. అంతటనొక్కనాఁడు 1-43	3	167
మ. అలినీలాలకనీవు 1-60	3	97
ఉ. తామరడోయలో 1-10	2	156
తే. దేహకాంతులు 1-44	2	129
క. మానవతి 1-114	2	77
ప్రభావతీప్రద్యుమ్నము:—		
క. జలనిధియను 1-57	3	367
సీ. సురటిచేకొని 2-15	2	70

* గ్రంథకర్త గుండయకవి; గ్రంథము అచ్చుపడలేదు. వ్రాతప్రతి తంజావూరు గ్రంథాలయములో ఉన్నది.

	ఆ.	ప.
భాగవతము:—		
ఉ. సర్వఫలప్రదాతయును 2-200	4	69
భారతము:—		
ఆనుశాసనికపర్వము:—		
క. అతిథినినుగోరి 1-68	3	206
ఉ. అనరనాయక 1-53	3	249
అరణ్యపర్వము:—		
ఉ. అంధకవృష్ణి 4-160	3	347
క. ఆఋషికన్యలు 3-104	3	360
చ. ఉరమునరెండు 6-357	3	210
క. ఎఱకలుంగలకులశైలము 6-345	3	194
చ. ఎఱిఁగితినిన్ను 7-367	3	200
చ. కనకగిరింబ్రదక్షిణము 4-38	3	339
చ. కలిదమయంతిఁబాప 2-79	2	188
క. కోరియనేకయుగంబుల 1-371	3	101
క. జగములనెల్లను 7-290	2	154
చ. నగినగియేనియున్ 4-397	3	157
మ. పఱచుందవ్వుగ 6-327	2	206
చ. ప్రతిబలదర్ప 1-311	3	90
సీ. కురులుధృతరాష్ట్ర 1-269	2	94
ఆదిపర్వము:—		
చ. అలసతనోదరఁగా 4-42	3	95
క. ఆపన్నగముఖ్యులఁ 2-42	3	312
ఉ. ఆయమునగర్వమున్ 5-6	3	187
క. ఎట్టివిశిష్టకులంబునఁ 5-58	3	71
ఆ. కర్మబంధములను 5-177	2	78
తే. కామసుఖసంగములకు 8-74	3	168
ఉ. కాదనకిట్టిపాటి 2-200	3	353
క. కాఱడవిఁబఱచు 4-18	2	210
క. గిఱపునెడనేయునెడ 5-168	2	93
మత్త. తీఁగయుయ్యెలనూఁగు	3	307

	ఆ.	ప.
మత్త. దండితాహితవీర 3-228	3	127
మత్త. ధీరులీధృతరాష్ట్ర 8-29	3	103
క. నావచనమునసపత్యము 5-135	3	204
చ. నుతజలపూరితంబులగు 4-94	3	89
ఉ. పాయకపాకశాసనికి 1-25	3	170
ఉ. ప్రల్లదుఁడైనయొక్క 1-126	3	99
క. ప్రస్తుతఫణిసత్త్ర 2-219	3	125
ఉ. భూనుతకీర్తి 1-157	2	252
క. వనకన్యకయఁట *	1	130
చ. వితతమఖప్రయోగవిధి 2-227	3	240
క. వీఁకఁబఱతెంచి 8-203	3	303
ఉ. క్షత్రియవంశ్యులైన 2-173	3	316
ఉద్యోగపర్వము:—		
మ. అని నిన్మెచ్చి 3-143	2	88
చ. అనిమదినిశ్చయించి 4-140	3	211
ఉ. ఆఱడిపోకయు 3-107	2	211
క. ఎఱకలువిచ్చుచు 3-301	2	80
తే. కొంచెమైననుదగఁ 2-47	2	177
క. కొడుకులుదానును 1-220	3	368
ఉ. దక్కెనురాజ్యమంచు 2-52	2	152
క. తగనీలోనూహింపుము 2-95	2	155
క. తమతండ్రిభంగినీకును 2-74	3	205
చ. తఱియగునంతకున్ 1-176	3	201
ఉ. దైన్యముదక్కిదూఁత 1-32	3	31
ఉ. ద్రోణుఁడుభీష్ముఁడున్ 1-299	3	333
క. ధనమును విద్యయు 2-35	2	87
క. పదపడిదుస్తరమగు 1-9	2	86
క. మీటుగలరథికులను 4-407	3	310
కర్ణపర్వము:—		
ఉ. పాఱినఁజూచికౌరవ 3-10	2	215
ఉ. మ్రొగ్గెడు 2-355	3	152

* ఇది పినవీరభద్రుని శృంగార శాకుంతలములోనిపద్యము. చూ. పుట. 95.

		ఆ.	ప.
మ. సమదాటోపత	2-352	2	97
తే. సారవంతమై	2-148	2	164
ద్రోణపర్వము:—			
ఉ. అంగదనాథు	1-17	3	130
క. కటకటపేరిన	2-251	2	101
చ. డిగకుఁడువాహనంబులు	5-381	2	151
మ. ధరణీచక్రముదిర్దిరం	5-377	3	181
సీ. పా. మూకలువిరియించి	2-136	3	305
క. వింధ్యాద్రిపోలె	1-135	3	356
క. సింధురముమదోద్రేక	1-88	3	350
భీష్మపర్వము:—			
క. కొడుకులుదమ్ములు	1-93	3	369
ఉ. పాండునృపాల	1-234	3	128
మౌసలపర్వము:—			
క. కాచికొనివచ్చి	1-215	2	244
క. మఱునాఁడ	1-169	2	198
విరాటపర్వము:—			
ఉ. ఆకమలాక్షిరూప	3-32	3	40
ఉ. ఎండకువానకోర్చి	1-135	3	357
క. ఎఱుకగలవారి	1-116	2	95
చ. చిఱునగవొప్ప	5-143	3	197
సీ. పా. తరుణులుఁబతులు	2-238	3	172
క. ద్యూతక్రీడకు	1-196	2	243
క. నాకొఱంతదీర్చి	2-271	3	304
క. నీవ్రాకతెయేల	2-256	2	255
సీ. పా. నెగసినకొనలతో	1-162	2	79
చ. పరిజనుదెంచె	4-78	2	203
ఉ. బాంధవశాత్రవా	1-333	3	348
క. ముదమొదవరమ్య	1-301	3	355
క. మునువెఱతు	5-124	3	159
ఉ. వచ్చినవాఁడుఫల్గునుఁ	4-234	2	91
సీ. పా. శక్రాదిసురలతో	4-210	2	100
ఉ. శ్రీయనగౌరినా	1-1	3	188
శా. సింగంబాకటి	4-95	3	375
ఉ. స్వాంతముబాహు	2-331	3 2	166 181
శల్యపర్వము:—			
క. కవదొనలునుగాండీవము	2-334	3	373
క. చావరునొవ్వరు	1-14	3	294
శాంతిపర్వము:—			
మ. అనుమానింపక	1-287	3	247
క. ఏవానిబంధుమిత్రులు	1-52	2	256
క. కౌరవులుసేయునవమతి	1-13	2	209
క. జ్ఞానముకేవలకృప	4-255	3	57
చ. పరిమెయిఁబాటి	1-505	2	204
చ. యజనముదానకర్మములు	1-224	2	164
చ. వినుమునరేంద్ర	1-35	2	114
సభాపర్వము:—			
సీ. పా. ఋత్విజుండని	2-11	3	24
క. జూదమిదియేల	2-135	1	95
క. వెఱచఱువ	2-305	2	199
స్త్రీపర్వము:—			
క. పెరుగుటస్రగ్గుట	1-24	2	205
భాస్కరశతకము:—			
ఉ. దక్షతలేనియింటికి		3	149
మధుసేనము:—			
క. పోనుద్యోగము		3	337
మనుచరిత్రము:—			
మ. అకలంకౌషధ	2-16	3	119
ఉ. ఇంతలుకన్నులుండ	2-41	3	216
క. ఇటనవ్వరూథినియుం	3-72	2	97
ఉ. ఎవ్వతెవీవు	2-39	2	244
సీ. తీర్థసంవాసులేతెంచి	1-57	3	29
క. దివిబిసరుహబాంధవ	1-76	2	141
ఉ. పాటునకింతులోర్తురె	2-70	2	103
శా. శీలంబుంగులముం	1-55	3	59

	అ.	ప.
విజయవిలాసము:—		
మ. అనినన్ మీఁదటి 2-4	2	179
ఉ. అణిమెఱుంగు 1-83	3	25
క. కొమ్మపయినీవు 3-56	2	140
ఉ. చిత్తజుఁడల్లితూఁపు 3-15	3	82
ఉ. చెట్టతనంబునన్	3	83
తే. చెఱకువిలుకాని 1-158	3	32
శా. తానైరింప 1-114	3	20
శా. దేవబ్రాహ్మణ 1-85	2	144
విజయసేనము:—		
ఉ. వల్లభుఁడేఁగు	3	254
వీథినాటకము:—		
ఉ. కందుకకేళిసల్పెడు	3	379
మ. కుసుమంబద్దినచీరకొంగు	3	139
వైజయంతీవిలాసము:—		
తే. దొంగవలెవచ్చి 4-36	2	153
శమంతకమణిచరిత్రము:—		
ఉ. కాయవచోమనఃస్థలన	3	237
శశిబిందుచరిత్రము:—		
క. నాకౌకసులైననుఁ	2	145
క. నూవుంబువ్వను	2	254
ఉ. పయ్యెదఁబాపి	2	227
శారదాదర్పణము:—		
తే. చఛజఝులకు	2	235
శృంగారషష్ఠము:—		
క. అనుటయుఁ గృష్ణద్వైపాయన	3	338
సీ. గీ. తత్తరమున నాపాశన	3	164
తే. తల్లియునుదండ్రి	3	146
తే. వలవదుభయంబు	3	180

	అ.	ప.
శేషధర్మము:—		
క. మెట్టఁడునారకమార్గం	3	214
శ్రీరంగమాహాత్మ్యము:—		
ఉ. గందపుఁగొండ	3	84
సర్వలక్షణసారసంగ్రహము:—		
తే. అచ్చుహల్లును దేశీయ	3	198
తే. మహిమ నెక్కుటివళులన	2	241
సాంబవిలాసము:—		
క. వసుధాకళత్రునకు	3	331
చ. శరధిసుతాకళత్ర	3	156
తే. హాలికినెదురేగి	3	148
సాంబోపాఖ్యానము:—		
క. చతురానననందన	3	123
చ. మురసంహారు నాటోప	3	102
సారంగధరచరిత్రము:—		
సీ. పా. ఉమ్మెత్తపువ్వునా	1	120
చ. తలవరులేఁగ లేఁగ 3-117	1	97
సుదక్షిణాపరిణయము:—		
చ. వలఁబడియున్న జక్కవ	3	173
హరివంశము:—(సోముని)		
శా. నాతో మార్కొన లేరు	3	319
హరిశ్చంద్రునికథ:—		
ద్విపద. చీఁకటివిరియించు	3	275
ద్విపద. ముందుమీఱెఱేఁగిన	3	75
హరిశ్చంద్రోపాఖ్యానము:—		
శా. ఓరీరాజకులాధమా 2-147	3	246
చ. ధనదునిపుష్పకంబునకు	2	90
సీ. పా. పల్లవారుణజటా 1-8	3	68

చా టు వు లు.

	ఆ.	ప.
అయ్యలరాజు రామభద్రుఁడు:—		
రాజమనోజా	3	41
ఆంధ్రకవితాపితామహుఁడు:—		
క. చేపట్టినద్రువు	3	230
మ. సమరక్షోణినిగృష్ణరాయల	1	68
ఎడపల్లి పర్వతన్న:—		
క. అంగజసంహారుండగు	2	377
మ. రణరంగంబునసీశితాసి	3	83
వేలూరి శేషమంత్రి:—		
చ. మునుపాకకేలరావణుఁడు	2	375
కందుకూరిరుద్రయ:—		
చ. వెలగకువెల్లయంచు	5	114
గౌరరాజు:—		
ఉ. ప్రాకటదర్పులై	3	158
తెనాలి రామలింగము:—		
క. చిన్నన్నద్విపదకెఱఁగును	3	225
క. బసవనకుఁబుట్టినప్పుడె	2	379
నందితిమ్మన:—		
క. ఇప్పటిదాతలసరిగా	3	222
శా. రాయగ్రామణికృష్ణరాయ	1	69
పలకలూరిగోపన:—		
ఆ. గోలకొండమలక	3	231
పాపులూరిమల్లన:—		
ఉ. శ్రీనిధియైనశివ్వనను	3	55
పింగళ రామరాజు:—		
ఉ. పింగళియేకచక్రపురి	2	378
పెద్దిరాజు రామరాజు:—		
క. ఇమ్మహిలోమహనీయ	3	232
క. ఇమ్మామదభీష్టంబులు	3	233
పొట్టూరిగోపన:—		
క. అన్నలుండురూపమున	3	224
ప్రౌఢకవిమల్లన:—		
క. గుడియన్ననృపతి	2	372
బడబానలభట్టు:—		
క. బడబానలభట్టారకు	2	374
మేధావిభట్టు:—		
క. సాళువపెదతిమ్మ	2	371
రంగరాజులింగయ:—		
క. రవికోటిధామమయమై	2	385
రాచపూడి వెంకటయ్య:—		
క. వ్యాయామజనిత	3	236
రావిపాటితిప్ప రాజు:—		
మ. సరిబేసైరిపుడేల	3	60
నెల్లూరితిరుమలయ్య:—		
చ. హాయమదిసీతపోత	2	376
వేములవాడభీమకవి:—		
చ. గరళపుముద్దలోహ	3	77
ఉ. చక్కదనంబుదీవి	2	373
చ. బిసరుహగర్భు	3	91
హాళికక్కెభాస్కరుఁడు:—		
క. అప్పులిడునతఁడు	3	223
మరియొక చాటువు కవి పేరు లేదు:-		
క. ఇక్కలియుగశక్తులలో	3	234

శ్రీరస్తు.

అప్పకవీయవిమర్శనము.

రావుసాహేబు గిడుగు - వేంకటరామమూర్తి పంతులుగారిచే

వ్రాయఁబడినది.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1934.

All Rights Reserved.

౧

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE 'VAVILLA' PRESS
Madras.—1934.

ఉపోద్ఘాతము.

శ్రీ వావిళ్లవారు 1910-వ సం.లో ప్రకటించిన అప్పకవీయము ప్రతి పది సంవత్సరములక్రిందట మేము * చదువుచున్నప్పుడు అక్కడక్కడ కావ్యభాషలో కానరాని 'చాలా' 'అయ్యేటి' 'వాటి' మొదలయినశబ్దములు కొన్ని మాకు కనబడినవి. అవి పరిష్కర్తల ప్రమాదము వల్ల గ్రంథములోనికి చొచ్చినవా? లేక, అప్పకవే వాడినాడా? అనే సందేహము పుట్టినది. తర్వాత, తాటాకుపుస్తకములలో ఉన్న రంగరాట్ ఛందస్సు, బాలసరస్వతీయము చదివినప్పుడు వాటిలో వివరణ మంతా వ్యావహారికభాషను కనబడగా, అప్పకవికూడా తనగ్రంథములో అట్టివచనములు అట్టిభాషలో వ్రాసినాడేమో తెలుసుకోవలెనని అభిలాష మాకు పుట్టినది. విశాఖపట్టణమందున్న శ్రీపరవస్తువారి పుస్తకాలయములో తాటాకుపుస్తకము లున్నవని విని, అక్కడికివెళ్లి, మామిత్రులయిన శ్రీపరవస్తు లక్ష్మీనరసింహస్వామి అయ్యవార్లంగారిని అడిగి, వారివద్దనున్న తాటాకులపుస్తకము ఎరవు తెచ్చుకొన్నాము. అది ఇంకా మావద్దనే ఉన్నది. అందులో చూడగా అనేకవచనములు వ్యావహారికభాషలోనే కనిపించినవి. అచ్చులోమాత్రము అవి అన్నీ కావ్యభాషలో ఉన్నవి. ఈవ్యత్యాసము మాకు వింతగాతోచినది. దీనికి కారణము తెలుసుకోవలెననే కోరిక దృఢపడి, పూర్వముద్రణముల ప్రతులు, వ్రాతపుస్తకములు పరిశీలించుటకు మొదలుపెట్టినాము.

అప్పుడు మాకు దొరకినప్రతులు పరిశీలించగా పూర్వముద్రణములందు గ్రంథచ్యుతులు, లేఖకప్రమాదజనితములైన తప్పులు, పరి

---

* వ్రాతప్రతులు సంగ్రహించుటలోను పాఠములు సంప్రతించుటలోను విషయవిచారణలోను మాతండ్రిగారు మ. రా. రా. శ్రీ, రావుసాహేబు గిడుగు వేంకటరామమూర్తిపంతులుగారు నాకు సహాయులుగా ఉన్నందున ఈపీఠిక నేనే వ్రాసినా "మేము" అని బహువచనము వాడుచున్నాను. (గి. వేం. సీ.)

ష్కర్తలు తమ ఇష్టానిష్టములబట్టి చేసినదిద్దుపాట్లు మొదలయిన లోపములు అనేకముగా కనబడినవి. ఈవిషయములన్నీ మామిత్రులయిన బ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారికి తెలియజేసి ఈగ్రంథము మరల సంప్రతించి ముద్రింపించవలసినదని వారిని కోరినాము. అందుకు వారు సమ్మతించి, తమతండ్రిగారు సంగ్రహించిన అప్పకవీయము ప్రతి మాచేతికిచ్చి గ్రంథము వ్రాతప్రతులను బట్టి సవరించవలసినదని మమ్ము కోరినారు. వారు కోరినట్లు గ్రంథము సాధ్యమైనంతవరకు జాగ్రత్తగానే సవరించిపంపినాము. ఐనా, ఇందులో తప్పులులేవని చెప్ప సాహసించలేము. మాకోరికప్రకారము వారు గ్రంథము మరల అచ్చువేయించి మాశ్రమ సార్థకమయినదానిగాచేసి, దీనికి పీఠిక వ్రాయవలసినదని మమ్మే కోరి గౌరవించి మాకుపకారులయినారని కొనియాడుతున్నాము.

పర్లాకిమిడి.
1922 సం. జూలై తే 13 ది. }

గిడుగు వేంకటసీతాపతి,
బి. ఏ., ఎల్. టి.

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
TIRUPATI.
37360

పీఠిక.

కాకునూరి అప్పకవి.

ఆంధ్రలక్షణగ్రంథములలో సవిస్తరముగాను సుప్రసిద్ధముగాను ఉన్న "అప్పకవీయము"ను రచించిన కాకునూరి అప్పకవి యొక్కచరిత్ర—విమర్శకులకు తెలిసినంతమట్టుకు—కీర్తిశేషులయిన రావుబహదూరు కందుకూరి వీరేశలింగముపంతులుగారి ఆంధ్రకవుల చరిత్రలోను, ఆంధ్రవిజ్ఞాన సర్వస్వములోను ఉన్నది. తనచరిత్రను గురించిన విషయములు కొన్ని కవి తనగ్రంథమందు చెప్పుకొని ఉండుటచేత జిజ్ఞాసువుల పరిశ్రమ తగ్గినది.

కాలము.

ఈగ్రంథములోని పీఠిక 33-వ పద్యమునుబట్టి శాలి. శ. 1578 మన్మథనామ సం॥ శ్రావణ బ॥ 8 నాడు, (అనఁగా క్రీ. శ. 1656 సం॥ ఆగస్టు తే 3 దిని) తనకు కలవచ్చినట్లు కవిచెప్పుకొనుటచేత, 17-వ శతాబ్దమధ్యమం దుండినవాడని స్పష్టముగా కనబడుచున్నది. కలగన్నమరునాడే ఈలక్షణ గ్రంథమును వ్రాయుటకు మొదలుపెట్టుట చేతను, తా నదివరకు సంస్కృతాంధ్ర గ్రంథములు రచించినట్లున్ను శ్రీగిరిలో భోగవిభూషణుని పట్టపుకవీంద్రుడుగా ఉన్నట్లున్ను పీ. 84, 85 లో చెప్పుకొనుటచేతను, అప్పకవి 17-వ శతాబ్దారంభమున పుట్టి ఉండునని ఊహించవచ్చును. అప్పకవీయము "క్రీస్తుశకము 1656-వ సంవత్సరమునం దారంభింపఁబడి 1660-వ సంవత్సర ప్రారంభమున కింతవరకుఁ జేయఁబడియుండును," అని వీరేశలింగము పంతులుగారు ఆంధ్రకవులచరిత్రలో వ్రాసినారు; గాని క్రిందిగీటుగల వాక్యములోని విషయమునకు ప్రమాణము ఎక్కడనున్నదో మాకు తెలియదు.

వంశావళి.

కర్తృవంశావతార పద్యములబట్టి (పీఠిక 70-83) అప్పకవి భరద్వాజ గోత్రుడనిన్ని పండితవంశమునందు పుట్టినవాడనిన్ని స్పష్టమగుచున్నది. ఈదిగువను కనబరచిన వంశవృక్షమునకు ఆపద్యములే ఆధారము.

- కాకునూరి తమ్మన
  - సోమయ (భార్య గంగమాంబ)
    - అమరేశ్వరుడు
    - కొండలయ్య
    - రంగప్ప (భార్య కన్నమ్మ)
      - తిరుమలభట్టు
      - గంగన్న
      - పెదసోమయ (భార్య కృష్ణమ్మ)
        - వెంగన (భార్య సేసమ)
          - అప్పకవి
          - సోమనార్యుడు
          - వేంకటపతి
          - కృష్ణభట్టు
          - లక్ష్మణుడు
          - బుచ్చి *
        - కన్నుభట్టు
        - గంగయ
        - తిమ్మమ్మ
        - రంగమ్మ
        - లింగమ్మ
        - గోనమ్మ
      - చినసోమయ.
    - లక్ష్మణుడు

ఇంటి పేరు.

"కాకునూరు' అని తన ఇంటిపేరు వచ్చుటకు కారణము పీ. 72 లో చెప్పుకొన్నాడు. అతనితాతకు తాతయైన సోమయ మధురాపురమునకుపోయి "వేదశాస్త్రపురాణాదివాదములను కాకునూరింటఁ జేసిన కారణమున కాకునూరింటివాఁడన ఘనతగాంచె" నని ఉన్నది. అయితే, దానితర్వాతిపద్యమందే అతడు "చరికొండసీమలో కాకునూరు అనే

* (ఓ) లో "లక్ష్మణాఖ్యు బాలబుచ్చి" (పీ. 83) అని ఉండుటచేత ఈ పేరున్ను చేర్చినాము. ప. లో ని 'బాలుఁగాంచె' అనేపాఠము మూలమందుంచినాము

సర్వాగ్రహారము సంపాదించినాడని చెప్పుట చేత, ఈఇంటిపేరు గ్రామ నామమా లేక పౌరుషనామమా అన్నసందేహము పుట్టుచున్నది. ఆసోమయ "కాకునూరి తిమ్మనసుతుండు" అని (పీఠిక. 73) చెప్పుట చేత, అతనితండ్రినాటికే ఈ ఇంటిపేరు ఉన్నట్లు ఊహించుటకు అవకాశ మున్నది. లేదా, కొడుకు సంపాదించిన పేరు తండ్రికి పెట్టినాడని చెప్ప వలెను.

సోమయ "అభినవచూతసద్గ్రామము" లో ఉండినట్లు పీ 73-వ పద్యముబట్టి తెలియుచున్నది. ఈగ్రామము పేరు క్రొత్తమామిడిపల్లె అయి ఉండును. "మామిళ్లపల్లెయొకటి బాపట్లతాలూకాలో నున్నది. మామిళ్లపల్లి (అగ్రహారము) యొకటి నూజువీడు తాలూకాలో నున్నది" అని లక్ష్మణరావుగారు ఆంధ్రవిజ్ఞానసర్వస్వములో వ్రాసినారు.

అప్పకవితాత పెద్దసోమయ రొంపిచెర్లలో పెద్దనూయి త్రవ్వించినా డనిన్ని గుడిపాటిలో వినుకొండమార్గమందు పెద్దతోట వేయించినా డనిన్ని పీ. 79-వ పద్యమం దున్నది. "రొంపిచెర్ల నరసారావుపేటలో నున్నది......సత్తెనపల్లితాలూకాలో గుడిపూడి యనుపల్లె యున్నది. అదియే యిది కాఁబోలు" అని లక్ష్మణరావుగారు వ్రాసినారు.

అప్పకవి తండ్రి వెంగన, పల్నాటిలో తనపాండిత్య విశేషము చేత "మాఱట బ్రహ్మ" అనే పేరుపొందినాఁడని పీ. 82 లో ఉన్నది.

పెద్దసోమయభార్య కృష్ణమ్మ; ఈమె తండ్రి వట్టెము పోతన (పీ. 80) వెంగనభార్య నేసమ (శేషమ్మ); ఈమెతండ్రి కృష్ణమ్మ సోదరుడయిన పెద్దిభట్టు అవునో కాదో స్పష్టముగా తెలియదుగాని, అయి ఉండునని ఊహించుటకు అవకాశ మున్నది. అప్పకవి కామేపల్లిలో ఉండగా స్వప్నము వచ్చినట్లును, అది అక్కడి మాతృసంబంధులు విన్నట్లును కవి చెప్పుకొనిఉన్నాడు. (పీ. 66) వట్టెమువారిది కామెపల్లి. గనుక, ఆమాతృసంబంధులు వట్టెమువారే అయి ఉండవచ్చును.

లక్ష్మణరావుగారు ఊహించినట్లు "అప్పకవి మేనమామల యింటిలోనే పెరిగి విద్యావంతుఁడయ్యెనని కూడ లోకవార్త వచ్చుచున్నది; కావున నీతనికుటుంబము మేనమామలఁ బట్టియే కామె

ఈ కామెపల్లి కొండవీటికి పడమటను శ్రీశైలమునకు ఈశాన్య మందునుగల తంగెడుసీమలో ఉండెను. "కామెపల్లి యిప్పుడు గుంటూరుజిల్లాయందలి పల్నాడుతాలూకాలో నున్నది. అప్పకవికాలమున నది తంగెడుసీమలోనిది. ఇప్పుడు తంగెడు అను గ్రామము కామెపల్లికిఁ బశ్చిమమున పల్నాడుతాలూకాలోనున్నది," అని లక్ష్మణరావుగారు వ్రాసినారు.

ఈ కామెపల్లి (VI. I) వేలేశ్వరమునకు తూర్పున ఏడు యోజనములు దూరముగాను, కేతవరమునకు (V. I) నైరృతిదిక్కున మూడు యోజనములు దూరముగాను, "సహ్యజాదక్షిణైకయోజననివేశ" (V. 172) అనుటచేత కృష్ణకు దక్షిణమున ఒక యోజనము దూరముగాను ఉన్నట్లు తెలియుచున్నది.

అప్పకవికి నివాసస్థానమయిన కామెపల్లి ఇప్పుడు లేదని శ్రీ. అక్కిరాజు ఉమాకాంతంగారు చెప్పినారు.

వంశోత్కర్ష.

అప్పకవి పండితవంశమునందు జన్మించినవాడు. అతని తాతకు తాతయైన సోమయ కాశిలో బ్రహ్మేంద్రులవద్ద శాస్త్రములు చదివి గొప్పపండితుడయి ఉండెను; మధురాపురమందు పండితులతో శాస్త్రవాదములుచేసి గెలిచినవాడు (పీ. 72, 73). అప్పకవి తాతయైన పెదసోమయ క్రతువులు చేసినవాడు (పీ 78). ఈ పెదసోమయకు అగ్రజుడైన తిరుమలభట్టు కాలామృతము అనే జ్యోతిషగ్రంథమును రచించినవాడు (IV.67). అప్పకవితండ్రి వెంగన తనపాండిత్యవిశేషముచేత, "మాఱట బ్రహ్మ" అని ప్రఖ్యాతిపొందినవాడు (పీ. 82). ఈ లక్షణగ్రంథము రచించకమునుపే, అప్పకవి శ్రీశైలములో "భోగవిభూషణునికష్టపుకవీంద్రు"డయి ఉండెను (పీ. 84) సంస్కృతాంధ్రగ్రంథములు కొన్నిరచించెను (పీ. 85). వీటిలో మనకు ఒక్కటైనా లభించకుండుట కడుశోచనీయము. "అంబికావాద" మను యక్షగానమును సయితము పేర్కొనుటచేతను, యక్షగానములగురించి ఈ గ్రంథములో నాలుగవ ఆశ్వాసమందు వ్రాసి ఉండుటచేతను యక్షగానప్రబంధము

నకు ఆకాలమందు తగినగౌరవము ఉండెనని ఊహించవచ్చును. కంకంటి పాపరాజు రచించిన "విష్ణుమాయావిలాసము" అను యక్ష గానప్రబంధము తంజావూరు గ్రంథాలయమందు ఉన్నది.

చక్రబంధములో 'కాకునూర్యపయ' అనిన్ని 'సోమయాజికవి' అనిన్ని రెండుపేళ్లు కనబడుచున్నవి. మొదటిది గ్రంథకర్తపేరు రెండ వది ఎవరిపేరో తెలియదు (చూ. పు. 238)

ఈలక్షణగ్రంథమందు అప్పకవి 43 పూర్వలక్షణ గ్రంథము లను పేర్కొని అనంతుని ఛందమునుండి 7 పద్యములను, కావ్యాలం కార చూడామణినుండి 5 పద్యములను, కవిగజాంకుశము, కవిజనా శ్రయము, లక్షణసారసంగ్రహములనుండి రెండేసి పద్యములను, కవి లోకచింతామణి, కావ్యచింతామణి, శారదాదర్పణములనుండి ఒక్కొక్కపద్యమును లక్ష్యములుగా ఇచ్చినాడు. తాను పేర్కొన్న లక్షణగ్రంథములు అన్నీ అతడు చదివినాడో లేదో తెలుసుకొనుట కష్టమే కాని, "సకలగ్రంథములను జదు, వక తెలియునె లక్షణ ప్రపంచంబెల్లన్" (1. 6) అనిన్ని "గ్రంథములన్నియు వెదకి వెదకి సారమెల్ల వివరింపంగన్" (1. 7) అనిన్ని చెప్పుకొనుటచేత, అతడు చాలాగ్రంథములు చదివి ఉండవలెను. అంతేకాక, సుమారు 100 గ్రం థములనుండి మొత్తనుమీాద 300 పద్యములకుపైగా తన లక్షణ గ్రంథములో ఉదాహరించినాఁడు. (చూ. ఉదాహృత గ్రంథముల వివరణము.) అయితే, పూర్వలాక్షణికులు తమ లక్షణగ్రంథములలో లక్ష్యములుగా ఎత్తి వ్రాసుకొన్న పద్యములే అనేకముగా ఇతడు ఉదా హరించినట్లు కనబడుచున్నది. అందుకు దృష్టాంతముగా, కవిలోక సంజీవని చూచినయెడల, ముద్దరాజు రామన్న ఎత్తి వ్రాసుకొన్న పద్య ములలో సుమారు 60 పద్యములు అప్పకవి తనలక్షణగ్రంథములో ఉదాహరించినట్లు కనబడును. అయినా, అప్పకవి సంస్కృతాంధ్ర వాఙ్మయముల పరిచయము విశేషముగా కలవాడనిన్ని, అనేకశాస్త్ర ములు పరిశీలించినవాడనిన్ని ఈలక్షణగ్రంథమునుబట్టి ఊహించు టకు అవకాశము విశేషముగా కలదు.

గ్రంథము పూర్తిగాకుండుటకు కారణమేమి?

అప్పకవి 8 ఆశ్వాసముల గ్రంథమును వ్రాయబూనినట్లు పీ. 96 వ పద్యమునుబట్టి స్పష్టము. అయితే, ఏ ప్రతిలో చూచినా 5 ఆశ్వాసములు మాత్రమే కనబడుచున్నవి.

చతుర్థాశ్వాసములో గర్భకవిత్వమును గూర్చి వ్రాస్తూ (IV. 388) "ఇది భాషాపరిచ్ఛేదములో తెలియవ్రాసినది"; (IV. 390;) "ఇది వర్ణపరిచ్ఛేదములో తెలియవ్రాసినాము"; (IV. 392:) "ఇది వళిప్రాస పరిచ్ఛేదములో తెలియవ్రాసినాము"; (IV. 393;) "ఇది యీ పద్యపరిచ్ఛేదము తుదను తెలియవ్రాయుచున్నాము"; (IV. 394;) "ఇది సంధిపరిచ్ఛేదములో తెలియవ్రాయుచున్నాము." అని మాత్రమే చెప్పి తత్సమ, దేశ్య, క్రియా పరిచ్ఛేదములతుదను తెలియజేయదలచిన పద్యముల గురించి చెప్పక పోవుటచేత, చతుర్థాశ్వాసము వ్రాసేసరికి పంచమాశ్వాసము గురించి ఆలోచనమే కాని, తక్కిన మూడు ఆశ్వాసముల గురించి ఆలోచన మున్నట్లు సూచనలేదు.

అప్పకవీయము వ్రాతప్రతులు.

i. మావద్దనున్న ప్రతులు:—

1. ప. విశాఖపట్టణమందున్న శ్రీపరవస్తువారి ఆర్యపుస్తకాలయములోనిది, సంపూర్ణము. "రాక్షస సం॥ ఫాల్గుణ శు ౧౫ గురువారంవరకు. ఉప్పులూరి నృసింహులు, ఆత్మార్థం వ్రాసుకొనెను," అని ఉన్నది.

2. ఓ. అనంతపురంజిల్లా కల్యాణదుర్గముతాలూకాలోని గంగవరమునందు కాపురముండిన ఓరుగంటి రామకవి వ్రాసుకొన్నదని మాకీపుస్తకమిచ్చిన బ్ర॥ పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రులుగారు చెప్పినారు. రామకవి 90 సం॥ ల క్రిందట కాలముచేసెనని ఆయన మనుమడు చెప్పెనట. గ్రంథము సంపూర్ణము; గాని, కడపటి పత్రము లేదు.

3. వా. కీర్తిశేషులయిన బ్రహ్మశ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులుగారు సంగ్రహించి వారు బందరులో కాగితాలమీద వ్రాసినది.

అసంపూర్ణము. ఇది బ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రుల వారికి తిరిగీ ఇచ్చివేసినాము.

4. పె. (1) మొదటి ఆశ్వాసము మాత్రమే ఉన్నది. ఎవరు ఎప్పుడు వ్రాసినదో తెలియదు.

పె. (2) మొదటి ఆశ్వాసము మాత్రమే ఉన్నది. ఎవరు ఎప్పుడు వ్రాసినదో తెలియదు.

పె. (3) నాలుగవ ఆశ్వాసములో కొంతమాత్రము ఉన్నది. ఎవరు ఎప్పుడు వ్రాసినదో తెలియదు.

పె. (4) ఇందు నాలుగవఆశ్వాసము 'సుకేశర'వృత్తమువరకు మాత్ర మున్నది. 136-వ అంకెగల తాటాకు మొదట నున్నందున దానిమీాది 135 తాటాకులలో తక్కిన మూడు ఆశ్వాసము లున్ను ఉండెనుగావలెను. 133-వ తాటాకుమీాద నాలుగవ ఆశ్వాసములోని శేషించిన గ్రంథము "రెండోపుస్తకములో వ్రాసివున్నది" అని లేఖకుడు, సుంకరణము తిరుపతి వ్రాసి నాడు. తారీఖు లేదు.

ఈ నాలుగున్ను బ్ర. పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రులుగారే ఇచ్చి నారు; మావద్దనున్నవి.

i. మేము చూచిన తక్కిన ప్రతులు:—

1. ఆంధ్రసాహిత్యపరిషత్పుస్తకాలయములోనివి మూడు. 523, 2307, 2866 నెంబర్లుగల పుస్తకములు. ఇవి అన్నీ అసమగ్ర ముగానే ఉన్నవి. కడపటిదానిలో పదితాటాకులుమాత్రమే, కలవు. అన్నిపుస్తకములలోని తాటాకులున్ను చూచినాము. మావద్దనున్నపుస్తకములలో ఉన్నట్టే వచనములు వ్యావహారిక భాషలో ఉన్నవి 515, 1609 నెంబర్లుగలవి అప్పకవీయ పుస్త కములని పట్టీలో వ్రాసిఉన్నదిగాని, కాదు. ఒకటి కవిజనాశ్ర యము; రెండవది అనంతుని ఛందస్సు.

2. గవర్నమెంటువారి లిఖితపుస్తకభాండాగారములోనివి:—

1. నెం. 13-2-7 అసమగ్రము. దానిలో పుటలు 164, 167, 178 చూచి తైపారు వేసినాము.

2. నెం. 14-3-31 అసమగ్రము. 65, 72. 77 పుటలలోని గ్రంథము తైపారు వేసినాము.

3. నెం. 13-3-2 అసమగ్రము. 126, 129, 130, 131 పుటల లోని గ్రంథము చూచినాము.

౩. అడయారులోని థియొసాఫికల్ సొసయిటీ వారి పుస్తకాలయములోనివి.

1. నెం. XXXII G. 33-2౩-వ పుటలోని గ్రంథము చూచినాము.

2. డిటో D. 4. అక్కడక్కడ చూచినాము.

4. పిఠాపురము పరిశోధకమండలి వారిపుస్తకాలయములో కొన్ని ప్రతులున్నవనిన్ని, అందు వ్యావహారిక భాషలోనే అనేకవచనము లున్నవనిన్ని మ. వంగూరి సుబ్బారావుగారు చెప్పినారు. అక్కడి ప్రతులలో, అల్లమరాజు సుబ్బనార్యుడు ప్రమాదీచ సం. ఫాల్గున బ ౧౦. వ్రాసినది మేము చూచినాము. ద్వితీయాశ్వాసము మాత్రమున్నది. దానిలోని వచనములు మావద్దనున్న పుస్తకములలోనున్నట్లే ఉన్నవి.

5. బ్ర. మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారు కొన్ని వ్రాతప్రతులు చూచినారట. వాటిలో వ్యావహారికభాషలో రచించిన వచనము లున్నవట.

వ్యావహారిక భాషాప్రయోజనము.

అప్పకవి ఈగ్రంథమందు రెండువిధములయిన తెనుగుభాష బుద్ధిపూర్వకముగానే వాడినట్టు స్పష్టముగా కనబడుతున్నది. ఒకటి కావ్యభాష, రెండవది వ్యావహారికభాష, అని ఆరెంటికి గలభేదము తెలియజేయటకు పేళ్లుపెట్టవచ్చును. కావ్యభాష అనేది నన్నయమొదలుకొని కవులందరున్ను కావ్యములలో గద్యపద్యములు రచించినప్పుడు వాడినది. వ్యావహారికభాష అనేది శిష్టజనులు వ్యవహారమందు సంభాషణలోనున్ను వ్రాతలలోనున్ను వాడుకొనేభాష. అప్పకవి రచించినపద్యములన్నీ ఇంచుమించుగ్గా కావ్యభాషలోనే

ఉన్నవి. *వచనములు, కొన్ని కావ్యభాషలోనున్ను కొన్ని వ్యావహారిక భాషలోనున్ను, రచితములయి ఉన్నవి.)

చంపువులలోని వచనములవంటివి పద్యములవలెనే తప్పకుండా కావ్యభాషలో ఉన్నవి. ఉదా. ఆశ్వాసాంతగద్యలు, కావ్యములలోని గద్యలకు లక్ష్యములు (చూ. iv 24, 25). ఇవిగాక, "అనియివ్విధంబున" (I. 16.) "మదీయ స్వప్నవిధంబంతయుఁ దేటపడనెఱుంగించిన" (I. 66) మొదలయిన వచనములు కావ్యభాషలో రచించినవి, మొత్తము మీఁదను గ్రంథమంతటిలోనున్నూ, నూరుపంక్తులయినా ఉండవు. తక్కినవచనములన్నీ వ్యావహారికభాషలో రచించినవే. అవి డెబ్బది కంటె అధికముగా ఉన్నవి; 550 పంక్తులకన్న ఎక్కువే. మొదటిఆశ్వాసమందు తద్భవస్వరూపమును వివరించిన పట్టున (చూ-పుటలు 30-37), ద్వితీయాశ్వాసమందు అక్షరరూపములు వివరించినచోట్ల (చూ-పు-48-55), చతుర్థాశ్వాసమందు ప్రస్తారవివరణములలోను (చూ-పు-148-216) ఇట్టివచనములు మెండుగానున్నవి. మూఁడవ ఆశ్వాసమందున్ను అవతారికలలో "అన్నఅనేటందుకు" "అయ్యఅనేటందుకు" (చూ-పు. 1259) అని వ్యావహారికభాష కనబడుతున్నది. తెలివిడి, వివరణము, టీక, అవతారిక, వాక్యము అని ఇట్టివచనములకు పేళ్లు. ఇప్పుడు క్రొత్తగా ముద్రించిన ఈగ్రంథమందు ఈవచనములు వ్యావహారిక భాషలో రచితమయినట్లు కనబడుతున్నవి; గాని, ఇంతకుపూర్వము, 1859 సంవత్సరము మొదలుకొని నేటివరకున్ను, ముద్రించిన పుస్తకములలో, ఎక్కడనో తప్పిదారి పరిష్కర్తలు దిద్దమఱచినశబ్దములు విడిచితే పద్యములవలెనే ఇవిన్నీ కావ్యభాషలో రచించినవైనట్లే తోచును. † ఇప్పటి

---

* 1 నన్నయాది ప్రాచీనకవుల గ్రంథములలో కానరాక ఉత్తరాంధ్రకవుల భాషలో కనబడుతూ ఉన్నశబ్దములు కొన్ని అప్పకవి వాడి ఉన్నాడు. ఉదా. దాఁచినావు (ii. 30) రాశినుంచి (ii. 318) వలమాటి (ii· 265) ఎక్కుక, వంచుక, పందొమ్మిదోఛందము (పు. 287), వీటికి (iv. 76), వీటిలో (iv. 266)

† చూ-1859-వ సం. ముద్రణలో (పుట31-32-3౪-35) ఇందుకు (5౪) పడి పోనవయచ్చు (60) అందుకు (77) కాదంటేను. (81) వచ్చితేని (82) పోవద్దురా, (90) రెండోపారి, బజాఱివాండ్లు, (205-206-207-208) చాలా ఎనిమిదిసార్లు 213 వద్దినుంచి 21౪, అయ్యేటట్టుగాను, వాటిలోపల,—ఇవితర్వాతి ముద్రణములో కూడా నిలిచిఉన్నవి.

ముద్రణములో తిరిగి మార్పుజరుగుటకు కారణమేమి? అందుకు మేమే ఉత్తరవాదులము; గనుక, కారణము విశదపఱచుచున్నాము.

1859-వ సం. నవంబరు నెల తే-25-దిని సూర్యాలోకమనే ముద్రాక్షరశాలయందు మొట్టమొదట అప్పకవీయము అచ్చుపడ్డది. అచ్చు వేయుటకు గాను గ్రంథమును పరిష్కరించినవారు శ్రీ రేకము రామానుజసూరిగారు. "వారు గవర్నమెంటు నార్మల్ కాలేజిలోఁ దెనుఁగు పండితులు." ముద్రాక్షర శాలాధికారులయిన ఎగ్గులూరు వేణుగోపాల నాయుఁడుగారు తెప్పించియిచ్చినలిఖితపుస్తకములు వారికిఆధారమయిన వట. అవి ఇపుడు ఎక్కడనున్నవో తెలియదు. అచ్చుపడ్డ ప్రతిగ్రంథమునకున్న వ్రాతప్రతిమూలము. అప్పకవీయముఅచ్చుపడకపూర్వము ఆగ్రంథము వ్రాతప్రతులలోనేకదా లోకములో విదితమై ఉండేది. ఆవ్రాతప్రతులకు మొదటిమాతృక అప్పకవి స్వయముగా వ్రాసినదే అయి ఉండవలయును. అయితే, అదియిప్పుడు ఎక్కడయినా ఉన్నదో లేదో ఎరుగము. గాని అచ్చుపడకపూర్వము కాగితాలమీదను తాటాకులమీదను వ్రాసినపుస్తకములు అనేకములు ఇప్పటికిన్నీ దేశములో ఉన్నవి. మేము 14 వ్రాతప్రతులు చూచిఉన్నాము అన్నిటిలోనున్న గ్రంథము ఇంచుమించుగా ఒక్కలాగునే ఉన్నది లేఖకప్రమాదము లుండుగాకేమి. ఇట్టిప్రమాదములచేత కలిగినమార్పులు ఎన్ని ఉన్నా, పూర్వపుముద్రణలోనున్నట్లు వ్రాతప్రతులలోకూడ గ్రంథముకనబడితేనేతప్ప, మేముచూచిన పుస్తకములలోని గ్రంథమే రామానుజసూరిగారు చూచిన పుస్తకములలోకూడా ఉండుట అసంభావ్యము కాదు. వారు అచ్చొత్తించుటకుగాను పరిష్కరించినప్పుడు గ్రంథము దిద్ది ఉందురు. వ్యావహారికభాష గ్రంథరచనకు ఉచితమయినదికాదని పరవస్తుచిన్నయ్యసూరిగారు మొదలయినవారు ఆకాలమందు ఉపదేశించుటచేత కాబోలును, రామానుజసూరిగారు ఈగ్రంథమందు అప్పకవి వ్యావహారికభాషలో రచించిన వచనములలో*తమకుతప్పులుగాతోచిన శబ్దములు తొలగించి, తమకు ఒప్పులుగాతోచినవి చేర్చి, భాషమార్చి

* ఈ వచనములలో వ్యావహారిక భాషాశబ్దములు మార్చినట్లే కొన్ని పద్యములలో యతులు మొదలగునవికూడా తమకు తప్పుగాతోచినవి దిద్ది మార్చివేసినారు. (చూ. పుట 117 శుద్ధపత్త్రిక)

వేసినారు. వారిదృష్టికి వారు చేసినమార్పు నిర్దుష్టమయినదే కావచ్చును; గాని, అప్పకవి వ్రాసిన గ్రంథమును అట్లేఉండనీయక తమయిష్టానుసారము బుద్ధిపూర్వకముగా మార్చి, అప్పకవే అట్లు మార్చినాడని పాఠకులకు తోచేటట్టు చేయడము ఎంతమాత్రమున్ను పరిష్కర్తలకు ఉచితముకాదు. అప్పకవివంటి లాక్షణికుడు ఇట్టి లక్షణగ్రంథములో ఇట్టి వచనములు కావ్యభాషలోనే రచించి ఉండునుగాని, వ్యావహారిక భాషలో రచించి ఉండడు—అని, కావ్యభాషను రచించిన శిశుబోధలు బాలబోధలు చదువుకొన్న ఇప్పటి తెలుగువారు ఊహింతురేమో కాని, అట్టి ఊహ నిరాధార మయినది. అప్పకవి కావ్యభాషలోనే ఈ వచనములు రచించిఉంటే, లేఖకులు ఉద్దేశపూర్వకముగా వ్యావహారిక భాషలోనికి మార్చి, వాటిని వ్రాసినారనుటకు ఆధార మేమయినా ఉన్నదా? అప్పకవి కావ్యభాషలో రచించిన వచనములు కొన్ని ఉన్నవే; అవి లేఖకులు మార్చకుండా ఉన్నది ఉన్నట్టే వ్రాసినారే. ఇప్పుడు కనపడుతూ ఉన్న వ్రాతప్రతులన్నీ ఒక్క కాలములో, ఒక్క స్థలములో, ఒక్క లేఖకుడు వ్రాసినవి కావు. కొన్ని ప్రతులు పండితులు స్వయముగా వ్రాసుకొన్నవి. మాటకు, మావద్దనున్న అయిదు ప్రతులలో ఓ. అనేది అనంతపురముజిల్లా కల్యాణదుర్గము తాలూకాలోని గంగవరమునందు 99-సం. క్రిందట కాలము చేసిన ఓరుగంటి రామకవి వ్రాసుకొన్నదట. అతడు నాలుగు ప్రబంధములు రచించినవాడట! శకటరేఫలు అరసున్నలు ఉంచి, తప్పులు జాగ్రత్తగా సవరించి, వ్రాసిన ప్రతులున్నవే. అట్టి వాటిలో ఈవచనములు వ్యావహారిక భాషలో ఉన్నప్పుడు, మూల గ్రంథములోనే అట్లున్నవని నిశ్చయముగా చెప్పడము తప్పుకాదే ఇందే కాదు, అప్పకవికి పూర్వమందున్ను పరమందున్ను తమ వ్యావహారిక భాషయొక్క ప్రయోజనమును పండితులు అందరున్ను అంగీకరించి, అనేకవిధములయిన గ్రంథములను ఆభాషలో ప్రచురముగా రచించినారు; గాని, గ్రామ్యమని గర్హించి, తమభాషను త్యజించలేదు. ఇందుకు నిదర్శనముగా వందలకొలది గ్రంథములు వ్యావహారిక భాషలో వ్రాసినవి ఉన్నవి సంస్కృతభాషలోనున్న వైద్యము, జ్యోతిషము, గణితము మొదలయిన విద్యలకు, కళలకు తెనుగుపండితులు వ్యావహారిక భాషలోనే టీకలు, వివరణములు వ్రాసినారు. అమరమునకు తెనుగుటీకలు,

సంస్కృత కావ్యములకు తెనుగుటీకలు, వసుచరిత్ర రాఘవపాండవీయము హారిశ్చంద్రనలోపాఖ్యానము మొదలయిన తెనుగు ప్రబంధములకు తేటతెలుగుటీకలు వ్యావహారిక భాషలోనే ఉన్నవి. అవి వ్రాసినవారు గొప్పతెలుగుపండితులు; అప్పకవికి పూర్వులు; ఇంతెందుకు? అప్పకవి తనగ్రంథమున కాధారముగా "సకల కవితాస్వతంత్ర భట్టారక యెలకూచి బాలసరస్వతీ మహామహోపాధ్యాయ ప్రణీతంబయిన యాంధ్ర శబ్దచింతామణి టీకాగ్రంథ" మని పేర్కొని, "బాలసరస్వతులంబోలు ప్రాజ్ఞులుగలరే!" అని కొనియాడినాడు. అట్టిపండితుడు బాలసరస్వతీ యమనే లక్షణగ్రంథమందు * వివరణమంతా వ్యావహారికభాషలోనే రచించినాడు. పుస్తకభాండాగారములలో చాలా ప్రతులున్నవి. అప్పకవికి పిమ్మటను పుట్టిన లక్షణగ్రంథములలోకూడా వివరణము, తెలివిడి, టీక, అవతారిక అనే పేరుగల వాక్యములన్నీ వ్యావహారికభాషలోనే ఉన్నవి; రంగరాట్ఛందస్సు, లక్షణశిరోమణి, తిమ్మకవి సర్వలక్షణసార సంగ్రహము, కవిజనాంజనము మొదలయినవాటి వ్రాతప్రతులన్నిటిలోను, మేము చూచినంతమట్టుకు ఇట్లే ఉన్నవి.

వ్యావహారికభాష కథలలోను, ధర్మశాస్త్రములలోను, శైవ వైష్ణవ మతవిషయములను గురించి వ్రాసినగ్రంథములలోను, వేదాంత గ్రంథములలోను అవశ్యముగా వాడినట్లు కావలసినన్ని నిదర్శనము లున్నవి. రాతిపలకలమీద చెక్కించిన శాసనములలో వ్యావహారిక భాష దేవాలయములలో నేటికిని కనబడతూ ఉండనే ఉన్నది. పైన చెప్పినట్లే వ్యావహారికభాషయొక్క ప్రయోజనము అనేకవిధములయిన రచనలలో అప్పకవికాలమందే కాక, అతనికి పూర్వమున్నూ పిమ్మటనున్నూ పండితులు అంగీకరించినట్టు నిదర్శనముగా వేలకొలది గ్రంథములు పుస్తకభాండాగారములలో కనబడతూఉన్నందున, అప్పకవి

---

* ఈ గ్రంథము ఇప్పటికిన్నీ సరిగా అచ్చుపడలేదు. "సటీకాంధ్రశబ్దచింతామణి" అని పేరుపెట్టి కొంతగ్రంథము బాలసరస్వతీయములోనిది దొంగలించి బాలసరస్వతి ప్రయోగించిన వ్యావహారిక భాషాశబ్దములు తొలగించి, కావ్యభాషాశబ్దములు దూర్చి, కొందరు పండితులు తామురచించిన గ్రంథముగా ప్రకటించుకొన్నారు. ఇట్లే వసుచరిత్ర మనుచరిత్ర రాఘవపాండవీయాదికావ్యములకు పూర్వులువ్రాసిన టీకలు మారు రూపుపొంది అచ్చులో నేడు కనపడుతున్నవి.

కూడా అట్టిభాషవ్రాయడము సార్వత్రికమయిన సత్సంప్రదాయమ నిన్ని సదాచారమనిన్ని మే మూహించుటకు తగినంత కారణమున్నది.

వ్రాతప్రతులలో వ్యావహారికభాష కొన్నిరచనలలో కనబడుతున్నదని అంగీకరించినా, అప్పకవే అట్లావ్రాసినాడని ఎందుకు ఊహించవలెను? అతనిశిష్యులు అతడు నోటను చెప్పిన టీకలు మొదలయినవి వ్యావహారికభాషలో వ్రాసిఉందురని అనుకోకూడదా?—అని కొందరు వాదించినారు. వారివాదముచొప్పున శిష్యులు వ్రాసినవయినా, గురువుగారు అంగీకరించినవే కావలెనుగదా. ఎట్లయినా, అవిగ్రంథములోనివే అనకతప్పదు. ఐతే, అప్పకవే వ్రాసినాడని ఊహించుటకు గ్రంథములోనే తగినంత ఆధారమున్నది. చూడండి వ్యావహారికభాషలో రచితమయిన వచనములు ఒక్కొక్కటిచదివి పూర్వోత్తర సందర్భములు పరికించిచూస్తే, గ్రంథకర్త తప్ప మరిఒకరు ఆవచనములువ్రాసి ఉండరని తెలియక పోదు ఉదా. (1) 30-వ పుటలో "ప్రయోగసమాలం వ్యాకరణం" అనేసూత్రమునకు వ్రాసినతెలివిడిలో, "వాటికన్నిటికిన్నీ తెలిసేటట్లు అందులోపల నొకచంద్రశబ్దమునకు చెప్పుచున్నాము" అని ఉన్నది. ఇట్లుగ్రంథకర్తకాక ఇతరులు వ్రాతురా? (2) దీనితర్వాత వ్రాసిన సూత్రము టీకలోనను, "అదియెట్లంటేను" అనిచెప్పి, ప్రాకృత సూత్రమును ఉదాహరించినవాడు లాక్షణికుడు కాకమరిఎవడు? (3) 32-వ పుటలో టీకలోనను, "ఇందుకు ప్రయోగము నరసింహపురాణమునందు" అని చెప్పినవాడు ఒకడున్ను, పద్యముదాహరించినవాడు ఇంకొకడున్ను అనవచ్చునా? (4) నాలుగోఆశ్వాసము 118-వ పద్యములో, "మగణమునకెల్ల వ్రాసితి మిగిలినట్టి గణములకు నిట్లు వ్రాసిన గ్రంథమధిక విస్తరంబగునని వ్రాయవెఱచినాఁడఁ దెలిసి కొనుచుండుఁ గవులు యాదులకునిట్లు." అని చెప్పినవాడు లాక్షణికుడే కనుక మగణమునకు వ్రాసిన వచనములు ఎనిమిదిన్నీ అతడే వ్రాసినవనుటకు ఇది నిశ్చయమయిన నిదర్శనము. ఇంతకంటే అమోఘమయినది మరిఒకటిచూస్తే, ఇంకమాట ఎవరికిన్నీ శంకించుటకు మరి అవకాశముండదు. (5) నాలుగోఆశ్వాసము 133-వ పద్యము "తే. ప్రత్యయములాఱు నీచెప్పుపద్యములను, తెలిసికొననెంతవానికి నలవికాదు, వరుసనన్నింటికిం డీక వ్రాయనలసెఁ, దెనుఁగుమాటలఁ గడుతేటతెల్లఁ

గాఁగ." అని చెప్పినవాఁడున్ను, చెప్పినట్టుగా నేటీకలు వ్రాసిన వాఁడున్ను ఒక్కఁడు కాఁడని వాదించేవారికి ప్రత్యుత్తరమేమి చెప్పవలయునో మాకు తెలియదు. ఈవచనములు అన్నీ గ్రంథమునకు అంగములు. అవి లేకుంటే గ్రంథము అసంపూర్ణమవుతుంది. ప్రతిపక్షులు చేసే ఆక్షేపము మరియొక్కటిఉన్నది దానికికూడా మేము సమాధానము చెప్పవలసిఉన్నది. వ్రాతపుస్తకములలోనున్న వ్యావహారికభాష పరిష్కర్తలు ఎందుకుమార్చివేసినారు? అంటే పైని ఒకచోట మేము సూచించినదే వివరించి చెప్పుతున్నాము. పరవస్తు చిన్నయసూరిగారు, శ్రీ రేకము రామానుజసూరిగారు, కరాలపాటి రంగయ్యగారు, నిశ్చింతతేపప్పెరుమాళ్లయ్యగారు మొదలయిన దక్షిణదేశపు తెలుగుపండితులు కొందరు వ్యావహారికభాష ఎట్టిగ్రంథములలో నైనా వాడనేకూడదని నియమము చేసుకొన్నట్టు వారు వ్రాసిన వ్రాతలను పట్టిన్నీ వారు పరిష్కరించిన గ్రంథములను పట్టిన్నీ ఊహించవచ్చును. వారి మతమునకు విరుద్ధముగా, తెనుగుదేశపు పండితులు, అప్పటివారు, రావిపాటి గురుమూర్తిశాస్త్రిగారు, పుదూరి సీతారామశాస్త్రిగారు, పుసులూరి వైద్యనాథ సిద్ధాంతిగారు, జూలూరి అప్పయ్యపండితులుగారు, వైయాకరణము రామానుజాచార్యులుగారు, పురాణం హయగ్రీవశాస్త్రులుగారు, వేదం వెంకటాచలశాస్త్రిగారు, వఠెం వాసుదేవ పరబ్రహ్మశాస్త్రులుగారు, స్వామినీని ముత్తునరసింహనాయుఁడుగారు, వెంకటగిరి మహారాజులయిన శ్రీ వెలుగోటి సర్వజ్ఞకుమారయాచేంద్రుల వారున్ను, ఇంకా అనేకపండితులున్ను ప్రాచీనసంప్రదాయము చొప్పున కావ్యములు కావ్యభాషలలోను, వచనగ్రంథములు వ్యావహారికభాషలోను వ్రాసేవారని వారి వ్రాతలలో కనబడుతూ ఉండడమే కాక, కడపట పేర్కొన్న ముగ్గురుపండితులున్ను వ్యావహారికభాషయొక్క ప్రయోజనముకంఠోక్తంగా విధించి చెప్పినారు.* అయితే సూరిగారివంటి పండితులు ఉపాధ్యాయులుగాను, అచ్చుకూటములో పరిష్కర్తలుగాను, కొంత అధికారమువహించి ఉండుటచేత వారిమతము వ్యాపించినది.

* చూ. పరబ్రహ్మశాస్త్రులుగారు 1851-వ సం. లో రచించిన హిందూధర్మశాస్త్రము, నాయఁడుగారు 1863-సం. లో రచించిన హితసూచని, మహారాజులు 1886-సం. లో రచించిన మనస్సాక్ష్యము.

వారు పరిష్కరించిన గ్రంథములు చదివేవారికి భాషాపాండిత్యము లేక పరిష్కర్తల భ్రమప్రమాదములవల్ల కలిగే దోషములు కనబడవు. భారతాది ప్రాచీనగ్రంథములన్నీ ఇట్టి పరిష్కరణమువల్ల పాడయి ఉన్నవి. నానావిధముల ప్రయోజనముగల వ్యావహారికభాష అచ్చులో కనబడక రూపు మాసిపోయినది. పూర్వముద్రణములో ప్రచురముగా ఉన్న వ్యావహారిక భాష నేటిముద్రణలో కానరాదు. రావిపాటి గురుమూర్తి శాస్త్రిగారు 1834 సం. లో వ్యావహారిక భాషలో రచించి అచ్చు వేయించిన పంచతంత్రి 1870 సం. వరకున్నూ చాలా మాట్లు ముద్రితమయి బడులలో పిల్లలు చదువుకొనుటకు ఉపయుక్తముగా ఉండేది. ఆపుస్తకము ఏపండితుడో గారడిమాయవన్నినట్టు కావ్యభాషలోనికి మార్చి అచ్చువేయించినాడు 40 సం. లు వాడుకలో ఉన్న గ్రంథము మారురూపు పొందినదని ఇప్పటివారికి తెలియదు. ఇట్లు పరిష్కర్తలవల్ల పాడుపడి ఎన్నో గ్రంథములు ఉన్నవి. సామాన్యమైన వాటిమాటకేమి? చిన్నయ్యసూరిగారు రచించిన నీతిచంద్రిక సూరిగారు అచ్చువేయించినట్లు ఇప్పుడులేదు ఎన్నోమార్పులు కలిగినవి. ఎవరుచేసినారో తెలియదు గ్రంథములు పరిష్కరించి అచ్చువేయించేవారికి గ్రంథములోని విషయముగానీ భాషగానీమార్చి సవరించుటకు అధికారములేదు. గ్రంథములో దోషములుంటేఉండుగాక. అవి నిరూపించుటే విమర్శకులకు విహితధర్మము. విమర్శకునికి దోషముగా కనపడ్డది దోషము కాకపోవచ్చును. ఉద్దేశపూర్వకముగా స్వమతానుసారముగా ఇతరుల గ్రంథము మార్చుట కూటకరణము వంటిది. అది మహాపాతకమని వివేకులు అట్టి పని చేయరు.

ఆప్పకవీయమువంటి గ్రంథములో తెలివిడి మొదలయిన వచనములు గ్రంథకర్త వ్యావహారిక భాషలో వ్రాసినా, అచ్చులో కావ్యభాషనుండుట మేలు కాదా? అలాగున్నందువల్ల గ్రంథమునకు గౌరవము అధికము కాదా? అని అంటారు కొందరు. వ్యావహారికభాషలో పూర్వులదృష్టికి లాఘవ మెంతమాత్రమున్నూ లేదు. దానియందు అగౌరవము రామానుజసూరివంటివారు ఆపాదించి దేశమునకు అపరిమిత మయిన నష్టము కలుగజేసినవా రయినారు.

అపరిమిత ప్రయోజనమయిన వ్యావహారికభాష పండిత పామర సామాన్యమై వాస్తవమయిన దేశభాషగా ప్రపంచమంతటా గౌరవము కలిగియున్నది. పరిమిత ప్రయోజనమయిన కావ్యభాష పండితులు రచించే గ్రంథములలో ఉచితముగా నుండును. సంస్కృతభాషా పాండిత్యము లేనివారికి అది సుబోధము కాదు; సుకరమున్ను కాదు. అల్పజ్ఞానముగల పండితంమన్యులు వచ్చీ రాని ప్రాచీనకావ్యభాషలో నిర్దుష్టముగా కావ్యభాష వ్రాయగలవారు మిక్కిలి అరుదు. వ్రాయలూని చేతకాక, కృతకభాషసృజించి, ఆంధ్రభాషకున్ను వాఙ్మయమునకున్ను హాని కలుగచేస్తూ ఉన్నారు. ఇట్టి కావ్యభాష దేశభాషగా నెలకొల్పవలెనన్న ఉద్దేశముతో గాబోలు వ్యావహారికభాష రూపు మాపి నిర్మూలము చేయుటకు సమకట్టినారు. అట్టిపని వెఱ్ఱిపని; అసాధ్యము. నిరంతరకృషిచే పండితులు మాత్రమే దానిని సాధింపగలరు. వ్యావహారికభాషైతే అందరికీ సాధ్యము. ఈవిషయములో పూర్వుల సంప్రదాయమే మేలయినది. ఆ సదాచారము ఉద్ధరించుటకు ప్రయత్నించుట పెద్దలకు విహితధర్మమని మనవి చేయుచున్నాము. అది అట్లుండనీయండి.

పూర్వముద్రణములు.

పరిష్కర్తలు తమ ఇష్టానిష్టముల బట్టి గ్రంథము సవరించి లేని పాఠములు కొన్ని కల్పించుటచేతను, సరియైనపాఠము నిర్ణయించుటలో పరిశీలన చక్కగా చేయకపోవుటచేతను, వింతైన క్రొత్త తప్పులు కొన్ని పూర్వముద్రణములో కనబడుతున్నవి. మొట్టమొదట ఈగ్రంథము 1859 సం॥ లో ముద్రించినప్పుడు, పరిష్కర్తలయిన శ్రీ రేకము రామానుజసూరిగారు సరియైన వ్రాతప్రతులు దొరకకపోవుటచేతను, కొంతమట్టుకు పరిశీలన లోపముచేతను, చాలాతప్పులతో గ్రంథము అచ్చు వేయించినారు.* తర్వాతి ముద్రణములవారు పూర్వముద్రణములను మాత్రమే ఎదుటనుంచుకొని, స్పష్టముగా కనబడిన తప్పులలో కొన్నిటిని మాత్రము దిద్దినారు; గాని, వ్రాతప్రతులను సంపాదించి, జాగ్రత్తగా పరిశీలించి, గ్రంథము తప్పులులేకుండా అచ్చు

---

* ఇట్లు గ్రంథమందున్న తప్పులు చూపించుటచేత గ్రంథమును ప్రకటించినవారు చేసిన మేలు మరచినవారమైనా మని తలచగూడదు.

వేయించినారు కారు. ఇందుకు దృష్టాంతముగా చూడండి.—ఈము ద్రణములో (పు. 276.) ఉన్న సర్వలఘుసీసము "చిఱుతయగు" అనేది మేముచూచిన వ్రాతప్రతులన్నిటను గలదు; గాని, తొలిసారి గ్రంథము ముద్రింపించినవారికి దొరికిన ప్రతులలో గ్రంథశైథిల్యముచేత కాబోలు, అది కనబడలేదు; గనుక శ్రీ రేకము రామానుజసూరి గారు "కరివరద" అనేపద్యము క్రొత్తగా రచించి గ్రంథములో చేర్చినారు. ఈలాగున చేయవలసివచ్చినదని వారు పీఠికలో వ్రాసి ప్రకటించక పోలేదు.* ఆపద్యమే నేటికిని నిలిచి ఉన్నది. ఈగ్రంథము అనేక పర్యాయములు ముద్రితమైనది గదా. వ్రాతప్రతులు చూచి ఉన్నయెడల, పరిష్కర్తలలో ఎవ్వరికైనను అప్పకవి రచించిన పద్యము కనబడకుండునా?

ఈవిధముగానే 1859 సం॥ లో ముద్రితమైన ప్రతియందు స్పష్టముగా కనబడే తప్పులు తర్వాతి ముద్రణము లన్నిటిలోనున్ను నిలిచిపోయినవి వాటిలో కొన్నిమాత్రము తార్కాణగా ఈదిగువను ఉదాహరిస్తున్నాము.—

1 ఛాం। ధవ...గుయివె ♦ ట్టన్వెళ్లు...III. 61.

అనుస్వారసంబంధయుతులకు లక్ష్యముగా ఇచ్చిన ఈపద్య ములో "గుయివెంటక" అని అప్పకవిమతమున ఉండవలెను; లేని యెడల ఈలక్ష్యమునకు ప్రయోజనములేదు.

2. వే। దండమండల చండతుండవి ♦ దారణాసి...(III. 127.) "వే। దండదండవిదారఘోరత♦రాసిభాసి భుజార్గళా" అని అప్పకవి పాఠము; మావద్దనున్న వ్రాతప్రతులన్నిటను గలదు. ఉభయవళులకు ఉదాహరణము లిచ్చునప్పుడు అప్పకవి సర్వసాధారణముగా మొదట స్వరమునకున్ను తర్వాత వ్యంజనమునకున్ను లక్ష్యములు చూపిస్తు న్నాడు. ఈవేదండ శబ్దములోని దకారము రెంటికిని చెల్లును అని ఈపద్యము స్వరమునకున్ను దీనితర్వాతనున్న భీష్మపర్వములోని పద్యము వ్యంజనమునకున్ను లక్ష్యములుగా ఇచ్చినాడు. గనుక,

---

* "సర్వలఘు సీసమను బ్రతులలో లేమింజేసి నూతనముగ నేర్పఱుపఁబడియె" పీఠిక. పుట ౨ 1859.

"వే! దండమండల చండతుండవి॰ధ్ధారణాసి..." అనేపాఠము తప్పు. రెండు పద్యములున్ను వ్యంజనమునకే లక్ష్యములుగా, ఇచ్చి స్వరమునకు లక్ష్యము ఇయ్యకుండునా?

3. "డిగ్గి తొలంగు సైనికులు ॰ నేలకు..." III. 152

అనేక శబ్దమునకు లక్ష్యముగా ఇచ్చిన ఈపద్యములో ఆశబ్దమే కనబడనీయక పాఠము మార్చివేసి అచ్చువేయించుటచేత కవి హృదయమునకు విరుద్ధమయిన పాఠము కనబడుచున్నది. ఈలక్ష్యమునకు ప్రయోజనము చెడిపోయినది.

4. "ధృతి యందు గతియుగక్షితిపక్షబాహులు" IV. 137

ధృతియనే 18-వ ఛందముందు (బాహు=2, పక్ష=2, క్షితి=1, యుగ=4, గతి=4) 22144 వృత్తములున్నవని అర్థమగును. ఆఛందమునందు 262144 వృత్తములు కలవు; గనుక, ఈపాఠము తప్పు. "ధృతియందు గతియుగ క్షితి పక్షరసబాహు..." అని మావద్దనున్న వ్రాతప్రతు లన్నిటను గలపాఠము సరియైనది.

5. (పుట 214) సప్తమచ్ఛందః ప్రస్తారములో 6-37వృత్తముల గణము లన్నీ తారుమారయినవి 1859 సం॥ ప్రతిలో ప్రమాదవశమున ఈతప్పు వచ్చియుండవచ్చును. ఈఅచ్చుతప్పు ఈచోటనే తర్వాతి ముద్రణములలోకూడా ఎందుకు కనబడవలెను?

6. (పుట 230) ఏకరూపగణములు

UUU మ U।। భ ।U।। జ UU గగము

1859 సం॥ ప్రతిలోని అచ్చు తప్పు తర్వాతి ముద్రణము లన్నిటను నిలిచిపోయినది; చూచినారా? ఈవిధముగానే ప్రమితాక్షర గణములు తప్పుగా ముద్రింపించినారు.

7. (IV. 215) మనోహార వృత్తమును గూర్చి చెప్పిన వచనములో "ఇది కవితాంత వృత్తవృత్తచ్ఛాయను..." అని ఉన్నది. ఇందులో రెండు తప్పులు కలవు. 'కలిత్రాంత' గాని 'కవితాంత' కాదు. సమవృత్తములలో దీనిపేరు సరిగానే పేర్కొన్నారు. వృత్త అనే పదము రెండుసార్లు ముద్రిత మయినది. ఈతప్పులు తర్వాతిముద్రణములలోకూడా నిలిచినవి.

8 (IV. 221) ధృతమధ్యగూర్చి చెప్పిన వచనములో

"ఇది తోదకవృత్తచ్ఛాయను బేసిచరణములను దోదకవృత్త చ్ఛాయను సరిచరణములను నడచును" అని ఉన్నది. తోదక-దోదక నామములు తారుమారయినవి; గనుక లక్షణము చెడినది

9. "...ఁబవడగీతియందుఁ ♦ బ్రాసముల్ సమకూఱు
నవియె యాటవెలఁది ♦ యందుఁగలవు" (IV. 355)

1859 సం॥ ప్రతిలో శుద్ధ పత్రికయందు "ఁగలవు" అసాధువనిన్ని "లేవు" సాధువు అనిన్ని చెప్పి పరిష్కర్త తప్పు దిద్దుకొన్నా, తర్వాతి ముద్రణములవారు కేవలము మూలములోనున్నదే ఎదుటనుంచుకొని శుద్ధపత్రిక ఉపేక్షించి తప్పుపాఠమునే తీసుకొన్నారు. ఆటవెలఁదిలో ప్రాసములుండునా అన్న విచారమయినను లేక పోయినది.

10. "అవధరింపుము...పరమమూర్తి
పూతనా..." IV. 362

పరమమూర్తికి బదులుగా 'పరమపూత' అని ఉండవలెను. లేకున్న పునరుక్తి నియమభంగమగును.

11. "...ఁజేడొకతె చక్రితో నెత్త ♦ మాడెననఁగ
సంధియగు......" V. 11

అప్పకవి 'విసంధి, మహావిసంధి, కుసంధి, దుస్సంధి' అనే నాలుగు సంధిదోషములను పేర్కొని, ఈపద్యము "కుసంధికి" లక్ష్యముగా చెప్పినాడు. గనుక, ఈపాఠము అపార్థకముగా ఉన్నది.

12. "మాను పఱిచెను బులిబోను" V. 25

'ను' అంతమందు గల పదములలో ద్రుతప్రకృతులు గానివి అప్పకవి ఉదాహరించినాడు. "మాను వరిచేను పులిబోను" అని మావద్ద నున్న వ్రాతప్రతులన్నిటను కలదు

అచ్చుకూర్చిన పనివాండ్లలోపము ప్రతిముద్రణమందున్నూ ఈ చోటనే రావలెనా? ఇది కేవలము పరిశీలన లోపముచేతనే వచ్చినది.

13. "పడఁతియబ్రపుటూరు ల ♦ బ్రంపుటూరు

లతిప చోద్యపుటూరు చోంద్యంపుటూరు" V. 128.

ఈ పద్యములో అప్పకవి 'ఊరులు, అరు, కౌను, మేను' ఈ నాలుగున్ను పేర్కొని, మొదటిచరణమందు 'అబ్రపుటూరులు' అనిన్ని, రెండవచరణమందు 'చోద్యపుటూరు' అనిన్ని, మూఁడవచరణమందు 'సూక్ష్మపుఁగౌను' అనిన్ని, నాల్గవచరణమందు 'చొక్కపుమేను' అనిన్ని ప్రయోగించినాడు. మొదటిచరణమందు, 'అబ్రపుటూరులు' అని ఉండగా రెండవచరణమందు, మరల 'చోద్యపుటూరు' అని ఊరు శబ్దమే ఏకవచనముగా ప్రయోగించి ఉండునా?

14. "జగతిఁ జప్పనికూరకుఁ...పచ్చని తోఁటకుఁ బచ్చదోఁట ..." (V. 166.)

ఇందులో ఉదాహృతశబ్దములు కకారాది వర్గములలోని ప్రథమాక్షరములవరుసను పేర్కొన్నట్లు స్పష్టము.

"కూర, చాయ, టోపి, తావి" వీటిని పేర్కొన్నట్లు మావద్దనున్న వ్రాతప్రతులలో కనబడుచున్నది.

1859 సం॥ లో ముద్రితమైన ప్రతియందు తమకు తప్పులుగా కనబడ్డ చోట్లనైనా వ్రాతప్రతులు చూడక తర్వాతి ముద్రణములవారు కేవలము తమకు తోచినట్లు సవరించి వింతయిన తప్పులు ఉంచివేసినారు. ఇందుకు దృష్టాంతముగా ఒకటి ఈ దిగువను వివరిస్తున్నాము.

11. 176 "అనుచు నిట్లు భూతాదిక్రియాపదాంతముల విశేషణపదక్రియలను దక్క" అని 1859 సం॥లో ముద్రితమయిన ప్రతిలోని పాఠము, ఇందు గణభంగమును మాత్రమే చూచి తర్వాతి ముద్రణములవారు "ములకును విశేషణ పదక్రియలను దక్క" అని వ్రాతప్రతులు చూడక దిద్ది అచ్చువేయించినారు ఇందు అన్వయక్రమము చెడిపోయినది "భావిక్రియలను దక్క" అని ఉండవలెను

వీటిని బట్టి చూడగా పరిష్కర్తలు వ్రాతపుస్తకములు పరిశీలించక కేవలము 1859 సం॥ లో ముద్రితమైన ప్రతినే ఆధారము చేసు

పూర్వముద్రణములలోని తప్పులు-పాఠకులు సులభముగా విమర్శించుకోదగినవి - ఈక్రింద పేర్కొని చూపిస్తున్నాము.

పీఠిక. 10 దరహాసమానసము
64 విశ్వశ్రేయయనుచు
71 తమ్ములను పేరునవె
74 విద్యప్రస్తుతమగుచుండ
103 ఇందోపలనీలునకు
I. 4 పిన్నకోటపెద్దన
33 అశ్లిష్టాభిధానమునకు
40 కరపరిణత
70 కాళహస్తిమహత్వము
98 కుక్కుగోళము బవి
99 (మీదను) త్రిలింగదేశ తద్భవము
II. 15 ఇక్ష్వాక్ర
39 దానిమొదలైన తల కట్లు వానినెల్ల
43 పద్యాదిప్రాణంబుల, నాద్యంతస్థములుగాను
132 భూమిని మింటనుజంచత్పామర
135 వ్యర్థకృతులను
426 దుష్టచంద్రోపబలములు
III. 55--ఁబోలనార్యులను
60 మంత్రియయ్యెనినకొండర్క
IV. 75 (తర్వాత) అష్టగణలక్ష్యంబులు (అప్పకవి లక్షణము చెప్పబోవుచున్నాఁడు)
213 (ఆఱవఛందమునకు ఇచ్చిన ప్రస్తారములో 31-వ వృత్తగణములు) I I I I I U (U I I I I U అని ఉండవలెను)
199 పదునొకంటఁ ద్రిష్టుప్ఛందస్సు (పదునొకండవ అని ఉండవలెను)
203 "ఇదిపదుమూడవజగతీఛందమునందు" (13-వ ఛందము అతిజగతి గాని జగతికాదు)
340 పోరులో
V. 148 భర్మవస్త్రాభిదానుఁ

ఛందోభంగములయినను కానినారు కారు చూడండి—

I. 33. సీ పా. వఱలు జాతి స్వభావంబు ననఁగ.
ఇందు 'తి' గురువు కాదు.

38 (పంక్తి 8) సీ. పా వరనవస్థాయిభావములలో నొగిఁజెప్పి
నరతియె భావాదిరంజనముల
ఇందు యతిభంగము.

39 (పం_క్తి 10) జను కావ్యములగని ♦ నంబ్రశ_స్తి.

ఇందు యతిభంగము.

III. 172 సీ. పా. తరుణులుఁ బతులు వా♦తాయనమ్ములనల్ల

మల్లకలై వేఁ బోక♦మలయ పవను

ఇందులో గణభంగము.

305 "మూఁకలు విరియించి వీఁక" 'మూఁకలు' అనే పదములో అర్ధానుస్వారము ఉండవలెననియే ఘాకును తోచుచున్నది; గాని, అప్పకవిమతమున లేదనుట స్పష్టము. ఉన్నదని అతడు ఎరిగి ఉన్న యెడల ఖండాఖండప్రాసములకు ఇది ఉదాహరణముగా ఇచ్చి ఉండడు గనుక, ఇక్కడ ఈపదము అర్ధానుస్వారము లేకుండానే అచ్చు వేయించవలసి ఉండెను. 1910 సం|| లో వావిళ్లవారు ముద్రించిన ప్రతిలో ఈచోట (ఇది పొరపాటు) అని ఉన్నది గాని, ఏదిపొరపాటో తెలియజేయలేదు.

IV. 74 మృగములలోఁ గరి ♦ ద్వేషిఘాతిని జూడ.

ఇందు యతిభంగము.

IV. పుట. 243 (స్మాహారములో) "బుభుక్షుసూనుం" అని 1859-వ ప్రతిలోను, "బుభుక్షుసూను" అని తర్వాతి ముద్రణములం దును కలదు. అన్నిటను గణభంగము.

IV. పుట. 245 ఖచరప్లుతములో నాల్గవచరణము "రమ్యవిరామము తోడనభామ్స ♦ స్వల్..."

ఇందు యతిభంగము.

IV. 219 "ందులన్ జరద్రంగంబులున్♦గుదిరింపఁగా" గణభంగము; యతిభంగము.

IV. 243 ప్రథమమునను వృ_త్తము—ఇందు ప్రాసభంగము.

321 బూనిగొండ్రాలికిఁ ♦ బుట్టుకానుపువలన—ఇందు గణ భంగము.

329. "ధర్మముఁజెప్పి దుష్కృతుల డగ్గఱి" దడలకు మైత్రి, అగ్రాహ్యమని చెప్పిన అప్పకవిమతమునకు విరుద్ధము గనుక యతి భంగము.

IV. 342. "నౌరశక్తిత్రయోపేతుఁ•డై మురారి" ఈసీసపద్యమందు ప్రాసయతినియమము కలదు గనుక, ఈపాఠము లక్షణ విరుద్ధమయినది.

353. "ధరణిఁ బ్రాసుంబు • దనరు
నెత్తుగీతియందు" రెండవచరణము
గణభంగ మయినది.

V. 71. తే. గీ. కాంతులార మేము చూడఁ గలమనంగ. గణ భంగము.

అర్థవిచారము సరిగా లేకపోవుటచేతను కలిగిన ప్రమాదములు చూడండి:—

I. 39 (పంక్తి 14) "శ్లోకము" విషయము అష్టరసముల గురించి గనుక, ఇది అసంగతము. "శోకము" అని ఉండవలెను.

II. 196-197 రేఫభేదముల గురించి చెప్పిన సీసమాలిక లందున్ను అర్థముల పట్టికలలోనున్ను తప్పులు మెండుగా ఉన్నవి. కొన్నిచోట్ల మాలికలలోని మాటలు అర్థముల పట్టికలలో కనబడవు.

మాలికలో "—ఁగరిచెలిగరిగె" అనిన్ని, అర్థముల పట్టికలో "గరిచెడిగరిగె" అనిన్ని ఉన్నది. రెండుచోట్లను "గరిచేడిగరిగె" అని ఉండవలెను.

"చేరుద్రావుట చూరి చిన్నకత్తి" ఇదియే సరియైన పాఠము. 'చేరు' అపశబ్దమనుకొని కాబోలు 'చారు' అని దిద్దినారు. అందువల్ల యతిభంగమగునని "చారుద్రావుట చిన్నచూరికత్తి" అని పాదమంతా అసంగతమయ్యేటట్లు దిద్దినారు. 'చూరి' అంటే, 'చిన్నకత్తి' అని అప్ప కవి ఉద్దేశము. అర్థముల పట్టికలోమాత్రము సరిగానే ముద్రించినారు.

"తరము బడిత" అంటే, అర్థము కాక కాబోలు "తరముబలత" అని దిద్దినారు. అర్థముల పట్టికలో మాత్రము సరియైన పాఠమే ఉంచి నారు.

"మరులుమోహము; బుద్ధి మరుపుట" అని ఉండవలెను. అర్థము తిన్నగా చూచుకోక "మరులు మోహపుబుద్ధి—" అని అచ్చు వేయించినారు.

అర్థముల పట్టికలో "మేఁకెరువు=మేఁకవెంద్రుకలు" అని అచ్చు వేయించినారు. 'మేఁకెరువు' అంటే 'మేఁకపెంట్రికలు' అని అప్పకవి ఉద్దేశము. 'పె' 'వె' వలె లేఖకులు వ్రాసిఉందురు. అర్థము గ్రహించక, 'వెంట్రుకలు' అని చదువుకొని శబ్దసౌష్ఠవమునకై 'వెంద్రుకలు' అని పరిష్కర్తలు దిద్దినారు. అందువల్ల 'ఎరువు' అంటే, 'వెంద్రుక' లయినది!!

II. 197 "ఉఱుపదంబెల్లెడ సురుతరార్థ" అని ఉంటే, అర్థము చక్కగా చేసుకోక, "ఉఱుపదంబెల్లెడ సుఱుతపిల్ల" అని అచ్చు వేయించినారు అర్థముల పట్టికలో మాత్రము సరియైన పాఠము కలదు.

'తిఱుగలి' అని 1859 మొదలుకొని పూర్వముద్రణము లన్నిటను కలదు; గాని, ఈశబ్దములోని రేఫము శకటరేఫము కాదు— ఆశబ్దమునకు బదులుగా అక్కడ 'తుఱుఁగలి' అని ఉండవలెను. అర్థముల పట్టికలో మాత్రము ఈమాట కనబరచినారు.

II. 392 తర్వాత నున్న శారదాదర్పణశ్లోకములో మూడవ చరణమందు "యవౌ" అని ఉన్నది; దానిక్రింద నున్న టీకలో "యవర్ణలవర్ణములు" అని ఉన్నది. పాఠకులు ఏది ప్రమాణముగా తీసుకొని ఆచరించవలెనో స్పష్టముగా తెలుసుకోక పోయినయెడల, మాతృకార్చనము దుష్టమయి హాని సంభవించునేమో!

III. 121 ఉభయవళులలో అప్పకవి పేర్కొన్నది నామాఖండయతిగాని నామకఖండయతి కాదు. తక్కినచోట్ల ఈపేరు సరిగానే ముద్రింపించినారు.

IV. 104 "మహినధినాయకు రాశి

గ్రహమును గృతిముఖగణోడు • రాశిగ్రహముల్
మిహిరేందులు దమగతిలో
సుహృత్తులై యున్న సరియ • చుట్టము గాదే."

అని 1859 సం॥ మొదలుకొని పూర్వముద్రణములందు కలదు; గాని అర్థము పొసగదు.

IV. 112 "శాంతంబునకుఁ జెల్లు నెనిమిదియును" ఇందు అర్థము చెడినది. తక్కిన రసములకు పగలుగానో వైరముగానో ఈసుగానో ఉన్నవి. "శాంతరసమునకు చెలులు" అని అప్పకవి ఉద్దేశము.

142. "పాదవులును నడ్డవరుసలు పొసఁగనిలుప" ఇందు అర్థము పొసగదు. టీకలో మాత్రము 'పాదవునకు' అని సరిగా ఉంచినారు.

IV. 146. "విషమంబులనుబోలి వెలయ మఱొక్కటిం గలిపి" అర్థము చెడినది. బేసి సంఖ్య అయితే అర్థించుటకు పాలుపోదు గనుక, మరిఒకటి కలిపి అర్థించవలెను అని అప్పకవి ఉద్దేశము. టీకలో 'పాలు' అనే ఉంచినారు.

ఇవి కాక, నాల్గవ ఆశ్వాసములో ఏయేవృత్తములు ఏయే ఛందములలో ఎన్నవ వృత్తములయి ఉన్నవో తెలియజేసే సంఖ్యలు చాలాచోట్ల తప్పుగా ఉన్నవి. అవి అన్నీ ఈ ప్రతిలో సవరించడమైనది.

పూర్వముద్రణములలో అనవసరముగా చేసిన దిద్దుపాట్లు.

పద్యసంఖ్య.	పూర్వముద్రణములలోని పాఠము.	వ్రాతప్రతులనుబట్టి ఈముద్రణములో ఉంచిన పాఠము.
పి. 20	నినుంగరంప	నినుంగరంచ
21	పట్టియు	పట్టుక
47	నుడువు తెనుఁగులు	నుడువు తెఱుఁగులు
76	వారెవ్వరనిన	వారెవ్వరంటేని
88, 89 మొ.	ఆంధ్రము	అంధ్రము
II. 8	పిల్లగుడి	పిల్లగుడుసు
149	దాయఁబోయి	దాయదోయ
	డాయఁబోయి	డాయడోయ
263	అధోవర్ణములకు	అధోర్ణములకు
265	వలమైనళాకు	వలమాటిళాకు
271	ప్రాణవర్ణములు	ప్రాణార్ణములు
II. 285	ఉత్తరాషాఢనుండి	ఉత్తరాషాఢనుంచి
II. 319	నక్షత్రరాశినుండి	నక్షత్రరాశినుంచి

II. 370	త్రాడు	తాఁడి
II. 383	తెలిసియు	తెలుసుక
V. పుట. 250, (బంధురవృత్తములో)	వ్రంతకు	వాగుకు
IV. 332	చేర్తునింక	చేర్చితింక
VI. 343	ఏగుదెంచితా	ఏఁగుదెంచితా
V. 97	ఆడాడ	ఆడాడి

గ్రంథము సంప్రతించినవారికి కొన్ని శబ్దముల స్వరూపమున్ను అర్థమున్ను చక్కఁగా తెలియకపోవుటచేత అనవసరమైన దిద్దుపాట్లు కొన్నిచోట్ల చేయవలసివచ్చినదని తోచుచున్నది

'అర్ణము' అనే శబ్దమును ఎరిగి ఉన్నయెడల వ్రాతప్రతులన్నిటను అది కనబడుతూ ఉంటే 'వర్ణము' అని దిద్దవలసిన అగత్యమేమి? II. 263 లో "జడ్డలుగల మాతృకతొలి, నిడ్డనఘోర్ణముల కెల్ల నేఁటికి మీఁదట" అని వ్రాతప్రతులలో పాఠము ఉండగా, అర్ణశబ్దమునకు బదులుగా వర్ణశబ్దము దూర్చి, అట్లు చేయుటచేత కలిగే ఛందోభంగము తొలగించుటకై పాదము మార్చి ముద్రింపించవలసిన అగత్యమేమి? ఆమార్పువల్ల "ఎల్ల" శబ్దముయొక్క అర్థవిశేషము అడుగంటినది

ఈలాగుననే II 271లో "ప్రాణార్ణములుఁ బది+యాఁబును..." అని ఉండగా వర్ణశబ్దము దూర్చుటకై విశ్రమాక్షరము మార్చి "ప్రాణ వర్ణములును+బదియాఁబు" అని దిద్దివేయవలసిన అగత్యమేమి? ఈ దిద్దుపాటువల్ల సముచ్చయార్థకమైన ద్రుతము ఉచితమైనచోట లేక అర్థము చెడినది.

పిల్లగుదుపు (II. 8) అపశబ్దమనుకొని 'పిల్లగుడి' అని దిద్దడము శబ్దస్వరూపము తెలియకనే కదా. 'గుదుసు' అనేటందుకు శ్రీనాథుని ప్రయోగము చూడండి;—"గుదుసైన పూవింటఁ" (నైషధము 'గుదుసుకయిదువు' అంటే విష్ణుచక్రము. (చూ. శ. ర.)

"నుడువు తెఱఁగు" లంటే అర్థము సరిగా గ్రహించక, క హృదయమునకు భిన్నముగా, "నుడువు తెనుఁగులు" అని దిద్దినారు.

వా రెవ్వరంటేని, ఏగుదెంచితే—ఇటువంటి రూపములు గ్రావ
ప్రయోగములుగా భావించినారు కాబోలు. భారతములో 'ఎ
యెట్లంటేని' మొదలయిన ప్రయోగములు అనేకముగా ఉన్నవి. ఏ
లోనిక్రియారూపమును మధ్యమపురుషైకవచనముతో అన్వయించు
పట్టుక (పీ 21) వంటి క్త్వార్థకరూపములు జైమినిభారతమ
భాస్కరరామాయణము, ఆముక్తమాల్యదవంటి ఉత్తమగ్రంథ
లలో కనబడుచున్నవి. అప్పకవినాటికి ఇవి సాధురూపములయి ఉన్న
అప్పకవి చాలాచోట్ల ప్రయోగించినాడు. తక్కినచోట్ల దిద్దక వి
ఈఒక్కచోటను దిద్దుటవల్ల ప్రయోజనమేమి?

ఆడాడి (V. 97) లో క్త్వార్థకేకారసంధి ఏర్పడినదని
'ఆడాడ' అని ముద్రింపించినారు. ఆమ్రేడితసంధులకు ఉదాహరణము
ఇచ్చిన ఈపద్యములో "నందుపట్టి, అచ్చుటచ్చుట, ఆడి+ఆడి" అని
మిచ్చునట్లు సందర్భానుసారముగా అప్పకవి వ్రాసినాడు. అది చూ
క్త్వార్థకేకారసంధి తొలగించడమే ముఖ్యప్రయోజనముగా భావి
'ఆడాడ' అని దిద్దుటవల్ల అర్థము చెడినది. క్త్వార్థకేకారసంధి అప్ప
సమ్మతము కాదు. (చూ. V. 82, 83) అయినా, ప్రమాదము
కాబోలు రెండుచోట్ల ఈసంధిచేసినాడు; "గుత్తైతేఁ గిట్టంబుగ.
320)" నెళవెతేఁగోదిగి (IV. 345) వీటిలో IV. 320-వ పద్యమ
అప్పకవి మతమునకు విరుద్ధముగా ప్రాసములందు రేఫశకట
సాంకర్యముకూడా కనబడుచున్నది. వ్రాతప్రతులలోగానిపు
ముద్రణములలోగాని పాఠాంతరములేదు ఇది కేవలము ప్రమ
జనితమై ఉండును.

1859 సం॥ లో ఈగ్రంథము తొలిసారి ముద్రితమైనప్పుడు
ష్కర్తలు గ్రంథము తుదను శుద్ధపత్రిక చేర్చి అందులో "ఇవ
అసాధువుగాను "ఇయ్యరు" సాధువుగాను చూపించినారు. 'ఇ
అనేరూపము పరిష్కర్తల బుద్ధికి అసాధువని తోచినా, అప్ప
సాధురూపముగానే తోచినట్లు స్పష్టముగా కనబడుచున్నది. ఎంద
నంటే, రేఫాక్షరసీసమాలికలో రేఫములకు పూర్వమందున్న
ములు అకారాదిగా వరుసఏర్పడునట్లు అప్పకవి రేఫములుగల ప
ళను పేర్కొన్నాడు.

"దేవర వివరంబు తెరువరి తలవరి యెవ్వరు నివ్వరు నవ్వరనఁగ" ఈ క్రమాన ఉన్న పదములలో అప్పకవి "ఇయ్యరు" అని ప్రయోగించి ఉండునో, "ఇవ్వరు" అని ప్రయోగించి ఉండునో చదువరులు సులభముగా ఊహించగలరు

ఆ శుద్ధపత్రికలో కొన్ని సాధురూపములు అసాధువులుగాను అసాధురూపములు సాధువులుగాను కనబరచినారు. "జనకునిఁ గొల్వ" ఇందులో అర్ధానుస్వార ముండవలెనని పరిష్కర్తలు తలచినారు గాని అది తప్పు; అప్పకవి నిషేధించినాడు (చూ. V. 142)*

'అవియెయ్యవనిన' అసాధువుగాను, 'అవి యెయ్యెవనిన' సాధువుగాను చూపించినారు; వారు అసాధువని తలచిన రూపమే సాధురూపము 'అవి+ఏ+అవి' అని అర్థము. ఇటువంటి తప్పులు ఆశుద్ధపత్రికలో ఇంకా అనేకముగా కలవు. 'సుఖకర' అసాధువట! 'సుకకర' సాధువట ! 'దోదకము' అని వృత్తనామము 'దోధకము' అని ఉండవలెనట !

పూర్వముద్రణములలోని గ్రంథచ్యుతులు.

మాకు దొరికిన వ్రాతప్రతులున్ను పూర్వముద్రణములున్ను ఎదుటనుంచుకొని పరిశీలించగా, పూర్వముద్రణములందు చాలా చోట్ల గ్రంథము త్రుటితమయిపోయినట్లు స్పష్టమయినది. సాధ్యమయినంత మట్టుకు పోయిన గ్రంథము సంపాదించి ఈ ప్రతిలో చేర్చినాము. అప్పటికిన్ని, (ఓ) ప్రతి జాగ్రత్తగా పరిశీలించే సరికి ఈ గ్రంథము అచ్చుపడిపోయినందున ఈముద్రణములో కూడా కొన్ని చోట్ల ఇంకా లోపము లున్నవి; అయితే వాటిలోనివి కొన్ని "పాఠాంతరములు" అనే శీర్షిక క్రింద చూపిస్తున్నాము.

ఈదిగువను వివరించిన స్థలములలో పూర్వముద్రణములందు గ్రంథముపోయినది. అది పూర్వముద్రణములున్ను ఈముద్రణమున్ను ఎదుట నుంచుకొని చూచినయెడల మేము చెప్పినది స్పష్టముగా తేటపడగలదు.

---

* ఈ ముద్రణములో V. 142 పంక్తి. 2. లో—'నంతనునిఁజేర్చ' అని ఉన్నది ఇందున్న అర్ధానుస్వారము అచ్చు తప్పు.

I. 5, 83, 85, 96, 114, 134.

II. 172, 173, 196, 196, 197, 204, 219, 302, 305, 308 325, 345, 358.

III. 103, 104, 107, 115, 121, 169, 186, 226, 231, 242, 257.

IV. 24, 45, 67, 187, 294, 312, 325 వీటిలో కొన్ని మాటలు, వాక్యములు పోయినవి.

ఈదిగువ వివరించిన స్థలములందు పద్యములే పోయినవి.

I. 16-18. 18-వ పద్యములోని నాల్గవచరణము 16-వ పద్యములో 5-వ చరణముగా పూర్వముద్రణములన్నిటను ఉన్నది; 17-వ పద్యమున్ను 18-వ పద్యములో మొదటి మూడుచరణములున్ను కనబడవు. అందువల్ల అర్థము పొసగదు.

I. 102 తర్వాత తుల్యాతుసమా అనే సూత్రమున్ను 103-వ పద్యమున్ను పోయినవి.

II. 235 తర్వాత ఒకవచనమున్ను కవిజనాశ్రయమునందలి పద్యమున్ను.

II. 304 తర్వాత ఒక శ్లోకమున్ను, ఒకపద్యమున్ను (ఓ. ప్రతిలో 6 శ్లోకములు, ఒకచక్రము, ఒకపద్యము కలవు.)

IV. ప్రమాణి, స్రగ్ధర పద్యములు.

IV. 187 తర్వాత "మఱియు వ్యత్యస్తోపజాతి" అనే శీర్షిక, దాని తర్వాతిపద్యము, దాని దిగువనున్న వచనము.

IV. 272; 312 లో 5 చరణములు, 368; 409 ఇవి కాక, బంధకవిత్వమునకు సంబంధించిన గ్రంథమంతా విడిచి పెట్టినారు.

కొన్నిచోట్ల గ్రంథచ్యుతివల్ల విషయసందర్భము చెడినది చూడండి:—

అంకెక్రింద గీటు ఉన్నయెడల, 'ఆసంఖ్యగల పద్యమందుగాని వచనమందుగాని' అనిన్ని లేనియెడల, దాని తర్వాత అనిన్ని అర్థము.

II. 114 తర్వాత "మార్కండేయపురాణమునందు" అని లేక పోవుటచేత 115-వ పద్యము ఏగ్రంథములోనిదో తెలియదు.

II. 139 తర్వాత "విజయవిలాసమునందు" అని లేకపోవుట చేత 140-వ పద్యము ఏగ్రంథములోనిదో తెలియదు.

II. 163 తర్వాత "కర్ణపర్వమునందు" అని లేకపోవుటచేత "సారవంతమై..." అనేపద్యము ఏగ్రంథములోనిదో తెలియదు.

II. 202—'పరిగొనుటకు' అనే శీర్షికయున్ను, దాని తర్వాత ఉదాహరణమునకుగాను విడిచిపెట్టవలసిన చోటున్ను కనబరచక "పరిగొనుట, పరిచను దెంచుటకు విరాటపర్వమునందు" అని అసంగతముగా ముద్రింపించినారు.

III. 197 తర్వాత, "లక్షణసారసంగ్రహమునందు" అనేశీర్షిక దిగువను—ఆలక్షణగ్రంథములోని పద్యమున్ను, దానితర్వాత "నిర్వచనోత్తర రామాయణమునందు" అనే శీర్షికయున్ను విడిచి, "ఎఱుంగవు గాక" అనేపద్యము ముద్రింపించుటచేత, ఈపద్యము లక్షణసారసంగ్రహములోనిదని భ్రమపడుటకు అవకాశము కలుగుచున్నది.

IV. 230 తర్వాత మధురవృత్తలక్ష్యలక్షణపద్యము విడిచి దానిగురించి చెప్పిన వచనము ముద్రింపించుటచేత, ఈవచనము ఉద్ధతము గురించి చెప్పినదని భ్రమపడుటకు కారణమైనది.

అర్ధానుస్వారము.

'వాఁడు' వంటి కొన్నిమాటలలో అర్ధానుస్వారము ఉండవలెనని అందరున్ను అంగీకరించి ఉన్నారు. 'మూఁడు' వంటిమాటలలో కొందరు పండితులు మొన్నమొన్నటివరకున్ను లేదని వాదించినారు. శబ్దరత్నాకరములో "మూఁడు" ను గురించి, "ఇది సార్ధబిందుకమనుటకుఁ గవిత్రయము వారిప్రయోగములయందుఁ దగిన యుదాహరణములు దొరకమి గాక యిది బహువచనమున మూళ్లని వాడఁబడుచున్నది" అని బ్ర॥ సీతారామాచార్యులంతటి పండితులు తప్పు వ్రాసినారు. నేడు; "మూఁడు" లో అరసున్న అందరున్ను అంగీకరించినారు; వ్రాతప్రతులు చూచినవారికి ప్రతిగ్రంథములోను కనబడకపోదు. అర

సున్న లేకుండా 'ఏఁగు' అనే మాట వ్రాతపుస్తకములో కనబడదు. వైకృతి చంద్రికలో వాసుదేవపండితుఁడు, "ఏంగచనౌ ప్రతిష్ఠతేః" అని బిందువు విధించినాడు. అప్పకవికూడా 11.116 లో "ఆఁగెలోఁగెను వీఁగెను, 'డాఁగెనేఁగెవాఁగె"లో చిన్న బొట్లున్నవని చెప్పినాడు. అయినా, కొందరు 'ఏఁగు' లోని బిందువు ఇంకను విడిచిపెట్టుతున్నారు. తూఁపు, పోఁతు, కలఁగుఁడు, అనవుఁడు, నావుఁడు, అనుఁడు మొదలయిన కొన్నిశబ్దములలో అరసున్న ఉండవలెనని అనేక పండితులకు ఇప్పటికిన్నీ తెలియదు. 'తూఁపు'లో అరసున్న ఉన్నదని, ఉదాహరణముగా ఇచ్చిన 11. 32-వ పద్యములో, అప్పకవి స్పష్టముగా చెప్పినా, 1859 లో ముద్రితమయిన ప్రతిలోను, దానిని చూచి ముద్రించిన తరువాతి ప్రతులలోను, 1910 లో ముద్రితమయిన ప్రతిలోకూడా, ఆపద్యములోనే ఆమాటే అరసున్న లేకుండా పరిష్కరించినారు! శ.ర. లో అది అరసున్న లేకుండానే ఉన్నది. భారతములోనయినా, పరిష్కర్తలు ఆమాటలోనేటికిన్నీ బిందువుంచలేదు. తాటాకుపుస్తకములలో స్పష్టముగా బిందువు కనబడుతూనే ఉన్నది. "పోఁతు" లో అప్పకవి అరసున్న ఉంచినాడు (11. 195) సీసమాలికలో "పోఁతు కటిమేఁక" అని ఉన్నది. తాటాకు పుస్తకములలో చాలాచోట్ల 'ఆఁబోఁతు' అని ఉండడము చూచినాము. (చూ. భీష్మ. 1-133 స్త్రీపర్వ. 11. 117. మొదటిదానిలో 'బో'త-వ్రాత అరసున్న అచ్చుపుస్తకములో కూడా ఉన్నది.) అయినా, పండితులకు భ్రమ వదలదు. మ॥ కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావుగారి వంటివారు మొన్న 'శివతత్త్వసారము' పరిష్కరించినప్పుడు ప్రాతప్రతిలో (చూ. 416-వ పద్యము)—'నా బోఁతులు' అని ఉన్నా శ. ర. ప్రమాణముగా గ్రహించి బిందువు పెట్టించినారు *కలఁగుఁడు, కలంగుఁడు, కలఁగుండు—ఈరూపములు తాటాకుపుస్తకములలోను, తొలుతటి అచ్చుపుస్తకములలోను ఉన్నవి. అనుఁడు (111 159, 373), అగుఁ[illegible] బిందువుతో (ఈగ్రంథములోనే) ప్రాతప్రతులందు ఉ[illegible] ఈముద్ర[illegible]

---

* ఆంధ్రపత్రిక—ఉగాది సంచిక. (దుందుభి) లో శ్రీ[illegible]శాస్త్రి రమణకవులు ప్రకటించిన "అనవేముని ఉప్పుగల్లుశాసనము" [illegible]నందున్న 'వెలంగ' శబ్దమునుగురించి, "వృషవాచకమైనప్పుడు సార్ధబిందుకము కాదు" అని వ్రాసినారు. శ. ర. లో సార్ధబిందుకమైనందుకు ప్రమాణమున్నది. అర్ధానుస్వారసహిత[illegible]న్నది.

37360

ముందున్ను పొరపాటున విడిచి పెట్టడమయినది. శుద్ధపత్రికలో చూపించి నాము. 'అవుండోరనః' అని వైకృతిచంద్రికలో వాసుదేవపండితుడు చెప్పినాడు. పూర్వము ముద్రించిన భారతములోను వ్రాతప్రతులలో చాలాచోట్లను ఇట్టి శబ్దములందు బిందువు చూచి ఉన్నాము. అయితేనేమి? మరికొంతకాలమువరకూ పండితులు ఈమాటలలో బిందువు పెట్టరని తోచుచున్నది. మ॥ లక్ష్మణరావుగారు కూడా శివతత్వసారము వ్రాతప్రతిలో కనబడ్డ 'పనుచుఁడు' (479) అంగీకరించి, 'దొరకొనుఁడు' (106) నిరాకరించినారు. (160) లో 'అనవుఁడు' అని వ్రాతప్రతిలో ఉన్నదేమో? పాతవ్రాతప్రతులలో ఉన్నట్లు భారతాదిగ్రంథములు అచ్చుపడితేనే కాని, అర్ధానుస్వారవివేకము నిశ్చయముగా ఏర్పడదు. ఇట్టి స్థితిలో మేము ఈవిషయము ఉపేక్షించుట నిందార్హము కాదని నమ్ముతున్నాము. దీర్ఘము మీఁదిదిగానీ, హ్రస్వము మీఁదిదిగానీ అరసున్న మొదట నిండుసున్నే. నిండుసున్న అరసున్న కావచ్చును. "చేంతాడు, వ్రూంచు, త్రేంచు, ఆంబోఁతు, దాంగుండు, తాంబేలు" అని మనలలో కొందరు ఇంకా వాడుతున్నారు ఒక్కొక్క మండలములో ఒక్కొక్క కాలమందు కొన్ని శబ్దములలోని నెరసున్నలు అరసున్నలయినట్లు వ్రాతప్రతులలో కనబడుతున్నది.

ఆదేశములు.

ఇవికూడా ఇంకా నిశ్చయించశక్యము కాక ఉపేక్షించడమైనది. మా విచారణలో ప్రాచీనగ్రంథములందు గసడదవాదేశము రావలసినచోట్ల నిత్యమైనట్టే కనబడినది. ప్రథమమీఁదను, సంఖ్యార్థకశబ్దముల మీఁదను తప్పక రావలసినట్టే తోచినది. 'శ్రీవాలింప', 'శ్రీసిగురొత్త', 'ఒండుగడ', 'ఎంతగుమతులయిన' మొ॥ వాటిలో వైపరీత్య మేమీ లేదు. * పూర్వకాలమున అట్టివాడుక సర్వసామాన్యము, ఉదా. పదిగోటులు, ఒండుసోట, ఇరుదెఱఁగులు, వేవణములు, అంతగాలము, పెద్దగాలము, ఎటువోయె, ఎందువోయె, వేసేతులు, ఇంతసలము, కొంతదడవు, ఇంతవట్టు. ఈ ఆదేశము రాని చోట్లు కొన్ని నియతమై ఉన్నవి. ఉదా. క్త్వార్థకముమీఁదరాదు. తిమ్మకవి ఇందుకు విరుద్ధ

---

* చూ. శ్రీరాజరాజనరేంద్ర పట్టాభిషేకసంచిక పు. 126 కడపటి పంక్తులు.

ముగా ఉదాహరించిన "క్రూరాత్ముం, డై సీరలొలిచి..." అనే ప్రయోగము స్త్రీపర్వము II. ౫౦ లో నిది. ఆనందముద్రణములో గాని, వావిళ్లవారిముద్రణములో గాని, వ్రాతప్రతులలో గాని ఈపాఠము లేదు. "క్రూరాత్ముం, డై సంక లేక" అని ఉన్నది. పెద్దనాద్యర్వాచీనుల వాడుకలో కొంతభేదముండవచ్చును.

శకటరేఫము.

లాక్షణికులు పెట్టినచిక్కులు విడదీసి, ఏకవి ఏశబ్దములో ఏ రేఫము వాడినాడో తెలుసుకొని, రేఫభేదములు నిర్ణయించుట బ్రహ్మకైనా సాధ్యమగునో కాదో? అది శబ్దముల వ్యుత్పత్తినిబట్టి పండితులు నిర్ణయించవలసి ఉంటుంది.

శబ్దరూపములు.

ఒకశబ్దము సరళాది అనిగాని పరుషాది అనిగాని అకారమధ్యమనిగాని, ఇకారమధ్యమనిగాని, ఉకారమధ్యమనిగాని నిర్ణయించుటకు లెస్సగా విమర్శచేయవలెను. అట్టి విమర్శ చేయుటకు సరియైనపాఠము లుండవలెను. భారతాదిగ్రంథములు పూర్వకాలపు వ్రాతప్రతులలో ఉన్నట్లు అచ్చుపడేదాకా ఈపని నెరవేరదు. 'తలుఁగు' 'తలఁగు' లలో ఏది సాధువో చెప్పలేము. ఇట్లే 'నడచు' 'నడుచు', 'కలయు' 'కలియు', 'సొరది' 'సొరిది' మొదలయినవి అనేకము ఒక్కొకకాలమందు ఒక్కొకలాగున ఉన్నవి. భారతాది గ్రంథములలో రాయడి, రాయడించు, వినుపించు, కనుపించు, ఎలుంగించి, అగుల్చు, నిగుడించి, మగుడి, వెలుంగించి మొదలయిన శబ్దములు తాటాకులమీదను, మొదటికూర్పులలోను కనబడుతున్నవి గాని, ఇప్పటి అచ్చులో కానరావు మొన్నమొన్న అచ్చుపడిన చంద్రభానుచరిత్రమందైనా మాతృకలో నున్నట్టు ఇట్టి శబ్దములులేవు. ఇట్లు కొన్ని అపశబ్దములు అచ్చుపడ్డ గ్రంథములలోనికి చొచ్చినవి. అందుండి నిఘంటువులలోనికిఎక్కినవి. 'రావడు', 'క్రొత్తడి' అనేశబ్దములు భాషలో లేవు 'ప్రైవడు' 'కొత్తడి' అని ఉండును ఇందుకు ప్రమాణములు ఇక్కడ చెప్పుటకు వల్లపడదు. వాడుకలో లేని ప్రాచీన కావ్యభాషాశబ్దముల సాధుత్వము అసాధుత్వము నిశ్చయముగా విమర్శించుటకు తగినఆధారములు సమ

కూ రేవరకున్ను ఆభాషలో గ్రంథములు రచించేవారు అపశబ్దాలు వాడి గుజగుజలాడుతూ గజిబిజిపడక తప్పదు.

అప్పకవి పొరబాట్లు.

"కాళిదాస మయూరాది కవులకైనఁ
గలవు తప్పులనంగ నన్యులకు లేవె?
దిద్దఁ దగు పట్ల దిద్దుఁడు దిద్దరాని
యెడల నా నేరములు క్షమియించుటొప్పు." (పీ. 28)

అని అప్పకవి చెప్పినాడు, గనుక, అతడు వ్రాసిన విషయములందు కొన్ని అంశములు ప్రమాదజనితములేమో అని మాకుతోచినవి వాటిలో కొన్ని ఈదిగువను వివరిస్తున్నాము.

I కేవలప్రమాదజనితములు:—

పీ. 70 వరగుణాస్థాని శ్రీభరద్వాజమాని.

III. 322 "లకారశ్లిష్టమునకు" అని ఇచ్చిన రాఘవపాండవీయమందలి పద్యములో ఌకారశ్లిష్టమైన 'క్లృప్త' అనేపదము కలదుగాని లకారశ్లిష్టమైన పదము లేదు.

IV. 319 విషదుగ్ధయుగ్మకుచయై.

II వ్యాకరణవిషయములు:—

I. 118 మదిరాక్షి చెవులు.

ఈపద్యములోని విషయములు "తెలుఁగు" అనే మాసపత్రికలో ఎక్కువగా చర్చించడమయినది. (చూ. సం. 1. సంచికలు, 7, 8,9,10—ఆంధ్రపండిత భిషక్కుల భాషాభేషజము I. 3. 21-51) ఇందులో అప్పకవి 'అనరాదు.' అని నిషేధించిన 'చెవులు' మొదలయిన శబ్దములు నన్నయాది మహాకవులు ప్రయోగించి ఉన్నారు. అప్పకవి వచనము కేవలము సాహసమూలకము.

I. 150 "కనెనఁటయని గ్రామ్యపదముగాను వాగనుశాసనులు ప్రయోగించినారు" అని "వనకన్యకయఁట..." అనే పద్యము ఆది పర్వమునందలిదని ఉదాహరించినాడు, గాని, ఈపద్యము పినవీరభద్రుని శృంగారశాకుంతలములోనిది. అప్పకవి పేర్కొలేదు గాని శ్రీ తం. తేవప్పెరుమాళ్లయ్యగారు పరిశోధించి ముద్రింపించిన భారతప్రతిలో

"తురగములు పఱవ నేరక
వరూహవదనంబునందు వంధ్యములయ్యెన్
సురసారధి ననుఁ గానక
హరినందన యెందుఁ బోయి తనెఁ గడు భీతిన్. (అర. IV. 69)

అనిఉన్నది. అయితే, మావద్దనున్న రెండువ్రాతప్రతులలోను "యెందు వోయితని కడుభీతిన్" అని ఉన్నది.

II. 132 'చంచు'

'చెంచు' శబ్దము తప్పు అని అప్పకవి అభిప్రాయము; గాని దీనికి మహాకవిప్రయోగములు మెండుగా గలవు.

1. చెంచువేల్పులమూకల నేదదేర్చి—ఎఱ్ఱాప్రగడ నృసింహ పురాణము I. 54.
2. చెంచు......జెలిమి సేసి—శ్రీనాథునినైషధము V. 136.
3. చెంచునింటికిఁ బోయి చెంచెతకుఁ బ్రియము...శ్రీనాథుని కాశీఖండము. V. 71.
4. చెంచులు ...అలసాని పెద్దన మనుచరిత్రము. IV. 103.
5. చెంచితలన్ బింఛపత్రచేలాంచితలన్—బమ్మెర పోతరాజు భాగ. X.
6. సిద్ధమును లిందుఁ జరియించు చెంచునెల్ల—శ్రీనాథుని కాశీఖండము. III. 59.

II. 136 'పాండురాజ' అనే పదము శుద్ధ సంస్కృతపదము గనుక, అందలి జకారము తాలవ్యమే కాని, దంత్యము కానేరదనిన్ని తాలవ్యము అర్థాంతరమునందు దంత్యముగా చెప్పరాదు అనిన్ని పింగళి సూరన అట్లు చెప్పడనిన్ని అప్పకవి అభిప్రాయము.

గాని "ఎందువేట రారె" అనే పద్యముకాక మరి మూండు పద్యములలో ఇట్టి జకారము కనఁబడుచున్నది

1. "పాండురాజీవరమాధుర్య" III. 5. ఇక్కడ భారతార్థమునందు "పాండురాజు+ఈ+వరమాధుర్య" అనిన్ని రామాయణార్థమందు "పాండు+రాజీవ+రమాధుర్య" అనిన్ని పదవిభాగము.

2. 'ధర్మరాజితజయమహోత్సాహుఁడగుచు' III. 108. ఇక్కడ భారతార్థమందు "ధర్మరాజు + ఇత, జయ, మహోత్సాహుఁడు+ అగుచు" అనిన్ని, రామాయణార్థమందు, ధర్మ రాజిత..." అనిన్ని పదవిభాగము.

3. "ధర్మరాజిత రక్షమాపాల" IV. 209. ఇక్కడ భారతార్థ మందు "ధర్మరాజు+ఇతర..." అనిన్ని రామాయణార్థమందు "ధర్మ+ రాజిత..." అనిన్ని పదవిభాగము.

రాజు, పాండురాజు, ధర్మరాజు మొదలయిన శబ్దములలోని జకారము దంత్యమే కాని తాలవ్యము కానేరదు గదా. "ఇఈఎఏలను గూడిన చజలు తాలవ్యములు" అంటే సిద్ధమైన పదములలోని చజల పట్లచెల్లవలెను గాని, సంధివశమున వచ్చినవాటికి చెల్లగూడదు. రా జిక్కడ లేడు (రాజు+ఇక్కడ); చుంచీగదిలో ఉన్నది. (చుంచు+ఈ.) ఇటువంటి చోట్లగల చజలకు దంత్యోచ్చారణమే కాని తాలవ్యోచ్చా రణము లేదు గదా.

ఈ ప్రయోగములు చూడగా సూరపరాజుగారికి ఈ విషయ మున అప్పకవికి గల పట్టుదల లేనట్లు స్పష్టమగుచున్నది.

II. 139 "శవర, శీవి, శేవ, శావు, ఢాక మొదలయినవి స్వదే శ్యములుగాని, వైకృతములు కావు. అని అప్పకవి వ్రాసినాడు. ఆతడే మఱియొకచోట "స్పర్శాక్షరములందుఁ బంచవర్గములను సమములై యుండు నక్షరములు పది......శుద్ధాంధ్రదేశభాషాపదముల వెదకి నను లేవు" (II. 59) అని వ్రాసియుండుటచేత, స్వమతవిరోధము కన బడుచున్నది. ఈపదములలో 'శావు' అనేది వైకృతవిశేష్యము, గ్రామ్యము అని శబ్దరత్నాకరములోనున్ను, హిందూస్థానీపదము అని సుప్తార్థప్రకాశికలోనున్ను ఉన్నది. నన్నయ, తిక్కన మొదలయిన మహాకవులందరున్ను ఈశబ్దము వాడినారు. ఇది నిజముగా వైకృతము. సంస్కృతభాషలోని "స్థా" అనే ధాతువుతో సంబంధము కలది.

తక్కిన పదములు దేశ్యములని శబ్దరత్నాకరములో సయితము చెప్పి ఉన్నది. అయితే, శుద్ధాంధ్రదేశభాషాపదములలో వర్గద్వితీయ చతుర్థవర్ణములు లేవని చెప్పరాదు.

II. 181-187 ఉయ్యెల, పయ్యెద, తాయెతులు - ఈశబ్దములందున్న యెకారము పదమధ్యమని ముద్దరాజు రామన్న అన్నాడని అప్పకవి ఆక్షేపించినాడు. 'ఊఁచు+(హేలా) ఏల=ఉయ్యెల' అని చెప్పుట తప్పుగా తోఁచుచున్నది. ద్రావిడభాషలో ఊఞ్ ధాతువుయొక్క కృదంతము "ఊఞసల్" దీనికి తెలుగు ఊయల, ఉయ్యల, ఊయెల, ఉయ్యెల మొ॥ రూపాంతరములు లోకులవాడుకనుబట్టి వచ్చినవి. అప్పకవి చెప్పిన 'తాయెతులు' అపశబ్దము కాబోలును. చంద్రభానుచరిత్రము (పరిషత్తువారి వ్రాతప్రతి) లో 1.89—'తాయితులజుట్టి', III. 73—'తాయతచేరు', V. 153—'సంపెంగమొగ్గతాయిత' అని ఉన్నది. అచ్చులో పరిషత్తువారు శ. ర. ప్రమాణముగా చేసుకొని తాయెతు' లని పరిష్కరించినారు. ముద్దరాజు రామనగ్రంథమందు తాయెర' లని ఉన్నది. కూచిమంచి తిమ్మకవి లక్షణమందు (అచ్చుప్రతిలో) 'తాయెద' లని ఉన్నది. అప్పకవిచెప్పిన 'తాయి+ఎత్తు—తాయెతు' సాధువో కాదో ఎట్లు నిశ్చయించడము? పయ్యెదకు రూపాంతరము పయ్యద. రామా. యుద్ధ. లో ప్రయోగమున్నది.

II. 198 అఱుఁగుట (=పోవుట) అనేశబ్దములోని రేఫము శకటరేఫముగా సయితము ఉండవచ్చునని అప్పకవి మౌసలపర్వము, I. 6-వ పద్యమును ఉదాహరించినాడు అయితే, భారతము ముద్రితప్రతులలో గాని, వ్రాతప్రతులలో గాని ఈపద్యమందు ఈపదమే కనడలేదు. "అఱిఁగె" ఉన్నదని అప్పకవి చెప్పినచోట "ఎఱిఁగె" అనే బ్దము కలదు. సందర్భమును బట్టి విచారించినయెడల, ఆచోట ఎఱిఁగె" అనే ఉండవలెనని తోఁచును.

II. 221 "జాతివాగల వోఢృశబ్దమొక్కటి దక్క
సంస్కృతాంధ్రముల ముజ్జగములందు
శబ్దంబు మొదల నిశ్చయముగాఁ గొమ్ములు
నోత్వంబులును గల్గ వొకటికైన."

ని అప్పకవి వ్రాసినాఁడు; గాని, సంస్కృతములో మరికొన్ని కలవు. వి బ్రహ్మశ్రీ, కల్లూరి వేంకటరామశాస్త్రులవారు తమ గుప్తార్థప్రకాశికలో ఉదాహరించినారు

"వోళికా (ఒబ్బట్లు, పోళి), వోఢుః (పితృగృహవాసిన్యై

పోషింపఁబడిన ప్రోషితభర్తృకాసుతుఁడు), వోఢజః (గర్భిణీస్త్రీని బెండ్లియాడిన పిదపఁ బుట్టిన కొమరుఁడు), వోఢా (కుమ్మరవాఁడు, సారథి), వోటా (దాసి), వోఢః (పోఁకచెట్టు), వోద్రః (గోనససర్పము, మత్స్యవిశేషము), వోరకః (లేఖకుఁడు), వోరటః (కుందపుష్పము), వోరపట్టీ (మందుర— అశ్వశాల), వోరనః (ధాన్యవిశేషము), వోరుఖానః (పాటలవర్ణాశ్వము) మున్నగు వోకారసహితశబ్దంబులు శబ్దార్థకల్పతరు, సర్వశబ్దసంబోధినీ ప్రభృతి గ్రంథంబులలోఁ గనఁబడుచున్నవి." పుట. II.

V. '27 తన్ను, నిన్ను, నన్ను...ఇవి ద్రుతప్రకృతు లెపుడు గావు' అని అప్పకవి వ్రాయుట వింతగా ఉన్నది. 'వైకల్పికద్రుతప్రకృతు' లని కాబోలు అప్పకవి అభిప్రాయము ?

III. ఛందోవిషయములు.

II. 229-234 యతిప్రాసములకు రేఫఱకారముల సాంకర్యము చేయకూడదని పట్టుదలతో చెప్పిన అప్పకవియే వీటిని యతిప్రాసములందు కూర్చినాడని కొందరు ఈగ్రంథమునుండి కొన్నిపద్యము లుదాహరించినారు.

1. ఱేనినామమునకుఁ ♦ గ్రిందివంకను II. 345
2. అరుదారను♦ద్ధతమయ్యె
   న్నఱిసజయలున్♦నసజ్గలున్ IV. 230
3. పురుఁటింటన్......గు
   ర్తైఱేఁగిష్టంబుగ...... IV. 320
4. కేరుచు నొయ్యన డగ్గఱఁ
   జేరుచు నురుముష్టిహతికిఁ జిక్కక వేగం
   దాఱుచు హుంకృతిఁ గ్రమ్మఱ
   దూఱుచ ధోక్షుజుఁడు మల్లుఁ ద్రుంచె ననంగన్. V. 77
5. పరగఁగందము పథ్యము ♦ మఱి విపులయు IV. 265
6. అఱఁటులఁ......లెల్లన్, ధరనెఱసున్నలు...... V. 106

వీటిలో మొదటిదానికి "నృపునినామమునకు..." అని పూ. ము. లలో పాఠాంతరము కలదు; గాని అది వ్రాతప్రతులందు కనబడదు.1859లో ముద్రితమైన ప్రతియందు "ఱేనినామమునకు..."అనే

ఉన్నది; గాని అందు శుద్ధపత్రికలో "నృపుని" అని సాధుపాఠముగా ఇచ్చినారు. తక్కిన ముద్రణములు సంపాదించినవారికి మొదటి ముద్రణములోని శుద్ధపత్రికయే ఆధారముగా ఉన్నట్లు కనబడుచున్నది. మొదటి ముద్రణము పరిష్కరించిన వారికి ఆధారమేమో తెలియదు. రేఫ శకటరేఫల సాంకర్యము తప్పుగదా అని వారు దిద్ది ఉందురు. అయితే మరికొన్నిచోట్ల దిద్దక విడిచిపెట్టుటకు కారణము కనబడదు.

5-వ ఉదాహరణము అప్పకవి పాఠముకాదు.

(చూ. పాఠాంతరములు.)

6-వ ఉదాహరణముకూడా అప్పకవిపాఠముకాదు.

(చూ. శుద్ధపత్రిక.)

తక్కిన ఉదాహరణములకు మాత్రము పాఠాంతరములు కనబడలేదు. అచ్చులో శకటరేఫములకు బదులు రేఫములే ఉన్నవి గాని అప్పకవి మతమున అవి శకటరేఫములుగా ఉండవలెను; గనుక, వాటిని శుద్ధపత్రికలో దిద్ది చూపించినాను. సరియైన పాఠాంతరము లున్నయెడల అప్పకవిని ఆక్షేపించవలసిన అవసరముండదు.

II. 249-251.

'లాఁతి వా జాతి వాకు' ప్రాసమందు నిలుచును; గాని, మొదట పకారమగుటచేతను, ఆలాతివా జాతి వాకు యతిగా చెల్లదు అనిన్ని

"లాఁతి జాతికి వడికి నిల్పఁ దగ దనుచు
సూత్రమునఁ జెప్ప లేదని చూడ వలదు
నన్నయార్యుఁడు పంచమామ్నాయమునను
నిలుపు లక్ష్యంబులకు మాఱు వలుక వశమె."

అనిన్ని చెప్పి, అప్పకవి 'భూసుతకీర్తి బ్రాహ్మణుఁడు పుట్టఁగ' అనే పద్యము లక్ష్యముగా చూపించినాడు. అతడు తాను చెప్పిన లక్షణమునకు ఇది ఏలాగు లక్ష్యము కాగలదని అనుకొన్నాడో! తగదని చెప్పిన దానికి లక్ష్య మెట్లు చూపుటకు పూనుకొన్నాడో!

వపలకు యతి చెల్లునని, అప్పకవి అభేదవర్గయతుల క్రింద నన్నయప్రయోగము లిచ్చినాడు. అతడిచ్చిన లక్ష్యములలో చాలావాటికి

పాఠభేదము లున్నవి గాని, సంశయించుటకు ఎడమియ్యని లక్ష్యములు సయితము చూపిస్తున్నాము.

సీ. పా. వేణిసరస్వతి ♦ *పెన్నయైరావతి. (సభా. I. 71.)

ఈలాగున వపలకు మైత్రి కుదిర్చిన నన్నయ లాంతి జాతి వాల మైత్రికి ఇష్టపడడని ఎట్లు అనుకోగలము? ఉచ్చారణలో పవలకంటె లాంతి జాతి వాలకు మైత్రి ఎక్కువగానే ఉన్నది. అయితే, వీటికి మైత్రి గల పద్యము నన్నయభారతమందు మాకు కనబడలేదు. గాని, అంత మాత్రాన నన్నయకు ఇది సమ్మతము కాదని చెప్పలేము. ఇందును గూర్చి చిన్నయసూరి బాలవ్యాకరణములోనిసూత్రము చూడండి:—"యవలలు లఘ్వలఘువులు మైత్రిం బొరయు; రేఫంబులు పొరయవు" (ప్రకీర్ణ. 24) ఇందుకు గుప్తార్థప్రకాశికాకారులు ఇచ్చిన ప్రయోగము:—

సీ. ఎలమావి కొన యెక్కి ♦ తెలతెల వార్చెకో
వెలపోటుఁ గూఁకలు ♦ వెట్టనేని (రాజశేఖరచరిత్ర)

III. 125-126 "శకంధు కర్కంధులు ఆయాయి దేశమందలి నూతులకర్థము గాని, కర్కంధు రేగుచెట్టుకు అర్థము కాదు కర్కస్య అంధూః అని అప్పకవి వ్యాఖ్యవ్రాసి రేగుచెట్టు అర్థం వ్రాసినారు అంధు శబ్దము ఉకారాంతము గాని ఊకారమంతమందు లేదు. అయినా, కర్కమనగా ఏమిటో అర్థము వ్రాయరయిరి......కొన్ని సమాసములలో అచ్చులు కనిపించుటలేదు" అని కూచిమంచి వేంకటరాయడు "సుకవి మనోరంజనము" అనే లక్షణగ్రంథమందు వ్రాసినాడు. (ఇది అచ్చుపడలేదు.)

అఖండవడి.

III. 203 "తెలుగు" అనే మాసపత్రికలో (సంపుటము. I. సంచిక 9-10, 1920 సం॥ మే, జూన్—పుటలు 9-27) అఖండవడి గురించి విపులముగా ఒకవ్యాసము వ్రాయడమయినది. అది అంతా ఇక్కడ ఎత్తివ్రాయుటకు వలనుపడదు గనుక దాని సారాంశము మాత్రము సంగ్రహించి వ్రాస్తున్నాము—ఈవడి అప్రశస్తమని అప్పకవి అభిప్రాయము; గాని లాక్షణికులలో అప్పకవికి పూర్వులు—కవి

---

* ప్రథమావిభక్తిమీది పవర్ణమునకు వకారాదేశము రావలెనేమో?

జనాశ్రయకర్త, లింగమగుంట తిమ్మకవి, ముద్దరాజు రామన్న, చిత్రకవి పెద్దన్న అఖండవడి యతిభేదములలో పేర్కొని దానికి లక్షణము చూపించినారు. అప్పకవి తర్వాతి లాక్షణికులలో కూచిమంచి తిమ్మకవి తన సర్వలక్షణసారసంగ్రహములో దీనికి లక్షణము వ్రాసి కొన్ని మహాకవిప్రయోగములు చూపించినాడు. కూచిమంచి వేంకటరాయడు జగ్గకవి మనుమడు, గొప్ప పండితుడు, సుకవిమనోరంజనము అనే ఒకలక్షణగ్రంథములో అఖండవడిసాధువని మహాకవి ప్రయోగములు ఇరువైఅయిదు చూపించినాడు.

ఇంతే కాదు; వేలకొలది ప్రయోగాలు చూపించవచ్చును. అయితే పండితంమన్యులయిన పరిష్కర్తలు కవిహృదయము తెలియనీయకుండా తమ ఇష్టానిష్టములబట్టి పాఠములు తారుమారు చేసి గ్రంథములు అచ్చువేయించుచుండుటచేత వ్రాతప్రతులలో కనబడుచున్నఅఖండవళ్లు ముద్రితగ్రంథములలో కనబడకున్నవి.

అయితే, పరిష్కర్తలకు అఖండవడి అగ్రాహ్యమని ఎందుకు తోచినదంటే.—లక్షణగ్రంథము లన్నిటిలోను అప్పకవీయము మాత్రమే ముందుగా అచ్చుపడి ప్రచారములోనికి వచ్చియుండుటచేత చాలామందికి తక్కిన లాక్షణికుల అభిప్రాయము తెలియలేదు. స్వతంత్రించి లక్ష్యములు పరిశీలించి లక్షణము సరిచూచుకొనుట సుకరము కాదు; గనుక, అప్పటికి ముద్రితమై ప్రచారములో ఉన్న అప్పకవీయము మాత్రమే చదువుకొని అప్పకవిలక్షణములు వేదవాక్యములుగా పండితులు శిరసా వహించినారు. గ్రంథములు అచ్చుపడుట ఎక్కువయినకొలదిని వ్రాతప్రతులు పరిశీలించుట తక్కువయినది. ఏ లక్ష్యములను చూచి సరియైన లక్షణము వ్రాయవలసి ఉండెనో ఆలక్ష్యములను ఒకానొకరు ప్రమాదవశమున చెప్పిన దుష్టలక్షణమునుబట్టిదిద్దుటవల్ల సత్యము దూరమై పోవుచున్నది; అసత్యము బలపడి స్థిరమగుచున్నది.

అప్పకవి అఖండపడి అగ్రాహ్యమని తలచుటచేత స్పష్టముగా కనబడుచున్న అఖండవళులకు గతికల్పించవలసి వచ్చినది. అందుచేత అతడు 12 విధములయిన ఉభయవళులు పేర్కొన్నాడు. నాటినుండి

నేటివరకు అప్పకవీయమందు ఆదరణ విశేషముగా గలవారికి అఖండ వడి కనబడిన వెంటనే సాధ్యమయితే దిద్దివేయవలెననే కోరిక. దిద్ద డానికి శక్యము కాక, అన్ని ప్రతులలోను ఆప్రయోగము ఒక్క లాగేఉండి, అది మహాకవీశ్వరుని ప్రయోగమైనయెడల, ఉభయవళి భేదము మరియొకటి సృజించవలెనన్న కోరికే కాని, అఖండవడి ఒప్పుకోవలెనన్న బుద్ధి ఇంకా పుట్టకున్నది.

చ. "అని మది నిశ్చయించి......

కొనరిన సైన్యముల్ పదునొకొంటికి." (111. 211)

ఈపద్యములో "మూఁడవపాదంబునందుఁ బదునొకొంటికి నని యున్నచోట సంధిగూర్చి స్వరప్రధానవడిగాను సోమయాజులుగారు ప్రయోగించినారు." అని అప్పకవి వ్రాస్తే, అందుకు తగినట్లుగా, కూచి మంచి వేంకటరాయడు, తన సుకవిమనోరంజనములో అప్పకవి వాదము ఖండిస్తూ, 'సముదాటోప' (II. 96) అన్నపద్యములో 'ఒక్క మొగిన్' అనిన్ని, మనుచరిత్ర 'ఒకొ్కట' (II, 97) అనిన్ని, రాఘవ పాండవీయము 'లేదొక్కఁడు' (II. 93) అనిన్ని ఒకొ, ఒక వివిధ ముగా వుంటుందని వర్గయతి గలిగిన చోట్లనే చూపించినారు. ఇంకా అనేక లక్ష్యము లున్నవి. ఈకారణములచేత 'పదునొకొంటికి' అను నప్పుడు, అఖండవడి సిద్ధము. 'ఒక+ఒంటికి—ఒకొంటికి' అని అప్పకవి గారి తాత్పర్యమని తోచుచున్నది. పదద్వయవిభాగమునకు ప్రసక్తి కనిపించదు. ఆయన ముఖ్యాభిప్రాయమొకటి; పైకి వ్రాసిన దొకటి, అఖండవడి యుండదని ముఖ్యాభిప్రాయము. అందుకు నఖండవళులున్న చోట 5-6 చోట్ల దిద్ది పాఠములు వేరే కల్పించినారు. ఇక్కడ దిద్దడ మునకు శక్యము కాలేదు గనుక, ముద్దరాజు రామన్నగారిని ఆక్షే పించుటకై పయ్యెద, ఉయ్యెల, తాయెతులు—వీటిలో పదద్వయ విభాగములేనిది వ్రాసినటులనే అఖండవడిని ఖండించుటకై వ్రాసి నారు. స్త్రీపర్వంలో "క. పాండవులవలనఁ గీడొ, కొ్కండును లేదధిప నీదుకొడుకులు ధరణీ." అని ఉన్నది. దీని కేమంటారు? అఖండవడి అంగీకరించవద్దా! గాని యిది నిజముగా వర్గయతి" అని వ్రాసినారు.

ముద్రితగ్రంథములలో నిలిచిన అఖండవడి ప్రయోగములు చూడండి.

1. సంభరణప్రౌఢనిజభు+జార్గళ...
2. ఆ, లోకనమాత్రమున ముక్త+లుఁల్లసిలంగన్.
3. తంత్రము లాలకించి వసు+ధామరముఖ్యులు
4. నై, లాటమునం ఖుటిల్లెసక+లార్థము... కాశీఖండము.

శ్రీనాథుడు ఇంకా తక్కిన గ్రంథములలో సయితము అఖండవడి తరుచుగా వాడినాడు.

అచ్చుపడ్డ భాగవతములో సయితము చాలాచోట్ల అఖండవళులు కనిపించుచున్నవి.

1. వెట్టదునేత్రంబులు నెఱ్ఱగావు నిజజూ+టార్ధేందుఁడుఁ (VIII.)
2. కాం,తాకారంబు జగన్నిమజ్జనముగ+న్నః (VII.)
3. ర,క్షైకారంభకు భక్తపాలనకళా+సంరంభకుఁ (I. I.)
4 లో, కైక శరణ్యమోయభయ+కారణ (X.)
5. కన్నుల, కళలార్థలాభంబు+గలుగుచుండు. (X.)

భారతములో అఖండవళ్లు లేవని కొందరికి భ్రమ; గాని, లేక పోలేదు. అచ్చుపడ్డ ప్రతులలో చూస్తే కనబడవు; గాని వ్రాతప్రతులలో అనేకముగా ఉన్నవి. అచ్చుపడ్డవాటిలోకూడా కొన్ని కనబడుచున్నవి. 'పదునాకొంటికి' గలచోట "అని మది నిశ్చయించి" అనే పద్యములో అఖండవడి సిద్ధము గదా.

"వీరలు దైవశక్తిఁ బ్రభ+వించిన వారనుటేమిసందియం
బీరమణీయకాంతి నుప+మింపఁగ......"

ఇందులో ఇంచుగాగమ సంబంధియైన ఇకారము విరగదంటే రెండవచరణములో అఖండవడి సిద్ధము; విరుగునంటే, మొదటి చరణములో అఖండవడి సిద్ధము.

ఇంచుగాగమ సంబంధియైన ఇకారము విరగదని అప్పకవి అభిప్రాయము; గాని అతని అభిప్రాయమునకు విరుద్ధముగా మహాకవి ప్రయోగములు కలవు.

1. ఏను దియ్యమున న+టించిన (నృసింహపు. I.)
2. ప్రాటించి ధరించి పొందు ఘటి+యించి (భాస్క రా. యుద్ధ.)
3. ఇరువురగదా ధారగొని భుంజించుట యొప్పున్ (పద్మపు. II. 93)
4. ఎక్కఁ బఠించునంతకు వ+రించుట (పద్మపు. III. 170.)

భారతము వ్రాతప్రతులలో కనబడుతూ ఉన్న అఖండవళ్లు చూడండి:—

1. సురరాజు నెడలో, నిడుకొని యేకాగ్రబుద్ధి+నిష్ఠాత్ముండై (ఆది. V. 120)
2. మేముక్, నీవిద్యలెల్లఁ జూపుదు
మీవీరులు సూచి మేలు+మేలని పొగడన్. (ఆది. VI. 33)
3. సూవె మనంబునఁ దలంచు+చుండుదు నేనున్ (ఆది VI. 35)
4 విమలమతీ నీకొడుకునట్టు+లలయంగ జనున్. (ఉద్యో. II. 74)
5. ఘుస్మరుఁ డగుచున్న వాని దివి+జారి (అర. VII. 357)
6. నామనమార దీని గని+నప్పుడె...... (సౌప్తి. II. 96)
7. జనావళి పురజనులు హాస్తి+నాపురమునకున్. (ఆశ్వ. IV. 93)

ఇంకా అనేకముగా ఉన్నవి; గాని, పరిష్కర్తలు అచ్చులో కనబడకుండా తమ ఇష్టము వచ్చినట్లు దిద్దివేసినారు. కొన్ని చోట్ల అర్థము పాడయినది.—

సీ. నీలజీమూతంబు లీల నాక్షేపించి, నల్లనైతోఁ దెంచు+నట్టి తనువు. (ఆది. VI. 22)

అని ఉంటే, 'అట్టితనువు' కు బదులుగా నల్లగృహము అని అచ్చు వేయించినారు. దీనికి అర్థమేమి?

III. 271 అభేదవిరతులలో వబలకు, లడలకు, లళలకు, ళడలకు అభేదవర్గవిరతులలో వపఫబభలకు యతి చెల్లవచ్చుననిన్ని రలలకు మాత్రము యతి చెల్లకూడదనిన్ని అప్పకవి అభిప్రాయము. "రలయోరభేదః" అని కూడా సూత్రమున్నదే. లక్షణవిలాసమువారిని ఆక్షేపించి వారిచ్చిన రెండు పద్యములలోను, రేఖాశబ్దము లేఖాశబ్దముగా చదువవలెను. అని అప్పకవి విధించి చెప్పుటకు ఆధారము కన

బడదు. రూపాంతరము లున్నందున ఏదో ఒకరూపమునే విధించుటకు ప్రయోజనము తనమతము సాధించుకోవడమే కాని, మరియొకటి కానట్లు కనబడుచున్నది.

రూపాంతరములు లేని లక్ష్యములుకూడా ఉన్నవి.

1. రాయంచ కాళ్లు దాఁలకయమున్న (వసుచరిత్ర)

2. లీలాహాస్యకళా ప్రసంగముల నుఁద్రేకించి...

(కాశీఖండము VI. 20)

III. 357 స్వవర్గజప్రాసమునకు అప్పకవి ఇచ్చిన లక్షణములో "ండ, ంట" లకు ప్రాసము చెల్లునని చెప్పియుండలేదు అదిగాక, తిక్కన సోమయాజి "ఆకొండు" అనే ప్రయోగించి ఉండవచ్చును. "మార్కొండు" మొదలయిన శబ్దములున్నవి

III. 366 లడలకున్ను ళడలకున్ను ప్రాసము చెల్లునని రూపాంతరములు గల మాటలున్న పద్యములనే అప్పకవి ఉదాహరించినాడు.

వెడలి—వెలలి, దడము—దళము, ప్రీడ—ప్రీళ.

రేఖా.—లేఖాశబ్దముల గురించి అతడు చెప్పినట్లే చెప్పి రలల యతి అతడు ఖండించినట్లే ఈ అభేదప్రాసము ఖండించవచ్చును; గాని, మాకు రెండున్ను సమ్మతమే.

రూపాంతరములు లేని పదములుగల లక్ష్యములున్నవి:—

చ. అలజడిఁ బొందఁగాఁ దగని యట్టిది ద్రౌపది మేరుకల్పులం
గొడుకుల............ (శాంతి. I. 202)

చ. పడి తెలివొంది లేచి పరిబాష్పజలంబులు మేనుగప్పఁగాఁ
బడఁతుక............కోర్చిన
న్నలజడి (మార్క..)

III. 378 "ధూర్తులైన కవులు కల్పనఁ జేసి
యొప్పిదంబు లనుచుఁ జెప్పరాదు."

అని వీథినాటకమునం దొకపద్యమున్ను, రామాయణమునం దొకపద్యమున్ను చూపించినాడు. వాటిలో తనమతము నిలబెట్టుకొనుటకు పాఠాంతరములనైనా చూపించలేదు. ఇంతకు ముందు "కర్ణాట" శబ్దమునకు శ్రీనాథుని వీథినాటకమందలిపద్యమున్ను, అనేకస్థలములందు

రామాయణమందలి పద్యములున్ను ఉదాహరించి ఈగ్రంథములు రచించిన మహాకవులను "ధూర్తులయిన కవులు" అనివ్రాయుట అతి సాహసము. సభాపర్వములో నన్నయయే ఇట్టి ప్రాస ముంచినాడు.

ఉ మండిత సూర్యరశ్మి... ..(గట, స్యందిసుగంధి..." సభా. II. III.

ఈపాఠము అహోబలీయమందున్నది; కొన్ని వ్రాతపుస్తకములలో లేదు; అచ్చుపడ్డ ప్రతులలోను "మందిత సూర్యరశ్మి..." అని దిద్ది ఉన్నది.

IV. క్రౌంచపదము (పుట. 250)

క్రౌంచపదీవృత్తమ్మునఁ జెన్నారఁగఁ బలుకు దురిలఁగవి.

ఇందులో విశ్రమాక్షరములు అప్పకవి తాను III 110-111 లో విధించినట్లు నిలిపినాడు కాదు. చూడండి.

ఆ. "ఒక్కపదములోనఁ బెక్కు విశ్రమములు
జఱుగుచోట మొదల జడ్డలున్న
నడుగు వెడలు దనుక నందొక్కటియె కాని
యుండ దొకటనదియు నొకట నిదియు." III. 111

IV. 223-224 అప్పకవి చెప్పిన శరభక్రీడలో నాలుగు పాదములున్ను చంద్రశ్రీవృత్తచ్ఛాయనే నడుచుచున్నవి. విశాలవృత్తము సమవృత్తములలో వేరొక్కలేదు. అది ఎట్లు నడుచునో చెప్పలేదు.

IV. కేతుమతి (216), వేగవతి (217), వియోగిని (218), పరావతి (219), వీణారచనము (219), ఉద్ధతము (230), మణిదీపిక (233) మొదలయినవాటికి వివరణవచనములు లేకపోవుటచేత అవి ఎట్లునడుచునో సులభముగా తెలియదు.

IV. 231 మూడవచరణములో గణభంగము. తుదిగణము యగణమై ఉండవలెను. మావద్దనున్న వ్రాతప్రతులలోను పూర్వముద్రణములందును ఇట్లే ఉన్నది. ఇటువంటి ప్రమాదములు మరికొన్ని కలవు; ఉన్నచోట పుట అడుగున చూపించినాము.

సీసములు.

IV. 335 ఈసీసభేదముల గురించి లాక్షణికులందరున్ను ఒక్క విధముగా చెప్పలేదు. అందరిలోను ఎక్కువభేదములను పేర్కొన్న వాడు అనంతుడు; అతడు పదిభేదములను చెప్పినాడు.

1. సమసీసము:—(సామాన్యసీసము; విశేషలక్షణమేమీ లేదు)

2. సర్వతఃప్రాససీసము:—(అన్ని చరణములలోను ఒకే అక్షరము ప్రాసయతులు గలది. అనగా 24 చోట్ల ఒకటే ప్రాసాక్షరము; అక్షరమైత్రివడి పాటించ నక్కరలేదు)

3 అక్కిలి ప్రాససీసము:—(పెద్దపాదములందుగల 8 ఖండములలోను గీతి నాలుగుపాదములలోను రెండవ అక్షరములు ఒకే ప్రాసాక్షరము కలిగిఉండవలెను. ఇదిగాక సర్వత్ర అక్షరమైత్రివడి నియమము పాటింపవలెను. అనగా, 12 చోట్ల ఒకటే ప్రాసాక్షరముగల అక్కిలి వడి సీసము.)

4 (సమ) ప్రాససీసము:—(నాలుగు పెద్దపాదములందును ఎత్తుగీతిలో బేసిపాదముల రెంటను రెండవ అక్షరములు ఒకే ప్రాసాక్షరము కలిగి ఉండవలెను. ఇదిగాక, సర్వత్ర అక్షరమైత్రివడి నియమము పాటించవలెను. అనగా 6 చోట్ల ఒకటే ప్రాసాక్షరముగల అక్కిలి వడిసీసము.)

5 వృత్తప్రాససీసము:—(పెద్దపాదముల నాల్గింట మాత్రమే వృత్తముల కున్నట్లు ప్రాస ముండవలెను. లక్ష్యమునుబట్టి సర్వత్ర వడి నియమము పాటించ నక్కరలేదు.)

6 అవకలిప్రాససీసము:—(అన్ని చోట్లను ప్రాసయతినియమము మాత్రమే కలది.)

7 అక్కిలివడిసీసము:—(అనిచోట్లను వడినియమమే కలది.)

8 వడిసీసము:—(అన్ని చోట్లను వడినియమ ముండవలెను; అంతేకాక, పాదాదినున్న వర్ణముతో మైత్రిగల వర్ణములే పాదము పొడువునను యతిస్థలములందు రావలెను)

9 విషమసీసము:—(ఉత్సాహ, గీతపద్యమున్ను కలిసినది.)

10 సర్వలఘుసీసము:—(ఇందులో ఇంద్రగణములకు బదులుగా అయిదులఘువుల గణము లుండును.)

వీటిలో 1, 2, 4, 6, 7, 9,10—సీసభేదములు అప్పకవీయములో ఉన్నవి; అయితే, పేళ్లలో కొద్దిగా భేదమున్నది. అనంతుని (సమ) ప్రాససీసమునకు, అప్పకవి ఇచ్చిన వృత్తప్రాససీసము (పూ. ము. అక్కలి ప్రాససీసము) సరిపోవును. అనంతుని అవకలిప్రాససీసమునకు అప్పకవి ఇచ్చిన అవకలివడిసీసము సరిపోవును. అప్పకవి, "ఆదినేవడి నిల్పి రావదేపదమెల్లఁజేయ నయ్యది వడిసీసమనఁగ" అని. అనంతుడు తన వడిసీసమునకు "మునుగైకొన్న యతిపాదమందెల్ల నడరిన వడిసీసమనఁగఁ బరగు" అని చెప్పినట్లే చెప్పి, అందుకు లక్ష్యముగా ఇచ్చిన పద్యములో ఆ లక్షణము పాటించలేదు గనుక, అప్పకవి ఇచ్చిన వడిసీసము అనంతుని అక్కలివడి సీసమునకు సరిపోవును; గాని, అనంతుని వడిసీసమునకు సరిపోదు.

ఇంతకున్ను ఈసీసభేదములు కవులు ఎంతమట్టుకు తమకావ్యములలో చూపించినారో విచారణీయము. "సప్తవిధము లివియ శబ్దశాసనుండు, పంచమామ్నాయ ఫక్కిలోఁ బల్కెఁగాని, కడమ కవులాఉసీసము ల్విడిచిపెట్టి, చెలఁగి సమసీసపద్యమే చెప్పినారు" అని అప్పకవి వ్రాసినాడు; గాని ఇది సత్యమునకు మిక్కిలి దూరము.

నన్నయసీసభేదములు.

నన్నయ అనేక విధములయిన సీసములు వ్రాసినమాట వాస్తవమే కాని, అతడు పాటించిన సీసభేదములు అనంతుడు, అప్పకవి మొదలయిన లాక్షణికులు ఏర్పరచిన లక్షణములను అనుసరించి లేవు. అప్పకవి చెప్పిన ఏడువిధముల సీసములలోను సమసీసము, సర్వతగప్రాససీసము, విషమసీసము, సర్వలఘుసీసము నన్నయభారతములో కనబడలేదు. వడిసీసము (అనగా, సర్వత్ర అక్షరమైత్రివడి నియమమే కలది), అవకలివడిసీసము(అనగా, సర్వత్ర ప్రాసయతి నియమమే కలది), ఈరెండువిధము లయినసీసములుమాత్రము నన్నయ తరుచుగా వాడినాడు. రెండుసీసములలో (II. 21; III. 27 ఆనందము) అనంతుడు చెప్పిన వృత్తప్రాస సీసలక్షణము కనబడుచున్నది. ఆ రెండింటిలో ఒకదానియందు (III. 27) ఒకేప్రాసాక్షరము సీసపాదముల నాల్గింటను, ప్రతిపాదమందు నాలుగుచోట్లను (అనగా 16 చోట్ల) ఉన్నది; రెండవదానియందు (II. 21) ఒకే ప్రాసాక్షరము సీసపాదముల

నాల్గింటను ప్రతిపాదమందు రెండు చోట్లమాత్రమే (అనగా ఖండమున కొకటిచొప్పున 8 చోట్లు) ఉన్నది ఎత్తుగీతులలో ప్రాసాక్షరములు భిన్నముగా ఉండుటచేత అప్పకవి చెప్పిన వృత్తప్రాసమునకు భిన్నముగా ఉన్నవి. అనంతుని వృత్తప్రాసమునకు సరిపోవుచున్నవి; గాని, అతడు చెప్పని విశేషనియమములు కూడా కలిగి ఉన్నవి.

నన్నయసీసములు ఎన్నివిధములుగా ఉండునో ఈదిగువను ఒక పట్టికలో చూపిస్తున్నాము.

1 సీ. యతి	2 సీ. యతి	3 సీ. యతి	4 సీ. యతి
గీ. యతి	గీ. ప్రాస	గీ. యతి । ప్రాస	గీ. ప్రాస । యతి
5 సీ. ప్రాస	6 సీ. ప్రాస	7 సీ. ప్రాస	8 సీ. ప్రాస
గీ. యతి	గీ. ప్రాస	గీ. యతి । ప్రాస	గీ. ప్రాస । యతి
9 సీ. యతి । ప్రాస	10 సీ. యతి । ప్రాస	11 సీ. యతి । ప్రాస	12 సీ. యతి । ప్రాస
గీ. యతి	గీ. ప్రాస	గీ. యతి । ప్రాస	గీ. ప్రాస । యతి
13 సీ. ప్రాస । యతి	14 సీ. ప్రాస । యతి	15 సీ. ప్రాస । యతి	16 సీ. ప్రాస । యతి
గీ. యతి.	గీ. ప్రాస	గీ. యతి । ప్రాస	గీ. ప్రాస । యతి

ఇందుకు తెలివిడి:—

1. సీ. యతి / గీ. యతి అంటే సర్వయతిసీసము; అన్ని చోట్లను వడి నియమమేకలది; అనంతుని అక్కిలివడిసీసమునకుగాని అప్పకవి లక్ష్యముగా ఇచ్చిన వడిసీసమునకు గాని సరిపోవును.

2. సీ. యతి।ప్రాస / సీ. యతి।ప్రాస అంటే, సీసపాదముల నాల్గింటను ప్రతిదానిలోను మొదటిదళమందు యతిన్ని, రెండవదళమందు ప్రాసమున్ను,

గీతపాదములు నాల్గున్ను రెండువరుసల నుంచగా మొదటిదళమందు అనగా ప్రథమ తృతీయచరణములందు యతిన్ని రెండవ దళమందు అనగా ద్వితీయ చతుర్థచరణములందు ప్రాసమున్ను ఉండును.

ఇట్లే తక్కిన సీసభేదములు తెలుసుకోవచ్చును.

ఈ 16 సీసభేదములలో 12, 14, 15 విధములయిన సీసములు మాత్రము నన్నయభారతములో కనబడలేదు.

నన్నయభారతములో ఉన్నసీసములన్నీ 251 వీటిలో ఎన్నెన్ని ఏయే సీసభేదముల ననుసరించి ఉన్నవో దిగువను వివరిస్తున్నాము.

(1) 158; (2) 3; (3) 2; (4) 2; (5) 3; (6) 33;

(7) 1; (8) 4; (9) 16; (10) 5; (11) 1; (13) 21; (16) 2.

ముద్రిత గ్రంథములలో చూచినయెడల కొన్ని పద్యములలో ఒక్కొక్కచోట క్రమముతప్పినట్లు కనబడును; గానిసరియైనపాఠములు చూచినయెడల అవి నియమమును అనుసరించి ఉన్నవని చెప్పవచ్చును. ఇందుకు దృష్టాంతముగా ఒక్కటిమాత్రము ఇక్కడ చూపిస్తున్నాము.

"సీ ఇన్నలోపాఖ్యానం మెప్పుడు......(అర. II. 230)" అనే పద్యము సర్వయతిసీసము; మొదటి సీసభేదమునకు లక్ష్యము. అయితే, ముద్రితగ్రంథములో మూడవచరణము "నుతచరిత్రుఁడైన ఋతుపర్ణుఁ గీర్తింప" అని ఉండుటచే క్రమము తప్పినది. గాని, ఈపాఠము నన్నయపాఠము కాదు. తాళపత్రప్రతులలో 'ఋతుచరిత్రుఁడైనం ఋతుపర్ణుఁ గీర్తింప" అనిన్ని "ఋషిచరిత్రుఁడైనంఋతుపర్ణుఁ గీర్తింప" అనిన్ని ఉన్నది. ఈపాఠములు వావిళ్లవారి ప్రతిలో (చూ. పుట. 76 సం. 2) కూడా సూచించినారు.

ఈవిధముగానే సరియైనపాఠములు చూచుకొని నన్నయ చెప్పిన సీసములన్నీ పైని చెప్పిన భేదములకు లక్ష్యములుగా ఉన్నవని గ్రహించవచ్చును.

అప్పకవి చతుర్థాశ్వాసమందు కనబరచిన వృత్తముల పట్టికలో గాని, లక్ష్యలక్షణ పద్యములలోగాని తానే ఇతరస్థలములందు వాడిన వృత్తములలో కొన్ని పేర్కొనలేదు. వాటి నిక్కడ పేర్కొని వాటి లక్షణము చూపిస్తున్నాము.—

1. సరోజవృత్తము (8-వ ఛందము) ∪ | ∪ | | ∪ | ∪
2. దరధ్వనితాళము (6-వ ,,) ∪ | ∪ | | | (లఘ్వంతము)
3. రతీ (8-వ ,,) ∪ | | ∪ | ∪ | ∪

వృత్తముల వివరణములో దీనికి "నాగరనామవృత్తము" అని వేరే పేరుకలదు.

4. నీలోత్పల (9-వ ,,) ∪∪ ∪∪ ∪ | | ∪∪
5. అంబా (11-వ ,,) ∪ | | ∪ | | ∪ | ∪ | ∪
6. పద్మ (13-వ ,,) | | ∪ | | ∪ | | ∪ | ∪ | ∪
7. (నరక) పుష్పిణీ (14-వ ,,) | | | | | ∪ | ∪∪ | ∪∪ | ∪
8. వాణీ (17-వ ,,) ∪ | ∪ | | | ∪ | | ∪ | | ∪ | ∪ | ∪

పాఠాంతరములు.

పుట అడుగున చాలాచోట్ల పాఠాంతరములు చూపించినాము. అయితే, ఈగ్రంథముద్రణము పూర్తికాక మునుపు ఓరుగంటి వారి ప్రతి జాగ్రత్తగా పరిశీలించుటకు అవకాశము చాలనందున ఆప్రతి దొరికిన లాభము పూర్తిగా పొందలేకపోయినాము. గనుక, దానిలోని పాఠాంతరములు మొదలయినవి కొన్ని ఈదిగువను చూపిస్తున్నాము.

పద్యసంఖ్య.	ఈగ్రంథములోనిముద్రిత పాఠము.	ఓరుగంటివారిప్రతిలోని పాఠము.
పీ. 13	వన్నియను	వన్నెయును
46	ద్రాక్ష	దాక్ష
50	తెనుఁగుటీక	తెనుఁగుఁడీక
100	శ్రుత	శ్రుతి
101	గంగాసమనాగ	గంగానదిచెంత
I. 3	(తర్వాతిశ్లోకములో) వాగర్థా	శబ్దార్థా
9	దెనుఁగు(న)కావశ్యకంబిది	దెనుఁగునకవశ్యకంబిది
31	(మూ. సూ. 2) వాగర్థా	శబ్దార్థా*

* ఈపాఠమేసరియైనది. క్రిందిపద్యములో "కృతికి నెప్డు శబ్దార్థముల్ రెండు వలయు" అని అప్పకవి వ్రాసినాడు.

II. 425	దోడతెవ్రులు	దొడ్డతెవులు
III. 188	చెల్వకు	చెల్వల
210	ను సముజ్వలదు	ఁగుల భూమిధరో
215	బాలింత	బాలెంత
231	భక్షించుచున్నాఁడు	భక్షింపుచున్నాఁడు
297	సుదంతిని	సుదంతను
304	దగు	గను
315	చేష్టలును నోట	చైఁదములు నోట
336(తర్వాత)	మధుసేవనము	మధుసేనము
348	చైత్య	శైత్య
360	హారులు నాతని	హారిమములతని
IV. 1	వాసై కేశ్వర	వాసై లేశ్వర *
77	గారాపు	గారాబు
120	శిపి	శివి
121	స్థిరాంబుదహాన	ధరాంబుదహాన
149	నలుబది	నలువది
పుట 247	(కరిబృంహితములో)	
	చిననాడుశకలుని	చిననాఁడయసురుల
IV. 243	చారుహాసిక	చారుహాసికి
	చారుహాసికల్	చారుహాసికుల్
24	నంబరము	సంబళము

265 ఈ తేటగీతికిబదులుగా ఓరుగంటివారిప్రతిలో

ఆ. "పరగఁ గందము మఱి ♦ పథ్యయు విపులయుఁ
జపలయుముఖచపల ♦ జఘన చపల
యనఁగ నాలువిధము ♦ లై కందపద్యంబు
లఖిల సుకవికృతుల ♦ నలరుచుండు."

---

* అప్పకవి ఏలేశ్వరునే ఉద్దేశించి ఉండును. 'లే' 'వే' వలె కనబడుటచేతనే కాబోలు పూ. ము. (1859) లో 'వాసైవేశ్వర' అని ఉన్నది.

అని ఉన్నది. *

IV. 300	నలివిరమణములు	నాటివి రామము
	నుజగణము	జకారము
	కలిరమణము	గోవిందా

336 ఇది (ఓ) లో చాలా భిన్నముగా ఉన్నది.

"సురపతులాఱ్గురిపై భా
స్కరులిద్దఱు సీసదీర్ఘ ♦ చరణమున కగుఁ
జరణాది పంచమాదియు
విరమములై రెంటిరెంటి ♦ వెలయఁగవలయున్."

342 సామంబుగా మించి—గావించి మైత్రికి ♦ సావరింప
మైత్రికి ♦ నామతింప

374 నారతమే తెంచు నారతమునువచ్చె

378 మొదట రెండుచరణములు(ఓ)లో భిన్నముగా ఉన్నది.

"నానా నన నా నున్నా
నూనను నిన్నన్న నేను ♦ నున్నని నినన్నై,,

V. 17	లేకుండ నొకట	లేకుండు నొను
29	జనియెసుమ్ము	జనియెఁజుమ్ము
69	షడ్జం	పంచం
	-స్మిరలు	-స్మిరును
72	కమికెడు	కైఁకెఁడు
87	గానసిది	గానయిది

* "మఱి" లోని రేఫము అప్పకవి మతమున శకటరేఫమే కాని రేఫము కాదు గనుక, పూర్వముద్రణములోని పాఠమందు 'రఱ' లకు చెప్పి ప్రాసయతి స్వమత విరోధములు సూచించుచున్నదని అముద్రితగ్రంథ చింతామణిలో (సం. 13. 1900 సం. 2) ఒకరు ఆక్షేపించినారు. సరియైన పాఠము దొరకనప్పుడు కవిని అన్యాయముగా దూషించవలసి వచ్చుననుటకు ఇది ఒక దృష్టాంతము. ఇట్లే (చూ. శుద్ధపత్రిక) IV. 245; V. 106 లో కూడాను.

116	భూమిసురులు	భూమిసురలు†
130	(తర్వాత)	

పదమధ్యద్రుతలోప బింద్వాదేశములు—ద్రుతాదేశబిందువు.

143	వ్రేపల్లెను	రేపల్లెను
	నీరజగర్భుండు	నీరేజగర్భుండు
149	నరకపుష్పిణీ	పుష్పిణీ
158	శ్రీవాసు	శ్రీదేవి
162	వెలింగెడి	వెలుంగెడి

II. 304 (తర్వాతను) ఓరుగంటివారి ప్రతిలో ఆరుశ్లోకములున్ను మరియొక చక్రమున్ను ఉన్నవి.

ఆద్యగ్ని రుద్ర నవలోచన వేదసంఖ్యా
మార్తండ దిగ్గృతు గజేషుచ షోడశేషు,
ద్వైవస్వతేషు తురగేషుచ వాసవేషు
శేషం త్రయోదశపదం విదధాతి విద్వాన్. 1

నామాద్యక్షర మారభ్య మంత్రాద్యక్షర గణ్యతే,
సిద్ధసాధ్యసు సిద్ధారీన్ ప్రాదక్షిణ్య క్రమేణతు. 2

సిద్ధ సిద్ధో యథోక్తస్తు ద్విగుణాత్ సిద్ధసాధ్యవాన్,
సిద్ధసు సిద్ధోర్ధ జపాత్ సిద్ధారి ర్హంతి బాంధవాన్. 3

ద్విగుణాత్ సాధ్య సిద్ధస్తు సాధ్యసాధ్యో నిరర్థకః,
సాధ్యసు సిద్ధోర్ధ జపాత్ సాధ్యారి ర్హంతి గోత్రజాన్. 4

సుసిద్ధ సిద్ధోర్ధ జపాత్ తత్సాధ్యస్యాధితో జపాత్,
గ్రహణాత్ తత్సు సిద్ధస్తు తదరిర్ జ్ఞాతిహా భవేత్. 5

అరి సిద్ధస్సుతంహన్యా దరిసాధ్యస్తు కన్యకాం,
పత్నీ మరి సుసిద్ధస్తు శత్రుశత్రు రథాత్మహా. 6

ఇతి మంత్రార్హాణాక్షర ఫలనిర్ణయః.

---

† కాశీఖండములో క్షితిసురలు.

౧ అకథహ	౫ ఉజప	౨ ఆఖదళ	౬ ఊచఫ
౧౩ ఓడవ	౯ ౠఝమ	౧౪ ఔఢశ	౧౦ ౡఞయ
౪ ఈఘన	౮ ఋజభ	౩ ఇగధక్ష	౭ ఋఛబ
౧౬ అఃతస	౧౨ ఐఠల	౧౫ అంణష	౧౧ ఏటర

III. 277 తర్వాతనున్న వచనము చివరను (ఓ) లో ఈవాక్యములున్నవి:—

"లంబాలక మవలంబే తం బాలం తను విలగ్న జంబాలమ్" అని లీలాశుకుల ప్రయోగమున్నది; గనుక, లంబాలక శబ్దమే యిక్కడ సిద్ధము."

III. పుట 180 గర్భకందము తర్వాత (ఓ)లో గర్భగీతి మరల విడిగా వ్రాసి ఉన్నది.

VI. 327 "నాభీల కంస సంహారునందు" అని (ఓ) లో 6-వ చరణముగా ఉన్నది; దీనితో పద్యము పూర్తిగా ఉండును.

VI. పుట 292 మాలికాబంధము. 2 తర్వాత ఛురికాబంధమున్ను, షోడశదళచక్రమున్ను కలవు. అవి ఈగ్రంథమందు పొర

ఛురికాబంధము



సరోజవృత్తము. చేసితౌసిరి సిల్లుచే
వాసివా దరిచేరిరా
రాసుతా దిని బోసిగా
గాసి బోనిదితాసురా.

షోడశదళచక్రము. *



సింహరేఖావృత్తము.
రామరాత్రీరాగరాధా
రామరాణా రాకరానా
రామరాజీ రాచరాజా
రామరాజీరావురాచక్ర.

---

* ప్రతి చరణములో నాల్గవ అక్షరము దీర్ఘాంతముగానే ఉన్నదిగాని; అప్ప కవిచెప్పిన లక్షణము ప్రకారము హ్రస్వమై ఉండవలెను. (చూ. పుట. 224)

శ్రీ ర స్తు.

అప్పకవీయము.

పీ ఠి క.

శ్రీయం బ్భూమియు నాఁగఁ బ్రాచిని బ్రతీచిన్ రుక్మిణీదేవి స
త్యాయోషామణియుం న్మహోత్సుకత సేయ న్మంగల న్మోద్భు[1]ఁగే
ల్దోయిం దార్క్ష్యమరుత్సుతు ల్గొలువ శ్రీదుండేలునప్రోవేలు మో
మై యాకామెపలి న్వసించు హరి నిత్యంబు న్మముంబ్రోవుతన్. 1

తే. కమల యెందున దనరూపు గాంచి యలిగి
యాత్మతరళాంతరమున నిజాధినాథు
తను వతఁడు చూపఁ గని చిత్తమునఁ జెలంగు
నట్టికౌస్తుభమణి హృదయమునఁ దలఁతు. 2

క. వననిధినందన కుయ్యేల, యనువునఁ దనరారి వారిజాక్షునివక్షం
బున నొప్పువైజయంతీ, వనమాలిక నా కొసంగు [2]వాగ్వైభవమున్. 3

తే. కౌస్తుభంబును వనమాలికయును దనకు, దిగువగా నొప్ప నొసలిపై దిద్దినట్టి
తిలకమునకు సమంబుగా వెలయునట్టి, చక్రి శ్రీవత్సచిహ్నంబు సంస్మరింతు. 4

మ. ధరఁ గాళిందితటంబునం గలుగుబృందాకాననాంతంబునం
బరితోషాతిశయాళిమోహమున గోపస్త్రీమణుల్ గుంపులై
హరిఁ జేరం జనుదెంతు రెందుఁ జనుదెం చానాద మాలించి స
త్వరయానంబులతోడ నట్టిమురళిన్ వర్ణింతు నిష్టాప్తికిన్. 5

సీ. పాంచజన్యం బనఁ బరఁగి దైత్యారాతి[3]యెడమను పైకేల నెసఁగు నెద్ది
మొగి సుదర్శననామమునను [4]మాధవుదక్షిణాగ్రహస్తంబున నమరు నెద్ది

---

1 కే. 2 వాంఛితఫలమున్ (వా). 3 యెడమను బయికేల నమరునెద్ది (వా).
4 కృష్ణుని (వా).

N. B. (వా) వావిళ్లవారిప్రతి. (ప) పరవస్తువారిప్రతి. (పె) పెండ్యాలవారి ప్రతి యని గ్రహించునది.

కౌమోదకీసంజ్ఞ గని కృష్ణుదాపలిరెండవకరమున నుండు నెద్ది
నందకం బను పేర నారాయణునికుడిక్రిందటిచే వెలుఁగొందు నెద్ది

తే. శార్ఙ్గ మనఁ దనరారి కేశవునివామ, బాహుయుగమూలమునఁ గనుపట్టు నెద్ది
యట్టికూరిమైదుకైదువు లబ్జచక్ర, ఘనగదాఖడ్గచాపముల్ మనుచు మమ్ము. 6

తే. కాలమేఘమునందుఁ బ్రకాశ మొందు, కాఱుమెఱుఁగు తెఱంగునఁ గైటభారి
యంసములపై వెలుంగుపీతాంబరంబు, బంగరుచెఱంగు మాకు శుభంబు లొసఁగు. 7

క. బాలతమాలాగ్రమునం, గ్రాలుశచీనాథుకార్ముకంబో యనఁగా
నీలఘనదేహుఁ డగుగో, పాలుతలన్ మెఱయుంబర్హిబర్హము నెంతున్. 8

క. భువనగకచ్ఛపకిరిమా, నవసింహాదిత్యభృగుజననరాఘవయా
దవబుద్ధకల్కు లను కే, శవుపదిరూపములు మది నజస్రముఁ దలఁతున్. 9

శా. శ్రీమన్మందకటాక్షవీక్షణము పైఁ జిల్కం బయోజేక్షణుం
డామోదంబున నర్మగర్భసరసేష్టాలాపముల్ వల్కఁగా
వేమాఱుం దరహాసమాననమున న్విప్పొందఁగాఁ గొల్చుశ్రీ
భూముల్ నిచ్చలు మా కొసంగుదురు సంపూర్ణంబు గా నిచ్చలన్. 10

క. దాంతు హరిచరణవర్తి, స్వాంతు రసాతలనిశాంతు నత్యంతదయా
వంతు సమతీతవిధిక, ల్పాంతుఁ బరమశాంతు నయ్యనంతుఁ దలంతున్. 11

తే. నామదిఁ దలంచెద సుపర్ణనామధేయు, మురహరవిధేయు నమరసమూహగేయుఁ
గనకనిభకాయు భక్షితకాద్రవేయు, వక్త్రకాంతిజితాత్రేయు వైనతేయు. 12

క. తిన్ననివేత్రము కలుముల, కన్నియ పన్నియను హస్తకమలతలమునం
జెన్నొందు జగము మనిపెడు, వెన్నునిదళవాయిఁ దలఁతు విష్వక్సేనున్. 13

ఉ. పాయక కొల్తు రామజనపాలుఁడు జానకిఁ జూడ నంపుచోఁ
దోయధి గోష్పదంబుక్రియఁ దోఁపఁ జిరాలున దాఁటి లంక క
త్యాయతలీలఁ బోయి దివిజారుల దోమలఁబోలెఁ బట్టి బా
హాయతశక్తిఁ గొట్టి సతి నారసి తద్విభుఁ గన్నమారుతిన్. 14

క. శుక భీష్మ విభీషణ శౌ, నక రుక్మాంగద వసిష్ఠ నారద బక దా
ల్భ్య కిరీటి పుండరీకులఁ, బ్రకటితహరిపాదపద్మభక్తులఁ దలఁతున్. 15

వ. అని యివ్విధంబున. 16

క. సాతతహేతి పరిజన, వ్రాతంబుగ శేషశయను వనరుహనయనున్
ఖ్యాతిగ "న హరేస్తు పర, స్త్రాత" యనుట దెలిసి కృతి మొదలఁ దలఁచి వెసన్. 17

బ్రహ్మాది స్తవము.

చ. తనజనికారణం బయినతామరకుఁ హితుఁ డౌటఁ జే వికర్తనునకు వేయిఘృష్టు లిడ దానికి శత్రుఁడు గాన నేణచి
హ్నునకుఁ బదేను జేసి యవియుం శిఖిభానుమయూఖామరాళిచే
నిన యొక టప్పు డైగొనను దిద్దను జేయువిధాతఁ గొల్చెదన్. 18

క. శారద విద్యాజాలవి, శారద నను బ్రోచుకొఱకు సారె భజింతున్
శారదనీరదనారద, పారద[1]వరహారహీరపాండుశరీరన్. 19

చ. కడుకఁ నంబు నద్రులు జగంబుల నందున సంభవించి పెం
పడర నినుం గిరంచు వశమా యని సన్నిపు డంటివే కదా
పడిఁ గనకాద్రి చాపముగ వంచిననీకు హిమాద్రిజాత యా
పడఁతిఁ గిరంచు టెంత యనుపార్వతి మెచ్చుశివుం దలంచెదన్. 20

చ. పరిణయవేళయందుఁ దనపాదముఁ బట్టుక సన్నెకంటిపైఁ
చిరముగ మోపి కంతునకుఁ [illegible] యందు నీలకం
ఠుఁడు దరస్మితుం డగుటఁ బద్మలయాహిమశైలాగ్రరస్నసుం
దరముఁగరంబునం గని యెద స్మైద వందుభవానిఁ గొల్చెదన్. 21

చ. తనుఁ గని యొక్కయెత్తునను దత్తుఁడయా న్నిటలాక్షుఁడు స్మదం
బున నిరుచెక్కులుం గదిసి ముద్దు గొనంగ నొకింత నెమ్మొగం
బునుపుగ వెన్కకుం దిగిచి యున్న వహీశపరస్పరాస్యచుం
బనములు దప్పిపం డ్రులకుఁ [illegible] ర్చు[2]గజాస్యు నెన్నెదన్. 22

చ. జననిఁ గొల్వ వచ్చు [illegible] సంభవం
హానుము [illegible] గాంచి [illegible] బోవఁ జూచి నం
దనశిఖిమాపు [illegible] హరించి పూర్వజా
తునకు ముదం బొనర్చుగుహు దుర్ధరశక్తిహస్తు న్భజించెదన్. 23

క. హా[3]శిఖియమప్రత్యాంబుప మరుద్ధనదశివు లిభాజమహిషనరాంభ
స్స్వహరిణిపుష్పకవృషు, ల్ప్రదిశాపాలకులు మమ్ము రక్షింతు రొగిన్. 24

క. రవిశశి [illegible] నాకుం
దవిలి [illegible], ‡[illegible] సకల సంపద లెపుడున్. 25

---

1 [illegible]; [illegible]. 2 [illegible] (వా). 3 శికి (వా). 4 నుండెడు (వా).
‡ సవన్ = క్రీడచే, 'సవో యజ్ఞః సవా క్రీడా' అభియుక్తవచనము.

కవిస్తుతి.

సీ. వల్మీకభవుపాదవనరుహంబులు గొల్చి సాత్యవతేయుఁబూజనము సల్పి
భట్టబాణునివచఃప్రాభవంబు గణించి కాళిదాసుని కిరుగేలు మోడ్చి
పండితాగ్రేసరు దండి వక్కాణించి భవభూతివాక్యజృంభణము మెచ్చి
జయదేవునకు నమస్కారంబు గావించి మల్హణు హృదయసద్మమున నుంచి
తే. చోరుఁ గడుఁబ్రస్తుతించి మయూరు నెంచి, మాఘుభూషించి భారవి మదిఁదలంచి
హీరునకు మ్రొక్కి కవితావిహారమతుల, నితరవిద్వత్ప్రకాండుల నతులుచేసి. 26

సీ. శబ్దశాసనుపాదజలజంబులు భజించి యుభయసత్కవిమిత్రు [1]నభినుతించి
శంభుదాసునకు నంజలి వేడ్క నొనరించి సహజపాండిత్యుని సంస్మరించి
సకలవిద్యాసనాథకవీంద్రుఁ గొనియాడి సౌజన్యజేయువాక్సరణిఁ బొగడి
తగ [2]నాంధ్రకవితాపితామహు వర్ణించి సుజనవిధేయు హెచ్చుగ నుతించి
తే. రామరాజవిభూషణరత్నఖచిత, చారుమస్తకలాపాదిహారివాక్య
గౌరవము పెక్కుభంగుల గణన చేసి, పిదప నితరాంధ్రకవులకుఁ బ్రియము వలికి.

తే. కాళిదాసమయూరాదికవుల కైనఁ, గలవు తప్పు లనంగ నన్యులకు లేవె
దిద్దఁ దగుపట్ల దిద్దుఁడు దిద్ద రాని, యెడల నా నేరములు క్షమియించు టొప్పు. 28
వ. అని వర్తమానకవులం బ్రార్థించి. 29
క. వినఁదగు నెండియుఁ బొత్తముఁ, గనఁ దగు బుధజనుల నడుగఁగాఁ దగుఁ గాకెం
దును దెలియనిపట్టునఁ ద, ప్పన వల దని భావిజనుల కంజలి మోడ్తున్. 30

గురుస్తుతి.

సీ. ఆదిని రెండవవేదంబు చెప్పినమూర్తిసర్వజ్ఞుఁ గ్రమస్వరాదిఁ
దరువాత శబ్దశాస్త్రముఁ జదివించినకాండూరిగిరిదేశికప్రకాండు
నామీఁద సకలసిద్ధాంతము దెలిపినధీరవర్యుఁ బ్రధానిసూరభట్టు
వెస నన్ను లక్షణవేత్తఁ గావించినఘను మంచికంటియోబనకవీంద్రు
తే. స్మార్తకర్మంబు లెఱిఁగించి సభలఁ బూజ్యుఁ, జేయునలకొలిచనిమల్లశింగనార్యు
నాగమము లుపదేశించినట్టిరాజ, యోగివర్యునిఁ దలఁతు విద్యాగురులను. 31
క. అని యిష్టదేవతాస్తుతి, యును సకలకవీంద్రులనుతియును గురునుతియున్
వినయమున సలిపి తెలుఁగున, ఘనకావ్యం బొకటి సేయఁగాఁ దలఁచుతఱిన్. 32

---

1 నుచ్చరించి (వా). 2 నంధ్ర (వా, ప). వ్రాఁతప్రతులలో నన్నిచోటుల 'ఆంధ్ర' శబ్దమే కనఁబడుచున్నది.

స్వప్న ప్రకారము.

సీ. ధాతరెండవపరార్ధమున నాదిదినంబుపగటి వరాహకల్పంబునందు
మహితవైవస్వతమనువేళ దేశంబు లర్థించ నైనమహాయుగమునఁ
గలిసమయంబునఁ దొలిచరణంబున మానితం బగుచాంద్రమానమునను
శాలివాహననామశకమున గజశైలశరసుధాకిరణులసంఖ్య (1578) నడవ

తే. నంగజాబ్దంబునను దక్షిణాయనమున, జలధరర్తువు మొదలిమాసంబునందు
బహుళమున దేవకికిఁ జక్రపాణి పుట్టి, నట్టియష్టమి సనుదేర నధికభక్తి. 33

సీ. చక్రవాళాంతరక్ష్మామధ్యసంస్థితదైవతగోత్రంబు దక్షిణమున
లవణాబ్ధివేష్టితలక్షయోజనసువిస్తారజంబూద్వీపతలమునందు
భరతవర్షంబున భరతఖండంబున మంగళోర్విని గర్మమహితభూమి
మలయవింధ్యాచలమధ్యమంబున గృష్ణయామ్యతీరమున బ్రహ్మాశ్రమమున

తే. దండకాటవి[1]నాంధ్రాభిధానపుణ్య, దేశమున శ్రీగిరీశాన్యదిశను గొండ
వీటిపడమటఁ దంగెడవిషయమునను, గామెపల్లిని గోపాలధామమునను. 34

క. కల్పోక్తమార్గమున సం, కల్పము గావించి గోపికావిభుపూజల్
సల్పి మది నతనిపదములు, నిల్పి పురాణార్థగోష్ఠి నిశ గడపుసెడన్. 35

సీ. మిగులఁ జేతులరెంట మేటిశంఖంబును జుట్టుఁగైదువయును బట్టువాఁడు
ముద్దులగుమ్మ లౌముద్దియ లిద్దఱు కైదండ లిడ నీటు గలుగువాఁడు
బంగారుచెఱఁగులపచ్చనిహొంబట్టుదుప్పటి యొల్లెవా టొప్పువాఁడు
హారకేయూరమంజీరకోటీరాది[2]భూషణంబులు చాలఁ[3]బూనువాఁడు

తే. నుదుటఁ గస్తూరితిలకంబు వొదలువాఁడు
తలఁచి చూచిన నాకులదైవ మగుచుఁ
[4]బొలుచునాకులదైవంబుఁ బోలువాఁడు
నిలిచె నొకరుఁడు నాదుముంగలను [5]గలను. 36

వ. ఇట్లు నిలిచిన. 37

క. కరములురెంటను దాల్చిన,పరికరములు చూచి యతనిఁ బరమేశునిఁ గాఁ
బరికించి లేచి వలగొని, మురియుచు సాష్టాంగదండము లొనర్చి వెసన్. 38

---

1 నంధ్రా. 2 భూషణంబులుఁ జాలఁ (ప). 3 బొదలువాఁడు (వా). 4 బోల్చు (వా). 5 వెసను.

భగవద్వాక్యము.

ఆ. మోడ్పుకేలఁ ఫాలమునఁ జేర్చుకొని యున్నఁ, గరుణ నతఁడు నన్ను గాంచి పలికె
న న్నెఱింగి వందనం బొనర్చితి వాత్మ, మెచ్చు పుట్టె నీదు మెలఁకువకును. 39

ఉ. ఈయుఁవతుల్ రమాధరణు లేను బయోరుహపత్రనేత్రుఁడన్
నీయెడఁ గూర్మి గల్గి ధరణీదివిజోత్తమ వచ్చినాఁడ*శ్వ
శ్శ్రేయస మబ్బునీకు నిఁక సిద్ధము నన్నయఫక్కి [1]యాంధ్రముం
జేయుము మాయనుగ్రహముచేఁ గవు లచ్చెరు వంది మెచ్చఁగన్. 40

క. వినియును గనియును నెఱుఁగని, ఘనఫక్కిం దెనుఁగుఁ జేయఁగా నెట్లగు నా
కన వలదు దానిలక్షణ,మును నీ కడి గలుగుచందమును విను మింకన్. 41

గ్రంథప్రభావము.

తే. ఆంధ్రశబ్దచింతామణివ్యాకరణము,ముందు రచియించి తత్సూత్రములఁ దెనుంగు
బాసచేఁ జెప్పె నన్నయభట్టు దొల్లి, పర్వములుమూఁడు శ్రీమహాభారతమున. 42

వ. ఆసమయంబున. 43

తే. భారతముఁ [2]దెనుఁగించుచుఁ దా రచించి, నట్టిరాఘవపాండవీయము నడంచె
ఛందము నడంచ నీఫక్కి సంగ్రహించెననుచు భీమన మ్రుచ్చిలి యడఁచె దాని. 44

వ. తదనంతరంబ. 45

ఉ. ఆదిని శబ్దశాసనమహాకవి చెప్పినభారతంబులోః
నేది వచింపఁగాఁ బడియె నెందును దానినె కాని సూత్రసం
పాదనలేమిచేఁ దెనుఁగుపల్కు మఱొక్కటిఁ గూర్చి చెప్పఁగా
రాదని దాక్షవాటికవిరాక్షసుఁ డీనియమంబుఁ జేసినన్. 46

క. ఆమూఁడుపర్వములలోఁ, సామాన్యుఁడు నుడువుతెఱఁగు లరసికొని కృతుల్
దాము రచించిరి తిక్కనసు, ధీమణి మొదలైనతొంటితెనుఁగుకవీంద్రుల్. 47

తే. రాజరాజనరేంద్రతనూజుఁ డార్య, సఖుఁడు సారంగధరుఁడు శైశవమునందు
నన్నయ రచించునెడఁ బఠనం బొనర్చె, నన్యు లెవ్వ రెఱుంగ రీ[3]యాంధ్రఫక్కి.

క. అతఁడు దనకాళ్లుఁ జేతులు, మతి నెడి జనకుండు దరుగ మత్స్యేంద్రునిసం
గతి నవి గ్రమ్మఱ మొలచిన, క్షితి సిద్ధులఁ గలసి యొక్కసిద్ధుం డయ్యెన్. 49

---

*సూ. శ్వసోవసీయః శ్రేయసః. 5-4-80 పాణిని అష్టాధ్యాయి. శ్వశ్శ్రేయసం శివం భద్రం కల్యాణం మంగళం శుభం. అని అమరము.

1 యంధ్ర. 2 దెనుఁగింపుచు. 3 యంధ్ర.

క. ఆలోకనుతుఁడు మొన్నటి, కీలకసమమున మతంగగిరికడ నొసఁగెన్
బాలసరస్వతులకు నతఁ, డోలిఁ దెనుఁగుటీక దాని కొప్పుగఁజేసెన్. 50

క. ఆదిని భీమకవీంద్రుఁడు, గోదావరిలోనఁ గలిపెఁ గుత్సితమున నా
మీఁదట రాజనరేంద్ర,క్ష్మాదయితునిపట్టి దాని మహి వెలయించెన్. 51

క. ఇల నెనుబది రెండార్యలు, గలిగి పరిచ్ఛేదపంచకంబునఁ దగునీ
విలసితఫక్కి మతంగా, చలవిప్రునివలన నీమసదనముఁ జేరున్. 52

క. మునునారాయణధీరుఁడు, దనకు సహాయుండుగ సంస్కృతము వాగనుశా
సనుఁడు రచియించె దానిం, దెనుఁగింపఁగ నీకుఁ దోడు నే నిపు డగుదున్. 53

క. సురభాషయందు నల్పా,క్షరముల బహుసూచితార్థసారము లిముడిం
తురు సూత్రంబుల నవి వి,స్తరముగఁ దెనుఁగింప కున్నఁ దరమే తెలియన్. 54

తే. నారికేళపాకంబుగా నన్నయకవి, ప్రక్రియాకౌముదిని[1]ముట్టఁ బలికెఁ గానఁ
గేవలాంధ్రులు గాన రాత్రోవ నీవు, గోస్తనీపాక మై యుండఁ గూర్పవలయు.

ఆ. శబ్దశాసనుండు సంస్కృతగ్రంథంబు, గానఁ దెలుఁగుమాట గలయ రామి
లక్షణంబె కాని లక్ష్య మొక్కటియును, బలుక కునికిఁ దెలియఁబడవు కొన్ని.

తే. ఒక్కసూత్రంబువలన సముద్భవించు, శబ్దములు లెక్కవెట్టంగ శక్య మగునె
నలువ కైనను[2]బలుకులేఁజెలువ కైన, నైననెఱుఁగింపు మొకకొన్ని యైన నీవు. 57

చ. రమణను సత్కవీంద్రులు పురాణచయంబితిహాసపంక్తికా
వ్యములును దొల్లి యైన నిపు డైనను ముంగల నైన దీని సూ
త్రములను దక్క వేఱొకవిధంబున నాంధ్రముఁజేయఁ జాలమిన్
క్షమఁ దెనుఁగింప దీన నవి సర్వముఁజేయుఫలంబు నీ కగున్. 58

క. తాతనయము నూత్నదండియు, నీ తెనుఁగులలక్షణం బొకించుక తెలియన్
జేతఃప్రౌఢిమఁ జెప్పిరి, క్ష్మాతలమున దీని తెఱఁగు గా వవి యెల్లన్. 59

తే. ఆంధ్రభాషామహాకాననాంతరమున, సంతతంబును శబ్దాపశబ్దసరణు
లెఱుఁగనేరక మది సంశయించు తెలుఁగు, కవులు సుపథంబులిందును గాంతురిలను.

తే. కవుల కుపకార మగుటచేఁ గలుగు సుకృత, లాభ మందున నగు సద్యశోభివృద్ధి
దాన సమకూఱు నాకపదంబు దీనిఁ, దెనుఁగుఁ గావించుకంటె శోభనము గలదె. 61

ఆ. ధరణి నీకు నిష్టదైవ మెప్పుడుఁ గాదె, పల్లె నున్న చక్రపాణి యగుట
నంకితంబు దీని నతనికిఁ జేయుము, విప్రవర్య మాకు వేఱు గలదె. 62

---

1 బుట్ట. 2 బలుకులచెలికి నైన.

చ. అని యతఁ డానతిచ్చి [1]చన నంతట మేల్కని నాల్గుదిక్కులుం
గనుఁగొని యద్భుతంబుఁ గుతుకంబును డెందమునం బెనంగ వేఁ
గినఁ గల కే దబద్ధ మని కేరుచు నుండెడువేళ నామతం
గనగనివాసి పుస్తకనికాయధరుం డొకరుండు వచ్చినన్. 63

క. ఆవిప్రు నతిథిఁ గా సం, భావించి భుజింపఁ బెట్టి భాషించునెడన్
దావిశ్వశ్రేయం బను, నీవచనము సదువ నెచటి దిది యన నతఁడున్. 64

క. నన్నయభట్టీయములో, నెన్నఁగఁ బ్రథమార్య గాదె యీపాత్రములో
నున్నయవి యెనుబదియుం రెం, డన్న మహాద్భుతముఁ బొంది యపు డెల్లరకున్. 65

వ. మదీయస్వప్నవిధం బంతయుఁ దేటపడ నెఱింగించిన నాకర్ణించి సకలజనంబుల
నానందంబుఁ బొంది రందుఁ గొందఱు మాతృసంబంధు లగుమదీయబంధువుల
గూడఁ గులసింధుసౌగంధికబంధులును గృతప్రబంధులును నీతియుగంధరులున
గావున నాకి ట్లనిరి. 66

క. హరిఁ గాంచుటచే మోక్షము, సిరిచే నర్థంబు ధాత్రిచే భూమియు శం
ఖరథాంగమ్ముల విజయము, విరచించు మటన్న కృతిని విద్యయుఁ గలుగున్. 67

ఆ. శ్రేయ మబ్బు ననుచుఁ జెప్పె విష్ణుఁ డనంగ, మంచికల య టంచు నెంచనేల
అతఁడు సెప్పు మన్న దితనిచే నిప్పుడు, గలిగె నిదియె సాక్షి గాదె మనకు. 68

వ. అదియునుంగాక. 69

కర్తృవంశావతారము

సీ. శ్రీవిష్ణునాభిరాజీవసంభూతుఁ డేవసుమతీసురునకు వంశకర్త
రామాయణామరభూమీరుహాబ్ధి యేవితతాగమాంతసంవేద్యగురుఁడు
కశ్యపాత్రివసిష్ఠగౌతమభృగువు లేసూనృతభాషణుజోడువారు
పృథులశస్త్రకళాధురీణుండు ద్రోణుఁ డేగురుతపోరాశికిఁ గూర్మిపట్టి

తే. యతఁడు దనరారు సర్వలోకైకయోగ్య, తారకాపథవర్తి విస్తారకీర్తి
దురితకర్మపరిత్యాగి పరమయోగి, వరగుణాస్థాని శ్రీభరద్వాజమౌని. 70

తే. అమ్మహామానిగోత్రాబ్ధి నవతరించి, తమ్ములును దాను నన్యోన్యతను దనర్చి
తమ్ము లనుబోరునని సోముఁ ద్రస్తరించు, నౌరసోమాహ్వయుండు కాతునూరిఘనుఁడు.

తే. అతఁడు మధురను బుధసమూహములఁ దొడరి, వేదశాస్త్రపురాణాదివాదములను,
గాకు నూరింటిఁ జేసినకారణమునఁ, గాకునూరింటివాఁ డన ఘనతఁ గాంచె. 71

---

1 చను (ప).

సీ. బాలుఁడై కాశికాపట్టణంబున కేఁగి బ్రహ్మేంద్రునొద్ద శాస్త్రములు చదివె
[1]బ్రహ్మరాక్షసిచేతఁ గ్రమము చెప్పంబడి కట్టినగండభాగంబు నొందె
చరికొండసీమలో సంతరించెను గాకునూ రన సర్వాగ్రహార మొకటి
నిడుదవెల్లిని బొద్దినేపల్లి నివరళపురిని మాన్యక్షేత్రములు గడించె

తే. నవని సర్వజ్ఞుఁ డగుట గంగాంబికాభి, రాముఁ డగుటను నిక్కంబు సోముఁ డనఁగ
మనియె నిలఁ గాకునూరితిమ్మనసుతుండు, సోముఁ డభినవచూతసద్గ్రామమునను. 73

చ. అతఁడు భవత్పితామహున కయ్యెఁ బితామహుఁ డాఘనుండు భా
రతిని దపంబునం గని వరం బడిగెం దనయింట విద్య ప్ర
స్తుత యగుచుండ[2]నందులకు సుమ్ము జగంబునఁ గాకునూరిసం
తతి యగువారు శోభనదినంబుల మున్నుగ వాణిఁ గొల్చుటల్. 74

తే. గంగయందుఁ గుమారునిగాంచె నొకని, సోముఁ డని చెప్పుటెల్లను జోద్యమగునె
కాంచెఁ బెక్కుకుమారుల గంగయందు, సోముఁ డలకాకునూరివంశోత్తముండు. 75

వ. వా రెవ్వ రంటేని. 76

సీ. అమరేశ్వరుండు భోగాతిశయంబున నమరేశ్వరుం డన నతిశయిల్లుఁ
గొండలయ్య దలంప గురుధైర్యమహిమచేఁ గొండలయ్య యనంగఁ గొమరు మీఱు
రంగప్పఁ డాశ్రితరక్షణప్రౌఢిమ రంగప్పఁ డన ధాత్రి రంగు గాంచు
లక్ష్మణుం డగ్రజాలాపానువర్తి యై లక్ష్మణుం డన భూతలమున వెలయు

తే. నందులోఁ గాకునూరిరంగాహ్వయుండు, గనియె నలువురుతనయులఁ గన్నమాంబ
యందుఁ దిరుమలభట్టు గంగార్యవర్యు, నెలమిఁ బెదసోముఁ జినసోము నిందులోన.

సీ. ఒకనివాకిలిఁ గాచి యుండఁ డెన్నటి కైన నుగ్రుఁడు గాఁడు దా నొక్కనాఁడు
కంట మంటలు రాలఁ గనుఁగొనఁ డెవ్వరి నేరఁ డెన్నటికిని నీరు మోవఁ
గుత్తుకందు విషంబు గూరిచి వర్తింపఁ డనిశంబు పరులను నడిగికొనఁడు
సంతతంబును బౌరుషము తృప్తి గాంచఁడు క్రతువులు దాఁ జేయుం గాని చెఱుపఁ

తే. డిన్ని సద్గుణములు గల్గెనేని పూని, జోడు సేయంగ వచ్చు నాసోముఁ గాకు
నూరికులవారిజాతచకోరపదవి,రామునకు రంగఘను పెదసోమునకును. 78

సీ. కొట్టించె నెవ్వఁడు గురువాపి వప్రదక్షిణభాగమున రొంపిచెర్లలోనఁ
గట్టించె నెవ్వఁడు ఘనశిలాసాలంబు రంగుగా శంకరలింగమునకుఁ

---

1 బ్రహ్మరాక్షసుతోడఁ గ్రమము చెప్పుచు బండిగట్టిన గండభాగంబు మోచె (వా). 2 నందునకు (వా).

బెట్టించె నెవ్వఁడు పృథుతరారామంబు గుడిపాటికడ వినికొండత్రోవఁ
బుట్టించె నెవ్వఁ డప్పురియామ్యదిశ గుంటఁ ద్రవ్వించి పశువులు ద్రావ జలము
తే. క్షితిఁ దలంపఁగ సర్వజ్ఞశేఖరుండు, సత్పథవిహారి ద్విజరాజచారులక్ష
ణాన్వితుం డెవ్వఁ డతఁడు సోమాభిధుండు, కాకునూరికులాఖ్యసాగరభవుండు. 79

ఉ. వట్టెముపోతనార్యసుతవర్యుఁ డనం దగు పెద్దిభట్టుతోఁ
బుట్టినకృష్ణఁ గైకొని సుపుత్రుల వెంగనఁ గన్నుభట్టు బ
ల్లిట్టను గంగయ న్సుతలఁ దిమ్మను రంగను లింగ గోనమన్
రట్టడిఁ గాకునూరి పెదరంగయసోముఁడు గాంచె వేడుకన్. 80

క. వినుతమతిఁ గాకునూరిజనమణి యగుసోమునగ్రనందనుఁ డగు వెం
గన బుధుఁ డన నెగడె జగంబున సోమునినందనుండు బుధుఁ డగు టరుదే. 81

తే. పల్లెనాటను నూటతొంబదియు నాల్గు
గ్రామముల నీడు గానక కాకునూరి
వెంగనార్యుఁడు వేదవేదాంగములను
బ్రస్తుతికి నెక్కె మాఱటబ్రహ్మ యనఁగ. 82

ఆ. కాకునూరి వెంగఘనుఁడు నేసమయందుఁ, గాంచె మొదల నప్పకవిని నిన్న
వెనుక సోమనార్య వేంకటపతిఁ గృష్ణు, భట్టు లక్ష్మణాఖ్యబాలుఁ గాంచె. 83

క. శ్రీగిరిని నిలిచి నీవును, భోగివిభూషణునిపట్టుపుకవీంద్రుఁడ వై
వాగీశవినుతకామెప, లీగరుడాసనకృపాకలితవాక్ప్రౌఢిన్. 84

సీ. జగతి నాపస్తంబశాఖోక్తషట్కర్మపద్ధతిఖండనిబంధనంబు
కాలబాలార్ణవాఖ్యజ్యోతిషగ్రంథసంహితాసుశ్లోకసంగ్రహంబు
శ్రీమదనంతప్రసిద్ధమహావ్రతకల్పకథాంధ్రోక్తికావ్యరచన
శ్రీనగాధీశసుశ్లేషనిందాస్తుతిభావగర్భితసీసపద్యశతము
తే. లలితకవికల్పకాఖ్యానలక్షణంబు, మహితసాధ్వీజనౌఘధర్మద్విపదము
నంబికావాదనామకయక్షగాన, కృతియుఁ జేసితి కాకునూరికులయప్ప. 85

క. ఇట్టిమహాగోత్రంబునఁ, బుట్టిననీ కిట్టిశుభము వొందుట యరుదే
గట్టిగ నాదేవుఁడు సమ,కట్టినయది తెనుఁగుఁ జేయఁగాఁ [1]దగు ననినన్. 86

క. పరమోత్సుకతను నన్నయ, విరచించినఫక్కి వ్రాసి విప్రుని గాశీ
పురి కనిచి వృద్ధబాంధవ, గురువిబుధులచే ననుజ్ఞ గొని చిత్తమునన్. 87

1 గదియు మనన్.

కవివిచారము.

క. లోకంబునఁ గలవిబుధా,నీకములో నెవరిఁ బోల నేరుతు నైనన్
నా కిచ్చె [1]నాంధ్రశబ్ద, వ్యాకరణముఁ దెనుఁగుఁ జేయు మని హరి కరుణన్. 88

తే. మహిని వాగనుశాసనమయుఁడొనర్చు, నిమ్మహాగ్రంథ మనునావయొక్క యాంధ్ర
శబ్దజలరాశి తరియించుజనుల కేను, గర్ణధారుఁడ హరియనుగ్రహము దీవి. 89

ఉ. ఎన్నఁగ నన్నయాఖ్యకవి యీకలి కాదిని జెప్ప దాని భీ
మన్న హరించెఁ గ్రమ్మఱ మహాత్ముఁడు రాజనరేంద్రుపట్టి దా
మొన్న నొసంగె విప్రునకు మూల మతం డొనరించెఁ [2]డీక నా
కన్నది మున్ను విన్నదియుఁ గాదు మహాద్భుత మబ్బె నా కిటన్. 90

క. మూలము చెప్పిననన్నయ, భూలోకబ్రహ్మ యతనిబుద్ధి దెలిసి వ్యా
ఖ్యాలక్ష్యంబు లొనర్చిన, బాలసరస్వతులఁ బోలుప్రాజ్ఞులు గలరే. 91

క. ఎక్కడిమతంగపర్వత, మెక్కడికామెపలి సుకవు లీలో లేరే
గ్రక్కున నిది దెనుఁగింపక, దక్కుట నను ధన్యుఁ జేయుతలఁపున నేమో. 92

క. ఆతిక్కనముఖ్యకవి, వ్రాతముచే నీ తెలుంగువ్యాకరణము ధా
త్రీతలమునఁ గడు నంత,ర్భూతం బై తెనుఁగు గాకపోవుట లెల్లన్. 93

వ. మత్పురాతనజననఘనతరతపోవిశేషంబువలనన కదా యని చింతించి నితాంతసంతు
ష్టాంతరంగుండ నై. 94

తే. తనయనుగ్రహమునఁ జెప్పుమనుచు నిన్నుఁ,గలను వచ్చినహరి తానె కలఁడు నాకుఁ
దెలియనిపదంబు లెల్లను దెలుప నింక, శంక సేయంగ వల దని సమ్మతించి. 95

వ. ముందు బృందారకభాష నశేషవిద్యాజలజాసనుం డగుశబ్దానుశాసనుండు సంక్షే
పంబుగాఁ గూర్చిన [3]యాంధ్రవ్యాకరణంబునందలి, సంజ్ఞా, సంధి, తత్సమ, దేశ్య,
క్రియాపరిచ్ఛేదంబు లయిదునుం దెనుఁగుఁబలుకుల నేను విస్తరించి భాషాపరిచ్ఛే
దంబును, వర్ణపరిచ్ఛేదంబును, వళిప్రాసపరిచ్ఛేదంబును, పద్యపరిచ్ఛేదంబును, సంధి
పరిచ్ఛేదంబును, తత్సమపరిచ్ఛేదంబును, దేశ్యపరిచ్ఛేదంబును, క్రియాపరిచ్ఛేదంబును
ననునామంబుల నభిరామంబు లగునాశ్వాసంబు లెనిమిదిగా నెలకూచి బాలసరస్వతి
సకలభాషాకవి మహోపాధ్యాయ ప్రణీతాంధ్రవ్యాఖ్యానగ్రంథం బాధారంబుగా
రచియింపం బూని. 96

క. దశమీసురగురువాసర, శశితారావజ్రయోగషష్ఠకరణయు
క్తశరాసనలగ్నంబున, శిశిరకరాంశమున మొదలు సేసితిఁ గృతికిన్. 97

---

1 నంధ్ర. 2 నింకఁ దాఁ గన్నది. 3 యంధ్ర.

వ. ఇట్లు కృతప్రారంభుండ నై మదీయేష్టదేవతం గాంచి నమస్కరించి వినుతించి యత
నిం గుణించి షష్ఠ్యంతములు విన్నవించెద. 98

షష్ఠ్యంతములు.

క. సాయవవెంకటపతిభూ,నాయకదత్తాగ్రహారనగరప్రాగ్దే
శాయతదేవాలయమునఁ, బాయక వసియించుగోపభామాపతికిన్. 99

క. శ్రుతశాస్త్రాగమజితగీ,ష్పతి పట్టెము పెద్దనార్యసంపాదితపు
ణ్యతరాగ్రహారపూర్వ, క్షితిజళమీయామ్యమున వసించినహరికిన్. 100

క. తంగెడసీమను నిర్జర, గంగాసమనాగనిమ్నగాపూర్వమునం
బింగళిపురదక్షిణమున, రంగుగ నెలకొన్న గోపరత్నంబునకున్. 101

క. కేతవరనామపట్టణ, దైతేయాంశాసమన్వితనికేతునకున్
వాతాత్మజతార్క్ష్యసమ,న్వీతునకు సమస్తలోకవిఖ్యాతునకున్. 102

క. అలఘుతరశీలునకు మం,గళగుణజాలునకు దనుజకాలున కింద్రో
పలనీలునకును గామే,పలిగోపాలునకు ఘోషపతిబాలునకున్. 103

తే. అంకితము గాఁగ నేఁ జేయునట్టియాంధ్ర, శబ్దచింతామణి గ్రంథసారపాద
పంబునకు నాలవాలంబుపగిది నొప్పు, నట్టిభాషాపరిచ్ఛేద మెట్టి దనిన. 104

ప్రథమాశ్వాసము.

శ్రీ భోజతనూజాస
త్యాభామాసహిత తార్క్ష్యవాహనుమద్యుత భ
ద్రేభాధిపపోషణ తుల
సీభూషణ కామెపల్లిశ్రీగోపాలా. 1

క. అవధారు శబ్దశాసనుఁ, డవనిఁ గలియుగమున నాది నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పినయాం, ధ్రవచోవ్యాకరణసూత్రతతిఁ దెనుఁగింతున్. 2

క. భాషానిరూపణం బా, ర్యాషట్కమునందుఁ దొలుత నాంధ్రకవిశిరో
భూషణ మగునన్నయ సవి, శేషంబుగఁ జెప్పె సంకుచితవాక్యములన్. 3

భాషాపరిచ్ఛేదమూలసూత్రంబులు.

ఆర్యావృత్తశ్లోకంబులు.

విశ్వశ్రేయః కావ్యం త దదోషా పరిష్కృతౌ చ వాగర్థౌ
సా వా గ్యా రసవృత్తి స్సాధ్వీ హి రసో యథాతథం కవిభిః. 1

స్వస్థానవేషభాషాభిమతా స్సన్తో రసప్రలుబ్ధధియః
లోకే బహుమన్యన్తే వైకృతకావ్యాని చా న్య దపహాయ. 2

ఆద్యప్రకృతిః ప్రకృతి శ్చాద్యే ఏషా తయో ర్వికృతిః
కేవలత యానుసర్ప త్యుభే చ యేయం యథాతథా భాషా. 3

తజ్జా సమా చ దేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి
ప్రకృతిద్వయజా తజ్జా తుల్యా తు సమా ప్రవాహినీ దేశ్యా. 4

సిద్ధి ర్లోకా ద్దృశ్యా లోకో నన్యాదృశ శ్చ నిత్యశ్చ
సంస్కారార్థో నియమోఽనియమా ద్గ్రామ్యం హి య త్త్వపభ్రంశః. 5

విరళాన్ పేచోషాదికశబ్దాన్ ప్రవ్యాహరంతు శబ్దజ్ఞాః
ఇహ తు ప్రవ్యాహార్యం సఙ్కేతితసుప్రసిద్ధ మేవ పదమ్. 6

ఇతి శ్రీసకలభాషావాగనుశాసననన్నయభట్టవిరచితాంధ్రశబ్ద
చిన్తామణౌ భాషాపరిచ్ఛేదః ప్రథమః.

వ. ఈశ్లోకంబు లాఱునుం బండ్రెండు సూత్రంబు లయ్యె నవి యెల్ల నిందు వివరించెద.

పూర్వగ్రంథనామసంగ్రహము.

తే. సంస్కృతమునకు నాంధ్రభాషకును దొల్లి, లక్షణములు శాకల్లెమల్లనసుధీంద్ర
విన్నకోటపెద్దనసుకవిప్రముఖులు, క్షితి నొనర్చిరి లోకోపకృతిగఁ బెక్కు. 4

వ. అవి యెయ్యవి యనినం బ్రతాపరుద్రీయంబును, గువలయానందంబును, చంద్రాలోకంబును, రసమంజరియును, సాహిత్యచంద్రోదయంబును, సాహిత్యరత్నాకరంబును, వృత్తరత్నాకరంబును, జమత్కారచంద్రికయును, షడ్భాషాచంద్రికయును, షడ్భాషావివరణంబును, త్రివిక్రమవృత్తియు, హేమచంద్రఫక్కికయును, గవిభల్లటఫక్కికయును, నధోక్షజఫక్కికయును, శబ్దానుశాసనీయంబును, గవిరాక్షసీయంబును, గవికంఠపాశంబును, గవిమూషికమార్జాలంబును, గవిగజాంకుశంబును, గవిసర్పగారుడంబును, గవిజనాశ్రయంబును, గవిలోకసంజీవనియును, గవికంఠాభరణంబును, గావ్యాలంకారచూడామణియును, గావ్యచింతామణియు, నథర్వణచ్ఛందంబును, గోకర్ణచ్ఛందంబును, శ్రీధరచ్ఛందంబును, ననంతామాత్యచ్ఛందంబును, ఛందోదర్పణంబును, నలంకారసంగ్రహంబును, నలంకారరత్నావళియు, నాంధ్రభాషాభూషణంబును, రేఫఱకారనిర్ణయంబును, లక్షణవిలాసంబును, సులక్షణసారంబును, సర్వలక్షణసారసంగ్రహంబును, లక్షణదీపికయును, శారదాదీపికయును, శారదాముకుటంబును, శారదాతిలకంబును, వాగీంద్రచూడామణియును, నరసభూపాలీయంబును మొదలుగా నీక్షింప లక్షణగ్రంథంబులు లక్షోపలక్షలు గల వందు. 5

క. ఒకదానికంటె మఱి వే, ఱొకటి విశేషంబుఁ జెప్పుచుండుకతమునన్
సకలగ్రంథములును జదువక తెలియునె లక్షణప్రపంచం బెల్లన్. 6

ప్రబంధమహిమ.

క. ఇది చదివినపిమ్మట మఱి, యెదియేనియుఁ జదువుబుద్ధి యేలా వొడమున్
బదఁపడి గ్రంథము లన్నియు, వెదకి వెదకి సార మెల్ల వివరింపంగన్. 7

తే. పర్వతము లెల్ల నొక్కదర్పణమునందుఁ, జూపడు తెలుంగునను గవితోపయోగ
లక్షణములన్నియును సరళంబుగాఁగ, నెఱుఁగఁబడు నిందుఁ దెలియనూహించిరేని. 8

తే. సౌరభాషకు శబ్దశాస్త్రంబుపగిది, దెనుఁగు(న)కావశ్యకం బిది దీనిఁ జదివి
చెప్పినప్రబంధము జగత్ప్రసిద్ధి నొందు, నరక రచియించినది యప్రయోజకమగు. 9

క. రత్నములకు నిల సత్కృతి, రత్నములకు మఱి తురంగరత్నములకు స్త్రీ
రత్నములకు లక్షణములె, యత్నంబునఁ జూడవలయు నంద్రు మనీషుల్. 10

క. ఈక్షితిని రాజరాజును, భిక్షునిగాఁ దిట్టఁ గూటిపేదను యక్షా
ధ్యక్షునిగా, దీవింపను, లాక్షణికుఁడె యెన్నిభంగుల సమర్థుఁ డగుర్. 11

తే. ఉత్తముఁడు లక్ష్యలక్షణవృత్తవేది, పరఁగు మధ్యముఁ డన లక్ష్యపద్యవేది
సౌరిది నధముఁడు లక్షణశ్లోకవేది, లక్షణజ్ఞుల కివి య పో లక్షణములు. 12

క. తొలుతను లక్షణసూత్రం,బు లెఱింగి పిఱుంద లక్ష్యములు దెలియంగా
వలయును గావున లక్షణ,ములు లక్ష్యంబులును బాఠముగఁ జేయఁ దగుర్. 13

శబ్దానుశాసనమూలసూత్రము:—

విశ్వశ్రేయః కావ్యమ్. 1.

క. ధర్మములలోన నుత్తమ, ధర్మను కావ్యము నిజంబు ధర నెవ్వని కా
ధర్మము చేకుఱు నతఁడు సు,ధర్మను వసియించుఁ బెక్కుదైవతయుంగముల్. 14

క. తనయుఁడు చెఱువును గావ్యం,బు నిధానము గుడి వనంబు భూదేవస్థా
పనమును ననునియ్యేడుసు, జను శాస్త్రములందు సప్తసంతతు లనఁగర్. 15

తే. దుష్కృతము లెన్ని చేసినఁ దుదిని సప్త
సంతతులలోన నొక్కటి సలుపునతఁడు
కుతుకమునఁ దననూటొక్కకులమువారి
నరకములఁ బాపి ముక్తికి నడుపు నిజము. 16

క. ఇల సప్తసంతతులలో,పలఁ గావ్యము దక్క దేవభవనవనాదుల్
ఖిలము లగుఁ గొన్నివర్షం,బుల కని చంపువు రచించె భోజుం డెఱుకర్. 17

తే. నిలిపి రెక్కడ నచటనె నిలిచియుండు
నగ్రహారాదిసంతతు లరసి చూడ
నవియుఁ గృతిముఖరచనచే నఖిలదిశల
నెగడుఁ గావునఁ గావ్య మన్నిటికిఁ దొడవు. 18

క. పురివఱదనీరు గోదా,వరిఁ గలసిన యోగ్య మైనవడువునఁ గడు దు
శ్చరితుం డైనను గావ్యాం,తరమునఁ జెప్పఁబడి పావనచరిత్రుఁ డగుర్. 19

క. క్షితి నెవ్వనినామము స,త్కృతి నెన్నిదినంబు లుండు దివి నాపుణ్య
ప్రతుఁ డంతకాల ముండును, ధృతి నింద్రద్యుమ్నునునికి దృష్టాంతముగాన్. 20

క. తనకు హితార్థము లెఱిఁగిం,చు నఘంబు లడంచు ధనము శోభనము యశం
బును గూర్చు నఖిలసురలన్, గనఁబడఁ గాఁ జేయు నెపుడుఁ గావ్యము కవికిన్.

తే. మేటిబ్రహ్మర్షి యయ్యె వల్మీకభవుఁడు, గాంచె రవిని మయూరుండు గడియలోన
*హారిణరోగము వాసె శ్రీహర్షునకుఁ, గావ్యమునఁ జెందరానిసద్గతులు గలవె. 22

చ. అలరఁ బురాణకావ్యముల నార్యులు చెప్పినవారు దక్కఁగాఁ
దెలియఁ జతుర్యుగంబులను దీవుల నేడిఁట నెంద ఱెందఱో
యిల జననంబు నొంది మని యేఁగిరి పుణ్యచరిత్రు లందులో
పల నిపు డొక్కఁడేనియును బ్రస్తుతి కెక్క టెఱుంగ మెక్కడన్. 23

తే. రామకథలోనఁ గపులు వారాశిఁ గట్టి, రనుచు వాల్మీకి చెప్పంగ నఖిలజనులు
సేతు వనుచు నెఱింగిరి చెప్ప కున్న, నదియు నొకసోగ[1]దీవి య టండ్రు గాదె.

క. వివరించె యజుర్వేదము, కవి యగువిప్రుండు శుచి జగంబుల నేత
త్ప్రవిమలకావ్యము మిక్కిలి, పవిత్ర మగుఁ గపిలగోవుపాల తెఱఁగునన్. 25

తే. ఉపమ గలిగిన శయ్యల నొప్పియున్న, నంఘ్రిభవునికావ్యంబు గ్రాహ్యంబు గాదు
పాయసం బైన సంస్కారపక్వ మైనఁ, గాకజుష్టంబు హవ్యంబు గానియట్లు. 26

కావ్యభేదంబులు.

సీ. ఉచ్చారణక్రియ నొప్పారు వర్ణంబు వర్ణసంచయమున వఱలుఁ బదము
పదవితానముచేత భాసిల్లు వాక్యంబు వాక్యభేదమున నివ్వటిలు నర్థ
మర్థవశంబున నమరుఁ భావంబు భావసంగతిఁ గనుపట్టు రసము
రసప్రశస్తిచేఁ బొసఁగును బద్యంబు పద్యరాశిని గూర్పఁబడును గావ్య

తే. మట్టికావ్యంబు ద్వివిధ మై యతిశయిల్లుఁ, బరువడిఁ బ్రబంధచాటుప్రబంధము లన
సర్గములసంస్కృతమున నాశ్వాసములను, దెనుఁగునఁ బ్రబంధమనునదితనరుఁ గృష్ణ.

సీ. పురమును బుతుషట్కమును బ్రయాణంబును శైలంబు వేఁటయుం సాగరంబు
మౌనీంద్రపుణ్యాశ్రమంబును మంత్రంబు ద్యూతంబు పిదప నద్భుతరణంబు
విజయంబు మద్యపానజవికారంబును వనవిహారంబును వారికేళి
కన్యాంగసౌందర్యకథనంబు హిమకరాభ్యుదయంబు విప్రలంభోదితంబు

తే. పద్మమిత్రోదయంబును బరిణయంబు, సురతమును దౌహృదంబును సుతజననము
ననఁగ నిరువదిరెండు వర్ణనలు గూర్చి, చెప్పవలయుఁ బ్రబంధంబు శ్రీనివాస. 28

---

*హారిణ=శ్వేత. హారిణరోగము=శ్వేతరోగము. 1 నెరిగి.

క. కనుఁగొన సంఖ్యాబద్ధం,బు నసంఖ్యాకంబు నాఁగ భువి నిరుదెఱఁ గై
తనరారుఁ బూర్వకవిమత,మున నాచాటుప్రబంధములు జలజాక్షా. 29

తే. నాల్గుదెగలయందాహరణములుముక్త, కాది[1]పంచదశమును సంఖ్యాన్వితములు
గద్యరగడద్విపదదండకములు మంజ,రులును సంఖ్యారహితచాటువులు నృసింహ. 30

ముక్తకాదిపంచాశత్తెట్టి దనిన.

సీ. ఒనరు ముక్తక మన నొక్కపద్యము ద్వికం బగు రెండు త్రికము మూఁ డైనఁ బంచ
రత్నంబు లైదు వారణమాల యెనిమిది నవరత్నములు పద్యనవక మైన
భాస్కరమాలిక పండ్రెండు శశికళ పదియాఱు నక్షత్రపంక్తి యిరువ
దియుం నేడు త్రింశదాహ్వయము ముప్పది రాగసంఖ్య వెండియుం రెండు సాగినేని

తే. వరుసఁ [2]బంచాశదాఖ్య మవ్వల శతకము, నష్ట సమధికశతకంబు ననఁగ వెలయు
నేఁబదియు నూఱు నూటిపై నెనిమిదియును, సప్తశతి సప్తశతమైన శార్ఙ్గపాణి. 31

శబ్దానుశాసనమూలసూత్రము.—

తదదోషౌ పరిష్కృతౌ చ వాగర్థౌ. 2.

తే. కృతికి [3]నెప్డు శబ్దార్థముల్ రెండు వలయు, నవి యలంకారయుతములు నఖిలదోష
రహితములు గాఁగఁ జూచి కూర్పంగ వలయుఁ,గా మెపలిబాలగోపాల గానలోల.

శబ్దార్థలక్షణాలంకారసీసమాలిక.

సీ. సర్వలక్షణ[4]సారశబ్దార్థయుగళంబు మహితశుద్ధసువర్ణమణులభంగిఁ
బదపద్యభూషణప్రచయరూపంబు లై లలిఁ గావ్యలక్ష్మి నలంకరించు
కారణంబున నలంకారాఖ్యలను జెంది బహుభేదములను జూపట్టుఁ గృతుల
నఖిలకావ్యములకు నాత్మలు రీతులు ప్రాణముల్ వానికిఁ బ్రాణదశక
మోలి వైదర్భికాగౌళికాపాంచాలికాలాటికాఖ్యానకలిత లైన
నాల్గునురీతు లెన్నంగ నర్థవ్యక్తి సౌకుమార్యౌజఃప్రసాద[5]కాంతి
* మధురతౌదార్యసమాధిసామ్యశ్లేషములు పదియును బ్రాణములు దలంప
శయ్యాచమత్కారశబ్దస్ఫురణపదావృత్తిరీతి ప్రాణవితతు లెల్ల
శబ్దలక్షణము లై జగతిపైఁ బొగడొందు నుభయవిస్ఫురణంబు నొప్పునట్లు

---

1 పంచాదశ. 2 పంచాదశాఖ్య. 3 నెందు (వా. పె); మొదల (ప), 4 యుక్త సర్వార్థ (పె). 5 ఫణితి.

* ఈశబ్దము కావ్యగుణవాచకమైనయప్పుడు "మాధుర్య" అని యుండదగు. అట్లున్నచో ఛందోభంగము. "ధర్మధర్మిణోరభేదః" అనున్యాయము రసవాచకమైన యప్పుడే చెల్లును. ఇచ్చట చెల్లదు.

వదలక మును గొన్న వర్ణంబు కృతులను బలుమాఱు నుడివినఁ బ్రాస మయ్యె
నది సుఖకర దుష్కరావసాన ద్వి త్రి చతు రను సంజ్ఞల సప్తవిధము
లయ్యె ననుప్రాస మందులోపల ఛేకవృత్తిలాటము లన ముత్తెఱంగు
లేకార్థశబ్దంబు లేక పద్యంబులోఁ బునరుక్తిదోషంబు పొందకుండ
నుడుగక వేమాఱు [1]నుడువఁగ లాటాఖ్య జను ననుప్రాస మై జరుగుచుండు
లాటంబులో శృంఖళన్యాయబంధంబు ప్రతిషేధశృంఖళబంధనంబు
మాలికాదీపసమాఖ్యయు సారంబు నేకావళియు నన నెసఁగు నైదు
పలుమాఱు నొకభంగిపలుకులు పలుకుచో నర్థంబు వే ఱైన యమక మదియు
సాదిగతంబు మధ్యగతంబు నంతగతాఖ్యంబు నాదిమధ్యమగతంబు
నాద్యంతగతము మధ్యాంతగతంబును జరణత్రయగతంబు సర్వగతము
నుపమానపదగోపనోక్తియు నన నవవిధము లై యమకముల్ విస్తరిల్లు
సరిగమపధను లోష్ఠ్యనిరోష్ఠ్యములు తలకట్లును గుడులు శృంగములు నేక
వర్ణంబులు నభీష్టవచన సంఘట్టనంబులు నాదిగా నిట్లు వొదలు టెల్లఁ
జిత్రకవిత్వప్రసిద్ధనామంబు లై పెం పొంది వీనుల కిం పొనర్చు
నరవి గూఢచతుర్థచరణవర్ణముఁ జతుర్విధకందమును బంచవిధసువృత్త
పద్యంబు సీసరూపద్విపదాఖ్యయుఁ గందగర్భితమణిగణనికరము
మొదలు గా నొకపద్యమునఁ బెక్కుపద్యంబు లిమిడి ఛందోర్థదోషములు లేక
కనుపట్టునవి యెల్ల గర్భకవిత్వవిఖ్యాతిచే శ్రవణసుఖం బొనర్చు
గోమూత్రికాఛత్రగుచ్ఛకుండలినాగకంకణమర్దలఖడ్గచక్ర
పంకజసర్వతోభద్రమాలాక్షురప్రభృతిబంధంబు లేర్పడఁగఁ జెప్ప
వృత్తము ల్బంధకవిత్వవిశ్రుతము లై కవులకుఁ జెవులపండువులు సేయుఁ
బ్రాసాదిగాఁ జెప్పఁ బడిన వన్నియు శబ్దవితతి కలంకారవితతు లయ్యె
ధర నలంకారప్రధానతాసురసప్రధానతావస్తుప్రధానతలును
భాసిల్లు నారభటీసాత్వతీభారతీకైశికీనామధేయవృత్తు
లర్థస్ఫురణసమాఖ్యయు లాంగలీఫలపాకమృద్వీఫలపాకములును
గడు ముఖ్యగౌణలక్ష్యధ్వనివ్యంగ్యముల్ గణుతింప నర్థలక్షణము లయ్యెఁ
జర్చింపఁ గృతులకు జాతిగుణంబులు ద్రవ్యక్రియలు జీవితంబు లగుట
నవి యేతెఱంగున నమరు నట్లన చెప్ప వఱలు జాతియు స్వభావంబు ననఁగ
నది మొదలొక్కని మూఁడుపదులపై నెనిమిది యెసఁగుతద్భేదంబు లెఱుఁగవలయు

---

1 నుడుగఁగ.

జాలియు నుపమయుఁ సద్రూపకంబును భ్రాంతిమంతంబు నపహ్నుతియును
దీపకత్రయము నాక్షేపంబు శ్లిష్టంబు నుత్ప్రేక్షయును దుల్యయోగితయును
వ్యతిరేకమును నుదారతయుఁ శ్రేయస్కంబు నెసఁగ విరోధ మావృత్తివిధము
భావికాఖ్యానంబుఁ బరివృత్తియును సమాహితము నప్రస్తుత స్తుతిపరంబు
వ్యాజస్తుతియును బర్యాయోక్తియును విశేషోక్తి వక్రోక్తి సహోక్తిసంజ్ఞ
లూర్జస్వియును సమాసోక్తి సమాఖ్యయు జగతి విభావనాసంకరములు
రసవంతమును నిదర్శనమును సూక్ష్మంబు లవనామకంబు హేతువుఁ గ్రమంబు
నాశీర్వచనము నర్థాంతరన్యాసంబు నతిశయోక్తియు నుదాత్తాభిధంబు
నన నొప్పు నిన్నియు నర్థంబులకు నలంకారభేదంబు లై కానఁబడును
దొలుతటిరూపకాదులు తమలోఁ దాము కలసి సంసృష్టిసంకరము లనఁగ
ద్వివిధంబు లగు నందుఁ దిలతండులన్యాయసంసృష్టిఁ గృతులఁ బ్రశస్త మయ్యె
సంకరంబులు రెండు జరుగు దుగ్ధోదకన్యాయ నృకేసరిన్యాయములను

తే. క్షితిని శబ్దార్థసంసృష్టిఁ జెందునట్టి, సంకరంబులు మఱియును జాలఁ గలవు
వరుస నవి యెల్లఁ దెలియంగ వలయుఁ బూర్వ,శాస్త్రలక్షణలక్ష్యోక్తసరణివలన.

శబ్దార్థదోషసీసమాలిక.

సీ. కనుఁగొన దుష్ప్రయోగము వైరివర్గంబు ధరఁ దత్సమాసశబ్దక్రమంబు
నపసంస్కృతాఖ్యంబు నప్రయుక్తంబు విసంధి దుస్సంధి కుసంధిపదము
లవల నకారశూన్యంబు హీనోక్తియుఁ గొఱలుదీర్ఘపుకాకుఁ గుఱుచకాకు
సమసనభంగంబు ఛందోయతిప్రాసభంగంబులు ననంగఁ బదియు నాఱు
శబ్దగతప్రదోషంబు లై యొప్పారుఁ గృతులు సాగవు వీని నెఱుఁగకున్న
న్యూనపదోపమయును నధికపదోపమయు నప్రసిద్ధోపమావిధంబు
నసదృశోపమయు మహాధికోపమయును నీచోపమయుఁ వ్యర్థవాచకంబు
దేశసమయలోక దిక్కాలమైత్రీవిరోధాగమకళావిరోధములును
వ్యాకీర్ణకము నసమర్థ మపార్థంబు విరసంబు నతిమాత్రవిశ్రుతంబు
నశుభలజ్జాజుగుప్సాశ్లీలములు సంశయంబు సందిగ్ధనేయార్థములును
బ్రక్రమభంగం బపక్రమంబును గ్రమభంగంబు శ్రుతికటుపరుషములును
క్లిష్టగూఢార్థం బపుష్టార్థకము నసంగతదోషము పతత్ప్రకర్షణంబు
నధికపదంబు సమాప్తపు*నరాత్తంబు హీనపదంబు నిర్హేతుకంబు
నవిమృష్టకవిధేయకాంశ మన్యార్థంబు నప్రతీతికము ననర్థకంబు
భిన్నసంబంధంబు భిన్నలింగము భిన్నవచన మలంకారవర్జితంబు

క్షితి నప్రయోజకశ్లిష్టంబు నేకార్థకంబును బునరుక్తకంబు ననఁగఁ
దొడరు నేఁబది యర్థదోషంబు లివి ముందు దెలియక కృతి [1]సేయ నలవి గాదు
పదపడి మును బల్కు ప్రాసాదులను గూర్చి చెవులకు [2]నింపుగాఁ జెప్పి రేని
ధీరులు సద్గుణాధికతచే నవియ చేపట్టుదు రొక్కొక్కపట్టునందు
శ్రుతిసంస్కృతియుఁ మధురతయుఁ నస్పష్టార్థమునకు నర్థవ్యక్తియును బతత్ప్ర
కర్షంబునకు ధాత్రి హర్షవాక్యము సూక్తితంత్ర మశ్లిష్టాభిధానమునకు
గ్రామ్యంబునకు నెల్లఁ గాంతియుఁ ననుచితార్థంబుల కెల్ల నుదాత్తతయును
సంధిదోషముల కూర్జస్వియు శ్రుతిపరుషంబుల కెల్లను సౌకుమార్య
మప్రతీతికమున కాప్రసాదంబుఁ బ్రేయస్కంబు బరుషసమాఖ్యమునకుఁ
గ్రమభంగమునకు సంక్రమతయుఁ న్యూనాధికపదంబులకు సామ్యకల్పనంబు
వెండియుఁ నిబ్బంగి వెదకి గుణాధిక్యమును గూర్చి దోషముల్ దొలఁగఁ జేసి

తే. రచన గావించుకృతి బుధరచనలందుఁ, దనరు నాచంద్రభాస్కరతార మగుచుఁ
గావున నలంక్రియాశాస్త్రకథితఫణితి, నరయఁ దగు వీని నెల్ల భూసురపురీశ. 34

వాక్యలక్షణము.

మూ. సూ:—సా వాగ్యారసవృత్తిః. 3.

క. రసమునకు [3]నాశ్రయం బై, యసదృశ మగు నెద్ది యది గదా శబ్దము రా
జసదమన రసికు లనఁగా, వసుమతిఁ దద్విధ మెఱుంగువారలు సుమ్మీ. 35

రసవివేకము.

మూ. సూ:—సాధ్యో హి రసో యథాతథం కవిభిః. 4.

తే. తగ రసాశ్రయవాక్యసంతతులు గూర్చి, కావ్యము లొనర్చువార పో కవు లనంగ
నట్లు గావున నేభాష నైనఁ గవిత, పలుకువారికి సాధింపవలయు రసము. 36

పంచవిధభావసీసమాలిక.

సీ. రమణ మనోవికారము బహిర్వ్యాప్త మై భాసిల్లు నది సుమీ భావ మనఁగ
నది య విజ్ఞానసమాఖ్యచేఁ జెన్నొంది యాత్మకు మనసుచే నబ్బుచుండు
నామనంబున కింద్రియములచే నగు వాని కై దింటికిని విషయములవలనఁ
గలుగు నావిజ్ఞానకలిత మాభావంబు తరుణులయందును బురుషులందు
నాత్మసముద్భూత మై నవరసముల [4]నమరఁ జేయుచు విభావానుభావ
సాత్త్వికవ్యభిచారిసంజ్ఞలచే నాల్గుచందంబు లగు నందుఁ జను విభావ

1 ఁజెప్ప (పె). 2 విందు (పె). 3 నాస్పదంబై (పె). 4 నదర (వా. పె).

మాలంబనోద్దీపనాహ్వయంబుల రెండుతెఱఁగుల ధాత్రి నుద్దీపనాఖ్య
మాలంబనోక్తగుణాలంబనవిచేష్టితాలంక్రియాత్మవిహారలీల
లనఁ జతుర్విధములఁ దనరారు ననుభావ మంగచేష్టోద్భూత మగుచు వెలయు
ధర మనోవృత్తి సత్త్వం బనఁబడు నందు సంభవించినయది సాత్త్వికంబు
గణుతింప నాసాత్త్వికము కంపఘర్మసంస్తంభ వైవర్ణ్యవైస్వర్యబాష్ప
విలయరోమాంచసంజ్ఞల నష్టవిధముల జరుగు నవ్వేల వ్యభిచారికంబు
స్థాయిభావమున నిత్యత్వంబు నొందక వ్యభిచరించుచు సాగరాంతరమునఁ
బొదలుభంగముభంగిఁ బొడముచు నడఁగుచు సంచారిభావసంజ్ఞయును దాల్చి
వ్యాధ్యసూయావేగహర్షలజ్జామర్షదైన్యావహిత్థనిద్రావిషాద
శంకామదగ్లానిచపలతాపస్మారసుప్తిచింతాశ్రమౌత్సుక్యమరణ
గర్వమోహాలస్యనిర్వేదసంత్రాసధృతిజడతోగ్రతాస్మృతివితర్క
మతిసుసంబోధనోన్మాదనామంబులఁ బేర్చు ముప్పదిమూఁడుభేదములను
బ్రకటంబులై స్థాయిభావంబు లన రోషశమజుగుప్సాభయోత్సాహశోక
హాసవిస్మయరతు లనఁగఁ దొమ్మిది యొప్పు నవరసోదయకారణంబు లగుచుఁ
బంచవిధంబులై పరఁగు భావంబులు స్థాయిభావసమన్వితమ్ము లగుచు

తే. వీని నన్నింటి నెఱిఁగిన[1] వెనుకఁగాని, నవరసంబులు పుట్టుచందములు వాని
భేదములు లక్షణంబులు నాదిగాఁగఁ, దెలియఁ బోలదు తంగెడదేశవాస. 37

శృంగారరససీసమాలిక.

సీ. వెన్నముద్దకుఁ బాకవిధిచే ఘృతత్వంబు దనరుభంగిని నవస్థాయిభావ
ములకు విభావప్రముఖ్యభావంబులవలన రసత్వంబు గలుగుచుండుఁ
దద్రసం బంతయుఁ దనరుఁ గావ్యములందు నాట్యంబులందు ననారతంబు
వినునార్యులకుఁ గావ్యవృత్తంబులను గనుఁగొనురసజ్ఞులకు నర్తనములందుఁ
గలుగుఁ గాని రసంబు గలుగ దారోప్యంబు గావున నటియించుకాంతలందు
గరిమ నారసము శృంగారంబు హాస్యంబు రౌద్రంబు కరుణ వీరంబు నద్భు
తంబు బీభత్సంబు దారుణంబును శాంతమును నాఁగ నవవిధంబుల మెలంగు
వరనవస్థాయిభావములలోఁ జెప్పినరతియే విభావాదిరంజనముల
నయ్యెను శృంగార మది నీలవర్ణంబు వెన్నునిమొన సామవేదవంశ
పర్యంబు గడు సౌకుమార్యంబు కైశికీవృత్తిని మధురతావిధమునందు
సుప్రసాదాభిధానప్రాణ[2]ఫణితిని విరచింప నొప్పుకవిత్వమునను

---

1 వెనక (ప. వా. పె). ఇట్లే ఈమాట వ్రాఁతపుస్తకములలోనున్నది. 2 భణితి.

బెనుదాయ బీభత్సమున కది సంభోగభవమును విప్రలంభజము ననఁగ
ద్వివిధ మయ్యెను బంచవిధభావకథితప్రపంచకపోష్య మై పరఁగునట్టి
సందర్శనాలాపసంస్పర్శనాశ్లేషనఖరదక్షతచుంబనక్రియాద్య
మవనిపై సంభోగభవము తద్విప్రలంభజ మనునది మూఁడుభంగు లయ్యె
సంగప్రభూతం బయత్నసంభవమును నైసర్గికంబు ననంగ నందు
[1]వింశతింగితములై వెలఁదుల కొప్పారు యౌవనగుణచేష్ట లందుఁగొనఁ
దనరారు నంగజాతము మూఁడు భేదంబు లై హావభావహేలాహ్వయములు
నప్రయత్నజ మనునది సుశోభాకాంతిదీప్తిప్రగల్భతాధీరతలును
మధురతోదారతాభిధములు నన నేడుచందంబు లయ్యె నైసర్గికమ్ము
కిలికించితవిలాసలలితలీలాఖ్యలు విచ్ఛిత్తిబిబ్బోకవిభ్రమములు
కుట్టమితంబును మోట్టాయితంబును విహృతంబు నన దశవిధము లయ్యె
భావంబు మొదలుగా భావోదయక్రియావింశతి యన నవి వినుతి కెక్క
కుంభినిపై విప్రలంభశృంగారోపకరణంబు లై రసాకరము లగుచు
శ్రవణసందర్శనప్రణయవిరోధప్రవాసాదికలనలవలనఁ బొడమి
వెలఁదులకును బురుషులకును వరుసతో నొదవునవస్థలు పదియు రెండు
నయనసంప్రీతిమనస్సంగసతతసంకల్పప్రతాపజాగరకృశత్వ
విషయానుభవపరిద్వేషలజ్జాత్యాగసంజ్వరోన్మాదమూర్ఛామృతాహ్వ
యంబుల రతిరహస్యకళాప్రవీణులు జగతిఁ బ్రతాపంబు సంజ్వరంబు
నను రెండువశలును గొనక యవస్థలు పది య కా నెంతు రేపట్టునందుఁ
[2]బ్రకృతకథాసమాప్తికరంబు సహితంబు నశుభప్రసంగంబు నగుటఁ జేసి
ద్వాదశదశ పురాతనకథాక్రమమునఁ గాని వర్ణింపరు కావ్యములను
తే. గవులు దీని నెఱింగి శృంగారరసము, గులుకునట్లుగఁ గావ్యముల్ గూర్పకున్న
ఖ్యాతి కెక్కునె రసికసభాంతరముల, సర్వతటినీపురందరాశాని వేశ. 38

అష్టరససీసమాలిక.

సీ. రసపోషణము లన నెసఁగువిభావముఖ్యంబులవలన సువ్యక్తభంగిఁ
బడయు నవస్థాయిభావముల్ నిజగుణసత్త్వంబు లగుచు రసత్వ మొందు
నందు శృంగారరసాంతరభేదసంతతు లెల్ల మున్ను భాషితము లయ్యె
నింక హాస్యాదుల నెనిమిదింటను గల్గుభేదముల్ చెప్పెద వేఱువేఱఁ
బూరోక్తహాసంబు భువిని హాస్యం బయ్యె నది యల్పమృదువు సామాన్యవాయ

---

1 వింశతిగీతముల్ (అచ్చుప్రతి). 2 ప్రకృతి (పాఠాంతరము).

మర్జునచ్ఛవి కుంజరాననుచేరువఁ గరుణాభియాతి శృంగారభవము
సొంపొందు మధురతాసుప్రసాదములను భారతీవృత్తిని బద్యములను
మూఁడుభేదంబులు మొలచె నుత్తమమధ్యమాధమంబు లనంగ నందులోన
హసితస్మితము లుత్తమాఖ్యలు విహసితప్రహసితంబులు మధ్యభావితములు
క్షితి నపహసితంబు నతిహసితంబును జరుఁ గావ్యములఁ గనినను బ్రశస్తిఁ
బంచమభావసంభవమహాక్రోధంబు రౌద్రరూపము దాల్చె రక్తనిభము
హరుని[1]యూడిగ మఘర్వాన్వయప్రభవంబు భ్రుకుటిప్రయుక్త మద్భుతవిపంథి
యుద్ధృతార్థము ప్రసాదౌజంబులను గూర్చి యారభటీవృత్తి నమరఁ జెప్ప
[2]వెనుకఁ జెప్పినశోకమున కయ్యెఁ గరుణఁ దా మహి నధర్వామ్నాయవిహితకులజ
సమవర్తిదాసి కాపోయసన్నిభకాంతి హాస్యాదికార్ద్రిరసాత్మజాత
సౌకుమార్యమునఁ బ్రసాదమాధుర్యంబులను గైశికీవృత్తిఁ జను రచింప
స్థాయిభావోదితోత్సాహంబు దా వీరరస మయ్యె నెఱుపు సాధ్వసవిరోధి
కించిత్ప్రగల్భితోదంచిత మోజఃప్రసాదసాత్వతులను జరుగుఁ గవిత
ప్రథమవేది సుపర్వభర్తరాణువ మూఁడువిధము లై యది ధాత్రి వెలయు సమర
వీరంబు వితరణవీరంబు గారుణ్యవీరంబు నన భావవేద్య మగుచు
విస్మయాహ్వయమున వెలయుంభావము విభావాదులచే నద్భుతాభిధాన
మున నొప్పు సాళ్వలాయనసూత్రజము కమలాసను[3]దళవాయి యరుణకాంతి
రౌద్రరసాదివీరరసప్రసూతంబు స్వల్పమృదుత్వ మోజఃప్రసాద
విధముల భారతీవృత్తిఁ గావ్యంబులయందుఁ జెప్పఁగ నొప్పుఁ బొందుగాను
నవభావభేదమధ్యవిభాషితజుగుప్సబీభత్స మనఁగ నొప్పిదముఁ గాంచు
నారభటీప్రసాదౌజసవిధముల నొప్పుపద్యముల నత్యుద్ధృతంబు
సన్నుతాపస్తంబసంతతి శృంగారశత్రువు నందికేశ్వరునిబంటు
కాలవర్ణము ద్విప్రకార మై యది చెప్పఁబడు జుగుప్సాఖ్యబీభత్సరసము
పెనుపొంద వైరాగ్యబీభత్సరసమును నన నీభేదంబు లరయవలయు
మునుపు తొమ్మిదిభేదములలోన నెన్నినభయము భయానకాహ్వయముచేతఁ
బరఁగు యాజుషము బీభత్సంబుపట్టి ధూమ్రాభంబు వీరరసాహితంబు
ధర మహాకాళునిదళవాయి సాత్వతి నోజఃప్రసాదసంయుక్తి నమరుఁ
గవితల నీషత్ప్రగల్భంబు సర్వాంగకంపనవైస్వర్యకారణంబు
శమము శాంతం బయ్యెఁ జంద్రసన్నిభము నిర్వైర మొందును బరబ్రహ్మలెంకె

1 యూడిగె (వా. పె). 2 వెనక (ప. వా. పె). 3 బడవాలు (పె); పడిహారి (వా); దళవాయి, (ప); బడివారి (అచ్చు).

క్రమమున ధర్మార్థకామమోక్షము లనుపూరుషార్థములను బొందఁ జేయు
నల్పమార్దవము కావ్యములఁ బ్రసాదమాధుర్యభాషాఖ్యవృత్తులఁ బొసంగు
తే. నీరసాంతరభేదంబు లెల్ల వరుస, నెఱిఁగి సమయోచితములుగా హృదయములకు
నింపు పుట్టంగఁ గృతుల వర్ణింపవలయు, శ్రీగిరీశాన్యభాగధాత్రీనివేశ. 39

నాయకనిర్ణయసీసమాలిక.

సీ. నవసరంబులకు జన్మస్థానములు నలుగురు ముఖ్యు లగునాయకులు దనర్తు
రొగి ధీరలలితధీరోద్ధతధీరప్రశాంతధీరోదాత్తసంజ్ఞకు లనఁ
గలరు వెండియు నొకనలుగురు శృంగారరససంభవాస్పదప్రథితగుణులు
ధారుణి ననుకూలదక్షిణశఠధృష్టు లనఁగ వీరలకు సహాయపరులు
మహి(ని) నలువురు పీఠమర్దవిదూషకవిటచేటకు లనంగ వెలయువారు
మదనకళాశాస్త్రవిదులచేఁ బూరుషజాతులు నాలు గెంచంగఁ బడియెఁ
బాంచాలదత్తకభద్రకకూచిమారాభిధానంబుల నవియుఁ గాక
నుపజాతు లన వెండియును మూఁడు శశవృషహయనామకములఁ జె న్నారుచుండు
వసుధ నాయకుఁ డెంత రసికుఁ డైనను గాంత వెలి గాఁగ రసము సంధిలదు గాన
నాయికాభేద మంతయు విస్తరంబుగాఁ దెలిపెద నవరసాధీన లైన
యంగనలకు స్వకీయయుఁ బరకీయయు సాధారణియు ననఁ జనుఁ ద్రివిధము
లందులోన స్వకీయ యనుభామినికి గుణభేదములను మూఁడు భేదము లగు
నుర్వి ముగ్ధయు మధ్యయును బ్రగల్భయు నన నొక్కచందంబున నుండు ముగ్ధ
మధ్యాఖ్యఁ జనుతనుమధ్య ధీరయును ధీరాధీరయును నధీరాభిధయును
ననుమూఁడు దెఱఁగుల వినుతి గాంచుఁ బ్రగల్భ యనునదియును నట్ల నతిశయిల్లు
ధృతివిశేషములచే ధీరాదికామినీమణులు జ్యేష్ఠామధ్యమాకనిష్ఠ
లగుదురు వరుసతో నవని నాపరకీయ ద్విప్రకారంబులై తేజరిల్లుఁ
గరపరిణీతయుఁ గన్యకయును ననఁ బరిణీత వర్ణింపఁబడదు కృతులఁ
గన్యక పురుషాభికాంక్షిత గాన నంగరసంబులను బరికల్పిత యగు
శృంగారరసనిధానాంగన లెనమండ్రు చర్చింప వాసకసజ్జికయును
నభిసారికయు ఖండితాఖ్యయు స్వాధీనపతికయుఁ బ్రోషితభర్తృకయును
విగ్రహాంతరితయు విగ్రహోత్కలితయు విప్రలబ్ధయు నన వీరలకును
దూతిక లాఱ్గురు ప్రాతివేశినియు శిల్పినియుఁ గారువును లింగినియు సఖియు
ధాత్రీతనుప్రజాతయు వీరు లేకున్నతఱి నేర్పుమైఁ బ్రియతంత్రములకుఁ
దమకుఁ దా మైనను దగ దూతిభావంబు గైకొని నడపుట కార్యసరణి

గామశాస్త్రమునందుఁ గామినీమణులకు వెలయుఁ జాతులు నాల్గువిధము లగుచుఁ
జింతింపఁ బద్మినీ చిత్తినీ శంఖినీ హస్తిను లన వీరి కందఱకును
నలువొందు ముత్తెఱంగుల నుపజాతులు హరిణియుఁ దురగియుఁ గరిణియు నన
లలి భావరసనాయకులయందుఁ గలిగిన భేదంబు లెల్లఁ దెల్పితి వరుసను
గ్రంథవిస్తారశంకను వానిలక్షణంబులు లక్ష్యములు నిందుఁ బలుకనైతి

తే. న ట్లగుట భావరసనాయకాదిభేద, సంచయమున కలంకారశాస్త్రవితతి
వలన లక్షణలక్ష్యముల్ దెలిసి పిదప, రసము వర్ణింపఁ దగుఁ గవిరాజులకును. 40

సుకవిమాహాత్మ్యము.

తే. మణివలనఁ గంకణమును గంకణమువలన
మణియును బ్రకాశ మగునట్లు మదిఁ దలంప
సుకవివలన నాయకుఁడు నాయకునివలన
సుకవియుఁ బ్రసిద్ధిఁ గాంచురు సకలదిశల. 41

తే. నాకుజాతునిచే రఘునాయకుండు, వ్యాసుచేఁ బాండవులు కాళిదాసుచేత
భోజుఁడు ప్రసిద్ధినొందిరి భువిని దమదు, నడక లెల్లను గథలుగా నుడువుకతన. 42

క. ఇమ్మహిని మునులచే వెల,సె మ్మును గావ్యములు "నానృషిః కురుతే కా
వ్య"మ్మనువచనార్థంబే, సమ్మతి గలివేళ సుకవిజనులే మౌనుల్. 43

సత్కవిలక్షణము.

క. ధరణీసురుఁడు ప్రశాంతుఁడు, గురుభక్తుఁడు శుచియుఁ గల్పకుఁడు పూర్వకవీ
శ్వరవాక్ప్రయోగదక్షుఁడు, గరుణామతి యెవ్వఁ డతఁడు కవియనఁ బరఁగున్. 44

క. శ్రుతిశాస్త్రాంగపురాణ, ప్రతతియు నితిహాసకావ్యభరతాగమముల్
స్మృతిసంగీతరతికళా, గతుల నలంకృతుల నెఱుఁగఁగాఁ దగుఁ గవికిన్. 45

సప్తవిధకవులు.

ఆ. వినుతిఁ గాంతు రిల వివేకివాచకరోచి, కార్థశిల్పభూషణార్థు లనఁగ
మార్దవానుగతసమాహ్వయుఁడు ననంగఁ, గవులు సప్తనామకములతోడ. 46

సీ. గణవర్ణశబ్దార్థగుణదోషనికరంబుఁ బరికించి కూర్పఁ గబ్బము వివేకి
బహుతరానుప్రాసపదబంధనియమంబు వదలక కృతిసేయు వాచకుండు
మృదుమధురోక్తులు వెదకి కావ్యం బెల్ల రచియించుఁ బదపడి రోచికుండు
మితశబ్దములలోన నతివిపులార్థంబు నిమిడించు నర్థాఖ్య నెసఁగునతఁడు

తే. సెప్పు యమకంబు లెప్పట్ల శిల్పకుండు, పొందుపఱుచు నలంకృతుల్ భూషణార్థి
సరళపదవిరళార్థవిస్ఫురణముగను, జూపు రస మెందు మార్దవస్ఫుటకరుండు. 47

కుకవినిరసనము.

తే. జల్లిపదములు నాలుగు సంతరించి, గురువు లిడుచోట లఘువులు గొన్ని గూర్చి
విరతి గూడక మీఁదులు వెతకికొనుచు, నచ్చు పొల్లులపై నుంచునతఁడుకవియె. 48

తే. వ్రణము గని నిర్మలాంగంబు వదలునీఁగ
యనఁ గుకవి తప్పుఁ గని యొప్పు నడఁచిపుచ్చు
జల ముడిగి పాలు ద్రావుహంసంబుకరణిఁ
దప్పు విడనాడి యొప్పు సత్కవి గ్రహించు. 49

తే. తనకుఁ దెలియని వన్నియుఁ దప్పు లనుచుఁ
గుకవి హాస్యంబు గావించు సుకవివరుఁడు
దడవు యోజించి తెలియు నంతటను దెలియ
కున్నఁ దద్దయుఁ బెద్దలయొద్దఁ దెలియు. 50

క. ధరఁ దమరు సత్కవుల మని, పరులు కుకవు లనుచుఁ గృతులఁ బరిహాస మొన
ర్తురు గర్వమతు "లయోగ్యః, పురుషోనాస్తి" యనుమాట బుద్ధిఁ దెలిసియున్. 51

క. భ్రష్టులు తామే సర్వో, త్కృష్టకవుల మనుచు సభఁ జరింతురు "బాణో
చ్ఛిష్టం జగత్త్రయ"మ్మను, నష్టాక్షరమునను గాదె యడఁకువ మదికిన్. 52

కవితాప్రశంస.

తే. విబుధలోకంబు "కవితైవ విద్య"యనుచుఁ,జదువువచనార్థమునను సంశయముగలదె
విద్యలకు నెల్ల నుత్తమవిద్య కవిత, దానిఁ దెలియుట విశ్వ మంతయును గనుట. 53

క. ధారుణి నాకుజమారుతి, పారాశర్యులు చరించుభావుకశిష్టా
చార మవశ్యక మని కవి, తారతమతు లైరి కాళిదాసప్రముఖుల్. 54

మ. జనసాధాగ్రణి యాత్మరాజ్యమున నిచ్చల్ పూజ్యుఁ డాసీమఁ బా
సినఁ దా గవ్వయుఁ జేయఁ డన్నికడలన్ శ్రేష్ఠుండు విద్వాంసుఁ డా
యనకన్నం గవి మేటి యహా "సుకవితా య ద్యస్తి రాజ్యేన కిం"
మ్మనువాక్యంబు నిజంబు దీనిఁ గని కావ్యంబుల్ రచింపం దగున్. 55

క. వనితయుఁ గవితయుఁ దా నై, చనుదెంచుట గలుగు నేని సరసం బగు ధా
త్రిని బల్మికోలు గావిం,చిన విరసం బగు నటంచుఁ జెప్పిరి విబుధుల్. 56

క. ఛందోలంకారాదుల, యందలిపాట్లెల్లఁ దుదిని వ్యర్థము గావే
సుందర మగువాక్యంబుల, పొందెఱిఁగి రచించుబుద్ధి పుట్టక యున్నన్. 57

క. విరచించుశక్తి పుట్టని, పురుషునిచదువులు ప్రకాశములు గావు వసుం
ధరదీపరహితసదనాం,తరమున రేయిఁ బడియున్నద్రవ్యములక్రియన్. 58

తే. ఆశుధారాకవిత్వంబులందు శయ్య, లుపమ లుత్ప్రేక్షలును లేక యుండుఁ గాన
నెంతయోజించినను బద్యమంత సార,వంత మగుఁ గాన నిలుకడ వలయుఁ గృతికి.

దేశభాషావిశేషంబులు.

మూ. సూ.—స్వస్థానవేషభాషాభిమతాస్సంతో రసప్రలుబ్ధధియః,
లోకే బహుమన్యంతే వైకృతకావ్యాని చాన్యదపహాయ.

మ. నిజదేశంబులవేషభాషలపయి న్నిత్యాభిమానస్థులై
ప్రజ మెచ్చ న్రసలుబ్ధబుద్ధు లగుచుం బ్రాజ్ఞుల్ స్వదేశ్యంబులే
నిజ మంచుం గొని యన్యదేశములవాని న్మెచ్చ రేపట్టునన్
గజరాజావన ప్రస్ఫుటార్థరసముల్ గావంచు నెల్లప్పుడున్. 60

క. తమతమబాసలకవితలు, దమతమదేశముల నొప్పిదము లగుఁ బరదే
శములకుఁ గూడ నొకింతయుఁ, నమరోక్తులు సకలభూములందును వెలయున్. 61

క. తలఁపఁగ సంస్కృతకావ్యం,బులు దమయర్థములు సకలభూజనములకున్
దెలిసినను దెలియకున్నను, బొలుపొందఁగ నిచ్చు నాల్గుపురుషార్థంబుల్. 62

క. హరికథ యైనను దమకర్థ,రసానుభవంబు లేనిరసవద్దేశాం
తరభాషాకావ్యంబులు, దొరఁకొని పఠియింప ముక్తి దొరకునె దానన్. 63

క. ఆయాదేశమువారికి, నాయాదేశంబుభాష నమరినకావ్యం
బాయతపురుషార్థంబులఁ, బాయక సమకూర్చు దేవభాషయ పోలెన్. 64

క. సురభాషార్థము దెలియని, తరుణులకును శూద్రులకును దమతమసీమం
బరఁగినమాటలఁ జెప్పిన, వరకావ్యము పఠనమున కవశ్యక మయ్యెన్. 65

క. క్షితి మ్లేచ్ఛభాష శ్రుతిగర్హిత మగు నట్లైన నాధరిత్రిని దానిన్
మతి రోసి విడువఁ గూడదు, సతతము వ్యవహారహాని సంధిలుకతనన్. 66

క. నీతం బని దేశీయము, జాతీయంబును వచించుసమయమున నిజ
జ్ఞాతలభాషాకృతులను, ఖ్యాతిగ మ్లేచ్ఛోక్తు లాదిగాఁ గూర్తు రజా. 67

ఆంధ్రకవితాపితామహుని చాటుధార:—

మ. సమరక్షోణిని కృష్ణరాయలభుజాశాతాసిచేఁ బడ్డదు
ర్దమదోర్దండబెడందకోట యవనవ్రాతంబు సప్తాశ్వమా
ర్గమునం గాంచి "శబా సహో హరిహరంగా [1]ఖూబు ఖోడాకితే
తుముకీభాయిలభాయిదేములికి" యందు ర్మింటికిం బోవుచున్. 68

నందితిమ్మన చాటుధార:—

శా. రాయగ్రామణి కృష్ణరాయ భవదుగ్రక్రూరఖడ్గాహిచేఁ
గాయం బూడ్చి కళింగదేశనృపతుల్ [2]"కానిర్ఝురీఘోషణీ
మాయాభీకుముటూకులోటుకుహుటూమాయాసటాజాహరే
మాయాగ్గేయమడే" యటంద్రు దివి రంభాజారునిన్ యక్షునిన్. 69

కాళహస్తిమాహాత్మ్యమునందు:—

సీ. బిజ మాడు దేవర నిజకృపామహిమఁ జె న్నారు నాయిల్లు బిడారు నీకు
నాకు నీపాదార్చనము సేయ నడలింగమూర్తి సేకుఱె వచ్చి మూర్త మాడి
యొడయచిత్తేశ నాయంనికి నీమజ్జన మాడుశివార్చన మాడు బేకు
విచ్చేయుఁ డిది బూది వీడియం బందుకో జంగమస్వామి నాసదనమునకు
తే. నోగిరంబులు మంచి మే లోగిరములు, నావటించెదఁ బదుఁడు మీ [3]రారగింపఁ
బ్రతిదినంబును జంగమార్చనము లేక, తనువు వడ నొల్ల రూపకందర్ప యనఁగ. 70

భాషాష్టకోత్పత్తివివరణము.

తే. భాష రెండు దెఱంగులఁ బరఁగుచుండు
సంస్కృతము ప్రాకృతము నన సంస్కృతంబు
ప్రకృతి యన నొప్పు దానికిఁ బ్రాకృతంబు
వికృతి యగుఁ దంగెడాహ్వయవిషయవాస. 71
తే. భారతీదేవి శైశవభాషితంబు, ప్రాకృతము పంచవిధ మయ్యెఁ బ్రాకృతంబు

1 ఖూజు ఖోజా కెతే (ప); ఖూబు ఖోడా కెతే (వా); ఖూబుఘోడా కెతే (పె).
2 కానీర్ఝురీపోఫణీ, మాయాభీకుముటూకులోటుకుహుటూమాయాసటాజాహరే, మాయాగ్గేయమటా (వా); కానీర్ఝురీపోషణా, మాయాభీకుముమీకులోమికుహుమీ మాయాసటాజాహరే, మాయాగ్గేయమడే (ప); కానీర్ఝురీఘోఫణీ, మాయాభీకుము టూకుటోటికుహుటీ మాయాసటాజోహరే, మాయాగ్గేయమటా (పె). 3 రారగించ.

శౌరసేనియు మాగధీసంజ్ఞికయును, గ్రమతఁ బైశాచికయు నపభ్రంశ మనఁగ. 72

క. నామ మపభ్రంశం బని, సామాన్యముగాఁ దలంపఁ జన దది భాషా
భామాళిశుత్వభాషిత, మై మెలఁగుటచే సుశబ్ద మగు నెల్లెడలన్. 73

ఆ. పద్మపత్రనేత్ర పైశాచికాభాష, యందు భేద మించుకంత గలిగి
సొంపు మీఱుచుండు చూళికా పైశాచి, లెక్కలోనఁ దాను నొక్కటగుచు. 74

తే. ప్రాకృతాదులు చెడి తజ్జపదము లగుచుఁ
బలు తెఱంగులఁ దనలోనఁ గలసియుండు
కతన నీయాంధ్రభాషయుఁ గవిమతంబు
నందుఁ బ్రాకృతభేదంబె యనఁగ నొప్పు. 75

క. క్షితి భాష సంస్కృతప్రా, కృతసంజ్ఞల ద్వివిధ మయ్యె నెంచఁగఁ దత్ప్రా
కృతము వెస నేడుతెఱఁగుల, వితత మగుట నెల్ల నష్టవిధభాష లగున్. 76

తే. సంస్కృతము ప్రాకృతంబును శౌరసేని
జగతిపై మాగధియును బైశాచికయును
చూళికయు నపభ్రంశంబు సొరిది నాంధ్ర
భాషయును నివి చను నష్టభాష లనఁగ. 77

ఆ. వరరుచిప్రణీతవాక్యంబులను బతంజలికృతోరుభాష్యములను వెలయుఁ
పాణినీయసూత్రఫక్కిని జనియించు, శబ్దజాల మెల్ల సంస్కృతంబు. 78

తే. ఇలఁ ద్రివిక్రమరచితవృత్తులను హేమ, చంద్రసూరిప్రణీతభాష్యంబుచేతఁ
దనరువాల్మీకిమూలసూత్రములవలనఁ, బ్రాకృతాదిషడ్భాష లుద్భవముఁ జెందె. 79

క. తెలుఁగునకుఁ బొడమ లక్షణ, ములు బాలసరస్వతిప్రముఖబుధకృతటీ
కలవలనను దెల్లం బై, చెలు వగు నీయాంధ్రశబ్దచింతామణిచేన్. 80

సీ. స్వర్గలోకప్రశస్తము సంస్కృతము మహారాష్ట్రదేశీయంబు ప్రాకృతంబు
శూరసేనాఖ్యఁ బ్రస్తుతి కెక్కునాటను జను లాడునదియె పో శౌరసేని
మగధదేశోక్తులు మాగధీభాష పిశాచసంజ్ఞికము లై జగతిఁ బొదలుఁ
[1]బాండ్యకేకయసాల్వబాహ్లికానూపగాంధారనేపాళకుంతలసుదేష్ణ

తే. భోజకన్నోజకంబులఁ బొసఁగుమాట, లరయఁ బైశాచికాచూళికాహ్వయములు
వెస నపభ్రంశ మాభీరవిషయజాత, మాంధ్రభూమిభవం బాంధ్ర మయ్యె శౌరి.

తే. దేవభూసురమునిధరిత్రీతలేంద్ర, సచివకంచుకివిటవిదూషకవిరక్త
వారయోషిన్నృపామాత్యవనితలకును, జెప్పఁదగుసంస్కృతముసుధాసింధుశయన.

---

1 బాండ్యకేకయ హైవబాహ్లికసుహ్వాగాంధార.

సీ. క్షపణకజైనాదికర్మహీనులకును భామాజనులకును బ్రాకృతంబు
క్షితి వైశ్యశూద్రప్రభృతిమధ్యమాధమజాతుల కెల్లను శౌరసేని
ధీవరలుబ్ధకాదివినీచజాతులమానవులకు నెల్ల మగధభాష
మొగిఁ బిశాచాసురముఖ్యుల కెల్లఁ బైశాచికానామభాషాద్వయంబు
తే. పతితచండాలయవనాదిపరమనీచ, జాతినరుల కపభ్రంశ మీతెలుంగు
సీమవారికి నాంధ్రంబుఁ జెప్పవలయుఁ, గావ్యనాటకముల గోపికాభుజంగ. 83

ప్రకృతివికృతిభేదంబులు

మూ. సూ:—ఆద్యప్రకృతిః ప్రకృతిశ్చాద్యే* త్వేషాతయోర్భవేద్వికృతిః

తే. క్రమమునను సంస్కృతప్రాకృతములు రెండు
బరఁగు నాద్యప్రకృతియును బ్రకృతి యనఁగ
వెలయు నీరెంటికిని దెల్గు వికృతి యనఁగ
నందగోపాంగనాపుత్ర నలిననేత్ర. 84

తద్భవస్వరూపము

మూ. సూ:—కేవలతయానుసర్పత్యుభే చ యేయంయథాతథాభాషా.

తే. ప్రకృతులను రెంట రెండురూపముల నమరు
తద్భవములు ప్రత్యేక మాంధ్రంబు లగుచుఁ
జంద్రునకుఁ జందురుం డని సంస్కృతమునఁ
జందుఁ డని ప్రాకృతమున నీచందమునను. 85

ఇందునకు తెలివిడి శబ్దసూత్రము:—ప్రయోగమూలం వ్యాకరణమ్.

దీని అర్థము:—శబ్దశాస్త్రము లోకమునందు ప్రవర్తించు ప్రయోగములే మూలముగా కలది. ఇటన్నందుచేతను వ్యాకరణశాస్త్రము లోకవ్యవహారము ననుసరించి చెప్పుచున్నది అనుట. అటుగాన లోకవ్యవహారసిద్ధములైనను తద్భవములకు లక్షణము తెలియవలెను. అవి యెట్లు లనిన: తెలుఁగునకుం బ్రాకృతభాష ప్రకృతి అనిపించుకొనును. ఆప్రాకృతమునకు సంస్కృతభాష ప్రకృతి అనిపించుకొనును. అటుగాన ప్రకృతు లనఁగా సంస్కృతప్రాకృతముల రెంటికిని పేరు. ఆ రెంటియందును కొన్ని తద్భవములు, ప్రత్యేకముగా ఒక్కొక్కదానను ఒక్కొక్కవిధమున పుట్టి రెండురూపములను దెలుఁగులలో గలసి యున్నవి. కనుక వాని కన్నిటికిని దెలియునట్లుగా అందులోపల నొకచంద్రశబ్దమునకుఁ జెప్పుచున్నాము. సంస్కృతము

---

* 13-వ పేజిలో ఈశ్లోకక్రమము మాఱియున్నది.

నందుఁ గల ద్విత్వాక్షరమునందు క్రిందను జడ్డ యై యుండెడు రేఫము ప్రాకృతభాషగాఁ బలుకునప్పుడు లోపముగాను అవునుగనుక ఆరేఫము లోపము గాక ప్రత్యేకముగా [1]ముందర ఒకయక్షరమై నిలుచుటచేతను దకారమునకుఁ బ్రాకృతమందు రానికొమ్ము వచ్చుటచేతను జందురుశబ్దము శుద్ధసంస్కృతమున నే అయినతద్భవము గాని సంస్కృతము చెడి అయిన ప్రాకృతమువలనను అయినది గాదు.

చజౌ తజ్జే ప్రాకృతే చ దంత్యా వేవ న సంశయః

టీ. తజ్జే=తద్భవమునందును, ప్రాకృతే చ=ప్రాకృతమునందును, చజౌ= చకార జకారములు రెండును, దంత్యావేవ=దంత్యవర్ణములే అవును. తాలవ్యములు గావనుట. సంశయః = సందేహము, న = లేదు. ఇటను అథోక్షజఫక్కికావచనముచేత ఇదియుం సంస్కృతజాత మైనతద్భవము గనుక మొదల నున్నచకారము దంత్య మయి తెలుఁగు తత్సమముచేయఁగా చందురుండు అని అయినది. ప్రాకృతమునె అయినట్లాయెనా దకారముక్రిందటిరేఫము లోప మౌనుగాని, ప్రత్యేకాక్షర మై యుండదు. దకారమునకుఁ బొల్లును రాదు. అది యె ట్లంటేని.

ప్రాకృతవ్యాకరణసూత్రంబులు.

కగచజటడతదపబఘగకగపశో రుపర్యద్రే.

వృ. ఉపరి స్థితానాం స్పర్శవర్గాద్యతృతీయానాం మవర్ణజిహ్వామూలీయోపధ్మానీయానాం శషసానా మేతేషాం సంయుక్తోపరివర్ణే లోపః స్యాత్ నతు ద్రశబ్దే.

టీ. ఉపరిస్థితానాం = మీఁదనున్న ద్విత్వాక్షరములందు, స్పర్శవర్గాద్యతృతీయానాం = కచటతపగజడదబలకు, మవర్ణజిహ్వామూలీయోపధ్మానీయానాం (ఁక-ఁప-అని - కపలకు ముం దర్ధవిసర్గసదృశము లయినవర్ణములు జిహ్వామూలీయోపధ్మానీయంబులనంబడు) మకారఁకఁపవర్ణములకు, శషసానాంచ=శషసలకును, లోపః = అదర్శనము, స్యాత్=అగును. ఇందుచేతను జంద్రశబ్దమునందు రేఫమునకు మీఁద నుండెడిదవర్ణము నకు లోపమురాఁగా 'నతు ద్రశబ్దే' ద్రకారము గలశబ్దమునందు లోపము లేదు. ఇట నుండువలన దవర్ణము లోపము కాదాయెను.

సూ:—రవలా మధ శ్చ.

వృ. అధస్థితానాం రవలానాం లోప స్స్యాత్.

టీ. అధస్థితానాం=జడ్డలు గలయక్షరములయందుఁ గ్రింద నున్న, రవలానాం =రేఫవకారలకారములకు మూఁటికిని, లోపః స్యాత్=లోప మౌను, ఈసూత్రముచేతను దకారము క్రిందనున్నరేఫము లోపముకాఁగా చంద అని యుండెను.

---

1 ముంగల (వా).

సూ. శేషాదేశస్యాహ్రోచో ఖోః.

వృ. హకారరేఫవర్జిత స్యానాదేః శేషస్యాదేశస్య చాచఃపరస్య ద్విత్వంస్యాత్.

టీ. హకార రేఫవర్జితస్య = హకారమును రేఫమునుగాక తక్కినటువంటి, అనాదేః=మొదలిదిగానటువంటి, శేషస్య=లోపముకాఁగాచిక్కినదానికిని, ఆదేశస్యచ= ఆదేశ మైనదానికిని, అచః పరస్య = అచ్చుకంటె పరమైనదానికిని, ద్విత్వం = జడ్డ, స్యాత్=అవును. ఇందువలనను హవర్ణము రవర్ణముగాదు గనుకను శబ్దాద్యక్షర దకారమును రేఫమును సంయుక్తమైనటువంటి ద్రవర్ణమునం దధఃస్థితమైనరేఫము లోపము కాఁగాను చిక్కినవి గనుకను జకారముమీఁద నున్న అకార మచ్చు గనుక దానిమీఁద నున్నది గనుకను దకారమునకు జడ్డ వచ్చెనుగనుక చంద ఆయెను. ఇది ప్రాకృతభాష గనుక మునుపు చెప్పినయథోక్షజవచనమునను ఆది నున్నచకారము దంత్యవర్ణమాయెను. అవి తత్సమము చేయఁగా చందురుఁడని నిలిచెను. కాఁబట్టి యీమాట సంస్కృతమునఁ బుట్టినప్రాకృతమునసే అయినతద్భవముగాని శుద్ధసంస్కృతమున నైనది గాదు. ఈరెండు శబ్దములును ఆదిమకవిప్రయోగసిద్ధములె కనుక ఇటువంటివన్నియుఁ బ్రకృతులను రెంటను రెండువిధములను బుట్టిన వని తెలిసికొనునది. ఇందునకుఁ బ్రయోగము.

నరసింహపురాణమునందు:—

చ. సురుచిరపానపాత్రమున సుందరి యొక్కతె కేల నిండుచం
దురుఁడు ప్రకంపితాంగములతోఁ దిలకించెఁ దదాననాంబుజ
స్ఫురితవికాసవైభవము సొంపు లడంకువ మ్రుచ్చిలింపఁ జె
చ్చెరఁ జనుదెంచి కట్టువడి చేడ్పడి భీతి వడంకు[1]చాడ్పునన్. (ఆ. ప. 97) 86

నైషధమునందు:—

చ. కెరలి మహాసివేమసహకృత్వరి తద్భటకోటిచాతురీ
తురి సమరాంగణంబులఁ జతుర్హారిదావరణంబులన్ యశోం
బరముల [2]నేయుచుండు బహుభంగులఁ బున్నమనాఁటినిండుచం
దురునుసొగవెన్నెలలతోఁ దులఁ దూగెడుతద్గుణంబులన్. (ఆ. ప. 50) 87

ఆ. తెలుఁగు లొక్కకొన్ని దేవతాభాషనె, తద్భవంబు లగుచుఁ దనరుచుండు
ధరణిఁ గొన్ని ప్రాకృతమునసె యగుచుండుఁ, దెలియవలయు[3]వాని తెలుఁగులెల్ల. 88

తే. ప్రాకృతము నంటక నిలింపభాషనయ్యెఁ,దజ్జము సముద్రమునకు సంద్రంబటంచు
నాకసద్భాష నంటక ప్రాకృతమున, నైనచో దానిని సముద్ద మనఁగ వలదె. 89

---

1 కైవడిన్ (పె.). 2 నేచు (ప. పె). 3 దాని (వా. పె).

ఇందునకు తెలివిడి. కొన్ని తద్భవములు లోకమునం దాద్యప్రకృతివలననే యయినవి గాని ద్వితీయప్రకృతి నయినవి గావు. అవి యెటువంటివనఁగా: అందులోపల సముద్రశబ్దమున కొక్కటికిఁ జెప్పుచున్నాము. మొదలిప్రకృతియందు లోప మయ్యెడు దకారముక్రిందటిరేఫము లోపము గాక నిలిచినందుచేతను, సంద్రశబ్దము ప్రథమ ప్రకృతి నైనతద్భవముగాని ద్వితీయప్రకృతి నైనది గాదు. అది తత్సమము చేయఁగా సంద్ర మయినది. రెండవప్రకృతినేఅయిన "కగచజటడతదపబమయలవశషసాం రుపర్యద్రే" అన్నందునఁ జంద్రశబ్దమునకువలెనే సముద్రశబ్దమునందలిదకారమునకు లోపముగా రాఁగా "నతు ద్రశబ్దే" అనుటవలన లోపము రా దాయెను. "రవలా మధశ్చ" అని మునుపు చెప్పినసూత్రముచేత దకారముక్రిందిరేఫము లోపముగాఁగా సముద అని నిలువఁగా "శేషాదేశస్యాప్రహోచోఖోః" అనుదానివలనను మునుపటివలెనే దకారమునకు జడ్డ వచ్చెఁగనుక సముద్దయాయెను. అది తత్సమము చేసిన సముద్దము అని యుండవలెను. ఈమాట ఆదిమకవులు ప్రబంధములను వాడినవారు కారు సంద్ర మనియే చెప్పికొన్నారు. అటుగనుక నిటువంటి వెల్లను శుద్ధసంస్కృతమున నైనతద్భవము లని తెలిసికొనునది.

లక్ష్మీశబ్దమునకు:—

క. నాకులభాషను ముట్టక, ప్రాకృతమున లచ్చి దాఁ బరఁగు లచ్చి యనన్
నాకోక్తి యైన లక్ష్మికిఁ, బ్రాకటముగ లక్కిమి యని పలుకఁగ వలదే. 90

దీనికిం దెలివిడి. లోకమునందుఁ దద్భవములు కొన్ని ప్రాకృతభాషవలన నైనవే కాని దేవతాభాష నైనవి గావు. అవి యె ట్లనః లక్ష్మీశబ్దమునకుం జెప్పుచున్నాము.

సూ. మనయానాం.

వృ. అధస్థితానాం మనయానాం లోప స్స్యాత్.

టీ. అధస్థితానాం = ద్విత్వాక్షరములయందుఁ గ్రిందనున్న, మనయానాం = మకార నకార యకారములకు, లోపః = లోపము, స్యాత్ = అగును. ఇందువలన క్షకారముక్రింద నున్నమకారమునకు లోపము గాఁగా లక్షియని యుండెను.

సూ. క్షః.

వృ. క్షస్య ఛస్స్యాత్.

టీ. క్షస్య = క్షకారమునకు, ఛః = ఛకారము, స్యాత్ =అగును. దీనిచేత క్షకారమునకు ఛకారము రాఁగా లఛి యనురూపము సిద్ధించెను. తెలుఁగునందు స్పర్శవర్గద్వితీయవర్ణములు లేవు గనుక లచ్చి యని నిలిచెను. ఇది ప్రాకృతంబున నైనతద్భ

వము గాని, దేవభాష యైనతద్భవము గాదు. సంస్కృతమున నయ్యేనేని క్రిందనున్న షకారము ప్రత్యేకము స్పర్శవర్గద్వితీయము ముంగల నొకయక్షర మై నిలిచెనేని లక్ష్మి యవును. ఆంధ్రమునందు షకారము లేదు గనుక అది లోప మై కకారమునకు ద్విత్వమురాఁగా లక్కిమి, వికల్పమున జడ్డ లోప మైన లకిమి యాయెను. ఈరెండువిధములతద్భవములలోను బూర్వకవులు ప్రబంధములయందు లచ్చి యని ప్రయోగించినారు గాని లకిమి యని ప్రయోగించినవారుకారు గనుక నిట్టిశబ్దములెల్లను ద్వితీయప్రకృతి యైన వని యెఱుంగునది. దీనికిఁ బ్రయోగము:—

విరాటపర్వమునందు:—

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మనంగ రాదు రా
లచ్చికి నై పెనంగినబలంబులు రెండును గెల్వ నేర్చునే
హెచ్చుగుఁ గుం దగుట్ దొడరు టెల్లవిధంబుల కోర్చునట్లు గా
కిచ్చఁ దలంచి యొక్కమెయి నిత్తఱి బొం దగు సేఁతయుం దగుట్. 91

(ఆ. 4. ప. 234)

రామాభ్యుదయమునందు:—

(తే. రాచపాఱునిజన్నంబు గాచినాఁడు, లచ్చిపుట్టిల్లు కోలకుఁ దెచ్చినాఁడు
చాలుపేరింటితొయ్యలి నేలినాఁడు,పుడమి [1]నునుమించు ప్రొద్దువంగడమునందు.)

తే. శౌరసేన్యాదిపంచభాషలును బ్రాకృ, తంబులో భేదములు గానఁ దద్భవములు
వానియందును బుట్టును వర్ణభేద, ములును బంచవిధంబు లై తెలుఁగునందు. 93

తే. శౌరసేని జూదంబు పైశాచియందు, సాన చూళిక యనియెడుదాన రాచ
కొల మపభ్రంశభాషోక్తివలన మూఁగ, దనరు మాగధి జక్కులు తద్భవములు. 94

ఇందునకు తెలివిడి ద్యూతశబ్దమునకు:—

సూ. ద్యర్యో ర్జః.

వృ. ద్యకారస్య ర్యకారస్య చానయో ర్జకారాదేశ స్స్యాత్.

టీ. ద్యకారస్య = ద్య అనుఅక్షరమునకు, ర్యకారస్య చ = ర్య అను అక్షరమునకును, అనయోః = ఈరెంటికిని, జకారాదేశ స్స్యాత్=జవర్ణ మాదేశ మవును. ఇందున ద్యకారమునకు జకారము రాఁగా జూత మని యుండెను.

---

1 నన.

సూ. ద స్తస్య శౌరసేన్యా మఖావచో స్తాః.

వృ. అనాదే రచః పర స్యాసంయుక్తతకారస్య దః స్యా చ్ఛౌరసేన్యాం.

టీ. అనాదేః = ముందటియక్షరము కానటువంటి, అచః పరస్య = అచ్చుకంటెం బరమైయున్న, అసంయుక్త=సంయుక్తము కానటువంటి, తకారస్య = తవర్ణమునకు, ద స్స్యాత్ = దవర్ణ మౌను, శౌరసేన్యాం = శౌరసేనియందు. దీనిచేత తకారమునకు దవర్ణము రాఁగా జూద మాయెను. ఇది శౌరసేనిభాష నైనతద్భవము.

ఇందునకుం బ్రయోగము సభాపర్వమునందు:—

క. జూదమిది యేల యుండుగుము, భేదము దమలోనఁ బుట్టుఁ బెలుచన యుష్మ
ద్భేదమునఁజేసి యెగ్గు, త్పాదిల్లు ధరిత్రిఁ బ్రజకు [1]భయజననం బై. (ఆ. 2. 135)

నైషధమునందు:—

క. కాదంబరి ద్రావింతును, జూదం బాడింతుఁ గతల జొక్కులఁ బెట్టక్
బైదలుల నియోగింతును, వైదర్భతనూజమీఁదివల పుడిగింతుక్. (ఆ. 7. 120)96

శాణశబ్దమునకు:—

సూ. శషసాః శుః.

వృ. శషసాః శుసంజ్ఞా స్యుః.

టీ. శషసాః = శకారషకారసకారములు, శుసంజ్ఞాః = శు అనుసంజ్ఞ గలవి, స్యుః = అగును.

సూ. శో స్నత్.

వృ. శషసానాం సకార స్స్యా న్నిత్యమ్.

టీ. శషసానాం = శకారషకారసకారములకు, సకార స్స్యాత్ = సవర్ణమవును, నిత్యం = నిత్యముగా. ఈసూత్రమువలన శకారమునకు సకారము రాఁగా సాణ అని యుండెను.

సూ. నో ణనోః పైశాచ్యామ్.

వృ. ణకారనకారయోః నకార స్స్యాత్ పైశాచ్యామ్.

టీ. ణకారనకారయోః = ణవర్ణ నవర్ణములకు రెంటికిని, నకారః స్యాత్ = నవర్ణ మవును, పైశాచ్యామ్ = పైశాచియందు. ఇప్పుడు చెప్పినదానను ణకారమునకు నవర్ణము రాఁగా సాన ఆయెను. ఇది పైశాచకభాష నైనతద్భవము.

రాజకులశబ్దమునకు:—

సూ. గజడదబఘఝఢధభాం కచటతపాః ఖఛఠథఫాః.

వృ. స్పర్శవర్గతృతీయచతుర్థానాం తత్తత్ప్రథమద్వితీయాః క్రమేణ స్యుః.

టీ. స్పర్శవర్గతృతీయచతుర్థానామ్ = స్పర్శవర్గములయందు మూఁడవ యక్షరములకును నాలవవానికిని, తత్తత్ప్రథమ ద్వితీయాః = ఆయావర్గములయొక్క మొదలివర్ణములును రెండవవర్ణములును, క్రమేణ = వరుసగా, స్యుః = అగును. ఈసూత్రమున జకారమునకు చకారము రాఁగా రాచ యాయెను. కులమునకు కొలము ఆయెను. అది సమము చేసిన రాచకొలము. ఇది చూళికాపైశాచికాభాష నైనతద్భవము.

మూకశబ్దమునకు:—

సూ. అచోऽస్త్వాసఖౌ కఖతథపఫాం గఘదధబభాః.

వృ. అచః పరేషా మసంయుక్తానా మనాదీనాం - కతపవర్గ ప్రథమద్వితీయానాం తృతీయచతుర్థాః క్రమేణ స్యుః.

టీ. అచః పరేషాం = అచ్చుకంటె పరము లైనటువంటి, అసంయుక్తానాం = సంయుక్తాక్షరములుగానటువంటి, అనాదీనాం = మొదలివిగానటువంటి, కతపవర్గప్రథమద్వితీయానాం = కతపవర్గములయొక్క మొదలి యక్షరములకును, రెండవవానికిని, తృతీయచతుర్థాః = తమవర్గములయందలి మూఁడవనాలవయవి, క్రమేణ=వెంబడిగాను, స్యుః = అగును, ఇది అపభ్రంశభాష నైన తద్భవము. ఇందువలనను కకారమునకు గకారము రాఁగా మూఁగ ఆయెను.

ఇందునకుఁ బ్రయోగము:—

సారంగధరచరిత్రమునందు:—

చ. తలవరు లేఁగలేఁగఁ బులితండము నెత్తుటిజొత్తుకై హాలా
హాలిమెయి రాగ రాఁగలయునంటి వృకంబులు క్రొంబొదల్ రొదల్
చిలుకుచు నీఁగ నీఁగలును జీమలు దొంతర లై పయిం బయిం
బిలబిల మూఁగ మూఁగవలె బెగ్గిలి పల్కఁగ లేక వేదనన్. (ఆ. 3. 117) 97

యక్షశబ్దమునకు:—

సూ. ఆదే ర్యో జః.

వృ. ఆదే ర్యస్య జ స్స్యాత్.

టీ. ఆదేః = శబ్దాది నుండెడు, యః=యకారమునకు, జః=జకారము, స్యాత్ = అగును. దీనను మొదలియకారమునకు జకారము రాఁగా జక్షు అని యుండెను.

సూ. ఙ్కః.

వృ. ఙ్క ఇ త్యస్య జిహ్వామూలీయః స్యాత్.

టీ. ఙ్క ఇత్యస్య=ఙ్క అను నక్షరమునకు, జిహ్వామూలీయః = జిహ్వామూలీయము, స్యాత్=అగును. పాణినీయవ్యాకరణమునందు '౹క ఇతి జిహ్వామూలీయః' అన్నందుచేత, జిహ్వామూలీయ మనఁగాను దాపలివిసర్గము గల కకారమునకుఁ బేరు గాన ౹క అనునది రాఁగా జ౹క యని నిలిచెను, మును పు చెప్పిన అధోక్షజఘక్కా కావచనమువలన జాక్షరము దంత్యాక్షర మాయెను. ఆంధ్రమునందు విసర్జనీయము లేదు గనుక నది లోపింపఁగా జక్క అని యుండె అది తత్సమము చేయఁగా జక్కలు ఆయెను. ఇది మాగధీభాష నైన తద్భవము.

సీ. కుక్క గోలెం బోలి కూళ గుండము కంతి గుజ్జు కరాటంబు గజ్జి కట్టె
సిక చేత చిక్కంబు చిన్నె సింగము సెజ్జ లక్క లచ్చన సుద్ది లయ్య లాగు
ప్రోడ పొత్తము పోఁక పుడమి బన్నము బూది బీరంబు బికిరంబు పిట్టు పుటము
వదినె వెన్నుఁడు వంక వడుగు వీడెము వన్నె రక్కసి రవణంబు రిక్క పగ్గె

తే. పీఁట దయ్యము తోరంబు పెట్టె మట్టి
బత్తి జతనంబు జాతర ముత్తియంబు
దాది కుప్పస మిటికె నిద్దంబు పెరిమె
యివము దెస డిగ్గి యనఁగఁ దద్భవము లయ్యె. 98

దీనికి వివరము:—కుర్కురశబ్దమునకు కుక్క, గోళశబ్దమునకు గోలెము, ఆలిశబ్దమునకు ఓలి, క్రూరశబ్దమునకు కూళ, కుండశబ్దమునకు గుండము, గ్రంథిశబ్దమునకు కంతి, కుబ్జశబ్దమునకు గుజ్జు, కరండశబ్దమునకు కరాటము, ఖర్జూశబ్దమునకు గజ్జి, కాష్ఠశబ్దమునకు కట్టె, శిఖాశబ్దమునకు సిక, చేష్టాశబ్దమునకు చేత, శిక్యశబ్దమునకు చిక్కము, చిహ్నశబ్దమునకు చిన్నె, సింహాశబ్దమునకు సింగము, శయ్యకు సెజ్జ, లాక్షకు లక్క, లాంఛనకు లచ్చన, సూక్తికి సుద్ది, లంజకు లయ్య, లంఘకు లాగు, ప్రౌఢకు ప్రోడ, పుస్తకమునకు పొత్తము, పూగకు పోఁక, పృథివికి పుడమి, భగ్నమునకు బన్నము, భూతికి బూది, వీరశబ్దమునకు బీరము, భిక్షకు బికిరము, పిష్టమునకు పిట్టు, స్ఫుటకు పుటము, వధూనికి వదినె, విష్ణునకు వెన్నుఁడు, వక్రమునకు వంక, వటునకు వడుగు, వీటికకి విడ్డెము-వీడెము, వర్ణమునకు వన్నె, రక్షశ్శబ్దమునకు రక్కసి, రమ్యకు రవణము, ఋుక్షమునకు రిక్క, ప్రజ్ఞకు పగ్గె, విష్టరమునకు పీఁట, దైవమునకు దయ్యము, స్థూలమునకు తోరము-దూలము, పేటికి పెట్టె, మృత్తికకు మట్టి, భక్తికి బత్తి, యత్నశబ్దమునకు జతనము, యాత్రకు జాతర, మౌక్తికమునకు ముత్తియము, ధాత్రికి దాది, కూర్పాసమునకు కుప్పసము, ఇష్టికకు ఇటిక, స్నిగ్ధకు నిద్దము, ప్రేమకు పెరిమె, హిమమునకు ఇగము

సూ. వాస్యాత్క్వచి ద్వకారో నాదిగత స్యాద్యవర్గసరళస్య.

అనియెడు నీయాంధ్రశబ్దచింతామణి సూత్రమువలనఁ గకారమునకు వకారముఁ రాఁగా ఇవ మని యనవచ్చు. దిశకు దెస, దీర్ఘికకు డిగ్గి. ఇట్టివి లోకంబున ననేకములుఁ గలిగి యుండు నవి యెల్లఁ బ్రాకృతవ్యాకరణమువలనను సంస్కృతాది భాషాసక్తకంబున నుద్భవించి తద్భవముల వెలయుఁ దెలుఁగుపలుకు లని తెలియవలయు.

త్రిలింగశబ్దతద్భవము.

క. శ్రీక్షితిధరకాళేశ, ద్రాక్షారామంబు లనఁగఁ దనరారెడునీ
త్రిక్షేత్రంబులలింగము, లీ[1]క్షింపఁ ద్రిలింగసంజ్ఞ నెన్నిక కెక్కున్. 99

తే. తత్త్రిలింగనివాస మై తనరుకతన
నాంధ్రదేశంబు దాఁ ద్రిలింగాఖ్య మయ్యెఁ
దెలుఁ గగుచుఁ దద్భవము దానివలనఁ బొడమె
[2]వెనుకఁ గొందఱు దానినే తెనుఁగు నంద్రు. 100

ఆంధ్రభాషాభేదచతుష్టయము.

మూ. సూ.-తజ్జా సమాః చ దేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి

తే. దైత్యదమన తత్సమ మనఁ దద్భవ మన
దేశ్య మన గ్రామ్యభాష నాఁ దెనుఁగు నాల్గు
విధము లందుఁ దత్సమమును విడిచి మూఁడు
నాంధ్రములె యెందు నందు గ్రామ్యంబు [3]దిరుగు. 101

తజ్జలక్షణము.

మూ. సూ.—ప్రకృతిద్వయజా తజ్జా. 9.

తే. [4]వఱలుఁసిద్ధాక్షరములలో వర్ణసమితి, దూలఁ బోఁ బల్కు నర్థంబు [5]దొడరుకొనుచు
సంస్కృతప్రాకృతాఖ్యభాషాద్వయమున, నుద్భవించిన తెలుఁగులు తద్భవములు. 102

తత్సమలక్షణము.

మూ. సూ.—తుల్యా తు సమా. 10.

క. తెనుఁగువిభక్తులకడఁపలఁ, దనరారఁగ నిలుప సంస్కృతప్రాకృతముల్
గనుపట్టుఁ దత్సమములన, వనజాక్షుఁడు జముఁడు దనుజవరులకు ననఁగన్. 103

1. క్షితిని (అచ్చు); క్షమను (పె. వా). 2 వెనక (పె. వా). 3 దిగును (ప
దిగుడు (పె. వా). 4 వరస. 5 దోఁపు (ప. పె).

దేశ్యలక్షణములు.

మూ. సూ — ప్రవాహినీ దేశ్యా. 11.

క. ఏదేశముమానవులకు, నాదేశముభాష దేశ్య మయ్యె గరుత్మ
త్సాది జనవ్యవహారము,చే దాని నెఱింగి కృతులఁ జెప్పఁగ నొప్పున్. 104

ఆంధ్రదేశ్యభేదంబులు.

క. జలశయన యాంధ్రదేశ్యం, బులు రెండు దెఱంగు లయ్యె భువి శుద్ధాంధ్రం
బులు నన్యదేశజాంధ్రం, బులు నాఁ గామెపలినామపురవరధామా. 105

తే. ఆంధ్రదేశపురస్థాయు లైనసకల, జనములకును మఱుంగుదేశంబు లేక
తేటతెల్లమిగాఁ బల్కుమాట లెల్ల, నవని శుద్ధాంధ్రదేశ్యంబు లనఁగఁబడును. 106

క. పాలను బెరుగును నెయ్యిని, వాలాయం బుట్టెఁ బట్టి వంచుక త్రాగెన్
ఔ లెక్కక నీబిడ్డఁడు, జోలి యిఁకేమున్నదన్న శుద్ధాంధ్రంబుల్. 107

క. కేశవ యాంధ్రులు నానా, దేశంబులయందు నిలిచి తెలుఁగులె తత్త
ద్దేశోక్తు లంటఁ బలికిన, నాశబ్దము లన్యదేశజాంధ్రము లయ్యెన్. 108

సీ. ఆలంబు చివ్వ కయ్యము పోరు బవరంబు దుర మని యొంటరి దొమ్మి కలను
వెలఁది యింతి పడంతి యెలనాగ చెలి బోటి పొలఁతి తొయ్యలి నాతి మెలఁత నెలఁత
మేను వేసవి మోవి గౌను డెందం బక్కు వీను లుల్లము కేలు వెన్ను నొసలు
వావిరి యేడ్తెఱ వఱలుట కొఱలుట నలి నొగి మొగిఁ బర్వి నలువు పొలుపు

తే. నెల తునుక వాఁక వలవంత నెమ్మి నెఱక, లారజము సోయగము గొనయంబు చిలువ
[1]పొల్లు చెచ్చెర మక్కువ తెల్లమియునఁ, దనరు నిటు లన్యదేశజాంధ్రములు పెక్కు.

క. నెలకొనుసంస్కృతతత్సమ, ములు దొరలక తజ్జదేశ్యములమాటను సం
ధిలి కేవలాంధ్రములు నా, నలరుఁ గృతుల నచ్చతెనుఁగు లండ్రు తెలుఁగునన్.

క. తెలుఁగుమఱుంగులు ప్రాఁదెనుఁ, గులు తద్భవదేశ్యములును గూర్చి మృదుపదం
బులు గాఁగ నచ్చతెనుఁగులు, మెలఁకువతోఁ జెప్పఁ దగు శమీప్రాంతగృహా. 111

తే. అబ్ధిమేఖల కుదయించినట్టిసీతఁ
జేకొనియె రాఘవుం డని చెప్పుచోటఁ
గడలిమొలనూలిచేడియ గనినపడుచుఁ
దెచ్చుకొనె రాముఁ డనఁగను దెనుఁగు[2]మఱుఁగు. 112

---

1 యెల్లి (ప). యెల్ల (వా). 2 లమరు (పె).

క. తొల్లింటిజనులవాక్యము, తెల్లను బ్రాఁదెనుఁగు లయ్యె నిప్పటివారల్
చెల్లుబడి నాడునవియే, [1]దెల్లమిగా నింకఁ బ్రాఁతతెలుఁగులు నృహరీ. 113
క. పుడమియు సిరియును బడఁతులు, వెడవిలుతుఁడు పసిఁడికడుపువేల్పును గొడుకుల్
గడలి విడిమట్టు పాఁపల, నడుచు [2]గుఱ్ఱముసామి కనఁగ నచ్చ తెనుంగుల్. 114

పూర్వకవిసమయసిద్ధపదంబులు.

మూ. సూ.—సిద్ధిర్లోకాద్గ్రాహ్యా లోకోఽనన్యాదృశశ్చ నిత్యశ్చ. 12
క. కవులకు దేశ్యము లోక, వ్యవహారమువలనఁ దెలియ నగు నాలోక
వ్యవహారము నిత్యంబును, భువి నిజదేశమున యోగ్యమును నగుఁ గృష్ణా. 11
తే. అవనియందు లోకవ్యవహార మనఁగ, నాప్త దేశంబులను బెద్ద లైనవార
లాడుభాషావిశేషవాక్యములలోన, [3]వాడుకకు వచ్చునవి దుగ్ధవార్ధిశయన. 11
వ. అవి యెయ్యవి యనిన. 11
సీ. మదిరాక్షిచెవులు తొమ్మిదిలెక్క లన రాదు ముద్దియకనులు తమ్ము లన రాదు
శుకవాణిబుగ్గలు ముకురంబు లన రాదు చెలిపండ్లు మల్లెమొగ్గ లన రాదు
గజయానచండ్లు బంగరుకుండ లన రాదు సతిబొడ్డు సుడిని మెచ్చ దన రాదు
సరసిజాననముడ్డి సైకతం బన రాదు హరిమధ్యకాళ్లిగు ళ్లనఁగ రాదు
తే. క్రమత వీనికి వీనులు కన్నుదోయి
చెక్కులును బలువరుసలు నిక్కఁజన్ను
గవయుఁ బొక్కిలి పిఱుఁదు చొక్కంపుటడుగు
లనుచు మును వాడి రఖియ చేకొనఁగ వలయు. 11
తే. రణము [4]వర్ణించుచో వీరరసమునందు
యుద్ధపంచకమునఁ దిక్కనొజ్జ సారెఁ
గాళ్లటంచు రచించుట గాంచి కవులు
చెప్పికొనిరి మీఁగాళ్లని చెలఁగి కృతుల. 11

సారంగధరచరిత్రమునందు సీసపాదము:—

సీ. ఉమ్మెత్తపువ్వు నా [5]నొర పైనకుచ్చిళ్లు [6]చెలఁగి మీఁగాళ్లపైఁ జిందులాడ

1 దెల్లమిగా నెంతఁ బ్రాఁతతెనుఁగులు నృహరీ (వా); దెల్లమిగా విం
బ్రాఁత తెనుఁగులకు హరీ (ప). 2 గుతురు (పె). 3 వాడికకు (ప. వా. పె). 4 వర్ణి
పుచో (వా). 5 నొకటై (ప); నొరవైన (పె). 6 చెలికి (ప. వా. పె).

గ్రామ్యపదలక్షణము.

మూ. సూ.—సంస్కారార్థో నియమో? నియమా ద్గ్రామ్యం హీ య
త్వపభ్రంశః. 13

తే. ఉక్తలక్షణవంత మై యుండునట్టి, [1]కావ్యముల నెఱుఁగవలయుఁ సంస్కారమనుచు
హీనలక్షణకావ్యంబు నెఱుఁగ వలయు, గ్రామ్య మనుచు నపభ్రంశకంబు ననుచు.

క. లక్షణవిరహితకావ్యము, పక్షిగమన గ్రామ్య మనఁగఁబడు నది పెద్దల్
వీక్షింపరు లక్షణయుత, మీక్షితి నగ్రామ్య మని గ్రహింతురు ప్రీతిన్. 121

తే. క్షితి నపభ్రంశపదములు కృతులయందుఁ, గమలలోచన చెప్ప నర్హములు గావు
గాన నాంధ్రకవీంద్రులు వానిఁ దెలియ, వలయుఁ నీశాస్త్రమునఁ దమతలఁపు నిలిపి.

తే. చులుకఁగా గ్రామ్యజనములువలుకునట్టి, తెనుఁగుమాటలు గ్రామ్యంబులనఁగఁ బడియె
వర్ణలోపంబు నొంది కావ్యములఁజొరవు, పరులఁదెగడెడుచోనొప్పుఁ బాలదొంగ.

తే. అక్షరవిలోప మై యుండునట్టిపలుకు, గ్రామ్య మననొప్పు నదె యపభ్రంశకంబు
ననఁగఁబడుధాత్రి నాకడ కాడ యనుచు, నడుమ నున్నకకారంబు నుడువకున్న.

క. వస్తాఁడా హరి సొమ్ములు, దెస్తాఁడా గొల్ల [2]డంట దిట్టక కరుణన్
జూస్తాఁడా కౌఁగిలి నేఁ, డిస్తాఁడా చెప్పు మన్న నివి గ్రామ్యోక్తుల్. 125

అగ్రామ్యపదలక్షణము.

మూ. సూ.—విరళాః పేచోషాదికశబ్దాః [3]ప్రవ్యాహారస్తు శబ్దజ్ఞాః,
ఇహ తు ప్రవ్యాహార్యం సఙ్కేతితసుప్రసిద్ధ మేవ పదమ్.

సీ. ధరణిపైఁ బుట్టి మధ్యమపురుషంబున బహువచనంబునఁ బరఁగుచుండు
నట్టిపేచోషశబ్దాదులు కడు నప్రసిద్ధంబు లగు నైన శేషశయన
వేదంబునందు వావిరిఁ బ్రయోగంబులు [4]గలవు నవార్తికంబులును "నోఽథ
నాస్త్యప్రయుక్త"యటంచు మహాభాష్యమునఁ బతంజలి యుక్తము లె యటంచుఁ

---

1 ఈ పాదమున రెండవగణము అయిదుమాత్రలుగల నలలము. వ్రాతప్రతులందును అచ్చుపుస్తకములందును ఈపాద మిట్లే ఉన్నది. 2 దండు (ప); దంట (వా. పె). 3 ప్రత్యాహారస్తు...ప్రత్యాహార్యం (ప). 4 గలవు గావున వార్తికంబునొద్ద "నాస్త్యప్రయుక్త" (ప); గలవు నవార్తికంబులును "నోఽథ, నస్త్యప్రయుక్త" (వా).

తే. బలుకుటను సంస్కృతమున శబ్దజ్ఞు లవ్ర, సిద్ధశబ్దంబులను గూర్చి చెప్పుచుండు
రాంధ్రమున సుప్రసిద్ధంబు లైనపూర్వ,కవిసమయసిద్ధపదములుగాని చూరవు. 126

వ. పేచయన్నందుకు ధాతువు 'డుపచష్పాకే' యనునది. 'ఊష' యన్నందుకు ధాతువు
'వస నివాసే' యనునది. 127

ఆ. గ్రామ్య మైన నాంధ్రకవులు సంకేతిత, సుప్రసిద్ధ మనుచు సూత్రమునను
గలిమిఁ బూర్వసుకవికావ్యోక్తములు ప్రసిద్ధంబు లైనఁ గూర్పఁదలఁతు [1]రెపుడు.

వ. అది యెట్లనినఁ గనియె ననవలసినభూతార్థక్రియాపదైకవచనంబునందు వర్ణలోపము
చేసి కనెనఁట యని గ్రామ్యపదముగా వాగనుశాసనులు ప్రయోగించినారు గనుక
నది సాధనము చేసికొని యాంధ్రకవితాపితామహుఁడు కొనియె ననుటకుఁ గొనెనని
చెప్పె నది యెవ్వి యనిన. 129

ఆదిపర్వమునందు:—

క. [2]వనకన్యక యఁట నే నఁట, వనమున గాంధర్వమున వివాహం బఁట నం
దనుఁ గనె నఁట మఱచితి నఁట, వినఁ గూడునె యిట్టిభంగి విపరీతోక్తుల్. 130

విష్ణుచిత్తీయమునందు:—

ఉ. పూని ముకుందునాజ్ఞఁ గనుబొమ్మనె [3]కాంచి యజాండభాండముల్
వానను మీఁదఁ బోవ [4]నడువం గొనెఁ ద న్నన నగ్రనిశ్చల
త్వానచలత్వనిష్ఠలె సమస్తజగంబులజాడ్యచేతనల్
గా నుతి కెక్కు సైన్యపతికాంచనవేత్రము నాశ్రయించెదన్. 131

కందగీతిగర్భచంపకమాల.

చ. నరహరి కేశవా వనజనాభ రమాధవ వంశహస్త బం
ధురసుగుణాకరా దురితదూర జనార్దన దోర్బలాఢ్య గీ
ర్వర.గిరిశస్తుతా మురహరా సురపూజితముఖ్యపాద సుం
దర పురుషాగ్రణీ భుజగతల్ప శచీపతిపుత్రరక్షణా. 132

గర్భకందము.

క. హరి కేశవా వనజనా,భ రమాధవ వంశహస్త బంధురసుగుణా
గిరిశస్తుతా మురహరా, సురపూజితముఖ్యపాద సుందరపురుషా. 133

---

1 రెదను (వా); రెలమి (పె). 2 ఈ పద్యము పినవీరభద్రుని శృంగార శాకుంతలమునందుఁ గనఁబడునుగాని ఆదిపర్వమునందుఁ గనఁబడదు. (చూ. పు. 95. శృం. శా.) 3 దాల్చి (పె). 4 నడవం (ప. వా. పె).

గర్భగీతము.

తే. వనజనాభ రమాధవ వంశహస్త, దురితదూర జనార్దన దోర్బలాఢ్య
మురహరా సురపూజితముఖ్యపాద, భుజగతల్ప శచీపతిపుత్రరక్ష. 134

ఆశ్వాసాంత గద్యము

ఇది శ్రీమదాపస్తంబసూత్ర, భారద్వాజసగోత్ర, కామెపల్లిపురమందిర, నందనందనచరణారవిందవందనాభిలాషమనీషాప్రభావ, వెంగనార్యతనూభవ, విద్యావిశేషసురాచార్య, కాకునూర్యప్పకవివర్యవిరచితం బైనయాంధ్రశబ్దచింతామణి యనువ్యాకరణశాస్త్రంబునందు గోవింద, కౌస్తుభ, వైజయంతీ, శ్రీవత్స, మురళీ, పంచాయుధ, పీతాంబర, బర్హిబర్హా, లక్ష్మీ, క్షమా, నంత, గరుడ, విష్వక్సేన, మారుతి, పరమభాగవత, విధాతృ, శారదా, శివ, భవానీ, గణేశ, గుహా, లోకపాల, గ్రహ, పురాతనవర్తమానభావికవిగురునమస్కారంబును, స్వప్నప్రకారంబును, భగవద్వాక్యంబును, గ్రంథప్రభావంబును, కర్తృవంశావతారంబును, గవివిచారంబును, షష్ఠ్యంతములును, మూలసూత్రంబులును, పూర్వగ్రంథనామ సంగ్రహంబును, బ్రబంధమహిమయుం, గావ్యభేదంబులును, శబ్దార్థలక్షణాలంకారదోషంబులును, వాక్యలక్షణంబును, రసవివేకంబును, పంచవిధభావంబులును, శృంగారరసస్వరూపంబును, అష్టరసప్రపంచంబును, నాయకనిర్ణయంబును, సుకవిమాహాత్మ్యంబును, తల్లక్షణంబును, సప్తవిధకవులును, కుకవినిరసనంబును, గవితాప్రశంసయు, దేశభాషావిశేషంబులును, భాషాష్టకోత్పత్తి వివరణంబులును, బ్రకృతి వికృతి భేదంబులును, దద్భవంబులును, ఆంధ్రభాషాభేదచతుష్టయంబును, బూర్వకవిసమయసిద్ధపదంబులును, గ్రామ్యాగ్రామ్యంబులును గల భాషాపరిచ్ఛేదం బను ప్రథమాశ్వాసము. 135

ద్వితీయాశ్వాసము.

మహితకొండవీటి
నామకరమ్యగిరిదుర్గనగరాభిమత
శ్రీమకరవాహనహరి
ద్భూమిస్థితకామెపల్లిపురవరశరణా. 1

క. అవధారు శబ్దశాసనుఁ, డవనిఁ గలియుంగమున కాది నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పినయాం,ధ్రవచోవ్యాకరణసూత్రతతిఁ దెనుఁగింతున్. 2

క. శిష్టార్యావింశతి వి,స్పష్టముగా నక్షరప్రపంచము లోకో
త్కృష్టుఁడు నన్నయ సుకవుల, కిష్టాపత్తిగ వచించె నెంతయుఁ బ్రీతిన్. 3

వర్ణపరిచ్ఛేదమూలసూత్రంబులు ఆర్యావృత్తశ్లోకంబులు.

ప్రాణా స్సమాసతోఽచో బిందు రనుస్వార ఏ జఢో వక్రః,
వక్రతమ ఐజ్ఝల స్స్యు స్సమాసతః ప్రాణినో ద్రుతాఖ్యో నః. 1

కచటతపాః పరుషాఖ్యా గజడదబా స్తు సరళాః స్థిరా ఇతరే,
ఏతా స్సంజ్ఞా స్సర్వా జ్ఞాత్వా పశ్చా త్ప్రవర్తయే దత్ర. 2

బాలేందుపరిధిశృంగావర్తకుశగ్రంథిదాత్రపరశుసమాః,
ఆద్యా ఇభకరతుల్యా స్తద్దీర్ఘా శూర్పాలసన్నిభా వన్యా. 3

సిద్ధ స్సాధ్య శ్చానుస్వారః పూర్ణార్ధభేదతో ద్వివిధః,
హ్రస్వా త్పూర్ణోఽపి భవే ద్దీర్ఘా చ్చ ఖండ ఏవ స జ్ఞేయః. 4

దరశార్ఙ్గపిప్పలదళాంకుశపన్నగసన్నిభాః క్రమా త్పరుషాః,
స్తంభవిరేఖాధిక్యై స్త ఏవ వర్గద్వితీయవర్ణాద్యాః. 5

1కీరతరిహ స్తిమ స్తకశు క్తితులాసనవితర్దిసీరసమాః,
అంత స్థా శ్చోష్మాణో దంత్యా చజౌ గురురలౌ చ బిందుయుతౌ. 6

ఆద్యాయాః పఞ్చాశ ద్వర్ణాః ప్రకృతే స్తు తే దశోనా స్స్యుః,
సప్తత్రింశ దిహా న్యే చానుప్రవిశంతి శబ్దయోగవశాత్. 7

ద్వివిధా విదు దేదో తౌ చో వక్రతమా వనుస్వారౌ,
కగచజయుగటడణతదన పబమయరయుగలయుగవసహా శ్చ హాలః. 8

వికృతిపదాదౌ ప్రథమా స్తస్థ తృతీయానునాసికౌ న స్తః,
అయిగవుగాదేశౌ స్తః క్రమేణ సర్వత్ర వక్రతమయో ర్వా 9

వా స్యా త్క్వచి ద్వకారో నాదిగత స్యాద్యవర్గసరళస్య,
అ ర్ధ న్యస్తాలవ్య శ్చ ర్వక్రః స్యా న్మిథ స్సవర్ణ శ్చ 10

లఘువో లఘువ శ్చేతి ద్వేధా న్తస్థా న్విద న్తి శాస్తారః,
అన్యే న్య వ్యాకరణస్పష్టా ర స్త్వత్ర గృహ్యతే ద్వివిధః 11

అద్యః క్రియాసు 2భూతాద్యర్థసముద్యోతితం వినా సర్వః,
యశ్రుతి మార్యా లఘుయం ప్రవద న్తి ప్రాణతః పరం ప్రాణమ్. 12

క్వచి దపి న స్త ఉదోతౌ దంతోష్ఠభవస్య వికృతిశబ్దాదౌ,
నా న్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయో స్తు నిత్యం స్యాత్.

శుభవర్ణా శ్శుభశబ్దా యే చ శుభగణా స్త ఏవ కావ్యాదౌ,
గ్రాహ్యాః పురా స్త్రరసగిరిరుద్రే ష్వకచటహామాతృకానింద్యాః. 14

*ఆద్యోవళి ర్ద్వితీయో వర్ణః ప్రాసో త్రపాదపాదేషు,
స్వస్వచరణేషు పూర్వః ప్రాస స్సర్వేషు చైక ఏవ స్యాత్. 15

వృత్తం జాతి శ్చేతి ద్వివిధం పద్యం గణై ర్నిసర్గాఖ్యైః,
సంబద్ధం వృత్తం స్యా దుపగణమాత్రాభి రన్వితా జాతిః. 16

శాస్తార ఏకమాత్రాం లఘో ర్ద్విమాత్రే గురో రితి వద న్తి,
గౌ లౌ గగలలసంజ్ఞౌ గ్లో హాగణో లఘుగురూ లగో వగణః. 17

గత్రితయం లత్రితయం మనసంజ్ఞా వాద్యమధ్యమాంత్యార్ణాః,
గురవ శ్చే ద్భజ సగణా లఘవో యది యరతసంజ్ఞికాః క్రమతః. 18

---

1 కీరనాహ స్తి (ప. వా.). 2 భూతార్థద్యోతిన మాద్యగం వినా.

* 15. 20 శ్లోకముల వివరణము తృతీయాశ్వాసములో ఉన్నది.

మిత్రౌ నగలా వింద్రౌ నలనగసలభరతా శ్చంద్రా మ లఘుః,
రలరగతలతగనవనహా భలభగసలలనలలనగగసవసహాః 19

దీర్ఘ స్సంయుక్తాద్యః పూర్ణానుస్వారపూర్వవర్ణ శ్చ,
ఏతే గురవ శ్శేషా స్సర్వే లఘ్వక్షరా ఇతి జ్ఞేయాః. 20

ఇతి శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచితాన్ధ్రశబ్ద
చిన్తామణౌ వర్ణపరిచ్ఛేదో ద్వితీయః.

వ. ఈశ్లోకంబు లిరువదియును నలువదిరెండు సూత్రంబు లయ్యె నవి యెల్ల నిందు
వివరించెద. 4

తే. కాంచనాంబర కవితాప్రపంచ మెల్ల, వర్ణరూపంబు గాన నావర్ణములకుఁ
గలుగుభేదంబు లెఱుఁగక కవిత వలుక, వలను గామి వచించెద వానినెల్ల. 5

వర్ణసంజ్ఞలు.

క. మాతృకలు వర్ణములు మఱి, భూతలమున వర్ణములు లిపులు వ్రాలు ననఁగా
దైతేయవిభంజన వి,ఖ్యాతము లగు నక్షరాహ్వయము లివి యైదున్. 6

సీ. ఆదులు పదియాఱు నచ్చులు స్వరములు ముప్పదిమూఁడు కా మొదలు గాఁగ
నవనిపై హల్లులు వ్యంజనమ్ములు నయ్యె నీవ్యంజనములలో నిరువదేను
స్పర్శము ల్కాదలియక్షరములు పయినాల్గు నంతస్థములు యకారాదికములు
పిదప శవర్ణంబు మొదలుగా నూష్మంబు లయ్యె నాస్పర్శంబు లైదునైదు
తే. వర్ణములు గూడ నొక్కొక్క-వర్గ మగును, వర్గవర్గంబుతుద లేనువర్ణములును
ధరణి ననునాసికము లనఁ బరఁగుచుండు, జమ్మికడఁ గామెపలి నున్నచక్రపాణి. 7

సీ. అత్వం బకారంబు ననఁ దలకట్టు నిక్క-ము దానిదీర్ఘ మాకార మయ్యె
నిత్వం బికారంబు నిది పిల్లగుడుసు పే రీకార మన గుడి సెసఁగుదీర్ఘ
మమరు నుత్వము నుకారము ననఁ గుఱుచకొ మ్మూకార మన దీర్ఘ యుం క్తశ్రృంగ
మొనరు వట్రువ ఋత్వమును ఋకారము నన దీనిఁ జాఁచిన ఋత్వదీర్ఘ మనఁగ
తే. నేత్వ మేకార మైకార మైత్వ మయ్యె, నోత్వ మోకార మౌకార మౌత్వ మయ్యె
వసుధఁ బ్రత్యేకలిపు లైనవ్యంజనముల, పైనిఁ గూడిన నిమ్మాడ్కిఁ బలుకఁబడును. 8

తే. అత్తు నాత్తును మఱి యిత్తు నీత్తు నుత్తు, నూత్తు నేత్తును వెస నైత్తు నోత్తు నౌత్తు
వరుసతో నివి పదియును స్వరములయ్యె, ముంగలఁ బ్రయోగములఁ దెలియంగవలయు.

క. నిడుదలు నెఱియక్కరములు, పొడవులు చాఁపులును దీర్ఘములు నన నొకకై
వడివ్రాలు కుఱుచ లలరును, గిడుసులు గుజ్జులు ననంగ క్షితి హ్రస్వలిపుల్. 10

క. సున్న యన బొట్టనంగా, నెన్న ననుస్వారసంజ్ఞ లిలవలపల రెం
డున్నవి విసర్గ మనఁ జనుఁ, బన్నగపతిశయన ధవళపంకజనయనా. 11

ఆ. గజడదబలు మొదలుగా వర్గవర్గంబు, నందు మూఁడు మూఁడు హా యొకండు
యాదిలిపులు నాల్గు నన్యవర్ణయుతంబు, లైనశసలు ఘోష లనఁగఁ దనరు. 12

తే. ఒత్తు జడ్డయు ద్విత్వసంయుక్తములును, మహిని సంయోగవర్ణనామంబు లయ్యెఁ
బైస్వరము లేక కడుఁ దేలఁ బలుకఁబడిన, వ్యంజనంబులు పొల్లు లనం జెలంగు. 13

మూ. సూ.—ప్రాణా స్సమాసతోఽచో బిన్దు రనుస్వార ఏ జథో వక్రః,
వక్రతమ ఐజ్ఝల స్స్యు స్సమాసతః ప్రాణినో ద్రుతాఖ్యో నః.
కచటతపాః పరుషాఖ్యా గజడదబా స్తు సరళా స్థిరా ఇతరే,
ఏతా స్సంజ్ఞా స్సర్వా జ్ఞాత్వా పశ్చా త్ప్రవర్తయే దత్ర. 1

సీ. అచ్చులు ప్రాణంబు లని చెప్పఁబడు ననుస్వారంబు బిందుప్రశస్తిఁ గాంచు
నేత్వంబు నోత్వంబు నెసఁగు వక్రము లన వానిమీఁదివి రెండు వక్రతమము
లిలఁ బ్రాణు లనుపేర నేపారు హల్లులు ద్రుత మనంగ నకార మతిశయిల్లు
వర్గాదులను గలవర్ణంబు లైదును బరుషనామంబు లై ప్రణుతి కెక్కుఁ

తే. బంచవర్గతృతీయముల్ పరమపురుష, సరళముల్ శేషహల్లులు స్థిరము లయ్యె
శబ్దశాస్త్రంబు గాన నీసంజ్ఞ లెల్లఁ, దెలిసి యీగ్రంథమునఁ బ్రవర్తించు టొప్పు. 14

వర్ణోత్పత్తిస్థానంబులు.

క. ఇమ్మహి ద్విస్థానోద్భవ,తమ్ములు వక్రయమవక్రతమయుగ్మవకా
రమ్ములు మఱియేకస్థల,జమ్ము లితరవర్ణములు భుజంగశయానా. 15

సీ. ఉదయించు నత్వంబు మొదలుగా రెండురెండచ్చులు వరుసతో నఱుతఁ దాలు
వుల నోష్ఠముల నవుదల దంతములఁ గంఠతాలువుల గళోష్ఠతలములందు
బొట్టు నాసను గళంబున విసర్గంబును గాదివర్ణము లైదు నైదు గూడి
తగఁ గంఠతాలుమస్తకరదోష్ఠముల నంతస్థము ల్తాలుమస్తకరదముల

తే. నూర్ధ్వదంతాధరంబుల నూష్మలిపులు, క్రమతఁ దాలుశిరోదంతకంఠములను
బలువువ్రాయి శిరంబున బండిరాను, స్థానభేదంబు లేదు దంతములఁ జజలు. 16

వ. బలువువ్రాయి యనఁగా దొడ్డళకార మనుట. 17

తే. అలఘుఱళదంత్యచజలకు హ్రస్వవక్ర, ములకు నిందుఁ బ్రత్యేకించి పలుకనియెడఁ
గ్రమతఁ దత్తత్ప్రధానవర్ణముల కెవ్వి, యవియె వానికి నని తెలియంగ వలయు.
తే. అచ్చు లొకవర్గ మయ్యె స్పర్శాక్షరంబు, లయిదువర్గంబు లయ్యె యాద్యష్టకంబు
దలఁప నొకవర్గమింకఁ గొందఱమతంబు,నూష్మములు నొకవర్గ మై యొప్పుచుండు.

శుద్ధాంధ్రలిపి లేఖనక్రమము.

క. మొదల నకారాద్యచ్చులు, పదియాఱును వానిపిఱుఁద బాణాసురదు
ర్మదహర కాదిలిపులు ము,ప్పదిమూఁడును బుట్టి వాక్ప్రపంచం బయ్యెన్. 20

మూ. సూ.—బాలేందుపరిధిశృంగావర్తకుశగ్రంథిదాత్రపరశుసహూః,
ఆద్యా ఇభకరతుల్యా స్తద్దీర్ఘా శూలసన్నిభా వన్యా. 2

సీ. విదియచంద్రునిమాడ్కి వెలయు నత్వము దానికుడివంక శృంగంబుకొన గుణింపఁ
బ్రభవించుఁ దక్కినప్రాణంబు లెల్లను నడిమికి గుడిఁ జుట్టి విడువ నిత్తు
కుడి నావుకొమ్ముకైవడి వ్రాయ నుత్వంబు క్రిందను సుడి నిల్ప ఋత్వ మయ్యె
వలపల మీఁదికి మెలి గొన్న ఌస్వర మెడమ నెత్వం బొప్పుఁ గొడవలిక్రియ
తే. యామ్యమున గండ్రగొడ్డలియ ట్లొనర్పఁ, గ్రాలు నోత్వ మిన్నింటిదీర్ఘములు కుడిని
గరికరాకృతిఁ దనరుడాకడవలపల, నమరు నైత్వౌత్వములు త్రిశూలములకరణి. 21

*వీనికి రూపములు.

౨-ఇది అకారము, ౼-ఇది ఆకారము, ి-ఇది ఇకారము, ీ-ఇది ఈకారము, ు-ఇది ఉకారము, -ఇది ఊకారము, ృ-ఇది ఋకారము, ౄ-ఇది ౠకారము, ౢ-ఇది ఌకారము, ౣ-ఇది ౡకారము, ె-ఇది ఎకారము, ే-ఇది ఏకారము, ౖ-ఇది ఐకారము, ొ-ఇది ఒకారము, ో-ఇది ఓకారము, ౌ-ఇది ఔకారము, "అనుక్తమన్యవత్" అనున్యాయము చేత నీశబ్దానుశాసనసూత్రమునందుఁ జెప్పిన యనుస్వారమును, విసర్జనీయమును, సకలదేశప్రశస్తమైన నాగరలిపియందు, నెటువలెనో, యటులఁ దెలిసికొనునది. తత్స్వరూపంబులు-౦ం-అం-ఇది పూర్ణానుస్వారము, ౦ః-అః-ఇది విసర్జనీయము, ఇవి యచ్చులనంబడు.

అనుస్వారనిర్ణయము.

మూ. సూ.—సిద్ధ స్సాధ్య శ్చానుస్వారః పూర్ణార్ధభేదతో ద్వివిధః,
హ్రస్వా త్పూర్ణోఽపి భవే దీర్ఘా చ్చ్వేతండ ఏవ సజ్ఞేయః.

---

* ఈరూపములు సరియయినవికావు. పూర్వకాలపువ్రాత ఎట్లుండెనో తెలియఁగోరువారు బర్నెలువ్రాసిన 'సౌ దిండియన్ పేలియొగ్రఫీ' అనేపుస్తకముగాని, ఆంధ్రవిజ్ఞానసర్వస్వముగాని చూడవలెను.

సీ. పొసఁగ దీర్ఘాఖండపూర్ణంబు లనుపదంబులు సంజ్ఞ లౌ గట్టిబొట్టులకును
హ్రస్వఖండార్ధంబు లనుశబ్దములు మూఁడు నరసున్నలకుఁ బేరు లగుచు నుండు
శబ్దంబుతోఁడనె జనియించుబిందువు సిద్ధంబు నాఁగఁ బ్రసిద్ధ మగును
బుడమి నకారంబు చెడి యైనయాయనుస్వారంబు సాధ్యసంజ్ఞమున వెలయుం
తే. నిక్క మీసిద్ధసాధ్యంబు లొక్కటొకటి, ఖండపూర్ణంబు లన ద్విప్రకార మయ్యె
నవియె క్రమ్మఱ హ్రస్వదీర్ఘాక్షరముల,మీఁద రెండు తెఱంగులై మెఱయుఁ గృష్ణ.
ఆ. వెలఁది చెలఁగి నిన్నుఁ దలఁచిన నన సిద్ధ, ఖండబిందు వయ్యెఁ గమలనాభ
పొంక మైనయింతిపొందు సొం పగు నన, సిద్ధపూర్ణబిందు విద్ధచరిత. 23

క. భువిఁ గొలిచెదఁ గాళిందీ, ధవు ననుచును వికృతులను ద్రుతంబులు చెడి బిం
దువు లైన వెల్ల సాధ్యో,ద్భవఖండము లయ్యెఁ గామెపల్లినివేశా. 24

క. కెందమ్ములు చెంగలువలు, ముందర చెంగావిచీర ముంగొం గన నీ
చందములెల్లను నందిత, బృందారక సాధ్యపూర్ణబిందువు లయ్యెన్. 25

మూ. సూ:—హ్రస్వాత్పూర్ణోఽపి భవేద్దీర్ఘాచ్చ ఖండ ఏవ విజ్ఞేయః.

తే. జగతిపై సిద్ధసాధ్యసంజ్ఞలఁ బొసంగు
ఖండములు హ్రస్వలిపులపై నుండెనేని
వానిఁ బూర్ణంబులను జేయ వచ్చుఁ గృతులఁ
బూర్ణములు ఖండములు సేయఁ బొసఁగ వెందు. 26

క. కొలఁకులకుఁ గొలంకులు నాఁ, దలఁపులకుఁ దలంపు లిట్లు తగ సిద్ధము లై
చెలు వందుఁ జెఱుతసున్నలు, వెలయును బూర్ణంబు లగుచు విషధరతల్పా. 27

క. జలజాక్షుఁ గొలుతు ననుచో, జలజాక్షుం గొలుతు ననుచు సాధ్యార్ధము భూ
తలమున నెరసున్నయుం నై, చెలు వగుఁ గామెపలివాస సిద్ధోల్లాసా. 28

తే. నిడుద లగునక్కరములపై నిలిచినట్టి, యర్ధబిందువు [1]లన్నియుం నరసి చూడ
ధరణి సిద్ధంబు లైన సాధ్యంబు లైన, ఖండములె కాని పూర్ణముల్ గావు సుమ్ము. 29

ఆ. లోఁగ వించు కైన తాఁగతనంబున, దోఁచి వలువ లెల్ల దాఁచినావు
గీఁజుబూర కొమ్ము నేఁ జన వలె నన్న, నిడుదమీఁద సున్న నిలుచు సగము. 30

తే. హల్లులను బంచవర్గంబులందు మొదలి, వర్ణములకును మూఁడవవర్ణములకుఁ
దక్క నితరాక్షరములకు దాపలికడ, నాంధ్రపదమధ్యమునఁ బుట్టదయ్యె బొట్టు.

1 లెల్లను.

సీ. కొంకక వీఁకమై కొమ్మతోఁ జనుదెంచి ముంగల నాఁగినమురు వధించె
మించి చెయ్యాఁచక మేదినీసుతుఁ ద్రుంచి నెంజిలి రోఁజుకన్నియలఁ గొనియె
మింటితోఁటను గలమేటివృక్షము దెచ్చి మెండుగా వేఁడిన మెలఁత కిచ్చె
వింతసేఁతల గోపకాంతల వలపించి [1]పొం దూఁది బహువిధంబుల రమించె
తే. కంపుతూఁపులు గలవన్నె కానిఁ గాంచెఁ, గంబమునఁ బుట్టెఁ దాఁ బేటికరణినొప్పె
నౌర హరి యనఁ బూర్ణంబు లర్థములును, బరుషసరళాదులను గనుపట్టు నిట్లు. 32
తే. సగముజాబిల్లివలె వ్రాయ సగమునున్న, నిండుజాబిల్లివలె వ్రాయ నిండునున్న
యయ్యనీభేదమఁ దెలిసింగి యాంధ్రకృతుల, వ్రాయఁ దగుబిందువులుపొండ వేయపకు. 33
వ. ఁ ఇది యర్ధబిందువు, ం ఇది పూర్ణబిందువు. ఇంకను అచ్చులన్ని వరుసకు వ్రాయుం
చున్నాము.

మూ. సూ:-దరశార్ఙ్గపిప్పలదళాంకుశపన్నగసన్నిభాః క్రమాత్పరుషాః,
స్తంభ విరేఖాధిక్యై స్త ఏవ వర్గద్వితీయవర్ణాద్యాః. 5

సీ శంఖశార్ఙ్గద్విపాశనదళాంకుశపన్నగాకృతులను మీఁద నడ్డరేఖ
వలపల నొక్కటి నిలుపంగఁ బరుషంబు లైదును వరుసఁ జెన్నారుచుండుఁ
గ్రిందఁ గంబముపోల్కి గీఁటొక్క టిడిన నాద్యములు రెండవలిపు లై పొసంగుఁ
బైనున్నగీఁటు లిబ్బడి సేయఁ బ్రథమాక్షరంబులు సరళవర్ణంబు లగును
తే. గంబమొక్కటి రేఖాయుంగంబు క్రింద, వ్రాసినఁ దృతీయమును జతుర్థంబు నగును
నిలువుగీఁటులు రెండునుం గలసి తమ్ముఁ, గదియ దొల్లింటి వనునాసికంబు లగును.

హల్లులకు రూపంబులు.

క - ఇది క్ కారము, ఖ - ఇది, ఖ్ కారము, క్ - ఇది గ్ కారము, క్ ౽- ఇది ఘ్ కారము, క్ర - ఇది జ్ కారము, బ - ఇది చ్ కారము, చే -ఇది చ్ కార-ము, ఛా - ఇది ఛ్ కారము, చ్ - ఇది జ్ కారము, చ్ - ఇది జ్ కారము, చా ౽ ఇది ఝ కారము, చ్రా - ఇది ఞ్ కారము, టా - ఇది ట్ కారము, ట్గా - ఇది ఠ్ కారము, ట్ - ఇది డ్ కారము, ట్౽ - ఇది ఢ్ కారము, ట్రా - ఇది ణ్ కారము, త్ర - ఇది త్ కారము, త్ర - ఇది థ్ కారము, త్ర - ఇది ద్ కారము, త్౽ -ఇది ధ్ కారము, త్ర - ఇది న్ కారము, బా - ఇది ఫ్ కారము, భా - ఇది ఫ్ కారము, బా - ఇది బ్ కారము, - భ్౽ ఇది భ్ కారము, బ్ర - ఇది మ్ కారము. ఇవి స్పర్శము లనం బడును.

---

1 పొం దూఁచి (ప).

మూ. సూ:—కీర[1]తరిహస్తిమస్తకశుక్తితులాసనవితర్దిసీరసమాః,
అంతస్థాశోష్మాణో దంత్యచజౌ గురురలౌ చ బిందుయుతౌ.6

'తరి' అనఁగా నావకు పేరు.

తే. శుకతరిమతంగభవకుంభశుక్తిసన్ని,భంబు లంతస్థములు తులాభద్రపీఠ
వేదికాహలనిభములు శాదిలిపులు, దంత్యచజగురురలలకుఁ దనరు బొట్లు. 35

య - ఇది య్‌కారము, ర - ఇది ర్‌కారము, ఱ - ఇది ఱ్‌కారము, ష - ఇది ల్‌కారము, వ - ఇది వ్‌కారము. ఇవి యంతస్థము లనంబడు.

శ్రీ - ఇది శ్‌వర్ణము, నో - ఇది ష్‌కారము, సా - ఇది స్‌కారము, హ - ఇది హ్‌కారము, ళ్ల - ఇది ళ్‌కారము. ఇవి యూష్మము లనంబడు.

క. పొల్లు లయి తాము పుట్టియు, హల్లులు ప్రాణములతోడ సంబుధితనయా
వల్లభ కూడి కదా తల, ముళ్లు గుడులు శృంగములును మొదలుగఁ దాల్చున్. 36

వ. అది యెట్లనిన. 37

క్‌కారముతోడ నచ్చులుకూర్చి గుణించెడివిధము.

క - ఇది క్. క్‌కారమునకు తలకట్టు ఇచ్చిన క. తలకట్టున దీర్ఘమిచ్చిన కా. క్‌కారమునకు గుడిఇచ్చిన కి. గుడిలో దీర్ఘమిచ్చిన కీ. క్‌కారమునకు కొమ్ముఇచ్చిన కు. కొమ్మున దీర్ఘమిచ్చిన కూ. క్‌కారమునకు వట్రువసుడియిచ్చిన కృ. వట్రువసుడిని దీర్ఘమిచ్చిన కౄ. క్‌కారమునకు ఌత్వమిచ్చిన కౢ. ఌత్వమునకు దీర్ఘమిచ్చినకౣ. క్‌కారమునకు ఎత్వమిచ్చిన కె. ఎత్వమునకు దీర్ఘమిచ్చిన కే. క్‌కారమునకు ఒత్వమిచ్చిన కొ. ఒత్వమునకు దీర్ఘమిచ్చిన కో. క్‌కారమునకు ఐత్వమిచ్చిన కై. క్‌కారమునకు ఔత్వమిచ్చిన కౌ. క్‌కారమునకు అరసున్న పెట్టిన కఁ. నెరసున్న పెట్టిన కం. క్‌కారమునకు విసర్గములుపెట్టిన కః. ఇటువలెనే హల్లుల కెల్లను వ్రాయవలయునని తెలిసికొనునది. 38

ఇది స్వరగుణితము.

తే. ఎన్నిహల్లులు జడ్డలై యున్న నేమి, పొల్లులకు మీఁద నుండెడుహల్లు లెల్లఁ
గడపటను వ్రాయుద్విత్వ మొక్కటియె తాల్చు, దానితలకట్టు మొదలైన వాని నెల్ల.

వ. ప్రద్యుమ్నుఁడు—బ్రా ఽ క్యుబ్రా ్ర్రీ యుఁ టాయు ఇటువలెఁ గ్రిందను వ్రాసిన యొత్తులకే తలకట్లు మొదలైనవి వ్రాయఁబడి. ఈ లిపియందు రేఫమునకు నొత్తులు వ్రాయునదిగాని వలపలగిలక లేదు. అది యెట్లనిన. 40

తే. మొదల రేఫాక్షరంబు నావిదప దాని
జడ్డయును గూర్చి యొకటిగాఁ జదువుకొనుచు
ముందు జడ్డయు వెస రేఫమునకు బదులు
గిలుక [1]లిఖియించియుఁ పచింతు రిలఁ గుమతులు. 41

వ. స్వర్గమనుటకు—సా ౯ ౨ క్ం బ్రా యు యిటుల వ్రాయఁబడి. 42

క. పద్యాదిప్రాణంబుల, నాద్యంతాంతస్థములుగ నజ్ఝులు కృతులం
జైద్యహర వ్రాయుదురు తమ, విద్యాధికు లెల్లఁ జూచి వికవిక నవ్వన్. 43

క. ఇరు లీఁగ లుఱుత లూ ళ్ళ,వ్వరు నేమిటి కొక్కఁ డోపు వానికి ననునీ
కరణిపదంబుల మొదలివి, స్వరము లనుచుఁ దెలిసి వ్రాయఁ జనుఁ బద్యాదిన్. 44

క. బలుబొట్టులపైవర్ణం, బులక్రిందట నవియె మరల మూఢమతులు జ
డ్డలు చేసి వ్రాయుచుందురు, విలిఖింపరు వాని నెందు ద్విత్వము లార్యుల్. 45

ఆ. హల్లుమీఁద నున్నహల్లు దానికి ద్విత్వ,మొందుఁ గాని వేఱె యొకటి గాదు
సంధివేళ నది విచారించి వ్రాయుచోఁ, బాప రెందు దాని బ్రాజ్ఞు లెల్ల. 46

పంచాశద్వర్ణనిర్ణయము.

మూ. సూ:-ఆద్యాయాః పంచాశద్వర్ణాః ప్రకృతేస్తు తే దశోనాస్స్యుః,
సప్తత్రింశదిహాన్యే చానుప్రవిశంతి శబ్దయోగవశాత్. 7

తే. అయిదుపదు లగు సురభాష కక్షరమ్ము
లందుఁ బది ప్రాకృతమునకు నడఁగిపోవు
[2]దొలఁగి చనుఁ బదియును మూఁడు దెలుఁగుబాస
కెనఁగుఁ దత్సమపదముల నేఁబదియును. 47

వరరుచివచనము.

శ్లో. ద్విధాక ఏచో నుస్వారో విసర్గ ష్షోడశ స్వరాః,
స్పర్శా అంతస్థళోష్మాణ శ్చతుస్త్రింశ ద్ధల స్మృతాః.

టీ. ద్విధా = రెండువిధములైన, అకః = అక్ప్రత్యాహారము, అక్కు లనఁగా—అ ఇ ఉ ఋ ఌ. అనెడి ఈ యయిదక్షరములకుఁ బేరు. అది యె ట్లనఁగా.

పాణినీయసూత్రములు:—

హలన్త్యమ్.

వృ. ఉపదేశే న్త్యం హ లి త్స్యాత్.

టీ. ఉపదేశే=సూత్రమునందు, అంత్యం=తుదదిఅయినటువంటి, హల్ =వ్యంజనాక్షరము (తుదపొల్లు), ఇత్ =ఇత్తనుసంజ్ఞ గలది, స్యాత్ = అగును. ఇందుచేత ని త్తనఁగ సూత్రముకొన నున్న పొల్లు అనుట.

ఆది రంత్యేన సహేతా.

వృ. అంత్యేన ఇతా సహితః ఆదిః మధ్యగానాం స్వస్య చ సంజ్ఞా స్యాత్.

టీ. అంత్యేన=కడపటనున్న, ఇతా=ఇత్తుతోడ, సహితః = కూడుకొన్న, ఆదిః మొదటిఅక్షరము, మధ్యగానాం = నడుమనుండెడు నక్షరములకును, స్వస్యచ = తనకున సంజ్ఞా స్యాత్=పే రగును. కడపట నున్న యిత్తుతో కూడుకొన్నటువంటి మొదటి అ రము నడుమనుండెడు నక్షరములకును దనకును పేరగును. ఇటన్నందుచేత తుదనున కకారమునకు పొల్లు పనిలే దాయెను గనుక.

సూ:—తస్య లోపః.

వృ. తస్యేతో లోప స్స్యాత్.

టీ. దానికొన నున్న యిత్తునకు లోప మవును. ఇందున్న కవర్ణము పొల్లు లోపః కాఁగాను జిక్కిన యయిదక్షరములును హ్రస్వములుగాను దీర్ఘములుగాను నుచ్చరిం అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ అని పదిఆయెను. ఏచః = ఏ, ఓ, ఔ, చ్ అను ఏచ్ ప్రత్యాహారమునందు మునుపటివలె కొన నున్న చకారము పొ గనుక మిగిలినవి నాలు గాయెను.

సూ:—"ఏజ్ హ్రస్వో నాస్తి"

అను సూత్రముచేత ఈయేచ్చునకు హ్రస్వము లేదు గనుక ఏ, ఓకారమ గీర్వాణభాషయందు కుఱుచలులేవు. అనుస్వారః = పూర్ణబిందు వొకటి (సంస్కృత నందు పూర్ణమేకాని ఖండము లేదు.) విసర్గః = విసర్జనీయ మొకటి ఇవన్నియు కూ గాను, స్వరాః=అచ్చులు, షోడశ = పదియాఱు, స్పర్శాః = స్పర్శములు ఇరువదిరై అంతస్థోష్మాణః = అంతస్థములు నాలుగును దొడ్డళకారమును, ఊష్మములు నాలుగ హలః=వ్యంజనములు, చతుస్త్రింశత్ = ముప్పదినాలుగు, అచ్చులు పదునాఱు హల్లు ముప్పదినాలుగు, ఉభయములు గూడ నేఁబది వర్ణము లాయెను.

తే. అచ్చు లొకపదియాఱును వ్యంజనములు
పాండుపుత్త్రసహాయ ముప్పదియు మూఁడు
దొడ్డళొ యందులోపలఁ దొరల నయ్యె
నమరభాషకు నేఁబది యక్షరములు. 49

సీ. ఏకసీళము దేవహేళనంబు నటంచు యాజుషామ్నాయంబునందు లేదొ
కాళనాళవ్యాళగోళహింతాళంబు లనుచు సంస్కృతభాషయందు లేదొ
గయ్యాళి త్రుళ్లు నంగళ్లు వజ్రపుతళ్కు తాళియటంచు నాంధ్రమున లేదొ
పాళం బెఱుఁగనికూళ విరాళి పిసాళించు నసుచు దేశ్యమున లేదొ

తే. యాగమజ్ఞులు దొడ్డబీజాక్షరంబు, లందు లేకున్కి సన్నంబు నదియుఁ గూడ
నొకటిగాఁ జేసి బీజోపయోగి గాన, ళాను జేకొని రది శబ్దసరణి గాదు. 50

వ. ఆగమజ్ఞులు పంచాశద్వర్ణంబులలో నున్నక్షకారమును గూడుకొన్నందునకు మహా
విద్యలోని శ్లోకంబులు. 51

శ్లో. మూలాధారం గుదస్థానం స్వాధిష్ఠానం తు మేహానం,
నాభి స్తు మణిపూరాఖ్యం హృదయాబ్జ మనాహతం,
తాలుమూలం విశుద్ధాఖ్య మాజ్ఞాఖ్యం నిటలాంబుజం,
సహస్రారం బ్రహ్మరంధ్ర మిత్యాగమవిదో విదుః.

శా. ఆధార స్తు చతుర్దళో రుణరుచి ర్వాసాంతవర్ణాశ్రయః
స్వాధిష్ఠాన మనేకవైద్యుతనిభం బాలాంతషట్పత్త్రకం,
రత్నాభం మణిపూరకం దశదళం డాద్యం ఫకారాంతకం
పత్త్రై ర్ద్వాదశభి స్తనాహతపురీ హైమీ కఠాంతాన్వితా.

శా. ద్వ్యష్టారం స్వరషోడశైశ్చ సహితం జ్యోతిర్విశుద్ధాంబుజం
హం క్షేత్యక్షరపద్మపత్త్రయుగళం రత్నోపమాజ్ఞాపురీ,
తస్మా దూర్ధ్వ మధోముఖం వికసితం పద్మం సహస్రచ్ఛదం
నిత్యానందమయీ సదాశివపురీ శక్త్యే? నమ శ్శాశ్వతమ్.

తే. కాకు షా జడ్డ దైన క్షకార మగుట, దలఁప కేఁబదిలిపులలో దానిఁ గూర్చి
తొలుత భిన్నాక్షరం బైనదొడ్డళాను, విడిచిపెట్టె ననంతుండు వెట్టి గాఁడె. 52

వ. ఛందమునందు ననంతుఁడు చెప్పినవిధము. 53

క. యరలవ లంతస్థలు నాఁ, బరఁగును శషసహలు వేఁటపడు నూష్మ లనన్
సొరిది క్షకారము గూడుక, సరి నేఁబది యయ్యె వర్ణసంఖ్య ధరిత్రిన్. 54

క. ళళలకు భేదము లే దను, పలుకున ళా ద్రోలఁగి యైదుపదు లగు వర్ణం
బులు సంస్కృతభాషకు మఱి, తెలుఁగున అళ లనఁగ రెం డధిక మగుఁ గృష్ణా. 55

ప్రాకృతోనాక్షరపరిగణన హేమచంద్రాచార్యవచనము.

శ్లో. ఋఌవర్ణౌ హ్రస్వదీర్ఘౌ వైజౌద్యా వనునాసికౌ,
శషౌచ దశ తే న్యూనాః ప్రాకృతోక్తిషు సర్వతః.

టీ. హ్రస్వదీర్ఘౌ=హ్రస్వమును దీర్ఘమును ఐనటువంటి, ఋఌవర్ణౌ = ఋకార ఌకారములును, అనఁగా ఋ, ౠ, ఌ, ౡ అనునవి ఈరెండును, ఐచ్ = ఐ ఔలును, ఆద్యౌ = మొదటి వైనటువంటి రెండును, అనునాసికౌ = అనునాసికములును, అనఁగా మొదటియనునాసికము లైనఙకార ఞకారము లనునవి, శషౌ చ=శవర్ణషకారములును, తే దశ=ఆపదివర్ణములును, ప్రాకృతోక్తిషు = ప్రాకృతవచనములయందు, న్యూనాః= తక్కువ. అనఁగా సంస్కృతభాషకు చెప్పిన యేబదింటిలో ఋ, ౠ, ఌ, ౡ, ఐ, ఔ, ఙ, ఞ, శ, ష అనునీపదివర్ణములు ప్రాకృతభాషకు తక్కువ యగుచున్న వనుట.

తే. సప్తమస్వరముఖచతుష్టయము ద్వాద, శస్వరంబును లోకసంఖ్యాస్వరంబు
నుర్వి నాద్యనునాసికయుగము శషలు, ప్రాకృతంబున నిక్క మీపదియుం లేవు. 56

వ. లోకసంఖ్యాస్వర మనఁగా గణితశాస్త్రోక్తసంఖ్యను జతుర్దశలోకములు గనుక పదు
నాలవస్వర మనుట. ఔకారమునకు పేరు. 57

ఆంధ్రభాషావర్ణసంఖ్య.

మూ. సూ:—ద్వివిధాదిదుదేదోతౌచౌ వక్రతమా వనుస్వారౌ,
కగచజయుగటడణతదనపబమయరయుగలయుగవసహాశ్చహలః.

సీ. అచ్చులలో సప్తమాక్షరం బాదిగా వరుస నాల్గును దుదివర్ణ మొకఁడు
స్పర్శాక్షరములందుఁ బంచవర్గములను సమము లై యుండునక్షరములు పది
మొదలివ్యంజనవర్గములను రెంటను దుదిఁ గనుపట్టుననునాసికద్వయంబు
నూష్మవర్ణము లన నొప్పు నాల్గిటిలోనఁ బ్రథమద్వితీయాక్షరములు రెండు

తే. నెన్న నీయొండు కడమగా నిరువదియును, జగతి శుద్ధాంధ్రదేశ్యభాషాపదముల
వెదకినను లేవు తత్సమపదములందుఁ, దనరు నిన్నియుం నది సంస్కృతంబు గాన. 58

క. తుదలను వికృతివిభక్తులు, గదియుటచేఁ దెలుఁగులందుఁ గలసెను గా కో
యదువర తత్సమపదముల, మొద లాద్యప్రకృతిశబ్దములు దెలుఁగగునే. 59

సీ. దేవతాభాషను దీర్ఘంబులే కాని కల వైనఁ గుఱుచలు గాక యుండు
హారవిశ్వదివససంఖ్యాచ్చులు దెలుఁగులఁ గడు హ్రస్వములును దీర్ఘములు నగును
సంస్కృతంబునఁ దాలుజననమాత్రమె కాని జగతి నన్యస్థానసంభవంబు
చర్చింప నెఱుఁగనిచజ లాంధ్రమునఁ దాలుజాతంబులును దంతజములు నగును

తే. దలఁప నేకప్రకారమై దైవతోక్తి, లందు భేదంబు లేనిరేఫాక్షరంబు
రేఫము ఱకారమును నన రెండుదెఱఁగు, లగుచు వికృతులఁ దనరు దుగ్ధాబ్ధిశయన.

వ. హారవిశ్వదివససంఖ్యాచ్చు లనఁగాను గణితశాస్త్రోక్త సంజ్ఞను, హార యనఁ బదు
నొకొండవయచ్చు ఎకారము, విశ్వ మనఁగాఁ బదుమూఁడవయచ్చు ఒకారము,
దివస మనఁగాఁ బదునేనవయచ్చు అఁ అనునది. యీమూఁడచ్చులకును దెలుఁగున
హ్రస్వమ్మును దీర్ఘమును గల వనుట. అం అనుదానికి దీర్ఘమురాఁగా ఆం ఆయెనుం
ఇంతమాత్రమున కచ్చులమొదల నకారంబును ఆకారంబును రెండును ఉన్నవి దాని
కిం జెప్పరాదా దీనికిఁ జెప్పవలెనా అనఁగా, ఇవి ఆకారమునకు చెప్పుట గాదు. అను
స్వారము ప్రత్యేక ముచ్చరింప శక్యము కాదు గనుక బాణిన్యాచార్యులవ్యాకర
ణమునందు అం ఇత్యనుస్వారః అని అకారముతోఁ గూర్చిచెప్పినాఁడు గనుక అం
అనఁగాను బిందువునకు సంజ్ఞ. ఆబిందువునకు హ్రస్వదీర్ఘము లెటువలెకలుగు ననఁగా
ముంగలిపద్యముచేతను దెలిసికొనునది. 61

ఆ. బిందువునకు రెండు భేదంబు లగు హ్రస్వ, దీర్ఘరూపములను దెలుఁగులందు
హ్రస్వమనఁగ నొప్పు నర్ధబిందువు దీర్ఘ, మనఁగఁ బూర్ణబిందు వయ్యెఁ గృష్ణ. 62

క. తక్కువపదియును దొమ్మిది, యెక్కువలిఫు లాఱు నయ్యె నేఁబదిలో నీ
లెక్కను ముప్పదియుచు నే, డక్కరములు నిలిచె శుద్ధ మగునాంధ్రమునన్. 63

వ. తత్తద్వర్ణభేదాభేదంబు లెఱింగించెద. 64

మూ. సూ:—వికృతిపదాదౌ ప్రథమాంతస్థతృతీయానునాసికౌ న స్తః

క. తెలుఁగున యణకారంబులు, గలుగవు శబ్దాదులను యకారముపగిదిన్
బలుకఁబడునవి స్వరము లగు, ఖలపూర్వామరవినాశ కామెపలీశా. 65

క్రారకొమ్ములు.

సీ. క్రుజ్ క్రుధ క్రూర శిగ్రు శ్రుతి *విశ్రుత శుశ్రూష నిఃస్రుతి స్రు క్స్రువములు
భ్రూణ భ్రుకుంశ బభ్రు బ్రువాణంబులు భ్రుకుటిత భ్రూలతా ప్రకటితములు

* 'విశ్రుతి' పాఠాంతరము.

కద్రువ ద్రుపద ద్రుమ ద్రుహిణ ద్రుహి సౌరద్రు విద్రుమ శత్రువులును
ధ్రువమును ద్రుతమును భువిఁ గ్రారకొమ్ము లై తనరారుఁ గాని ఋత్వములు గావు

తే. వట్రువలు లేవు తెనుఁగున వానిపగిదిఁ, బలుకులిఖు లెల్లఁ గ్రారకొమ్ములు నిజంబు
దునుము నిందాకఁజైద్యుఁడు ద్రుళ్లెననఁగ, రోహిణీభర్తచరమాద్రిఁ గ్రుంకెననఁగ.

నృసింహపురాణమునందు:—

సీ. పా. శ్రూరకిల్బిషశైలకులిశనిపాతంబు ఘనకలుషోరగగరుడమూర్తి. (ఆ. 2. 35.)

వ. మఱియు. 67

చ. శ్రుతిమతధర్మయోగములు చోద్యపుమూల్యము లప్పురంబునన్
జతురతఁ బుణ్యవస్తువులు సారవిముక్తిపదంబు లమ్మువా
రతులితవిష్ణుశాసనసమాహితు లైనమహాత్ము లంచితో
ద్ధతిఁ గొనువారు భూరివిహితవ్రతపారగు లైనబోధనుల్. (ఆ. 1. 46.) 68

కావ్యాలంకారచూడామణియందు:—

క. భావమె యించుక వదనా, వ్యావళితవికాస మైనహావము శృంగా
రావిర్భావనిదానము, భ్రూవల్లీమందచలనమున నెఱుఁగఁబడున్. (ఆ. 2. 22.)

ప్రభావతీప్రద్యుమ్నమునందు:—

సీ. పా. సురటిచేకొని భద్రశుశ్రూష గావింప. (ఆ. 2. 15.) 70

ఆ. అద్రువ విద్రువ నను క్రియాపదంబులయందుఁ, దగిలి వట్రసుడులపగిది నుండు
వ్రాలు తేలఁ బల్కుఁ గ్రారకొమ్ములు గాని, వట్రసుడులు గావు వనజనాభ. 71

ఋత్వాక్షరంబులు.

సీ. ఋష్యమూకాద్రియుఁ బుష్యశృంగుండును ఋక్షమృగేంద్రుండు ఋక్షపదము
ఋతము ఋత్విక్కు నైరృతి ఋతుషట్కమ్ము ఋతుపర్ణభూపతి ఋతుమతియును
ఋషభవాహనుఁడును ఋషియు ఋగ్వేదంబు ఋభురాజుఋణమును ఋద్ధిఋజువు
ననునీపదంబుల కాదివర్ణంబులు సప్తమస్వరము లై జగతి వెలయుఁ

తే. కృష్ణ వృత్రాంతకా హృషీకేశ మదన, జనక పృథ్వీకుమారభంజన యటంచు
పల్లులందును వట్రువ లమరి యుండు, సంస్కృతంబున యదువంశసార్వభౌమ. 72

వక్రభేదంబులు.

ఆ. ఏక మొక మిట్టు లేత్వంబు నోత్వంబు, నమరభాష నిడుద లగును గాని
హ్రస్వలిఖులు గావు పల్లుపై నట్లున, యగును గేకికోకిలాలి యనఁగ. 73

ఆ. పెక్కు రేల కృష్ణఁ డొక్కఁ డోపఁడె పసి, నెలవు సేల యరసి పొలము పోవ
ననఁగ నిట్టు తెనుఁగులందు వక్రయుగంబు, హ్రస్వములును నిడుదవ్రాలు నగును.

వ్యంజనలోపము.

ఆ. పూనె నెగసెఁ బొదవెఁ బొనరెఁ బొందె నటన్న, పలుకులందు మొదలఁగలుగునట్టి
వ్యంజనంబు లడఁగి వానిపై స్వరములు, నిలుచు వలసినపుడు నీరజాక్ష. 75

పూని యనుటకు విష్ణుచిత్తీయమునందు:—

ఉ. పూని ముకుందునాజ్ఞఁ గనుబొమ్మనె [1]కాంచి యజాండభాండముల్
వానను మీఁదఁ బ్రోవ నడవం గొనెఁ దన్నన నగ్రనిశ్చల
త్వానచలత్వనిష్ఠలై సమస్తజగంబులజాడ్యచేతనల్
గా నుతి కెక్కుసైన్యపతికాంచనవేత్రము నాశ్రయించెదన్. (ఆ. 1. 4.) 76

హల్లు లోపమై ఊనె అనుటకుఁ బారిజాతాపహరణమునందు:—

క. మానవతి యిట్లు మానని, మానక్రోధము[2]లచేత మరలిచి చింతా
ధీనగతి నుండ మదిలోఁ, నూనినప్రేమమున నంబుజోదరుఁ డనియెన్. (ఆ. 1. 114.)

నెగసె అనుటకు ఆదిపర్వమునందు:—

ఆ. కర్మబంధములను గ్రక్కునఁ బాయుండుఁ, బుణ్యగతికి నెగయుపురుషునట్లు
బంధనంబు లెల్లఁ బాయుండు భీముఁడు, నీరిలోననుండి నెగయుదెంచె. (ఆ. 5. 177.)

విరాటపర్వమునందు:—

సీ. పా. నెగసినకొనలతో నింగి యంతంతకు నవలఁబోవఁగఁ దనరారుదాని. (ఆ. 1. 162.)

ఉద్యోగపర్వమునందు:—

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము, దెఱచుచు ప్రే గడఁచి సొగసి త్రెళ్లి వివశుఁ డై
యఱచిన నోడకు మని హరి,నెఱి చక్కఁగఁ ద్రోచి యెత్తె నెగయఁగఁగృపతోన్.
(ఆ. 3. 301.)

వ్యంజనలోపమైనందులకు శృంగారనైషధమునందు:—

సీ. పా. ఒంటికాలున నిల్చి యూర్మిమారుతములఁ జిగురుటెక్కుల రేకు లెగయుచుండ.
(ఆ. 3. 69.)

పొదవె నన్నందుకు నృసింహపురాణమున:—

తే. అదరిపాటున [3]వెస విచ్చి పొదవికొనినఁ, [4]దొలఁగి పోవఁగఁ గూడకమలయుపవనుఁ
డిందుఁదలఁదూర్చుకొనియె[5]నోయిప్పుడనఁగ, నమరుఁదాళవృంతములమందానిలంబు.

---

1 దాల్చి. 2 లఁజేత మాటిచి (అచ్చుప్రతి). 3 వేసవి. 4 గలఁగి తలఁగి పోనేరక. 5 నా నింపొనర్చె (అచ్చుప్రతి).

అందే:—

తే. పాదవి యొండొండ దివియును భువియుఁ దెసలుఁ
బాదవికొని యుండుచీఁకటిప్రోవువలన
మిక్కుటంబుగఁ గాటుక గ్రుక్కినట్లు
కరవటంబన జగదండ ఖండ మమరె. (ఆ. 3. 80.) 83

అందే:—

క. అది యట్లు కాదె నిప్పునఁ, జెద లంటునె దేవదేవు శ్రీరమణీశున్
మదినుంచుకొన్నవానిని, బొదవునెయాపదలు రవిని బొందునె తమముల్.(ఆ.4.32.)

అచ్చునకుఁ జిత్రభారతమునందు:—

క. తదనంతరంబ బ్రహ్మణ, యదువిభుఁడు కృపావిధేయుఁడై వాణీశ
త్రిదశేశుల కాశ్చర్యం, బొదవ మనిచె నుభయసైన్యయోధుల నెల్లన్. 85

ఉద్యోగపర్వమునందు:—

క. పదపడి దుస్తర మగునీ, పదుమూఁడవయేఁడు గడవఁబడుట యరిది ద
మ్మైదు రెఱుఁగకుండ నాపద, లొదవఁగ సైరించి రిట్టి యునికియుఁ గలదే. (ఆ.1.9.)

పొనరె నన్నందుకు నుద్యోగపర్వమునందు:—

క. ధనమును విద్యయు వంశం,బును దుర్మదులకు మదంబుఁ బొనరించును స
జ్జను లైనవారి కడఁకువ,యును వినయము నివియ తెచ్చు నుర్వీనాథా.(ఆ. 2. 35.)

అందే:—

మ. అని నిన్మెచ్చి వృకోదరుం డతఁడు కార్యం బింత తెల్లంబుగాఁ
బొనరం బల్కెనె యంచుఁ జేరెలుఁగు సొంపుం జెంద వక్త్రంబుపొ
ల్పున దర్పం బొలయంగ నంగములకుం బొం గారుతద్బృంహిత
ధ్వని యై మించుమహోగ్రసింధురముచందం బొంది పొల్చెం దగన్. (ఆ.3.143.)

పకారములో నిస్వరమే నిల్చినందుకుఁ బ్రబంధపరమేశ్వరుఁడు
చెప్పిన అహోబలమాహాత్మ్యమునందు:—

క. నిను నాశ్రయించియును నే, ననఘా కడ లేసివనట యనువననిధిలో
మునుఁగుదునె ప్రతీకారం, బొనరింపఁ గదయ్య దీని నూహించి కృపన్. 89

హరిశ్చంద్రోపాఖ్యానమునందు:—

చ. ధనదునిపుష్పకంబునకుఁ దా నెన వచ్చు నటంచు లోకముల్
వినుతి [1]యొనర్పఁ బొల్పెసఁగి విద్రుమమౌక్తిక నీలవజ్ర కాం

---

1 యొసంగెఁ (ప).

చనయుతము న్సువేగహయసంఘటితంబును నైన తేరు సొం
పొనరఁగ నెక్కి మిక్కిలి సముత్సుకతం బురబాహ్యవీథులన్. 90

పొందె ననుటకు శంభుదాసునిలక్ష్మీనృసింహావతారకథయందు:—

ఉ. పొందవు దుఃఖము ల్భయము పొందదు పొందదు దైన్య మెమ్మెయిం
బొందవు తీవ్రదుర్దశలు పొందుఁ బ్రియంబులు పొందు సంపదల్
వొందు సమగ్రసౌఖ్యములుఁ బొందు సమున్నతకీర్తు లెందు గో
విందపదారవిందపదవీపరిణద్ధగరిష్ఠచిత్తులన్. (ఆ. 2. 31.) 91

[1]ఒదాదేశ హ్రస్వంబులు.

తే. కాంచు హ్రస్వద్వితీయవక్త్రంబు నంద, ఒక్కఁ డనువీనిరెండవయక్కరంబు
హ్రస్వ మగుఁ జోటనుపదంబునందు మొదలి,వర్ణమును గబ్బములను గావలసినపుడు.

'అందొఱు' అనుట కాదిపర్వమున:—

క. [2]గిఱపు నెడ నేయునెడ వడిఁ, [3]బఱపు నెడం బెనఁగు నెడ నపారబలంబుల్
మెఱయం నెడభీమునకునం,దొఱుగీడ్పడఁదొడఁగిరుద్ధతులురాజసుతుల్. (ఆ.5. 168.)

ఆరణ్యపర్వమునందు:—

సీ. పా. శూరులు ధృతరాష్ట్రసుతులు దుర్యోధనాదులు దురాధర్షులందొఱును మనకు.
(ఆ. 1. 269.)

ఒత్వము రానందుకు విరాటపర్వమునందు:—

క. ఎఱుక గలవారి కైనను, గఱపక దక్క రుచితప్రకారము శుభమున్
గొఱలుహితు లట్లగుట నం,దఱకును జెప్పంగ వలయుఁ దగియెడుబుద్ధుల్.(ఆ.1.116.)

ఒక్కొ యనుటకుఁ గర్ణపర్వమునందు:—

మ. సమదాటోపత వాయునందనుఁడు ధృష్టద్యుమ్నశైనేయు లే
కపనోవృత్తిఁ గడంగి తో నడువ దోర్గర్వంబు శోభిల్ల శౌ
ర్యము సొంపార నిలింపకోటి వొగడన్ రారాజుసైన్యంబు లొ
క్కొ మొగిం బెల్లగిలంగ బెట్టదిమె సక్రోధాంతరంగంబునన్. (ఆ. 2. 352.)

మనుచరిత్రమునందు:—

క. ఇట నవ్వరూథినియు నొ,క్కొటఁ గతిపయసఖులు దన్నుఁ గొలిచి నడువఁగాఁ
గటకఝుళంఝుళరవపద, కటకసమాకృష్టకేళికలహంసిక యై. (ఆ. 3. 72.)97

1 ఓదా (పాఠాంతరము.) 2 కఱచు. 3 బఱచు.

రాఘవపాండవీయమునందు:—

స్రగ్ధర. ఆరాజన్యోత్తముం డిట్లనుదితరభసుం డై భవత్సత్వరవ్యా
హారం బిట్లోర్చి యుండం టన్యముగఁ గొనకు మాత్మాంగనాశుల్కతాదృ
క్సారోగ్రేష్వాస మట్లశ్రమజిత మగు టెంచంగ నాచేతికాటం
గ్రూరేష్వాసంబు లే దొక్కఁడుగలుగునె మద్ఘోరయుద్ధంబునైపన్.(ఆ. 2. 93)

ఒకారము రానందులకుఁ గాశీఖండమున:—

ఉ. కంటికి నిద్ర వచ్చునె, సుఖం బగునే రతికేళి, జిహ్వకున్
వంటక మిందునే, యితరవైభవముల్ పదివేలు మానసం
బంటునె మానుషంబు గలయట్టి మనుష్యున కెంతవానికిన్
గంటకుఁ డైనశాత్రవుఁ డొకండు తనంతటివాఁడు గల్గినన్. (ఆ. 1. 108) 99

విరాటపర్వమునందు:—

సీ. పా. శక్రాదిసురలతో సంగ్రామమొనరించి ఖాండవం బేర్చె నొక్కరుఁడు గాఁడె.
(ఆ. 4. 210)

చోటు అనుటకు ద్రోణపర్వమునందు:—

క. కటకట పేరినపెన్నెత్తుట జొత్తిలి యున్నమోముతోడను గొడు కె
చ్చటఁ బడి యున్నాఁడో య, చ్చోటుఁ జూపెడువారు లేరె చూచెద వానిన్.
(ఆ. 2. 251)

విష్ణుచిత్తీయమునందు:—

మ. స్ఫుటభూయోహ్వృతిశంక వార్ధిరవిరశ్ము ల్మిన్నుఁ జేర్పం దటి
చ్ఛటగార్యంబుగఁ గాఱుకొంచు ఘనమై క్ష్మాధీర వర్షింప న
చ్చొటునుం ద్రోచి గ్రసింపఁ బోలుఁ గలశీసూనుండు గాకున్న నొ
క్కొటఁ దారాగ్రహభాస్కరేందుమణిశుక్తుల్ వ్యక్తమై తోఁచునే. 102
(ఆ. 4. 145)

హ్రస్వము గానందులకు మనుచరిత్రము:—

ఉ. పాటున కింతు లోర్తురె కృపారహితాత్మక నీవు ద్రోయ ని
చ్చోట భవన్నఖాంతరము సోఁకెఁ గనుంగొను మంచుఁ జూపి య
ప్పాటలగంధి వేదన[1]నెపం బిడి యేడ్చెఁ [2]గలస్వనంబునన్
మీటిన విచ్చుగబ్బిచనుమిట్టల నశ్రులు చిందు వందఁగాన్. (ఆ. 2. 70) 103

1 నెపంబున నే. 2 గలస్వనంబుతో.

వక్రభేదంబులు. పాణినీయసూత్రము.

సూ.—తద్ధితే ష్వచా మాదేః.

వృ. ఞితి ణితి చ తద్ధితే పరే అచా మాదే రచో వృద్ధి స్స్యాత్.

క. హైయంగవీనమునకున్, నైయంకవశబ్దమునకు నైయగ్రోధ
స్త్రైయజితాదుల కాదిని, ప్రాయంగా వలయుఁ బ్రథమ వక్రతమంబుల్. 104

క. వైయర్థ్యత్రైయంబక, వైయాకరణాగ్రగణ్యవైయాఘ్రపదీ
వైయాత్యంబుల మొదలను, ప్రాయం దగు బుధులు ప్రథమవక్రతమంబుల్. 105

క. యౌవనయౌవతకౌస్తుభ, సౌవర్ణకయౌవరాజ్య సౌవీరమహీ
దౌవారికశబ్దంబులఁ, దావుకొను ద్వితీయవక్రతమములు మొదలన్. 106

క. సౌవగ్రామికశౌవన, [1]సౌవర్చససౌవిదల్లసౌవస్యలస
త్స్వైవరశబ్దముల మొదల, వావిరినిలుచున్ ద్వితీయవక్రతమంబుల్. 107

నృసింహపురాణమునందు:—

ఉ. శ్రీస్తనకుంకుమద్రవనిషిక్తభుజాంతరభాగవిస్ఫుర
త్కౌస్తుభనూతనార్కరుచిగర్వితనాభిసరోజసౌరభ
ప్రస్తుతమత్తభృంగరవరాగరసోల్బణభోగిభోగత
ల్పాస్తరణుం దలంచుసుకృతాత్ములపాస్తసమస్తకల్మషుల్ (ఆ. 2. 37) 108

క. మెచ్చు లగుకబ్బములలో, నచ్చతెనుఁగుపలుకులందు నైత్వౌత్వంబుల్
వచ్చిన నొం డగు రెం డగు, పిచ్చలవిడి వలసెనేని విబుధస్తుత్యా. 109

మూ.సూ:—అయిగవు గాదేశౌస్తః క్రమేణ సర్వత్ర వక్రతమయోర్వా

క. క్రమమున వక్రతమములకు, నమరు నయికును నవుకు ననియెడునాదే
శములు వికల్పంబున ద్వైత్యమదాపహ యాంధ్రభాషయం దెల్లెడలన్. 110

ఆ. లోకహితము కొఱకుఁ బైకొని దుష్టుల, లయ మొనర్చి శిష్టు లయిననృపుల
నేల యేల నిలిపెఁ గౌలిచ్చి నలుదెసఁ, దవిలి కృష్ణరాయఁ డవుర యనఁగ. 111

కవర్గాక్షరభేదంబులు.

మూ. సూ:—వా స్యాత్క్వచిద్వకారో నాదిగతస్యాద్యవర్గసరళస్య.

సీ. పరుగులు పరువులు పగడంబు పవడంబు పగలుట పవలుట పగలు పవలు
నగుబాటు నవుబాటు నలుగురు నలువురు తగులాట తవులాట తొగలు తొవలు

---

1 సౌవర్చన సౌవిదల్ల సౌదశ్వ (అచ్చు).

త్రాగుట త్రావుట ప్రేగులు ప్రేవులు ప్రోగులు ప్రోవులు సోగ సోవ
యిగ మివ మగు నవు నిగురాకు లివురాకు లీగు లీవులు మ్రానిచేగ చేవ
తే. తీగియలు తివియలు పయిఁ దిగిచెఁ దివిచె
ననుచు నిబ్భంగి నొకవేళ నాదివర్ణ
ములకుఁ దక్కంగఁ గొన్నిమాటలను గృతులఁ
బ్రథమసరళంబులకు వకారములు వచ్చు. 112

పూర్వనైషధమునందు:—

మ. పవిసంగంబునఁ దాప మొందినశచీప్రాణేశు కెంగేలికిం
జివురుంగైదువజోదువైద్య ముపదేశించెన్ రహస్యంబుగా
నవనీహారపయోమిళన్మలయజస్నానార్ద్రపర్యంత మై
యివతాళించువిదర్భరాజతనయాహృద్యస్తనద్వంద్వమున్. (ఆ. 3. 31) 113

శాంతిపర్వమునందు:—

చ. వినుము నరేంద్ర విప్రుఁ డలివెన్ జమదగ్నిసుతుండు శాప మి
చ్చె నమరభర్త వంచనము చేసె వరం బని కోరి కొంతి మా
న్చె నలుక భీష్ముఁ డర్ధరథుఁ జేసి యలంచెఁ గలంచె మద్రరా
జనుచిత మాడి శౌరి విధియయ్యె [1]నరుం డనిఁ జంపెఁ గర్ణునిన్. (ఆ. 1. 35) 114

మార్కండేయపురాణమునందు:—

చ. ఘననిబిడాంధకారరిపు[2]ఖండనచండమయూఖరాజిచే
ననుదినముం బ్రభాతములయం దమృతాంశుమరీచు లేఁగఁగా
వనజము లుల్లసిల్లఁగఁ [3]దొవల్ముడుఁగం బ్రథమాద్రిఁ బొల్చిన
ద్దినమణికి న్నభోమణికి దేవశిరోమణి కేను మ్రొక్కెదన్. (ఆ. 7. 123) 115

తే. ఆఁగె లోఁగెను వీఁగెను డాఁగె నేఁగె, వాఁగె ననునివి మొదలగువాక్యములను
బొదలునక్షరములు చిన్నబొట్లపై గ,కారములు గాని యనునాసికములు గావు. 116

చవర్గాక్షరభేదంబులు.

మూ. సూ:—అ ద్దంత్యా స్తాలవ్యాశ్చ ర్వక్రైః స్యాన్మిథస్సవర్ణాశ్చ. 6

ఆ. ధరణి దంత్యములును దాలవ్యములు నన, వికృతిచజలు రెండువిధము లయ్యె
వీనిఁ దెలియ కున్న విశ్రమభంగంబు, దొడరి కావ్యములను దోష మొదవు. 117

---

1 నరుం డటు సంపె. 2. ఖండవిచండ. 3 దొవల్మొగడం; దొవల్మునుఁగం.

ఆ. దంతజంబు లెల్లఁ దలకట్టులును వాని, యందు దీర్ఘములును బొంది యుండుఁ
దాలుజాక్షరములు దనరారు హ్రస్వాది, వక్రయంతము లగుచు వనజనాభ. 118

ఆ. చలము మాని కుడువు చట్టకేశవ ప్రొద్దు, చాల నయ్యెఁ బసిఁడివ్రజంబు వెడలె
జతలు గూడి వచ్చి సఖులు చీరెద రేల, జా గనంగ దంతజంబు లయ్యె. 119

ఆ. చెప్పరాని క్రొవ్వుచేఁ గంసుపంపునఁ, జెలఁగికొనుచుఁ దన్నుఁ జేరి పెనఁగ
జెట్టి మట్టుపెట్టెఁ జిఱుతయే నందుని, పట్టి యనఁగఁ దాలుభవము లయ్యె. 120

ఆ. చేతఁ జీర లైదు చేరెడువరహాలు, జేసెఁ దంత జిత్తు చేక టొకటి
చేఁదుకొనియెఁ గృష్ణుఁ జేర్చుక యన నిట్లు, వఱలుఁ గొన్ని దీర్ఘవక్రలిపులం. 121

తే. దంత్యముల నరవంకలు దైవభాషఁ, గనము తాలవ్యములఁ దలకట్లు లేవు
ప్రాకృతమునందుఁ దద్భవపదమునందు, దంత్యములె కాని తాలుజాతములు లేవు.

వ. వక్రమునకుఁ దద్భవము వంకలు, అరవంక లనఁగాను గుఱుచ యెత్వములు అనుటఁ
దీర్ఘమునకుఁ దద్భవములు తీఁగలు. 123

ఆ. చేందమామ గాయఁ జెక్కెరవిలుకాఁడు, జాజిపువ్వుటంపజల్లు గురియఁ
జామ గాక కోర్వఁ జాలక హరి వచ్చు, దనుక బడలె ననఁగ దంత్యచజలు. 124

తే. చంద్రమశ్శబ్దమునకుఁ దజ్జంబు చేంద,మామ జాతికి జాజి శ్యామకును జామ
శర్కరకుఁ జెక్కెరయుం జలము (?)

వ. చంద్రమశ్శబ్దతద్భవంబు చందమామ, జాతికి జాజి, శ్యామకు చామ, శర్కరకు
చక్కెర, జలమునకు "లళయో రభేదః" అను సూత్రముచేత జళము, దానికి
"లడయో రభేదః" అనుదానిచేత జడ మాయెను. అది ప్రాకృతముచేసిన నాది
వర్ణము దంత్యమాయెను. అది తద్భవముచేసి బహువచనముచేసిన జల్లు. 125

క. తోడరు జటాశబ్దమునకు, జడ యనునది తద్భవంబు చదలును జానుం
గడు నచ్చతెనుఁగు లివి పద, పడి మూఁడును దంత్యములుగఁ బలుకఁ దగు హరీ.

వ. జటాశబ్దతద్భవము జడ. 127

ఆ. జడలు మెఱయ వచ్చి సంయమిశ్రేష్ఠుఁడు, చదలుమ్రానిపువ్వు శౌరి కిచ్చె
సరస నున్నదనుచు జా నొప్ప భీష్మక, తనయ కిచ్చె నతఁడు దగ వెలింగి. 128

పారిజాతాపహరణమునందు:—

సీ. గీ. దేహకాంతు[1]లు బాలచంద్రికల నీన, జడలు మోడ్పుదు పల్లవశంకఁ జేయ. 129
(ఆ. 1. 41)

---

1 ల కాలచంద్రికల (అచ్చు పారిజాత).

DONATED BY
NAIDU, M.A., Ph.D.
S. V. College
TIRUPATI

నైషధమునందు:—

సీ. పా. చదలేటిబంగారుజలరుహంబుల[1]తూండ్లు,భోజనంబులు మాకుఁ బువ్వుబోఁడి.
(ఆ. 1. 49)

అనంతునిఛందమునందు:—

ఉపజాతి. పినాకికోదండము బిట్టు ద్రుంచెన్, జానొప్ప గెల్చె న్జమదగ్నిసూనున్
ఘనుం డితం డుర్వి ననంగ రెంటన్, జానైనవృత్తం బుపజాతి యయ్యెన్. 131

క. భూమినిఘంటునఁ జంచకి, పామరజాతీయ యనుట పరికించి బుధ
గ్రామణులు చంచు లని వెసఁ, దా మేత్వం బిడరు వడికి తలకట్టగుటన్. 132

తే. ప్రాసముల రెండు నొకటిగాఁ బలుకవచ్చు
వడికి స్వరమైత్రి లేకున్న నుడుగ రాదు
పొట్టియెత్వములకు దంత్యములకుఁ దక్క
భేదములు లేవు చజలకు వేదవేద్య. 133

ఆ. రాచనెలఁతలందు నేచెలియకు భోజ,రాజతనయవంటియోజ గలదె
చక్కఁదనము గాక సద్గుణంబును గాంచెఁ, జెఱకుఁగోల ఫలముఁ జెందినట్లు. 134

తే. దంత్యతాలవ్యచజలకు ధరణి వ్రాయు, తఱిని శుద్ధాంధ్రలిపిని భేదంబుకలిమి
ద్వ్యర్థకృతులను దలకట్టు లనుచునొకట, నిదియునొకదాన నదియును నిడఁగరాదు.

రాఘవపాండవీయమునందు:—

ఆ. ఎందు వేఁట రారె యితరు లేమన సుతో
దారసంగ సుఖము తప్పఁ ద్రోచి
తకట పాండురాజయశ మెన్న వై తతి
క్రూరదశరథేశకులము రోయ. (ఆ.1. 29) 136

వ. ఈపద్యములోను రామాయణార్థమునందు అజయశ మని సమాసము చేసి పలుక జకారము తాలవ్యమాయెను. భారతార్థమునందు పాండురాజ యని సంబుద్ధిగాఁ బలుక ఆవర్ణమే మరల దంత్యం బాయెను. ఇటువలెనే యాదిమహాకవిప్రయోగం బులు చూడఁగాను, దాలవ్య మర్థాంతరమందు దంత్యముగా చెప్పరాదని యెట్లంటి వోయి యనఁగా ఆద్యప్రకృతియందు దంత్యచజలు లేవు గనుక శుద్ధసంస్కృత మైనపాండురాజశబ్దమునందుఁ గల జకారము తాలవ్యమే కాని దంత్యము కానే రదు. ఇది తెలియక కేవలాంధ్రులు దంత్యాక్షరముగా నుచ్చరింతు రది లాక్షణిక మతము కాదు. అట్లగుటం జేసి కవితాప్రవర్తకులైన సూరపరాజుగారు ఇంత వట్టును విచారించి ప్రయోగించిరి. 137

---

1 తూఁళ్లు (ప).

పాణినీయసూత్రము.

సూ:—ఛే చ.

వృ. హ్రస్వస్య, ఛే పరే తుగాగమ స్స్యాత్సంహితాయాం విషయే.'హ లంత్య, మితిసూత్రేణ కకారస్య ఇత్సంజ్ఞా."తస్య లోప" ఇతి లోపః తు, "ఉప దేశే జనునాసిక" ఇతి ఉల్లోపః.

సూ:—స్తోః శ్చునా శ్చుః.

వృ. స్తోస్సకారతవర్గయోః శకారచవర్గాభ్యాం యోగే శకారచవర్గౌ స్తః. [1]శివచ్ఛాయా.

సూ:—ఆఙ్మాఙోశ్చ.

వృ. ఏతయోః శ్ఛే పరే తుగాగమ స్స్యాత్. ఆచ్ఛాదయతి, మాచ్ఛినత్. 'పదాంతా' ద్వేతి వికల్పాపవాదః.

సూ:—దీర్ఘాత్.

వృ. దీర్ఘా చ్ఛే పరే తు క్స్యాత్. హ్రీచ్ఛతి, మ్లేచ్ఛతి.

సూ:—పదాన్తాద్వా.

వృ. దీర్ఘాత్పదాన్తాచ్ఛే పరే తు గ్వా స్యాత్,లక్ష్మీచ్ఛాయా, లక్ష్మీఛాయా.

సీ. ఛాగపుచ్ఛచ్ఛటాచ్ఛందోయదృచ్ఛాసితచ్ఛత్రపద్మచ్ఛదచ్ఛలాచ్ఛ
విచ్ఛిత్తికచ్ఛాపకచ్ఛపరిచ్ఛేదపృచ్ఛాచ్ఛవిచ్ఛిరతుచ్ఛగుచ్ఛ
పదములు మొద లైన త్రిదశభాషాశబ్దముల నాదిమధ్యాంతములను గలుగు
సప్తమవ్యంజనాక్షరము హ్రస్వముమీఁదఁ దనక్రిందఁ దాన ద్విత్వ మగుచుండు
తే. నిడుద లగునక్కరంబులకుడిన నిలుచు, నప్పుడ వికల్పకంబున నట్లన యగు
బంధురవిలాస చంద్రికాధరహాస, ధర్మమయవాసశ్రీకామెపలినివాస. 138

టవర్గాక్షరభేదంబులు.

ఆ. ఠవర ఠీవి ఠేవ ఠావును ఢాకయుఁ, మొదలుగా ద్వితీయములు చతుర్థ
వర్ణములును గలుగువాక్యంబులును స్వదేశ్యములు గాని వైకృతములు గావు. 239

విజయవిలాసమునందు:—

క. కొమ్మపయి నీవు పక్షము, లిమ్మెయి సెరపుదు వి దేల యేచెద వకటా
కమ్మఁగ నవాతుచక్కెర, గ్రమ్మఁగ మాటాడు ఠవర కలకంఠవరా.(ఆ.3.56)140

1 శివ (తుక్+తు+త్+చ్) చ్ఛాయా.

మనుచరిత్రమునందు:—

క. దివి బిసరుహబాంధవసైంధవసంఘం బెంతదవ్వు దగ లే కరుగున్
భువి నంతదవ్వు మేమును, తవతవ లే కరుగుదుము హుటాహుటినడలన్. 141
(ఆ. 1. 76)

పాండురంగమాహాత్మ్యమునందు:—

సీ. గీ. సఖులు పరిహాసకులు వెంటఁ జనఁగ యువతి,భుక్తనిర్ముక్తపరిధానయుక్తుఁడగుచు
నగర ఘంటాపథంబున నగుచుఁ దిరుగు, నొఱపుగలతీవి జాతిమాత్రోపజీవి. 142
(ఆ. 3. 10)

రామాభ్యుదయమునందు:—

సీ. పా. [1]తేవ మీఱఁ దటిన్నటీపంక్తిఁ బ్రేరించి కోపుగా మెఱుములు గొనఁగఁ జేసి.
(ఆ. 6. 18)

సుభద్రాపరిణయమునందు:—

శా. దేవబ్రాహ్మణభక్తిప్రోవు ప్రియవక్తృత్వంబుకాణాచి వి
ద్యావైశేష్యముదిక్కు ధర్మమునకుం దార్కాణ మర్యాదకున్
తా వౌచిత్యముజీవగఱ్ఱ హితశిష్టవ్రాతసంతోషణ
శ్రీవజ్రాంగి యజాతశత్రుఁడు మహీభృన్మాత్రుఁడే చూడఁగన్. (ఆ. 1. 85)

శశిబిందుచరిత్రమునందు:—

క. నాకౌకసు లైనను నీ, ఢాకకు నిల్చెదరె కటకటా మముఁబోట్లం
జేకొని సంరక్షింపక, నీకిటు లుచితంబె యుంరవణింప నరేంద్రా. 145

సీ. క్ష్వేళంబు క్ష్వేడంబు చోళుఁడు చోడుఁడు తాళంబు తాడంబు దళము దడము
క్రోళంబు క్రోడంబు నాళంబు నాడంబు నీళంబు నీడంబు గౌళి గౌడి
వ్యాళంబు వ్యాడంబు చూళిక చూడిక వళి వడి హేళి సర్వజ్ఞహేడి
జలకేళి జడకేడి వెలలుఁడు వెడలుఁడు కేళంబు కేడంబు పాళి పాడి

తే. నేవళము నేవడం బిట్లు నిర్జరాంధ్ర
భాషలను రెండు గొన్నిశబ్దములందు
నరయ "లడయో రభేద" యటన్న సూత్ర
మున ళకారంబునకు డత్వములు ఘటిల్లు. 146

---

1 తేవ మీరంగఁ దటిన్నటి ప్రేరేచి క్రొవ్వగా మెఱుపులు గొనఁగఁజేసి (పూ. ము.).

సీ. డిండీరదీప్తిపోఁడిమి మీఱు నీకీర్తి దిండీరపాండిమఁ దెగడు నవ్వు
డంభ మిచ్చుటను గూడదు కృష్ణ నీ వేఁగి దంభంబు మిత్రవిందకడఁ జేయు
డాడిమీఫల మియ్యెడకు నేల కొనిపొమ్ము దాడిమీఫలము సుదంత కిమ్ము
డోలిక నూఁగువేడుక నీకుఁ గల్గిన దోళిక లక్షణతోడ నెక్కు

తే. మనుచు నీపద్యమునఁ జరణాదులందు, నిలుపుపదముల మొదటను గలుగువ్రాలు
డత్వదత్వంబులందు రెంటను బొసంగు, శాబ్దికమతంబునను వనజాతనయన.

తే. డంభడిండీరడోలికాడాడిమాది, శబ్దముల కాదివర్ణంబు సంస్కృతమున
నుపరివర్గతృతీయ మై యొప్పునట్లు, తెనుఁగున డకారము [1]దవర్ణ మొనరుచుండ

తే. దాక దగ్గిర దిగ్గియ దాయ దోయ, దాపలను దిగ్గు మను వైకృతముల మొదల
డాక డగ్గిర డిగ్గియ డాయ డోయ, డాపలను డిగ్గు మని డా కడంగి నిలుచు.

రాజశేఖరచరిత్రమునందు:—

శా. డాకేల న్నిజకన్యకామణులు కంఠశ్రేణి గీలించి పీ
ఠాకంజాతము లాత్మపాద నఖరేఖం దార్చి సంగీతవి
ద్యాకౌశల్యము గాన రా మదికి నాహ్లాదంబు సంధిల్ల గౌ
రీకల్యాణము వాడి రప్పుడు పురంధ్రీరత్నముల్ వేడుకన్. (ఆ. 3. 167)

ద్రోణపర్వమునందు:—

చ. డిగకుఁడు వాహనంబులు గడిందిమగంటిమి గోలుపోవ మీ
రు గడఁక [2]దక్కి పెట్టకుఁడు రూపఱ నాయుధము ల్మహాస్త్రశ
క్తి గెలుతు [3]నేన మత్కులిశతీవ్రశరంబుల వైభవంబు[4]భూ
రిగదవిహారభంగియు నరిప్రకరంబులు పిచ్చలింపఁగన్. (ఆ. 5. 381)

ఉద్యోగపర్వమునందు:—

ఉ. డక్కెను రాజ్య మంచు నకటా యిటు తమ్మునిభాగ మీక నీ
వెక్కటి మ్రింగఁ జూచెద వ దెట్లరుగున్ విను మీను లోలతన్
గ్రక్కున నామిషంబుచవి గాలము మ్రింగినమాడ్కి నువ్వె యి
ట్లుక్కివుఁ డైననీకొడుకునుల్లము ని న్నిటు లాడఁ [5]గూడునే. (ఆ. 2. 52)

---

1. దవర్ణమునకు వచ్చు (ప); దవర్ణము నగుచుండు (వా). 2 దక్కిటిం
డు (వా); దక్కిడిల్లనుఁడు (ప). 3 జంపఁ దత్కులిశ (వా); ఁజూమద త్కులిశ
గోత్రభి త్కులిశ (అచ్చు). 4 భూరిగను విహారభంగుల (వా). 5 గూఱునే (వా).

వైజయంతీవిలాసమునందు:—

తే. దొంగవలె వచ్చి యిక్కడ [1]దొంగిసావ, దేమయా బావగారు పెద్దామె కోప
గించినందులకా బళా మంచివాఁడ, వేమనందును ముసలావె యేవివేకి. 153
(ఆ. 4. 36)

వ. డంభడిండీరాదిశబ్దములవలెనే యన్నందుచేతను రెండునుగలవు గనుక దకారమునకు

ఆరణ్యపర్వమునందు:—

క. జగముల నెల్లను నిండిన, పొగ డ్తకును వెలితి చేసి పొలయొడలికి నై
తగునే జన్మవ్రతములు, దిగ విడువఁగ నిపుడు నాకుఁ ద్రిభువనదీపా.*(ఆ. 7. 290)

ఉద్యోగపర్వమునందు:—

క. తగ నీలో నూహింపుము, దిగ విడువక ధర్మతనయుం దృఢమతి వై పొం
దగుచందముకొడుకులకును,బ్రెగడలకును జెప్పి [2]తేర్పు పెంపేర్పడఁగన్.(ఆ. 2. 95)

పారిజాతాపహరణమునందు:—

ఉ. తామర[3]దోయలోఁ దవిలి దాఁటెడు తేఁటులువోలెఁ బెన్నె ఱుల్
వేమఱుఁ జేతులం బిడిచి విప్పి విదిర్చి నఖాంకురంబులన్
గోమలలీల దువ్వి తెలిగొజ్జఁగినీ రటు చల్లి చల్లి గం
ధామలకంబు వెట్టె నొకయంగన కాళియనాగభేదికిన్. (ఆ. 2. 10) 156

తే. పడఁతుక వడంకుగుబ్బలిపడుకచెంతఁ, గడమ మ్రాఁకులకడ నుండుఁ గడఁకతోడ
వేఁడుకొనఁ దగు నాపువ్వుబోఁడి ననఁగ, గడలిఘులు గావు సరళము ల్గాని కృష్ణ.

నృసింహపురాణమునందు:—

సీ. పా. వడిగాలి సుడిసిన మిడుఁగురులందందఁబొదవినఁ దాలిమి[4]వదలనీక. (ఆ. 2. 14)

అందే:—

చ. కడిఁదివరంబు వారిరుహగర్భునిచేఁ గొనినాఁడు వాఁడు మీ
యెడ ననిశంబు పెన్పగయుం నీసును రోషము నెమ్మనంబులో
జడి గొని యుండుఁ గావున నసాధ్యుఁ డవధ్యుఁడు దైత్యనాథుఁ డే
వడువునఁ బౌరుషంబు గొని వాని జయించుట ప్రేఁగు చూడఁగన్. (ఆ. 2. 135

రాఘవపాండవీయమునందు:—

సీ. పా. పుడమిఱేఁడీరీతిఁగడఁగి డెందమున మృగవ్యాపారఖేలనమభిలషింప. (ఆ. 1. 19)

---

* అచ్చుప్రతిలో పాఠాంతరము లున్నవి.

1 దొంకి (స. వా). 2 తీర్పు. 3 దోయలో (ప). 4 ప్రిదుల (అచ్చు).

తే. పోఁడిమియుఁ గురువడియును నాఁడె మునను
బలుకులఁ దృతీయసరళముల్ వలసినపుడు
భువి స్వకీయానునాసికంబులును గాఁగఁ
బలుకఁబడు నాదికవులకబ్బములకలిమి.

రంగనాథుని రామాయణమునందు ద్విపదము:—

రాణివాసద్రోహి రావణుఁ బట్టి, పోణిమి చెఱుపవా బుధులు నుతింప. 162

రాఘవపాండవీయమునందు ద్విరదగతి రగడము:—

పోణిమిగ వకుళకుజపూగములఁ బూగముల,రాణఁ దనరారినపరాగములరాగముల
(ఆ. 2. 6)

కర్ణపర్వమునందు:—

తే. సారవంత మై కర్ణునిసైన్య మురవణించుఁ గా కేమిటికి నిల్చు నృపవరేణ్య
పూని చేయంగ[1]ఁ దగినవిగానకార్య, మతని సమయించుటయె నాకు నదిభరంబె.
(ఆ. 2. 148)

శాంతిపర్వమునందు:—

*చ. యజనము దానకర్మములు నధ్యయనంబు తప స్సహింసయుఁ
బ్రజ కనురాగ మైనపరిపాలన శాంతియుఁ సంగరంబున
న్విజితవిభీత మై యురవణించుటయుం న్నృప ధర్మముల్ కురు
ప్రజతిలకాయమాన సమరంబు సుధర్మము వీనిలోపలన్. (ఆ. 2. 224) 164

చంద్రికాపరిణయమునందు:—

ఉ. నాణెము [2]సూడ నున్నదితినందను లందఱు నొక్కరాశి దు
ష్ప్రాణుఁడు వీఁ డొకండు నొకరాశి యజుండు జగంబు గాల్పఁ గ
ల్యాణవిదూరు లాకడనయందఱు పుణ్యజనాఖ్యులు న్జగ
త్ప్రాణసమాఖ్యుఁ డీఖలుఁడు వైరి సుఁడీ [3]విపరీతలక్షణుల్. 165

తవర్గాక్షరభేదంబులు.

ఆ. వెతకి వాని కతికె జతికిలఁ బడి యూవుఁ, బితుక చీర లుతికె గొతికె ననుచుఁ
బలుకుచోఁ దకారముల దకారములును, వలసెనేని నిలుప వచ్చుఁ గృతుల. 166

* అచ్చుప్రతిలో పాఠభేదములున్నవి.

1 వలయుఁ బ్రధానకార్య, మతని సమయించుటయుం (అచ్చు). 2 నూదగొన్న (ప). 3 విపరీతలక్షణక్ (వా).

కవిగజాంకుశమునందు:—

క. ఒదుగుచు లక్షణ మెఱుఁగక, గొదుకుచుఁ బ్రాసంబు వడియుఁ గూడక మీఁదుల్
వెదకుచుఁ బదసంధులు చెడ, నదుకుచు వెడకవిత చెప్పు నతఁడుం గవియే. 166

ఆముక్తమాల్యదయందు:—

చ. కదళిగభీరపుష్పపుటికాచ్ఛటఁ జేతుల నిప్పపిండి పైఁ
గుదురుగ నిల్పి యోపుగతి గూనల నూనియనించి త్రాట ము
న్నుదికినకాటి వ్రేల నది నొక్కుటఁ గ్రుంకిడి వత్తు రెంద జే
వదలక యాతనింట శనివారమునం [1]బరదేశవైష్ణవుల్. (ఆ. 1. 83) 167

చిత్రభారతమునందు:—

చ. చదివినవారికి న్వినినసభ్యుల కున్నతి వాంఛ సేయుంబ
ల్లిదులకుఁ గల్గు విప్రులకు లేఁగలతోఁ గనుపట్టులక్షపె
న్మొదవుల నిచ్చునట్టిఫలము న్హయమేధము సేయుపుణ్యముం
గొదకక ధాత్రి యంతయు నకుంఠితదాన మొనర్చుశ్రేయమున్. 168

కళాపూర్ణోదయమునందు:—

చ. అది శతతాళదఘ్ను మనుసార్థకనామముతోడ నుత్తమ
హ్రదములలోఁ బొగడ్తఁ గనినట్టిది యందునఁ బడ్డవానికిం
బ్రదుకులె యంచు (ఆ. 4. 56). 169

వసిష్ఠరామాయణమునందు:—

చ. కదిసిన[2]నోరువోయిమఱి కబ్బపుదొంతులసత్పదార్థముల్
గదుకుచు నెట్టివారిఁ బొడగన్నను గుఱ్ఱని స్నేహసౌఖ్యముల్
మదికి [3]ననహ్యమౌ శునకమార్గమునం [4]జరియించుచున్నత
త్పదకవు లెల్ల మత్కవిత తప్పులు పట్టక యూర కుండుఁడీ. (ఆ. 1. 7) 170

అంతస్థభేదంబులు:—

శబ్దానుశాసనమూలసూత్రము.

మూ. సూ:—లఘువో లఘువ శ్చేతి ద్వేధా స్తస్థా న్వద న్తి శాస్తారః,
అన్యోఽన్యవ్యాకరణస్పష్టా ర స్త్వత్ర గృహ్యా లేప్వవిధః.

---

1 బరదేశి (అచ్చు). 2 నోరవోవుదురు; నోరువోయియొరు. 3 ననహ్యామై
4 జరియింపకున్న సత్పద; జరియింపుచున్నసత్పద.

క. అలఘులఘునామకంబుల, నలరు నిరుదెఱంగు లగుచు నంతస్థము లీ
తెలుఁగున నయ్యెను రేఫము, యలవలు సెప్పఁబడి యుండు వ్యాకరణములన్. 171

క. ఆద్యంతాంతస్థంబులు, చోద్యం బగుపాణినీయసూత్రమువలనన్
హృద్యము లై యాగమసం,వేద్యా లఘ్వలఘువు లన ద్వివిధము లయ్యెన్. 172

వ. యవలు రెండువిధము లయినందునకు.

పాణినీయసూత్రము.

సూ. హలి సర్వేషామ్.

వృ. భోభగోఅఘోఅపూర్వస్య లఘ్వలఘూచ్చారణస్య యకారస్య లోపస్స్యాత్ హలి సర్వేషాం మతేన; భోదేవాః, భోలక్ష్మీః, భోవిద్వద్బృందా, భగో నమస్తే, అఘో యాహి, దేవా నమ్యాః.

క. పలుకులఁ బ్రాకృతసూత్రము, వలనను ద్వివిధంబు లగుచు వసుమతిలోన
న్వెలయుఁ దృతీయాంతస్థము, వలమును గొంచెంబు ననఁగ వనజదళాక్షా. 173

వలమనఁగా: దొడ్డు అనుట, కొంచెమనఁగా: సన్నమనుట.

లకారము రెండువిధము లైనందునకు వాల్మీకిసూత్రము:—

సూ. లోళః పైశాచ్యామ్

వృ. లకారస్య ళ స్స్యాత్, ముకులస్య, ముకుళః. గలస్య, గళః. ప్రలయస్య, ప్రళయః.

క. అంతస్థంబులలోపల, వంతున కనఁగా ద్వితీయవర్ణం బీగ్రం
థాంతరమున నిరుదెఱఁ గగుఁ, గంతుజనక రేఫమున ఱకారం బనఁగాన్. 174

రేఫము ద్వివిధ మైనందుకు.

మూ. సూ:—ర స్త్వత్ర గృహ్యతే ద్వివిధః.

రస్తు = రేఫమన్ననో, అత్ర = ఈ యాంధ్రశబ్దచింతామణియందు, ద్వివిధః = రెండువిధములుగా, గృహ్యతే=గ్రహింపఁబడును.

యకారభేదంబులకు.

మూ. సూ:—అద్యః క్రియాసు భూతాద్యర్థసముద్యోతితం వినా సర్వః.

సీ. ఆంధ్రోక్తిమొదల నాద్యంతస్థ ముండదు ప్రాణ మై యది గనుపట్టుఁ గాని
నడుముగులనడుమను గడను యూ కెందును దలకట్టు దక్క నెత్వంబు లేదు
యాకు భూతాదిక్రియాద్యోతితములఁ జూపట్టునెత్త్వము దలకట్టు గాదు
తలకట్టు వక్రము ల్దాల్చునీరెండును నలఘుయకారంబు లనఁగఁ బరఁగు

తే. నిప్పు డీవంకఁ గనుఁగొంటి నింతలోన, నెచ్చటికి నేఁగె ననఁగ నాద్యచ్చు లయ్యెఁ
గయ్యమైనను గానిమ్ము గాయకమునఁ, గాయ వలె శౌరి ననఁ దలకట్టు లయ్యె.

సీ. ఎక్కడఁ గనఁబడియెడుఁ జక్రి చెలులార యింక నెవ్వరు చనియెదరు వెదుక
నీవేళ నెటకుఁ బోయెద వన్న మిన్నక యేఁగె న న్నేమనియెదరు మీరు
హేమాంగదము లిడియెదఁ జెప్పరే వాని నేరీతిఁ బొడఁగనియెదము మనము
హితము దలంపఁ డాయెను నన్నుఁ గని నగియెడు సవతుల కిది హేతువయ్యె

తే. ననుచు నిట్లు భూతాదిక్రియాపదాంతములవిశేషణభావిక్రియలను దక్క-
మొదలియంతస్థమున కేత్వములు త్రిలింగ, దేశభాషను బుట్టవు దితిజభేది. 176

ఆదియకారంబునకు నుద్యోగపర్వమునందు:—

తే. కొంచెమైనను దగఁ బంచికుడువ మేలు,పనులయెడదుఃఖమోర్చి యల్పంబుసుఖము
ననుభవించుట హితము శత్రునకునైన, నిచ్చుటయె లెస్స యడిగినయెడ నృపాల.
(ఆ. 2. 47)

మధ్యయకారమునకు రుక్మాంగదచరిత్రమునందు:—

మ. ధననాథప్రియకంఠకాళిమము మోదం బొప్ప వీక్షించి చ
య్యన జంబూఫల మంచు డాసి నిజహస్తాగ్రంబు వే సాఁచి యే
పునఁ బల్మాఱును బట్టి రాఁ దిగుచు వేల్పుంబ్రోడ విఘ్నేశ్వరుం
డనుమోదంబునఁ జేయుం మత్కృతికి నత్యంతంబు నిర్విఘ్నమున్. (ఆ. 1. 8.)

విజయవిలాసమునందు:—

మ. అనిన న్నీమదిలోఁ దలంచునది మే లౌ సిద్ధసంకల్పు లీ
రని యావేళనె చిత్రవాహనుఁడు కొల్వై యుండఁగాఁ బోయి యా
యన రా ర మ్మని గారవించి సుముఖుం డై రాజుగా రిప్పు డే
మనిరా రెయ్యెవి వార్త లంచుఁ బయిపై నాసక్తితోఁ బల్కఁగన్. (ఆ. 2. 4.)

వ. భూతాదిక్రియార్థంబులు దెలుపని కడపటియకారమునకు. 180

విరాటపర్వమునందు:—

ఉ. స్వాంతము బాహుగర్వఘనసంతమసాంధము గాఁగ శంక యా
వంతయుం లేక కీచకుఁ డహంకృతి ముంగలి నాగమంటపా
భ్యంతరసీమఁ జొచ్చి [1]దరియం జని యూరసి సెజ్జఁ గాంచి య
త్యంతముదావహం బగుడు నందు గయంబునఁ గేలు సాఁపఁగాన్. (ఆ. 2. 331.)

---

1 కదియన్ (ప.)

చమత్కారమంజరియందు:—

మ. ధరలోనన్ ద్విజరాజనామమున సత్సంగంబున న్సత్కళా
నిరతి న్మించియు నుత్పలప్రియుఁ డన న్నిత్యంబు రాజీవసం
హరణం జే కరజాలముల్ సోనివి [1]చేయం బూను నీచంద్రుఁ డో
తరుణీ వీనికి నెంత చేసిన దయా దాక్షిణ్యముల్ గల్గునే. 182

క్రియాపదాంతయకారమునకు శృంగారనైషధమున:—

చ. అడిగితి నొక్కనాఁడు కమలాసను తేరికి వారువంబనై
నడుచుచు నుర్విలో నిషధనాథున కెవ్వతె యొక్క భార్య య
య్యెడు నని చక్రఘోషమున నించుక యించుక గాని యంత యే
ర్పడ విన నైతి నీ వనుచుఁ బల్కనచందము దోఁచె మానినీ. (ఆ. 2. 58.) 183

తే. ధరణి నుయ్యేల పయ్యెద తాయెతులను, గలయకారంబులకు వక్రములు నిజంబు
ముద్దరాజురామన వానిమూఁటిని బద, మధ్యయా లని చెప్పె నిమ్మాట మిథ్య. 184

తే. ఊఁచు నెలకా కగుటచేత నుయ్యె లయ్యెఁ
బయిని యెద కున్కి వక్రోక్తిఁ బయ్యె దయ్యెఁ
దల్లి కాపునకై కట్టఁ [2]దగినసరులు
తేలఁ బల్కఁగఁ దాయెతు ల్దేశ్యమునను. 185

వ. హేలాశబ్దమునకుఁ దద్భవము ఏల. అది కుఱుచ కాకుచేయఁగా హ్రస్వముగాఁ బలికిన ఎల అయినది. ఊఁచెడి ఎల. గనుక ఉయ్యేల. హృదయశబ్దమునకు తద్భవము ఎద ఆయెను. [3]దానికి పై నుండెడిది గనుక వక్రసమాసమున పయ్యెద యాయెను. ఎత్తులనఁగా దక్షిణదేశీయమున దండలకు పేరు. దానిజడ్డను తేలఁబలికిన ఎతులాయెను. తాయి యనఁగా తల్లి, ఆతాయి శిశువులకు శరీరరక్షగా కట్టునది యెతులు గనుక తాయెతులు. అటుగనుక శబ్దాదినున్న అచ్చులుగాని హల్లులు గావు. సంధిచేతను లఘుయకారము లైనవి. ఇవి మూఁడును ప్రత్యేకపదములు గాని యేకపదములు గావు. వీనిని తెలియక ముద్దరాజు రామన కవిలోకసంజీవనిలోను చెప్పికొనిన పద్యము. 186

తే. "తాయెతులు నుయ్యెలయుఁ బయ్యెదయును దక్కఁ
గలుగ దెత్వంబు మధ్యయకారమునకుఁ
దుదిని గ్రియఁ దక్క నెత్వంబు గదియ దాది
నత్వ మొందదు దెనుఁగున నబ్జనాభ. 187

---

1 సేయం (పూ. ము); సేయం (ప). 2 దగినయెత్తు (ప). 3 దానికి చేసిన నుం ......సము పయ్యెద (పాఠాంతరము).

ఉయ్యేలకు నరణ్యపర్వమునందు:—

చ. కలి దమయంతిఁ బాప సమకట్టి పొరింబొరిఁ బాయ నోపఁ డా
లలనను దీర్ఘసౌహృదబలంబున నిట్టులు రెంటియందు న
న్నలుఁడు విమోహరజ్జులు పెనంగ గతాగతకాయుఁ డయ్యె ను
య్యేలయును బోలె నూఱడక యెంతయుఁ బ్రొద్దు వినిశ్చితాత్ముఁ డై. (ఆ.2.78)

పయ్యెదకు యయాతిచరిత్రమునందు:—

సీ. వలఁ బడ్డజక్కవల్ వలె నున్న జిలుగుపయ్యెదలోనిగుబ్బపాలిండ్లు మెఱయ. 189

తాయెతులకుఁ జంద్రభానుచరిత్రమునందు:—

సీ. పా. ఒకయింతియొరఁగిన సికమీఁదముడిపువ్వు టెత్తులు[1]దోరయు తాయెతులుచుట్టి."

లఘుయకారమునకు.

మూ. సూ:—య శ్చ్యుతి మార్యా లఘుయం ప్రవదన్తి ప్రాణతః పరం ప్రాణమ్. 15

తే. తొలిపదము తుదివర్ణంబుతోడఁ దమకు, సంధి లేనిపదాదిగ స్వరము లెల్ల
లఘుయకారంబు లై భూతలమున వెలయుఁ, దేవకీపుత్ర జాంబవతీకళత్ర. 191

క. సురనది యాత్మజ కాకో, దరపతి యాసనము మరుఁడు తనయుఁడు రతిసుం
దరి యన్న నసుఁగుఁగోడలు, సిరి [2]యంగన యబ్ధియిరువు శ్రీహరి కెపుడున్. 192

రేఫ భేదంబులు.

తే. రేఫము ఱకారమును నన రెండు దెఱఁగు, లగుచు వికృతిపదంబుల నమరియుండు
వాని సంస్కారపూర్వకావ్యప్రయోగ, సరణుల నెఱుంగవలయుఁ సజ్జనవిధేయ. 193

వ. సంస్కార మనఁగా లక్షణవంత మనుట. ఇందులోపలనే భాషాపరిచ్ఛేదమునందుఁ
జెప్పఁబడియున్నది. 194

తే. ప్రకృతి శబ్దానుశాసనోభయకవిసఖ, శంభుసేవకసోమభాస్కరులచేత
భారతాదుల విభజింపఁబడియెఁ దొల్లి, కరివరద రేఫములును ఱకారములును. 195

రేఫాక్షరసీసమాలిక.

శ్రీకామెపల్లిపురీగోపికాజార యసురసంహార నీ కంకితముగ
నాదికవీంద్రకావ్యము లెల్ల శోధించి క్రమత హ్రస్వములు దీర్ఘములు నైన

యచ్చులమీఁదను హల్లులమీఁదను గలుగు రేఫఱకారములు వచింతుఁ
దాళ్లపాకాన్వయోదధిపూర్ణధవళదీధితి [1]పెద్దతిరుమలదేశికుండు
మొదలైనవారలు మునుపు రచించినయవి యెల్లఁ జాలవా యనఁగ వలదు
వెండియు నొకకొన్ని వెదకి కూర్చితిఁ గవిరాజులు మే లని ప్రస్తుతింప
నిఱ్ఱి వెఱ్ఱియు నని యిట్లు క్రిందను ఱడ్డ లుండెడు లిపు లెల్ల బండిఱాలు
వీనిద్విత్వము లొకవేళఁ బోయినఁ బోవు జెఱిపోఁతు కఱిమేఁక గొఱియ యనఁగఁ
జనిరి కాంచితిరి చేకొనియెద రనియెదునవి మొదలైనక్రియాపదముల
తుదలను సంస్కృతపదములందును దద్భవములయందును ఱకారములు లేవు
క్రచ్చఱ బ్రతుకుట గ్రాలుట మొదలగు క్రారము త్రేఫవర్ణములె యగును
జేకూఱె ననుటకుఁ జేకుఱె నని యిట్లు పొడుగు లెల్లను హ్రస్వములుగఁ జేసి
పలికెడువేళ రేఫములును ఱాలును మునుపటియట్లనే తనరుచుండు
రా దక్క సకలాక్షరములమీఁదను గ్రార కదియ నకారక్షకారము లన
నట రవర్ణమున కొక్కటికిని బై నిఫ యని నిల్చుటను రేఫ మనఁగఁ బరఁగె
నరదంబు సేనాంగ మరుగుట పోవుట యరి కప్ప మరసగ మరుదు వింత
యరయుట వెదకుట యిర వొందు టమరుట యిరుపదంబు యుఁగార్థ మిరవు నెళవు
కలనఁ బెట్టురుముట గద్దిక సేయుట యురణించు టురు [2]లొడ్డు టురులఁ ద్రోయుం
టురువడించుట[3]వీఁక నొత్తుట యురువడి యురియాడుటయుఁ డెంద మురియఁజేయుం
టెరగలి చిచ్చు మేఁకెరు వెరమానుట యెర గాఁగ భోజనం బిడి యెరియుంట
యొరు లొండొరులసొమ్ము లొరయుంట [4]యొరిమె కేకరివాఁడితూపులుకరిసెముకృషి
కరువలి పుత్తడి కరఁగి యాకరణిని గురుగునఁ బోసి యొక్కరుఁడు చేసెఁ
గరవాలు ముక్కెర కరకరల్ కరకరి కరిగొరుటలు కనికరము వాన
గురియుంట తొలుకరి కొరఁ బ్రాణములు కరకరఁ గ్రాలి కరమొప్పఁ గెరలి పడుట
గరిత బంగరుమేను గరు దాల్చెఁ గరిచేడి గరిగె చేఁబట్టుట గరువతనము
గిరగిర వ్రాయ వేగిరపడి జేగురుకొండపై గురుపోతు గురుసు పట్టి
గురువులు బారుచు గురువుగా గురుగాకు గురుగులఁ బెట్టి ముగ్గురును వండి
చెరుచుటయును మరి చెచ్చెర చేటను జెరుగుట చెరువులోఁ జొరువఁ జేసి
చొరక యచ్చెరువుగా చిరుగనికోకల చెరఁగులు చించుట చెరగు మనుట
తరచి యాడుటయుఁ జిత్తరుబొమ్మ తరఁగలు తరిచినమజ్జిగ తరము బడిత
తరము శక్యము మూఁడుతరములచుట్టంబు తరలఁ బారుట తరతర దిరుగుట
తిరిసినకూడు మార్తురమేనినెత్తురు తెరలఁ గాఁగిననెయ్యి తెరవు తోడు

1 మేటి(ప); వేద(పూ. ము). 2 లొగ్గు (ప). 3 వీఁగ (ప). 4 యొరిమి (వా).

తెరతెర వచ్చుట తెరలు గట్టుట రెండు*తెరఁగులవారిలో దొరలుకొనుట
తొరితొరి చెమ్మట దొరగుట బెదరుట దరి ద్రొక్కి జూదరి దరికొలుపుట
దురము సేయుట దురదురఁ బోయి కుదురుట దొరయుట సరియాట దొరకొనుటయు
దొర రాజు దొరకోలు దొరుసుట బొసఁగుట నర [1]వెంద్రుకలు పెద్దనరము నురుగు
నెరయఁగాఁ జల్లుట నెరసులు పరుసంబు పరువులు వెట్టుట పరపు నిడుపు
పరిచను దెంచుట పరిగొని పరిపరి పరపుట నించుట పెరువడి యనఁ
బరిమారుచుట పెనుపరి నేరుపరి దొడ్డపరి చప్పరంబు దెప్పరము పరగఁ
బరికింప పరసు పొంపిరి పోవఁ బిరిగొని పురపురఁ బొక్కుట పురిఁటితగవు
పురుడీడు పురికొలుపుట తుట్టెపురుగులు పెరగుట నిక్కుట పెరుగు పెరడు
పెర తేనె పొరిపొరి పొరుగునఁ బొరిగొని పొరిగడుగుట పొరపొచ్చెము పొర
పొరలుట చీపురు పొరకలు బరికటె బరుజులు గజ్జెలు బరవసంబు
బరు లుబ్బఁగా నానవాలు ద్రావుట బరిమేను గంధపుచెక్క మీఁదిబరడు
బిరుదు లబ్బరము గొబ్బెరకాయ బెరయుట బురబురఁ బొంగుట †బురుదనేల
మరులు మోహాముబుద్ధి మరుపుట తామర మరియాద క్రమ్మర మరలి చనుట
మిరియంబు మురిపెంబు మురియలు తునియలు మురమురలాడుట మొరమెరయును
మొరపనేలయుఁ దేంట్లు మొరయుట మొరడును ర మ్మని పిలుచుట రచ్చ రంగు
రంకెలు రజ్జులు రమణ రక్కసి రహి రిచ్చలు రిత్తయు రెట్ట రెండు
దేవర వివరంబు తెరువరి తలవరి యెవ్వరు నివ్వరు నవ్వ రనఁగ
వరిచేను వరుజులు వరుసయు వరపును నోవరి విరవిరఁ బోవు టనఁగ
విరిసినవిరు లెల్ల విరియఁ జల్లుట కొలువురు పలువురు నలువురు పదుగురు
వెరువరి [2]వెరువాక వెరుసు దూసరియొద్దు సరకు లమ్ముట సరి సరకు కొనమి
సిరికి నై సురియల సురుగుట సిరిబడి [3]సొరిది మోహరములు వారువు గనుట
మొదలుగా నొక కొన్నిపదముల హ్రస్వాక్షరములపై రేఫంబు లమరియుండు
[4]నారెకు ల్లలవరు లారాట మారటం బారఁ గూరినశోక మారఁ గాఁగి
నట్టిపా లారనియనల మారఁగ ధర్మ మారనెఁ దనకన్ను లారఁ జూచె
శ్రమ మారెఁ బొంగారెఁ జల్లారెఁ దనరారె నీరికె లెత్తుట యిగురు వెట్టు
టీరేడు జగము లీరెలుఁగు హీనస్వర మీ రన నిమ్ము పేరూరు పల్లె

1 వెంట్రుకలు (ప. వా). 2 వెరువార (క. వా). 3 సొరవి (ప. వా). కాని శ. ర. లో సొరిది అనియేకాని సొరది అనిలేదు. 4 అరికు.

* శ. ర. లో, తెఱఁగు అనియేకాని తెరఁగు అనిలేదు.

† శ. ర. లో, బురద అనియేకాని బురుద అనిలేదు.

యూఱార్చు టూఱట యూఱ కుండుట దొంగ లేఱీ యనుట యిది యేఱి కనుట
యోఱోఱి యనుమాట కోఱుచుకొనుటయు నోఱ వోయినగోనె లోఱసిలుట
*కారులు కల్లలు కారుమెఱుంగులు పటుకారు ముక్కారుపంట రిపులు
కారు కాఱించుట కడు నొప్పి పెట్టుట కాఱాకు కాఱాట కాఱియంబు
కూరుట పొరలుట కూరుకు నిద్ర చేకూరుట కూరిమి కూర దినుట
యెమ్ములు గూరగా నేయుంట గాతంబు గూరుట దానికిఁ గూరుతు ననఁ
గోరికె గోరుట కొఱప్పనము పంది కొఱాడె కొఱడి కొఱ గిన్నె
గారెలు భక్ష్యముల్ గారాము బంగారు గోరు గారాబంబు గారవంబు
చీరికిఁ గొన కైదుచీరలు చేరుట చేరువ చెంతలఁ జేరఁ డనఁగఁ
జీరుట పిలుచుట చూరనఁగాఁ బొడి చేరు ద్రావుట చూరి చిన్ని కత్తి
తా రెల్ల నేగిరి తీరనికినుకతోఁ దూరుపునాటికిఁ దేరు లెక్క
తేరెద మనుచు నేతేర తేరకు తేర తేరోరి సొమ్ములు తోరముగను
దూరులు పలుకుట సారచీరలు వింటినారి విన్నారు కన్నార మనఁగ
నీరు ద్రావుట పోర నీరయి పోవుట నేరుపు నేరేడు నోరు వడుట
పూరేడు జగడంబు పేరుట పే రాఖ్య పేరిననేతులు పేరురంబు
పోరామి పోరచి పోరోరి యనుటయు పోరుట పోరాట పోరితంబు
బారు గట్టుట దైత్యు బారికిఁ దప్పుట బారెడు బీరంబు బూరటిలుట
బూరుగుచెట్లలో బూరగ యూఁదుట బూరెలు బేరంబు బేరజంబు
బోరని మ్రోయుట బోరుఁగొండ లనంగ బోరలు క్రిందుగా బోరగిలుట
మారటమూర్తి యై మారిమసంగుట మారేడు వేమారు మారుతు రన
మీరలు మేరలు మోరతోపు లనంగ రాయంచ రాచూరి రాయడి పడి
రాణ రాణించుట రాయలు రాణువ రాపాడి రాముల్క రాను రావి
రాచుట రాఁజుట రాయుట రాలుట రాగిల్లుటయును రారా యనుటయు
రాము పొ మ్మనుటయు రారాపు వలను పోరా వినురా యేలరా చలంబు
రీతి గా దనక నీరీతి రూపించుట రూపుట రూపరి రూపు రూక
రేయి గేదంగిపూరేకులు రేయెండ రోఁజు రోఁకలి రోలు రోవెలంది
ఘనులార బాలురు కాలారి జాలారి లేరు కోలారి తలారి [1]కాండ్లు
వారువ మశ్వంబు వారనికోపంబు వారించుకొనుటయు వారకులును
వారక వార లెవ్వారును దెలియనివారు గా రిది యెల్ల వారకంబు

* శ. ర. లో శకటరేఫమే కాని లఘురేఫము లేదు.

1 కాండ్రు (పూ. ము); కాండ్ల (ప).

పీరలసాటి లే రీరాజ్యమున నన సారెల జూదంబు సారె సారె
సైరణ లేక వేసారుట సూరెలు సోరణగండ్లును సేరుపసపు
తే. సౌరు సోరంబు నోడజేహారి వింత, హోర యనునిట నాదిగా నొక్కకొన్ని
తెలుఁగుపలుకులలోపల దీర్ఘలిపుల, పైని దనరారుచుండు రేఫములు కృతుల.

హ్రస్వాక్షరములమీఁది రేఫములకు రూపములు.

అరదము = సేనాంగము
అరుగుట = పోవుట
అరి యనఁగాఁ దనకంటె దొ
డ్డరాజునకుఁ బెట్టెడుపన్ను
అర, అనఁగా సగము. దీనికి
లక్ష్యము:—
అరగంటఁజూచుట = సగము
కంటఁజూచుట, అరవా
యి = సగమునోరు, అర
గొఱఁత=సగముత్క్షువ-
ఇవి మొదలైనవి.
అరుదు=వింత
అరయుట=వెదకుట
ఇర వొందుట=అమరుట
ఇరు=అనఁగా. రెండు దీనికి
ఇరువాగు, [లక్ష్యములు:—
ఇరువంక,
ఇరువురు=ఇద్దఱు,
ఇరువాయి = రెండునోరులు,
ఇరుగేలు = రెండుచేతులు,
ఇరుమేను, ఇవిమొదలయినవి
ఇరవు=నెళవు, [చుట
ఉరుముట = జగడమునగద్దిం
ఉరణించుట [పని
ఉరు లొడ్డుట = వేఁటకాని
ఉరులఁద్రోయుట = కోట
లు మొదలయినవి పడఁ
గొట్టుట

ఉరవడించుట = వీఁకనొత్తుట
ఉరువడి=బిగ్గర
ఉరియాడుట = డెంద మురి
యఁ జేయుట
ఎరగలి=చిచ్చు [లు
మేఁకెరువు = మేఁకపెంట్రిక
ఎరమానుట=[1]ఎరపరికమువిడు
చుట, ఎరగా నాహారముఁ
బెట్టుట
ఎరియుట
ఒరులు = అన్యులు
ఒండొరులు=ఒకరొకరు
సొమ్ములొరయుట = ఒరగం
టను వ్రాయుట
ఒరిమె=కలిమికొలుతనము,
ఒరిమి యనియుం గలదు
కేకరి=వాఁడితూఁపులు
కరిసెము=కృషి
కరువలి=గాలి [వానిపని
పుత్తడి కరఁగుట = కంసాల
ఈకరణిని=ఈరీతిని
కరుఁగునఁబోయుట= పోఁతఁ
ఒక్కరుఁడు [బోయుట
కరవాలు=ఖడ్గము
ముక్కరు=ముత్తెము
కరకరలు
కరకరి
కరి గోరుట

కనికరము=పాడి.
వాన గురియుట
తొలకరివానలు
కొరఁబ్రాణము
కరకరఁగ్రాలుట [ప్పుట
కరమొప్పుట=మిక్కిలి యొ
కెరలుట
గరిత=పతివ్రత
బంగరు=పైఁడి
మేను గరు దాల్చుట=గగురు
పొడుచుట
గరిచేడిగరిగె=పెండ్లివేళ చేతఁ
బట్టుకొనియుండెడిముంత
గరవతనము=సరకుసేయక
పోవుట
గిరగిర వ్రాయుట
వేగిరపడుట
జేగురుకొండ
గురుపోతు
గురుసులవరపు గురుసులు
గురువులు బారుట = గమన
విశేషము
గురువుగాను=దొడ్డగానసుట
గురుగాకు = గురుగుకూర
గురుగులు = పిడతలు
ముగ్గరు
చెరుచుట
చెచ్చెర

---

1 విపరికము విడుచుట (వా).

చేతను చెరుగుట
చెరువు=తటాకము
చౌరవఁ జేసికొనుట
చౌరక=చౌరకపోవుట
అచ్చెరువందుట
అచ్చెరువు
చిరుగనికోక
చెరఁగులు=అంచులు [ట
చెరగుమనుట = తరచియాడు
చిత్తరువు=బొమ్మ
తరఁగలు=కరళ్లు
తరచినమజ్జిగ
తరము=బడిత
తరము గాదు, అనఁగా శ
క్యము గాదనుట
మూఁడుతరములచుట్టము
దేహము తరలఁ బారుట
తరతర
తిరుగుట=సంచరించుట
తిరిసినకూడు
మార్తురు=పగవాఁడు
మేనినెత్తురు
తెరలఁ గాఁగిననేయి
తెరువు తోడు
తెరతెర వచ్చుట
తెరలు గట్టుట
రెండుతెరఁగులు = రెండు
తెగలు
తొరలుట = కలయుంట
తొరితొరి
చెమట దొరగుట
బెదరుటకి చింత్యము
దరి ద్రొక్కుట
జూదరి
దరికొలుపుట [సేయుంట
దురము సేయుంట = జగడము
దురదురఁ బోవుట
కుదురు సేయుంట
దొరయుంట=సరి వచ్చుట
దొరకొనుట
దొర = రాజు
దొరకోలు
దొరసుట = పొసఁగుట
నర వెండ్రుకలు
పెద్దనరము=జీవనరము
నీటినురుగులు
నెరయఁ జల్లుట
నెరసులు
పరుసము
పరువులు వెట్టుట
పరపు నిడుపు
పరిచను దెంచుట
పరిగొనుట
పరిపరి
పరపుట = నించుట
పరువడి
పరిమారుచుట
పెనుపరి
నేరుపరి
దొడ్డపరి
చప్పరము
చెప్పరము
పరగ
పరికింపుట
పరసు
పొంపిరి వోవుట
పిరిగొనుట
పురపురఁ బొక్కుట
పురిటితగవు
పురుడు...ఈడు
పురికొల్పుట
తుట్టెపురువులు
పెరుగుట=నిక్కుట
పెరుగు
పెరడు=ఇంటివెనుక
పెర=తేనెతెట్టె
పొరపొర
పొరుగు
పొరిగొనుట
పొరిగడుగుట
పొరపొచ్చెము
పొర
పొరలుట
చీపురు
పొరకలు
బరిగట్టె
బరుజులు=గజ్జెలు
బరవసము
బరులు=పశులు
బరిమేను=దిసమొల
గంధపుచెక్కమీఁది బరడ
తాఁట
బిరుదులు
అబ్బురము
కొబ్బెరకాయ
పెరయుంట
బురబురఁ బొంగుట
బురుదనేల
మరులు=మోహము
బుద్ధిమరుపుట
తామరపువ్వు
మరియాద
క్రమ్మర
మరలి చనుట
మిరియము
మురిపెము
మురియులు=తునియలు
మురములాడుట=కోపవ

మదిలో మెరమెర
మెరపనేల
తేంట్లు మెరయుట=కూయుట
మెరడు=మోటు
రమ్మని పిలుచుట
రచ్చ రంగు
రంకెలు వైచుట
రజ్జులాఁడి
రమణ
రక్కసి
రహి
రిచ్చపడుట
రిత్తకు రిత్త
రెట్టపడుట
రెండుచేతులు
దేవర
వివరము
తెరువరి
తలవరి=తలారి
ఎవ్వరు
దానమివ్వరు
నవ్వరు
వరిచేను
వరుజులుగట్టుట
వరుపు=వాన లేకుంట
వరుస
ఓవరి
విరవిరఁ బోవుట
విరియుట=విప్పుట
విరులు=పువ్వులు
విరియఁ జల్లుట
కాలువురు=కాల్బలము
పలువురు
నలువురు
పదువురు

వెరవరి
వెరవాక
వెరుసులు వేయుట
దూసరివడ్లు
కేసరులు
దినసరులు మొదలయిన వన్నియు
సరకు అమ్ముట
సరి
సరకుగొనమి=పరవసేయక పోవుట
సిరి=లక్ష్మి
సురియలు=చూరుకత్తులు
సురఁగుట=చచ్చుట
సిరిబడి
సొరిది=చాలు
మోహరము = దండునకుఁ బెద్దమొన
హరువు=ఉపాయము

ఇవి హ్రస్వాక్షరముల మీఁది రేఫములు.

దీర్ఘాక్షరములమీఁది రేఫములకురూపములు

ఆరెకులు=తలవరులు
ఆరాటము
ఆరటము
ఆరఁ గూరినశోకము = తీర నాడినదుఃఖము
ఆరఁ గాఁగినపాలు
ఆరనియనలము = శమింపనియగ్ని
ఆరగ ధర్మము
ఆరయుట=పరామర్శించుట
తనకన్నులారఁ జూచుట = కన్నులనిండుగఁ జూచుట

శ్రమమారుట = బడలిక దీరుట
పొంగారుట = పొంగుదీరుట
చల్లారుట = చల్లఁదనము నిండుట
తనరారుట
ఈరికలెత్తుట = ఇగురువెట్టుట
ఈరేడుజగములు
ఈరెలుఁగు=హీనస్వరము
ఈరు=ఇమ్ము
ఊరు=గ్రామము
ఊరార్చుట = దుఃఖ ముడువుట
ఊరకుండుట=చాలించుట
దొంగ లేరని యడుగుట
ఇది యేరికి=ఎవ్వరి కనుట
ఓరి యని పిలుచుట
ఓరుచుకొనుట
ఓర వోయినగోనెలు
ఓరసిలిపోవుట
కారులు=కల్లలు
కారుమెఱుంగులు
పటుకారు
ముక్కారుపంట
రిపులుకారు
గారించుట = నొప్పిచేయుట
కారాకులు
కారాటము=వ్యాపనము
కారియము = కర్జము
కూరుట = పొరలుట
కూరుకు = నిద్ర
చేకూరుట
కూరిమి
కూరదినుట
ఎమ్ములు గూరఁగా నేయుట= యెముకలునాటనేయుట
గాతము కూరుట = నాటుట

దానిఁ గూతురు ననుట
కోరికె
కోరుట
కోరు అప్పనము
పంది కోరాడుట
కోరడి=ఆవరణముగా వేసిన
పొడిమట్టిగోడ
కోరగిన్నె
గారెలు=భక్ష్యములు
గారాము
బంగారు
గోరు=నఖము
గారాబము
గారవము
చీరికిఁ గొనక
అయిదు చీరలు=కోకలు
చేరుట
చేరువ=సమీపము
చేరఁడు
చీరుట=పిలుచుట
చూరు=పొడి
చేరుద్రావుట
చూరి=కొంచెపాటికత్తి
తారెల్లరు=తమరందఱు
తీరనికినుక=శమింపని కోపము
తూరుపునాఁడు
తేరులు=రథములు
తేరెదము అనుట
ఏతేరిన వచ్చితేని అనుట
తేరకు తేర, తేతేర యని
యుం గలదు [నుట
తేరోరి=సొమ్ములు తేరోరియ
తోరము
దూరులుపలుకుట

వింటినారి
విన్నారు
కన్నారము
నీరు ద్రావుట [ట
పొరనీరయి పోవుట=చచ్చు
నేరుపు
నేరేడు-చెట్టు
నోరు పడుట
పూరేడుపిట్ట
జగడము పేరుట
పేరు=నామము
పేరిన నేతులు
పేరురము = పెద్ద ఱొమ్ము,
పేరాముదపు గింజలు
మొదలయినవి
పోరామి
పోరచి=కూర [ట
పోరోరి=పోరా యోరియను
పోరు
పోరాటము
పోరితము
బారు కట్టుట
వానిబారికిఁ దప్పుట
బారెడు
బీరము
బూరటిలుట
బూరుగుచెట్టు
పెద్దబూరుగ యూఁదుట
బూరెలు=పిండివంటలు
ఓడబేరము
బేరజము
బోరని మ్రోయుట
బోరుగొండలు [లుట
బోరలు క్రిందుగాను బోరగి

మారి మసంగుట
మారేడు
వేమారు
మారుట
మారుతురు=పగవారు
మీరలు=మీరును
మేరలు
మోరత్రోపు
రాయంచ
రాచూలి
రాయడిపడి
రాణ
రాణించుట
రాయలు
రాణువ
రాపొడి=రాచినపొడి
రాముల్కపండు
రాను=యథార్థము
రావిచెట్టు
రాచుట
రాఁజుట
రాయుంట
రాలుట
రాగిల్లుట
రారా యని పిలుచుట
రాను పొమ్మనుట
రారాపు
వలదుపోరా
నినురా
ఏలరా చలము
రీతి గాదు=నడితి గాదు
ఈరీతి
రూపించుట
రూపుట=ఒకరిని తెలుపు

రూపుచెడుట
బంగారురూక
రేయి=రాత్రి
గేదంగిపూరేకులు
రేయెండ=వెన్నెల
రోఁజు పుట్టుట
రోఁకలి
రోలు
రోవెలఁది=లంజ
ఘనులార-సంబోధనము
బాలురు - ప్రథమాబహువచనము
కాలారి
జాలారి
వేరు
కోలారివాఁడు
తలారికాఁడు
వారువము=గుఱ్ఱము
వారనికోపము=శమింపనికోపము
వారించుకొనుట
వారకలు
వారక
వారలు
ఎవ్వారు
తెలియనివారుగారు
వారకము
వీరలసాటిలేరు
సారెలజూదము
సారెసారె
సైరణ లేక
వేసారుట
సూరెలు
సోరణగండ్లు
సేరుపసుపు
సౌరు
సౌరంబు
ఓడబేహారి
వింతవహోరలు

ఇవి దీర్ఘాక్షరములమీఁది రేఫములు.

ఱకార సీసమాలిక:—

అఱవఱలనఁ దునియలు నోట నఱచుట యఱిముఱి యఱగోఱ లఱము టబ్బ
-[1]టఱకటఁ బెట్టుట యఱచేత నఱకాల నఱవలు ద్రావిడు లఱవు డఱిసె
లఱిగిపోవుట కొంచె మగు టఱమఱ సేయుం టఱ లేక చను టఱు గఱపుకొనుట
అఱువది కో ట్లఱ పొఱఁడు గు జ్జుక్కుఱి రూపఱి పొలపఱి యేపఱచుట
పెంపఱి సిగ్గఱి బిట్టఱి బెల్లఱి నఱయిల్లు క్రచ్చఱ యక్కఱపడి
[2]యఱకమ్మ టమ ఱంటులఱ టఱకం బిఱియుట కదియుట యిఱియుటయును నన
నిఱులు చీఁకటిబండియిఱుసు క్రిక్కిఱియుట యిఱుకటం బిఱుకన్న మిఱిసిచెడుట
యుఱఁడు గైకొనఁ డేరి నుఱుకుట వే చను టుఱపదం బెల్లెడ నురుతరార్థ
ముఱు వన్నలా వను టుఱివి బెట్టిద మయ్యె నుఱక మానక మొగు లొడ్డి యుఁఱిమె
నుఱుకఱి బలముఱి యుంఱియని ల్లుఱియుట యుఁఱనిరోషంబున నుఱుతపట్టి
యొఱపఱికంబన నెఱగుట మ్రొక్కుట యెఱుపు కెంపెఱుకువాఁ డెఱికెఁజెప్పు
టెఱకలు నా ఱెక్క లెఱుఁగుట తెలుసుట యెఱపుసామ్మొకరిది యెఱచి మాంస

---

1 టఱకట పొదఁగుట (ప); టఱకడఁ బెట్టుట (వా). శ. ర. లో అఱకడ అనియే కాని అఱకట యని లేదు. 2 అఱకమ్ము టమఱటులఱకువ యిఱియుట కదియుట ఘుఱియుట కలసుటయును (ప).

మొఱలుట విలపించు టొఱవ దేహం బొఱగాల నుండుట యొఱ కత్తిమూఁత
యొఱకటంబునఁ బోవు టొఱపులు నాఁ డెక్కు[1]లొఱుగుబిల్ల తలాడయొఱగువంక
కఱపుట నేర్పుట కఱతలు పోకిళ్లు కఱదలు బుద్ధులు కఱటి మంకు
కఱుకు కాఠిన్యంబు కఱవు దుర్భిక్షంబు కఱ కప్పు మెకములఁ గఱచుఁ గుక్క
కిఱపుట కెఱయఁను కెక్కఱయుఁ బకెక్కఱయును గుఱుమాపుకుఱుగండ్లకుఱుచకుఱుల
కుఱువలిగొనుటయుఁ గుఱు కుఱ కుఱకలు కుఱుగొని కుఱంగడ కుఱుపు వ్రణము
కొఱకొఱలాడుట కొఱంత తక్కువ పండ్లు గొఱకుట కోపంబు కొఱడు పడుట
కొఱ యనఁగాఁ బని కొఱలుట నిండుట కొఱవిఁ జూఁడుట సొమ్ముకొఱకు ననుట
గఱికె నట్టులు గఱగఱికెలు గఱుగులు గఱిసె దగ్గఱ నంపగఱి పగఱలు
గిఱిగొనుటయుం మోటగిఱుకయుం గిఱుమిట్లు గిఱులు వ్రాయుటయును గీఱుటయుఁ
గుఱక వెట్టుట గుఱగుఱ గుఱ వెట్టుట గుఱుకొని గుఱి గుఱు కొండి గుఱుతు
గుఱుములు గింజలు గొఱుగుట వపనంబు గొఱవంక పిట్టలు గొఱక కట్టె
వా చఱచుట గొడవలి కాఁచి చఱచుట కరమునఁ జఱచుట గట్టుచఱులు
చిచ్చఱపిడుగులు చిఱుతయుఁ జిఱునవ్వు చిఱికొట్టి చిఱిమి ముచ్చిఱితనమునఁ
జుఱుకు పుట్టఁగ మేను చుఱచుఱఁ గాల్చుట చెఱుపున భుజియించి చెఱక బట్టు
చెఱలాట చెఱుచుట చెఱుముట చెఱుగుట చెఱసాల చెఱుకులు చెఱిసగంబు
జఱిజఱి పూజఱి జాజఱి జఱిగొని [2]జఱపుట జఱజఱ జఱిగె ననుట
చేతుల వెజఱుట జిఱజిఱఁ ద్రిప్పుట జుంజుఱువెంట్రుకల్ జొఱజొఱ యనఁ
దఱుగుట వెలితియుఁ దక్కువయును గోసి వైచుటయును నగువలసినపుడు
తుఱగలి బేహారి తఱుగనిసంపద తఱిగొలుపుటలు ముత్తఱులు తఱుచు
తఱి వేళ పయనంబు దఱలుట పుచ్చినతఱకలు శత్రుల దఱియఁ జొచ్చెఁ
దఱుముక వచ్చుట। తఱిగొని నడచుట తిఱుగ రెండవపారి తిఱిఁబెనుచుట
తిఱుగలి తుఱుము వాతెఱ మోవి యేడ్తెఱ తెఱలినవాసన తెఱకొలుపుట
దెఱపి సేయుట కన్ను దెఱచుట పాపుట తెఱవలు తెఱకువ తెఱఁగు విధము
తొఱలుట కలయుట తొఱగుట ముందఱ నందఱు నెందఱు కొంద ఱింద
ఱిద్దఱు పదఱుచుఁ బెద్దఱికంబున గద్దఱి యద్దిఱా కట్టెదుఱను
నఱుజొంచెము వ్రాఁకు నఱుకుట నిఱుపేద నుఱుముగా నుఱుపుట నెఱపుపాడఁ
నెఱి యనఁగా బాగు నెఱదొడ్డు గొప్పయుం నగు నెఱి యనఁగను మిగుల ననుట
[3]సిటుల నెఱపుట నెఱి లేనిమిత్రుఁడు నెఱసుట నిండుట నెఱికకాసె
నెఱఁకు లాయంబులు నెఱులు కేశంబులు పఱపఱఁ జించుట పఱుసదనము

---

1 శ-ర. ఒరగుబిల్ల (రూ). 2 శ-ర. జరపుట. 3 నిటులని (ప).

పఱచుట సేయుట ప్రవహించుటయుం వేగ నుఱుకుటయును నగు నుచితభంగిఁ
బఱికెలు పఱియలు పఱివోవు టంపఱ పఱతెంచి పఱిగొని పఱి పఱియలు
పఱు వైసపువ్వు చూపఱఁ బఱిమార్చుట తెంపఱ పెంపఱఁ దెప్పిఱిలుట
పిఱుఁదను వెనుకను బిఱుఁదు నితంబంబు పిఱుసనుటయు దొడ్డ పిఱికితనము
పుఱియ కపాలంబు పెఱికెలు గోనెలు పెఱిగినమీసముల్ పెఱుకుకొనుట
పెఱ యితరార్థంబు పెఱుసనిపోవుట బఱబఱ నీడ్చి దబ్బఱ పలుకుట
బిఱబిఱఁ ద్రిప్పుట బిఱుసులు బుఱుజులు మఱవ మృద్భాండంబు మఱుఁగుచాటు
మఱచుట మఱునాఁడుమఱఁదలు మఱఁదియుమఱియు నేమఱుటపల్మఱుమఱుగుట
మఱుపడి క్రమ్మఱ మఱు లేక క్రమ్మఱి పడమఱ మఱఁగాలు పెడమఱలుట
మిఱిచూపు మిఱిమిట్లు ముఱిముఱి చీఁకటిముఱిమొండె మఱిముఱి మెఱములిడుట
[1]మెఱుపులు మెఱుసుట మెఱుఁగు లీనుట కనుమొఱఁగుట దాఁగుటమొఱక వెలితి
మొఱలుపెట్టుట మొఱమొఱలుగామొఱయుట మొఱగుదుకుక్కలు మొఱకుతనము
ఱట్టు ఱంపిల్లుట ఱవ ఱంకు ఱవికెలు ఱవఱవల్ ఱంపము ఱంతు ఱవిళి
ఱిక్కలు వైచుట ఱివ్వున ఱువ్వుట ఱెక్క ఱెప్పలు ఱెల్లు [2]ఱెమ్మ ఱొమ్ము
[3]వఱతయు వఱదయు వఱడు గూయుట వంగవఱుగులు వఱలుట విఱిగిచనుట
విఱివోవు విఱిగాలి విఱివిడి కంబము విఱుగుట వెఱ బొమ్మ వెఱ చఱచుట
వెఱచుట వెఱఁగు నివ్వెఱ సుఱ స్రుక్కుట యను ఱు అను టివి యాది గాఁగఁ
గొన్ని తెనుంగుఁబలుక్కుల హ్రస్వములమీఁదఁ దప్పక బండిఱా లొప్పుచుండు
వెల్లంకితాతన బోల్లెను బండిఱా నిడుదపైఁ గలుగదు నిక్క మనుచుఁ
గావున నేను దీర్ఘములపైఁ గలపెద్దఱా లొకకొన్ని యేర్పఱతు నింక
నాఱు సంఖ్యాపద మాఱడి యాఱికెపంట చిచ్చాఱెఁ బాపంబు లాఱె
నాఱని తేజ మూటాఱినముత్తెంబు తడియాఱె శ్రమ మాఱెఁ దాప మాఱె
నాఱపు లాఁడె నో టాఱె దేహం బెల్ల నూఱడి చాలించు టూఱుగాయ
లుదకంబు లూఱుట యోఁక పం డ్లేఱుట యేఱువసీమలో నేఱు దాఁటి
కాఱుపోతులు హొంతకాఱి కాఱడవులు కాఱియఁ బెట్టుట గాసిలుటయుఁ
గాఱుట జాఱుట కోఱలు పండ్లు గీఱుట నాఱుటయును దీఱుటయు నయ్యెఁ
జేఱెడు మాడలు చీఱుట రెండుగాఁ జేయుట యుయ్యాలఁ జేఱు లనఁగఁ
జూఱ యెల్లరిని దోఁచుట చోఱమీనులు చాఱలబెబ్బులి చాఱపప్పు
జాఱుపయ్యెదలు బజాఱికన్నియలు హజాఱంబులోన దుజాఱు లనఁగఁ

---

1 శ-ర. మెఱపులు. 2 శ-ర. లో రెమ్మ అనియేకాని ఱెమ్మ లేదు. 3 శ-ర. లో వఱద అనియేకాని వఱత లేదు.

దాఱు మెకంబు లీతీఱున దీఱివ దీఱుట పొదలలో దూఱిచనుట
దేఱి చూచుట గడి దేఱుట ధర్మంబు దేఱుట యింతకు దేఱుదు రన
సొన్నాఱి నాఱు వైచుట నాఱు విడుచుట నీఱు నిప్పులమీఁదినిండుబూఁది
పసపు నూఱుట నూఱుపదులు నన్నూఱు మున్నూఱు అనవెస దొమ్మన్నూఱును నన
బాఱుఁడు బ్రాహ్మణుఁ డేఱు పాఱుట యింకఁ బాఱుట వెన్నిచ్చి పాఱుటయున
బడఁలిదేహము గఱు పాఱుట పీఱుట చీఱుట పోఱఁడు చిన్నవాఁడు
బీఱు వోవక యినునూఱు మా అడుగుట మాఱి మసంగుట మాఱుపడుట
మాఱుమాటాడుట మాఱుమొగంబు వేమాఱు పెద్దలమాట మీఱి చనుట
ఱాచు నీలపుఱాయి ఱాఁగ వెన్నెలఱేఁడు ఱేసి ఱేసున గంగ ఱేవు తెప్ప
ఱేఁచుకుక్కలు ఱేల ఱేఁగు ప్రేఱేఁచుట ఱోయుట వెదకుట ఱోఁత వడుట

తే. వేఱు వడుటయు పీఱిడి వే ఱొకటియు
నాదిగాఁ గొన్ని యాంధ్రవాక్యములయందుఁ
బాదుకొను దీర్ఘములమీఁద బండిఱాలు
వీని నెఱుఁగక కృతిసేయ వెఱ్ఱి గలఁడె.

కుఱుచలమీఁది ఱకారములకు రూపములు

అఱపఱలు=తునుకలు
నోట నఱచుట=కూయుట
అఱిముఱి=బడిబడినియనుట
అఱగొఱలు
అఱముట=అబ్బుట
అఱకటఁ బెట్టుకొనుట = పొదిగిటఁ బెట్టుకొనుట
అఱచేయి
అఱకాలు
అఱవలు=ద్రావిడులు
అఱుపుడు=కుప్పసము
అఱిసెలు=అప్పములు
అఱిగిపోవుట = తక్కువయి పోవుట
అఱమఱసేయుట

అఱ లేక చనుట = అపోహము లేకపోవుట
పెండ్లియఱుగు
అఱపుకొనుట = దక్కించుకొనుట
అఱువదికోట్లు
అఱపోఱఁడు=పొట్టివాఁడు
ఉక్కఱి
రూపఱి
పొలుపఱి
ఏపఱచుట
పెంపఱి
సిగ్గఱి
బిట్టఱి
పెల్లఱి
అఱమూఁత యిల్లు

క్రచ్చఱ
అక్కఱపడి
అఱకమ్మట
అఱంటులు = అఱటికం
అఱటులు = స్త్రీలు మె
గట్టుకొనెడుపూసలు
అఱకము = అన్నముఱి
డుట
ఇఱియుట=కదియుట

లక్ష్యములు:—

ఇఱిచను=చిన్నచనుగవ
ఇఱికికొనిపోవుట = కది
చుకొనిపోవుట ఇవి
లైనవి
ఇఱియుట=నలిగిపోవుట
ఇఱులు=చీఁకటులు

బండియిఱుసు [కదియుంట
క్రిక్కిఱిసియుంట = మిక్కిలి
ఇఱుకటము=కుసిలి
ఇఱుకు=కొంచెము
అన్ను మిఱిసిపోవుట=కదియఁ
బడి ముద్ద కట్టుట
ఉఱఁడు=సురేంద్రుఁడైనను
గైకొనఁడు [వుట
ఉఱుకుట = వేగముగఁ బో
ఉఱు అనఁగా మిక్కిలియ
నుట దీనికి లక్ష్యములు:-
ఉఱునట్టివరము ఉఱుత
నదుశక్తివొలయఁగ ఇవి
మొదలైనవి
ఉఱువు=లావు
ఉఱుది=బెట్టిదము
ఉఱక=మానక
మేఘముఱుముట
ఉఱుకఱి
బలముఱి
ఉఱియ=దిట్ట
ఉఱియుంట
ఉఱని=తెగువ
ఉఱుతపట్టి
ఎఱపఱికము [క్కుట
అడుగుల కెఱఁగుట = మ్రొ
ఎఱుపువన్నె
ఎఱుకువాఁడు
ఎఱికె=చెప్పుట
ఎఱకలు=ఱెక్కలు
ఎఱుఁగుట=తెలిసికొనుట [మ్ము
ఎఱవుసొమ్ము = మఱొకరిసొ
ఎఱచి=మాంసము
ఒఱలుట=శోకించుట
ఒఱవ=దేహము

ఒఱగాల నిలుచుట
ఒఱ=కత్తిమీఁదిమూఁత
ఒఱకఱపుదోవనుబోవుట
ఒఱపులు=ఎమ్మెలు
ఒఱగుబిళ్ల
ఒఱగు వంక
కఱపుట=నేర్పుట
కఱతలు=పోకిళ్లు
కఱవలు=బుద్ధులు
కఱటి=మంకువాఁడు
కఱకు=కాఠిన్యము దీనికి ల
క్ష్యములు:—కఱకెక్కు
ట కఱకులాడుట ఇవి
మొదలైనవి.
కఱవు=దుర్భిక్షము -
కఱ=కప్పుదీనికిలక్ష్యములు:-
కఱకంఠుఁడు పోఁకకఱ
తమ్మకఱ నీలకఱ ఇవి
మొదలైనవి.
కఱచుట దీనికిలక్ష్యములు:-
పండ్లఁ గఱచుట వేళ్లు
గఱచుట పూరి గఱచుట
పింజపింజ గఱచుట ఇవి
మొదలైనవి.
కిఱపుట
కెఱయుంట
ఉక్కెఱ=పిండివంట
పక్కెఱ
కుఱుమాపుచీర = కొంతమా
త్రము మాసినచీర
కుఱు=కంటు
కుఱుచ=కొంచెము
కుఱులు=వెంట్రుకలు
కుఱువలిగొనుట
కుఱుకుఱ

కుఱుకులు
కుఱుగొని
కుఱుగడ
కుఱుపు=వ్రణము
కొఱకొఱలాడుట
కొఱఁత=తక్కువ
పండ్లు గొఱుకుట
గుజ్జుకొఱడ [డుచునది
కొఱడు = ఆకాశమునఁ బో
కొఱ = పని దీనికి లక్ష్యము
లు:- కొఱగామి కొఱ
గాదు కొఱమాలుట కొ
ఱ అవుట కొఱగలవాఁ
డు ఇవి మొదలైనవి.
కొఱలుట=పూర్ణమవుట
కొఱవినిగాల్చుట
వానికొఱకు-చతుర్థి
గఱికెనట్టులు
గఱుగుకాయలు
గఱిసె
డగ్గఱ=సమీపము
అంపగఱి
పగఱ=పగవాఁడు
గిఱికొనుట=కుప్ప వడుట
మోటగిఱుక
గిఱుమెట్లు=గిఱుకచెప్పులు
గిఱులు వ్రాయుంట
గీఱుట [రము
గుఱుకపెట్టుట = నిద్రావికా
గుఱగుఱ
గుఱపెట్టుట
గుఱుకొని
గుఱిగడచుట=మేరదప్పుట
గుఱుకొండి
గుఱుతు

గుఱుములు=గింజలు
తలఁగొఱుగుట
గొఱవంకపిట్టలు
గొఱక కట్టె
వా చఱచుట
కొడవలి కాఁచిచఱచుట అడచుట దీనికిలక్ష్యములు:- చేతఁ జఱచుట వీఁపు జఱచుట నేలఁ జఱచుట గోడ సున్నము జఱచుట యివి మొదలైనవి.
గట్టుచఱులు = కొండచరులు
చిచ్చఱ = ఇఁగలము దీనికి లక్ష్యములు:- చిచ్చఱపిడుగు చిచ్చఱకన్ను చిచ్చఱకోల = ఆగ్నేయాస్త్రము ఇవి మొదలయినవి
చిఱుత = కొంచెము దీనికి లక్ష్యములు:- చిఱుతప్రాయము చిఱుతనడుము చిఱుతగండు ఇవి మొదలైనవి.
చిఱు=పిన్న ఇందుకు లక్ష్యములు:—చిఱునవ్వు చిఱుచెమట చిఱుఁదొడ మొదలయినవి.
చిఱికొట్టె
చిఱిమి
ముచ్చిఱితనము
చుఱుకుపుట్టుట
మేను చుఱచుఱఁ గాల్చుట
చెఱువు
చెఱకబట్టుట
చెఱలాడుట

చెఱుముట=రాచుట
చెఱుగుట
చెఱసాల
చెఱుకులు
చెఱిసగము
జఱిజఱి
పూజఱి
జాజఱి
జఱిగొని
జఱపుట = ఆలస్యము చేయుట
జఱజఱ
జఱుగుట=పోవుట
వెజఱుట
జిఱజిఱఁ ద్రిప్పుట
ఝుంఝుఱు వెంట్రుకలు
జొఱజొఱ
తఱుగుట = వెలితిఅవుట దీనికి లక్ష్యములు:— నెయ్యి తఱుగుట, మఱియు, తఱగుటఅనఁగా తక్కువగుట. దీనికిలక్ష్యములు:—ధారణ తఱగుట కొంత తఱగుట ఇవి మొదలయినవి. కొన్ని చోట్ల తఱగుట, అనఁగా కోసివైచుట. దీనికి లక్ష్యములు:— తలతఱగుట కూర తఱగుట ఇవి మొదలయినవి.
తఱగఱి = నిర్ణయించెడివాఁడు
తఱుగని సంపద
తఱి గోలుపుట
ముత్తఱులు=వళులు
తఱుచు=దట్టము

పయనముతఱలుట
పుచ్చినతఱకలు
శత్రువులను దఱియఁ
తఱుముకవచ్చుట [చ్చు
తఱిగొని నడచుట
తిఱుగ=రెండవసారి
తిఱి=పెనచుట
తుఱఁగలి=కాంతి
తుఱుము
వాతెఱ=మోవి
ఏడ్తెఱ
తెఱలినవాసన
తెఱకొలుపుట
తెఱపిసేయుట
కన్నుతెఱచుట = పొ
దీనికి లక్ష్యములు:- నోరుతెఱచుట, తల
తెఱచుట ఇవి మొ
లైనవి.
తెఱవలు=స్త్రీలు
తెఱకువ
తెఱఁగు=విధము దీనికిల
ములు:— తెఱఁగె
కో, తెఱఁగొప్ప, తె
గులేమి, ఇత్తెఱఁగున
మొదలయినవి.
తొఱలుట=కలయుట
తొఱగుట
ముందఱను
అందఱు
ఎందఱు
కొందఱు
ఇందఱు
ఇద్దఱు

పెద్దఱికము
గద్దఱికాఁడు
అద్దిఱి
కట్టెదుఱు
నఱుజు = కొంచెము - దీనికి లక్ష్యములు:— నఱుజు పేలు నఱుజుముత్తెములు మొదలగునవి.
మ్రాను నఱుకుట
నిఱుఁజేద
నుఱుము=నుగ్గు
ధాన్యము నుఱుపుట
కోక నెఱవు=పొడవు
నెఱి=బాగు దీనికి లక్ష్యములు:— నెఱి దప్పి వడుట నెఱిచెడుట నెఱిఁబడుట నెఱి మొగము నెఱి కుఱులు నెఱినొచ్చుట నెఱిద్రోవ నెఱిచక్కఁ ద్రోచుట ఇవి మొదలైనవి.
నెఱ యనఁగా దొడ్డ దీనికి లక్ష్యములు:— నెఱతనము నెఱగాఱుట=దొడ్డ నాటుట నెఱనారసము నెఱసఱి నెఱవాదులు నెఱదాతలు నెఱబిరుదులు నెఱపంటలు నెఱ చందురుఁడు ఇవి మొదలైనవి.
మఱియు నెఱయనఁగాగొప్ప దీనికి లక్ష్యములు:— నెఱమంట నెఱదెవులు నెఱవెంట్రుకలు మొదలైనవి.
నెఱియను=మిగులను

నీటులు నెఱపుట
నెఱిలేనిమిత్రుఁడు
నెఱసుట = అంతట విస్తరించుట
నెఱిక=కాసె
నెఱకులు=ఆయములు
నెఱులు=తలవెంట్రుకలు
కోక పఱపఱ చించుట
పఱుసదనము
పఱచుట = సేయుట దీనికి లక్ష్యములు:— పఱచిన పాట్లు చిక్కు పఱచుట సిగ్గుపఱచుట భంగపఱచుట ఇవి మొదలైనవి.
కొన్నిచోట్ల పఱచుట యనఁగా ప్రవహించుట దీనికిలక్ష్యము:— నెత్తురు కాలువలైపఱచుట.
ఒకచోట పఱచుట-యనవేగ నుఱుకుట దీనికి లక్ష్యములు:— వెనుకొని పఱచుట గుఱ్ఱము పఱచుట శత్రులఁ బఱపుట అమ్ములఁ బఱపుట ఇవి మొదలైనవి.
పఱికెలు
పఱియలు సేయుట
పఱివోవుట = ముంచుకొనుట
అంపఱక=ఓఱక
పఱతెంచుట=వచ్చుట
పఱిగొనుట=నిండికొనుట
పఱిపఱియలు సేయుట
పఱు వైనపువ్వు
చూపఱ పొగడను
పఱిమార్చుట
తెంపఱ
పెంపఱ

తెప్పిఱిలుట
పిఱుఁదను = వెనుకను దీనికి లక్ష్యములు:- వానిపిఱుఁదనె చొచ్చుట విఱిగి పిఱిఁదికిఁ బాఱుట ఇవి మొదలైనవి.
ఒకపట్టు పిఱుఁదు = కటిస్థలము
పిఱిసనుట
పిఱివోవుట=వెనుకదీసుట
దొడ్డపిఱికితనము
తలపుఱియ=కపాలము
పెఱికెలు=గోనెలు
పొడవు పెఱుగుట
అమ్ములు పెఱుకుట=పీకుట.
పెఱయనమఱియొకటి. దీనికి లక్ష్యములు:- పెఱమూఁకలు పెఱచేతలు పెఱవారు పెఱచోట ఇవి మొదలైనవి.
పెఱుసనిపోవుట
బఱబఱ నీడ్చుట
దబ్బఱమాటలు
బిఱబిఱఁ ద్రిప్పుట
బిఱుసు గాల్చుట
కోటబుఱుజులు
మఱువ=మంటికుండ
మఱుఁగు=చాటు దీనికి లక్ష్యములు:— మాటమఱుఁగు పెట్టుట కనుమఱుఁగుచోటు బలవంతుని మఱుఁగు చొచ్చుట మైమఱుఁగు= కవచము కొండఱు మఱు అనియనిరిఇవిమొదలైనవి.
మఱచిపోవుట
మఱునాఁడు

మఱఁదలు
మఱఁది
మఱియు
ఏమఱిపాటు
పలుమఱు
మఱుగుట = మచ్చికయవుట
మఱుపడి
క్రమ్మఱ=తిరుగ
మఱులేక=మఱుఁగులేక
క్రమ్మఱుట=తిరుగుట
పడమఱ=దిక్కు
మఱగాలు
పెడమఱలుట
మిఱిమాపుట
మిఱుమిట్లుగొనుట
ముఱిముఱి చీఁకటి
ముఱి=మొండెము
ముఱిముఱి=బడిబడిని
పిల్ల మెఱుములు వైచుట
మెఱుపులు మెఱయుట
మెఱుఁగు లీనుట
కనుమొఱఁగుట=దాఁగుట
మొఱక=వెలితి
మొఱ పెట్టుట
మొఱమొఱ లాడుట
మొఱసుట=కోపవికారము
కుక్కలు మొఱగుట
మొఱకుతనము
ఱట్టువొందుట
ఱంపిల్లుట
వజ్రపుఱవలు
ఱంకువోవుట
పట్టుఱవికె
ఱవఱవలు=కోపము
ఱంపము

ఱంతు
ఱవిళి
ఱిక్కలువైచుట
ఱివ్వన నెగయుట
ఱాళ్లను ఱువ్వుట
చిలుక ఱెక్కలు
కనుఱెప్పలు
ఱెల్లుగడ్డి
పూఱెమ్మలు
బలుఁఱొమ్ము
పఱత వెల్లి
ఏఱిపఱద
వఱదుగూఁయుట
వంగవఱుగు
వఱలుట
దండు విఱిగి చనుట
విఱివోవుట
విఱిగాలి
విఱివిడి
కంబము విఱుగుట
వెఱబొమ్మలు
వెఱచఱచుట
వెఱచుట
వెఱగొందుట
నివ్వెఱపడుట
సుఱసుఱ స్రుక్కుట
ఱసు ఱుసు ఱనుట

ఇవి కుఱుచలమీఁది ఱకారములు.

నిడుదలమీఁది ఱకారములకు రూపములు.

ఆఱు = లెక్క దీనికి లక్ష్యములు:-ఆఱుచవులు ఆఱుమ్ములు ఆఱుమాట లివి మొదలైనవి.

ఆఱడివోవుట
ఆఱికెపంట
చిచ్చాఱుట
పాపము లాఱుట
ఆఱనితేజము
ఊటాఱినముత్యములు
కోకతడియాఱుట
శ్రమ మాఱుట
ఆఱపులు
దేహమంతయు నోటాఱుట
ఊఱడి విశ్రమించి
ఊఱుగాయలు
నోరూఱుట
ఓఁకపండ్లేఱుట
ఏఱువసీమ
ఏఱుదాఁటుట
కాఱుపోతులు
హోరాంతకాఱి
కాఱడవులు [ట్టుట
కాఱియఁ బెట్టుట = గాసిపె
కాఱుట=జాఱు
కోఱలు=నోటిపండ్లు
గీఱుట=నాటుట
పండ్లను గీఱుట=తీవుట
చేఱెడుమాడలు [జేయుట
చీఱుట = నడిమికి రెండుగాఁ
ఉయ్యాలచేఱులు [కొనుట
చూఱ = అందఱిని దోఁచు
చోఱమీను=చేప
చాఱలబెబ్బులి
చాఱపప్పు
పయ్యెదజాఱుట
బజాఱివాండ్లు

హాజాఱము = పెద్ద కొలువు సావడి
తుజాఱి=ధనముగలవాఁడు
తాఱుట=పఱువెత్తుట
ఱూతీఱున తీఱుట = సేయవలసిన పని తీఱుట
తీఱినమిట్టగుడ్లు
పొదలలో దూఱుట
తేఱిచూచుట
తేఱికొనచూచుట
గడిదేఱుట
ధర్మముదేఱుట
ఇంతకుం దేఱుదురు
సొన్నాఱి=అగసాలవాఁడు
వంగనాఱు వైచుట
నీఱు అనఁగా నిప్పుపైఁ గప్పియుండెడు బూడిద
పసపు నూఱుట
నూఱుపదులు
పాఱుఁడు=బ్రాహ్మణుఁడు
ఏఱు పాఱుట
ఇంకఁ బాఱుట
వెన్నిచ్చి పాఱుట
దేహము గఱుపాఱుట
పేఱుట=చినుఁగుట
పోఱఁడు=చిన్నవాఁడు
బీఱు వోవుట

ఇనుమాఱు
మాఱడుగుట
మాఱి మసంగుట = గావు పట్టుట
మాఱుపడుట
మాఱుమాట
మాఱుమొగము
వేమాఱు
పెద్దలమాట మీఱుట
ఱాచుట
నీలపుఱాయి
వెన్నెలఱేఁడు = చంద్రుఁడు
ఱేసి
ఱేసున
గంగఱేవున
ఱేవు
ఱేఁచుకుక్కలు
ఱేల
ఱేఁగు
ప్రేఱేచుట
ఱోయుట=వెదకుట
ఱోఁతపడుట
వేఱు వడుట
పిఱుఁడి
వేఱొకటి

ఇవినిడుదలమీఁదిబండి ఱాలు ఉభయరేఫలు.

అరుగుట=పోవుట
చెఱుచుట
తెఱఁగులు
తొఱలుట
తొఱఁగుట
నెరయుట=విస్తరించుట
పరిగొనుట
పరిచనుదెంచుట
పరిమెయి=పరయొకటి
పరిమార్చుట
పెరుగుట
క్రమ్మర
మరలుట

ఇవి కుఱుచల మీఁది రేఫ అకారములు రెండు నగును.

అరుట=శమించుట
తీరనికినుక
తీరుట
పొర నీరయి పోవుట
మారిమసంగుట
వేమారు

ఇవి దీర్ఘముల మీఁది రేఫ అకారములు.

కుఱుచలమీఁది రేఫఱకారములు రెండును అయినవానికి లక్ష్యములు.
అఱుగుట, పోవుటకు మౌసలపర్వమునందు:—

క. మఱునాఁడ యగుట లెస్సగ
నఱిగె నినుం డపుడు వేఁడి యడరినదీప్తుల్
తుఱఁగలి గొని పశ్చిమగిరి
చఱికి ననలిదూరుఁ డై విశదుఁ డై తోఁచెన్.

చెఱుచుటకు సభాపర్వమునందు:—

క. వెఱచఱువ నింతకంటెను, దఱుచుగ బాణంబు లేసి తడయక పగఱం
జెఱుతు నని యిసుముఁ జల్లుచు, నుఱక ధనంజయుఁడు రణజయోన్నతి నరిగెన్.
(ఆ. 2. 305)

తెఱఁగునకుం గవిజనాశ్రయమునందు:—

క. నెఱయంగా నీఛందము, తెఱఁ గెఱుఁగక కవితఁ జెప్పఁ దివురునతఁడు ద
బ్బఱచీకు చీకుగుఱ్ఱముఁ, బఱపినగతి నిఖిలహాస్యపదనిరతుఁ డగున్. 200
(ఆ. 1. 4)

తొఱఁగుటకు నృసింహపురాణమునందు:—

సీ. పా. పరమాత్మపదములఁ దొఱఁగి పాఱెడు నేటి, తరఁగలపై లీల దాఁటి దాఁటి.
(ఆ. 1. 54)

అందే:—

తే. పొగడప్రాఁకుల మొదలను బుష్పరసము
[1]తొఱఁగి నెత్తావి యందున నెఱయ నొప్పెఁ
బూచుకొఱకును మున్ను నింపులు దలిర్పఁ
గడఁగి వనలక్ష్మియుమిసిన కళ్లయనఁగ. (ఆ. 2. 69) 202

పరిగొనుటకు.

పరిచను దెంచుటకు విరాటపర్వమునందు:—

చ. పరిచను దెంచె గోగణముఁ బట్టె నన న్విని పిన్న గాన మీఁ
దరయక రాజనందనుఁ డహంకృతితోఁ బఱతెంచి సైన్యవి
స్ఫురణముఁ జూచి భీతిఁ దనబుద్ధి గలంగినఁ బాఱఁ జొచ్చె నీ
పురుషునిశౌర్యసంపదయుఁ భూరిబలంబు నెఱుంగఁ డేమియున్. (ఆ. 4. 78) 203

పరిమెయి యన్నందునకు శాంతిపర్వమునందు:—

చ. పరిమెయిఁ బాఱి పాఱఁ గని పట్టి వెసం బెడకేలు గట్టి తె
చ్చి రసురభర్త సూచి యిటు సేరఁగఁ దే వల దీకృతఘ్ను నిం
బొరిగొని వే తినుం డనినఁ బోకడ మాలినవార మయ్యు యి
ద్దురితశరీరముం దినఁగ [2]దోసము మా కని వార లొల్లమిన్. (ఆ. 3. 505) 204

---

1 అచ్చుపడ్డనృసింహపురాణమందు 'తొరఁగి' 'నెరయ' రెంటను లఘు రేఫ మున్నది. 2 గూడునె (ప. వా.) ఈపాఠమున యతిభంగము.

పరిమార్చుటకు.

పెరుగుటకు స్త్రీపర్వమునందు:—

క. పెరుగుట స్రగ్గుట చపలం, బొరయుట యరుచంబు గాఁగఁ బుట్టుట సావం
బెరయుట పాయఁ బదార్థో, త్కరములనై జంబులెల్లఁ దప్పింప నగున్. 205
(ఆ. 1. 24)

క్రమ్మఱుటకు అరణ్యపర్వమునందు:—

మ. పఱచుం దవ్వుగఁ జేయలంతి నిలుచుం బ ట్టీక యాసాసలం
బిఱువోవుం బొదలందు డిందుఁ బొడముం బి ట్టుల్కి వే దాఁటుఁ గ్ర
మ్మఱి చూచుం జెవి దార్చి నిల్చు మలయుం న్మట్టాడుఁ గ్రోడాడు నే
మఱిన ట్లుండుఁ దృణంబు లాను నలయంగా మాయామృగం బిమ్ములన్. 206
(ఆ. 6. 327)

మఱఁద లనుటకు భాస్కర రామాయణమునందు:—

చ. ఎఱిఁగి యెఱింగి ము న్నతఁడె యె గ్గొనరింపఁడె దానికై కదా
చెఱఁ గొని వచ్చితిం బిదప సీత వృథాకథ లింక నేల పెం
పఱ బ్రతు కింత తీయనె ఖరాదులచావున కేమి చింత నీ
మఱఁదలిబన్న మేపగిది మానిని యీఁగుదు సంధి చేసినన్. (యుద్ధ. 784.) 207

నెరసె ననుటకు నృసింహపురాణమునందు:—

మ. ధరణీమండలి దిర్దిరం దిరిగెఁ బాతాళంబు ఘూర్ణిల్లె ని
ర్జరనాథప్రముఖాఖిలామరనివాసశ్రేణులం బోలిమై
నెరయం బంకజసంభవాలయమున న్నిండారె నవ్వేళ శ్రీ
కరదైతేయతనూభవోద్భవకథాకల్యాణ ముద్ఘోష మై. (ఆ. 3. 141) 208

నిడుదలమీఁది రేఫఱకారములు రెండునుఅయినవానికి లక్ష్యములు.

ఆరుటకు శాంతిపర్వమునందు:—

క. కౌరవులు సేయునవమతి, కారణముగఁ గోప [1]మెత్తుఁ గర్ణునివదనాం
భోరుహము గనుఁగొనఁగ [2]శ్రమ, మారు న్నావశము గాక [3]యంతనబుద్ధిన్. 209
(ఆ. 1. 13)

ఆదిపర్వమునందు:—

క. కాఱడవిఁ బఱచుమృగముల, [4]నూఱడకం దిగిచి డస్సి యున్నతనిశ్రమం
బాఱంగా నెదఁ దాపము, దీఱఁగఁ బైపీచె నన్నదీపవనంబుల్. (ఆ. 4. 18) 210

---

1 మెత్తెఁ. 2 శమ. 3 యాతనిబుద్ధిన్. 4 నూఱకడం (వా).

కాఱులకు నుద్యోగపర్వమునందు:—

ఉ. ఆఱడిపోకయుం స్ఖలము నందుటయుం గని పల్కనేరమి
న్మాఱటనోటిదాన నయి మాటలు చిత్తమునందు నిల్పకేఁ
గాఱులు [1]ప్రేలెద న్వినుఁడు కర్ణము నెగ్గను గాన నల్క మై
[2]పేఱేఁడి యైనమానిసికి వెండి వివేకము గల్గ నేర్చునే. (ఆ. 3. 107) 211

తీఱుటకు రామాయణమునందు:—

ఉ. మీఱినకోఱలు న్మిగిలి మింటికిఁ బర్వినపల్ల[3]వెండ్రుకల్
తీఱినమిట్టగ్రుడ్లు నతితిగ్మతరం బగునట్టిసాహసం
బాఱనితేజము న్దిశల నంటినచేతులు లోకరాజితో
నేఱినమేటిరూపముల నెంతయు నేర్చిరి రాక్షసు ల్వడిన్. 212

తేఱుటకు యుద్ధకాండమునందు:—

క. తేఱుదురు రిపుల నక్కఱ, మీఱుదురును నిపుడు మూర్ఛ మెయి ని ట్లున్నా
రాఱనితేజంబులతో, నీఱు పయిం గవిసి యున్ననిప్పులువోలెన్. 213

నీఱనుటకు.

త్రిపురాంతకదేవుని యుదాహరణమునందు:—

ఉ. ఆఱడియాస నీరసధనాధిపలోకమునిండ్లవాకిళుల్
దూఱుట మాని శ్రీనగముతూరుపువాకిట దూఱి పాపముల్
నీఱుగఁ జేసి గంధవతి నీళ్లను గ్రుంకి మనంబులోని చి
చ్చాఱఁగఁజేయుఁ టొప్పుఁ ద్రిపురాంతకదేవునకై నమస్కృతుల్. 214

మాఱి యనుటకుఁ గర్ణపర్వమునందు:—

ఉ. పాఱినఁ జూచి కౌరవనృపాలుఁడు సూతతనూజుతోడ నీ
కాఱియ మద్బలంబునకుఁ గాఁ దగునే వివిధాస్త్రసంపద
న్మీఱిననీవు గల్గఁగ నమేయపరాక్రమ నీకుఁ బాండవు
[4]ల్మాఱి తలంప నీదగుబలంబును జేవయుఁ జూపు మిత్తఱిన్. (ఆ. 3. 10) 215

వేమాఱు అనుటకు నృసింహపురాణమునందు:—

క. మీఱినమానులకెనుకను, మా ఱలుగక యున్నమీసమగ్రక్షమ వే
మాఱు గొనియాడఁగాఁ దగు, గీఱునె సాత్త్వికులబుద్ధిఁ గిల్బిషచయముల్. 216
(ఆ. 3. 95)

---

1 చీఱెద (ప. పా). 2 పేఱఁడి (ప. పా). 3 వెంట్రుకల్ (ప. పా).
4 ల్మాఱె (పా).

క. తెలిపితి నన్నయభట్టా,దులకావ్యములందు నాకు దొరకినరేఫం
బులు ఱాలు మఱియుం నెందులఁ, గలిగినఁ దగ వనక యవియుఁ గైకొనుటొప్పున్.

క. తొలుతటివారలు వాడని, తెలుఁగులపలుకులను గలద్వితీయాంతస్థం
బులు గూర్పరు తద్భేదం,బులు దెలియమి బుధులు ప్రాసములకు యతులకున్. 218

లకార భేదంబులు:—

తే. దురితసంహార నిర్జరోక్తులనె కాదు, వెలయుదొడ్డళకారంబు వికృతియందు
నెళవు దళవాయి మేళంబు నీళ్లనంగఁ, బళ్లెరం బనఁ గక్కులకళ్లె మనఁగ. 219

ఆ. ప్రథమమీఁద నుండుపంచమవర్గాది, వర్ణమునకు బదులు వచ్చి నిలుచు
లాఁతి యనువకార మూఁతమై తెలుఁగునఁ, బరువు వెట్టి చిక్కువడియె ననఁగ. 220

మూ. సూ.—క్వచి దపిన స్త ఉదోతౌ దంతోష్ఠభవస్య వికృతిశబ్దాదౌ.

సీ. జాతివా గలవో ధృశబ్ద మొక్కటి దక్క సంస్కృతాంధ్రముల ముజ్జగములందు
శబ్దంబు మొదల నిశ్చయముగాఁ గొమ్ములు నొత్వంబులును గల్గ వొకటి కైన
వాకు శృంగములకై వడి నొత్వములభంగి శబ్దాదిఁ గలయవి స్వరము లగును
రెండును లాఁతుల నుండుఁ గృష్ణుఁడు గిన్క వుట్ట మోదినఁ జెట్టు వొలిసె ననఁగ

తే. నడుమఁగొమ్ములు సంస్కృతాంధ్రములరెంట,బలసిజాత్యక్షరములకే గలిగి యుండు
భావుకము నీవు భవుకంబు భవుఁ డనంగఁ, బొడవు దీవులు సవురంబు పువ్వు లనఁగ. 221

లఘ్వలఘు భేదంబులకు:—

మూ. సూ.—నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యం
స్యాత్ — 17

క. వైకృతకావ్యంబులలోఁ, గాకోదరశయన లఘుయకారము హల్లై
కైకొనఁ దగు బ్రాసములకు, జోకయె స్వరహాయలు వడికిఁ జొప్పడు టరుదే. 222

తే. ప్రియుఁడు రాఁడాయె సత్యభామయెడఁ గాఁగ
నెన్నిమాయలు పన్నెనో యెఱుఁగరాదు
గాయఁగాఁ జొచ్చె శశి మింట నాయనంగుఁ
డేయఁగాఁ జొచ్చె సఖి చక్రి యేడి యనఁగ. 223

క. రెండర్థంబులపద్యము, లుండెడిచో నొకటి యచ్చు నొకయర్థమునన్
నిండారుహల్లు నగు ముర, ఖండన వలసినను లఘుయకారము కృతులన్. 224

రాఘవపాండవీయమునందు:—

క. విని యతనిం దనపై నిడు, కొని యేఁగి నియమికిం దగనిఘోరార్తి యొన
ర్చినవాఁడ మీకు దండ్యుఁడ, నని తనుఁ దెలుపుచును వారి కప్పనఁ జేసెన్. 225
(ఆ. 1. 25)

సీ. త్రైయక్ష పానీయ పీయూష వైయాత్య హైయంగవీన వైయాసిక త్వ
దీయ స్వకీయా స్మదీయ మదీయ ప్రభృతులను [1]గియ్యలు పెట్ట రాదు
శయ్యజయ్యన్యాయ్యసాహాయ్యసాన్నాయ్యధాయ్యహేయ్యములనికాయ్యములను
గ్రయ్యశబ్దమునను గియ్యలు గల వని తెలిసి ప్రాసములకు నిలుప వలయు
తే. పైయెద సయాటయు నోయారి బలుగయాళి, యనుపదంబులఁ గొన్నిటినరసి చూడఁ
దోఁగు నిలుచుచు గియ్యలు దెలుఁగులందు, సత్యభామాముఖాంభోజచంచరీక. 226

శశిబిందుచరిత్రమునందు:—

ఉ. పయ్యెదఁ బాపి గుబ్బలను బాహులఁ బట్టఁగ నిచ్చి మోవిపైఁ
దియ్యనిమోవియు న్మనసు దీరఁగఁ గ్రోలఁగ నిచ్చి యిప్పు డో
తొయ్యలి నీవి ముట్టినను ద్రోచెద వేసుఁగు నిచ్చి యంకుశం
బియ్యక కయ్య మాడఁ దగునే నను నీగతి నేఁచఁ బాడియే. 227

చిత్రభారతమునందు:—

ఉ. ఆయమరాచలంబు ధను వై విలసిల్లఁగ విష్ణుఁ డమ్ముగా
వేయుంవిధంబులం బరిఢవిల్లెడుశింజిని గూర్చినట్టిశూ
లాయుధు [2]నొక్కమాత్రమున నంగము వ్రయ్యఁగ మోది మించి తోఁ
దీయనివింటనే వెనుకఁ దీయనిబీరమున న్మనోభవా. 228

రేఫమునకు:—

తే. జ్ఞాతి వైరంబు నొంది ప్రాసంబులందు, విశ్రమములందుఁ దమలోన వేఱు గలిగి
దేవదానవు లట్లన తెనుఁగులందు, మించి రేఫఱకారముల్ మెలఁగుఁ గృష్ణ. 229
క. భ్రమయక రేఫములకు రే,ఫములను ఱాలకును ఱాలుఁ బ్రాసములను వి
శ్రమములను జెప్పఁ దగు నీ,క్రమ మెఱుఁగక రెండునుం గుకవి గూర్చుఁ గృతిన్.
ఆ. [3]సారిది భోజకన్య నరదంబుపై నిడి, రేయిఁ దెచ్చె ననఁగ రేఫ మయ్యె
మఱఁది యనక సిగ్గు పఱిచి రుక్మిని జాల, ఱట్టు చేసె ననఁగ ఱా ముకుంద. 231
తే. చెల్లు నని ముందు భీమన చెప్పె ననుచుఁ, గలుపుదురు రేఫములును ఱకారములును
దుష్టకవు లవి యొక టైనఁ దొంటిపెద్ద, లందఱును నేల విభజింతు రని తెలియరు. 232

---

1 గీయలు. 2 మాట (వా). 3 సారది (ప. వా).

క. వలసినరేఫఱకారము, లలవడుఁ దా నొకటి కొక్కటని భీమనయే
పలుకుట గలిగిన నాతఁడు, గలిపినలక్ష్య మొక టైనఁ గనఁబడ దన్నె. 233

ఉ. బమ్మెరపోతరాజకృతభాగవతంబు సలక్షణంబు గా
కిమ్మహి నేమిటం గొదువ యెంతయు నారసి చూడఁగాను రే
ఫమ్ములు ఱాలునుం గలసి ప్రాసము లైనకతంబునం గదా
యిమ్ముల నాదిలాక్షణికు లెల్లను మాని రుదాహరింపఁగన్. 234

శారదాదర్పణమునందు:—

తే. చఛజఝలకు మొదలియూష్మములు మూఁడు, సరసవడి నిల్పఁగా నేకజాతి యైన
బండిఱాకు రేఫము వడి కుండ రాదె, ప్రాసవర్ణంబులకుఁ గూర్ప రాదు గాని. 235

*ఈపద్యంబు లక్షణవేద్యంబును సుకవిహృద్యంబును గాదది యెట్లనిన:-

కవిజనాశ్రయమునందు:—

క. ధరజఝలను నీ రెండ,క్షరములు విన్నయది లేదు శబ్దము మొదలన్
మరయలవములను నేన,క్షరములు తమతమకె వళ్లు కమలాధీశా. 236

అనంతుని ఛందమునందు:—

క. ధర నెక్కటివళు లై తగు, లరమఱవలు డానితోఁ దొలంగక లాకు
న్సురి శా యని విశ్రమవేళ రమాధవ రెండునుం గలసి వర్తించున్. 237

ఆ. మరునితండ్రి లోకమహితుండు యాదవ, రాజసింహమూర్తి రక్షకుండు
ఱాఁగ వేలు పనఁగ నంపిల్లు నెక్కటి, వళ్లు నాఁగ నిట్లు వనజనాభ. 238

కావ్యాలంకారచూడామణియందు:—

క. లరమఱవ లేకతరవళు, లరయఁగఁ దమతమకె కవులయనుమతి వళు లై
పరఁగుఁ బదాంతముకారము, పొరి నూఁదిన దూరి చనినఁ బుఖుబు[1]ఘవు లగున్.
(ఆ. 7. 44)

లక్ష్యము.

ఆ. అజ్జు లాడి యీఁగి ఱాపడి సభలోన, ఱేనిపోరిలోన ఱిచ్చఁ బోరసి
ఱెన్ను ముడుగుపుడమి ఱేండ్ల నేల నుతింప, మనకు విశ్వనాథుఁ డొనరి యుండ.

సర్వలక్షణసారసంగ్రహమునందు:—

తే. మహిమ నెక్కటివళు లన మరవఱలలు, రహిని దమతమకయ యగు రమ్యచరిత
వనధిగంభీర సద్గుణవాస యనఁగ, భంజితాసురసముదాయ యాంజనేయ. 241

* ఇది (వా) లోనే కనఁబడును 1 భుల కగున్.

రేఫలోపము.

క. నేరుప నునట్టిలపితము, లో రేఫం బచ్చుతోడ లోపం బగు రా
ధారమణ వలసినప్పుడు, భారతమున సోమయాజి పలుకుటవలనన్. 242

విరాటపర్వమునందు:—

క. ద్యూతక్రీడకుఁ గొండొక, నేతుం గపటమున నొప్పనిజనంబులు నా
చేతిధన మెల్లఁ గొని పరి, భూతి యొనర్చిన విరక్తి పొడమి వెడలితిన్. (ఆ. 1. 196)

మౌసలపర్వమునందు:—

క. కాచి కొని వచ్చి తగ నా, నేచినయ ట్లచట నిచట నిలిపితి మునినా
థా చేటును భంగంబును, నై చిత్తము శోకమునకు నగ్గం బయ్యెన్. (ఆ. 1. 215)

లోపము రామికి రాజశేఖరచరిత్రమునందు:—

క. ఏరికి బుద్ధిబలంబులు, కారణములు గావు సువ్వె కలరె ధరిత్రిన్
నేరిచి బ్రతికినవారలు, నేరక చెడ్డట్టివారు నీరజనేత్రా. 245

క్రారవడులకు.

తే. క్రిందు గ్రద్దయుఁ ద్రోవయుఁ ద్రిమ్మఱుటయుఁ
బ్రోచుటయుఁ బ్రతికించుట మ్రొక్కుటయును
వ్రేలుటయుఁ స్రుక్కుటయుఁ నన వీనిమొదలి
వ్రాలిటులఁ గొన్నిటను గ్రారవడులు చెందు. 246

లకారమునకు.

క. విరమణములకును బ్రాసా, క్షరములకును ళలు దొడ్డసన్నములును మ
చ్చరము లెఱుంగక చెల్లును, హారనుత "ళళయో రభేద" యనుసూత్రమునన్. 247

ఆ. గంగకొడుకుమాట గా దని సభను బె, ట్లపడ నెల్లనృపులలోన హరిని
గొల్ల డనుచుఁ జాలఁ ద్రుళ్లి చేదివిభుండు, వాలిసెఁ బఱచి బలము నెళవుఁ జేర.

వకారమునకు.

తే. పొలుపడి నిల్చు లాఁతివా ప్రాసమునకు, జాతివాకు సవర్ణమై శంక లేక
యతికిఁ బంచమవర్గాద్య మగుటఁ జేసి, చెల్లదు వకారమునకు లక్ష్మీభుజంగ. 249

తే. అవనితనయుని చేతఁ బట్టు వడి యున్న, పదుచుకొమ్మల హరి చెట్ట వట్టి యేలెఁ
దవిలి పదియాఱువేవురు దమకుఁ దాము, మేలువాఁ డని తను నిచ్చ మెచ్చుకొనఁగ.

తే. లాఁతి జాతికి వడికి నిల్పఁ దగ దనుచు, సూత్రమునఁ జెప్ప లే దని చూడ వలదు
నన్నయార్యుఁడు పంచమామ్నాయమునను, నిలుపులక్ష్యంబులకుమాఱు వలుకవశమె.

ఆదిపర్వమునందు:—

ఉ. భూనుతకీర్తి బ్రాహ్మణుఁడు పుట్టఁగఁ దోడనె పుట్టు నుత్తమ
జ్ఞానము సర్వభూతహితసమ్మతబుద్ధియుఁ జిత్తశాంతియు
స్నానమదప్రహారము సమత్వము సంతతవేదవిద్యను
ష్ఠానము సత్యవాక్యము దృఢవ్రతముం గరుణాపరత్వమున్. (ఆ. 1. 157) 252

క. నువు నువ్వు నూవు నూఁబు, వ్వేవఁ [1]డేవాఁ డెవ్వఁ డేవఁ డీతఁ డనంగాఁ
బువు పువ్వు పూవు పూమొ,గ్గవురా వికసించె ననఁగ నగు వలయు నెడన్. 253

నూ వన్నందుకు శశిబిందుచరిత్రమునందు:—

క. నూవుంబువ్వును సంపెఁగ, పూవు గెలిచి బిరుదుముత్తెపుంజల్లి దగ
న్దా వైచె ననఁగ ముంగర,తో వనరుహనేత్ర నాస తుల లే కొప్పున్. 254

ఏవాఁ డన్నందుకు విరాటపర్వమునందు:—

క. నీ వొకతె యేల యిలఁ బని, వేవురు వే వలచి పట్టి వెదకిన నడ్డం
బై వచ్చి వలదు నా నిం, దే వాఁడు మగండు లేమి నెఱుఁగవు కంటే.(ఆ. 2. 256)

శాంతిపర్వమునందు:—

క. ఏవానిబంధుమిత్రులు, జీవధనంబులును నొప్పిఁ జెందుదురు గృశం
గా వాని నెన్నఁగాఁ దగుఁ, గేవలతనుకార్శ్యయుతుఁడు కృశుఁడె నరేంద్రా.
(ఆ. 1. 52)

పూ వన్నందుకు ఆముక్తమాల్యదయందు:—

ఉ. వేవిన మేడపైవలభి వేణికఁ జంట వహించి విప్పఁగాఁ
బూవులు గోళ్ల మీటుతఱిఁ బోయెడు తేఁటుల మ్రోఁత కామిశిం
క్షావహ మౌఁ గృతాభ్యసన లాటను దంతపుమెట్లవెంబడిం
జేవడి వీణ మీటుటలుఁ జిక్కడలించుటలున్ [2]సమంబుగన్. (ఆ. 1. 62) 257

వ. కడమవి ప్రసిద్ధములు గనుక లక్ష్యములు వ్రాయలేదు.

సకారభేదంబులు.

క. శస లెఱుఁగక చదువంగాఁ, బొసఁగ ద దెట్లనిన శకలము సకృత్తనుచో
వసుధ సకలము శకృత్తన, రసికులు నవ్వుదురు గాన రాక్షసవైరీ. 258

సీ. వికృతిపదాదిని వెలయు నాఅవహల్లు మొదలివిభక్తిపైఁ గదిసెనేని
యరయఁ దృతీయోష్మ మగు శౌరి సీరలు దాఁచి గోపస్త్రీల నేఁచె ననఁగఁ

---

1 వ్వేవఁ డెవ్వాఁ డెవ్వఁ. 2 సరింబడన్ (అచ్చుప్రతి).

ప్రథమోష్మవర్ణంబుఁ బరికింపఁ దద్భవాద్యంధ్రదేశోక్తులయందు లేదు
సింగంబు [1]సింగిణి సెవమును సెలగోల వీసెఁడు పసి గొనఁ జేసి రనఁగ
తే. భీష్మ సన్నుత యివి తృతీయోష్మ లిపులు, గాని ప్రథమోష్మవర్ణము ల్గావు వీనిఁ
దెలియక రచించు కృతులు ధాత్రీతలమునఁ, బ్రాసభంగంబులై నగుబాటుఁజెందు.
క. తెలుఁగుపదంబుల నెత్వము, గలమూఁడవయూష్మమును శకారముఁ గాఁగం
బలుకుదు రజ్ఞజనంబులు, సెలగోలలు సెనగ లాయిసేరులు ననుచోన్. 260

హకారవివేకము.

సీ. బహ్వర్థ విహ్వల జిహ్వా హ్వా లాహ్వాన గహ్వా రోపహ్వార ప్రహ్వా కహ్వా
శబ్దంబులు వకారసహితంబు లగుఁ గాని బిందుపూర్వములు దా మెందుఁ గావు
సంహతి సంహూతి సంహితా సంహార సంహన నాంహో నృసింహ రంహ
బృంహణ పదములు బిందుపూర్వకములు గాని వకారయుక్తములు గావు
తే. మాముడులు నిల్చు బ్రహ్మజిహ్మగపదములఁ
జిహ్న మనుచోట నాముడిఁ జెందియుండుఁ
గియ్య లగు లేహ్య గృహ్య ప్రగృహ్యములను
బ్రాసముల వీని నెఱిఁగి చెప్పంగ వలయు. 261

కావ్యాదిగ్రాహ్యవర్ణంబులు.

మూ. సూ. శుభవర్ణా శ్శుభశబ్దా యే చ శుభగణా స్తఏవ కావ్యాదౌ
గ్రాహ్యాః. 18
తే. లిపుల కధిదైవతంబులు లింగములును, బ్రాణగతి ఫలబీజంబు లాసనములు
నమృతములు విషములును దగ్ధావిభములు, దెలిసి కావ్యముఖంబున నిలుప వలయు.
క. జడ్డలు గలమాతృక [2]తొలి, నిడ్డ నధోర్ణముల కెల్ల నేఁటికి మీఁదన్
బొడ్డదొరబిడ్డకైవడి, నొడ్డై కనుపడ్డ వ్రాల కూహింపఁ దగున్. 263

వర్ణాధిదైవతంబులు.

తే. హరిధరలు కంతురమ లంబికామరాంబ, లలకుమారవరాహశక్తులు వసుత్రి
దివభిషక్కులు మధుచిత్తభవులు కాళి, కార్యలు హరాభవులు పతు లచ్చులకును.
సీ. స్పర్శవర్గములకుఁ జతురాస్యపవమానకరిముఖగణపతినరమృగేంద్రు
లింద్రావరజగుహాద్రీంద్రజా భైరవజిను లంతకాస్రపశివమహేశ

---

1 సిరిదరిసెనమును (ప. వా). 2 తో, నిడ్డ (ప).

ద్వితీయాశ్వాసము.

వాణులు ఫణినాథవాసుకినందికేశ్వరపద్మమిత్రశంకరులువీర
భద్రకేశవదస్రభద్రకాళీశూలధారులు నింక నంతస్థములకు
ఆ. మారుతాగ్నిపూర్వమాతంగవరుణులు, శాదివర్ణములకు శ్రీదినేశ
వాక్పినాకధరులు వల మాటిళాకు భూతములు సాంగమోక్షదైవతములు.
తే. కృతిముఖాక్షర [1]దేవత పతికి సుకవి, వరునకును లేఖకునకును వాచకునకు
శ్రోతృజనములకును శుభాశుభఫలంబు, లెలమిఁ గల్పించుచుండు మహీస్థలమున

వర్ణలింగంబులు

క. పుల్లింగంబులు ప్రాణము, లెల్లను స్త్రీలింగములు మహిని స్వరములతో
హల్లులు నపుంసకంబులు, పొల్లు లగుఁ గకారముఖ్యములు నలినాక్షా.
తే. చిరవిభూతి పతికి స్త్రీలింగలిపు లిచ్చు, భంగపఱుచు షండలింగలిపులు
భూరివైభవంబుఁ బొందించుఁ బుల్లింగ, లిపులు తొలుత నిలిచి లేఖవినుత.

వర్ణంబులకు నల్పప్రాణమహాప్రాణంబులు.

ఆ. స్పర్శవర్గజాతసమలిపు ల్మూఁడవ, వర్గమునను విషమవర్ణములును
నాలు గూష్మములును నలిమహాప్రాణంబు, లల్పసంజ్ఞికంబు లన్యలిపులు.
క. తొలుత మహాప్రాణంబులు, నిలిచినఁ గృతినాయకుండు నీల్గును నెలలోఁ
పల నల్పప్రాణాక్షరములు. గూర్చినఁ బెక్కువర్షములు జీవించున్.

వర్ణంబులకు దేవమనుష్యతిర్యగ్రౌరవగతులు.

సీ. ప్రాణార్ణములుఁ బదియాఱును పంచమాక్షరములఁ బాసినస్పర్శములును
హ్రస్వంబు లగుతఱి నాదిత్యగతు లగుఁ జాపు లైనపుడు భూజనగతు లగుఁ
జింతింప ననునాసికాంతస్థవర్ణంబు లరయ నెప్పుడును దిర్యగ్గతు లగు
శషసహాక్షరచతుష్టయమును దొడ్డకారంబును గూడ రౌరవగతు లగుఁ
తే. గృతిమొదల నిల్చిసురగతు లీక్కీర్తిఁ జేయు, మనుజగతులువిరోధినాశనముఁ జే
గినిసి తిర్యగ్గతులు చాలఁ గీడుఁ జేయుఁ, బతికి రౌరవగతులు పాపంబుఁ జేయ

వర్ణంబులకుఁ బ్రత్యేకఫలంబులు.

ఆ. శుభకరంబు లాఱు విభవనాశదములు, నాల్గు కీర్తిదములు నాల్గు హాని
దములు రెండు వరుస దప్పక కావ్యంబు, మొదల నిలుపఁ బ్రాణములు ముఁ
సీ. ధనధాన్యసుతరాజ్యకనకంబులును యశోనాశనారోగ్యదైన్యప్రతాప
మరణంబులును దుఃఖమానభంగద్రవ్యరోగభద్రములును భోగయుద్ధ

---

1 దైవత (వా).

ధైర్యతేజఃపరితాపంబులును శౌర్యభీతిసిరోగసంప్రీతివంశ
నాశనంబులును మానక కాదివర్గంబు లైదు నొసంగు కల్యాణదాహ
తే. ఖేదదీర్ఘాయువులు యకారాదు లిచ్చు,జయభయ శ్రీ సుఖంబు లూష్మము లొనర్చు
నాయు వల్పంబుగా దొడ్డళా యొసంగు, గవికిఁ బలికిని బద్యాదిఁ గదియునపుడు.

వర్ణంబులకు బీజచక్రము.

సీ. నిలువుగీటులు పది నిలిపి రేఖాషట్క మడ్డంబుగా గీఁచి యాదిలిపులు
తొలిదొంతి క్రిందు క్రిందుల రెండురెం డిడి రెండవదాన నొండొండు గూర్చి
కడపలిప్రాణంబు కడగ మున్న లిఖించి హెచ్చుళా దానిపైయింట నిలిపి
తరువాతిదొంతులధామంబులను గాదు లొక్కటొక్కటి క్రమ మొప్ప వ్రాసి
తే. యడ్డముగఁ జూడ నయ్యె వాతాగ్నిభూమి, జలఖబీజంబు లివి కావ్యములకు మొదల
నిలుప ఖేదార్తిధనహర్ష నిర్ధనంబు, లొసఁగుఁ గర్తకు భర్తకు నుదధిశయన. 274

బీజాక్షరచక్రోద్ధారణము.

అఆ	ఏ	క	చ	ట	త	ప	య	ష	ఇవి ౧౦యు	వాయుబీజాక్షరములు పద్యాదిని నిలిపిన ఖేదమును జేయును.
ఇఈ	ఐ	ఖ	ఛ	ఠ	థ	ఫ	ర	స	ఇవి ౧౦యు	అగ్నిబీజాక్షరములు పద్యాదిని నిలిపిన ఆర్తిని జేయును.
ఉఊ	ఓ	గ	జ	డ	ద	బ	ల	హ	ఇవి ౧౦యు	భూమిబీజాక్షరములు పద్యాదిని నిలిపిన ధనమును జేయును.
ఋౠ	ఔ	ఘ	ఝ	ఢ	ధ	భ	వ	ళ	ఇవి ౧౦యు	జలబీజాక్షరములు పద్యాదిని నిలిపిన హర్షముఁ జేయును.
ఌౡ	అం	ఙ	ఞ	ణ	న	మ	శ	అః	ఇవి ౧౦యు	గగనబీజాక్షరములు పద్యాదిని నిలిపిన నిర్ధనమును జేయును.

ఊర్ధ్వముఖాధోముఖపార్శ్వముఖంబులు.

తే. వత్రుసుడు లూర్ధ్వముఖములు వక్రములును
గుడుసులు నధోముఖంబులు గడమపదియుఁ

బార్శ్వముఖములు వరుసతోఁ బ్రాణహాని
ఖేదసంపద లోనఁగుఁ గావ్యాదినిలిచి. 275

వర్ణంబులకు నమృతవిషంబులు.

క. పరుషపడి హ్రస్వము లమృతాక్షరములు కృతిమొదలఁ గూర్ప గదము లడంచున్
[1]ధర నిడుపులు విషలిపు లవి, గరళముగతి మ్రింగుఁ బతిని గావ్యాది నిడన్. 276

వర్ణంబులకు దుష్టనక్షత్రంబులు.

క. పలికెడుకబ్బమునకు మొన, దల నెలకొనునక్రూరంబు తారకదగ్ధా
దుల నైదింటను దొరలక, వెలసిన నాయకున కింద్రవిభవం బబ్బున్. 277

దగ్ధజ్వలితధూమితతారలు.

తే. క్రూరఖేటము విడిచినతార దగ్ధ, యపుడు వసియించునది జ్వలితాఖ్య దాని
ముంగలివిధూమితంబివి మూఁడుఁ గృతికి, మొదలఁ[2]గదిసినమృతిదుఃఖగదములొదవు.

మృతజీవరోగభంబులు.

తే. సైంహికేయగ్రహస్థితర్క్షంబు మీఁది, తార మొదలుగఁ బదుమూఁటిదనుక జీవ
యుతము లవతలి వన్నియు మృతము లిట్లు, త్రివిధముగఁ జెప్పఁబడియె విరించిజనక.
ఆ. తమ్మిచుట్టమున్నతారక మొదలుగ, మృతము లేడు ప్రాణయుతము లర్క-
పరిమితములు రోగభంబులు గూడంగ, నిది వసిష్ఠమతము యదుకులేశ. 280
క. కృతిమొదల నిలిచి చంపును, మృతనక్షత్రంబు చాల మే లొనరించున్
సతతంబు జీవతారక, పతికిఁ దెవులు సేయు రోగభము నెలకొనన్. 281

అవకాద్యర్ణస్వరనిర్ణయము.
వరరుచిసంహితోక్తవచనంబులు

శ్లో. స్వరాః పంచవిధాః ప్రోక్తా ఆ, ఈ, ఊ, ఏ జితి క్రమాత్,
తై ర్యుక్తా అవకాద్యర్ణా ఏకైకం పంచధా భవేత్.
అవకహడా మటపరతా నయబజఘా శ్ఛధ గసదచలాః,
వర్ణా ఏతే భానా మేకైకం పంచధా క్రమశః,
ఐత్వ మాత్వ మనుస్వారో విసర్గో వా [4]భవే ద్యథా,
సర్వస్వరాణాం మాతృత్వా దేతేషా మస్వరో భవేత్.

---

1 ధర నిడుపు విషమ లిపు లవి (వా). 2 గదసిన (ప. వా). 3 లోనఁగు (ప).
4 భవే ద్యది (ప).

[1]బుత్త్వైత్వయో ర్మిథో హ్రస్వదీర్ఘయో రైక్య ముచ్యతే,
యామళోక్త మిదం జ్ఞాత్వా వదే త్సర్వబలాబలమ్.

క. తలకట్టులు గుడుసులు కొమ్ములు వెస నేత్వములు నోత్వములు ననఁ బ్రాణం
బులు పంచవిధము లై హల్లుల నెల్లను గూడుకొని నిలుచుఁ దారలకున్. 282

తే. అవకహడలును మటపరతాక్షరములు,నయబజఘగసదలచవర్ణములు వరుస
నిరువదియు స్వరపంచకాన్వితము లగుచుఁ, గృత్తికాదుల నాల్గేసిహత్తియుండు.

తే. ప్రాణషోడశమునకు నాద్యస్వరంబు, జనని యగుటను బిందువిసర్గవక్ర
తమములకుఁ దాన యగునిడుదలకు నెల్ల, గుణుచలగు వట్రుసుడులకుగుడుసులగును.

నక్షత్రాధిపతులు.

సీ. అశ్వినీప్రభృతుల కైదింటికిని దస్ర యమకీలిధాతృనీహారకిరణు
లార్ద్రాదులకు శంకరాదితిచిత్ర శిఖండిసంభవభుజంగమ[2]పితలును
నిజముపూర్వాఫల్గునీముఖ్యములకు భగార్యమార్కత్వష్టృహారిణహయులు
మఱి విశాఖకు శతమఖవహ్ను లిద్దఱు పిదప ననూరాధ మొదలుగాఁగ

తే. నాలుగింటికి మిత్రేంద్రనైరృతాంబు, లుత్తరాషాఢనుండి యష్టోడువులకు
విశ్వవిధివిష్ణువసుతోయ విభువిరించి, పాదహిర్బుధ్న్యపూషులు పతులు కృష్ణ. 285

క. ఏ తారకు నెవ్వఁడు విభుఁ, డాతని నామంబు లెల్ల నాతారకుఁ బ్ర
ఖ్యాతముగాఁ జెప్పంబడు, జ్యోతిశ్శాస్త్రంబునందు సుమనస్స్తుత్యా. 286

వర్ణంబులకు నక్షత్రంబులును రాసులును నెఱుంగు తెఱంగు వివరించెద.

కాళజ్ఞకలోప్తశ్లోకంబులు.

శ్లో. అకారః కృత్తికా మేష ఈ, ఊ, ఏ కృత్తికా వృషః,
ఓ, వా, వీ, వూ, ధాతృవృషౌ వే, వో, మృగవృష స్తథా.
కా, కీ, మృగశిరాయుగ్మం కూ, ఘం, జం, ఛ, శివాయుగం,
కే, కో, హా, అదితిద్వంద్వం హీ, సురాంబా[3]కులీరకాః.
హూ, హే, హో, డా, పుష్యకర్కి డీ, డూ, డే, డో, హి కర్కటః,
మా, మీ, మూ, మే, మఘాసింహో మో, టా, టీ, టూ, భగేభభుక్.
టే, ఉత్తరాభహర్యక్షో, టో, పా, పీ, ఉత్తరావధూః,
పూ, ష, ణా, ఠా, హస్తకన్యా పే, పో, చిత్రా కుమారికా.

1 బుత్వేత్వయో (వా). 2 పితరులు (ప. వా). 3 కులీరగః (ప. వా).

రా, రీ, చిత్రా, తులారాశీ రూ, రే, రో, తా, మరుత్తులా,
తీ, తూ, తే, వైశాఖతాలీ తోవిశాఖా సరీసృపః.
నా, నీ, నూ, నే, మైత్రకీటో నూ, యా, యీ, యూ, స్వరా డవిః,
యే, యో, భా, భీ, దైత్యచాపో భూ, ధా, ఫా, ఢా, జలం ధనుః.
భే, విశ్వేదేవకోదండో భో, జా, జీ విశ్వవాశ్చరః,
జూ, జే, జో, ఖాభిజిన్నక్రో ఖీ, ఖూ, ఖే, ఖో, హరిగ్రహః.
గా, గీ, ధనిష్ఠామకరో గూ, గే వసుపయోధరః,
గో, సా, సీ, సూ, శతభిష గ్ఘటరాశి రుదాహృతః.
సే, సో, దా, [1]అజరాట్కుంభో ధిఅజైకపదో ఝషః,
దూ, శా, ఝా, దా అహిర్బుధ్న్యతారా క్షేత్రం తిమింగిలః.
దే, దో, చా, చీ, పౌష్ణతారా రాశిః పాఠీనసంజ్ఞికః,
చూ, చే, చో, లా అశ్వినీ భా లీ, లూ, లే, లో భరణ్యజః.

వ. వెండియుం వీనికి నాదేశంబు లగునక్షరంబులు గల వవియునుం జెప్పెద: 288

శ్లో. [2]ఘోరార్ద్రర్క్షె ద్వితీయేంఘ్రా వహిర్బుధ్న్యతృతీయకే,
డకారో జలభ స్యాంతే తద్వితీయే థ కారకః.
భవర్ణక స్తత్తృతీయే ఏతే వర్గ చతుర్థకాః,
ద్వితీయే హిర్బుధ్న్యభస్య ప్రథమోష్మాక్షరం విదుః.
రౌద్రాహిర్బుధ్న్యతో యార్క్ష నక్షత్రాణాం మనీషిభిః,
ద్వితీయాది త్రిపాదేషు యే వర్ణాః కీర్తితాః పురా.
తేషా మేకైకవర్ణ స్స్యా త్సర్వస్వరసమన్వితః,
మాతృత్వా దస్వర స్తేషా మేక ఏవ ప్రకీర్తితః.
ఆద్యద్వితీయవర్గానునాసికాక్షరయో ర్మిథః,
భేదో నాస్తి మిథ స్తద్వ దంత్యవర్గసమార్ణయోః.
యత్ర తిష్ఠంతి నామాదౌ సంయోగవ్యంజనాక్షరాః,
తత్రాదివ్యం జనం గ్రాహ్య మి త్యుక్తం బ్రహ్మయామళే.

1 అజపాట్కుంభో (ప. వా).

2 ఘోరార్ద్రర్క్షె ద్వితీయర్క్షాహిర్బుధ్న్య (అచ్చుప్రతి).

రేఫాన్వితాక్షరో యత్ర నామాదౌ నృపభృత్యయోః,
ధనధాన్యాయ దంపత్యో ర్గ్రాహ్యో రేఫస్తు నేతరః.

తే. హరునిరిక్కరెండవకాల నవలిభాద్ర, మూఁడవపదంబునను సలిలోడువున
నబ్ధినేత్రకృశానుసంఖ్యాంఘ్రులందుఁ, గ్రమత వర్గచతుర్థాక్షరంబు లమరు.

క. జలరవిశివోత్తరాభా, ద్రలతొలిపాదములఁ దక్కఁ దక్కినమూఁటన్
గలిఘుల కేస్వరంబులు, తల నిలచిన నొకటి గాఁగఁ దలఁపఁగ వలయున్

క. మించి ప్రథమానునాసిక, మెంచఁ జవర్గాంత్యమునకు నెల్లెడఁ జెల్లున్
బంచమవర్గచతుర్థము, వంచింపక స్వద్వితీయవర్ణమున కగున్.

క. పతినామాద్యర్ణమునకుఁ, గృతిముఖమున నుండువ్రాయికిని గీర్వాణ
స్తుత ద్విత్వము లున్న నధో,గతము లుడిగి మీఁదిమాతృకయ కొను టొప్పు

క. నామాది నుండువర్ణము, దామోదర రేఫసంయుతం బై యున్నన్
యామళమునందు రేఫం,బే మిక్కిలి గ్రాహ్య మనుచు నెన్నంబడియెన్.

నాయకాక్షరకూటంబులు.

తే. నేతృనామాది నుండెడిమాతృకకును, గావ్యముఖవర్ణమునకును గాంతిజాతి
చక్రగణయోనిలింగ[1]నక్షత్రయోగ, రాశిఖగమైత్రు లెఱిఁగి కూర్పంగ వ

క. కుతలమున వధూవరులకుఁ, జతురత దైవజ్ఞమణి విచారించుగతిన్
గృతికన్యానాయకులకు, హితమతిఁ దెలియఁ దగు సుకవు లివి తొమ్మిదియు

1. అక్షరకాంతికూటములు.

తే. ప్రథమదశమచతుర్థస్వరంబు లెఱుపు, లసితరుచులు తృతీయషష్ఠాష్టమముల
పంచమైకాదశంబులు పచ్చవన్నె, లిందునిభములు తక్కినయెనిమిదియును

సీ. శ్యామలశుభ్రశోణార్జునకృష్ణంబు లసితవినీలారుణాంజనాభ
కాళిమ లరుణశుక్లచ్ఛవిపీతసితేతరరక్తంబు లిందుకాంతి
హరిణమేచకహరిద్రాభపాండురములు సితకృష్ణధవళలోహితసువర్ణ
పతిశిలాభంబులు స్పర్శవర్గములకుఁ గృష్ణారుణాసితక్షీరరుచులు

తే. నాల్గునంతస్థములకుఁ గుందనపుతేట, కెంపుటాచాయయును బవడంపుజిగిఁ
మొల్లవిరిమిసిమియుం నూష్మములకుఁ దెలుపు, నెఱ ళకారంబునకునువన్నియలు

ఆ. విభుశరీరకాంతి వీక్షించి తత్కాంతి, గలుగునక్షరములు కావ్యములను
మొదల నిలుపఁ దేజ మొదవు వేఱొకచాయ, వర్ణ మిడినఁ దెవులు వచ్చు

1 నక్షత్రదూర (పూ. ము).

క. శ్వేతము నీలము నేకము, భూతలమునఁ బీతరక్తములకు నభేదం
బై తనరుఁ గృతులయందును, నీ తెఱఁగునఁ దెలియ వలయు నిభపతివరదా. 299

2. అక్షరకులకూటము.

సీ. ఆదిషోడశమును గాదిపంచాదశవర్ణంబులును ద్విజాన్వయభవములు
తపవర్గమాతృకాదశకసమాంతస్థములు రాజగోత్రసముద్భవములు
తలపోయ నంతస్థములలోన బేసులు నూష్మంబులును విట్కులోద్భవములు
రదనజాతచేజోక్షరములును గురుఅళల్ జగతి నంఘ్రిజవంశసంభవములు

తే. వీనిఁ దెలిసి కావ్యవిభుని దేజాతి తజ్జాతియక్షరంబు సత్కవీంద్రు
లరసి కృతిముఖంబునందుఁ బొందించిన, నెసఁగు సకలశుభము లిరువురకును. 300

స్నిగ్ధరూక్షాక్షరంబులు.

ఆ. అధిపుకులమువ్రాయి యల్పాసు వైనను, స్నిగ్ధ మయ్యె[1]నాదిసిరు లొసంగు
నన్యజాతిలిపి మహాప్రాణ మై రూక్ష, మనఁగ మొదల నిలిచి యునికిఁ బాపు. 301

3. అక్షరచక్రకూటము.

సీ. అయి దూర్ధ్వరేఖలయందుఁ దిర్యగ్రేఖ లై దిడి యిండ్లు పదాఱుఁ జేసి
యధిపనామాద్యక్షరాదిగా నచ్చులు హల్లులు గురుళకారాంతములుగ
నాద్యగ్నిహరనిధిహస్తవేదాదిత్యదిగ్గ సకరిన్నృపతిమనుబాణ
శైలవాసరవిశ్వసంఖ్యాలయంబుల లిఖియించి యామీఁదిలిపులు మరల

తే. వెనుకటట్టుల నిలిపి తక్కినవి రెండు, పదియు మూఁడవతావునఁ గుదురుపఱిచి
జగతి నరివర్ణశోధనచక్ర మిట్లు, వ్రాయఁగాఁ దగు నేఁబదివర్ణములను. 302

4. స్నిగ్ధాదిచక్రకూటము.

సీ. [2]నాల్గిండ్లు పైని గ్రిందను బ్రదక్షిణముగా జత గూడి యొక్కొక్కచవుకమయ్యె
నట్టిచౌకములు నాల్గవి క్రమంబున సిద్ధసాధ్యసుసిద్ధారిసంజ్ఞము లగు
నవి గాక యొక్కొక్కచవుకంబునను గల్గునిరవులు నాల్గును వరుసతోడ
క్షితి సిద్ధసాధ్యసుసిద్ధారు లన నొప్పుఁ గావునఁ గడచవుకంబునందుఁ

తే. గలగృహంబులు నాల్గింటఁగడమమూఁడు, చవుకములయందుఁ గడపటిసదనములను
బద్యముఖవర్ణములు గనుపట్టెనేని, పతికి నెటువంటిహితుఁడైనఁ బగర యగును. 303

---

1 నేని (పూ. ము). 2 నాల్గింట్ల (ప).

అరివర్ణచక్రోద్ధారణము.

౧ ఎటర	౨ అంణష	౩ ఐఠల	౪ అఃతస
౫ ఛబఉ	౬ గధఅ	౭ జభఊ	౮ ఘనఆ
౯ ఔఢశ	౧౦ ఖదళ	౧౧ ఓడవ	౧౨ కథహ
౧౩ ఞయబౄ ఌ ౡ	౧౪ చఫఈ	౧౫ ఝమఋ	౧౬ జపఇ

ఎఱ్ఱాప్రగడ తనకును, ఆరణ్యపర్వశేషము మొదలిపద్యమునకును, అక్షరచక్ర చూచుకొన్నందునకు తెలివిడి.

తెనుఁగున శబ్దాదిని యకారము లేదు గనుక నెఱ్ఱాప్రగడనామాద్య మచ్చుగనక, ఎకారము అది మొదలుకొనియు ప్రాయఁగా పద్యాదివర్ణము, 'సు దరుణాంశు' అన్నాఁడు గనక ద్విత్వాక్షరమునందు మీఁదటియక్షరమే క ణము గనక సకారము సాధ్యపుచౌకమునందు సాధ్యపుయింట నిలిచెను గ సాధ్యసాధ్యము మంచిది, యెవరికిఁ జూచినను ఇటువలెనే. 3

శ్లో. *ఆద్యగ్నిరుద్రగ్రహనేత్రవేద రవిర్దిశర్తు వసుషోడశశ్చ,
మన్వంతరే బాణతురంగవాసర స్త్రయోదశాస్యుః పదవర్ణమాహ.

ఉ. చేరక నిట్లువ్రాసి తగ సిద్ధము సాధ్యము నా సుసిద్ధముల్
వైరియుఁ గావ్యనాయకుని వర్ణగృహాదిఁ బ్రదక్షిణంబుగా
సారసి చూచి శత్రులిపు లన్నియు వీడ్కొని భద్రమధ్య మా
దారశివప్రదంబులని తక్కినమూఁటి నెఱుంగఁగా నగున్. 3

5. అక్షరదేవారిగణకూటము.

క. ఆరయ నామాద్యక్షర, తారాగణమును దదీశ తారాగణముల్
వైరము నొందిన భర్తకు, ఘోరార్తి ఘటించు మైత్రిఁ గూడిన నొప్పున్. 3

* (వా) లోనే యున్నది.

తే. అధిపతికి నేండ్లు ముప్పది యైనదనుక, నతఁడు పుట్టినరిక్కయు నంతనుండి
నామధేయంబుమొదలివర్ణమున నైన, చుక్కయును జేకొని బలంబుఁ జూడవలయు.

క. జనియించినతార యెఱుం, గనిజనులకు నామతారకయ చేకొనఁగాఁ
జను నని సంహితలోపల, ననియె వశిష్ఠుండు గోచరాధ్యాయమునన్. 308

గణనిర్ణయము.

సీ. నవతార లొక్కగణం బగు నట్టిగణంబులు మూఁడువిధంబు లయ్యె
హయమృగాదితిపుష్యహస్తమారుతమైత్ర రేవతీశ్రవణముల్ దేవగణము
లగ్నీంద్రవరుణచిత్రాహిమూలలు విశాఖావసుమఖలు రాక్షసగణములు
పూర్వత్రయవిరించిశరోత్తరత్రయయామ్యముల్ నృగణంబు లనఁగఁ జెలఁగు

తే. నుత్తమము రెండుగణములు నొకటియైన, మధ్యమము సురనరగణాహ్వయములైన
నధమ మాదిత్యగణము దైత్యంబునైన, నాశనము దానవంబు మానవము నైన. 309

ఆ. మురవిభేది కావ్యముఖవర్ణతారకా, యోని నాయకర్క్షయోనితోడఁ
బొందు గూడెనేని పూర్ణాయు వగు వైర, మొందెనేని హాని చెందుఁ బతికి. 310

యోనినిర్ణయము.

సీ. వాజిశతోడు లశ్వములు యామ్యాంత్యభంబులు కరు లగ్నిజ్యములు గొఱియలు
బ్రహ్మేంద్రు లహులు సర్పపునర్వసులు పిల్లు లిల మఘాఫల్గును లెలికెలూన
లుత్తరాహిర్బుధ్న్య లూహింప గోవులు వాయుహస్తంబులు వాహారిపులు
దలఁప నింద్రాగ్నిచిత్రలు పులు లింద్రానురాధ లేణంబులు రాక్షసార్ద్ర

తే. లడవికుక్కలు జలభంబు హరియుఁ గపులు, విశ్వతారాభిజిత్తులు వేఁటముంగి
లజపదంబు ధనిష్ఠయు నరసి చూడ, బాలకంఠీరవంబులు పద్మనాభ. 311

ఆ. ఏకయోను లైన నెంతయు మంచిది, కొంతమేలు భిన్నజంతు లైన
వైరజాతు లైన వర్జనీయము వాని, తెఱఁగు గౌతమోక్తిఁ దెలియ వలయు. 312

సీ. అశ్వంబునకు హరివ్యాఘ్రసైరిభములు కరటికి శార్దూలతురగహరులు
మేఁకకుఁ గపిపుండరీకహర్యక్షంబు లురగంబునకుఁ బిల్లియును నకులము
మార్జారమునకు సింహవ్యాఘ్రశునకంబు లాఖువునకు బిడాలాహిబభ్రు
లర్వగోకాసరైణాలికిఁ గేసరిద్వీపులు పులికి హస్తిద్విషంబు

తే. కుక్క లేటికి సింగంబు గోల్వులియును, బభ్రుకపులకు శునకడింభంబు నరులు
గట్టితనమున మృగరాజుఁ బట్టునట్టి, జంతువులు లేవు దానిచే సమయుఁ గాని. 313

క. ఇభరాజభయనివారణ, ప్రభుతారాలింగమును బ్రబంధాదిమవ
ర్ణభలింగంబును గలసుక, శుభదంబులు గాఁగ సుకవి చూడఁగ వలయున్. 314

లింగనిర్ణయము.

ఆ. ప్రథమయోని[1]పురుషభం బొక్కటైనను, యువతిభంబు మిథునయోగ మైన
నుత్తమంబు స్త్రీభయుగ మైనమధ్యంబు, పురుషభద్వయమునఁ బోరు పుట్టు. 315

క. నెలఁతలకుఁ బురుషతారలు, తలఁపఁగఁ బురుషులకు యువతితారలు నై సం
ధిలునపుడు లింగదోషం,బులు పని లే దనిరి కశ్యపుండును భృగువున్. 316

అక్షరనక్షత్రదూరము.

ఆ. కృతిముఖంబువ్రాయిరిక్కకు విభుతార, పదియు మూఁటిమీఁదఁ బొదలునేని
భర్త వర్షశతము బ్రతుకు లోపల నున్న,నల్పకాలమునఁ గృతాంతుఁ గాంచు. 317

అక్షరరాశికూటము.

క. అక్కజ మగుకబ్బముతొలి, యక్కరపుంజుక్కరాశి యారభ్యముగా
లెక్కింప నధిపురాశికి, నిక్కశుభాశుభము లెఱిఁగి నిలుపఁగ వలయున్. 318

రాశినిర్ణయము.

తే. క్రమతఁ గావ్యాది నుండునక్షత్రరాశి,నుంచి లెక్కింప భూరామయుగశరాద్రి
కరితపనసంఖ్యలను గృతీశ్వరునినాము, రాశి దనరిన నతులసామ్రాజ్య మొదవు. 319

తే. మేషమునకు వృశ్చికమును మిథునమునకు, నక్రమునుసింహమునకు మీనంబునహితు
లెనిమిదవయవి శుభదంబు లనుచు వీని, గైకొనుటగూడదనిచెప్పెఁ గశ్యపుండు. 320

తే. విదితముగ రెండు నాఱు తొమ్మిదియుఁ బదియుఁ
బదునొకొండు నై పదిరాశి పరఁగునేని
నిర్ధనంబుఁ గళత్రహానియు సపత్య
నాశనంబు దుఃఖంబు దైన్యంబు గలుగు. 321

ఆ. కన్యకాకుళీరకార్పిజలగ్రహా, వృషతిమింగిలంబు లెంచునపుడు
షష్ఠరాసు లైనజాయకు దీర్ఘాయు, వనుచు నక్షపాదుఁ డానతిచ్చె. 322

తే. రాశి యొక్కటి రెండు తారకలు నైన, రాముగతిఁ గృతిపతి శత్రు రాజి నడఁచు
రిక్క యొకటియు రాసులు రెండు నైన, రిపులచేఁ గృతిపతి సంహరింపఁబడును.

---

1 పురుషభంబు బిందుకమది (ప. వా).

క. మును దూషించినరాసులు, గనుఁగొన నేకాధిపత్యభగమైత్రము లొం
దినఁ దద్దోషము లెల్లను, జను నని నారదుఁడు సెప్పె సంహితలోనన్. 324

అక్షరగ్రహకూటము.

ఆ. కర్తృరాశి పతికిఁ గావ్యాదివర్ణము, రాశి కీశుఁ డైన గ్రహమునకును
సూఁడు గలుగఁ జెప్పువాఁడు కాలయముండు, గాని కవివరుండు గాఁడు పతికి. 325

రాశ్యధిపతులు.

క. ధరణీసుతభృగుబుధశశి, సరసిజహితసౌమ్యకవిరసాధవసుమనో
గురుమందపంగుజీవులు, తిరముగ మేషాదిరాశ్యధిపతులు వరుసన్. 326

వ. మఱియు నొక్కవిధంబు. 327

చ. హరిపతి హేళి, కర్కివరుఁ డంబుజశత్రుఁ, డజాళి[1]భర్త గ
హ్వరితనయుండు, యుగ్మవనితాధిపుఁ డిందుసుతుండు, చాపమ
త్స్యరమణుఁ డింద్రమంత్రి వృషతౌలివిభుం డుశనుండు, నక్ర పు
ష్కరధరరాశివల్లభుఁడు సారసబంధుకుమారుఁ డచ్యుతా. 328

క. జ్యోతిశ్శాస్త్రము గా దని, మాతృకలకు భైరవుండు మఱియొకచందం
బై తనరఁ జెప్పె గ్రహసం, ఘాతము రాశిపతి దక్క గ్రహ మెుఱుఁ డగునే. 329

తే. అధిపతులకంటె గణముల కర్ణములకు, గ్రహములే బలవంతు లామహిమఁ గాదె
యడుగుడాఁకినఁగవిభానుఁ డలిగి మూఁడు, గడియలకుఁ దొల్లి శిల పొడిగాఁగఁదిట్టె.

గ్రహమైత్రీనిర్ణయము.

సీ. భానున కాప్తులు భౌమేజ్యసోములు శత్రులు భృగుపుత్రశనులు, శశికి
సఖులు బుధార్కులు శత్రుఁ డొక్కఁడును లేఁడు, కుజునకుఁ జుట్టలు గురురవీందు
లరి రౌహిణేయుఁడు, హరిణాంకసుతునకు హితులు భార్గవమందు లీను తండ్రి,
గురునకుఁ జెలులు భాస్కరచంద్రకుజులు వైరులు కావ్యసౌమ్యులు, బలిగురునకు

తే. బంధు లినతనయజ్ఞులు పరులు మిహిర, తుహినకిరణులు శనికి విందులు కవిజ్ఞు
లహితు లారార్కతారేశు లందఱకును, సములు చిక్కినహరిపదచారు లెల్ల. 331

క. సమమిత్రము లైనను భద్రము సేకుఁరుఁ బతికి సుహృదరాతిగ్రహముల్
సమకూడిన భయ మొదవును, సమశాత్రవు లైనఁ గీడు చాల ఘటించున్. 332

---

1 కర్త.

తే. ఈశుఁ డొకఁ డైన సిద్ధఋక్షిప్త మైన, మంచిది సమత్వ మైనను మధ్యమంబు
వైర మైనను వర్జింప వలయుఁ గాని, తగదు చేకొన ననియెఁ బితామహుండు. 333

తే. రవియుతుఁడు నీచగతుఁడు పరాజితుండు, నహితరాశిస్థితుండు నై యప్పు డుండు
గ్రహము వర్ణంబు గణమును గావ్యమునకు, నాది నుండిన లేవు శుభాశుభములు.

తే. శారదాదర్పణంబున జ్యోతిషంబుఁ, బట్టి గ్రహమైత్రి మాత్రంబు వలుకఁబడియె
దానిఁ గని విస్తరించిరి తద్విధంబ, భైరవాదులు తెనుఁగునఁ బనికిమాలి. 335

కృత్యాదివర్ణద్వయయోగలక్షణములు.

ఆ. గరిమ యోనిలింగగణతారకాదూర, రాశిఖేటతత్త్వకాశబీజ
చక్రకూటములు విచారించి కావ్యాది, వర్ణయుగము నిలుపవలయు సుకవి. 336

తే. ఆదిలిపి కన్యయును ద్వితీయాక్షరంబు, పతియుఁ గాఁ జేసి యీరెండువర్ణములకు
నిపుడు చెప్పినకూటంబు లెల్ల నరసి, కూర్చినప్రబంధము నిలింపకుజము పతికి. 337

క. మొదలను సంయుక్తార్ణము, గదిసిన నీరెంటికిని సకలకూటంబుల్
పదిలముగఁ జూడ వలయును, బదరక యామీఁదిలిపికిఁ బని లేదు హరీ. 338

క. క్రిందను జడ్డక్కరములు, నెందనిలిపు లాది నున్న సిద్ధముగాఁ జూ
డం దగుఁ గూటము లెల్లను, బొందుగఁ బ్రథమద్వితీయములకు ముకుందా. 339

తే. త్రిదశనుత యోని లింగంబు మొదలు గాఁగ
నాఱు మును జెప్పఁబడి యుండు నవలి ఖేట
కాంతికూటము మొదలుగాఁ గ్రమత మూఁడు
దెలియఁ బలికెద నిఁకఁ దేటతెల్ల గాఁగ. 340

గ్రహకాంతికూటము.

క. మొన నున్న మాతృకాద్వయ,మునకు న్గణయుగ్మమునకు మును జెప్పినచొ
ప్పన నైన ఖేచరంబుల, తనుకాంతులవలనఁ దెలియఁ దగుఁ దత్ఫలముల్. 341

గ్రహవర్ణంబులు.

క. రవిభౌములు రక్తాంగులు, కవిజైవాతృకులు ధవళకాయులు సోమో
ద్భవగురులు పీతగాత్రులు, దివాకరసుతుండు నీలదేహుం డరయన్. 342

తే. పాండుసితాంగు లెల్ల శుభగ్రహములు, రక్తమేచకతనులు క్రూరగ్రహములు
పద్మహితుఁగూడి శశియును బాపి యగును, క్రూరసంగతి బుధుఁడును గ్రూరుఁడగును.

తే. రెండుశుభగ్రహములైన వృత్త్యవగును, సౌమ్యుఁడొకండునైనను శర్మమగును
పాపశుభఖేచరము లైన బవర మగును, శోభనక్రూరు లైనను శోక మగును. 344

ఆ. [1]జేనినామమునకుఁ గ్రిందివంకను మీఁది, వంకయందు నుండువర్ణములకు
గణములకును బాపఖచరంబు లైయున్నఁ, జెడక యుండువాఁడు శివుఁడొ హరియొ.

బీజాక్షరకూటము.

క. కమలాప్రమదాప్రియ కావ్యముఖంబున నుండురెండువ్రాలకు నగుబీ
జము లుక్తక్రమమున మిత్రము లైనను బటికి శుభము దార్కొను టరుదే. 346

బీజమైత్రీనిర్ణయము.

తే. చదలు గాడ్పులముంగల జగతి పుడమి, సరస నేలయుఁ నీరును జలముమీఁద
క్షితియు నప్పును నిప్పును జిచ్చుచెంత, నుదకమును గృతిముఖమున నున్నమైత్రి. 347
ఆ. కీలిమీఁదిగాలి కృతిముఖంబున నిల్చి, యేటిలోనఁ బొత్త మెల్లఁ గాల్చు
గాలిమీఁదికీలి కర్తమందిర మెల్ల, నిర్దహించు నాఱునెలలలోన. 348

అరివర్ణశోధనచక్రకూటము.

క. నిక్కము మొనలిపి రెండవ, యక్కరమున కరిగృహంబునం దుండినయా
వెక్కురుకబ్బం బొడయనిఁ, జిక్కు వడఁగఁ జేయుఁ బగరచే రణభూమిన్. 349

ప్రశస్తకూటంబులు.

తే. క్షితిసురుల కాఱు ధారుణీపతుల కైదు, వైశ్యులకు నాల్గు శూద్రాంత్యవర్ణజులకు
మూఁడు రెండును శుభకరంబులయియున్నఁ, జాలుననియె సంహితలోన శౌనకుండు.
తే. విప్రులకు గ్రహమైత్ర్య ముర్వీపతులకు, గణవిధము వైశ్యులకు రాశిగణన శూద్ర
నీచులకు యోనితార లిన్నింటిలోనఁ, గడుఁ బ్రశస్తంబు లివి వృద్ధగర్గమతము. 351
క. కూటము లెఱుఁగవు మాతో, సాటికిఁ బద్యములు చెప్పి చదివెద విది బల్
చేటు సుమీ యని పెద్దలు, [2]నేటించినఁ గుకవి కడుఁ గినిసి జగడించున్. 352

సంయుతాక్షరవిశేషము.

సీ. క్షారహారిద్రారజంబులు గూడఁగఁ దమశుభ్రపీతవర్ణములు విడిచి
రక్తవర్ణంబు లై రాణించుచాడ్పున నశుభప్రదంబు లైనట్టివ్రాలు
జగతిపై సంయుతాక్షరము లై కనుపట్టి నిజదుష్టఫలము లిన్నియును బూని
సకలసంపత్ప్రదాయకము లై తనరారు పంచదారయుఁ నానవాలు గలసి
తే. తొంటికంటెను మిగుల మాధుర్యరుచుల, నొప్పుగతిశుద్ధలిపులుసంయుతములగుచు
నధికమంగళకరము లై యమరు ననుచుఁ, బ్రమథపతి మాతృకానిధానమునఁ జెప్పె.

---

1 నృపుని (పూ. ము). 2 మాటికిఁ బల్కినను వినవు మఱిజగడించున్ (వా).

శ్రీకారప్రభావము.

తే. వేదముల కెల్ల నోంకార మాది యైన, కరణిఁ గృతులకు నెల్ల శ్రీకార మాది
గానఁ గవివరు లెల్లను దానిఁ దక్క, నితరవర్ణంబు లిడరు సత్కృతులమొదల. 354

క. ఎంతయుఁ శ్రీకారము లా,ద్యంతంబుల నుంచి లేఖ లంపిన నగు న
శ్రాంతంబు గార్యసిద్ధి ము,రాంతక కావ్యాదిఁ గూర్ప నరుదె శుభంబుల్. 355

క. పదపడి శ్రీకారము కృతి, మొదల నిలిచి దోషపుంజము నడంచి శుభం
బొదవించుఁ బరుస మినుమును, [1]కదిసి సువర్ణంబు సేయుకరణిక్ ధరణిన్. 356

క. శుభదేవతాత్రయంబును, శుభఖచరత్రయము గలిగి శుభవాచక మై
యభినుతి గాంచినకతమున, శుభములు శ్రీకారమునను జొప్పడు టరుదే. 357

వ. దీనితాత్పర్యము శకారమును, రేఫమును, ఈస్వరమును ఈమూఁడును గూడఁగా శ్రీకారమాయెను. అందులోను శకారమునకును ఈకారంబునకును అధిదేవత లక్ష్మీదేవి గనుక రేఫమున కగ్నిదేవుఁడు అయిననేమి. "శ్రియ మిచ్ఛే ద్ధుతాశనాత్" అని పురాణవచనము గలుగుటం జేసి అతఁడును లక్ష్మీప్రదుండే. అటుగనుక మూఁడు వర్ణములకును శుభదేవతలే అయిరి. మొదలిశవర్ణమునకు గ్రహము గురుఁడు రేఫమునకును ఈ యనుస్వరమునకును శుక్రుఁ డొక్కఁడే. అటుగనుక మూఁటికిని శుభగ్రహములే అయిరి. "కమలా శ్రీ ర్హరిప్రియా" అని లక్ష్మీనామ మగుటం జేసి శుభవాచకమును ఆయెను. అటుగనుక గృతిముఖమునందుఁ బ్రయోగించిన శ్రీకారమువలన శుభము గలుగుట యాశ్చర్యము గాదు నిశ్చయమే యనుట. 358

సీ. మొదలితాలుభవోష్మములకు నభోబీజరౌరవగతి మహాప్రాణములును
దిగువరేఫమునకుఁ దిర్యగ్గమనదాహఫలవీతిహోత్రాధిపత్యములును
గనుఁగొన నారెంటికిని మర్త్యదానవగణబృహస్పతిశుక్రఖచరములును
బ్రథమాక్షరమునకుఁ బతికిని వైశ్యబాహుజకులగోవ్యాఘ్రయోనిభములు
తే. నగుకతంబున శ్రీ యనునక్షరమున, నిండి యుండుదోషంబు లిన్నియుం నెఱింగి
సంయుతం బనియును శుభశబ్ద మనియుఁ, నదియ నిలిపె నన్నయ భారతాదియందు.

కృతిముఖప్రశస్తంబులు.

మూ సూః—శుభవర్ణాశ్శుభశబ్దా యే చ శుభగణా స్తవేవ కావ్యాదౌ గ్రాహ్యాః. 19

1 కదసి (ప. వా),

తే. అమరవాచకములు మంగళార్థవాచకములు నైనశబ్దములు కావ్యముల మొదల
నిలిచి దుర్వర్ణదోషము ల్దొలఁగఁ ద్రోఁచి, కర్తకును భర్తకును భావుకంబుఁ జేయు.

క. శ్రీవాణీకీర్తిసతీ, జైవాతృకహర్షమేఘసాగరధరణీ
భావుకనీరోగాయుం, గ్గ్రావాఖ్యానములు శుభకరము లాది నిడన్. 361

క. మొదంబున సత్కవి ప్రతిపాదింపఁగ వలయు శుభముఁ బడయుంటకై కా
వ్యాదిని వరునకు నాశీర్వాద మయిన దేవతాభివాదన మైనన్. 362

క. గాయకపుకవులు కొందఱు, నాయకకల్యాణగుణగణము లొండె నభీ
ష్టాయతవస్తువు లొండెను, బాయక కీర్తింపుదురు ప్రబంధము మొదలన్. 363

వ. అమరవాచకంబులకు నైకావళియందు "ప్రాలేయాచలకన్యకా" యనియును, కల్పితకల్పవల్లియందు, "హేరంబ మవలంబే" యనియును, రామాయణమునందు "రాముని శుభచరితమ్ములు" అనియును, మంగళార్థవాచకంబులకు శ్యామలాదండకంబునందు "జయ మాతంగతనయే" యనియును, త్రిస్థలీదండకమునందు "విజయనగరహేమకూటంబునన్నిల్చి" యనియును, ఆశీర్వాదంబునకుఁ గృష్ణవిజయంబునందు "పాయా దపాయా" త్తనియును, సాహసాంకంబునందు "అవ్యాత్సవో" యనియును, దేవతాభివాదంబునకు ఛపన్నంబునందు "ప్రణమ్య లోకకర్తార" మనియును, నాయకగుణంబులకు నైషధమునందు "సువర్ణదణ్డైకసితాతపత్రితజ్వలత్ప్రతాపావళికీర్తిమండల" యనియును, అభీష్టవస్తువులకు వృత్తరత్నాకరమునందు "సుఖసంతానసిద్ధ్యర్థ" మనియును లక్ష్యంబులు గలిగియుండును. 364

తే. క్లీబలింగశబ్దంబులు కృతికి మొదలఁ, గూర్ప నాయకుధన మెల్లఁ గొల్ల వోవు
సరవి స్త్రీలింగపుల్లింగశబ్దము లిడ, సంపదలు వైభవంబులు చాలఁ గలుగు. 365

క. అతిశుభదపదయుగాంత, ర్గత మై పతిపేరు కృతిని గనుపట్టిన నీ
క్షితి వజ్రపంజరాంత, ర్గతుమాడ్కి నభేద్యుఁ డగు నరాతుల కెల్లన్. 366

తత్తత్స్థానప్రయోగనిషిద్ధాక్షరంబులు.

మూ. సూ:—పురాస్త్రరసగిరిరుద్రే ష్వకచటపా మాతృకానింద్యాః.

క. ఆదిస్వరమును బ్రథమై, కాదశపస్థార్ణములు కకారాదులలో
నాదట దంతోష్మము లిడ, రాదు పురశరర్తుగిరిహరస్థానములన్. 367

క. మూఁడవతావున మొదలిటి, మూఁడుసరళవర్ణములును మూఁడవస్వరముం
మూఁడవయూష్మాక్షరమును, గూడదు కవియింప సెట్టికూళకు నైనన్. 368

తే. వ్యంజనాహ్వాయమున నొప్పువ్రాలలోన, షోడశాక్షర మాఱవచోట నిలిపి
మచ్చరంబునఁ దనుఁ జంప వచ్చినట్టి, చెడుగునకు నైనఁ బద్యంబు నుడుగ వలదు.
సీ. గడియలోపల మూఁడు[1]కంద్రికలై తాఁడి ధరఁ గూలఁ దిట్టె మేధావిభట్టు
కినిసి యొక్కముహూర్తమున బ్రహ్మదండిముం డ్లెల్ల డుల్లఁగఁ దిట్టె మల్లఘనుఁడు
మూఁడునాడికలకు ముట్టడి వైచినమారని భీమన మడియఁ దిట్టె
నరజామునకుఁ జెఱు వంతయు నింకంగఁ దిట్టెను బడబాగ్నిభట్టసుకవి
తే. వాసరత్రయమునకుఁ జావంగఁ దిట్టె, శ్రీనగము దోఁచుతుక్కని శేషమంత్రి
తురగచోరకుఁ బడఁ దిట్టెఁ దిరుమలయ్య, పద్యగతదుష్టవర్ణప్రభావములను. 370

వీరలు చెప్పినలక్ష్యంబు లెవ్వి యనిన మేధావిభట్టు ఆఱవచోట తకారము నిలిపి గడియకుఁ ద్రాటిచెట్టు విఱుగఁ దిట్టినచాటుధార:—

క. సాళువపెదతిమ్మమహీ, పాలవరుఁడు పీఁడె వచ్చెఁ బద్యము వ్రాయన్
గేలను లే దా కొకటియుఁ, దాళము ముత్తునియ లగుచు ధరపైఁ బడుమా. 371

ప్రౌఢకవిమల్లన మూఁడవచోట అకారమును నిలిపి రెండుగడియలకు బ్రహ్మదండిచెట్టుముండ్లు రాలఁ దిట్టినచాటుధార:—

క. గుడియన్ననృపతిఁ బొడఁగన, నడవంగాఁ గొండపల్లినగరిపడమటం
గుడియడుగుమడమ గాఁడిన, చెడుముండులు బ్రహ్మదండిచెట్టున డుల్లున్. 372

వేములవాఁడభీమకవి పదునొకండవచోట హకారంబు నిలిపి మూఁడు గడియలకు రామగిరిదుర్గమున ముత్తిక దిగినమారని జావఁ దిట్టినచాటుధార:—

ఉ. చక్కఁదనంబుదీవి యగుసాహిణిమారఁడు మారుకైవడిన్
బొక్కి పడం గలండు చలము న్బలముం గలయీచళుక్యవుం
జొక్కనృపాలుఁ డుగ్రుఁ డయి చూడ్కుల మంటలు రాలఁ జూచినన్
మిక్కిలి రాజశేఖరునిమీఁదికి వచ్చిన రిత్త వోవునే. 373

బడబానలభట్టు ఏడవచోటను టకారంబునిల్పి త్రిపురాంతకము నుండి శ్రీశైలమునకుం బోవునప్పుడు దెలుఁగురాయఁడు గట్టించిన చెఱువునీళ్లన్నియు నాలుగుగడియలకు నింకి పోను దిట్టినచాటుధార:—

---

1 గంద్రగ. (ప).

క. బడబానలభట్టారకు, కుడిచేయుంగరము రవికి గొబ్బున నర్ఘ్యం
బిడువేళ నూడి నీలోఁ, బడియెఁ దటాకంబ నీటఁ బాయుము వేగన్. 374

ఏలూరి శేషమంత్రి నైదవచోట కకారము నిలిపి శ్రీశైలముం బోఁచిన తుక్కరుసును మూఁడుదినములకుం జావం దిట్టినచాటుధార:-

చ. మును పాకకేల రావణుఁడు మోదమున న్రజతాద్రి యెత్తినం
తనె హరుఁ డప్పుడే తనపదంబునఁ ద్రొక్కి మదం బడంచెఁ గా
వనమయగోరితుక్కసచివా యల శ్రీగిరి గడ్డపాఱలన్
గనలుచుఁ ద్రవ్వి సర్వమును గైకొన నీ కిపు డాతఁ డోఁపునే. 375

వెల్లూరి తిరుమలయ్య ఆఱవచోటను తకారంబు నిలిపి తనగుఱ్ఱమును దొంగిలించిన శ్రీపతిరాజు పోతరాజును నేడుదినములకుం జావఁ దిట్టినచాటుధార:—

చ. హయ మది సీత పోతవసుధాధిపుఁ డారయ రావణుండు ని
శ్చయముగ నేను రాఘవుఁడ జాహ్నవి వారిధి మారుఁ డంజనా
ప్రియతనయుండు లచ్చన విభీషణుఁ డాగుడిమెట్ట లంక నా
జయమును బోతరక్కసునిచావును నేడవనాఁడు సూడుఁడీ. 376

వ. మఱియును గొన్నియుదాహరణంబు లెడపల్లి పర్వతన్న పంచమస్థానంబునను హకారము గూర్చి చెప్పినపద్యము:—

క. అంగజసంహారుం డగు, సంగరభీముండు ప్రళయసమయోగ్రుం డై
యింగలపుఁగంటఁ జూచిన, బంగరుకామయ్య మేను భస్మం బయ్యెన్. 377

పింగళి రామరాజు పంచమస్థానంబున కకారంబును షష్ఠస్థానమున చకారంబును గూర్చి చెప్పినపద్యము:—

ఉ. పింగళి యేకచక్రపురి పెంపుగ నందు వసించి యున్నయా
తంగెడకొండఁడే బకుఁడు తథ్యము మానవులార వానిబా
ధం గడ ముట్టఁ జేసె మును ధర్మజుతమ్ముఁడు భీముఁ డిప్పు డీ
యెంగిలిముచ్చుఁ జంపుటకు నీశ్వరు వేఁడుఁడు భీముఁ డయ్యెడిన్. 378

తెనాలి రామకృష్ణయ్య పంచమస్థానంబున కకారంబును సప్తమంబున టకారంబును గూర్చి చెప్పినపద్యము:—

*క.బసవనకుఁ బుట్టినప్పుడె, పసరము గోవిందరాజు పసరం బైతే
గస వేటికిఁ దినఁ డంటేఁ, గసవుం దిను శత్రు లాజిఁ గవిసినవేళన్. 379

రంగరాజులింగయ తృతీయస్థానమునందు కకారము గూర్చి గూఢముగాఁ దిట్టిన చాటుధారపద్యము:—

క. రవికోటిధామమయ మై, నవకాంచనయుతము నగుచు నానాఁటి కొగిన్
భువిని శివాన్విత మగు నీ, భవనము జూపల్లిలింగ భవగుణసంగా. 380

తే. ఆదిపర్వంబు మొదలిపద్యంబునందు, సప్తమస్థానమున శబ్దశాసనుండు
జమిలియక్కరమును విశేషము దలంచి, పాదుకొలిపెఁ జవర్ణంబు భయము దక్క.

దోషప్రభావము.

క. ఇప్పటినియమము లన్నియు, నొప్పుగఁ గావ్యంబుమొదల నొకపద్యము దాఁ
జెప్పినను జాలు నవతలఁ, దప్పిన దోషంబు లేదు దర్పకజనకా. 382

క. గట్టిగ దోషము లెఱుఁగక, తిట్టిన నది దీవన యగు దీవించినచోఁ
ది ట్టగు నది దెలుసుక మఱి, తిట్టిన దీవించినను బతికి నిక్క మగున్. 383

క. గుడ్డి యగునెద్దు జొన్నను, బడ్డపగిది లక్షణంబుపథ మెఱుఁగనియా
యొడ్డె కవిత్వముఁ జెప్పిన, నడ్డం బై బుధు లదల్ప [1]నది యే మగునో. 384

గుణావగుణబాహుళ్యవిశేషంబులు.

తే. ఇపుడు చెప్పినదోషంబు లెల్ల మాని, గుణము లన్నియుఁ గలుగంగఁ గూర్ప నగునె
స్రష్ట కైనను స్వల్పదోషంబు నధిక, గుణము లగునెద్దిదానిఁ జేకొనఁగ వలయు. 385

క. ఇల సద్గుణనికరములోఁ,పల నొకదోషం బడంగుఁ బదియాఱమృతాం
శులలోన నొకకళంకము, జలజారికి నెన్నఁబడని చందమున హరీ. 386

తే. విఫలము సకంటకంబును విషధరాశ్ర
యంబు వక్రంబు పంకభవంబు నైన
మొగలి పరిమళమున యోగ్య మగు తెఱఁగున
సద్గుణం బొక్కటియ దోషసమితిఁ జెఱుచు. 387

---

*పూ. ము. లో 'పసరంబైనన్'...'డనఁగా' అని ఉండెను. గాని వ్రాతప్రతులలోమాత్రము 'పసరంబైతే' 'అంటే' అను ప్రయోగములే కనఁబడును.

1 నపుడే మగునో (వా); నపు డేమియగున్ (ప).

క. తెలియఁగ నీశుభలక్షణ,ములు కురుకురుకవులకావ్యముల లేవు సుమీ
తొలుత మహాకవివర్యులు, పలికినసత్కృతులఁ దక్కఁ బన్నగశయనా. 388

మాతృకార్చనావిధానము.

చమత్కారచంద్రికాయామ్:—

శ్లో. అకారాదిక్షకారాంతవర్ణాః స్యు ర్మాతృకాహ్వయాః,

సాహిత్యరత్నాకరే:—

శ్లో. ప్రభూ నుద్దిశ్య పద్యం వా ప్రబంధం వా కదాచన,
న వక్తవ్యం న వక్తవ్యం మాతృకాపూజనం వినా.

లక్షణదీపికాయామ్:—

శ్లో. నాయకేన ప్రయుక్త స్సన్ దంతధావనపూర్వకమ్,
పుణ్యనిర్మలతోయేన మంగళస్నాన మాచరేత్.
శుచి ర్ధౌతాంబరధరో గంధమాల్యై రలంకృతః,
పూజాగృహం వ్రజే స్మాసి గీతవాద్యాదినిస్వనైః.
శుభాసనే సుఖాసీనః ప్రాఙ్ముఖో న్యాసపూర్వకమ్,
విప్రాదిమాతృకా స్తత్తద్వర్ణద్రవ్యైః ప్రపూజయేత్.

ఆ. కవులు మొదల మాతృకాపూజ సలుపక, కావ్య మొండెఁ జాటుకావ్య మొండెఁ
జెప్పిరేని తమకుఁ దప్పగుఁ బతికిని, హాని వచ్చుఁ గృతియు నడఁగి పోవు. 389

సీ. ప్లక్షకాష్ఠంబునఁ బలుదోమి మంగళస్నాతుఁడై శుభ్రవస్త్రములు కట్టి
మలయజకర్దమం బలఁది భూషణములు మైఁ దాల్చి కుసుమదామములు చుట్టి
కవిలాక్షణికలేఖకగ్రంథవాచకశాబ్దికతార్కికసహితముగను
గానతానద్ధఘనసుషిరస్వనంబులు సర్వదిక్కుల భోరుకలుగ

తే. వచ్చి దక్షిణపాదపూర్వకముగాఁగ, మాని యై మాతృకార్చనమందిరంబుఁ
జొచ్చి పూర్వాభిముఖముగా సుకవివరుఁడు, చిత్రకంబళమునసుఖాసీనుఁడగుచు.

శ్లో. విఘ్నరాజ నమ స్తుభ్యం లమ్బోదర గజానన,
నిర్విఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా.

క. ఈమంత్రంబున మున్నుగ, సామజముఖు నేకదంతుఁ జామరకర్ణున్
ధూమధ్వజుఁ బ్రమథగణ, స్వామిని బూజించి సుకవి సమధికభక్తిన్. 391

సీ. జ్యోతిర్విదుక్తముహూర్తకాలంబునఁ బ్రస్థపంచకమాత్రపాండుశాలి
తండులంబులను హస్తద్వయవిస్తారసమచతురశ్రికస్థండిలంబు

గావించి నాల్గుచౌకపుటిండ్లు రచియించి వామదేవునిమూలగీమునందు
విప్రమాత్రుకలను వీతిహోత్రునితావుమందిరంబున రాజమాతృకలను
ఆ. దనుజుచాయభవనమున వైశ్యమాతృకల్లను సమీరభాగమునను గలుగు
సదనమునను శూద్రజాతిమాతృకలను, వరుస దప్పకుండ వ్రాయ వలయు. 392

మాతృకానిర్ణయము.

శారదాదర్పణే:—
శ్లో. స్వరాః కచటవర్గా శ్చ ధరణీసురమాతృకాః,
తపవర్గౌ సమాంతస్థౌ బాహుసంభవమాతృకాః.
యలౌశాదిహకారాంత వర్ణాశ్చోరవ్యమాతృకాః,
దంత్యౌ చ జౌ గురు అళౌ జఘన్యభవమాతృకాః.

అ ఆ, ఇ ఈ, ఉ ఊ, ఋ ౠ, ఌ ౡ, ఏ ఐ, ఓ ఔ, అం అః. ఈస్వర ములు పదునారును క ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ, టఠడఢణ, ఈకచటవర్గాక్షర ములు పదునేనునుగూడ ముప్పదియొకటియు విప్రమాతృకలు; ఇవి యీశాన్యమూల యింట వ్రాయ వలసినది. త థ ద ధ న, ప ఫ బ భ మ, యీతపవర్గాక్షరములు పది యును అంతస్థములలోన సరియక్షరములైన రేఫవకారములు రెండును గూడఁగాఁ బన్రెండును రాజమాతృకలు; ఇవి యాగ్నేయదిక్కునను౦చవలసినది. యవర్ణలవర్ణ ములు రెండు శ ష స హ ల నాల్గును గూడ నాఱును వైశ్య మాతృకలు; ఇవి నిరృతి భాగమున నిలుపునది. దంత్య జచలు రెండును అకారళకారములు రెండును గూడ నాలుగును శూద్రమాతృకలు; ఇవి వాయవ్యకోణమున లిఖించునది.

సీ. అస్వర మవుదల యీ ఫాల మిద్వయి శ్రవణయుగ్మం బుకారములు రెండు
గన్నులు ఋత్వయుగంబు చెక్కులు ఌవర్ణద్వంద్వ ముభయదంతచ్ఛదములు
వక్త్రముల్ భుజములు వక్రతమాక్షరంబులు కక్షములు సున్న లలితగళము
పటువిసర్గము లురోభవసూచకంబులు కచవర్గములు పాణికరరుహములు
తే. టాదు లైదను గూడఁ బ్రహ్మము చతుర్థ, వర్గ ముదరంబు పంచమవర్గ జములు
జఘన మంతస్థలిపులు సూక్ష్మములు నంఘ్రి, లేవధూమణి కట్టివాగ్దేవిఁ గొలుతు.
క. అని వారిజాతసంభవు, వనితకుఁ బ్రణమిల్లి సుకవివరుఁ డీపద్యం
బునఁ జెప్పినట్లు న్యాసము, తనకుడికడ మొదలుగాఁ బిదపఁ జేయ నగున్. 394

న్యాసప్రకారము

అం శిరసి, ఆం లలాటే, ఇం దక్షిణకర్ణే, ఈం వామకర్ణే, ఉం దక్షిణనేత్రే, ఊం వామనేత్రే, ఋం దక్షిణకపోలే, ౠం వామకపోలే, ఌం ఊర్ధ్వోష్ఠే, ౡం

అధరోష్ఠే, ఏం దక్షిణభుజే, ఓం వామభుజే, ఐం దక్షిణకక్షే, ఔం వామకక్షే, అం గళే, అః దక్షిణోత్తరస్తనాగ్రయోః, కం ఖం గం ఘం ఙం దక్షిణహస్తాంగుళిషు, చం ఛం జం ఝం ఞం వామహస్తాంగుళిషు, టం ఠం డం ఢం ణం పృష్ఠే, తం థం దం ధం నం ఉదరే, పం ఫం బం భం మం జఘనే, యం రం లం వం దక్షిణపాదే, శం షం సం హం వామపాదే విన్యసేత్.

విప్రమాతృకాపూజామంత్రః.

విధిప్రదీపికాయామ్:—

శ్లో. శ్వేతమాల్యాంబరధరాం శ్వేతరత్నవిభూషితామ్,
శ్వేతాబ్జవాసినీం విప్రమాతృకాం పూజయామ్యహమ్.
అనేన వాగీశ్వరీధ్యాన ముక్తమ్. తల్లక్షణం మంత్రరహస్యే ద్రష్టవ్యమ్.

వ. అకారము మొదలు ముప్పదియొక్కమాతృకలను ఈమంత్రముచేత వేఱేవేఱే పూజించునది. 395

సీ. వెలిపట్టుఁబుట్టంబు మలయజగంధంబు మౌక్తికామలవజ్రమయము లైన
భూషణంబులు దెల్లపువ్వులు కర్పూరధూళిధూపంబు మధూకతైల
నీరాజనంబు ఖర్జూరపాత్రంబు సమన్వితశర్కరామసృణఖేను
దుగ్ధాన్నమును భక్తితో సమర్పణ చేసి శ్వేతాబ్జకర్ణికావిష్టరస్థ

తే. దారకాకుందమందారధవళదేహఁ, బుస్తకసువర్ణవల్లకీహస్త విప్ర
మాతృకను గవి శాస్త్రోక్తమార్గమునను, గొలువఁ జతురవచోలబ్ధి గలుగు టరుదె.

రాజమాతృకార్చనమంత్రః.

శ్లో. రక్తమాల్యాంబరధరాం రక్తరత్నవిభూషితామ్,
రక్తాబ్జవాసినీం రాజమాతృకాం పూజయామ్యహమ్.
అనేన వశ్యముఖీధ్యాన ముక్తమ్. తల్లక్షణం ప్రపంచసారే ద్రష్టవ్యమ్.

వ. ఈమంత్రముచేతఁ బంద్రెండుమాతృకలను పూజసేయునది. 397

కవిగజాంకుశే:—

సీ. జిలుగుచందురుకావిచీరయుఁ గుంకుమగంధంబు పద్మరాగప్రవాళ
ఖచితంబు లగుపరిష్కారంబులును గెంపువన్నియ గలపరువంపువిరులు
ప్రస్తుతాలక్తధూపంబులు తిలబీజతైలదీపికయును ద్రాక్షచషక
పూరితగోఘృతాహారంబు భక్తితో నర్పించి రక్తతోయజనివిష్టఁ

తే. కోకనదనిభలోహితఁ గోమలాంగిఁ, బ్రసవబాణేక్షుకోదండపాణి రాజ
మాతృకను గవి శాస్త్రోక్తమార్గమునను, గొలువఁ జతురవచోలబ్ధి గలుగు టరుదె.

వైశ్యజాతిమాతృకారాధనమంత్రః.

శ్లో. పీతమాల్యాంబరధరాం పీతరత్నవిభూషితామ్,
పీతాబ్జవాసినీం వైశ్యమాతృకాం పూజయామ్యహమ్.
అనేన సిద్ధలక్ష్మీధ్యాన ముక్తమ్. తల్లక్షణం మంత్రార్ణవే ద్రష్టవ్యమ్.

వ. ప్రతిమాతృకారాధనము నీమంత్రము చదువుచును జేయునది. 399

సీ. ఆతతబహురత్నపీతకౌశేయంబు నవహరిద్రాలేపనంబు పుష్య
రాగగారుత్మత రత్నకీలితమండనంబులు పచ్చకొన్ననలసరులు
సాంద్రసౌరభహరిచందనధూపంబు బస్త్వాజ్యసహితదీపంబు రీతి
ఘటపరిపూరితక్షౌద్రోపహారంబు గడు భక్తి నర్పించి కనకనలిన

తే. కర్ణికాపీఠికాసీన గౌరగాత్రి, వనజకుట్మలాన్వితకరద్వంద్వ వైశ్య
మాతృకను గవి శాస్త్రోక్తమార్గమునను, గొలువఁ జతురవచోలబ్ధి గలుగు టరుదె.

శూద్రమాతృకారాధనమంత్రః.

శ్లో. నీలమాల్యాంబరధరాం నీలరత్నవిభూషితామ్,
నీలాబ్జవాసినీం శూద్ర మాతృకాం పూజయామ్యహమ్.
అనేన త్వరితాధ్యాన ముక్తమ్. తల్లక్షణం మంత్రదర్పణే ద్రష్టవ్యమ్.

వ. శూద్రమాతృకల నన్నిటిని బూజచేయునప్పుడు ఈమంత్రమే చెప్పవలసినది. 401

సీ. నీలవర్ణదుకూలచేలంబును లవంగమృగమదగంధంబు నగవిరోధి
రత్నవిభూషణరాజియుఁ గృష్ణపుష్పములు కాలాగురుసాలమూల
రచితధూపంబు నేరండబీజస్నేహనీరాజనంబును జారుకాంస్య
మయచషకాన్వితమధ్యమైవేద్యంబు నొసఁగి సద్భక్తి పెంపొంది మదిని

తే. శ్యామపద్మనివిష్ట మేచకశరీర, శరధనుఃకాండధృతపంచశాఖ శూద్ర
మాతృకను గవి శాస్త్రోక్తమార్గమునను, గొలువఁ జతురవచోలబ్ధి గలుగు టరుదె.

వ. ఇది ప్రబంధోపక్రమం బింక నాశుధారాకవిత్వమున కెట్లనిన. 403

తే. సభలను సమస్య లొసఁగినసమయమునను, మాతృకాపూజ కవుల కేరీతి నబ్బు
నపుడు వాగ్దేవతాధ్యాన మాత్రఁ జేసి, యాశువుగఁ జెప్ప నొప్పుఁ బద్యంబు లెల్ల.

వాగ్దేవతాధ్యానముక్తమ్.

సీ. [1]త్రయివేణి మీమాంసతల వైద్యశాస్త్రంబు నుదురాగమంబు కన్బొమలనడుము
కడపలి ప్రాబల్కు కణతలు శ్రోత్రంబు తళుకుఁజెక్కులు నిరుక్తంబు శ్రుతులు
న్యాయంబు చిబుకంబు జ్యౌతిషం బక్షులు శిక్ష గంధవహంబు స్మృతి రదములు
కావ్యంబు జిహ్వ వ్యాకరణంబు పెదవులు గీతంబు గళ మలంకృతి కుచంబు
తే. లలపురాణంబు నడు మితిహాస మక్కు, కల్పము కరద్వయము రతికళ జఘనము
ఛంద మూరులు నాట్యలక్షణము పదము, లేవధూమణి కట్టివాగ్దేవిఁ గొలుతు. 405
ఆ. అనుచు శారదాంబ నధరనిర్జితబింబ, భ్రమరవేణిఁ బద్మభవునిరాణి
సుకవిరాజకీరసురమహీరుహలతఁ, గొలిచి యాశుకవితఁ గూర్ప వలయు. 406

ప్రబంధోపక్రమశుభకాలంబులు.

క. వెస నయనమాసపక్షది, వసవారభయోగకరణవర్జ్యవిలగ్నా
భ్రసరేక్షణము లరసి సద, వసరమునను మొదలు సేయ వలయుం గృతికిన్. 407
తే. సింహమున గురుఁ డున్న రాజీవబంధుఁ
డార్ద్ర మొదలుగఁ బదితారలందు నడువ
జీవకపు లస్తమయమును జెంది యున్నఁ
గావ్యసముపక్రమము సేయఁగాదు పతికి. 408
సీ. అబ్దంబు మొదలిదినాష్టకం బయనర్తుమాసాదులను బంచవాసరములు
కవిబృహస్పతులు గ్రుంకకముందుఁ బొడిచిన వెనుకను మును ప్రొద్దుమనుయుంగాదు
లగుదినములు సంక్రమాది రెండుపగళ్లు గ్రహణంబుతొలునాఁడు కామదహన
మునకు మీఁదను మూఁడుదినములు తిథ్యాదిఘటికాత్రయంబు ఋక్షంబు మొదల
తే. నాడికాయుగ్మమును విలగ్నమున కాది, వెలసిననవాంశ మొకటియు విడిచి పెట్టి
చిక్కినప్పుడు శుభములు సేయవలయు, ననుచు చ్యవనుఁడు సంహితయందుఁ జెప్పె.
సీ. షష్ఠ్యంతమున నొక్కసంవత్సరము హాయనాంతంబునను బక్ష మయనమునకుఁ
గడపల దివసాష్టకము ఋతుమాసావసానంబునను దివసంబు లైదు
రవిశశిగ్రహణాదివివిధమహోత్పాతముల కెల్లఁ దరువాత మూఁడునాళ్లు
సంక్రమాంతమున వాసరము తిథ్యంశకంబునందు నాడీత్రితయంబు రిక్క
తే. కొనను బదిగడియలు లగ్నమునకుఁ దుదిని, గడియసార్ధనవాంశంబు వదలి కావ్య
మునకుఁ దొలుతటిపద్యంబు మొగి రచింప, వలయు సత్కవి తక్కినవానియందు.

1 తర్కమీమాంసలు (ప).

క. ఉదగయనంబునఁ జెప్పిన, సదమలకావ్యంబు పతికి సంపద లిచ్చున్
బదపడి యామ్యాయనమున, మొదలుకొనినఁ బ్రాణమునకు మోసముఁ దెచ్చున్.

తే. శ్రావణజ్యేష్ఠకార్తికచైత్రమాఘ, మార్గశీర్షకఫాల్గునమాధవముల
సకలశుభకర్మములు సల్పఁ జను నటంచుఁ, జెప్పిరి పరాశరాత్రివసిష్ఠమునులు. 412

తే. నింద్యములుభాద్రపదమను నెలయుశుచియు, సరవిఁబుష్యచైత్రకర్కటశ్రావణములు
నధికమాసంబు బుష్యంబు నాశ్వయుజముఁ, గార్తికాది నేకాదశఘస్రములును. 413

క. కావ్యమునకు నారంభము, కావ్యుఁడు సితపక్షమునను గావించిన నా
ధివ్యాధు లడఁగు విభునకు, ద్రవ్యక్షయ మగుసితేతరంబున నైనన్. 414

క. దశమీద్వాదశ్యేకా, దశులను బంచమిని విదియతదియల హిమధా
మశశాంకసుతబృహస్ప, త్యుశనోవారములఁ గావ్య మొనరింపఁ దగున్. 415

తే. ఉభయపక్షములందుఁ ద్రయోదశియును, సప్తమియు దిననాథవాసరము నంత
రాయ మొనరించుఁ గృతిసమారంభమునకు, నితరతిథివారములు గూడ నెంచిచూడ.

క. లిఖులను బూర్వాహ్ణంబున, నుపక్రమించిన శుభంబు లొసఁగును గావ్యం
బపరాహ్ణంబున సంధ్యల, క్షపలను దొరఁకొనిన సాధ్వసం బొనరించున్. 417

సీ. నందయుం భద్రదినంబును జయయుం రిక్తయును బూర్ణయుం నన క్రమత నైదు
భంగుల దివసముల్ పదియేను నొప్పారు భూమిబీజాక్షరంబులకు నంద
వనబీజలిఖుల కెల్లను భద్ర శిఖిబీజరాజికి జయ వాయుబీజములకు
రిక్త నభోబీజరేఖకుం బూర్ణయు నాదిగాఁ బంచసంఖ్యాస్వరములు

తే. చెందు జీ నొక్కటొక్కటి శిశుకుమార, రాజ్యవృద్ధమృతాఖ్యలఁ బ్రమదవిత్త
విజయభయలయదంబులై వీని నెఱుఁగ, వలయుఁ గృతిపతినామాదివర్ణమునను. 418

క. బాలాదిస్వరములకును, గాలము నాఱేసినాడికలు చేసి కృతుల్
వాలాయము నందాదుల, మే లగువేళల నుపక్రమింపఁ దగుఁ గృతుల్. 419

సీ. వరుస భూజలవహ్నివాయునభస్తత్త్వములు దంతిగతశాస్త్రభూతశైల
పరిమితఘటికలఁ బగలును రేయును దినమున కినుమాఱు దిరుగుచుండు
సూరేందుభౌమజ్ఞవారంబులను ధరాంభోగ్నివాతము లాది యగుఁ గ్రమమున
గురుశుక్రమందవాసరముల నాకాశతత్త్వంబు మొదలుగాఁ దనరు నైదు

తే. కావ్యములఁ దత్త్వమున నుపక్రమము సేయ, ధనముదకతత్త్వమునసుఖమనలతత్త్వ
మున భయంబు మరుత్తత్త్వమున గదార్తి, గగనతత్త్వంబునమృతంబుగలుగుఁబతికి.

సీ. నాడికాత్రయము వినాడికావింశతిమాత్రకాలములఁ గ్రమంబుతోడ
సత్త్వరజస్తమస్సంజ్ఞల వేళలు త్రివిధంబులై పద్మరిపుసు రేజ్య

దినముల సత్త్వాఖ్యయును భౌమభృగువారముల రజోవేళయుం జలజమిత్ర
బుధమందవాసరంబులఁ దమోవేళయు నాదిగా సూర్యోదయమున నుండి

తే. పదియుం నెనిమిదిమాఱులు ప్రతిదినంబుఁ, దిరుగుఁ గావున నివి యెల్లఁ దెలిసి కవులు
భర్తరాశికి మైత్రి చొప్పడనివేళఁ, జెప్పుదురు కబ్బములు వాని జెఱచుకొఱకు.

తే. సత్త్వపరిపంథులు కుళీరచాపమీన, కన్యలు రజోభియాతులు కార్పివృషభ
మేషతులలు తమోరులు మిథునసింహ, ఘటమృగంబులు చుట్టలు కడమ లెల్ల. 422

తే. వైష్ణవత్రయమునను బూర్వత్రయమున, మిత్రపూషాశ్వినుల భాస్కరత్రయమున
ధాతృషట్కనిశాచరతారకలను, గావ్యసముపక్రమముఁ జేయఁ గలుగు శుభము.

తే. వజ్రశూలవ్యతీపాతవైధృతులను, గండపరిఘాతిగండవిష్కంభములను
బదియుం మూఁడవదానను బ్రతుకునాస, సేయుంవారు శుభంబులు సేయఁ బోరు. 424

క. బవ మొద లగునాఱింటను, గవి కబ్బ ముపక్రమింప ఘనతరవిభవం
బవు భద్రాదుల నేనిటఁ, దివిరి మొదలు సేయఁ దోడ తెవులు జనించున్. 425

తే. వ్యప్రలత్తలు క్రాంతయోగావయోగ, దుర్ముహూర్తములును ద్యాజ్యదోషములును
దుష్టచంద్రోడుబలములు దొరలునపుడు, కృతికి దొరఁకొనునట్టిదుర్మతియుఁ గలఁడె.

తే. తనకు భర్తకు నష్టమద్వాదశారి, జన్మములు గానిశుభఖేటసదనములను
మొదలు సేయఁగఁ దగుఁ గబ్బమునకు గ్రహము, లష్టమంబున లేకుండ నరసి సుకవి.

తే. పాపు లాఱింట మూఁటను బదునొకొంట, సౌమ్యులు ధరాగ్నిగతిదిశాజలజగర్భ
మునిగృహంబుల నుండంగ మొదలుకొనినఁ, గబ్బముల్ గడతేఱు విఘ్నములులేక.

క. బుధుఁ డినుఁ గూడనివేళను, బుధదినమున బుధవిలగ్నమున బుధదృష్టిన్
బుధహోరను గావ్యములకు, బుధవర్యు లుపక్రమింపఁ బూనుదు రెపుడున్. 429

సారస్వతౌషధంబులు.

తే. బ్రాహ్మి బోడతరంబు పిప్పలియుంవసయుం, శుంఠియు సమంబులుగఁ దూఁచి చూర్ణఁజేసి
ప్రతిదినము రేపకడ సగబాలు తేనె, గలిపి రూకెత్తు దినిన సూక్తులు ఘటించు. 430

బ్రాహ్మి యన మండూకబ్రహ్మికి పేరు.

సీ. కరకకాయలమీఁదఁ గలుగుబబ్బరయును బిప్పలిమూలంబు తిప్పతీఁగ
బ్రాహ్మియుం శుంఠియుం బావంచివిత్తనమ్ములు నపామార్గమ్ము మొదలివేళ్లు
వాయువిళంగంబు లాయష్టిమధుకంబు సన్నపిప్పలియు నచ్చపుసముద్ర
శోడవిత్తనంబులు బోడతరంబును వలమూటితుంగముస్తలును వసయుం

తే. సమములుగఁ దూఁచి పొడి చేసి సంతతంబు, ప్రొద్దునను లేచి నేతితో ముద్దఁజేసి
కర్షమాత్రంబు భక్షింపఁ గలిగెనేని, గడియ కొకపద్యశతకంబు నుడువు టరుదె. 431

సీ. చెంగల్వకోష్ఠును జీలుతపిప్పలియును మంచియోమపుఁబోట్టు మ్రానిపసపు
మైపూఁతపసపును మధుకంబు సైంధవలవణంబు చిత్రమూలంబుబరడు
జీలకఱ్ఱయును శుద్ధి చేసినశుంఠియు సమభాగములు గాఁగ సంతరించి
చూర్ణంబు గావించి శుభ్రపటంబుపై రాచి యాక్రిందను రాలినట్టి

తే. పొడుము నూతనఘటములో నిడి ప్రభాత
సమయమునఁ బ్రత్యహంబు నాజ్యమున మెదపి
పెసరక చిన్నమెత్తు సేవించునరుని
నాలుకను గాపురం బుండు నలువచెలువ. 432

కందద్వయరుగ్మవతీకమలవిలసితగర్భక్రౌంచపదవృత్తము.

ద్వారవతీనాథా సదుదారా, తరుణధవళకరధరనుతనామా
మారమణీధామా సుకుమారా, మరుదధిపతిరిపుమదగిరిశంబా
సారసనేత్రా సత్యవిచారా, శరరుహభవముఖసకలసురేశా
శూరకులా తేజోజితసూరా, సురవరమణినిభసురుచిరదేహా. 433

గర్భప్రథమకందము.

ద్వారవతీనాథా సదు, దారా తరుణధవళకరధరనుతనామా
మారమణీధామా సుకు, మారా మరుదధిపతిరిపుమదగిరిశంబా. 434

ద్వితీయకందము.

సారసనేత్రా సత్యవి,చారా శరరుహభవముఖసకలసురేశా
శూరకులా తేజోజిత, సూరా సురవరమణినిభసురుచిరదేహా. 435

గర్భరుగ్మవతీవృత్తము.

ద్వారవతీనాథా సదుదారా, మారమణీధామా సుకుమారా
సారసనేత్రా సత్యవిచారా, శూరకులా తేజోజితసూరా. 436

గర్భకమలవిలసితవృత్తము.

తరుణధవళకరధరనుతనామా, మరుదధిపతిరిపుమదగిరిశమ్బా
శరరుహభవముఖసకలసురేశా, సురవరమణినిభసురుచిరదేహా. 437

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర కామెపల్లిపురమందిరనంద నందనచరణారవిందవందనాభిలాషమనీష ప్రాభవవెంగనార్యతనూభవ విద్యావిశేష సురాచార్య కాకునూర్యప్పకవివిరచితం బైనయంధ్రశబ్దచింతామణి యనువ్యాకరణ శాస్త్రంబునందు మూలసూత్రంబులను వర్ణసంజ్ఞలును వర్ణోత్పత్తిస్థానంబులును శుద్ధాంధ్రకలిపివిలేఖనక్రమంబులును బంచాశద్వర్ణనిర్ణయంబును బ్రాకృతోనాక్షర పరిగణనయు నంధ్రభాషావర్ణసంఖ్యయుఁ దత్తద్వర్ణభేదంబులును గావ్యాదిగ్రాహ్య వర్ణంబులును నాయకాక్షరకూటంబులును గృత్యాదివర్ణద్వయయోగఫలంబులును సంయుతాక్షరవిశేషంబును శ్రీకారప్రభావంబును గృతిముఖప్రశస్తంబులును దత్తత్ స్థానప్రయోగనిషిద్ధాక్షరంబులును దోషప్రభావంబును గుణావగుణబాహుళ్యబలం బును మాతృకార్చనవిధానంబును శుభకాలంబులును సారస్వతౌషధంబులును గలవర్ణ పరిచ్ఛేదం బనుద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

శైలభ్రమరాంబా
ధీశైశానీవిదిజ్మహీతలవిలస
త్కాశీసమతం గెడనగ
[1]శీశమనాశానివేశ రిపుజననాశా. 1

క. అవధారు శబ్దశాసనుఁ, డవనిఁ గలియుగమున కాది నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పినయాంధ్రవచోవ్యాకరణసూత్రతతిఁ దెనుఁగింతున్. 2

క. ఇమ్ముగ వర్ణపరిచ్ఛే,దమ్మునఁ జెప్పంగఁబడియెఁ దగ నేకశ్లో
కమ్మున ముఖ్యవళిప్రా,సమ్ములు సంక్షేపములుగ సామజవరదా. 3

మూ. సూ:—ఆద్యో వళి ర్ద్వితీయో వర్ణః ప్రాసోఽత్ర పాదపాదేషు,
స్వస్వచరణేషు పూర్వః ప్రాసస్సర్వేషు చైక ఏవ స్యాత్. 21

వ. ఈశ్లోకం బొక్కటి యొకసూత్రం బయ్యె నది యెల్ల నిందు వివరించెదను. 4

క. చరణచరణమున కాద్య,క్షరములు వళు లయ్యె నవియె క్రమ్మఱఁ దత్త
చ్చరణములలోనఁ జెప్పిన, యిరవులఁ బొందింప వలయు నెల్లకృతులలోన్. 5

తే. విరతి, విశ్రాంతి, విశ్రామ, విశ్రమములు, శ్రాంతి, విరమణ, విరమ, విరామ, యతులు
ననఁగ నివి తొమ్మిదియును వళి కాఖ్య లయ్యె, భవ్యసత్తుఫలామామ్యభాగగేహ. 6

క. భీమన పది చెప్పె ననం,తామాత్యుఁడు చేసె వెనుక యతు లిరువది నా
ల్గామీఁదఁ గొందఱు కవి,గ్రామణు లిరువదియు నేడు గావించి రొగిన్. 7

ఆ. పూర్వకవులలక్ష్యములు గూర్చి సత్కవి, జనము లవు నటంచు సమ్మతింప
విశ్రమంబు లేను విరచింతు నాలుగు, పదులమీఁద నొకటి విదితముగను. 8

యతిభేదములు.

క. స్వరయతులు వ్యంజనాక్షర, విరతు లుభయవళులు ప్రాసవిశ్రాంతులు నాఁ
బరికింప నాల్గుదెఱఁగుల, విరమణములు వఱలుచుండు విహగతురంగా. 9

1 "శీశమదాశా" (పాఠాంతరము).

అందు స్వరవళు లెట్టి వనిన:—

Sudhara Vamsamy Naidu
M.A., B.O.L., Vidwan
Professor of Telugu,
S.V. COLLEGE, TIRUPATI.

స్వరవళులు.

తే. రసను స్వరమైత్రివళులు స్వరప్రధాన
వళులు లుప్తవిసర్గకస్వరవళులును
ఋవళి ఋత్వసంబంధంబు ఋత్వసామ్య
వృద్ధు లన స్వరవళు లేడువిధము లయ్యె. 10

స్వరమైత్రివళులు. 1.

తే. అద్వయమునకు వక్రతమద్వయంబు, నిద్వయమునకు ఋయుగంబు నెద్వయంబు
నుద్వయమునకు నంత్యవక్రద్వయంబుఁ, జెల్లు స్వరమైత్రివళు లన శేషశయన. 11

అకారయతులు.

ఆ. అబ్జపత్రనేత్ర ఆర్తావనచరిత్ర, ఆతతాయిజైత్ర ఐంద్రమిత్ర
ఐందవప్రగోత్ర ఔర్వశేయస్తోత్ర, యనుచుఁ జెప్ప నొప్పు యతులు కృష్ణ. 12

ఇత్వవళులు.

ఆ. ఇందువంశసోమ ఈశ్వరీసుతనామ, ఈడితాంగధామ ఋషభభీమ
ఋక్షజాభిరామ ఎటు లైన మాభామ, ఎడఁ గటాక్ష ముంచి యేలు మనఁగ. 13

ఉద్విరామము.

ఆ. ఉరగరాజశాయి ఊర్ధ్వవిష్టపదాయి, ఊర్జితోరుకీర్తి ఒడలి కార్తి
ఒదవ కుండఁ బ్రోచి ఓలి దాసునిఁ గాచి, చేరి కనకకశిపుఁ జీరి తనఁగ. 14

స్వరప్రధానవళులు 2.

క. తెలిసి పదాంతగతాక్షర, ములతోఁ బైశబ్దములకు మొదలఁ గలుగున
చ్చులు గూర్చినసంధుల క,వ్వల స్వరములె నిలుచు నుభయవళులను దక్రాన్. 15

తే. అతులగుణధామ భానువంశాబ్ధిసోమ, ఇనతనూభవమిత్ర లంకేశజైత్ర
ఉరుగుణకలాప శకలీకృతోగ్రచాప, నాఁగ నిట్లు స్వరప్రధానవళు లొప్పు. 16

లుప్తవిసర్గస్వరవళులు. 3.

తే. దైవభాష నదంతసాంతములమీఁద, నత్తు మొదలను గలశబ్ద మతుకువేళ
నమరు నోత్వంబునకుఁ జెల్లు నయహలిఖలు, జగతి లుప్తవిసర్గక స్వరవళు లన. 17

తే. అంబుదశ్యామ తవ కింకరోఽహ మనఁగ, యామినీచరగర్వతమోర్క యనఁగ
హరిసుతుండును నీవు నన్యోన్యమిత్రు, లయి ప్రవర్తింతు రనఁగ లక్ష్యంబు లయ్యె.

మరున్నందనశతకమునందు:—

శా. క్షోపాటోపము కుప్పిగంతులు నిజాకుంఠీభవచ్చాతుర్యరే
ఖాపాండిత్య మయారె నీకును నమస్కారంబు లంకాపురీ
పాపగ్రంథికులాంగనాకుచతటీపైఠాపతద్గ్రాహహా
క్షేపాటచ్చర రామదాస తవ దాసోఽహ మ్మరున్నందనా. 19

సుభద్రాపరిణయమునందు:—

శా. తా సైరింప కపర్ణ యుండఁగ భవద్గర్భంబునం దాల్చి తే
జోసహ్యున్ శరజన్ముఁ గాంచి యలనీహారక్షమాభృత్కుమా
రీసాపత్న్యము గన్న మోహపుఁబురంధ్రీ[1]రత్నము న్నీవ కా
వే సర్వజ్ఞున కేల నిన్నుఁ దలపై నెక్కించుకో జాహ్నవీ. (1-114) 20

ఉద్యోగపర్వమునందు:—

ఉ. దైన్యము దక్కి దూత యుచితంబుగఁ బాండునృపాలుపాలు రా
జన్యవరుండు ధర్మజుఁడు సమ్మతి వేఁడెడు నన్న లోక సా
మాన్యవిధిం దగంగ గరిమంబున నిచ్చినఁ బుచ్చికొంద మ
న్యోన్యవిరుద్ధభాషణము లాడినఁ దత్ఫల మాతఁ డందెడిన్. (1-32) 21

ఋవళి. 4.

క. ఇత్త్వైత్త్వంబులఁ[2]దొలఁగక, ఋత్వంబును ఋవళి యనఁగ రేఫముతో మి
త్రత్వంబు నెఱపు నెట్టిమ,హత్త్వమొ యట్లు నగుఁ గాదులం దున్నపుడున్. 22

క. రతివల్లభజనక వినిర్జితకనకవిలోచనాఖ్య ఋగ్యజురాది
శ్రుతిచయగోచర వాహీకృతఖేచరకులలలామ రిపుజనభీమా. 23

సభాపర్వమునందు:—

సీ. పా. ఋత్విజుం డని విచారించి పూజించితే ద్వైపాయనుం డుండ ధర్మయుక్తి. 24
(2-11)

విజయవిలాసమునందు:—

ఉ. ఆణిమెఱుంగుముత్తెపుటొయారపుముగ్గులు రత్నదీపికా
శ్రేణులు ధూపవాసనలు హృద్యనిరంతరవాద్యఘోషము
ల్రాణఁ బొసంగఁ బ్రోలు మిగులం గనువిం దొనరించు నిత్యక
ల్యాణముఁ బచ్చతోరణము నై జను లందఱు నుల్లసిల్లఁగాన్. (1-83) 25

---

1 రత్నమాదీవ (వా). 2 గలయక (పూ. ము); బెరయక (వా).

ఋత్వసంబంధవళులు. 5.

తే. సౌరిదిఁ గాదులఁ గలవట్రుసుడుల కెల్ల, ఋత్వమిత్రంబు లగునచ్చు లెనయ నైదుఁ
జెల్లు హాయలును స్వరమైత్రిఁ జెందునపుడు, వెలయు నివి ఋత్వసంబంధవళులనంగ. 26

ఆ. ఇనతనూభవుండు వృషదశ్వసుతు నేసె, ఋభునదీసుతుండు కృష్ణు నేసె
నేమి చెప్ప నపుడు దృఢశక్తి శల్యుండు, హీనబలునిఁ జేసె వృష్ణికులుని. 27

జైమినిభారతమునందు:—

సీ. గీ. తండ్రితరమునఁ బెనిమిటితరమునందు, నీసమంతయుఁ బుణ్యంబుఁ జేసి యెఱుఁగ
వార్ధకంబున నిం కేల వట్టితొడుసు, కృష్ణు దర్శింప కున్న నాకేమి చిక్కు. 28
(2. 109)

మనుచరిత్రమునందు:—

సీ. తీర్థసంవాసు లేతెంచినా రని విన్న నెదురుగా నేఁగు ద వ్వెంత యైన
నేఁగి తత్పదముల కెరఁగి యింటికిఁ దెచ్చుఁ దెచ్చి సద్భక్తి నాతిథ్య మిచ్చు
నిచ్చి యిష్టాన్న సంతృప్తులఁగాఁ జేయుఁ జేసి కూర్చున్నచోఁ జేర వచ్చు
వచ్చి యిద్ధరఁ గల్గువనధిపర్వతసరిత్తీర్థమాహాత్మ్యము లెలియ నడుగు. (1. 57) 29

నరసింహపురాణమున:—

సీ. పా. ఏ దేవులీల లై యొసఁగుజగంబులు సృష్టిరక్షాసమాపేక్షఁ బరఁగు. (2. 30) 30

ఆముక్తమాల్యదయందు:—

చ. హితులు భిషగ్గ్రహజ్ఞబుధబృందకవీంద్రపురోహితుల్ హితా
హితులు ధనార్జనాదినృపకృత్యనియుక్తులు వెండి కేవలా
హితులు దశాదశార్పితసమృద్ధరమాచర[1]ణోప్సు లౌట నా
హితమును నట్లు కాఁ జతురవృత్తిఁ జరించుట నీతి జేనికిన్. (4. 273) 31

సుభద్రాపరిణయమునందు:—

తే. చెఱకువిలుకానిబారికి వెఱచి నీదు, మఱుఁగుఁ జొచ్చితిఁ జేపట్టి మనుపు నన్నుఁ
బ్రాణదానంబుకన్నను బ్రహ్మము గలదె, యెఱుఁగవే ధర్మపరుఁడవు నృపకుమార. 32
(1. 158)

ఎడవల్లి పర్వతన్న చాటుధార:—

మ. రణరంగంబున సీశితాసి యరినోరం బూరి గైకొన్నఁ దా
నణుమాత్రంబును వానిపైని దెగ దాహా చిత్ర మూహింపఁగాఁ
ద్వ్రణమే కావలె దారికట్టు మొన క ట్టిద్ధారుణీమండలీ
త్రుణుత ప్రాభవ కందనోలిపురగోపాలా త్మనూవల్లభా. 33

1 ణేచ్ఛు (పూ. ము).

ఋత్వసామ్యవళులు. 6.

తే. వత్రుప్రవలు చెంది తమలోన వ్యంజనంబు, లన్నియునుగూడు ఋత్వసామ్యవళులనఁగ
వృష్ణివంశాబ్ధిసోముఁడై పృథివిఁ బుట్టి,మృతునిఁ గావించెఁ గంసునిఁ గృష్ణుఁడనఁగ. 34

విష్ణుచిత్తీయమునందు:—

సీ. గీ. తిరుగుదు రయారె సురపురి సురల మఱిగి, బహుళహాలహాలభరితకల్బరిగనగర
నగరపురవరపరివృఢజవనయవన, పృతన భవదసి ననిఁ దెగి కృష్ణరాయ.(1-41) 35

అందే:—

మ. గృహసమ్మార్జనమో జలాహరణమో శృంగార[1]పల్యంకికా
వహనంబో వనమాలికాకరణమో వాల్లభ్య[2]లభ్యధ్వజ
గ్రహణంబో వ్యజనాతపత్రధృతియో ద్రాగ్దీపికారోపమో
సృహరీ వాదము లేల లేరె యితరుల్ సీలీలకుం బాత్రముల్. (2. 91) 36

వృద్ధివళులు. 7.

క. తలకట్టులపై సంస్కృత,ములఁ గదియుపదాదివక్రములకు వరుసతో
నెలకొనువక్రతమంబుల, కిల నుభయముఁ జెల్లుచుండు వృద్ధివళు లనన్. 37

తే. ఇభభయవిదార సర్వలోకైకవీర, అఖిలభువనప్రశస్త జితైణహస్త
ఉదధిజాశ్రితవక్ష భక్తౌఘరక్ష, హతపరానీక నందవ్రజౌక యనఁగ. 38

ఏత్వమునకు విష్ణుచిత్తీయమునందు:—

మ. గురుగుం జెంచలి తుమ్మి లేఁదగిరిసాకుం దింత్రిణీపల్లవో
త్కరముం గూడఁ బొరంటి నూనియలతోఁ గట్టావికుట్టారికో
గిరము [3]త్మెక్కి తమిం [4]బసు ల్పొలము వోఁ గ్రేపుల్ మెయి న్నాక మేఁ
కైరువుంగుంపటిమంచ మెక్కిరి ప్రభుత్వైకాప్తి రెడ్లజ్జడిన్. (4-134) 39

ఐత్వమునకు విరాటపర్వమునందు:—

ఉ. ఆకమలాక్షిరూపమహిమాతిశయంబు మనోహరంబు భో
గైకపరాయణు ల్పురుషు లంగజుఁ డప్రతిమానచేష్టిత
స్వీకృతలోకుఁ డట్లగుటఁ జేటు పురంబునవారి కెమ్మెయిన్
గా కెటు లుండు నిట్టియవగాఢపుఁబొత్తు మనంగ వచ్చునే. (3-32) 40

1 పర్యంకికా (ప). 2 తార్క్ష్యధ్వజ (ప). 3 మేసి (వా). 4 కొమ (వా).

ఓకారమునకు భాస్కరరామాయణమునందు:—

గా. నీకంఠార్పితకాలపాశము శిరోనిర్ఘాతపాతంబు లం
కాకస్సంచయకాళరాత్రి గళబద్ధోదగ్రకాలహి క
న్యాకారాగతమృత్యు వీజనకకన్య న్వేగ నొప్పించి లో
కైకత్రాణుని రాముని౦ గనుము నీ కీబుద్ధి గా కుండినన్. (సుం. ప. 448) 41

ఔకారమున కయ్యల[1] రాజు రామభద్రుని చాటుధార:—

క. రాజమనోజా విద్యా, భోజా దీనార్థికల్పభూజా రిపుసం
ఙ్ఞాజా వైభవవిజితబి,డౌజా రవితేజ గుత్తియప్పలరాజా. 42

ఇవి యేడును స్వరయతిభేదంబులు.

వ్యంజనాక్షరవిరతులు.

సీ. క్రమమునఁ బ్రాణి వర్గజ బిందు తద్భవవ్యాజ విశేషసమాహ్వయములు
మహి ననుస్వారసంబంధానునాసికాక్షర మువిభక్తి ముకారయతులు
మొగి మవర్ణవిరామములు ఋజు ప్రత్యేక భిన్నైకతరము లభేదవిరతు
లోలి నభేదవర్గోష్మవిశ్రాంతులు సరస సంయుక్తవిశ్రామములును

తే. గరిమ నంత్యోష్మసంధి వికల్పసంధి, విరమములు నాఁగ వ్యంజనాక్షరవిరతులు
నిఖిలసుకవిప్రయోగము లెన్నుమకి చూడ, నేకవింశతిభేదంబు లెఱుఁగ వలయు. 43

ప్రాణివిరామములు. ౮.

తే. ప్రాణములు నాఁగ స్వరసమాహ్వయము లయ్యె
నవి కలిమిఁజేసి హల్లులు ప్రాణులయ్యెఁ
బొల్లుహల్లుల నచ్చులు పొందకునికిఁ
బ్రాణు లని పల్కఁ గూడదు వాని నెందు. 44

తే. వ్యంజనంబులు స్వరమైత్రి వలనఁ దమకుఁ, దాము ప్రాణివిరామాభిధానములను
జెంది మూఁడు తెఱంగులై చెల్లుచుండు, వాని నెఱుఁగక కృతిసేయ వలను గాదు.

. చెలఁలు తలకట్లు నాచా, ఫులు నైత్వోత్వములు మిత్రములు గుడిగవయుఁ
[2]సుడిగవయు నేత్వయుగమును, జెలు వగుచట్టములు ద్వివిధశృంగాత్వమ్ముల్. 46

---

1 విటరాజు రామభద్రుని (వా); బలరామభద్రుని (ప). 2 సుడి (ప); సుళి

సీ. కలశాబ్ధిగంభీర కాంచనాచలధీర కాళియోరగవైరి కైటభారి
కైలాసపతిమిత్ర కౌశికస్తుతిపాత్ర కిల్బిషాద్రిసురేంద్ర కీర్తిసాంద్ర
కీలాలరుహనాభ కృష్ణజీమూతాభ కృతవర్మతో నేఁగి కేలఁకు లాఁగి
కెరలి చైద్యుఁడు సూడఁ గేకయు ల్గొనిమాడఁ గుండిజేశునిపట్టిఁ గూడ ముట్టి
తే. కూర్మి వలకేల సింగంపుఁగ్రొందమలీలఁ, గొని శతాంగంబుపై నుంచి కోర్కె మించి
ద్వారకకు వచ్చునీవైభవంబుఁ బొగడ, శక్యమే యనఁ గాకు లక్ష్యంబు లయ్యె. 47

వర్గజయతులు. 9.

ఆ. శబ్దసూత్రములను జగతి నేకస్థాన, సంభవంబు లగుచు సంధివేళఁ
గలసవర్ణసంజ్ఞఁ దలపోసి యతులకుఁ, గూర్ప వచ్చు మఱియుఁ గొన్నికృతుల. 48
క. తమతమయనునాసికవర్ణములు విడిచి వెనుకలిపులు నాల్గును దమలోఁ
దమకు [1]నర లేక నిలిచిన, నమరాహితదమన వర్గయతు లనఁ బరఁగున్. 49
ఆ. కంధిమధ్యగేహ ఖండితారిసమూహ, ఖంజనాభదేహ గానమోహ
గరుడపక్షివాహ ఘనవాహజస్నేహ, భర్గవినుత యనిన వర్గయతులు. 50
వ. తక్కిననాలుగువర్గములకు ఈలాగుననే తెలిసికొనునది. 51

బిందుయతులు 10.

క. పనిఁ బూని నిలుచుఁ దమతమ,యనునాసికములకు బిందుయతులను వెనుకన్
గనుపట్టు నాల్గులిపులను, బెనుసున్నలు డాసి తమకుఁ బిఱుఁదఁ గదియుచోన్. 52
తే. జ్ఞానవేద్యాయ తప్తకాంచనవిభూష, ణాయ మేచకవర్ణకంఠప్రియాయ
నగధరాయ నమోస్తు సౌందర్యవిజిత, మనసిజాతాయ గోపడింభాయ యనఁగ. 53

తద్భవవ్యాజవిశ్రమములు. 11.

సీ. విజ్ఞానమునకు భావింప విన్నాణంబు విజ్ఞాపనమునకు విన్నపంబు
సంజ్ఞకు సన్న యజ్ఞమునకు జన్నంబు నాజ్ఞప్తి కానతి యాజ్ఞ కాన
యని యిట్లు సంస్కృతవ్యవహారమధ్యావసానంబుల ద్వితీయసరళమునకు
నడుగునఁ గలతాలుజానునాసికములు తద్భవంబున ద్రుతత్వంబు గాంచి
తే. వెలయుటను దద్భవవ్యాజవిశ్రమమున, జరిగి నణలకు రెంటికి జ్ఞా తనర్చు
జ్ఞానిచేతోంబుజాతశోణకర యనఁగ, జ్ఞాతివిద్వేషినృపనాశనకర యనఁగ. 54

గణితమునందుఁ బాపులూరి మల్లన్న:—

ఉ. శ్రీనిధి యైనశివ్వనను జిమ్మననున్ మఱి సూర్యదేవునిన్
ధీనిధిఁ బోలనార్యులను దేజమునన్ రవితుల్యు లైనయా

1 నెరి (వా).

సూనుల నల్వురం బడసె సూరిజనస్తుతసత్యభారతీ
జ్ఞానులఁ బద్మగర్భవదనంబులు నాలుగుఁ బోలె వారలన్. 55

విశేషవళులు. 12.

తే. ప్రౌఢకవులు కొందఱు జ్ఞకారంబునకును, బ్రథమవర్గంబుతొలియక్కరములునాల్గు
నిడుదురు ప్రబంధముల నొక్కయెడ విశేష,వళులనుచుసోమయాజులువాడుకతన.

శాంతిపర్వమునందు:—

క. జ్ఞానము కేవలకృప న,జ్ఞానికి నుపదేశవిధిఁ బ్రకాశము సేయం
గా నది సకలధరిత్రీ, దానంబునకంటె నధికతరఫలద మగున్. (4-255) 57

అనుస్వారసంబంధయతులు. 13.

ఆ. ఆదిపూర్ణయుతము లై టతవర్గాక్షరములు తుదకు గలుగువ్రాలు దక్కఁ
బొసఁగు నొకటి కొకటి భువి ననుస్వారసం,బంధయతులు నాఁ బ్రబంధములను. 58

మనుచరిత్రమునందు:—

శా. శీలంబుం గులము న్శమంబు దమముం జెల్వంబు లేఁబ్రాయముం
బోలం జూచి యితండు పాత్రుఁ డని యేభూపాలుఁ డీవచ్చినన్
సాలగ్రామము మున్నుగాఁ గొనఁడు మాన్యక్షేత్రము ల్వేఁడ్కచం
ద్రాలం బండు నొకప్పుడుం దఱిఁగ దింట్లం బాడియుం బంటయున్. (1-55) 59

రావిపాటి తిప్పరాజు చాటుధార:—

మ. సరిచేసై రిపు డేల భాస్కరులు భాషానాథపుత్రా వసుం
ధరనం దొక్కఁడు మంత్రి యయ్యె [1]వినుకొండ న్రాయయామాత్యభా
స్కరుఁడో యా నయితే సహస్రకరశాఖ ల్లే వదే యున్న వే
తిరమై దానము సేయుచో రిపుల హేతి న్వ్రేయుచో వ్రాయుచో. 60

ఆముక్తమాల్యదయందు:—

మ. దవ[2]ధూమంపుతమంబుగాఁ దమరసద్రవ్యంబు పంకేజబాం
ధవభానుప్రతతుల్ హరింపఁ గుయి వెంట న్వెళ్లుహూన్యోరుసూ
పవితానంబులఁ జూడఁజూడఁ బుడమిం బాటిల్లి పై విష్వ లై
యవసం బంచుల నాడఁగా నెగసె వాత్యాళి న్రజశ్చక్రముల్. (2-48) 61

---

1 వినికొండ (వా). 2 ధూమంబుతమంబు (వా).

అనునాసికాక్షరయతులు 14.

తే. అల ద్రుతంబునకును మధ్యమానునాసి, కమునకును జెల్లు ననుసాసికయతు లనఁగ
డాపలను బూర్ణములు గల్గుటతడఢలును, దథదధలును గ్రమంబున దానవారి. 62

క. మనుసంతతిమండన భం,డనసిర్జితకార్తవీర్యనరనాయకఖం
డన పఙ్క్తిస్యందననం,దన చందనచక్రవారణాలసత్కీర్తీ. 63

కిష్కింధాకాండమునందు:—

క. బలవంతుఁ డైనవాలికిఁ, దలఁకుచుఁ గిష్కింధ వెడలి త్వరతో నలుది
క్కులకుం బాఱి మహీమం,డలమెల్లను జూచినాఁడ నాఁడు నరేంద్రా. (ప. 614)

రాజశేఖరచరిత్రమునందు:—

మ. కలమాన్నంబు ఘృతంబుఁ బాయసము శాకవ్రాతముల్ పిండివం
టలు బాల్తేనియ జున్ను వెన్న యిడి యాన్నాలుక్కెర ల్చక్కెరల్
ఫలము ల్పానకము ల్రసాయనము లంబ ళ్లారుబిం డ్లూరుగా
యలు బజ్జు ల్దధిపిండఖండములు నం దావిర్భవించె న్వెసన్. (2-127) 65

పరమయోగివిలాసమునందు:—

సీ.పా.నిగమచోరకుని ఖండించినయలంతయో యబ్ధిలోఁగిరి మోచినట్టియలఁతో.(2-104)

చిత్రభారతమునందు:—

తే. నకులసహదేవులార భండనపటిష్ఠులార సౌందర్యలక్ష్మీకుమారులార
పోయితిరె మీరు నేఁడు నాపొందు విడిచి,యనుచు విలపించు నలుదిక్కులాలకించు.

హరిశ్చంద్రోపాఖ్యానమునందు:—

సీ. పా. పల్లవారుణజటాపటలభారముతోడ నవ్యపలాశదండంబుతోడ. (1-8) 68

మువిభక్తియతులు. 15.

తే. పున్నపుంసకతత్సమంబులకడపలఁ, దత్సమాంధ్రదేశ్యశబ్దములతుదలఁ
గదిసినమకారశృంగముల్ కావ్యములను, బొసఁగుమువిభక్తియతులనఁబుధులకు.

తే. పుష్కరము సూక్ష్మమధ్యమముగ నొనర్చి, ఫుల్లపంకేరుహము వక్త్రముగ నొనర్చి
బొండుమల్లెలు దరహాసముగ నొనర్చి, భోజనృపనందనను నిక్కముగ నజుండు. 70

ఆదిపర్వమునందు:—

క. ఎట్టివిశేషకులంబునఁ, బుట్టిన సదసద్వివేకములు గలిగినఁ దాఁ
గట్టినకర్మఫలంబులు, నెట్టన భోగింపకుండ నేర్తురె మనుజుల్. (5-58) 71

ముకారయతులు. 16.

క. హెచ్చరికను బుధబుధులకు, నచ్చపుమాకొమ్ములే మహాకవులాదిన్
మెచ్చులుగ నిలిపి రచ్చట, నచ్చటను ముకారయతు లటంచును గృతులన్. 72

వసంతవిలాసమునందు:—

క. అత్తఱి విటనాగరకులు, చిత్తమున వసంతకేళి చిగురొత్తంగా
మొత్తములు గట్టి తెచ్చిరి, ముత్తెపుఝల్లరులతోడిబుఱ్ఱటకొమ్ముల్. 73

శ్రీరంగమాహాత్మ్యమునందు:—

చ. పరిచరుఁ గాఁగ నేలె నిరపాయచరిత్రునిఁ బాపకానన
స్ఫురదురువీతిహోత్రుని సముజ్జ్వలమేరుసమానగాత్రునిన్
బరమపవిత్రునిన్ మునిసుపర్వపరస్తుతిపాత్రుని న్మనో
హరఫలశేముషీకబళితాంబుజమిత్రుని వాయుపుత్రునిన్. 74

హరిశ్చంద్రకథయందు:—

ద్విపద. ముందు మీ రెఱిఁగినభూతలాధీశు, లందు రాజ్యంబుఁ బోనాడి క్రమ్మఱను.75

మవర్ణవిరామములు. 17.

సీ. మర్దితదైత్యసంయమిమనోజ్ఞాదిత్య మహితమేఘాభ సంరక్షితేభ
మాయాప్రవర్తి సంలబ్ధనిర్మలకీర్తిమణిహార సురవశంవదవిహార
మందరస్థైర్య వంశనినాదచాతుర్య మాభూప యౌవతిపుంషండరూప
మంజులస్వాంత కంసధరావరకృతాంత స్మరహరారాధ్య సింహానిభమధ్య

తే. యనుచుఁ జరమానునాసికంబునకు నిట్లు, గ్రాలుఁ గృతుల మవర్ణవిరామము లన
దండిసున్నలు దాపల నుండెనేని, వెలుచ నంతస్థములు నూష్మములును గృష్ణ. 76

భీమనచాటుధార:—

చ. గరళపుముద్ద లోహ మవగాఢమహాశనికోట్లు సమ్మెటల్
హరునయనాగ్ని కొల్మి యురగాధిపుకోరలు పట్టుకార్లు ది
క్కరటికిరంబు దాయి లయకాలుఁడు కమ్మరి వైరివీరసం
హరణ[1]గుణాభిరాముఁ డగుమైలమభీమనఖడ్గసృష్టికిన్. 77

అనంతునిఛందమునందు:—

తే. యరలవలు శషసహలును నాదిబిందు, యుతము లై మకారవిరామయుక్తిఁ దనరు
మారుతాత్మజుఁ డరిదిసంయమి యనంగ, మదనజనకుఁడు దనుజసంహారుఁ డనఁగ. 78

(1-117)

---

1 రణాభిరాముఁడగు (వా).

ఋజుయతులు. 18.

తే. మొదలియంతస్థవర్ణంబు తుదిని బొదలు, సూక్ష్మమును ఋజుసంజ్ఞచే నొకటొకటి
యతు లగు నపారశౌరసంహార యనఁగ, హరముఖార్చితపాదతోయజ యనంగ. 79

ప్రత్యేకయతులు. 19.

తే. ఉత్తరపదాద్యలిపి లోప మొదవ కుండు, తఱిని బ్రత్యేకయతి నాఁగఁ దనరుచుండు
నరయ శార్ఙ్గంబు హరిచేతిదియు నాఁగ, దివ్యచాపంబు శౌరిచేతిది యనంగ. 80

భిన్నయతులు. 20.

తే. గుడుసుపైఁ గ్రియనడుమ నాగుడుసు వచ్చి
భిన్నయతి యగు రానిచోఁ బెఱయతి యగు
నైదను లచ్చిని హరి ధరియించె ననఁగ
రిపుల నెల్లను బోర హరించె ననఁగ. 81

విజయవిలాసమునందు:—

ఉ. చిత్తజుఁ దల్లి తూపు మొనఁ జేసినఁ జేయఁగ నిమ్ము పై ధ్వజం
బెత్తిన నెత్తనిమ్ము వచియించెదఁ గల్గినమాట గట్టిగా
నత్తరళాయతేక్షణకటాక్షవిలాసరసప్రవాహముల్
కుత్తుకబంటి తామరలకుం దలమున్కలు గండుమీలకున్. (3-15) 82

అందే:—

ఉ. చెట్టతనంబునన్ జనకుజీవన మంతయుం వెల్లి వుచ్చి తోఁ
బుట్టినయా పెయి[1]ల్వ్రెఱచి పుట్టినబిడ్డనికిం బగైన నీ
యిట్టినిశాటకృత్యమున కెవ్వఁడు రోయక సమ్మతించు నీ
వెట్టిప్రదోషవేళ జనియించినవాఁడవొ గాక చంద్రమా. 83

పెఱయతి.

ఆగమము రానందులకు శ్రీరంగమాహాత్మ్యమునందు:—

ఉ. గందపుఁగొండనెత్తములఁ గందువమేలిమితీవయిండ్లలోఁ
గ్రిందలిరాకుపాన్పున సుఖించి నితాంతరతిశ్రమంబునుం
జెందిన[2]చెంచుగుబ్బెతలచెక్కులఁ జిమ్ముజవాదివాసనల్
విందులు సేయుచు న్మెలఁగు వేకువఁ గోమలగంధవాహముల్. 84

---

1 చెఱచి (వా). 2 చంచు (ప).

ఏకతరయతులు. 21.

తే. మహిని రేఫాక్షరంబును మఱి శకారాంగ
నామకఱకారమును సవర్ణంబు లయ్యెఁ
గావ్యములయందు నొకటి కొక్కటి గలయక
దమకుఁ దా మయి యగు నేకతరయతు లన. 85

ఆ. ర్వార బాలకృష్ణ రచ్చలగమిఁ గూడి, త్రాఁగ యనుచు నిన్ను ఱవ్వఁబెట్టు
వాండ్రయిండ్ల కేఁగి వా దేల దెచ్చెద, వనిన నేకతరము లై పొసంగు. 86

అభేదవిరతులు 22.

తే. వేదముఖమున వబయో రభేద యనుట, వలన వబ లొక్కటొక్కటి నిలుచు విరతి
కవని లడలకు ళళలకు నట్లు కలిమిఁ, జేసి తమలోన నివియును జెల్లుచుండు. 87

ఆ. వసుమతీకళత్ర బకక్షైత్ర గానక, లాలసత్కలాప[1]డంభ గోప
లలితదేహ పింగళపురదక్షిణగేహ, యన నభేదవిరతు లప్రమేయ. 88

ఆదిపర్వమునందు:—

చ. నుతజలపూరితంబు లగునూతులు నూఱిటికంటె సూనృత
వ్రత యొకబావి మేలు మఱి బావులు నూఱిటికంటె నొక్కన
త్క్రతు వది మేలు తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొకసూనృతవాక్యము మేలు చూడఁగన్. (4-94) 89

ఆరణ్యపర్వమునందు:—

చ. ప్రతిబలదర్పభంజనుఁడు పార్థుఁడు దారుణబాణవర్షము
న్నతి నలిధీరుఁ డై కురిసినం బరముండు మహాంబువృష్టి ప
ర్వతము [2]గ్రసించునట్లు తనబాహుల వాని గ్రహించి పోర న
క్షతతనుఁ డయ్యె వాని నతిగర్వితుఁ బార్థుఁడు చూచి యాత్మలోన్. (1-311) 90

భీమన చాటుధార:—

చ. *బిసరుహగర్భు[3]వ్రాఁతయును విష్ణునిచక్రము వజ్రివజ్రముల్
జెసలను రాముబాణము యుధిష్ఠిరుకోపముఁ గాలుదండముల్

---

1 డంబ (పూ. ము). 2 గ్రహించు (పూ. ము.) 3 శాపమును (వా);
పాశమును (ప).

* పాఠాంతరము.

చ. బిసరుహగర్భువ్రాఁతయును విష్ణునిచక్రము వజ్రివజ్రముల్
దశరథసూనుబాణమును ధర్మజుకోపము మానిశాపముల్

[1]మసకపుపాముకాటును గుమారునిశక్తియు మానిరోషముక్
బసవనిరౌతుశూలమును బండితవాక్యము రిత్త వోవునే. 91

చమత్కారమంజరియందు:—

ఉ. బ్రంగరుదుప్పటంబు వలెవాటుగ నొప్ప హసన్ముఖాబ్జుఁ డై
రింగున నారిఁ గోల నమరించి తటాలునఁ ద్రుంచె నాధను
శ్చంగుఁడు గోపయావతభుజంగుఁడు మోచితసంగుఁడుం గృపా
పాంగుఁడు దృప్తదర్పబలభంజనయంత్రము మత్స్యయంత్రమున్. 92

తే. పెద్దళాకును దనకు నభేద మగుట, లళలకు నభేద మట్లన కలుగుకతన
క్షితిని మూఁడవసరళంబు యతులఁ బ్రాస, ములను లఘ్వలఘులకారములకు నిలుచు.

అనంతుని ఛందమునందు డళలకు:—

క. కాకుస్వరయతి యగు నితఁ, డ్డే కదలక జలధిఁ బవ్వళించె ననఁగఁ బ్రి
శ్నాకలితదీర్ఘమున నితఁ, డ్డే కవ్వడిరథముఁ గడిపె నిమ్ముల ననఁగన్. (1-95) 94

లళలకు నాదిపర్వమునందు:—

చ. అలసత నోరఁగాఁ దరుణి యమ్మునిపుంగవుప్రోల నున్నయా
మిళితసుగంధబంధురసమీరవశంబునఁ దూలి బాలపై
వలు వెడల న్బయల్పడియె వల్దకుచంబులుఁ గటియుగ్మముక్
ల్లలితకృశోదరంబుఁ దరళత్రివళీయుంతరోమరాజియుక్. (4-42) 95

నిర్వచనోత్తరరామాయణమునందు:—

శా. చేసేతం బృథివీశు లందుకొనఁ గాశీపుణ్యతోయంబునక్
జేసె న్మజ్జనముం గుటంబున హరించెక్ బల్లవోర్వీశును
ల్లాసం బైతగ ఫాలలోచనములీలం గట్టెఁ గావేరి వే
లాసాధ్యాఖిలదిఙ్ముఖుండు కలికాళక్ష్మావిభుం డల్పుఁడే. (1-26) 96

పారిజాతాపహరణమునందు:—

మ. అలినీలాలక నీవు నీపతి రహస్యక్రీడ వర్తించువే
ళ లతాంతాయుధుసంగరంబునకు నుల్లాసంబు గల్పించును
జ్జ్వలదీపాంకుర మైరతిశ్రమతనూసంజాతధారాళఘు
ర్మలవంబుల్ దొలఁగింపఁగా సురటిమై రంజిల్లు నిచ్చారతిక్. (1-60) 97

మసకపుపాముకాటును గుమారునిశక్తియుఁ గాలదండముక్
[1]తెకంటిమంటయును బండితవాక్యము రిత్త వోవునే.

అభేదవర్గయతులు. 23.

క. తన కరలేని[1]బకారం,బునకు స్వవర్గజము లైన మొదలిలిపులరెం
టను బైలిఫి నొకటను వా, యనుప్రాయి యభేదవర్గయతి నా నెనయున్. 98

ఆదిపర్వమునందు:—

ఉ. ప్రల్లదుఁ డైనయొక్కకులపాంసను చేసినదానఁ దత్కులం
బెల్లను దూషితం బగుట యేమి యపూర్వము కావున న్మహీ
వల్లభ తక్షకాధముని నెపంబున సర్పము లెల్ల నగ్నిలోఁ
ద్రెళ్లఁగ సర్పయాగ మతిధీయుత సేయుము విప్రసమ్మతిన్. (1-126) 99

అందే:—

క. ఉరగకళేబర మంసాం,తరమునఁ బడి వ్రేలుచునికిఁ దలఁపక యచల
స్థిరుఁ డై పరమధ్యానో, పరతేంద్రియవృత్తి నున్నవాని శమీకున్. (2-172) 100

ఆరణ్యపర్వమునందు:—

క. కోరి యనేకయుగంబు ల,పారతపోయుక్తు లైనవారికిఁ బడయన్
దూరము నీసభ [2]మఱిసీ, కారుణ్యమునంతకంటెఁ గడుద వ్వొందున్. (1-371) 101

ఫకారమునకు సాంబోపాఖ్యానమునందు:—

క. మురసంహరునాటోప, స్ఫురణమ్మునకున్ సదాశివుం డైన రణ
స్థిర నిలువఁ గలఁడె బాణా,సురునకుఁ దోడుపడ వచ్చి సొలయుట వినరే. 102

ఆదిపర్వమునందు:—

మత్తకోకిల. ధీరు లీ ధృతరాష్ట్రపాండు లతిప్రశస్తగుణు ల్వసి
ష్ఠోరుకీర్తులు నాకు నిద్దఱు నొక్కరూప తలంపఁగా
భూరు వా రనునట్టిబుద్ధిఫిభేద మెన్నఁడు లేదు గాం
ధారిపుత్రశతంబునందుఁ బృథాతనూజులయందునున్. (8-29) 103

ఊష్మవిశ్రాంతులు. 24.

తే. అంత్యవర్ణంబుఁబాసి యూష్మాక్షరంబు,లూష్మవిశ్రాంతు లనఁ జెల్లు నొకటి కొకటి
శతమఘోపలభూసానుషంగ యనఁగ, షడ్జయుతవేణునాదప్రసంగ యనఁగ. 104

సరసవళులు 25

క. హాయ లత్వమునకు|శషసలు, నయవర్తన చఛజఝులకు|నలి మధ్యమవ
ర్గయుతానునాసికము ని,శ్చయముగ ద్రుతమునకుఁ|జెల్లు సరసవళులనన్. 105

తే. హరిహయాదిసురాధ్యక్ష అంబుజాక్ష, యతిజనమనోంబుజవిహార అఘవిదూర
నరకదైత్యవిరోధి ఘృణాపయోధి, యనఁగ సరసాఖ్యవళ్యుదాహరణము లగు. 106
తే. శకటదానవసంహారి చక్రధారి, షట్పదశ్యామమూర్తి స్వేచ్ఛాప్రవర్తి
స్వర్ణపటపరిధాయి భుజంగశాయి, కరుణ నను బ్రోవు మన నయ్యె సరసవళులు. 107

సంయుక్తవిశ్రామములు. 26.

ఆ. ఒకటి రెండు జడ్డ లుండెడువర్ణంబు, విశ్రమస్థలమున వెలసెనేని
యవల దాని కెద్ది యైన సంయుక్తవి, శ్రామసంజ్ఞచేఁ బొసంగుచుండు. 108
తే. క్ష్మాధరం బాతపత్త్రంబుగా ధరించె, క్ష్మాకుమారుని బోరను సంహరించె
క్ష్మారుహంబునకై నిలింపపతి నొంచెఁ, జక్రి యనిన సంయుక్తవిశ్రామములగు. 109

యతినియతి

క. ఏకపదంబున విరతు ల, నేకంబులు గలిగి యుండునేని పదాదిం
జేకొన్నలిపియె యన్నిటఁ, బ్రాకటముగ నిలుచు సీసపదములఁ దక్కన్. 110
ఆ. ఒక్కపదములోనఁ బెక్కువిశ్రమములు, జఱుగుచోట మొదల జడ్డ లున్న
నడుగు వెడలఁదనుక నం దొక్కటియెకాని, యుండ దొకటనదియుం నొకటనిదియు.
జయభద్రరగడ:—

క్ష్మాపుత్రి కాలోల క్షమనీయగుణజాల, ఘననీల యని చెప్పఁగా బహువిరతు లొప్పు
క్ష్మాపాలకలలామ కంధిగర్వవిరామ, సంగ్రామభీమ యన మహిని రెంటికిఁ దప్పు. 112
తే. ఒంటియడుగున బహుయతు లుండునపుడు, నడుమ నొకదాన జమిలివర్ణంబు గదియ
నందుఁ జరణాదికి సవర్ణమయ్యె నెద్ది, దానికయ నిల్పు విరతి ముందరను గృతుల.
విజయమంగళరగడ:—

వైరిమదతమఃపతంగ స్వజనపోషితాంతరంగ
వ్రజవధూభుజంగ యనఁగ వలయుఁ బెక్కు వడులయెడల
దారితక్షమాకుమార ద్వారకాపురీవిహార
వ్యాససన్నుతప్రచార యనఁగఁ దప్పకడకు వెడల. 114

అంతోష్మసంధివడులు 27.

పాణినీయసూత్రము:—

సూ. ఝయో హోఽన్యతరస్యామ్.

వృ. ఝయః పరస్య హస్య పూర్వసవర్ణో వా స్యాత్. వాక్ హరిః, ఘోషవత్త్వాది
గుణవతో హస్య వర్గచతుర్థః పూర్వ సవర్ణ స్స్యాత్. వాగ్ఘరిః.

సీ. కైరవకామధుగ్ఘరవాహకవికుంద హైరణ్యగర్భవాగ్ఘరిసబృంద
డిండీరభోగిరాడ్ఢిమశైలకైలాసహారిధవళాంబురుడ్ఢరినివాస
ద్వైపాశ్వసురసరిద్ధీరముక్తాకాశహారిచందసైణభృద్ధ్రావిసీశ
హారదప్రాక్కుబ్జాస్తికంబుక్షీరహాలధరశారదాభ్రయపటీర
తే. పాండుసత్కీర్తి యని యిట్లు వర్ణహల్లు, పొల్లులకుఁ బైహకారంబు పొందునపుడు
కంధిబంధన యంత్యోష్మ సంధివిరమ, ణాఖ్యచే దాని కెయ్యెది యైనఁ జెల్లు. 115

వికల్పవిరమణములు. 23.

పాణినీయసూత్రము:—

సూ. యరో నునాసికే నునాసికో వా.

వృ. యరః పదాన్తస్యానునాసికే పరే అనునాసికో వా స్యాత్. ఏతన్మురారిః, ఏత ద్మురారిః, మయటి నిత్యమ్ వాచ్యమ్, చిన్మయః.

తే. వ్యాకరణసూత్రముల సంధు లతుకునపుడు, రెండువిధముల రూపంబు లుండెనేని
వసుధ నయ్యక్కరముల కవ్వల వికల్ప, సంధి విరమణ మన రెండు సాగుచుండు. 116
తే. నందసుకుమార గూఢపాన్మదవిహార, దళితశిశుపాల గోత్రభిన్మణివినీల
నాగపర్యంకశాయి సన్మార్గయాయి, ధాతృనుతనామ యోగిహృన్మధ్యధామ. 117

[1]ఆదిపురాణమునందు:—

మ. ఒకనాఁ డిందుధరుండుఁ బార్వతియుం లీలోద్యానకేళీసరి
న్నికటానేకవనప్రదేశముల దైతేయేంద్ర కన్యాప్సరో
నికురుంబంబులు పారిజాతకుసుమానీకంబు పైఁ జల్ల ద
ర్పకబాణంబుల కెల్ల నెల్ల యగుసౌభాగ్యంబు శోభిల్లఁగాన్. 118

మనుచరిత్రమునందు:—

మ. అకలంకౌషధసత్త్వముం దెలియ మాయాద్వారకావంతికా
శికురుక్షేత్రగయాప్రయాగములనే సేవింప కుద్దండగం
డకవేదండవరాహవాహరిపుఖడ్గవ్యాఘ్ర మిమ్మంచుకొం
డకు రా జెల్లునె బుద్ధిజాడ్యజనితోన్మాదుల్గదా శ్రోత్రియుల్. (2. 16) 119
తే. హలధరానుజ మయటి నిత్య మ్మటంచుఁ, బలుకువాక్యంబుచే మయపదము గూడు
నప్పు డనునాసికంబె నిత్యమయి నిల్చు, నలినలోచను మేను చిన్మయ మనంగ. 120

ఇవి వ్యంజనాక్షరవిరతిభేదంబులు.

---

1 ఆదిత్యపురాణము (ప) ఇది సోముని ఉత్తరహరివంశములో ఉన్నది. ఇందు ధరోపాఖ్యానమందు మొదటిపద్యము.

ఇఁక నుభయవళు లెట్టివనిన వివరించెద.

సీ. సర్వేశ యుష్మదస్మచ్ఛబ్దయతులును బరరూపవిరతులు ప్రాదియతులు
వెండి నిత్యసమాసవిశ్రాంతి దేశ్యనిత్యసమాసనిత్యాభిధానములును
రాగమసంధివిభాగనామాఖండపంచమీవికృతివిభక్తియతులు
కాకుస్వరప్లుతాక్షరయుగవిశ్రామములు నన నుభయాఖ్య వెలయువళులు
తే. క్రమత శబ్దానుశాసనప్రభృతిపూర్వ, కవిజనంబులకృతుల లక్ష్యములకలిమిఁ
బదియు రెండువిధంబులై పరఁగుచుండుఁ, దద్విధంబులు దెలియంగఁ దగుముకుంద.

1. యుష్మదస్మచ్ఛబ్దయతులు

క. క్షితి నస్మద్యుష్మత్పద, యతు లనఁ గావ్యముల యుష్మదస్మచ్ఛబ్ద
ద్వితయమునకుఁ బైఁ బ్రాణము, లతికిన నుభయంబుఁ జెల్లు నభయవిహారా. 122

సాంబోపాఖ్యానమునందు:—

క. చతురానననందన ది, వ్యతపోధనవర్య యుష్మ ద్దాగమనమునన్
గృతకృత్యుఁడ నైతిని నే, నతిపావన మయ్యె నస్మదన్వయ మెల్లన్. 123

అథర్వణాచార్యులవిరాటపర్వమునందు:—

ఆ. ధర్మతనయ యుష్మద్దాజ్ఞానిగళవిని,బద్ధ మగుచుఁ జిక్కువడియెఁ గాక
విజయమత్తగజము విడివడ్డచో నడ్డ, పాటు గలదె విష్టపత్రయమున. 124

ఆదిపర్వమునందు:—

క. ప్రస్తుతఫణిసత్రభయ, త్రస్తాత్ముల మైనయస్మద్దాదుల కెల్లన్
స్వస్తి యని పలుక నవసర, మస్తీకున కయ్యె నిప్పు డంబుజనేత్రా. (2-219) 125

2. పరరూపవిరతులు.

వ్యాకరణసూత్రము:—

సూ. అచోఽన్త్యాది టి.

వృ. అన్త్యాచ్ ప్రభృతిశబ్ద ష్టిసంజ్ఞ స్స్యాత్. శకంధ్వాదిషు (టేః) పరరూపం వాచ్యమ్. (వా)

శ్లో. శకంధు రథ కర్కంధూః కుద్దాలోఽల క్తపర్కటీ,
లాంగలీషా హలీషా చ మనీషా చ పతంజలిః.
కుత్కలోఽక్షిణమంజీరమ స్తిష్కకులటాదయః,
తథా వృకంధుసీమన్తౌ శకంధ్వాదిగణే స్మృతాః.

శకానాం దేశానా మంధుః కూపః శకంధుః, శకంధు వనఁగాను, శకదేశమందలి బావిపేరు. కర్కన్ధూః, కర్కంధూః. 'కర్కంధూర్బదరీకోలీ'త్యమరః. కర్కంధు వనఁగాను రేఁగుచెట్టు. కం శిరః, ఉష్ణవీర్యత్వా దుద్దాలయతీతి కుద్దాలః; కుం భూమిము ద్దాలయతీతి వా. దళ విశరణే. ఉ దిత్యుపసర్గః. 'కుద్దాలో బహువారక' ఇత్యమరః. కుద్దాలమనఁగాను విరిగిచెట్టు. పాద మలతీత్యలక్తః. అల భూషణే-'యావో లక్తోద్రుమామయ'ఇత్యమరః. అలక్త మనఁగాను లత్తుకపేరు.పర్చ్యతే పరస్పరం స్పృజ్యత?ఇతిపర్కటీ. పృచిసంసర్గే. 'ప్లక్షో జటీపర్కటీ స్యా'దిత్యమరః. పర్కటి యనఁగాను జువ్విచెట్టు. లాంగలస్యేషా లాంగలీషా, 'ఈషాలాంగలదండస్స్యా'దిత్యమరః. హలస్యేషా హలీషా. ఈరెండును ఏడికోలపేళ్లు. మనస ఈషా లాంగలదండవత్సంబద్ధా మనీషా. 'బుద్ధిర్మనీషా ధిషణే'త్యమరః. మనీష యనఁగా బుద్ధిపేరు. పతన్ అంజలిః పతంజలిః. పతంజలి యనఁగాను వ్యాకరణమునకు మహాభాష్యము చేసిననాగముపేరు.కో ర్యాభమే రుత్కలః కుత్కలః. 'అగ కుత్కలజీమూత సానుమన్నగపర్వతా' ఇత్యమరః. కుత్కలమనఁగాను గట్టుపేరు. ఉష్ణస్యఈషః, ఉష్ణీషః. 'ఉష్ణీష శ్శిరోవేష్టకిరీటయో'రితి నానార్థే. ఉష్ణీష మనఁగాఁ దలపాగ పేరు. మంజు రుచ్య మీర యతీతి మంజీరః ఈర స్వనే. 'మంజీరో నూపురో స్త్రియా' మిత్యమరః. మంజీరమనఁగాఁ గాలిగజ్జె. మస్తం శిర ఇష్యతి ప్రాప్నోతీతి మస్తిష్కం, ఇష గతౌ. 'తిలకం క్లోమమస్తిష్క' మిత్యమరః. మస్తిష్క మనఁగాఁ దలమెదడుపేరు. కులం విటకుల మటతీతి కులటా, అట గతౌ. 'అసతీ కులటేత్వరీ' త్యమరః. కులట యనఁగా లంజెపేరు. ఆదిశబ్దముచేత వేదండసారంగములు మొదలైనవి మఱికొన్ని గలవు. వేదః సామవేదః అండః జననకారణం యస్య సః వేదండః, సామోద్భవ ఇతి ప్రసిద్ధిః. 'సామజ స్సింధురోఽపి స' ఇత్యమరః. వేదండ మనఁగా నేనుఁగుపేరు. సారా ణ్యంగాని యస్య సః సారంగః. 'సారంగ శ్చాతకే భృంగే కురంగే చ మతంగజ' ఇత్యమరః. సారంగ మనఁగాను చాతకాదులపేరు. వృకస్య అంధుః వృకంధుః వృకంధువనఁగాను వృకదేశమం దున్నబావిపేరు. సీమ్నః అంతః సీమంతః. సీమంత మనఁగాఁ బాపటపేరు. ఇవి శకంధుశబ్దము మొదలుగాఁ గలవి గనకను శకంధ్వాదిగణ మనఁబడును.

క. విరతికి వ్యాకరణమునను, వరరుచిచేఁ జెప్పఁబడినవాక్యమువలనన్
బరరూపము నిత్యం బై, పరఁగుశకంధ్వాదులకు నుభయముం జెల్లున్. 126

వేదండశబ్దమునకు నాదిపర్వమునందు:—

మత్తకోకిల· దండితాహితవీర సూరినిధాన దానవినోద కో
దండపార్థ పరాక్రమప్రియధామ దిక్పరిపూరితా

ఖండపాండుయశోనిధీ పరగండభైరవ వైరివే
దండదండవిదారిఘోరతరాసిభాసిభుజార్గళా. (3-228) 127

భీష్మపర్వమునందు:—

ఉ. పాండునృపాలనందనులు పావని ముందుగఁ దాఁకనట్లు భీ
ష్మండు గడంకమై నడుచుచోటికిఁ జక్కటికాఁగఁ ద్రోచి యొం
డొండ గడంగి సేన తమయుబ్బున కుబ్బగ నన్యసైన్యవే
దండముఖాంగము ల్తృణవితానముఁగాఁ గొని నిర్వికారులై. (1-234) 128

సారంగశబ్దమునకుఁ జంద్రికాపరిణయమునందు:—

ఉ. జాగమరోహణాద్రిసదృశంబులు తత్పురిఁ గల్గుభద్రసా
రంగవరేణ్యము ల్పయికి హస్తము లించుక సాఁచి యవ్వియ
ద్గాంగఝురంబు పీల్చి మఱి తద్వమథుప్రకరంబు దప్పి వా
యంగ నొసంగు రంగుగ నిజాఖ్య వహించినచాతకాళికిన్. 129

ద్రోణపర్వమునందు:—

ఉ. అంగదనాథు మ్రింగినవృకావలి దస్వెసఁ జుట్టుకొన్న స
ర్వాంగములుం జలింప బెగ డందుచు దిక్కులు చూచుచున్న సా
రంగియ పోలె నుండెఁ గురురాజభవత్సుతసేన భీష్ము నా
జిం గబళించి పాండవులు జృంభితవిక్రమలీలఁ బొల్చుటన్. (1-17) 130

3. ప్రాదియతులు: ఉపసర్గలు.

శ్లో. ప్ర పరా ప్రతి పర్యత్యధ్యభ్యవానూప సం స్వప,
ని వి నిర్దు రుద ప్యాజిత్యుపసర్గా స్తు వింశతిః.

ప్ర, పరా, ప్రతి, పరి, అతి, అధి, అభి, అవ, అను, ఉప, సమ్, సు, అప, ని, వి, నిర్, దుర్, ఉత్, అపి ఆఙ్, ఇవి యిరువదియును నుపసర్గలు.

వ. ప్రకారోపసర్గం బాది యగుటంజేసి ప్రాదు లనంబడును. 131

తే. ఆంధ్రమునకుఁ జేరనిపరాజపులు మూఁడు, గాక తక్కినయుపసర్గకములతలల
స్వరము లతికిన వాని కవ్వలను నిలుచు,నచ్చయిన హ ల్లయినఁ బ్రాదియతి యనంగ.

తే. అబ్జయోని రజోగుణప్రాప్తిఁ దనరుఁ, బద్మనాభుఁడు సాత్త్వికప్రాప్తిఁ దనరు
రజతగిరిమందిరుఁడు తమఃప్రాప్తిఁ దనరు, ననఁగ నిబ్భంగిఁ బ్రాదుల కమరుయతులు

వ. కడమయుపసర్గములకు అన్నిటికిని ఇటువలెనే రెండునుం జెల్లు నని తెలిసికొనునది.

4. నిత్యసమాసవిశ్రాంతులు.

తే. ఒక్కసమసనమున శబ్దయుగము గూడి, పదము లేర్పాటుగాఁ గానఁ బడని ప్రాణ
సంధులకు నిత్యసమసనశ్రాంతులును న,ఖండవిశ్రమములు నన రెండుఁ జెల్లు. 135

క. లోకంబునఁ గర్ణాటవ, నౌకోద్వీపాంతరీపనాస్తిపదార్థా
నేకాన్యోన్యజనార్దన, నాకాదులు నిత్యసమసనము లండ్రు బుధుల్. 136

వ. ఆదిశబ్దముచేత మందారనారికేళశబ్దాదులు మఱియు అనేకములు గలవు. 137

కర్ణాటశబ్దమునకు రామాయణమునందు:—

శా. లాటీచందనచర్చచోళమహిళాలావణ్యసామగ్రి క
ర్ణాటీగీతకళాసరస్వతి కళింగాంతఃపురీమల్లికా
వాటీమంజరి గౌళవామనయనావక్షోజహారాళి యై
పాటింపం దగు నీదుకీర్తి రథినీపాలాగ్రణీ సాహిణీ. (కిష్కిం. 826) 138

శ్రీనాథుని వీథినాటకమునందు:—

మ. కుసుమం బద్దినచీరకొంగు వొలయం గ్రొవ్వారు[1] పాలిండ్లపైఁ
ద్రిసరంబుల్వ్రాలుపార వేణి యవటూదేశంబుపైఁ రాయఁగాఁ
బస నెవ్వాఁడో యొకండు రాత్రి రతులం బల్గాసి గావించిన
న్వసివాళ్వాడుచు వచ్చుచున్నయది కర్ణాటాంగనం గంటిరే. 139

వ. వనౌకశ్శబ్దమునకు వనే కాననే, ఓకః స్థాన మస్యేతి వనౌకాః. 140

అథర్వణాచార్యుల విరాటపర్వమునందు:—

క. శ్రీకంఠుఁ డెదురునపుడు వ,నౌకోధ్వజ మింద్రమకుట మర్దనతురగా
నీకము దివ్యశతాంగము, నాకప్వడి కబ్బియున్న నతఁ డే మగునో. 141

వ. దానియంద.

క. ఆకర్ణదురాలాపము, లాకర్ణింపఁగ నసహ్యమై ద్రోణునితో
నాకనదీసుతుఁ డనియె వ,నౌకోధ్వజ మెఱుఁగ వచ్చునరుఁ జూపి తగన్. 142

ద్వీపశబ్దమునకుఁ గావ్యాలంకారచూడామణియందు:—

ఉ. ద్వీపులఁ ద్రుంచువిశ్వజగతీపతి యుత్తమశక్తిజాంబవ
ద్వీపమునందు గోవులకు నిమ్ముగఁ జేయుటయుం బ్రసన్నుఁ డై
గోపతి ధేను వవ్విభునకుం దనవైభవ మిచ్చెఁ గాక యే
భూపతు లీవదాన్యగుణబుద్ధిఁ బ్రసిద్ధి వహించి రుర్వరన్. (7-65) 143

1 పాలిండ్ల.

నైషధమునందు:—

సీ. పా. వితతనవద్వ్యయద్వీపనానాజయశ్రీవధూటీసమాశ్లిష్టభుజుఁడు. (1-44) 144
వ. అంతరీపప్రతీపశబ్దములకును ఇటువలెనే. 145

నాస్తిపదమునకు శృంగారషష్ఠమునందు:—

సీ. గీ. తల్లియును దండ్రి దైవంబు తలఁప గురుఁడ
కాఁడె యితఁ డేమి చేసినఁ గనలఁ దగునె
నాస్తికాధమ యోరి యన్యాయవృత్తి
"నాస్తి తత్త్వం గురోః పర" మ్మనఁగ వినవె. 146

విష్ణుచిత్తీయమునందు:—

శా. ఆనిష్ఠానిధిగేహసీమ నడురే యాలించిన న్శ్రోత్రియుం సెం
తే నాగేంద్రశయానుపుణ్యకథలుం దివ్యప్రబంధానుసం
ధానధ్వానము "నాస్తి శాకబహుతా, నాస్త్యుష్ణతా, నాస్త్యపూ
పో, నాస్త్యోదనసౌష్ఠవం చ, కృపయా భోక్తవ్య" [1]మన్పల్కులున్. (1-84)

పదార్థశబ్దమునకు సాంబవిలాసమునందు:—

తే. హలికి నెదు రేఁగి సకలపదార్థములు ను,పాయనము వెట్టి నీముద్దుపట్టితోడ
జాంబవంతునిదౌహిత్రు శౌరిపుత్రు, సాంబు నొప్పించి బ్రతికించు సకలజనుల. 148

భాస్కరశతకమునందు:—

ఉ. దక్షత లేనియింటికిఁ బదార్థము వేఱొకచోటనుండి వే
లక్షలు వచ్చుచుండినఁ బలాయన మై చనుఁ గల్ల గాదు ప్ర
త్యక్షము వాగులు న్వఱద లన్నియుఁ వచ్చిన నీరు నిల్చునే
యక్షయ మైనగండి దెగినట్టితటాకములోన భాస్కరా. 149

అనేకశబ్దమునకు విష్ణుచిత్తీయమునందు:—

క. తునియలు తొమ్మిది యఁట పదు, నైనమం డ్రఁట మోచువా రనేకపకిటికిరూ
ర్మనగాహు లేటిలావరు, లనితావకబాహు వొకటి యవని భరించెన్. (1-35) 150

కాళహస్తిమాహాత్మ్యమునందు:—

ఉ. తాను గుమారజంగమసుధాకరమౌళియుఁ గూడి మాడి యిం
పైనరతిప్రసంగముల నర్ధనిమీలితనేత్రపద్మముల్
[2]మానని చుంబనం బలర [3]మాటలుసొక్కులు వీడి వీడిపో
న్లీనికవుంగిలింతలు ననేకవిలాసములుం జెలంగఁగాన్. (1-42) 151

---

1 మఱ బల్కులున్ (ప). 2 మానిత (వా). 3 మాటలసొమ్ములు (అచ్చు).

కర్ణపర్వమునందు:—

ఉ. మ్రొగ్గెడువాహనంబులును మోములు ద్రెళ్లఁగ జారువాజులున్
డిగ్గి తొలంగుసైనికు లనేకులు గప్పపుఁబాటు చొప్పడన్
[1]మ్రగ్గసిడంబులుం గులము మాటికి నేటి [2]యెదిర్చి యొంటిమై
మ్రగ్గెడువారు నై కురుధరావరుసైన్యము రూపు మాయఁగాన్. (2-355) 152

ఆముక్తమాల్యదయందు:—

చ. మలిచి పయోజకోశములమాడ్కి నొనర్చినపద్మరాగపుం
గలశపుటెట్టడాల్బొమిడికంబులతో నపరంజియోడుబి
ల్లల నలవైజయంతముఁ జలంబున గెల్వఁ దదంశితంబులై
నిలిచినభంగి మాడువు లనేకము లుల్లసిలుం బురంబునన్. (1-52) 153

వ. అనాది అనంత అనంగ అనూరుశబ్దములు మొదలైన నఞ్ సమాసముల కన్నిటికిని
ఇటువలెనే రెండునుం జెప్పవచ్చును. 154

అన్యోన్యశబ్దమునకుఁ గావ్యాలంకారచూడామణియందు:—

ఉ. ధన్యుఁడు విశ్వభూవిభుఁడు ధారుణి నేలఁగ భూజనంబు ల
న్యోన్యహితత్వసంపదల నొందిరి దంపతు లింపు నింప న
న్యోన్యసుఖానుకూలతల నోమిరి విప్రులు వేల్పపిండు న
న్యోన్యసుపుష్టితుష్టికుశలాదుల నొందిరి నాఁడునాఁటికిన్. (7-68) 155

జనార్దనశబ్దమునకు:—

వ. జనా నర్దయతి సుఖయతీతి జనార్దనః. అర్ద గతౌ యాచనే చ. 'విష్వక్సేనో జనా
ర్దన' ఇత్యమరః.

సాంబవిలాసమునందు:—

చ. శరధిసుతాకళత్ర నవసారసనేత్ర బలాంతకాదిని
ర్జరనుతనామ పాతకవిరామ విహంగమయాన చారుక
ర్బురపరిధాన పాండవవిరోధివిభంజన నిర్మలాత్మ కా
యరుచిజితాభ్రఖంజన జనార్దన కైటభదైత్యమర్దనా. 156

ఆరణ్యపర్వమునందు:—

చ. నగినగియేనియుం బ్రీను జనార్దన యెన్నఁడు బొంకు పల్క మ
త్యగణితవిక్రమోరుబలధైర్యసమగ్రుల మట్లుగాక కా
లగతి దొలంగఁ ద్రోవఁగఁ దలం బగునే యగుఁ గాక నీకు మె
చ్చుగ నిదె ప్రాణ మిచ్చెదము ప్రక్కము చావున కాత్మ నేమియున్. (4-397)

---

1 మ్రొగ్గ...మాఁటికి (ప). 2 యదిర్చి.

వ. నాకశబ్దమునకు, న విద్యతే అకం దుఃఖ మత్రేతి నాకః. 'స్వ రవ్యయం స్వర్గనాక త్రిదివత్రిదశాలయాః' ఇత్యమరః.

గౌరరాజుచాటుధారః—

ఉ. ప్రాకటదర్పులై సకలరాయని లక్కనృపాలు నాజిలోఁ
దాఁకువిరోధిసైన్యము ముదం బొదవ న్వరియింప వచ్చుచోఁ
నాకస మెల్లఁ గ్రమ్ముకొను నంచితదివ్యవిమానసంచర
న్నాకవిలాసినీచరణనూపురకంకణఝణంఝణధ్వనుల్. 158

విరాటపర్వమునందుః—

క. మును వెఱతు నేయ మీరలు, నను నేసినఁ గాని యనుడు నాకేశసుతుఁ
ధనురాచార్యుఁడు డెబ్బది, సునిశితబాణముల నేసెఁ జూపఱు వొగడన్. (5-124)

కావ్యాలంకారచూడామణియందుః—

క. నీకరవాలము పాలై, నాకంబున కేఁగి రాజి నారాయణ యా
భూకాంతు లెట్టిచనువో, నాకవిటోత్తములఁ దూల నడఁతురు కడిమిన్. (7-66)

వ. నఞ్ సమాసశబ్దము లెన్నియున్నను అన్నిటికిని ఇటువలెనే అని తెలిసికొనునది.

విశ్వామిత్రశబ్దమునకు రంగనాథుని రామాయణమునందుః—

ద్వి. ఎక్కడా గురుఁడని యెఱుఁగనినీకు,నక్కటా గురుఁడు విశ్వామిత్రుఁడయ్యె. 161

రామాయణమునందుః—

మ. హరకోదండవిఖండనుండు జనకక్ష్మాధీశుజామాత భా
స్కరవంశాగ్రణి జానకీప్రియుఁడు విశ్వామిత్రయాగాహితా
సురసంహారి విరాధకాలుఁడు ఖరాసుధ్వంసి మారీచసం
హరుఁ డన్యప్రమదాపరాఙ్ముఖుఁ డయోధ్యానాయకుం డాదటన్. (సుం. 263)162

ఆపోశనశబ్దమునకుఁ జమత్కార రామాయణమునందుః—

క. ఓశశిముఖి లోపాము,ద్రేశుఁడు కలశభవుఁ డుండు నిట నతఁడు తపో
రాశి మహాత్ముఁడు మును ప్రాపోశనముగఁ గొనియె సాగరాంబువు లెల్లన్. 163

శృంగారషష్ఠమునందుః—

సీ. గీ. తత్తరమున నాపోశన మెత్తఁ బోయి, భూసురుం డెత్తు నుత్తరాపోశనంబు. 164

స్వాంతశబ్దమునకు శృంగారనైషధమునందుః—

గీ. అధికరోషకషాయితస్వాంతుఁ డైన, నరపతికి విన్నవింపకు నాయవస్థ
పైత్యదోషోదయంబునఁ [1]బరుస నైన, జిహ్వకును బంచదారయుఁ జేఁదు గాదె. 165
(2-82)

---

[1] పరుసు.

విరాటపర్వమునందు:—

ఉ. స్వాంతము బాహుగర్వఘనసంతమసాంధము గాఁగ శంక యా
వంతయు లేక కీచకుఁ డహంకృతి ముంగలిసాగ మంటపా
భ్యంతరసీమఁ జొచ్చి దరియం జని యారసి సెజ్జఁ గాంచి య
త్యంతముదావహం బగుడు నందు రయంబునఁ గేలు సాఁపఁగాన్. (2-331) 166

ఏకాంతశబ్దమునకుఁ బారిజాతాపహరణమునందు:—

ఉ. అంతట నొక్కనాఁడు ధవళాంబుజనేత్రుఁడు వచ్చి రుక్మిణీ
కాంతగృహంబులోన శశికాంతశిలామయవేదిమీఁద నే
కాంతమునందుఁ గొందఱు మృగాయతనేత్రలు గొల్వ జూద మ
త్యంతవినోదకేళిమెయి నాడుచు నుండఁగ నద్భుతంబుగాన్. (1-43) 167

ఆదిపర్వమునందు:—

సీ. గీ. కామసుఖసంగములకు నేకాంతగృహము,పొలిచిపొలిచియుంధర్మార్థములకు నిదియ
యాస్పదంబన వర్గత్రయానురమ్య,లైనజనుల కెంతయునొప్పు నప్పురంబు. (8-24)

వ. సిద్ధాంత రాద్ధాంత లతాంత ప్రాంత నిశాంతాదిశబ్దముల కన్నిటికిని ఇటువలెనే
రెండును నడచును. 169

వ. నారాయణశబ్దమునకు, నారాః ఆపః అయనం స్థాన మస్య నారాయణః 'విష్ణు
ర్నారాయణః కృష్ణ' ఇత్యమరః.

ఆదిపర్వమునందు:—

ఉ. పాయక పాకశాసనికి భారతఘోరరణంబునందు నా
రాయణునట్లు దానును ధరామరవంశవిభూషణుండు నా
రాయణభట్టు వాఙ్మయధురంధరుఁ డీకృతి కిష్టుఁడు న్సహా
ధ్యాయుఁడు నైనవాఁ డభిమతంబుగఁ దో డయి నిర్వహింపఁగాన్. (1-25) 170

వాతాయనశబ్దమునకుఁ జారుదేష్ణచరిత్రమునందు:—

గీ. అచ్చరలు నందనంబునఁ దెచ్చుకొనుసు, నాగసుమములు హర్మ్యవాతాయనముల
చెంతఁ గాలూఁది తత్పురస్త్రీలకొసఁగి, వేఁడికొనిపోవుదురు కప్రవీడియములు. 171

విరాటపర్వమునందు:—

సీ. పా. తరుణులుఁ బతులువాతాయనమ్ముల నల్లమలయవేఁబోకలమలయపవను. (2-238)

ఉపాయనశబ్దమునకు సుదక్షిణాపరిణయమునందు:—

చ. వలఁ బడి యున్నజక్కవకవం బురుణింపుచు సన్నపైఁటలో
పల బిగిగుబ్బదోయి కనుపండువు సేయఁగ మోడ్పుఁజేతు లా

దలను ఘటించి మ్రొక్కిడి పదంపడి మెల్లన డాయఁ బోయి తొ
య్యాలి విరిబంతి దోయిట నుపాయన మాయన కిచ్చి యిట్లనున్. 173

అష్టమహిషీకల్యాణమునందు:—

ద్వి. ఇంతులమేల్బంతియిడిన సేవంతి, బంతి చేదోయి నుపాయన మిచ్చి. 174

రసాయనశబ్దమునకు ననంతునిఛందమునందు:—

ఆ. నాస్తి యనక మహి ననంతసంపదలు నా,రాయణుం డొసంగు రమ్య మగుర
సాయనంబు బుధుల కతఁ డన నిత్యస,మాసయతులు రెంటి నంటెయుండు. (1-21)

జైమినిభారతమునందు:—

సీ. గీ. మట్టిమాత్రంబె పిల్లలమట్టి పేరు, పేరువలెఁగాదు శారదాపీఠకంబు
వారిలోపలఁ బినవీరువాక్యసరణి, సరసులకు నెల్లఁ గర్ణరసాయనంబు. (1-22) 176

రామాయణశబ్దమునకు రాఘవపాండవీయమునందు:—

ఉ. ఏయెడ నర్థగౌరవసమృద్ధియు శబ్దవిశుద్ధియుం [1]దిరం
బై యనవద్యతం బరఁగ నంధ్రవచస్థ్సితి భారతంబు రా
మాయణముల్ రచించినమహాత్ముల నాత్మఁ దలంచెద న్జగ
న్గేయుల నన్నపార్యునిని [2]తిక్కన నెఱ్ఱన భాస్కరాఖ్యునిన్. (1-4) 177

జైమినిభారతమునందు:—

తే. మానిజల్పిత మైనరామాయణంబు, స్వరలయగ్రామమూర్ఛనాసరణి లెఱిఁగి
గానశక్తులమెఱసిసాక్షాత్కరింపఁ, బాడిరాలాపములఁద్రిసప్తములుమట్ట. (6-96)

వ. పరాయణ, పలాయన, బాదరాయణ, సాంఖ్యాయన, శాకటాయన, శాత్యాయన, వాత్స్యాయన, బోధాయన, దక్షిణోత్తరాయణాదిశబ్దములకును ఇటువలెనే రెండును గలవు. 179

మార్తాండశబ్దమునకు శృంగారషష్ఠమునందు:—

సీ. గీ. వలవదు భయంబు వా రెంతవార లైన, నట్టివారలు మన కగ్గ మైనవారు
వారు నిరయంబునకుఁ గాపు వచ్చువార,లనుచుబుద్ధిగఁజెప్పె మార్తాండసుతుఁడు.

ద్రోణపర్వమునందు:—

మ. ధరణీచక్రము గిర్రిరం దిరిగె మార్తాండుండు కుంభీభవ
త్కిరణుం డయ్యె దిశావితానము వడంకె [3]న్మి న్నదర్చె న్మహీ

1 దృఢంబై (వ). 2 దిక్కనసుధీమణి నెఱ్ఱనతిక్కవిన్ (అచ్చుప్రతి). 3 న్మిన్నె దిర్చెన్ (వా); న్మిన్ను మ్రోసెన్. (వ).

ధరసంతానము లోన గ్రక్కదలె [1]నుద్భ్రాంతంబులై యంబుధుల్
పొరలె న్నట్టులమీఁద బెట్టుపిడుగుల్ [2]మ్రోసె న్నితాంతధ్వనిన్. (5-377) 181

వ. బ్రహ్మాండాదిశబ్దములకును ఇటువలెనే అచ్చును హల్లును జెప్పఁదగును. 182

ఉపసర్గసంధికిఁ జంద్రికాపరిణయమునందు:—

ఉ. అంతట రుక్మబాహువసుధాధిపనందన యొక్కనాఁడు శు
ద్ధాంతగృహంబు వెల్వడి విహారరతిం జనుదెంచె నెచ్చెలుల్
చెంతలఁ గొల్వ గుంజదళిశింజితరంజితకుంజమంజుల
ప్రాంతగళత్ఫలాసవరత్తాంగజఘోటికిఁ బుష్పవాటికిన్. 183

కవిజనాశ్రయమునందు:—

ఉ. ప్రాసగ విశ్రమాక్షరసమంచితమై స్వర మాఁదినం దదీ
యానుగుణాక్షరంబ కొనియైనను జెప్పఁగ నొప్పు నీక్రియన్
భానుసహస్రభాసి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై
పూనినచో నఖండవడి పొల్పగు నాదికవిప్రణీతమై. (సం. 66) 184

వ. ద్వారశబ్దమునకు, ద్వే అరే పార్శ్వే యస్య తత్ ద్వారమ్. 'పృషోదరాదీని యథోపదిష్ట' మితిసూత్రేణ ద్విశబ్దాంతస్య ఇకారలోపః అకారాదేశః.

ఉ. వారక వారకామినులవర్తులచారుకుచోపగూహముల్
గోరక కోరకోల్లసితకుంజములం జిగురాకుపానుపుల్
చేరక చేరకేరళకళింగకుళింగనరేంద్రమందిర
ద్వారవిహారులై సిరుల నందక నందకపాణిఁ గొల్వరో. 185

హల్లులకు నిర్వచనోత్తర రామాయణమునందు:—

ఉ. వారలు వారిభూరిపరివారముతోన విమాన మెక్కి రాఁ
గా రఘునందనుం డరిగి కాంచనతోరణ[3]చిత్రమైనవ
ద్వారనికాయమైననిజపట్టణ ముత్సుకవృత్తిఁ జొచ్చె నిం
డారుముదంబున న్భరతునాకృతి బాలిశవృత్తిఁ గ్రాలఁగాన్. (1-84) 186

క్యజ్ప్రత్యయాంతములు.

వ. కుమారవ దాచరితా శక్తిః కుమారాయితశక్తిః కుమారాయితయా శక్త్యా శాలత ఇతి కుమారాయితశక్తిశాలీ. కుమారసమానపరాక్రమద్యోతవా నిత్యర్థః.

---

1 నుత్క్రాంతంబులై (ముద్దరాజు రామన్నకవిసంజీవని). 2 మ్రోసె న్నమోఘోగ్రతన్; మఱికొన్ని పాఠభేదములును గలవు. 3 చిత్రమైన తద్వార; చిత్రితోన్నతద్వార.

ఆదిపర్వమునందు:—

ఉ. ఆయము గర్వము న్విడిచి యన్యపతు ల్పని సేయ నిట్లు గాం
గేయభుజాశ్రయంబున నికృత్తవిరోధిసమాజుఁడై కుమా
రాయితశక్తిశాలి ధృతరాష్ట్రుఁడు రాజ్యము సేయుచుండె న
త్యాయతకీర్తితోఁ దనకు హస్తిపురంబది రాజధానిగాన్. (5-6) 187

వ. భద్రవ దాచరితా మూర్తి ర్యస్య తత్ భద్రాయితమూర్తి శోభనమూర్తిమ దితి యావత్, అయ మపి క్యఙ్ప్రత్యయాన్తః.

విరాటపర్వమునందు:—

ఉ. శ్రీ యన గౌరి నాఁ బరఁగు చెల్వకుఁ జిత్తము పల్లవింప భ
ద్రాయితమూర్తియై హరిహరంబగురూపము దాల్చి "విష్ణురూ
పాయ నమ శ్శివాయ" యని పల్కెడుభక్తజనంబువైదిక
ధ్యాయిత నిష్ఠఁ బొల్చుపరతత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్. (1-1) 188

వ. ఈరెండుపద్యములయందును నన్నయ తిక్కనగార్లు కుమారభద్రశబ్దములు క్యఙ్ప్రత్యయాంతములు చేసి సంయుక్తవిశ్రామంబులుగాను బ్రయోగించిరి. అది గనుక గొంద ఱారెండుశబ్దములమీఁదను, అకారము లున్నవి నిత్యసమాసవిశ్రాంతు లని భ్రమయుదురు. శబ్దసూత్రమువలన వానికే దీర్ఘములు వచ్చినవి గాని అందులోపల అత్తులు లేవు. 189

5. దేశ్యనిత్యసమాసవిశ్రాంతులు.

తే. శబ్దశాసనముఖకవీశ్వరకృతప్రబంధములలక్ష్యములఁ గనుపట్టుకతన
దేశ్యనిత్యసమాససంధికిఁ బొసంగు, వడి స్వరంబైన వ్యంజనవర్ణమైన. 190

క. రూపఱఁ బెంపఱఁ బెల్లఱ, యేపఱచుట గ్రిక్కిఱియుట నిలఁ గ్రచ్చఱయుం
జూపఱి యుక్కఱి మొదలుగ, జ్ఞాపతి యివి దేశ్యనిత్యసమసనపదముల్. 191

వ. కొందఱు వీనిపేరే దేశ్యాఖండములును అందురు. 192

అనంతునిఛందమునందు:—(పేజీ 81)

తే. అఱ యనంగను బోవుట కర్థమైన, సంధి నిత్యసమాసోక్తి జరుగు రెంట
నసురవీరుల నెల్ల నుక్కఱ వధించె, భానుకులుఁడు రావణుని నేపఱచె ననఁగ. 193

ఆరణ్యపర్వమునందు:—(6-345)

క. ఎఱకలు గలకులశైలము, [1]తెఱఁగున మై రయము మెఱయ దివికి నెగసి బి

1 తెఱఁగు మెఱయ నంత నతఁడు దివికి.

ట్టుఱుముజలధరముక్రియ నుక్కఱఁ దద్వన మెల్ల నద్రువ న్నార్చుచుఁ గడిమిన్. 194

యుద్ధకాండమునందు:—

చ. ఎఱిఁగియొఱింగి మున్నతఁడె యె గ్గొనరించినదానికై కదా
చెఱఁ గొని వచ్చితిం బిదప సీత వృథాకథ లింకనేల పెం
పఱ బ్రతు కింత తీయనె ఖరాదులచావున కేమి చింత నీ
మఱఁదలిబన్న మేపగిది మానిని యీఁగుదు సంధిఁ జేసినన్. (784) 195

వశిష్ఠరామాయణమునందు:—

ఉత్సాహ. మఱియుఁ బెక్కుయోనులందు మహితచిత్రగతులఁ బెం
పఱ జనించి దుఃఖభాజి నై చరించి వెండియున్
వఱలువిప్రవరునియింట వాసుదేవుఁ డనఁగఁ దా
నెఱుక గలిగి పుట్టె వేల్పుటేటితీరభూములన్. 196

విరాటపర్వమునందు:—

చ. చిఱునగ వొప్ప గాండివము చెచ్చెర సజ్యముఁ జేసి సేన లు
క్కఱ రభసంబుమై నడరఁ గవ్వడి ద్రోణియుఁ నీడువోక య
త్తఱిఁ దఱుమంగ నస్త్రములు దండడి దార్కొని మండుచుండెఁ జి
చ్చఱపిడుగు ల్వడిం దొరఁగుచాడ్పున నంబరవీథి నుగ్రమై. (5-143) 197

లక్షణసారసంగ్రహమునందు:—

తే. అచ్చుహల్లును దేశీయమనియెడి వడి,యైన్ననొక్కొక్కచోట గ్రిక్కిఱియెఁగృతుల
సరసలక్షణకవులు గ్రచ్చరనొనర్ప, భంజితాసురసముదాయ యాంజనేయ. 198

నిర్వచనోత్తరరామాయణమునందు:—

చ. ఎఱుఁగవు గాక భోగముల కెల్లను నెచ్చెలి జవ్వనంబు ని
త్తఱి నుడి వోవ కుండ నుచితంబుగ జక్కవదోయిఁ బోలి క్రి
క్కిఱిసినచిన్నిచన్నుఁగవ యుం బెసలారఁగ నాదుచిత్తమ
న్వఱలుసరోవరంబున నవారణకేళి యొనర్పు కోమలీ. (5-14) 199

అరణ్యపర్వమునందు:—

చ. ఎఱిఁగితి నిన్ను నేను విబుధేంద్రుఁడ వీవు జగత్త్రయంబు గ్ర
చ్చఱ భవదీయరక్షణమునందు వెలుంగుచునుండు నట్టిని
న్నుఱువుగ నేను వేఁడుకొన నుత్తుఁడఁ గాక మొఱంగి నన్ను న
క్కఱపడి నీవు వేఁడు టిది కర్జమె నిర్జితదైత్య చెప్పుమా. (7-367) 200

ఉద్యోగపర్వమునందు:—

చ. తఱి యగునంతకు న్నృపునదగ్రత నైచుట నీతి నీవు నా
కఱపినయట్లు సేయుము తగం జని యాతనిఁ గాంచి [1]నన్ను నె
త్తెఱఁగున నైనఁ బొందఁగ మదిం గలదేనియుం నింత యేల క్ర
చ్చుఱ మునివర్గవాహనుఁడవై చనుదెమ్మను మంతఁ దీఱెడున్. (1-176) 201

ఉ. నన్నయముఖ్యసత్కవిజనంబులకావ్యములందు లేఖకుల్
గొన్నియుఁ బాఠకాధములు గొన్నియుఁ బోకడఁ బెట్టి తక్కువై
యున్నెడఁ గాంచి జానపదు లోడక దిద్దినతప్పుత్రోవ లె
ల్లన్నిజ మంచుఁ గైకొనిన లక్షణవేత్తలు సమ్మతింతురే. 202

వ. అది యెట్లనిన సులక్షణసారంబునందు లింగముగుంటతిమ్మనవ్రాసినయప్రశస్తంబ
లగులక్ష్యంబులకు నాశ్చర్యంబు నొంది బహుపుస్తకంబులు నిరీక్షించి వానినెల్లన
ప్రక్షిప్తంబులుగా నెఱింగినవాఁడనై లక్షణవంతంబు లగుపురాతనకవిప్రోక్త
బులు వివరించెద. 203

ఆదిపర్వమునందు:—

క. నావచనమున నపత్యము, గావించును నీకు గొంతి కడు నెయ్యమునన్
నీవగచినయాయర్థము, నూవె మనంబునఁ దలంతు సుందరి యెపుడున్. (5-135)

ఉద్యోగపర్వమునందు:—

క. తమతండ్రిభంగి నీకును, సముచితముగ భక్తిఁ జేసి సజ్జనసుతమా
ర్గమునను జరియింపంగా, నమలమతీ కన్నకొడుకుల ట్లరయఁ జనున్. (2-74) 20

ఆనుశాసనికపర్వమునందు:—

క. అతిథి నినుఁ గోరెనేనియుం, నతిఁ గింకిరిపడక యోలమాస పడక నీ
పతనికిఁ బ్రియంబు సలుపుము, సతికిం బతిపనుపు సేయఁ జను నెల్లవియున్. (1-68

రామాయణమునందు:—

ఉ. అన్నవు తండ్రియట్ల విను మంతియ కాదటమీఁద రాజ వే
మన్నఁ గొఱంత లేదు మణిహారము లాదిగఁ బెక్కుకానుక
ల్మున్నుగ సీత నిచ్చి జనలోకపతిం గని మమ్ముఁ బ్రోవు మీ
సన్నపుకార్యము ల్వలదు సంధియ మేలటు గాక తక్కినన్. (యు. 142) 2

1 నిన్ను (వా. ప).

మఱియు, దానియందే:—

ఉ. ఓకపిపీరులార సుగుణోదధి నీరఘురాము సర్వలో
కైకశరణ్యునిం గొలువ నిప్పుడు వచ్చితి నొండు గాదు నా
రాక మహాపరాధి యగురావణుతమ్ముఁడ నే విభీషణా
ఖ్యాకుఁడ వీరు నాసచివు లర్కకులాగ్రణితోడఁ జెప్పరే. (యు. 165) 208

దేవకీనందనశతకమునందు:—

మ. చతురంభోధిపరీతభూవలయరాజన్యాళికోటీరరం
జితమాణిక్యవిరాజితచ్చరణరాజీవుండు ధర్మాత్మజుం
డతికార్పణ్యముతోడ మత్స్యపతిఁ దా నాసింపఁడే [1]నీదుశా
శ్వతకారుణ్యము గల్గునంతకును గృష్ణా దేవకీనందనా. 209

ఆరణ్యపర్వమునందు:—

చ. ఉరమున రెండు గన్నులు పృథూదరదేశమునందు నోరు ప్ర
స్ఫురితభుజద్వయంబును సముజ్జ్వలదున్నతభావముం గరం
బరుదుగ నుగ్రమైనవికృతాకృతితోడ నశేషసత్త్వసం
హరుఁ డగుచున్నవాని దివిజారిఁ గబంధుని గాంచి రచ్చటన్. (6-357) 210

ఉద్యోగపర్వమునందు:—

చ. అని మది నిశ్చయించి తగ నందఱఁ బిల్వఁగఁ బంచి వారితో
ననిచినమాటలాడి వినయంబునఁ బ్రార్థన చేసి మీరు మా
కొనరినసైన్యము ల్పదునొకొంటికిఁ బ్రాభవ మాచరింపఁ జొ
చ్చిన సకలంబు నొప్ప నభిషేకముఁ గైకొనుఁ డుత్సవంబునన్. (4-140) 211

వ. దీని మూఁడవపాదంబునందు "పదునొకొంటికి" నని యున్నచోట సంధిగూర్చి స్వర ప్రధానవడిగాను సోమయాజులు ప్రయోగించినారు. ఇది తెలియక కొందఱు మూఢులు దేశ్యనిత్యసమాసవడి యని యనుకొందురు. 212

6. నిత్యయతులు.

క. ఏని యనునాంధ్రశబ్దముతో నతికినపూర్వపదము తుదిప్రాయికి న
చ్చైనను వ్యంజనవర్ణం, బైన రచింపుదురు నిత్యయతు లనుచుఁ గవుల్. 213

శేషధర్మములయందు:—

క. పెట్టఁడు నారకమార్గం, బెట్టిమహాక్రూరకర్ముఁ డైనియుఁ దుద ని
ట్టట్టనక నెమ్మనంబున, నెట్టన హరి తలఁపు గలిగెనేని మహాత్మా. 214

[1] తావకాయత (స).

7. రాగమసంధివళులు.

తే. ఆ లనుపదంబు మొదలను రాగమంబు, వచ్చుసంధికి నుభయంబు వళికిఁ జెల్లు
నలిప జవరాలు బాలింతరాలు ముద్దరాలు ధర్మాత్మురా లన రాఘసారి. 215

మనుచరిత్రమునందు:—

ఉ. ఇంతలు కన్ను లుండఁ దెరు వెవ్వరి వేఁడెదు భూసురేంద్ర యే
కాంతమునందు నున్నజవరాండ్ర నెపం బిడి పల్కరించులా
గింతియె కాక నీ వెఱుఁగవే మును వచ్చినత్రోవచొప్పు నీ
కింత భయంబు లే కడుగ నెల్లిద మైతిమె మాట లేటికిన్. (2-41) 216

చారుదేష్ణచరిత్రమునందు:—

క. ఈలలన వేలుపుంజవరాలో యచ్చరయొ కిన్నరవధూమణియో
వ్యాళాంగనయో కాకీ, భూలోకస్త్రీల కిట్టిపొంకము గలదే. 217

8. విభాగవళులు.

క. తులసీభూషణ సంఖ్యకుఁ, దెలుఁగునఁ బరిమాణసంజ్ఞ దేటపఱచుప
ట్టుల నేసి యనుపదమునకు, నలరు విభాగవడి యనఁగ నచ్చును హల్లున్. 218

కాశీఖండమునందు:—(2-104)

తే. అప్పటికి నియ్యకొంటిఁ గా కంబుజాక్షి, ఋషులపాలిటివే యింతలేసిపనులు
కొతుక కాఁబోతు నాఁబోతుఁగుమ్ములాడ, నడిమియాఁబెయ్య దెస వచ్చె నాకుఁజూడ.

కావ్యచింతామణియందు:—

ఆ. కృష్ణుఁ డిచ్చు నాలుగేసిచీరలు కూర్మి, నింతులకును నాలుగేసిమణులు
కీవితోడ దోసె డేసిమాడలు కడు, నిం పెసంగ గంపెడేసి సొమ్ము. 220

9. నామాఖండవిశ్రమములు.

ఆ. అప్ప అయ్య అన్న [1]అర పవ్వ అమ్మక్క, ఆయి యనుపదంబు లదుకుసంధు
లుభయమునకుఁ జెల్లుచుండు నామాఖండ, వళు లనంగ నూఁదఁబడక నైన. 221

అప్ప యనుటకు నందితిమ్మన చాటుధార:—

క. ఇప్పటిదాతల సరిగాఁ, జెప్పకురా భట్టకర్ణశిబిఖేచరులన్
జెప్పుము మూర్తిఘనుని వెం, కప్పకు దానమున నిర్భయంబున సభలన్. 222

---

1 అరుసు (వా).

పాలిశెక్కి భాస్కరుని చాటుధార:—

క. అప్పు లిడునతఁడు ఘనుఁడా, యప్పు డొసఁగి మరలఁ జెందునాతఁడు రాజా
చెప్పఁగ వలె సాహిణిమా,రప్పను దానమున ఘనుఁడు రాజు నటంచున్. 223

అన్న అనుటకు పొట్టూరిగోపన:—

క. అన్నలుఁడు రూపమున సిరి, యన్న కళాయుక్తి భరతునన్న కరుణచే
నన్నసముద్రపుపెదచి,న్నన్నకుమారుండు వెంగళామాత్యుఁ డిలన్. 224

తెనాలి రామలింగము:—

క. చిన్నన్న ద్విపద కెఱుఁగును, బన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెఱుఁగు
న్మి న్నంది మొరసె నరసిం, గన్నకవిత్వంబు పద్యగద్యశ్రేణిన్. 225

తేలఁబలుకుటకు విక్రమార్కచరిత్రమునందు:—

చ. అనఘుఁడు సింగనార్యునకు నబ్బయ గోపయమంత్రి చిక్కనా
రనయును గల్గి రాత్మజులు రాములు ముప్వురు దోఁచినట్లు పెం
పున వెలయంగ నబ్బయకుఁ బుత్రులు పుట్టిరి రామరాజుఁ గే
సనయును బాచిరాజు గుణసంగుఁడు లింగనయుం గ్రమంబునన్. 226

అయ్య అనుటకు:—

... ...

కాశీఖండమునందు:—

సీ. గీ. నైషధాదిమహాప్రబంధములు పెక్కు, చెప్పినాఁడవు మాకు నాశ్రితుఁడ వనఘ
యిపుడు నెప్పఁడొడంగిన యీప్రబంధ, మంకితము సేయుం వీరభద్రయ్యపేర. 227
(1-13)

ఊఁదఁబడక ఉన్నందునకు ననంతునిఛందమునందు:—

తే. ఒరుల న మ్మయ్య యనుచోట నూఁదఁబడక
ద్వివిధ మగుఁ బ్రభునామాంతవిరమణంబు
మహి నయోధ్యకు రాజు రామయ్య యనఁగ
నతని[1]పట్టంపుదేవి సీతమ్మ యనఁగ. (1-120) 228

రుక్మాంగదచరిత్రమునందు:—

ద్వి. శ్రీకరగుణసాంద్ర చిరయశోరుంద్ర
ఆకారచంద్ర రామయభాస్కరేంద్ర. 229

---

1 పట్నంపు (వా).

అరసు అనుటకు ఆంధ్రకవితాపితామహుఁడు:—

క. చేపట్టిన ధ్రువు లగుదురు, కోపించిన రంభఁ గూడుకొందురు జగతిన్
స్థాపింపఁ బోడవఁ జాలని, యూపందలు సాల్వకోన్యమరుసున కెనయే. 230

పలకలూరిగోపన:—

ఆ. గోలకొండమలక గోవుల భక్షించుఁ, గొండవీటివిప్రకులము నెల్ల
బాచమరుసు చేరి భక్షించుచున్నాఁడు, మలక మేలొ బాచమరుసు మేలొ. 231

అవ్వ అనుటకు:—

... ...

అమ్మయనుటకు ఈవని పెద్దిరాజు రామరాజు చాటుధార:—

క. ఇమ్మహిలో మహనీయగు,ణమ్ముల నీపాటి గలరె నానావిధదే
శమ్ముల శ్రీరామునిసీ,తమ్మా మాయమ్మ నిత్యహర్షము లిమ్మా. 232

క. ఇమ్మా మదభీష్టంబులు, కొమ్మా మా మ్రొక్కు లెల్ల గురుమతితో మా
యమ్మా రఘునందనుసీ,తమ్మా సౌభాగ్యసిద్ధిదాయిని వమ్మా. 233

అక్కయనుటకుఁ జాటుధార:—

క. ఇక్కలియుగశక్తులలో, లెక్కింపకు భట్టశంక లేక ధరిత్రిన్
మిక్కిలి మల్లేశునియం,బక్కకు సరివేల్పు గలదె యవనీస్థలిలోన్. 234

క. చొక్కపుశ్రీగిరినిలయుని, మక్కువ మదిలో నెఱింగి మనుజులఁ బ్రోవన్
దిక్కయి నిల్చినమాయం,బక్కకు సరిగలదె సకలభాగ్యస్ఫురణన్. 235

ఆయి యనుటకు రాచపూడి వెంకటయ్య చాటుధార:—

క. వ్యాయామజనితమాయో, పాయసమస్తాఘములు నివారణ మగు దు
ష్కాయంబు పూత మగు గం,గాయిని బోడగన్నఁ దాన మాడినమాత్రన్. 236

వణుకూరిగుర్వరాజు శమంతకమణిచరిత్రమునందు:—

ఉ. కాయవచోమనఃస్ఖలనకల్పితదోషము లెల్లఁ బాయఁగా
నాయెదఁ బూన నిత్యము సనాతనధర్మముఁ బూని యర్మిలిన్
బాయక కొల్తు రామనరపాలనిరంతరసౌఖ్యదాయి సీ
తాయి సమస్తశోభనవిధాయి [1]మహత్ఫలసిద్ధిదాయిఁగన్. 237

1 'మహాఫలసిద్ధి' అనియుండవలెను. లేకున్న 'మహతాం ఫలసిద్ధిః' అని షష్ఠీసమాసము చేసికొనియైనఁ దృప్తిఁజెందనగును.

10. పంచమీవిభక్తివిరామము.

ఆ. తత్సమంబుఁ జేయుతఱిని బంచమి కన్న, నంటె ననువిభక్తు లదుకుసంధి
మెలఁగుఁ గృతులఁ బంచమీవిభక్తివిరామ, మనఁగ నచ్చునకును హల్లునకును. 238

చమత్కారరామాయణమునందు:—

క. నిన్నుఁ జెఱఁ గొన్న హైహయు, కన్నన్ దోర్వీర్య మెక్కుడగుభార్గవు లీ
ల న్నిర్జించినరాముని, కన్నను శూరుండు ముజ్జగంబులఁ గలఁడే. 239

ఆదిపర్వమునందు:—

చ. వితతమఖప్రయోగవిధివిత్తము లుత్తమధీయుతు ల్జగ
న్నుతసుమహాతపోధను లనుగ్రహనిగ్రహశక్తియుక్తు లీ
క్రతువున ఋత్విజు ల్కమలగర్భసమానులు పూర్వదిక్పతి
క్రతువున యాజకోత్తములకంటెఁ బ్రసిద్ధులు సర్వవిద్యలన్. (2-227) 240

11. కాకుస్వరవళులు.

క. పలుకులతలఁ గలవ్రాలకు, వల నగుచోఁ బ్లుతము నిలిపి వానికి రెండున్
వళులుగఁ జెప్పినఁ గావ్యంబుల నది కాకుస్వరంబుఁ బ్లుతవళియుం నగున్. 241

ఆ. ఏకమాత్రహ్రస్వ మినుమడించిన దీర్ఘ, మయ్యె మూఁడుమాత్రలయినఁ బ్లుతము
భీతశోకతర్కగీతదూరాహ్వాన, సంశయార్థములను జరుగుఁ బ్లుతము. 242

భీతిప్లుతమునకు భాస్కరునిరామాయణమునందు:—

ఉ. ఏ జనకాత్మజ న్దశరథేశ్వరుకోడల రాముభార్యఁ జుం
డ్రో జనులార యడ్డపడరో సురలార సురారి కొంచు నం
భోజదళాక్షి శైలవనభూములు దాఁటుచు భీతి నేఁగుచో
నీజలరాశిఁ జూచి మది నెంత దలంకెనొ యేమి సేయుదున్. (యు. 41) 243

మనుచరిత్రమునందు:—

ఉ. ఎవ్వతె వీవు భీతహరిణేక్షణ యొంటిఁ జరించె దోఁట లే
కివ్వనభూమి భూసురుఁడ నేఁ బ్రవరాఖ్యుఁడఁ ద్రోవ దప్పితిం
గ్రొవ్వున నిన్నగాగ్రమునకుం జనుదెంచి పురంబుఁ జేర నిం
కెవ్విధిఁ గాంతుఁ జెప్పఁ గదవే తెరు వేది శుభంబు నీ కగున్. 244

శోకప్లుతమునకు రామాయణమునందు:—

శా. అన్నా లక్ష్మణ నిన్నుఁ బుణ్యనిధి నే నజ్ఞాన నై పల్కితి
న్న న్నా పాపము వచ్చి ముట్టుకొనియె న్నాపాలిదైవంబ వై

యిన్నీచుం బరిమార్ప వేగఁ బఱతేవే నన్ను రక్షింపు మీ
యన్నం బ్రక్కనఁ జీరవే యరుగవే యత్యుగ్రశీఘ్రంబునన్. (అర. 2-111)

తర్కప్లుతమునకు హరిశ్చంద్రోపాఖ్యానమునందు:—

శా. ఓరీ రాజకులాధమా నృపులు లేరో వేఁట రారో మద
క్రూరాభీలమృగావళిం దునుమరో ఘోరాటవుల్ లేవో నా
యారామంబు గలంచి జంతుతతి మాయం జేసి యస్మత్కుమా
రీరత్నంబులు వేఁడ వచ్చినను వారి న్నొంచినా వేమిరా. (2-147) 246

శాంతిపర్వమునందు:—

మ. అనుమానింపక తోడఁబుట్టులనె కాదా తున్మి తూఁటాడె నెం
దును గ్రొన్నెత్తురు లేఱులై పఱవ నింద్రుం డుగ్రతన్ దైత్యులన్
మును లవ్వీరు భజింపరో క్రతువు లామోదంబుతో నమ్మహా
త్మునిఁ జేయింపరొ యూర్ధ్వలోక మది కాదో నాక మూహింపుమా. (1-287)

రంగనాథుని రామాయణమునందు:—

ద్వి. అట్టినామీఁద నీవా యలిగెదవు, పట్టి చెట్టలు వాపి పాఱవైచెదను. 248

ఆనుశాసనికపర్వమునందు:—

ఉ. ఆనరనాయకుం డొకమహాధ్వర మెంతయుఁ వేడ్కఁ జేయఁగాఁ
బూని మహీసురావలికిఁ బూజ యొనర్పఁగఁ దాను బ్రాహ్మణుం
డై నయ మారఁగా ననలుఁ డాతనిపాలికి వచ్చి నాకు నీ
వై నృప నీదుపుత్త్రిఁ గృప నేర్పడ దానముగాఁగ నావుడున్. (1-53) 249

దూరాహ్వనప్లుతము:—

తే. ఆదితేయార్చితాంఘ్రిపద్మా యనంగ, ద్వారకాపురమధ్యసద్మా యనంగ
నసురకులవైరివీరులార్హా యనంగ, రసికచిత్తాబ్జవాసులారా యనంగ. 250

కళాపూర్ణోదయమునందు:—

మ. అకటా యే మని దూరుదాన నిను నాథా వేఁగుజా మయ్యెఁ బొం
దికగాఁ బాదము లొత్త ర మ్మనుట గానీ యొంటి యేమో కదా
నికటక్షోణికిఁ జేర ర మ్మనుట గానీ కొంత నెయ్యంపుపూ
నికతోఁ గన్నుల విచ్చి చూచుటయ కానీ లే దొకింతేనియున్. (4-112) 251

సంశయప్లుతము:—

ఆ. హరి యనంగ నాతఁడా నిన్నుఁ గంసు న,డంచెఁ గృష్ణుఁ డీతఁడా యశోద
కెంతభాగ్య మబ్బెనేబోటి నాబోటి, నెలఁత కట్లు గలుగునే తలంప. 252

మాభ్యుదయమునందు:—

ంధి. అంగనాలలామఁ గానవా లతాకుడుంగమా
తంగమా భుజంగమా పతంగమా కురంగమా
లుంగమా లవంగమాతులుంగమాధవీనట
ద్భృంగమా వనీరమా కరీరమా సమీరమా. (5-239) 253

ంయ సేనమునందు:—

వల్లభుఁ డేగు దుర్లభుఁడు వాని దెసం దగు లూఁది యిమ్మెయిన్
దల్లడ మందె దేల యుచితస్థితికి న్ననుఁ బాపఁ జూపినన్
దల్లియుఁ బంధులోకమును దండ్రియు నే మనువా రెఱింగిరే
నల్లమ యిట్లు నీకుఁ దగునో తగదో పరికించి చూడుమా. 254

ామాయణమునందు: —

జనకజకు సుమిత్రానం,దనునకుఁ బ్రణమిల్లి సముచితస్థితి దర్భా
సనమున నుండఁగ రఘుపతి, యనుజన్ముని జూచి సేమమా [1]జనపతికిన్.(అ. 258)

12. ప్లుతయుగవిశ్రామములు.

తా మేవర్ణము లైనను, త్మామండలమునను బ్రాణమైత్రి గలిగినన్
దామోదర ప్లుతయుఁగవి,శ్రామము లనఁగాఁ బ్లుతాక్షరద్వయ మమరున్. 256

జ్రపంజరశతకమునందు:—

. శ్రీగజగామినీమణిని సీతనుగా నిరపాయిఁగాఁ ద్రిలో
కీగృహమేధిఁగా గరుడకేతనుఁగా భవరోగవైద్యుఁగా
నాగురువాన నిన్నె మది నమ్మితి వేఱొకవేల్పుఁ గొల్వ నీ
వే గతి కావవే రఘుపతీ శరణాగతవజ్రపంజరా. 257

ఈపండ్రెండును నుభయవళిభేదంబులు.

ఇంకం బ్రాసయతు లెట్టి వనిన:—

ప్రాసయతులు.

. గీతముల సీసములను సంగీతములను, విరతి విడనాడి యొక్కొక్కచరణమునను
రెంటికిని బ్రాసవర్ణంబు నంటఁ బలుకఁ, బ్రాసవిశ్రాంతు లండ్రు కబ్బముల వాని.

ఆ. దేవకీకుమార గోవర్ధనోద్ధార, తోయజాక్ష పాండవేయపక్ష
ఘనవినీలగాత్ర మునిజనస్తుతిపాత్ర, యదుకులాబ్ధిసోమ కదనభీమ. 259

అగ్రామ్యావిరామంబులు:—

ఆ. వికటకవులు కొన్నివింతలు గల్పించి, కవిజనాశ్రయమునఁ గలిపినారు

వానిఁ బైకొనంగ వలదప్రయుక్తంబు, లేల సెప్పు భీముఁ డెఱిఁగియెఱిఁగి. 260

వ. అవి యెవ్వి యనిన. 261

క. వెలయఁ గకారాదులు భూ, తలమున నైదైదువళులు దా మగు ననుచుం
బలనామదనుఁడు రేచన, నలినభవనిభుండు గుణవత్సుఁడు చెప్పెన్. 262

వ. ఈపద్యములోఁ జెప్పినయయిదువర్గములయందును మొదలివర్ణములు నాల్గింటికి వర్గ వళ్లు గనుకఁ జెల్లుబడి యవి యన్నియుఁ దాపలఁ బూర్ణబిందువు లేకుండిన ననునాసికములకుం జెల్లవు. ఆబిందువు లున్నట్లాయెనా బిందుయతులు గనుక నవియుం జెల్లును. ఈభేదము చెప్పనందుచేత నీపద్య మగ్రాహ్యము. 263

అగ్రాహ్యసంబంధవళులు.

క. దడలకు భేదము లెంచక, వడియును బ్రాసంబు నిలుప వచ్చును గృతులం
దద్రి యె ట్లన్నను శ్రీహరి, దొడిబడి దానవులఁ జంప డులి యాయె ననన్. 264

వ. ఈచెప్పినదడలకు పదాదినున్న చతుర్థవర్గసరళము ఆదేశమై వచ్చునప్పుడు ఆదేశయతిగాఁ జెప్పవచ్చును. అదియుఁ గాక ఆరెంటికిని దాపలించి నెఱసున్నలున్నప్పుడనుస్వారసంబంధయతులు గనుక అటువలెను జెప్పవచ్చును. అవి గలుగఁజెప్ప లేదు గనుక నిదియుం సమ్మతము గాదు. 265

అగ్రాహ్యవర్ణచతుష్టయవళులు.

క. యరలవ లనునీనాల్గును, వరుసం దమలోన వళ్లు రయమునఁ జెల్లుం
ధరశషసహావర్ణంబులు, సరవి నొకటి కొకటి చెల్లు హరినిభరేచా. 266

వ. ఈమొదలను జెప్పినయరలవలకు నాల్గింటికిని చెల్లుబడి గాదు. శషసహాలలోపలను తొలుతటివిమూఁడును ఊష్మవిశ్రాంతులు గనుక చెల్లును. వానికి హకారము చెల్లదు. ఇవి తెలియకచెప్పినకతంబున ఇదియుం అప్రయుక్తమే ఆయెను. 267

అగ్రాహ్యభేదవర్గయతులు.

క. ధరఁ బఫబభమాక్షరములు, పరువడి నీయేనుగూడ వాతోఁ జెల్లుం
సరి సంభావన వడి యన, మరుదీమము లేమ కీరవాణి యనంగన్. 268

వ. పంచమవర్గాక్షరము లైదింటిలోనున్న వబల కభేదయతి గనుకను ప్రథమద్వితీయచతుర్థవర్ణములు వకారమునకు నభేదవర్గయతులు గనుకను అవియుం నిలుచును. మకారము నడవదు. ఇది విచారించక చెప్పినాఁడు గనుక నిదియుం అబద్ధమని తెలిసికొనునది. 269

తే. భరితభువనార్ణవంబుతో బ్రంత సరియె, రమ్యమణిరాజరాజుతో లక్క సరియె
లలితవీణారవంబుతో ఢక్క సరియె, యనఁగఁ జెల్లు నభేదాఖ్య నమరువళ్లు. 270

వ. ఈమూఁటిలోపలను భకార వకారములకు నభేదవర్గవిరతి గనుక ప్రయోగించ
వచ్చును. లవర్ణఢవర్ణములకు నభేదవర్గయతులును గావు. కనుక ప్రయోగించరాదు.
రేఫమునకును లకారమునకును గ్రాహ్యంబు గాదు. వానికిని లక్షణవిలాసమువారు
తెలియక *కొన్ని యుదాహరణంబులు వ్రాసినారు. అవియును వివరించెద. 271

శృంగారనైషధమునందు:—

క. కైలాటరాయ యభినవ,లీలామకరాంక చంద్రరేఖాంకురచూ
డాలంకారపదాంబురు,హాలింగితసుఖితనిర్మలాంతఃకరణా. (1-110) 272

రామాయణమునందు:—

క. దానవసుందరు లత్తఱి, జానకి నందలముమీఁద సమ్మద మొదవం
గా నిలుప శారదాభ్రవి,లీనత నేపారుచంద్రరేఖయ పోలెన్. (యు. 2323) 273

వ. సంస్కృతమునందు రేఖాలేఖాశబ్దములు రెండును గలవు గనుక ఈరెండు పద్యముల
యందును చెప్పినరేఖాశబ్దము మొదల ద్వితీయాంతస్థ మని యెఱుఁగునది. 274

హరిశ్చంద్రునికథయందు:—

ద్వి. చీఁకటి విరియించుఁ జిఱునవ్వు పసిఁడి, రేకులతో నెదిరించు చెక్కులును. 275

వ. కొందఱు 'రేకులతో మురాళించుచెక్కులును' అని చదువుదురు అది వ్రాఁతతప్పుగాని
కవిహృదయము గాదు. 276

వసుచరిత్రమునందు:—

శా. ఓలంబాలక యోల యోల యన నో లోలంచు మేలంబునన్
లోలంబాలక యోర్తు గ్రుంకి బిసవల్లుల్లున్ని తూఁటాడి కెం
గేలం బూని తటాలున న్నెగసె నక్షీణాంబునాథాంబుజా
క్షీలోకంబు జయించి వారలయశశ్శ్రీఁ దెచ్చుచందంబునన్. (3-162) 277

వ. ఈపద్యము రెండవచరణము మొదలను (×)లోలంబాలక గ్రుంకి యని కవిహృదయము.
ఇది గానక కొందఱు "ఇందిందిర శ్చంచరీకో రోలంబో బంభరోపిచ" అని నిఘం
టున ఉన్నదని రోలంబాలక యని చదువుదురు. ఇట్లని రామరాజభూషణము తలంపు
గాదు. 278

క. నణ లనురెండక్కరముల,కును వడి ప్రాసంబుఁ బెట్టుకొన వచ్చుఁ గృతిన్
విను అరల కిట్ల పెట్టం, జను లళల కభేద మరయ సర్వజ్ఞనిధీ. 279

---

* (వా) ప్రతిలో 'సుపూర్వానునిర్ణయము' అని ఈతావున 'తలసీల' కలదు.

(×) రోలంబాలక - యనియే కవిభావము. 'తల' యతి అప్పకవి చెప్పుచున్నాడు.
"నారయణ కాళ్ళఁ దేవ్వెలకలయుచున్న" — ఇచట (వ.3—163) అప్పకవి

"భ్రాంతములనంబుచ్చుచు వర్ధమానవిరహ గ్లానిన్ మదింగుందుచున్" (పిల్లలమఱ్ఱి

వ. ఈచెప్పినమూఁటిలోపలను మొదలం జెప్పిననణలకును సరసపడియు కడను జెప్పిన లళలకు అభేదవిరతియుఁ గనుక నీరెండును గూర్పవచ్చును. నడుమను జెప్పినరఱలకు "రయోస్తు నిత్యం స్యాత్" అని శబ్దశాసనసూత్రముకలిమిం జేసి యేకతరయతు లగుటనుం గూర్పరాదు అటుగనుక ఈపద్యమును బ్రశస్తము గాదు. 280

ఇవి నలువదియొక్కటియు యతిభేదంబులు.

ఇంకఁ బ్రాసస్వభావం బెట్టి దనిన.

మూ. సూ:—ద్వితీయో వర్ణః ప్రాసోఽత్ర పాదపాదేషు, కించ ప్రాస
స్సర్వేషు చైక ఏవ స్యాత్. 22

తే. ప్రథమపాదద్వితీయాక్షరంబు ప్రాస, మయ్యెఁ బదపద్యముల నడుగడుగునందు
నదియు రెండవవర్ణ మై యమరు సీస, గీతదండకమంజరీకృతులఁ దక్క. 281

ప్రాసపూర్వాక్షరనిర్ణయము.

క. గురులఘువులలో నెయ్యది, మురహర తొలిచరణమునకు మొదల నిలుచు ని
ద్ధర నాపై నిడుఁబ్రాసాక్షరములఁ బూర్వమున నదియ కదియింప నగున్. 282

ఆ. దాసపారిజాత వాసవావరజాత, ఘనఘనాఘనాంగ దనుజగర్వ
భంగ యనుచు నిట్లు ప్రాసాదులను గూర్ప,వలయు నొక్కభంగి వ్రాలు కృతుల. 283

ఆ. క్రింద జడ్డలును బిఱుంద బిందువులును, నూఁది ప్రాసములకు నుండెనేని
హ్రస్వ మొకటి నిడుదయక్కరం బొక్కటి, వాని మొదల నిలుప వచ్చు నెందు.

ఆ. పక్షిరాజపత్ర రాక్షసతృణదాత్ర, దంతిభయవిరామ శాంతిధామ
యింద్రనీలమూర్తి సాంద్రపాండురకీర్తి, యనఁగఁ బ్రాసమాత్ర కాదు లొప్పు. 285

ఆ. వేదవేద్య యసమవృత్తపాదములను, బ్రాసనియమరహితపాదములను
వలసినట్లు మొదలివ్రాలు సెప్పఁగ నొప్పు, నొక్కదానగురువు నొకట లఘువు. 286

స్వస్థానార్థసమవృత్తోపజాతివృత్తము.

క్షమాకళత్రుఁ డబ్జనేత్రుఁ, డాత్మపాలితుండు ద్విజగత్పవిత్రుఁ
దమాలనీలు నమ్ముదారశీలుఁ, హేమాక్షవైరి నృభజియింతు శౌరిన్. 28

ఆ. వారిజాతగర్భవామదేవసహస్ర, నయనముఖ్యపుణ్యనామ యనుచుఁ
బ్రాసనియతి లేనిసీసాదిపదముల, మొదల రెండు నిట్లు గదియుచుండు. 28

ప్రాసాక్షరమైత్రి.

తే. ప్రాసముల కెల్లఁ దుల్యాక్షరంబు లైనఁ, జాలు స్వరభేద మైన దోషంబు లేదు
చరణములకడఁ గూర్చుప్రాసముల కెల్ల, సన్నియు సమస్వరంబులై యమరవలయు

ఆ. సరసిజాతనేత్ర దురితగుల్మలవిత్ర, హరితనూజమిత్ర గరుడపత్త్ర
ధారుణీకళత్ర నీరదాసితగాత్ర, యనుచుఁ గూర్ప వచ్చు నచ్చు లెల్ల. 29

దురితద్విపహర్యక్షా, నరకమురాసురవిపక్ష నాళీకాక్షా
శరధిసుతాలయవక్షా, కరినాయకరక్ష హరముఖసురాధ్యక్షా. 291

. [1]వట్రువయు ద్విత్వమును గలవ్యంజనంబు, ప్రాస మై యుండునెడఁ బెఱప్రాసములకు
వ్యంజనంబు సమాక్షరం బైనఁ జాలు, వానిపై నేస్వరం బైనఁ బూన వచ్చు. 292

. సకియ పూర్వజన్మసుకృతఫలంబునఁ, గాక తనువిభానిరాకృతాభ్రు
నిక్ష్వపాపయోధి దక్క్రఁగఁ గొనుటకుఁ, దరమె భోజసుతకుఁ దక్క నన్నఁగ. 293

ల్యపర్వమునందు:—

. చావరు నొవ్వరు పాండవు, లేవురు నని నీవు సెప్ప నిప్పలుకులు దుః
ఖావేశకరము లై చే,తోవృత్తిఁ గరంపఁ జొచ్చె దుర్భరభంగిన్. (1-14) 294

వికర్ణరసాయనమునందు:—

ఏ. అమరీవిభ్రమరీతిలోలనయనాహస్తాబ్జ[2]దోధూయమా
నమణీదండకచామరాగ్ర[3]పవమానస్పందనాందోళన
క్రమశోభాన్వితకుంతలప్రకర ముత్కృష్టాత్మ మయ్యుం దదీ
యమృదుస్పర్శసుఖోన్నతిం బరవశం బై తూఁగుచందంబునన్. (1-64) 295

. విరమము స్వరప్రధానము, ధరఁ బ్రాసము వ్యంజనప్రధానము నగుటన్
స్వరసంధిఁ జెందునపుడును, బ్రరుచిరముగ హల్లు దాన ప్రాసము లయ్యెన్. 296

క. ఆన్నలు వెట్టిన నిలువకఁ, దా స్సూరక యలిగి యాసుదంతిని జేరన్
దానవసంహారుఁ డేక్రియ, చే న్నీకఁ జనుదెంచు నాకుఁ జెప్పవె యనఁగన్. 297

ప్రాసభేదంబులు.

సీ. అర్ధబిందుసమాహ్వయముఁ బూర్ణబిందుఖండాఖండములు సంయుతాక్షరంబు
ధర సంయుతాసంయుతము రేఫయుతలఘుద్విత్వవికల్పముల్ వెస నుభయము
ననునాసికప్రాసమును బ్రాసమైత్రియుఁ బ్రాసవైరంబు స్వవర్గజంబు
బుప్రాస్లఘుయకారప్రాసములు నభేదంబును సంధిగతంబు ననఁగఁ

తే. బదియు నేడు దెఱంగులఁ బరిఢవిల్లుఁ, బ్రాసములు పూర్వసుకవిప్రబంధములను
గ్రమత లక్షణలక్ష్యయుక్తంబుగాఁగఁ, దేటపఱచెద వాని నిశాటదమన. 298

సమప్రాసములు.

తే. పూర్వమున నర్ధమైనను బూర్ణమైన, దిగువ జడ్డక్కరం బైనఁ దగిలి మొదలి
ప్రాస ముండినయెడ సమప్రాస మనఁగఁ, బిదప నన్నియు నట్లనఁ గదియవలయు.

1 నైత్వము (ప. వా). 2 దోధూయ. 3 'పవమానాస్పంద' పాఠాంతరములు.

సమప్రాసములం దర్ధబిందుప్రాసము

ఆ. వీఁకఁ బజ్జ్రిముఖుని దాఁకి కోసలవల్ల,భుఁడు బలాసురాంతకుఁడు సెలంగ
నవనిఁ గూల్చె ననుట నర్ధబిందుప్రాస, మిట్లు గూర్ప వలయు నెల్లకడల. 300

పూర్ణబిందుప్రాసము.

క. పొందింప వలయు నెల్లెడ, బృందావనచారి పూర్ణబిందుప్రాసం
బిందీవరాక్షి భీష్మక, నందనఁ జేకొనియె నందనందనుఁ డనఁగన్. 301

ఖండాఖండప్రాసములు.

క. నిడుపులు నరసున్నలు దమ, కెడమను గలకచటతపల కిలఁ బ్రాసము లై
దొడరును నిర్బిందువు లొ,క్కెడ ఖండాఖండసంజ్ఞ నినశశినయనా. 302

ఆదిపర్వమునందు.—

క. వీఁకఁ [1]బఱతెంచునిరుగడఁ, దాఁకినఁ గడు నలిగి ఘోరతరశరహతి న
మ్మూఁకలు విరియఁగ నర్జునుఁ, [2]డాఁకతమున నేసె నుగ్రుఁ డై రణభూమిన్.(8-203)

విరాటపర్వమునందు:—

క. నాకొఱఁత దీర్చి వచ్చితి, [3]నీకొఱఁతయ యింక సూతుని న్దొగఁ జూడ
న్లోకము వంచింపఁగఁ దగు, చీఁకటిరే యొదవె నేమి సేయుదొ చెపుమా. (2-271)

ద్రోణపర్వమునందు:—

*సీ. పా. మూఁకలువిరియించి వీఁకనాచార్యాదియోధులకెల్లను నొక్కెడసను. (2-136)

రుక్మాంగదచరిత్రమునందు:—

ఉ. ఓకరుణాకలాప వికచోత్పలలోచన యిప్పు డియ్యెడన్
గాకులు చంప కుండ ననుఁ గైకొని కాచిననీకృపాగుణం
బే కలిగె న్వసింపఁ దగునే తొలిపుట్టువునందు భర్తపైఁ
గాఁకలు సేసినట్టిఘనకల్మషము ల్విన నీకుఁ జెప్పెదన్. (4-99) 306

ఆదిపర్వమునందు:—

మత్త. తీఁగయుయ్యెల నూఁగుఁ జల్లనితియ్యమామిడిమోకలం
డాఁగుఁ బువ్వులతేనెసోనలఁ దారుఁ గేతకిఁ జేరుఁ బు

---

1 బఱతెంచినల్లడఁ (పూ. ము). 2 డాఁకతమున (ప. వా. పె). 3 నీకొఱవయ (వా. ప). * మూఁకశబ్దము శబ్దరత్నాకరములో సార్ధానుస్వారముగఁ జేర్చి యీసీసపాదము నే యుదాహరించినాఁడు; కాని యప్పకవిమతమున సార్ధానుస్వారము గాదు.

న్నాగ్ర్యపూగమహాగవీథుల నాట్యము ల్సచరించు నా
భోగ్యనాగలతాగృహంబుల భోగము ల్గనువేడుకన్. 307

రామాయణమునందు:—

ద్వి. మూర్గి చరించున మ్మైకరితుమ్మెదలు, బా గ్గొప్పఁ గొప్పనఁ బరఁగినదాని. 308

వరాహపురాణమునందు:—

క. ఆచ్చింతామణి ముని తన, పీచ్ఛ మడఁచుదాఁక నీక పృథులోభముచే
దాఁచుకొనుఁ గాక నాచే, నీచ్చే నీఁక మోసపోవునే నరనాథా. 309

ఉద్యోగపర్వమునందు:—

క. [1]మీటుగతి రథికులను నొక, నాటికి వేవుర వధింతు నరుశరములు నో
నాట్టి పడవైచునంతకు, వేఁట్టాడెదఁ బ్రతిబలంబువీరుల సెల్లన్. (4-107) 310

ఆ. బోఁటి యొకతె పెండ్లిపాట్ట పాడఁగఁ జొచ్చె, నాఁప్ప రానివిరహతాప్తమునను
బేరు గూర్చి తాను బెండ్లికూఁతురు గాఁగ, గోత్రధరుఁడు పెండ్లికొడుకు గాఁగ. 311

ఆదిపర్వమునందు:—

క. ఆపన్నగముఖ్యులఁ దన,వీఁపునఁ బెట్టుకొని పఱచి విపినములు మహా
ద్వీపములు గిరులు సకలది,శాపాలపురములఁ జూపెఁ జని వారలకున్. (2-42)

సంయుతాక్షరప్రాసము.

తే. సంయుతాక్షరప్రాస మై జగతి వెలయు, గర్వుఁ డర్చించుదైవంబు భర్గుఁ డనఁగఁ
బద్మలేక్షణ కౌనతిసూక్ష్మ మనఁగఁ, జంద్రవంశ్యుఁడు భోగదేవేంద్రుఁ డనఁగ. 313

సంయుతాసంయుతప్రాసము.

తే. రలలు తమక్రింద జడ్డ లైఁ గ్రాలువ్రాలు, ప్రాసవర్ణంబులై వానిఁ బాసియైనఁ
గూడియైనను బెఱయడుగులను నిలుచు, సంయుతాసంయుతప్రాససంజ్ఞఁ దనరి. 314

తే. ప్డాఁడ్డి ద్రచ్చఁగ నిమ్ము నాతంద్రి కృష్ణ
వేఁడుకొనియెద నందాఁకఁ బండ్లు దినుము
దుండగపుచేష్టలును నోటిగ్రాంద్ర తనము
మెండ్లుగాఁ జొచ్చె నీకు నై దేండ్లు కనఁగ. 315

రేఫశ్లిష్టమునకు నాదిపర్వమునందు:—

ఉ. క్షత్రియవంశ్యు లై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ
క్షత్రియవైశ్యశూద్రు లనఁగాఁ దగునాలుగుజాతుల న్స్వచా

[1] నీటుగల; మేటులగు (అచ్చు. భా).

రిత్రముఁ దప్ప కుండఁగఁ బరిక్షితుకాచినయట్లు రామమాం
ధాతృరఘుక్షితీశులు ముదంబునఁ గాచిరె యేయుగంబునన్.(ఆ. 2-173) 316

వ. మాంధాతృశబ్దము ఋకారాంతము గనుకఁ దకారముక్రింద నున్నది వట్రువ
సుడిగాని క్రారవడి కాదు. అందులకు— 317

కవికర్ణరసాయనమునందు:—

సీ. గీ. దానగుణశాలి భూసముద్ధరణదక్షుఁ
డనిశమఘుదీక్షితుండు మత్తారిహారిణ
విహృతినిరతుఁడు యువనాశ్వవిభుసుతుండు
ఘనుఁడు మాంధాత నృపుఁ డైనకాలమునను. (2-58) 318

సోమునిహరివంశమునందు:—

శా. నాతో మార్కొన లేరు నిర్జరపురీనాగేంద్రబృందారకా
రాతు లున్నగ దేవసంఘములు పోర స్థిరసంగ్రామకుం
డీత్రైలోక్యమునందుఁ గల్గఁడు రణం బెచ్చోట లేకుండఁ గాఁ
జేతు ల్వాయు వృథాభరం బగుచు వచ్చెద్దేవ యీమేనికిన్. 319

దేవీవిజయమునందు:—

తే. వాక్త్రిణేత్రాంగనాశచీశక్తు లధిక
సంభ్రమంబునఁ గుంభనికుంభదైత్య
హంత్రిఁ బూజింపుదురు త్రయీమంత్రములను
స్తోత్రములు చేసి మంగళారాత్రిక లిడి. 320

పద్మపురాణమునందు:—

క. శ్రీకరచక్రాంకితు లగు, లోకులు శుద్ధులును బుణ్యులును నగుదురు వా
రీక్రియలు లేక యుండినఁ, బ్రాకృతు లనఁ బతితు లనఁగఁబడుదురు జగతిన్. 321

లకారశ్లిష్టమునకు రాఘవపాండవీయమున:—

శా. లోకత్రాణరతిం దదాదిమమహీలోకప్రవేశోత్కభా
షా*క్లప్తప్రథమద్వితీయపదగుంజన్మంజుమంజీరగ
ర్జాకల్పామలరామభారతకథాసర్గంబుల న్నించువా
ల్మీకివ్యాసులఁ గొల్చెదం దదుభయశ్లేషార్థసంసిద్ధికిన్. (పీఠిక. 3) 322

రేఫయుతప్రాసము.

ఆ. సుడులు తెలుఁగులందుఁ బొడమ వాకైవడి, వ్రాలుకొమ్ము క్రారవడులు గాన

* 'క్లప్త' లో 'క్ల' లకారశ్లిష్టముగాదు. అప్పకవి యీపద్యములను లకారశ్లిష్టమున కుదాహరణముగ నిచ్చుట ప్రమాదము.

రేఫయుతసమాఖ్యఁ గృతులఁ బ్రాసము లగు, సొరిదిఁ దమకుఁ దాము సుదులఁ బాసి.

క. సంగ్రామరంగమునఁ బెలు,చం గ్రమ్మఱుచున్న సాల్వజగతీవరు మే
శం గ్రుచ్చిపార నాటిం, చెం గ్రూరాస్త్రములు నాల్గు శ్రీకృష్ణుఁ డొగిన్. 324

క. ఈక్రార పలుకునకు మొద,లై క్రాలుచుఁ దేలి ప్రాస మగుఁ దనతనకే
శ్రీక్రొమ్ముడిసౌందర్యము, వాక్రువ్వం దరమె యురగవరునకు నైనన్. 325

లఘుద్విత్వప్రాసము.

తే. భువి లఘుద్విత్వసంజ్ఞికంబు లయి కొన్ని
యూఁదఁ బడని క్రారలతోడ నొకటి కొకటి
ప్రాసముల కగుఁ దమలోనఁ బత్రయుగము
విద్రుచె వినతాత్మజుఁడు దిక్కు లద్రువ ననఁగ. 326

వికల్పప్రాసములు.

తే. పంచవర్గంబులను గనుపట్టునట్టి
పొల్లు లనునాసికాక్షరంబులను గదిసి
తమదుపంచమములుఁ దృతీయములు నగుచు
నమరుఁ బ్రాసంబులకు వికల్పాహ్వయముల. 327

తే. ప్రాఙ్నగసమానధృతి సుధారుఙ్నిభాస్య, స్రఙ్నిచయసక్తకంఠ దావాగ్ని పాయి
వాఙ్మనోహారనుత యసదృఙ్మహాత్మ, దిఙ్మహితకీర్తి యర్జునయుగ్మభేది. 328

ఉభయప్రాసము.

ఆ. ధాత్రిఁ బాణినీయసూత్రములను దృతీ,యోష్మమును ద్రుతంబు నొక్కచోటఁ
గ్రమత షాక్షరము ణకారము నై ప్రాస,ములకు నుభయసంజ్ఞఁ బొసఁగు రెండు.

త్రైశంకవోపాఖ్యానమునందు:—

క. ఝషకేతుద్విషునకుఁ గి,ల్బిషపర్వతవృషున కమృతవిషనిధిజామా
త్రిషునకు ఋషిపూజితునకు, విషమాక్షున కింద్రముఖదివిజపక్షునకున్. 330

సాంబవిలాసమునందు:—

క. వసుధాకళత్రునకు సా,రసదళనేత్రునకు మరుదరాతిమదతమో
విసరాంబుజమిత్రునకు, న్విషమశిలీముఖసహస్రనిభగాత్రునకున్. 331

తే. ప్రాణములఁ బాపె నాహవక్షోణియందుఁ, బ్రాణవల్లభఁ గొని చన్న దానవేంద్రుఁ
దమ్ముఁడును దాను గిశజాతమ్ముతోడ, శరధి బంధించి దాఁటె దాశరథి యనఁగ. 332

ఉద్యోగపర్వమునందు:—

ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణసుతుండును గర్ణశల్యులున్
బ్రాణము లాసుయోధనునిపాలివ యండ్రు నిజానుజన్ము ల
క్షీణపరాక్రము ల్సుతు లజేయులు బాహ్లికసోమదత్తు లా
స్థాణున కైన నోడరు వశంబె జయింపఁగ వారి నేరికిన్. (1-299) 333

కాళహస్తిమాహాత్మ్యమునందు:—

మ. ప్రణతు ల్సేయుచుఁ గాంచెఁ గుంభజుఁడు లోపాముద్రతోఁ గూడి ద
క్షిణకైలాసము నంబికాహారకృతశ్రీపాదుకాన్యాసమున్
మణిమంత్రౌషధవాసము న్భవమహామాయావిపర్యాసమున్
గణనాతీతనటీవిలాసము సమగ్రశ్రీసముల్లాసమున్. (1-109) 334

కాశీఖండమునందు:—

క. †త్రిణయనునిరాణివాసము, నణిమాద్యైశ్వర్యవితరణామరతరువున్
మణికర్ణిక ముక్తివధూ, మణికర్ణికఁ దలఁచె మౌని మానసవీథిన్. (2-150) 335

రామాయణమునందు:—

చ. రణమున నుగ్రసాయకపరంపర భానుకులం బరామల
క్షణము జగం బవానరముగా విలునేర్పును మద్భుజావిజృం
భణమును జూపి తండ్రి మదిఁ బట్టినచింత చోలంగఁ బెట్టి శూ
ర్పణఖకు నిట్లు వాటిలినబన్నము నీఁగుదు నే నవశ్యమున్. (యు. 544) 336

మధుసేవనమునందు:—

క. పో నుద్యోగముఁ జేసిన, ప్రాణంబా యింక నీకుఁ బాథేయం బీ
మానినిమందస్మితమధు, రాననచంద్రికలు గ్రోలి యరుగుము పిదపన్. 337

శృంగారషష్ఠమునందు:—

క. అనుటయుఁ గృష్ణద్వైపా, యనతనయుం డిట్టులనియె నవహితమతి యై
విను మతిగుహ్యము నారా, యణకవచము భక్తవాంఛితార్థప్రదమున్. 338

ఆరణ్యపర్వమునందు:—

చ. కనకగిరిం బ్రదక్షిణముగా శశిభాస్కరతారకాగణం
బనవరతంబు ద్రిమ్మఱు మహామునిసప్తకమండలంబుతో

---

†ఇచ్చట ణత్వముకాదు; కాని శ్రీనాథుఁడు ప్రయోగించినందున సాధుత్వము కల్పనీయము. లేక సామాన్యముగ నణలకుఁ బ్రాసమైనను ఒప్పుకొనవలసివచ్చును.

ననఘ తదీయశైలశిఖరాగ్రమునందుఁ బయోరుహాసన
*త్రిణయనవిష్ణు లుండుదురు దేవగణంబులు గొల్చుచుండఁగన్. (4-38) 339

అనునాసికప్రాసము.

తే. తమకుఁ దాము ద్విత్వంబు లైతనరునవియుఁ
బూర్ణబిందులు డాపలఁ బొరయునవియుఁ
గలసి యనునాసికప్రాసము లను పేర
నమ లమరుఁ గావ్యములయందుఁ దమకుఁ దాము. 340

క. మిన్నేఱు పాదమున ధాత న్నాభిని గుసుమశరు నెదం గాంచిననీ
సాన్నిధ్యము దొరకుటకై, సన్నుతి సేయుందురు నిన్ను సనకాదు లజా. 341

క. తమ్ములను మల్లికాకుసు,మమ్ముల మరువాదిపత్రమాలికలను భ
క్తి మ్మురసంహారుపూజలు, సమ్మదమున సలుపఁ గలుగు సకలార్థంబుల్. 342

ప్రాసమైత్రిప్రాసము.

తే. గట్టిబిందువు మీఁదిబకారమునకు, జమిలిమా ప్రాసమైత్రి నా జరుగుచుండుఁ
గమ్మతావులు వెదచల్లునంబుజములు, శంబరారాతిచేతివాలమ్ము లనఁగ. 343

ప్రాసవైరము.

తే. కబ్బములు రేఫమునకు అకారమునకు, మైత్రి గలుగమిఁ గవిశిఖామణులు ప్రాస
వైర మనుచును గలపరు వాని నెందుఁ, గూర్తు రారెండు నెఱుఁగక కుకవిజనులు.

స్వవర్గజప్రాసము.

తే. గ్రంథమంథశబ్దంబులఁ గలద్వితీయ, వర్ణములు రెండును నఘోషవర్ణము లగు
నైన నిజవర్గభవచతుర్థాక్షరములఁ, గలియుఁ బ్రాసంబులను స్వవర్గజము లనఁగ. 345

వ. 'గ్రంథగ్రంథసందర్భే' యనుధాతువులవల్లను 'శాస్త్రద్రవిణయోర్గ్రంథః' అని నామ లింగానుశాసనమునందు నానార్థవర్గములోపలను దవర్గద్వితీయాంతములయందే అమరసింహుఁడు చెప్పుటచేతను గ్రంథిశబ్దము తనయందు రెండవ వ్రాయి తవర్గము నందు ద్వితీయాక్షర మైనఁగానీ ప్రాసములయందు చతుర్థాక్షరములకు మహాకవి ప్రయోగములు గలుగుటవల్లను చెల్లును. 346

అరణ్యపర్వమునందు:—

ఉ. అంధకవృష్ణిభోజకుకురాన్వయభూపతు లెల్ల నీ దెసన్
బాంధవసౌహృదప్రణయభక్తివిశేషము లొప్ప నీమనో

---

*ఇచ్చట ణత్వప్రాప్తి కవకాశములేదు; కాని వ్రాఁతప్రతులయందు ణత్వమే కనఁబడుచున్నది.

గ్రంథి యడంగఁ జేయుసెనకంబునఁ బూనినవారు లోభమో
హాంధులు ధార్తరాష్ట్రులు నయమ్ము మెయి న్మన కుర్వి యిత్తురే. (అ. 4-160) 347

విరాటపర్వమునందు:—

ఉ. బాంధవశాత్రవా కలితభావభవాభవపాశబంధసం
బంధవిరామకామపరిపక్వవివేకనిరూఢభక్తహృ
ద్గ్రంథివిభేదనా పరమకారుణికా పరిమాణదూర దుః
ఖేంధనపావకాయితసమీక్షణ[1]చైత్యమహాద్భుతాత్మకా. (1-333) 348

వ. మంథ విలోడనే యనుధాతువు కవికల్పద్రుమమునందుఁ దవర్గద్వితీయాంతధాతువులలోను బరిగణిత మైనది గనుక మంథరశబ్దములోని రెండవవ్రాయి తవర్గమునందు ద్వితీయాక్షరమైనను బ్రాసములపట్లను బూర్వకవిప్రయోగములు గలుగుటచేతను జతుర్థవర్ణములకుఁ జెప్పవచ్చును. 349

ద్రోణపర్వమునందు:—

క. సింధురము మదోద్రేకము,దాంధం బై వచ్చునోజ నాచార్యునిపై
గంధవహసుతుఁడు [2]గవయఁగ, మంథరగతి నెవ్వఁ డాఁగు మనయోధుల్లోన్. 350
(1-88)

ఆముక్తమాల్యదయందు:—

ఉ. కంధరనీలవర్ణ మధుకైటభనాగసుపర్ణ యోగిహృ
ద్గ్రంథిభిదోత్థభోగివనితాస్వనవచ్ఛ్వసనప్రవచ్ఛిర
స్సంధివసన్నిశాపతిరసస్రుతిదుగ్ధపయోధివీచికా
మంథరకేళిశాధర సమాశ్రితపజ్క్తిశిరోధిసోదరా. (5-158) 351

వ. బుధ అవగమనే అనుధాతువువలనను బుధశబ్దములోనిరెండవవ్రాయి తవర్గమునందు చతుర్థాక్షర మైనను బ్రాసములపట్లను బూర్వకవిప్రయోగములు కలుగుటచేతను తృతీయవర్ణమునకుఁ జెప్ప వచ్చును సుధాశబ్దము మొద లైనవానికిని ఇటువలెనే యని తెలిసికొనునది. 352

ఆదిపర్వమునందు:—

ఉ. కాద్దన కిట్టిపాటియుపకారము తక్షకుఁ డేకవిప్రసం
బోధనఁ జేసి చేసె నృపపుంగవ నీవు ననేకభూసురా
పాదితసర్పయాగమున భస్మము సేయుము తక్షకాదికా
కోదరసంహతిన్ హుతవహోగ్రమహోగ్రశిఖాచయంబులన్. (2-200) 353

---

1 చైత్య (అచ్చు. భా). 2 గవయన, మంథరగతి (వా. ప).

నరసింహపురాణమునందు:—

క. వేదము లాదిగఁ గలయ,ష్టాదశవిద్యలకు నీవ ప్రష్టవు తత్త
ద్బోధకులును భవదాజ్ఞా, పాదకులు సమస్తధర్మపాలనచతురా. 354

విరాటపర్వమునందు:—

క. ముద మొదవ రమ్యహర్మ్యము, తుది నిలుపున నిష్టసఖులతోడ విహారా
స్పద మగు[1]నెళవున మెలఁగెడు, సుధేష్ణ తజ్జాలకములఁజూచెం బ్రీతిన్. (1-301)

ద్రోణపర్వమునందు:—

క. వింధ్యాద్రివోలె నా ప్రతి, వింధ్యుఁ డచలితోగ్రమూర్తి వెలయ నిలిచి క
ర్వాంధ్య మలరఁగను దీప్తా,వంధ్యాస్త్రము లక్కుమారవరుపైఁబఱపెన్. (1-135)

విరాటపర్వమునందు:—

ఉ. ఎండకు వాన కోర్చి తనయిల్లు ప్రవాసపుచోటనాకనా
కొంటి నలంగితి న్నిదురకుం దఱి దప్పెను డప్పి పుట్టె నో
కృండను నెట్లకో యనక గార్యము గల్గినవేళ నేలినా
తం డొకచాయఁ జూపినను దత్పరతం బని సేయుఁ టొప్పగున్. (1-135) 357

ఋప్రాసము.

తే. స్వరము లెల్లను బ్రకృతిభావంబులందు,రా వెనుక వ్రాయి యగుఋస్వరంబొకండు
తగుయణాదేశమున రేఫ మగుటఁజేసి,ప్రాసముల కట్ల యగు వళిపట్ల గాదు. 358

క. ధారుణి ఋప్రాస మనం,గా రేఫాక్షరమునకు ఋకారము చెల్లున్
నారికి సైనాకకుజం, బాఋభుపతిఁ గెలిచి తెచ్చె నచ్యుతుఁ డనఁగన్. 359

ఆరణ్యపర్వమునందు:—

క. ఆఋషిపుత్రుఁడు గట్టిన, చీరలు మృదులములు నవ్యశిష్టములు మనో
హరులు నాతనిపృథుకటి, భారంబున నొక్కకనకపట్టము ప్రేలున్. (3-104) 360

లఘుయకారప్రాసము.

తే. ప్రకృతిభావంబుఁ జెందినప్రాణములకు, మొదలియంతస్థములు ప్రాసములకునిలుచు
నఱువఱులులేకలఘుయకారాహ్వయములు, నాయజునితండ్రి ఫణిరాజశాయియనఁగ.

కళాపూర్ణోదయమునందు:—

ఉ. ఏయెడ నెన్నఁడుం గననియింపులు గుల్కెడుఁ ద ద్దళస్వనం
బాయత మైనకౌతుకము నద్భుతము న్మొలపింప నెయ్య దె

---

1 నెలవున (పూ.ము).

ద్దీ యిది చాలఁ గ్రొత్తబళి యింకొకమాటికి నొక్కమాటటం
చాయలిసీలవేణి నలకాధిపసూనుఁడు వేఁడె వేఁడినన్. (1-92) 362

అభేదప్రాసము.

తే. రేఫమునకుఁ బైఁ 'సుందుమాత్రకుఁ బెద్ద, లా యభేదాహ్వయప్రాస మైయెసంగు
ఖలజనవిపక్ష జలరుహదళనిభాక్ష, కాళియోరగమదవనకేలి యనఁగ. 363

రాజశేఖరునిచరిత్రమునందు:—

శా. కేళీకాంచనసౌధవీథికలచక్కిం దొట్లలోఁ బెట్టి యో
ప్రాలేయాచలకన్యకాధవకృపాపారంగతా నిద్ర వో
వే లావణ్యపయోనిధీ యనుచు నావిర్భూతమోదంబుతో
జోలల్పాడుదు రక్కుమారకునకున్ శుద్ధాంతకాంతామణుల్. (2-4) 364

రామాభ్యుదయమునందు:—

ఉ. పాలును నీరు నేకముపం గలనూవుల వేదవీథి వా
హ్యాళి యొనర్చు నేయలికులాలక తా సితవర్ణ యయ్యు నే
బాల సువర్ణదేహమున భాసిలు నానలు మోము వేల్పు ప్రో
యాలు ప్రవీణ మామక మహాకృతినాథుఁ గృతార్థుఁ జేయుఁతన్. (1-8) 365

తే. పెద్దలానును దనకు నభేద మగుట, లళలకు నభేద మట్లను గలుగుకతన
క్షితిని మూఁడవసరళంబు యతులఁ బ్రాసములను లఘ్వలఘులకారములకు నిలుచు.

ప్రభావతీప్రద్యుమ్నమునందు:—

క. జలనిధి యను తెరమఱుఁగటు, వెడలి నిలిచినట్టిమాటవెలఁదియపోలెన్
గడు నింపులు గులుకుచుఁ దన,రెడు నీపురలక్ష్మి యవధరించితె యధిపా. (1-57)

ఉద్యోగపర్వమునందు:—(1-220)

క. కొడుకులు దానును గుఱ్ఱపు, దళములు కరిఘటలు భటరథవ్రాతములుం
బుడమి చలింపఁగ ద్రుపదుఁడు, గడు వేడుకఁ దోడు నూపెఁ గౌంతేయులకున్.

భీష్మపర్వమునందు:—

క. కొడుకులు దమ్ములు గుఱ్ఱఁపు, దళములు పెక్కైనబలవితానము తగమై
నడపింపుచు మెలపున సంగడములతో నడుచుళకుని కడు నొప్పారెన్. (1-93)

శృంగారనైషధమునందు:—

చ. చిలుకలు గూయుఁనో చెవులు సిల్లులు వోవఁగ నంచు నెన్నఁడు
న్వెడలఁడు నందనోపవనవీథులకై యట మాళిభాగని

ర్మలశశిరేఖ చేయునపరాధమునన్ గజదైత్యశాసనుం
గొలువఁడు పాకశాసనుఁడు కోమలి నీదెసఁ గూర్మి యెట్టిదో. (4-24) 370

కూర్మపురాణమునందు:—

తోటకము. తొల్లిమి దూలినతాపసపత్నుల్, వ్రీడమనంబున వీడ్కొని జాఱన్
లోలమదాలసలోచనపఙ్క్తిన్, జాలఁ దలిర్చిరి శంకరులీలన్. 371

సంధిగతప్రాసము

తే. సంధిఁ గూడినవ్రాలు ప్రాసంబులైన, నవియె సంధిగతాఖ్యల నమరుచుండు
దివిజు లాశ్చర్య మొంద శౌరి వడవైచెఁ, జెంగి పోనీకమధురలోనం గరి నన. 372

శల్యపర్వమునందు:—

క. కవ్వడొనలును గాండీవము, నవల నిడం బనుపు ముంద రరదము డిగు మే
ను విడవ డిగియెద శుభకర, మవు నిర్వ్యధ మిట్లు సేయు మనుడు నతండున్. (2-334)

కళాపూర్ణోదయమునందు:—

శా. ఆవాలుంగనుదోయి యానగు మొగం బాగుబ్బు పాలిండ్లపెం
పావేణీభర మాతనూవిలసనం బాయొప్పు లేఁ జెప్పినం
గైవారం బగుఁ గాదె కేవలశిరఃకంపంబు గల్పించి యూ
హా వృట్టింపదె యిక్షుధన్వునకు నయ్యబ్జాక్షి నీక్షించినన్. 374

విరాటపర్వమునందు:—

శా. సింగం బాఁకటితో గుహాంతరమునన్ జేడ్పాటుమై నుండి మా
తంగస్ఫూర్జితయూథదర్శనసముద్యత్క్రోధమై వచ్చునో
జం గ్రాంతారనివాసఖిన్నమతి నస్మత్సేనపై వీఁడె వ
చ్చెం గుంతీసుతమధ్యముండు సమరస్థేమాభిరామాకృతిన్. (4-95) 375

లకారప్రాసము, కాకుత్స్థవిజయమునందు:—

శా. మారుం డద్భుతశంఖ మొక్కటిని సంపాదించి దోర్మధ్యక
స్తూరీచర్చ నెపంబునం దనదుకేల్ద్రోపన్ సువర్ణ త్వరే
ఖాలిప్సన్ శశి కత్తిఁ జూపనతఁ డుత్కంఠోత్థుఁడై చేర నిం
పార్థన్ బట్టుట దోఁచెఁ దద్గళము కేశౌఘుంబు మోముం గనన్. 376

వ. ఈపద్యములోను 'రేఖాలిప్సన్' అన్నచోటను రభరాభస్యే యనుధాతువువలనఁ
బుట్టినది లిప్సాశబ్దము గనుక సంధిగతప్రాసమాయెను. 377

అప్రశస్తప్రాసము.

ఆ. అప్రశస్తము లగు ప్రాసజాలము లలం,కారవిస్మితములు గావు గానఁ

ఇవిరి ధూర్తులైనకవులు కల్పనఁ జేసి, యొప్పిదంబు లనుచుఁ జెప్పరాదు. 378

వీథినాటకమునందు:—

ఉ. కందుకకేళి సల్పెడు ప్రకారమునం బురుషాయితక్రియా
తాండవకేళి సల్పెడువిధంబునఁ బాపరభామ లేఁతనీ
రెండఁ బ్రభాతవేళ రచియించెను గుబ్బలమీఁదిహారముల్
కుండలము లుక్కురు ల్గదల గోమయపిండము లింటిముందటన్. 379

రామాయణమునందు:—

చ. కడుకొని వేఁడిబాష్పములు గ్రమ్మి పయిం బడి పర్వ భీతిపై
నడరుచు విన్ననైనహృదయంబునఁ బో ల్పగుహారయష్టి ప
య్యెద దడియంగఁ గానఁబడి యంచితనిర్మలరత్నభూషలన్
దదుదితదృశ్యమానమణిధామసముజ్జ్వలభాతి దోఁపఁగన్. 380

ఇవి పదియేడును బ్రధానప్రాసంబులు.

ఇంక శబ్దాలంకారంబు లగువిశేషప్రాసంబు లెఱింగించెద:—

సీ. ప్రాసంబు సులభాక్షరం బైన సుకరంబు దుర్లభం బైనను దుష్కరంబు
తగ రెండుమూఁడునాలుగువర్ణములపదంబుల నెల్ల నొకభంగిఁ బొసఁగెనేని
వరుసఁ గావ్యముల ద్వంద్వప్రాసమును ద్ర్యక్షరప్రాసమును జతుఃప్రాసము నగుఁ
బదములఁ దుది నొక్కపగిదియక్షరములు దనరు నంత్యప్రాసమునకు నెందు
తే. బడిబడిని వర్ణ మొక్కఁడుకడకు వెడలఁ, బలుకఁబడునేని యది యనుప్రాసమయ్యెఁ
గంజలోచన యవి యలంకారశాస్త్ర, కథితములు వీని నేఁడింటిఁ గానవలయు. 381

సుకరప్రాసము

క. కమలదళనయన సకలా, గమవేద్య పురాణపురుష కరుణాకర మ
ద్రమహీశప్రియతనయా, రమణ యనుచుఁ బలుక సుఖకరప్రాస మగున్. 382

దుష్కరప్రాసము.

క. దుష్కృతగిరివజ్రాయుధ, పుష్కరసదనాధినాథ బుధనుత దవశో
చిష్కేశాహార యనన్, దుష్కర మని దీనిఁ బలుకుదురు ప్రాసజ్ఞుల్. 383

ద్వంద్వప్రాసము.

క. వ్యాసమునివినుత గోప, స్త్రీసముదయమానహరణ శృంగారరసా
వాసముగ నిట్లు ద్వంద్వ, ప్రాసము కావ్యములఁ జెప్పఁబడు నెల్లెడలన్. 384

త్ర్యక్షరప్రాసము.

క. తిరమగుఁ ద్రిప్రాసము సుం, దర మగుమురవైరిరూపు తరుణులకు మనో

హార మగు దానవులకు భీకర మగు దపసులకు ముక్తికర మగు ననినన్. 385

చతుష్ప్రాసము.

క. ధీరుఁడు కమనీయశుభా,కారుఁడు కమలావధూటికామృదుహృదయా
ధారుఁడు కుమతిజనాధిక,దూరుఁడు కమలాక్షుఁ డనఁ జతుష్ప్రాసమగా. 386

అంత్యప్రాసము.

క. తొలుతను గురులఘువులలో,పల నెయ్యది పదముతుదిని బ్రాసమునకుఁ దాఁ
పల నిల్చు నదియె నాల్గడు,గులకడఁ బ్రాసముల మొదలఁ గూర్పఁగవలయున్. 387

తే. అంఘ్రితుదిప్రాయి డాఁపలియక్షరంబు
గురు వయినఁ బ్రాస మొక్కయక్కరమ యగును
గాక లఘు వైన వర్ణయుగ్మంబు నడుచు
స్వరవిభేదంబు గాక కావ్యంబులందు. 388

క. నందాంగనాకుమార్గా, మందరగిరిధీర దనుజమదసంహర్తా
బృందాగహనవిహర్తా, కందర్పాకార రాధికాస్త్రీజార్తా. 389

క. గోపవధూజనమదనా, గోపాలనచతుర కుందకుట్మలరదనా
గోపారివిజితకదనా, గోపతివాహాప్త ధవళ గోసమవదనా. 390

అనుప్రాసము.

క. నందసుత పురందరముఖ, బృందారకవంద్య దాసబృందావన గో
విందా యన ననుప్రాసం, బందం బగు నెందుఁ గృతులయందు ముకుందా. 391

క. పదులకుఁ బ్రాసంబులకును, విడువక చెల్లుబడు లెల్ల వివరించితిఁ బా
ల్పడి వీనిలోన సత్కవు, లొడఁబడి కావలసినవి ప్రయోగింపఁ దగున్. 392

మత్తేభవృత్తకందగీతగర్భసీసము.

సీ. వినయసంపన్న రవిప్రభూతరమణీనాథా పయోజేక్షణా నరాప్త
విభయదాకారహావిర్భాగాయతరిపుప్రాణానిలాహీశ్వరా రమేశ
విలయకాలానలవిక్రమప్రథితసాల్వగ్రావవృద్ధశ్రవా వరేణ్య
విజయశీలా యదువీర కౌస్తుభధరా చక్రీ యశోదాత్మజా ముకుంద

తే. కరివరద పూతనాంతక గరుడగమన, సత్త్వసహిత కామజనక శంకరసఖ
కనకవసనసుందరదేహ వనధిశయన, సనకమునివినుతచరణసరసిజయుగ. 393

గర్భమత్తేభము.

నయసంపన్న రవిప్రభూతరమణీనాథా పయోజేక్షణా
భయదాకారహావిర్భాగాయతరిపుప్రాణానిలాహీశ్వరా

లయకాలానలవిక్రమప్రథితసాల్వగ్రావవృద్ధశ్రవా
జయశీలా యదువీర కౌస్తుభధరా చక్రీ యశోదాత్మజా. 394

గర్భకందము.

కరివరద పూతనాంతక, గరుడగమన సత్త్వసహిత కామజనక శం
కరసఖ కనకవసనసుం,దరదేహ వనధిశయనసనకముని వినుతా. 395

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజసగోత్ర కామెపల్లిపురమందిరనంద నందనచరణారవిందవందనాభిలాష మనీషాప్రాభవవేంగనార్యతనూభవ విద్యావిశేష సురాచార్యకాకునూర్యప్పకవివర్యవిరచితం బైనయాంధ్రశబ్దచింతామణి యను వ్యాకరణశాస్త్రంబునందు వళిస్వరూపంబును నేకచత్వారింశత్సంఖ్యవిశ్రామంబులును నగ్రాహ్యవిరామంబులును, ప్రాసలక్షణంబులును, సప్తదశప్రధాన ప్రాసనిర్ణయంబును, ఉభయప్రాసంబులును, శబ్దాలంకారనిరూపణంబునుం గల <u>వళిప్రాసపరిచ్ఛేదం బనుతృతీయాశ్వాసము</u> సంపూర్ణము.

చతుర్థాశ్వాసము.

సహ్యాప్రత్యంతో
ర్వీసంభృత్ప్రభవకృష్ణవేణీతటభూ-
[1]వాసైకేశ్వరపూర్వా
శా[2]సప్తసుయోజనప్రసన్న నమస్తే. 1

క. అవధారు శబ్దశాసనుఁ, డవనిఁ గలియుగమున కాది నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పినయం,ధ్రవచోవ్యాకరణసూత్రతతిఁ దెనుఁగింతున్. 2

తే. ఘనుఁడు వాగనుశాసనకవివరుండు, ముందు వర్ణపరిచ్ఛేదమునకుఁ దుదిని
బద్యలక్షణ మెల్ల నేర్పడఁగఁ బల్కె, నారది సంక్షేపముగ నైదుశ్లోకములను. 3

పద్యపరిచ్ఛేదమూలసూత్రంబులు:—

ఆర్యావృత్తశ్లోకంబులు.

వృత్తం జాతి శ్చేతి ద్వివిధం పద్యం గణై ర్నిసర్గాఖ్యైః,
సంబద్ధం వృత్తం స్యా దుపగణమాత్రాభి రన్వితా జాతిః.
శాస్త్రార ఏకమాత్రాం లఘో ర్ద్విమాత్రే గురో రితి వదన్తి,
గాలౌ గగలలసంజ్ఞౌ గ్లౌ హాగణో లఘుగురూ లగో వగణః.
గత్రితయం లత్రితయం మనసంజ్ఞౌ వాద్యమధ్యమాన్త్యార్ణాః,
గురవ శ్చే ద్భజసగణా లఘవో యది యరతసంజ్ఞికాః [3]క్రమశః.
మిత్రౌ నగలౌ విన్ద్రా నలనగసలభరతా శ్చంద్రా మలఘుః,
రలరగతలతగనవనహాభలభగసలలనలలనగగసవసహాః.
దీర్ఘ స్సంయుక్తాద్యః పూర్ణానుస్వారపూర్వవర్ణశ్చ,
ఏతే గురవ శ్శేషా స్సర్వే లఘ్వక్షరా ఇతి జ్ఞేయాః.

---

1 వాసైలేశ్వర (వా); వాసైరేశ్వర (పె); వాసైవేశ్వర (పూ. ము. 1859).
2 సప్తమ (పూ. ము). 3 క్రమతః (పూ. ము).

వ. ఈశ్లోకంబు [1]లైదును తొమ్మిదిసూత్రంబు లయ్యె నవియెల్ల నిందు వివరించెద. 4

[2]ఆ. సకలభాషలందు ఛందంబు దెలియక, పద్యములు రచింపఁ బాటి గామిఁ
దద్విధం బెఱుంగఁదగుఁ గావ్యములు సేయుఁ, దలఁపు గలిగినట్టిధన్యులకును. 5

మ. హరభక్తుం డగుభీమసత్కవి ననంతామాత్యునిం బెద్దన
ద్వరునిం దాతనఁ గాచిరాజు బసవప్ప నైఖరవు శ్రీధరుం
బరమోత్సాహమునం దగం దలఁచి చెప్పం బూనితి న్వారిచే
త రచింపంబడినట్టిఛందములచందం బెల్ల నందంబుగాన్. 6

క. భువి నీఛందముఁ దెలియక, [3]కవితను రచియింతు ననుచుఁ గడఁగుట లెల్లన్
వివరింప నీత [4]నెఱుఁగక, తవిలి యమున దాఁటి పోవఁ దలఁచుట గాదే. 7

ఛందఃప్రభావము.

తే. ఆదిమూలస్వరూపుఁ డైనట్టివేద, పురుషుఁ డాఱుప్రధానాంగముల వెలుంగు
వాని నెఱిఁగింతుఁ జేదిభూవరకృతాంత, తంగడాహ్వాయదేశమధ్యమనిశాంత. 8

తే. శిక్ష నాస నిరుక్తంబు చెవులు ఛంద,మంఘ్రియుగ్మంబు కల్పంబు హస్తయుగము
జ్యోతిషము నేత్రయుగళంబు శబ్దవిద్య, సురుచిరానన మామ్నాయపురుషునకును. 9

తే. వేదమునకుఁ బాదంబు లై వెలయుకతన
ఛంద మన్నిటిలో నవశ్యంబు గాదె
పురుషుఁ డఖిలాంగయుతుఁ డయ్యుఁ జరణయుగము
లేక నడవ సమర్థుఁడే లోకమునను. 10

క. ఛందస్సూత్రంబులచే,తం దగఁ గూర్పంగఁబడి కదా వాక్యమణుల్
చెందుఁ జతుర్దశవిద్యా, సుందరహారంబు లై యజునిసతిగళమున్. 11

ఛందోవ్యాపకసంప్రదాయము.

తే. అట్టిఛందంబు నంది దా నందె ముందు, శివునిచే నంత నొక్కనిచేత నొకరు
వడసిరి సనత్కుమారకుంభజబృహస్ప, తీంద్రవాసుకిపింగళాహిప్రముఖులు. 12

క. గురుఁడయి పింగళకాఖ్యో, దరపతి వెసఁ జెప్పె మానిదానవవిద్యా
ధరనిర్జరగంధర్వా, ప్సరోభుజగయక్షసిద్ధసాధ్యుల కెల్లన్. 13

వ. తత్స్వరూపం బెట్టి దనిన. 14

క. ప్రేమమున [5]బ్రహ్మ గాయ,త్రీమహిమగ్రంథకథితదివ్యచ్ఛందో
నామము లింకను దెలిపెదఁ, గామెపలీపురనివేశ కంసవినాశా. 15

---

1 లేనును (పె). 2 ఈపద్యము (పె) లో లేదు. 3 కవిత్వము రచింతు (ఓ. పూ. ము). 4 నేరక (ఓ.; పూ. ము). 5 ధర్మ (ప. పె).

అనుష్టుప్ [1]శ్లోకత్రయము.

ఉక్తాత్త్యుక్తా తథా మధ్యా ప్రతిష్ఠా న్యా సుపూర్వికా,
గాయత్ర్యుష్ణిగనుష్టు ప్చ బృహతీ పఙ్క్తి రేవ చ. 1
త్రిష్టు ప్చ జగతీ చైవ తథా తిజగతీ మతా,
శక్వరీ చాతిపూర్వా స్యా దష్టి రత్యష్టి రేవ చ. 2
ధృతి చ్చాతిధృతి శ్చైవ కృతిః ప్రకృతి రాకృతిః,
వికృతి స్సంకృతి శ్చైవ తథా భికృతి రుత్కృతిః. 3

పదవిభాగగద్యము.

ఉక్తా, అత్త్యుక్తా, మధ్యా, ప్రతిష్ఠా, సుప్రతిష్ఠా, గాయత్రీ, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతీ, పఙ్క్తిః, త్రిష్టుప్, జగతీ, అతిజగతీ, శక్వరీ, అతిశక్వరీ, అష్టిః, అత్యష్టిః, ధృతిః, అతిధృతిః, కృతిః, ప్రకృతిః, ఆకృతిః, వికృతిః, సంకృతిః, అభికృతిః, ఉత్కృతిః, ఏతాని షడ్వింశతి శ్ఛందో నామాని.

క. [2]యదుతిలక కామెపలిపుర, సదనా యివి యిరువదాఱుఛందంబులకుఁ
మొదలుకొని వరుస వెంబడి, సదమలనామములు వీనిఁ జనుఁ దెలియంగాన్. 16

ఇతిహాసాదిస్వరూపము.

ఆ. కవిత యనుచు నొకటి కల్పించి వాల్మీకి, చెలఁగి రామకథ రచించె మొదల
నతనిఁ జూచి చెప్పి రామిఁదికవు లెల్లఁ, గామెపల్లిగోపకామినీశ. 17
వ. అది యె ట్లంటేని. 18
తే. ఎఱుక మును క్రౌంచమిథునంబు నేయఁ గాంచి
వగచి వాల్మీకి దాఁ బల్కువాక్యములును
బద్య మైనను నేర్చి చెప్పంగఁ దొడఁగెఁ
బూర్వరామాయణము నాఁడు పుట్టెఁ గవిత. 19
క. విను మితిహాసము కావ్యము, నన ద్వివిధం బయ్యెఁ గవితయం దితిహాసం
బనుపమచాతుర్యపురా, తనవృత్తం బయ్యె భారతం బదియ కదా. 20
క. పుడమిని గవిచేఁ జెప్పం, బడునది కావ్యం బటంచుఁ బలుకుదు రార్యుల్
తొడిబడ నదియె కదా యిప్పుడు రామాయణ మనంగ భూసుతచరితా. 21

---

1 ఛ్లోఛ (పూ. ము). 2 యదుపతి కామెపలీపుర (పె).

ఆ. ద్వివిధ మయ్యెఁ గావ్య మవని సంగీతసా,హిత్యసంజ్ఞలను మహేంద్రవంద్య
సప్తతాళభవము సంగీత మాజయ, దేవకావ్య మదియె పో వచింప. 22

మ. ధర సాహిత్యము గద్యపద్యము లనం దా రెండు భేదంబు లై
పరఁగు న్గద్యమునందుఁ బాదనియతు ల్భావింపఁగా లేవు వా
క్స్ఫురణం బై విలసిల్లఁగా నుడువ నొప్పుం [1]గావ్య మెం తేనియుం
మరుతం డ్రీ మఱి దీనికే వచననామం బయ్యె నాంధ్రంబునన్. 23

గద్యము. శ్రీవిలాసినీవక్షోరుహద్వయగిరిదుర్గసర్వాధ్యక్ష, పద్మజాండానేకభరణదక్షదక్ష
జామాతృధాతృప్రథమవిశాలనేత్రప్రముఖనిఖిలబర్హిర్ముఖప్రస్తూయమానశుభశీల ధర
ణీతనూజాదిదైత్యకాలకాలయవనజరాసుతప్రభృతిదుష్టక్షితిపతినిగ్రహోపాయపారీణ,
సౌందర్యవిజితారవిందబాణ, బాణాభిధానపూర్వగీర్వాణేంద్రసహస్రబాహురంభా
స్తంభసునిశితకుఠార, ద్వారకాపట్టణవిహార, హారాంగదవలయమకరకుండలకిరీటాద్య
శేషవిశేషభూషణభూషితగాత్ర, భూమిధరారాతిపుత్త్రమిత్ర, మిత్రకుమారికాంతిక
కాంతారాంతరలతానిశాంత సంచరణ చరణసముల్లాస, యోగీంద్రహృదయపయోజ
వాస, వాసవరత్నాభ, వారిజనాభ, నాగారిస్యందన, నందగోపనందన, కరుణాలవాల,
కాంచనచేల, భుజగేంద్రశయన, పుండరీకనయన, ఆర్తరక్షణపరాయణ, గోవింద,
ముకుంద నమస్తే నమస్తే పునస్తే పునస్తే. 24

వ. అని యివ్విధంబున గద్యరూపంబుగా నాదిమధ్యాంతశూన్యుండును, చతుర్దశభువన
మాన్యుండును, సకలసద్గుణసంపన్నుండును, సజ్జనాసన్నుండును, భవబంధమోచనుం
డును, బంకజలోచనుండును, కందర్పకోటివిలాసుండును, గామెపల్లినివాసుండును
నగు గోపాలుని వినుతించుజనంబులకు ధర్మంబు కరతలామలకం బర్థంబు ముంగొంగు
బంగారంబు, కామంబు తంగెటిచెట్టునం బెట్టినజుంటితేనియపెరయ, మోక్షం
బంగణంబునం గలవేల్పుటావు వివి నిశ్చయం బని విపశ్చిద్వచనంబులు ప్రచురంబు
లై వెలయుచుండు. 25

తే. కొంగను నిషాదుఁ డేయఁ గన్గొనినవాల్మ,లూరుభవునిశోకంబు లకారసహిత
మై కదా శ్లోక మయ్యెఁ బద్యంబు నంద్రు, దానిఁగొందఱునాల్గుపాదములకలిమి.

మూ. సూ:—వృత్తం జాతి శ్చేతి ద్వివిధం పద్య గణై ర్నిస
ర్గాఖ్యైః, సంబద్ధం వృత్తం స్యాదుపగణమాత్రాభి రన్వితా జాతిః 1

తే. పాదనియమంబు గలయట్టిపద్యసమితి
వృత్తములు జాతులును నన ద్వివిధ మయ్యె
నిట నిసర్గగణంబుల వృత్తము లగు
జాతు లుపగణమాత్రల జరుగుచుండు. 2

---

1 గావ్య డెం (వె. ము.)

ప్రథమప్రత్యయోద్ధారణ[1]క్రమము

క. అత్యాశ్చర్యము లగుషట్ప్రత్యయములు దాన నైనప్రస్తారాఖ్య
ప్రత్యయమువలన గణములు, దైత్యాంతక తెలియఁ జెప్పెద న దెట్లన్నన్. 28

మూ. సూ:—శాస్త్రార ఏకమాత్రాం లఘోర్ద్విమాత్రే గురో
రితి వదన్తి. 2

క. భరితేందిర కామెపలీపురమందిర యొక్కమాత్ర భువి లఘువునకున్
గురువు ద్విమాత్రాయంత మీ,[2]యురవువలన రెండులఘువు లొకగురువునకున్. 29

తే. మహిని లఘువులు నిడుపుగా మరుశరముల, వైఖరిని వ్రాయ నగు గురుల్ వానిరెట్టి
యగుట రెండేసి రేఖలు బిగువకొనలు,గలయఁగాఁ గ్రొన్నెలలభంగి నిలుపఁ దగును.30

క. సమవృత్తప్రస్తార,క్రమ మిది వో యుక్త మొదలుగా నెన్నవఛం
దము వలయం నన్నిగురువులు, కమలాప్రియ యడ్డచాలుగా నిడి పిదపన్. 31

ఆ. బంతిబంతి మొదల భాసిల్లు గురు వెందు, దానిక్రింద లఘువు దానికుడిని
బైకి సమము వామభాగోర్వ గురువులు, నయ్యె సర్వ[3]లఘువు లైనదనుక. 32

తే. ఇటుల వ్రాయంగ నేఛంద మెన్నిబంతు
లన్నిసమవృత్తములు దానియందుఁ బుట్టె
బంతి యొకొక్కసమవృత్తపాదగణము
లయ్యె నాలుగుపదముల నవియె నిలుచు. 33

ఇందునకు టీక. ప్రస్తార ప్రత్యయ మనంగా: ఇన్నవఛందంబున నెన్ని సమవృత్తంబులు పుట్టెను? వానిలోపల నిన్నవసమవృత్తంబునకు నేయేగణంబు లని యడిగిన సరి చెప్పెడువిధము:—వా రెన్నవఛందమున నడిగిన నన్నిగురువులు అడ్డపఙ్క్తిగాను వ్రాసి ప్రస్తరించునది. అది యెట్లనిన: ఆబంతి మొదల ఎక్కడ గురు వుండునో దానిక్రిందగా లఘువును వ్రాయునది. ఆలఘువునకు వలపలనుమీఁదను గురువుండిన గురువును లఘువుండిన లఘువును నిలుపునది. ఏమియుం లేకుండిన నేమియుం వ్రాయక ఊరకుండునది. ఈబంతిని ముందుగా వ్రాసినలఘువునకు ఎడమదిక్కునను మీఁదను గురులఘువులలోపలను ఏది ఉన్నను దానిక్రింద గురువే నిలుపుచు వచ్చునది. మీఁదను ఏదియుం లేకుండినఁ గ్రిందను వ్రాయఁబనిలేదు. ఇప్పుడు వ్రాసినక్రమము ననే క్రిందిబంతి చూచి యాక్రిందట దిరుగాఁ దిరుగా బంతిని అన్నియుం లఘువులు

1 చక్రము (పె. ప). 2 యొరపు (పూ. ము). 3 గురువు (పె. ప).

వచ్చినదనుక ప్రస్తరించి అన్నిబంతులను లెక్కఁబెట్టఁగా నెన్నియవునో యాఛంద మున నన్నిసమవృత్తములు పుట్టిన వనునది. ఎన్నవవృత్తమడిగిన నన్నవబంతి నున్న గురువులు లఘువులు గణములు చేసి ఆవృత్తమునకు ఏకపాదమునకు అవిగణము లని చెప్పునది. నాలుగుచరణములకును ఆగణములే నిలుచు నని తెలిసికొనునది. ఇరువది యాఱుఛందములకును ప్రస్తరించుక్రమము ఈలాగుననే యని తెలిసికొనునది. 34

క. భూమి నిసర్గోపగణ,స్తోమము వివరింతు వినుము సురరిపుభీమా
కామెపలీపుటభేదన,ధామా సుగుణాభిరామ దైవలలామా. 35

క. ఉక్తాత్యుక్తా మధ్యల, వ్యక్తం బగునాప్రతిష్ఠయందును గణముల్
సూక్తిమయము లై పుట్టెను, భక్తపరాధీన కామెపలిపురవాసా. 36

నైసర్గికగణములు, ప్రథమచ్ఛందోజాతగణములు.

క. గా యనఁగ నొక్కగురు వగు, లా యనఁగా ధాత్రి నొక్కలఘునామం బౌ
నీయక్షరములు గణముల,పై యోగం బైనఁ గలయఁ బలుకఁగ వలయున్. 37

ద్వితీయఛందోజాతగణంబులు.

మూ. సూ:—గౌ లౌ గగలలసంజ్ఞౌ గ్లౌ హగణో లఘుగురూ లగోవగణః. 3

క. గగ మాయె రెండుగురువులు, లగమును వగణంబు నయ్యె లఘువును గురువున్
జగతిని లఘుయుగ్మము లల, మగు గురువును లఘువు గలము హగణంబు నగున్. 38

తృతీయచ్ఛందోజాతగణంబులు.

మూ. సూ:—గత్రితయం లత్రితయం మనసంజ్ఞా వాద్యమధ్య మాన్త్యార్ణాః । గురవ శ్చే ద్భజసగణా లఘవో యది యరతసంజ్ఞకాః క్రమశః. 4

తే. మూఁడు గురువులు లఘువులు గూడిన మన, లాదిమధ్యాంతముల గురు లైనభజస
లవియె లఘ్వక్షరము లైన యరత లయ్యెఁ, గ్రమము దప్పక నెనిమిది గణములకును.

ఉపగణోత్పత్తిప్రకారము.

మూ. సూ:—మిత్రౌ నగలా వింద్రా నలనగసలభరతా శ్చంద్రా

మలఘుః, రలరగతలతగనవనహాభలభగసలలనలలనగగసవసహాః. 5

క. ద్వివిధం బయ్యెను గణచయ, మవని నిసర్గములు నుపగణాలియు ననఁగా
నివి నైసర్గగణంబులు, రవిశక్రశశాంకు లివి ధరణి నుపగణముల్. 40

తే. గరిమ నత్యుక్త మొదలుగాఁ గలుగునట్టి, మూఁట రెండేసిపంక్తులు మొదల విడిచి
మొదల లఘువున్నపంక్తుల మొదల లఘువు, వెండియును నిల్ప రవిశక్రవిధుగణములు.

వ. దీనికి తెలివిడి: అత్యుక్త యను రెండవఛందము ప్రస్తరించిన నాలుగుపంక్తులు వుట్టెను, మధ్య యనుమూఁడవది లిఖించిన ఎనిమిదిచాళ్లవును. ప్రతిష్ఠ యనునాలవది వ్రాసినఁ బదహాఱువీథులవును. ఈమూఁడుఛందములయందును మొదలివి రెండేసిపంక్తులు విడిచి మిగిలినవీథులలోను ఏవీథిమొదలను లఘువు వుండిన ఆవీథిని ఆలఘువునకు మొదలను, మఱియు ఒక్కొక్కలఘువు నిలుపునది. ఇటువలెనే ప్రస్తరించి యొక్కొక్క చాలునఁ గలగురులఘువులు గణములు చేసిన అత్యుక్తయందలి రెండుబంతులవియు సూర్యగణము లవును. మధ్యయందలి ఆఱుచాళ్లవియు ఇంద్రగణము లవును. ప్రతిష్ఠ యందలి పదునాలుగువీథులవియు చంద్రగణము లవును. 42

క. నగణమును గురువు నగ మగు, నగణము తుదిలఘువు గదియ నల మనఁ బరఁగున్
నగణముపై గగ ముండిన, నగగం బగు మఱియు నుపగణము లిట్లొప్పున్. 43

క. హన లర్కగణము లనఁగాఁ, జను నింద్రగణములు భరత సలనలనగముల్
పనివడి జాతులయం దివి, కనఁబడు నక్కరలు మొదలుగా శశి కొప్పున్. 44

క. భలభగురుతలతగములును, మలఘురలరగములు నేడు మఱి నవనహాలున్
నలలనగగములు నాల్గును, సలలసవసహములు మూఁడు చంద్రగణంబుల్. 45

స్వభావగణప్రస్తారము.

ఉక్తాఛందోజాతగణంబులు.

U గగణము.

ǀ లగణము.

వెరసి ౨ ఉభయమున్ను.

అత్యుక్తాఛందోజాతగణంబులు.

UU గగ గణము.

ǀU లగ గణము.

Uǀ గల గణము (ఇదే హగణము)

ǀǀ లల గణము.

వెరసి ౪ గణములు.

మధ్యఛందోజాతగణంబులు.

UUU మగణము.

ǀUU యగణము.

UǀU రగణము.

ǀǀU సగణము.

UUǀ తగణము.

ǀUǀ జగణము.

Uǀǀ భగణము.

ǀǀǀ నగణము.

వెరసి ౮ గణములు.

సూర్యేంద్రచంద్రగణప్రస్తారము.

సూర్యగణములు

{ UU / IU }

U I	గలగణము.
I I I	నగణము.
వెరసి ౨	ఉభయమున్ను.

ఇంద్రగణములు.

{ UUU / IUU }

U I U	రగణము.
I I I U	నగము.
U U I	తగణము.
I I U I	సలము.
U I I	భగణము.
I I I I	నలము.
వెరసి ౬	గణములు.

చంద్రగణములు.

{ UUUU / IIUUU }

U I U U	రగగణము.
I I I U U	నగగగణము.
U U I U	తగగణము.
I I U I U	సవగణము.
U I I U	భగురుగణము.
I I I I U	నవగణము.
U U U I	మలఘుగణము.
I I U U I	సహగణము.
U I U I	రలగణము.
I I I U I	నహగణము.
U U I I	తలగణము.
I I U I I	సలలగణము.
U I I I	భలగణము.
I I I I I	నలలగణము.
వెరసి ౧౪	గణములు.

గురులఘువర్ణనియమము.

క. గురువు పరమేశ్వరాకృతి, యరయ లఘువుగిరికుమారికాకృతి గణముల్
పరికింపఁగఁ దత్ప్రకృతులు, మురహర గణములకు లక్ష్యములు వర్ణంబుల్. 46

మూ సూ:—దీర్ఘస్సంయుక్తాద్యః పూర్ణానుస్వారపూర్వవర్ణశ్చ,
ఏతే గురవ శ్శేషా స్సర్వే లఘ్వక్షరా ఇతి జ్ఞేయాః. 6

క. ఇల జమిలియక్కరములకుఁ, బలుసున్నకు నెడమ నూఁది పల్కెడువర్ణం
బులుఁ జాఁపి పలుకునవియును, లలి గురువులు కడమలిఘులు లఘువు లఘారీ. 47

క. విను తన్వంగీయని పల్కిన మూఁడును గురువు లయ్యె గిరిజ యనుచుఁ బ
ల్కిన మూఁడు లఘువులయ్యెను, దనరు లిఘుల కెల్ల నిట్లు దనుజవిభేదీ. 48

తే. కొమ్ముకారలు ద్విత్వ[1]వర్ణంబు లగుట, వానియెడమవి గురువులు వట్రుసుడులు
ప్రాణములు గాన వానిడాపలను గల్గు, నక్కరము లెల్ల లఘువులు నిక్కముగను. 49

---

1 వర్ణమ్ము (పూ. ము).

ఆ. వ్యంజనాక్షరంబులందుఁ గ్రిందటివ్రాఁత, లైనవట్రుసుడులు నైత్వములును
వాని గూడి యున్నస్వరములు కాని జడ్డక్కరములు గావు యజ్ఞరూప 50

ఆ. అనృతసదృశ మగు మహావృజినంబును, బిత్రుసమర్చఁ బోలునతిసుకృతము
నమృతసింధుశాయిసమమగుదైవంబు, గలుగ దనఁగ లక్ష్యములు ముకుంద. 51

ఆ. ఆంధ్రకృతులమాట కాదివర్ణముక్రింద, నూఁదఁబడనిజడ్డ లుండెనేని
వానియెడమ నున్నవ్రాలునందును గూడి, గురువు లనుచు గణము గూర్పవలదు. 52

తే. భవవినుతనామ వ్రజధామ ప్రథనభీమ, కంజదళనేత్ర స్తుతిపాత్ర క్ష్మాకళత్ర
శౌరి ప్రధ్వస్తవైరి భ్రాజత్కిరీట, హారకేయూర యనఁగ లక్ష్యంబు లయ్యె. 53

సర్వగణాలక్ష్యంబులు.

క. ఇలఁ బద్మా యన గగ మై, పొలుచు రమా యనిన వగణమును లగమును నై
వెలయు గిరి యనఁగ లల మగు, లలి లక్ష్మి యనంగ నగు గలము హగణంబున్. 54

క. మయరసతజభనగణముల, భయమునఁ బింగళుఁడు దొల్లి పక్షీంద్రునితో
రయమునఁ బల్కినమాటల, పయిపొల్లు లటంచుఁ జెప్పఁబడు నెనిమిదియున్. 55

వ. అవి యెయ్యవి యనిన: ధీశ్రీస్త్రీమ్, వరాహాయ్, కాగుహార్, వసుదాస్, సాతే క్వల్, కదాసజ్, కింపిదభ్, నసహాన్, అనియెడు నీయెనిమిది వాక్యంబులయందు నొక్కొకదానికి మొదల నుండెడుమూఁడక్షరంబులకు నైనగురులఘువులకు నాలవది యగుపొల్లు గణసంజ్ఞాక్షరం బని వియద్గంగాతరంగిణీరంగదుత్తుంగభంగ శృంగారసంగతోత్తుంగదయాపాంగసుధారసైకపావనాంగుం డగుపింగళభుజంగమ పుంగవుండు వేదాంగంబునందు ముంగల నెఱింగించె నట్లు గావున. 56

క. శ్రీరామా యన మగణం, బారయ ఘనుఁ డనఁగ నగణ మగు మధ్యాప్ర
స్తారాద్యవసానంబుల, నీరెండును వెలయుఁ గ్రమత నెఱుఁగఁగ వలయున్. 57

క. ధీరుఁ డన భగణ మొప్పు ము,రారి యనం జగణ మయ్యె ననఘా యనఁ జె
న్నారు సగణంబు వీనికి, నారయ గురు లాదిమధ్యమాంతగతంబుల్. 58

క. సొరది నుపేంద్రా యనినను, బరువడి యగణంబు వల్లభా యన రగణం
బరుదుగ గోవింద యనన్, ధరఁ దగణము క్రమత లఘుయుతము లీమూఁడున్. 59

తే. నరమృగా యన నగమగు నరసఖ యనఁ, దలఁకొను నలంబు నరకజైత్రా యనంగ
నగగ మైతగు నీగతిజగతి నింద్ర, చంద్రగణములు మఱియును జను నుపేంద్ర. 60

గణాధిదేవతాఫలంబులు.

తే. కంసమర్దన కృతిముఖగ్రాహ్యవర్ణ, సూత్రమున శబ్దశాసనసూరివరుని

చేత సంక్షేపముగ మును జెప్పఁబడిన, శుభగణము లిచ్చట వచింతు సుకవు లలర.

మూ సూ:—యే చ శుభగణా స్త ఏవ కావ్యాదౌ గ్రాహ్యాః. 7

క. తలఁపఁగ శుభఫలదాయక,ములు మంగళదేవతాకములు నగుగణముల్
నిలుపఁ దగుఁ గృతిముఖంబునఁ, దెలిసి కవీశ్వరుఁడు పతి కతిశ్రేయము గాన్. 62

ఆ. బాలచంద్రనిభము పార్వతీవల్లభు, దాసి యుచ్చరించుతఱి ద్విమాత్ర
హరలఁ దక్కఁగణములం దెల్ల మొదలను, భూతిదాయి గురువుఁ బొగడ వశమె.

క. శరసన్నిభము లలసజే,తరగణములమొదల భద్రదాయి పలుకుచో
ధర నేకమాత్ర హిమభూ,ధరనందన దాసి లఘువు తరమే పొగడన్. 64

ఆ. గగము భూమిగణము లగ మంబుగణమును, లలము వాయుగణము గలము పావ
కమును మధ్య నైనకతమునఁ దత్సమా,నంబులై శుభాశుభంబు లొసఁగు. 65

క. మయరసతజభనలకు భూ,పయోగ్ని పవనగగనరవిపద్మారివృషా
హ్వాయం లీశులు శివజయలయ, భయశుభరుగ్ధనముదములు ఫలములు వరుసన్. 66

వ. అది యెట్లనిన నథర్వణవేదముఖంబున మగణంబు వసుమతీదేవతాకంబు గావున శివ ప్రదంబని మహానాటకంబునందు "విష్ణోశ్శో న స్స పాయా" త్తని హనుమంతుండును, సూర్యశతకంబునందు, "జంభారాతీభకుంభోద్భవ" మని మయూరుండును, మేఘసందేశంబునందు "కశ్చిత్కాంతావిరహగురుణా" యని కాళిదాసుండును, కాలామృతమునందు "శ్రీమద్వేంకటనాయక" మ్మనిమదీయాన్వయప్రభవుం డగు తిరుమలభట్టారకుండును, భారతంబునందు "శ్రీవాణీగిరిజా" యని వాగనుశాసనుం డును, కవిజనాశ్రయమునందు, "శ్రీకాంతా" యని వేములవాడభీమకవియును, ఛందంబునందు "శ్రీరామా స్తనమండలీమిళితకాశ్మీరార్ద్రవక్షంబుతో" నని య నంతుండును మొదలం గడియించిరి. యాజుసామ్నాయాద్యం బగుయగణంబు జీవన దేవతాకంబు గాన జయప్రదం బని యాదికావ్యంబునందు, "తపస్స్వాధ్యాయ నిరత"మ్మని వాల్మీకియుం,ప్రథమశైవస్తవంబునందు "మహిమ్నః పారం తే" యని పుష్పదంతుండును, సౌందర్యలహరియందు "శివ శ్శక్త్యా యుక్తో" యని శంకరా చార్యభారతులును తొలుత నిలిపిరి. ఋక్సామంబులకుం బ్రథమం బగురగణ మా శ్రయాశదేవతాకంబు గాన లయప్రదం బని యెల్లవారు నాది నిడ నోడిరి. కవి కంఠపాశంబునందు "వ్యోమసూర్యం వితనుతే" యనిపల్కినకతంబునఁ బంచత్వంబు నొందె.సగణంబు దహనసఖదేవతాకంబుగాన భయప్రదంబని కవివరులు మొదలం గూర్ప వెఱచిరి. వెఱపక 'శాలినీసహకారంబు'నందు "అవలంబ్యాస్వహేరంబ"మని సార్వభౌముండును, వృత్తరత్నాకరమునందు "సుఖసంతానసిద్ధ్యర్థ" మని కేదార కవియును రచియించి పంచత్వంబునొందిరి. 67

తే. గగన మేలిక గావునఁ దగణమునకు, ఫలము శూన్యం బటందు రాపలుకు మిథ్య
యఖిలభూతంబులందు నిత్యమయి నిల్చు, వ్యోమము శుభప్రదంబు గాకుండు టెట్లు.

ఆకాశము నిత్యమైనందుకు భాగవతము ద్వితీయస్కంధమునందు:—

ఉ. సర్వఫలప్రదాతయును సర్వశరణ్యుఁడు సర్వ[1]శక్తియున్
సర్వజగత్ప్రసిద్ధుఁడును సర్వ[2]గుణుండును నైనచక్రి యా
సర్వశరీరులు [3]స్విగతసంగతిఁ జెంది [4]విశీర్యమాణు లై
పర్విన చో [5]నభంబుగతి బ్రహ్మము దాఁ జెడ కుండు నెప్పుడున్. 69

తే. ఎల్లరును శుభదము లని యెన్నినట్టి, గణములకు వ్రాయు టేపాటి? కాని వనిన
తజలు మంచివిగా వ్రాయఁ దగు మహాక,విప్రయోగలక్ష్యంబులు వెదకి పెక్కు. 70

వ. అవి యెయ్యవి యనినఁ బ్రక్రియాకౌముదియందు "యేనాక్షరసమామ్నాయ" మని ధర్మకీర్తియు, తర్కభాషయందు "బాలోపి యో న్యాయనయే" యని కేశవ మిశ్రుండును, మంత్రదర్పణమునందు "ఆధారపద్మవనఖేలనరాజహంసీ"మని పృథివీ ధరాచార్యుండును, కృష్ణవిజయంబునందు "పాయా దపాయా"త్తని కుసుమాయుధుం డును, సాహసాంకంబునందు "అవ్యాత్స్వవో" యని పరిమళుండును కావ్యాదిని బ్రతిపాదించిరి. మఱియు "ఆరోగ్యం భాస్కరా [6]దన్విచ్ఛేత్" యని మనువచనంబు గలుగుటం జేసి. 71

తే. అరయ నారోగ్యకరుఁ డైనయరుణుఁ డేలు
జగణమున నెట్లు రోగంబు సంభవించుఁ
గాంతి యగుఁగాని రోగంబు గాదు రుక్ప
దార్థ మనుచు వెల్లంకితాతప్ప చెప్పె. 72

వ. కావున శిశుపాలవధంబునందు "శ్రియఃపతి శ్శ్రీమతి" యని వణిజ్మాఘుండును. కిరాతార్జునీయంబునందు "శ్రియః కురూణా" మని భారవియుఁను, మణిదర్పణము నందు "దివాకరం నమస్కృత్య"యనియును [7]శాకునసామగ్రంథంబునందు "విరించి నారాయణశంకరేభ్య" యనియును, ఛప్పన్నంబునందుఁ "బ్రణమ్య లోకకర్తార" మనియును, భోజరాజీయంబునందు "సునీతిశాస్త్రసద్విద్యా" యనియును ముందరం

1 శక్తుఁడున్ (అచ్చు. భా). 2 గతుండగు చక్రపాణి యీ. 3 విగమ, 4 విశీర్య. 5 నభంగ. (అచ్చు. భా.) ఈపాఠము అప్పకవిమతమున కాధారముగాదు. నభంబుగతి యన్న నే యాకాశమునకు బ్రహ్మమునకు సమానధర్మమగు నిత్యత్వ మేర్ప డును. 6 దిచ్ఛేత్ (ప). 7 లాకునలనామ శాకునగ్రంథంబునందు (పె); లూకుండును శాకునసామ (ప).

బొందించిరి. భగణంబు సుధాకరదేవతాకంబు గాన ధనప్రదం బని శుభ మపేక్షి భారతశేషమగు విరాటపర్వము ప్రారంభించునప్పుడు, "శ్రీ యన గౌరి నాఁబరఁ నని తిక్కనయును, శ్రీమద్రామాయణమునందు "రామునిశుభచరితములను" భాస్కరుండును, యుద్ధకాండమునందు లంకాదహనము పట్టుకథ ఉపక్రమిం చును "శ్రీయుతమూర్తియైన" యని యయ్యలభట్టారకుండును, నృసింహపురాణ నందు "శ్రీకి నిరంతరం" బని ప్రబంధపరమేశ్వరుండును, రుక్మాంగదచరిత్రమున "శ్రీమయపత్రముల్ జడలు" అని ప్రౌఢకవి మల్లనయుం బ్రయోగించిరి. నగ ణమ్మృతాంధోనాథదేవతాకంబు గాన సకల భోగప్రదంబని నలోదయమున "హృదయసదా" యని కాళిదాసుండును, శివభద్రంబునందు "ప్రణమితశి" యని కవివరుండును, ఆరణ్యపర్వావశిష్టంబునందు భీమకవి శాపభయంబున జయ గౌరి "స్ఫురదరుణాంశురాగరుచి" యని శంభుదాసుండును, త్రిస్థలీదండకమున "విజయనగర హేమకూటంబున న్నిల్చి" యని నందితిమ్మనయుం జెప్పి రదియు గాక.

సీ. గ్రహములలోన భాస్కరునిచందంబునఁ దరులలోఁ బారిజాతంబుకరణి
క్ష్మాధరంబులలోనఁ గనకాద్రికైవడి నదులలో జహ్ను కన్యకవిధమున
దైవతంబులలోన దైత్యారిచాడ్పునఁ బ్రమథులలో శూలపాణిపగిది
[1]మృగములలోన గరిద్వేషిభాతిని వివిధవిద్యలలోన వేదముక్రియ
తే. క్షేత్రములలోన వారణాశీస్థలంబు, లీవి నిభములలోన నైరావణంబు
రీతి గణములలోనఁ జర్చించి చూడ, నగణ మొప్పారు శుభనిధానంబు గాన.

క. కృతిమొదల నిలిచినప్పుడు, మతిఁ దలఁపఁగ నుపగణములు మగణాదులతో
జత గూడి యాఫలంబులె, పతి కిచ్చు రవీంద్రశీతభానులమహిమన్.

అష్టగణ [2]లక్షణంబులు.

సీ. చంద్రసూర్యాగ్నిలోచనుఁ డగుముక్కంటిమూఁడునేత్రములను మూఁడుగురుఁ
లావిర్భవించి మధ్యాఛందమున కాది యై మగణం బయ్యె నందువలన
జనియించెఁ బ్రస్తరించినక్రమమున యరసతభజన లనంగ సప్తగణము
లివి మగణముఁ గూడ నెనిమిదిగణము లై తనరు వీటికి రూపదైవవర్ణ
తే. కులరసస్వరదిగ్యామగోత్రయోని, గణభరాశిగ్రహతదీయకాంతిజనక

---

1 'మృగములలోఁ గరిద్వేషిభాతినిజూడ' అని పూర్వముద్రణములం ద గలదుగాని యతిభంగము. 2 పూ. ము. అన్నిటను 'లక్ష్యంబు'లని యున్నది; తప్పు.

తనయఫలములు నాఁబడు నెనిమిదియును, దెలిసి కృతిముఖమునఁ గూర్పవలయుఁ గృష్ణ.

మగణలక్షణము.

సీ. అలఘుత్రయంబు కాశ్యపము గోత్రము పన్నె పచ్చన సంతతి పాదజంబు
ధరణి దైవంబు రౌద్రము రసంబు శుభంబు ఫల మాదియామ ముత్పత్తివేళ
స్వరము మధ్యమము శంబరయోనియును దైత్యగణమును నగువృషర్క్షంబు తార
వృశ్చికాఖ్యము రాశి విపులాంశుమారుండు గ్రహము వానిశరీరకాంతి యెఱుపు
తే. ప్రమథనాథునిలోచనత్రయము జన్మ,భూమి గారాపుపట్టి యంభోగణంబు
మందిరము శంభుకోణంబు మగణమునకు, దానవవినాశ కామెపల్లీనివేశ. 77

యగణలక్షణము.

సీ. ఆదిలఘువు ద్వితీయప్రహారము జన్మవేళ బ్రాహ్మ్యంబు భావింపఁ గులము
గౌతమగోత్రంబు కారుణ్యము రసంబు జలము దైవమ్ము పంచమము స్వరము
కపియోని మర్త్యంబు గణము పూర్వాషాఢ నక్షత్ర మిష్వాసనంబు రాశి
గ్రహము గురుండు తత్కాంతి పీతాభంబు వరుణునిదిక్కు నివాసభూమి
తే. తండ్రి ధరణి గణంబు సంతాన మగ్ని, దేవతాకంబు ఫల మతిభావుకంబు
హరిణవర్ణంబు తనుకాంతి యగణమునకు, దానవవినాశ కామెపల్లీనివేశ. 78

రగణలక్షణము.

సీ. మధ్యమలఘువు యామంబు మూఁడవయది క్షాత్రంబు కులము రక్తంబు చాయ
దైవతంబు స్వరంబు దైత్యంబు గణము దస్రము యోని శతతార జన్మభంబు
రాశి కుంభము వికర్తనసుతుండు గ్రహంబు ఖంజనాభంబు తత్కాయకాంతి
శృంగారము రసంబు కృష్ణవర్త్మ యధీశుఁ డాంగిరసము గోత్ర మంబుగణము
తే. గణుతి సేయంగఁ గడుపారఁ గన్నతండ్రి, యనుఁగుఁబట్టి సకారంబు వ్యథఫలంబు
రచ్చపట్టు హుతాశాశ రగణమునకు, దానవవినాశ కామెపల్లీనివేశ. 79

సగణలక్షణము.

సీ. గురు వంత్యవర్ణంబు ఘోరంబు రసము వంశంబు పంచమము తేజంబు నలుపు
ధవుఁడు మారుతము గోత్రంబు కౌశిక మునిపట్టు వాయవ్యంబు ఫలము లయము
నాకేశము గణంబు హస్త తారక యోని మహిష మంగనరాశి గ్రహము బుధుఁడు
వానిదేహము పీతవర్ణంబు స్వరము గాంధారంబు యామంబు నాలవయది
తే. యేడుచేతులు గలదయ్య మేలునట్టి, వ్రాయి జనకుఁడు గగనదైవత్య మాత్మ
సంభవుం డెంచి చూడంగ సగణమునకు, దానవవినాశ కామెపల్లీనివేశ. 80

తగణలక్షణము.

సీ. అవసానమున లఘు వాకాశ మీశుఁడు రసము శాంతంబు భార్గవము గోత్ర
మనిలదైవత్యంబు జనకుఁడు వనజబాంధవదైవతాకుండు నందనుండు
జనన మగ్రజము పంచమము యామము వర్ణ మసితంబు ఫలము శుభాభివృద్ధి
సౌరంబు గణము పుష్యమి తార బస్తంబు యోని రాశి కుళీర ముడువిభుండు
తే. గ్రహము తద్విగ్రహచ్ఛవి తుహినశైల, సన్నిభంబు నిషాదసంజ్ఞంబు స్వరము
తావు దేవేంద్రభాగంబు తగణమునకు, దానవవినాశ కామెపల్లినివేశ. 81

జగణలక్షణము.

సీ. నడుచక్కి నుండువర్ణము గురు వాఱువయది యామ మన్వవాయంబు క్షత్రి
యము రుక్క ఫలము శోణాభంబు రుచి నభోగణ మయ్యశీతాంశుగణము కొడుకు
నరసంజ్ఞికంబు గణంబు యోని వృషంబు రెండవఫల్గుని రిక్క రసము
వీరంబు రాశి కంఠీరవం బాత్రేయగోత్ర మంబరచారి కువలయారి
తే. యతనిమైచాయ కెంపు పూర్వాశ యిరవు
ఋషభసంజ్ఞంబు స్వరము త్రయీతనుండు
జలజబంధుఁడు వేలుపు జగణమునకు
దానవవినాశ కామెపల్లినివేశ. 82

భగణలక్షణము.

సీ. ప్రథమాక్షరము ద్విమాత్రము కాపిలము గోత్ర ముత్తరం బిరవు మహోరగంబు
యోని మృగోక్షంబు లుడురాసు లుశనుఁడు ఖచర మాతఁడు మల్లికానిభాంగుఁ
డూరుజంబు కులంబు సూరదైవత్యంబు జనకుఁ డైంద్రము చూలు స్వరము షడ్జ
మధిపతి జాబిల్లి యాదితేయంబు గణంబు సప్తమము జన్మప్రహారము
తే. రసము హాస్యంబు వన్నియ రజతనిభము, ఫలము ధనహేమమణివస్త్రపశుతనూజ
పరిజనాశ్వాదిసంప్రాప్తి భగణమునకు, దానవవినాశ కామెపల్లినివేశ. 8

నగణలక్షణము.

సీ. ఏకమాత్రలు మూఁడు నింద్రుఁడు పతి యద్భుతము రసంబు నిశీశదైవతాక
మారయఁ దండ్రి బృందారకాధీశునిదంతావళం బుండుతావు నెళవు
దివ్యభోగం బీగి తెలుపు వర్ణము జాతి విప్ర ముద్భవవేళ వేగుజాము
రవము షడ్జము ప్రవరంబు వాశిష్ఠంబు చుక్క రేవతి గాము సురగురుండు
తే. వానితేజంబు పచ్చన యోని గజము, రాశి మీనంబు గణము సుధాశనంబు
నందనుఁడు ఱేఁడు మధ్యను నగణమునకు, దానవవినాశ కామెపల్లినివేశ. 8

దేవతాంకితనియమంబులు.

క. స్వరమును జామును దిక్కును, బరికించి కవీశ్వరుండు పదపద్యంబుల్
సురనామాంకితములుగా, విరచించినఁ గలుగు సకలవిభవము లెపుడున్. 85

స్వరకూటము.

క. నిరతము నిషాదముఖ్య, స్వరములపదములు రచించుచక్కని దత్త
త్స్వరగణములె మొదలను గూర్తురు గానకళాయుగంధరులు భద్రేచ్ఛన్. 86

యామకూటము.

క. పనివడి పద్యం బేజా,మునను రచింపంగ వలయు మొనలను నాజా
మునఁ బుట్టినగణ మిడఁ దగు, ఘననీకాశప్రకాశ కామెపలీశా. 87

దిక్కూటము.

క. ఏదిక్కున నెలకొను గణ, మాదిని గూర్పంగఁబడియె నపుడు కృతికిఁ దా
నాదిక్కున కభిముఖ మై, మోదంబునఁ జెప్ప వలయు మురనరకహరా. 88

నరాంకితనియమంబులు; దగ్ధాదితారలు.

తే. దగ్ధమును జ్వలితము ధూమితంబు మృతము, గదయుతము నగుతారలగణము లాది
నిడఁగ నొల్లరు విభునకు నిష్టసిద్ధి, గలుగఁ గోరెడునట్టిసత్కవులు కృతుల. 89

వ. వీనిలక్షణం బంతయు ముందర రెండవపరిచ్ఛేదంబున వర్ణదుష్టతారానిర్ణయంబునందు
విస్తరింపఁబడియెఁ గావున నది చూచి తెలిసికొనునది. 90

నాయకకూటంబులు.

చ. అలయక కబ్బపుందొరకు నాదిగణంబునకుం గ్రమంబునన్
గులములు యోని లింగములు గోత్రములు న్మఆి కాంతులు న్గణం
బులు నుడురాశి ఖేటములు బొందిక లై శుభదాయకంబు లై
వెలయ నరాంకితంబులు గవిప్రవరు ల్రచియింపఁగాఁ దగున్. 91

క. క్షితలమున వధూవరులకుఁ, జతురత దైవజ్ఞమణి విచారించుగతిన్
కృతికన్యానాయకులకు, హితమతిఁ దెలియఁ దగు సుకవి యివి తొమ్మిదియున్. 92

గణకులకూటము.

తే. నాథుకులమును మొదలిగణంబుకులము, నొకటి గాక విజాతు లై యుండెనేని
భిన్నకులజాత యగుచంద్రబింబవదనఁ, గేలు పట్టినపగిది దుష్కీర్తిఁ జెందు. 93

గణయోనికూటము.

క. జా నగునాయకతారా, యోనియుఁ గృత్యాదిగణభయోనియు వైరం
బూనక యుండ నహల్యా, జానివచనమున నెఱుంగఁ జను సుకవులకున్. 94

తే. తత్తదాఖ్యముఖార్ణ సంతతికి నైన, తారకలు గావు ఛందోమతంబునందు
జన్మతారక లని బహుజనము లాడు, కతన నవియె వచించితి గణములకును. 9

క. వర్ణపరిచ్ఛేదంబున, నర్ణములకుఁ గూటనిర్ణయం బంతయు వి
స్తీర్ణముగా మును జెప్పితిఁ, గర్ణాహితమిత్ర దానిఁ గని తెలియ నగున్. 9

గణలింగకూటము.

క. మొనగణమురిక్కలింగం,బును బతినక్షత్రలింగమును వైరముఁ జెం
దిన నాయకుధన మెల్లను, మనుజపతి హరించుఁ బంచమాసంబులకున్. 9

గణగోత్రకూటము.

క. పతిగోత్ర ప్రవరములో, సతతంబును బలుకఁబడిన సన్మునిగోత్రాం
కితము లగుగణము లతినిం,దితములు కావ్యాది [1]నాదితేయసహాయా. 9

గణకాంతికూటము.

తే. నాయకునికాయ మేచాయ నలువు మీఱు, నరసి తద్వర్ణమునఁ దనరారునట్టి
గణము పద్యాదిఁగూర్చినఁగలుగు శుభము,వ్యత్యయంబయ్యెనేని దేహంబుచెడును.

క. శ్వేతము నీలము నేకము, భూతలమున రక్తపీతములకు నభేదం
బై తనరు నరతనుద్యుతు, లీతెఱంగునఁ దెలియవలయు నిభపతివరదా. 1

గణదేవాదికూటము.

తే. గద్యపద్యాదిగణతారకాగణంబు, భర్తృనక్షత్రగణమును బంధు లైన
వత్సరశతంబు బ్రతుకుఁ గావ్యప్రభుండు, మైత్రి లేకున్న నెలకు ధర్మపురిఁ జేఁ

గణనక్షత్రదూరము.

ఆ. ఆదిగణమురిక్క కధిపతినక్షత్ర, మెన్నఁ బదియు మూఁటి కెక్కుఁ డైన
బ్రతుకు నూఱువత్సరంబులు కృతినేత, తక్కు వైన వేగఁ దనువు విడుచు.

గణరాశికూటము.

క. పదపద్యగద్యముఖమునఁ, [2]గదియ గణమురాశి[3]నుంచి గణుతించిన నా
రదనుత విభురాశి శుభప్రద మై యుండంగ సుకవి పరికింపఁ దగున్.

గణఖేటకూటము.

క. మహి నధినాయకురాశి, గ్రహమును గృతిముఖగణోడురాశిగ్రహమున్
మిహిరేందులు దమగతిలో, సుహృత్తు లై యున్న సరియ చుట్టము గాదే.

---

1 నాడెనేనసహాయా (పూ. ము). 2 గదయు (పె. ప. పూ. ము.) ౬
4-ఆ. 126 వ పద్యములోనున్నది. 3 తాటాకుపుస్తకములలో 'నుంచి' అనియేయు

క. కొందఱు జ్యోతిశ్శాస్త్రము, పొందు వదలి భిన్నమార్గముల గణములకుం
బొందింతురు గ్రహముల నా, చందమునకు గణము శాస్త్రసాధక మెందున్. 105

కృత్యాదిగణద్వయకూటములు.

తే. మొదల నుండుగణద్వయంబునకు లెస్సఁ, జూడఁ దగు యోనిలింగగణోడురాశి
ఖచరతత్క్రాంతినైసర్గికరసనామ, కూటములు తొమ్మిదియును నిశాటదమన. 106

ఆ. ప్రథమగణము వధువు పైగణంబు వరుండు, నగుట నాగణద్వయంబునకును
బొత్తు గలిగినట్టిపొత్తంబు ముంగిటఁ, గలుగువేల్పుటావు గాదె పతికి. 107

ఆ. తొలుత నేడుకూటములు మాతృకాపరి,చ్ఛేదమునను దెలియఁ జెప్పఁబడియెఁ
గాన వాని మాని కడమవి రెండును, వివరపఱుతు నిచటఁ గవులు పొగడ. 108

గణనైసర్గికకూటము.

ఆ. తండ్రికొడుకు లగుచుఁ దనరారుగణములు, గలసి మెలసి కృతిముఖమున నిలుచు
[1]రసలనడుమఁ బచ్చికసవు వైచిన మండు, నగ్నిపవనగణము లగుట నేమొ. 109

క. సుతజనకులు [2]గదిసిన ధన,యుతుఁ డగుఁ గృతిభర్త రెండు నొకగణ మైనన్
గుతలాధినాయకుం డగు, నితరగణద్వయము గూడ నిలపైఁ గూలున్. 110

గణరసకూటము.

క. మొగదలఁ గలగణయుగమున, కగపడురసములకు వైర మగుపొత్తము భ
ర్తగళంబునఁ జుట్టినపా,ముగతిం దత్ప్రాణపవనములు భక్షించున్. 111

తే. తలఁప శృంగారబీభత్సములకుఁ బగలు
హాస్యకృపలకుఁ బోరు రౌద్రాద్భుతముల
కధికవైరంబు వీరభయానకముల
కీసు శాంతంబునకుఁ జెలు లెనిమిదియును. 112

క. రసములకు రెంటికిని సమ,రస మైన శుభంబు వైరరససంగతి సా
ధ్వస మొకరస మైనను సం,తస మన్యరసములు గూడినను ముద మొదవున్. 113

ప్రశస్తకూటంబులు.

తే. క్షితిసురల కాఱు ధారుణీపతుల కైదు, వైశ్యులకు నాల్గు శూద్రాంత్యవర్ణములకు
మూఁడు రెండును శుభకరంబులయియున్నఁ, జాలునని యె సంహితలోన శౌనకుండు.

తే. విప్రులకు గ్రహమైత్ర మొర్వీపతులకు,గణవిధము వైశ్యులకు రాశిగణన శూద్ర
నీచులకు యోనితార లిన్నింటిలోనఁ, గడుఁ బ్రశస్తము లివి వృద్ధగర్గమతము. 115

దోషాదోషబాహుళ్యఫలంబులు.

ఆ. స్వల్పదోషములును సమధికగుణములు, నైన నుక్తఫలము లధిక మగును

---

1 పసల (పె. ప). 2 గలసిన (పె).

సద్గుణంబు లిచ్చు సప్తాశ్వపవమాన, కీలిగుణము లిడవు కృతిముఖమున. 116

తే. గుణము లవగుణములకన్నఁ గొంచెమైన, నాథునకు మెండు దుష్టగణంబు లిచ్చు
సోఁకనీయ వొకింతయుం శుభగణములు, నిజఫలములను బద్యాది నిలిచినపుడు. 117

మగణద్వయయోగమునకు:—

1. యోనికూటము, రెండును హరిణయోనులే కాన ఏకయోనులేకనుక మంచిది. 2. లింగకూటము, జ్యేష్ఠప్రథమయోని గానఁ బుల్లింగనక్షత్రము రెండును బుల్లింగతారలే ఆయెను. పోరుపుట్టినఁగాని మొదలిగణము వధువును రెండవగణము వరుఁడును గనుక స్త్రీకి పుల్లింగతారఅయినందుచేతను ఆదోషముపనిలేదు. 3. గణకూటము, రెండును రాక్షసగణములే కనుక ఉత్తమము. 4. ఉడుకూటము, మొదలిగణము తారనుండి రెండవగణము తారదనుకను లెక్కపెట్టవలెను గనుక రెండింటికిని జ్యేష్ఠయొక్కటే ఆయెనుగనుక లెక్కకు మొదలిదే ఆయెను. పదమూఁడు లోపలఉండుటచేతను కృతిపతికల్పాయువు. 5. రాశికూటము, ప్రథమగణరాశినుండి ద్వితీయగణము రాశిదనుకను నెన్నవలెనుగనుక రెండునువృశ్చికరాసులే కనుక సంఖ్యకుఁ దొలుతటిదేఆయెను గనుక సామ్రాజ్యము. 6. ఖేటకూటము, రెంటికిని కుజుఁడేకనుకమంచిది. 7. గ్రహకాంతికూటము, అంగారకుఁడెఱుపుగనుక పాపియాయెను. ఆరెంటికిని పాపగ్రహమైనను నతఁడొక్కఁడే కనుక సుఖము. 8. నైసర్గికకూటము, రెండును మగణాలేకనుక కుతలాధినాయకత్వము. 9. రసకూటము, రెండును రౌద్రరసములే ఆయెను గనుక సంతసము. వీనికి తేరుగడ వివరము: ఉడుకూటమొకటి చెడ్డదియుం, కడమకూటము లెనిమిదియుం మంచివిగనుక దోషము కొంచెమును గుణములు చాలానుగాన ఆది నున్న మగణము తనమీఁద మగణమునిల్చినప్పుడు తానిచ్చు శుభఫలమధికముగా నిచ్చును.

మగణయగణయోగమునకు:—

1. యోనికూటము, హరిణకపులు భిన్నయోనులుగనుక కొంతమేలు. 2. లింగకూటము రెంటికిని పుల్లింగతారలే కనుక పోరు పుట్టును. అయిన నేమి? మొదలిగణము వధువు గనుక స్త్రీకిఁ బుంలింగతార అయినందుచేతను ఆదోషము పనిలేదు. 3. గణకూటము, రాక్షసమనుష్యగణములు గనుక నాశనము. 4. ఉడుకూటము, జ్యేష్ఠకు పూర్వాషాఢ మూఁడవ నక్షత్రముగనుక పదుమూఁటికి లోపలనుండుటచేతను కృతిపతి కల్పాయువు. 5. రాశికూటము, వృశ్చికమునకు ధనుస్సు రెండవరాశి గనుక నిర్ధనము. అయిన నేమి? వృశ్చికాధిపతి యైనకుజుఁడును ధనురధిపతి యైన గురుఁడును నన్యోన్యమిత్రులుగనుక నారదమతమున ఆదోషము పనిలేదు. 6. ఖేటకూటము, కుజగురు లన్యోన్యమిత్రులు గనుక మంచిది. 7. గ్రహకాంతికూటము, కుజుఁ డెఱుపుగనుక పాపియు, గురుఁడు పచ్చనగనుక శుభుఁడునుగాన పాప

శుభయోగము గనుక జగడము వచ్చును. 8. నైసర్గికకూటము, ప్రస్తరించునప్పుడు మగణమువలనను యగణము పుట్టుటచేతను మగణము తండ్రియుఁ యగణము కొడుకును గనుక సుతజనక[1]యోగమున ధనము. 9. రసకూటము, రౌద్రకారుణ్యరసము లన్యములు గనుక సుఖము. 10. వీనికిఁ దేరుగడవివరము: గణోడుగ్రహకాంతి కూటములు మూఁడును చెడ్డవియుఁ గడమకూటము లాఱును మంచివి గనుక దోషము కొంచెమును గుణములు చాలాను గనుక మగణము తనమీఁదను యగణము నిల్చినప్పుడు తా నిచ్చు శుభఫల మధికముగా నిచ్చును.

మగణరగణయోగమునకు:—

1. యోనికూటము, హరిణతురగములు భిన్నజంతువులు గనుక కొంత మేలు. 2. లింగకూటము, పుంలింగ స్త్రీలింగతారలు గనుక ఉత్తమము. 3. గణకూటము, రెండును రాక్షసగణములే కనుక మంచిది. 4. ఉడుకూటము, జ్యేష్ఠకు శతతార యెనిమిదవ నక్షత్రము గనుక పదమూఁటికి లోపలనుండుటచేతను కృతిపతి కల్పాయువు. 5. రాశికూటము, వృశ్చికమునకుఁ గుంభము నాలుగవరాశి గనుక సామ్రాజ్యము. 6. ఖేటకూటము, కుజునకు శని సముఁడు ఆమందునకు భౌముఁడు శత్రుఁడు కాఁగాను సమశాత్రవముగనుక కీడు. 7. గ్రహకాంతికూటము, కుజుఁడెఱుపును శని నలుపును గనుక నిద్దఱును బాపగ్రహములే కాన మృత్యువు. 8. నైసర్గికకూటము, మగణతగణము లితరగణములు గనుక మరణము. 9. రసకూటము, రౌద్ర శృంగారము లన్యరసములుగనుక ముదము. 10. వీనికిఁ దేరుగడవివరము : ఉడుఖేట గ్రహకాంతి నైసర్గికకూటములు నాలుగును చెడ్డవి కడమకూటములయిదును మంచివి గనుక దోషములు కొంచెమును గుణములు చాలాను గనుక ఆదినున్న మగణము తనమీఁదను రగణము నిలిచినప్పుడు తా నిచ్చు శుభఫల మధికముగా నిచ్చును.

మగణసగణయోగమునకు:—

1. యోనికూటము, హరిణమహిషములు గనుక కొంత మేలు. 2. లింగకూటము, పుంలింగ స్త్రీలింగతారలు గనుక నుత్తమము. 3. గణకూటము, రాక్షసదేవగణములు గనుక నధమము. 4. ఉడుకూటము, జ్యేష్ఠకు హస్త యిరువదినాలుగవ నక్షత్రము గనుక పదుమూఁటికి పై నుండుటచేతను గృతిపతికి శతాయువు. 5. రాశికూటము, వృశ్చికమునకుఁ గన్య పదునొకొండవరాశి గనుక దైన్యము. 6. ఖేటకూటము, కుజునికి బుధుఁడు శత్రుఁడు ఆ సౌమ్యునకు భౌముఁడు సముఁడు కాఁగాను సమశాత్రవము గనుక కీడు. 7. గ్రహకాంతికూటము, కుజుఁ డెఱుపు గనుక పాపి బుధుఁడు పచ్చ గనుక శుభుఁడు అయినను క్రూరగ్రహముతోఁ గూడినప్పుడు తానును క్రూరుండే కావునను ఖలద్వయయోగము గనుక మృత్యువు. 8. నైసర్గికకూటము,

1 యోగమున నిధనము. (వె. ము.)

మగణసగణము లితరగణములు గనుక మరణము. 9. రసకూటము, రౌద్రభయానకము లన్యరసములు గనుక ముదము. 10. వీనికిం 'దేరుగడవివరము : గణరాశి ఖేటగ్రహతత్కాంతికూటము లైదును జెడ్డవియుం గడమకూటములు నాలుగును మంచివి గనుక దోషములు చాలాను గుణములు కొంచెమును గనుక మగణము తన మీఁదను సగణము నిలిచినపుడు తా నిచ్చు శుభఫలము అధికముగా నియ్యదు.

మగణతగణయోగమునకు:—

1. యోనికూటము, హరిణమేషములు భిన్నజంతువులు గనుక కొంత మేలు. 2. లింగకూటము, పుంలింగ స్త్రీలింగతారలు గనుక నుత్తమము. 3. గణకూటము, రాక్షస దేవగణములు గనుక అధమము. 4. ఉడుకూటము, జ్యేష్ఠకుం బుష్యమీనక్షత్రము పందొమ్మిదవది గనుక పదుమూఁటికిం బై నుండుటం జేసి కృతిపతికి శతాయువు. 5. రాశికూటము, వృశ్చికమునకుం గర్కాటము తొమ్మిదవరాశి గనుక నపత్యము. 6. ఖేటకూటము, కుజునకుఁ జంద్రుఁడు మిత్రుఁడు ఆశశికి మంగళుఁడు సముఁడును గాఁగాను సమమిత్రము గనుక భద్రము. 7. గ్రహకాంతికూటము, కుజుఁ డెఱుపు గనుక పాపియుం జంద్రుఁడు తెలుపు గనుక శుభుఁడును గాఁగాను బాపశుభ యోగము గనుక జగడము వచ్చును. 8. నైసర్గికకూటము, మగణతగణము లితరగణములు గనుక మరణము. 9. రసకూటము, రౌద్రశాంతములు మిత్రములు గనుక శుభము. 10. వీనికిఁ దేరుగడవివరము : రాశిగ్రహకాంతి నైసర్గికకూటములు నాలుగును జెడ్డవియుం గడమకూటము లయిదును మంచివి గనుక దోషములు కొంచెమును గుణములు చాలాను గనుక యీఁదినున్న మగణము తనమీఁదఁ దగణము నిలిచినప్పుడు తా నిచ్చు శుభఫల మధికముగా నిచ్చును.

మగణజగణయోగమునకు:—

1. యోనికూటము, హరిణవృషభములు భిన్నజంతువులు గనుక కొంతమేలు. 2. లింగకూటము, రెంటికిని బుంలింగతారలే కనుక పోరుపుట్టును. అయినను వధూగణమునకుఁ బుంలింగతార యయినందుచే నాదోషము పనిలేదు. 3. గణకూటము, రాక్షస మనుష్యగణములు గనుక నాశనము. 4. ఉడుకూటము, జ్యేష్ఠకు నుత్తర యిరువదిమూఁడవనక్షత్రము గనుక పదుమూఁటికిపై నుండుటచేతను కృతిపతికి శతాయువు. 5. రాశికూటము, వృశ్చికమునకు సింహము పదవరాశి గనుక దుఃఖము. అయిన నేమి ? వృశ్చికాధిపతియైన కుజుఁడును సింహాధిపతియైన సూర్యుఁడును అన్యోన్యమిత్రులు గనుక నారదమతమున నాదోషము పనిలేదు. 6. ఖేటకూటము, కుజసూర్యు లన్యోన్యమిత్రులు గనుక మంచిది. 7. గ్రహకాంతికూటము, మంగళభాను లిద్దఱును ఎఱుపే కనుక పాపగ్రహములే కాఁగాను ఖలద్వయయోగమునను

మృత్యువు. 8. నైసర్గికకూటము, మగణజగణము లితరగణములుగనుక మరణము. 9. రస కూటము, రౌద్రవీరము లన్యరసములు గనుక ముదము. 10. వీనికిఁ దేరుగడవివరము: గణగ్రహకాంతి నైసర్గికకూటములు మూఁడును జెడ్డవియుఁ గడమకూటము లాఱును మంచివి గనుక దోషములు కొంచెమును గుణములు చాలాను గనుకను ఆది నున్న మగణము తనమీఁదను జగణము నిల్చినప్పుడు తా నిచ్చుశుభఫల మధికముగా నిచ్చును.

మగణభగణయోగమునకు:—

1. యోనికూటము, హరిణభుజగములు భిన్నజంతువులు గనుక కొంత మేలు. 2. లింగ కూటము, పుంలింగ స్త్రీలింగతారలుగనుక నుత్తమము. 3. గణకూటము, రాక్షసదేవ గణములు గనుక నధమము. 4. ఉడుకూటము, జ్యేష్ఠకు మృగశిర పదియాఱవనక్షత్ర ముగనుక పదుమూఁటికిఁ బైనుండుటచేత కృతిపతికి శతాయువు. 5. రాశికూటము, వృశ్చికమునకు వృషభ మేడవది గనుక సామ్రాజ్యము. 6. ఖేటకూటము, కుజ శుక్రు లన్యోన్యసములు గనుక మధ్యమము. 7. గ్రహకాంతికూటము, కుజుఁ డెఱుపు గనుక పాపియు, శుక్రుఁడు తెలుపు గనుక శుభుఁడును గాన పాపశుభయోగము గనుక జగడము. 8. నైసర్గికకూటము, మగణభగణము లితరగణములుగనుక మర ణము. 9. రసకూటము, రౌద్రహాస్యము లన్యరసములు గనుక ముదము. 10. వీనికిఁ దేరుగడవివరము: గణఖేటగ్రహకాంతినైసర్గికకూటములు నాలుగును జెడ్డవియుఁ గడమకూటము లయిదును మంచివి గనుక దోషములు కొంచెమును గుణములుచాలాను గనుక ఆది నున్నమగణము తనమీఁదను భగణము నిలిచినపుడు తా నిచ్చు శుభఫల మధికముగా నుండును.

మగణనగణయోగమునకు:—

1. యోనికూటము, హరిణగజములు భిన్నజంతువులు గనుక కొంత మేలు. 2. లింగ కూటము, పుంలింగస్త్రీలింగతారలు గనుక నుత్తమము. 3. గణకూటము, రాక్షస దేవగణములుగనుక నధమము. 4. ఉడుకూటము, జ్యేష్ఠకు రేవతి పదునొకొండవనక్ష త్రముగనుక పదుమూఁటికి లోపలనుండుటచేతను కృతిపతి కల్పాయువు. 5. రాశి కూటము, వృశ్చికమునకు మీన మయిదవరాశి గనుక సామ్రాజ్యము.6. ఖేటకూటము, కుజబృహస్పతులన్యోన్యమిత్రులు గనుక మంచిది. 7. గ్రహకాంతికూటము, మంగళుఁ డెఱుపుగనుక ఖలుఁడును గురుఁడు పచ్చ గనుక శుభగ్రహముకాఁగాను బాపశుభ యోగము గనుక జగడము వచ్చును. 8. నైసర్గికకూటము, మగణనగణము లితర గణములుగనుక మరణము. 9. రసకూటము, రౌద్రాద్భుతములు నిత్యవైరములు గనుక సాధ్వసము. 10. వీనికిఁ దేరుగడవివరము: గణోడుగ్రహకాంతి నైసర్గికరసకూటము

లైనను జెడ్డవియుఁ గడమకూటములు నాలుగును మంచివి గనుక దోషములు చాలాను, గుణములు కొంచెమును గనుక ఆది నున్నమగణము తనమీఁద నగణము నిల్చినపుడు తా నిచ్చుశుభఫలము నియ్యదు.

తే. మగణమున కెల్ల వ్రాసితి మిగిలినట్టి, గణములకు నిట్లువ్రాసిన గ్రంథ మధిక
విస్తరం బగు నని వ్రాయ వెఱచినాఁడఁ, దెలిసికొనఁ దగుఁ గవులుయూహలకునిట్లు.

వ. ఇది కావ్యముఖంబున నుండురెండుగణంబులకుం గవిరాక్షసమతానుసారంబు లగు యోన్యాదినవకూటఫలంబులు. ఇంక నధోక్షజాచార్యమతానుసారంబులగు గణనాథ యోగఫలంబు లెఱింగించెద. 119

తే. అష్టగణములు శిపివిష్టునష్టమూర్తు, లయి వెలింగెడుతమతమయధిపతులకుఁ
జెల్లుచుండెడునామంబు లెల్లఁ దాముఁ, దాల్చి ఛందంబులం దెల్లఁ దనరుచుండు.

ఆ. ధరణిపై స్థిరాంబుదహనమారుతవిష్ణు, పదరవిందుదేవపతులు గదియఁ
బ్రమదవిత్తతాపభద్రార్థజయసౌఖ్య, శత్రునాశనము లొసంగు వరుస. 121

క. తోయముపై భూజలశిఖి, వాయుగగనసూర్యచంద్రవాసవు లున్నన్
శ్రేయోవ్యాధిక్లేశా, ల్పాయుర్మరణసుఖభోగహర్షము లబ్బున్. 122

ఆ. వీతిహోత్రు మీఁద విశ్వంభరాంభోగ్ని, వాయుగగనసూర్యవారిజారి
వృషులు గదియఁ గుశలవిభవాగ్నిభయరాజ్య, శోకరోగయుద్ధశుభఫలములు. 123

చ. అవనిజలాగ్నివాయుగగనార్కశశీంద్రులు డాయఁ గల్గు గం
ధవహుపయిన్ స్వరాజ్యగృహదాహమృతార్తిగదార్థభోగముల్
దివిపయిఁ గీర్తిశర్మలయదీప్తిబలక్షయభద్రమోదముల్
రవిపయి ఖేదముద్భయపరాభవభోగమృతిస్వరాజ్యముల్. 124

క. హిమకరుమీఁద నిలాంభో,గ్నిమరుద్వియదర్కసోమనిర్జరనాథుల్
క్రమమున నిత్తురు జ్వరభయ, సమరశుభాశుభగదార్థసౌఖ్యము లెపుడున్. 125

సీ. శర్కరతోఁ గూడి చవి గానివస్తువు లెంతయు మధుర మై యొనసినట్లు
గంగోదకంబులఁ గలసి పల్వలతోయమును బవిత్రం[1]బునఁ బొందునట్లు
పరుసము సోఁకంగఁ బడి యయఃపిండంబు బంగార మై కనుపట్టునట్లు
చందనవృక్షంబుసంగతి నిర్గంధతరువు నామోది యై పరఁగినట్లు

తే. నిర్జరేశ్వరగణముపై నిలిచి దుష్ట, మగుగణంబును శుభకారి యై మెలంగ
శోభనగణంబు గదిసినచోట నిత్తు, దండమునఁ బండుపండుచందంబు గాదె. 126

వ. మఱియుఁ గొందఱుకవిపురందరులు నిజకృతచ్ఛందంబులందుఁ గొన్నివిశేషంబులఁ జెప్పి రవియెల్ల వివరించెద. 127

---

1 బయి తనరినట్లు (పూ. ము).

తే. భువనముల కెల్ల నాధారభూత మైన, జగతి యధిదైవతంబుగాఁ జనుమగణము
తమకుఁ గారణ మగుటచే దానిఁ గూడి, ధన మొసఁగునేడు ననిపల్కెఁ దాతనొజ్జ.

తే. చందనోదకములను నిచ్చలును బెంపఁ, బడియుం వెల్లుల్లి తనకంపుఁ బాయనిగతి
శుభగణము గూడియును నిజశూన్యఫలము, తగణము త్యజింప దనియెనథర్వణుండు.

ఆ. ఇది గణప్రపంచ మింక నీగణముల, చేతఁ గూర్పఁబడుచుఁ జెల్వు మీఱు
వృత్తములతెఱంగు విదితంబు గాఁగ ష,ట్ప్రత్యయములు తేటపఱుతు మొదల. 130

షట్ప్రత్యయములు

తే. వృత్తసంఖ్యయుఁ బ్రస్తారవిధము నష్ట
లబ్ధియును వెస నుద్దిష్టలఘుగురుక్రి
యాధ్వభాగము లనఁగఁ బ్రత్యయము లాఱు
వెలయు వానిఁ గవీంద్రులు దెలియ వలయు. 131

1. వృత్తసంఖ్యాప్రత్యయము.

ఉ. ఇన్నవదాన నెన్ని జనియించెను వృత్తము లన్న ధాత్రిపై
నన్నిగురు ల్లిఖించి యొకఁ డాదిగ నిబ్బడి వానిక్రిందటన్
సన్నుతలీల వ్రాసి తుదిసంఖ్యలు రెట్టిగఁ జేయ నెన్ని యా
నన్నియె దానియం దుదయ మా సమవృత్తము లన్నఁ జె న్నగున్. 132

తే. ప్రత్యయము లాఱు నీచెప్పుపద్యములను, దెలిసికొన నెంతవారికి నలవి గామి
వరుస నన్నింటికిం డీక వ్రాయ వలసెఁ, దెనుఁగుమాటలఁ గడు తేట తెల్ల గాఁగ.

టీ. వృత్తసంఖ్యాప్రత్యయ మనఁగాను ఇన్నవఛందమునందు ఎన్నిసమవృత్తములు పుట్టి
నవి అని యడిగిన సరిచెప్పెడివిధము: వా రెన్నవఛందమున కడిగినఅన్నిగురువు లడ్డవరు
సగా వ్రాసి వానిక్రింద నొకటి మొదలుగా నినుమడించుచును లెక్కలు వరుస
వెంబడిని గడకు వెడల వ్రాసి తుది లెక్క లినుమడింపఁగా నెన్ని ఆయెనో అన్ని
సమవృత్తము లాఛందమునందుఁ బుట్టినవి యని చెప్పునది. 134

తే. అక్షరం బొక్కటియె యుక్త కంతకంత, కవలి వానికి నేకోత్తరాధికంబు
లుక్తయం దెల్ల సమవృత్తయుంగము పుట్టె, నదియె మొద లంతకంతకు నయ్యె రెట్టి.

తత్తచ్ఛందోవృత్తసంఖ్యాసీసమాలిక.

ఉక్తను శరము లత్యుక్తను వేదముల్ మధ్యను వసువులు మఱి ప్రతిష్ఠ
వలనను రాజు లవ్వలిసుప్రతిష్ఠను నేత్రపావకులు గాయత్రియందు

విద్యు లుష్ణిక్కున వేదండలోచనక్షమ లనుష్టుప్పున శాస్త్రబాణ
పాణులు బృహతిని [1]బాహుభూశరములు పఙ్క్తిని గతికరాంబరజగతులు
త్రిష్టుప్పునందు దంతియుగాభ్రనయనముల్ జగతి నంగవిరించిగగనయుగము
లతిజగతిని లోచనాజభూవసువులు శక్వరిని గతీభసలిలయోని
శాస్త్రకుంభిను లతిశక్వరిని గజర్తుమునిబాహురాము లష్టిని రసాగ్ని
సాయకభూతరసంబు లత్యష్టిని హస్తగోత్రనభోధరాగ్నిశశులు
ధృతియందు గతియుగక్షితిపక్షరసబాహు లతిధృతిని వసుద్విపాక్షినిగమ
శయబాణములు కృతిచ్ఛందంబున రసాద్రి పర్వేభవేదాభ్రపద్మరిపులు
ప్రకృతిని నేత్రనారాచసోమాహార్యగీర్వరాభ్రాక్షు లాకృతిని ధాతృ
వదనాంతరిక్షపావకయుగబ్రహ్మచంద్రశ్రుతు ల్వికృతిని నాగశూన్య
తర్కసింధుగవసుదహనకుంజరములు సంకృతిని రసాంబుజాతవైరి
హస్తాద్రిగిరిపర్వతాంగోడుపతు లభికృతిని బాహుకృశానుగతియుగాస్త్ర

తే. రతిపశరశిఖివహ్ను లుత్కృతిని వేద,శాస్త్రసామజగజనభశ్చంద్రశైల
రసము లిట్లుద్భవం బయ్యెఁ [2]బ్రస్తుతింప, సమపదము లగువృత్తము ల్ఛందములను.

టీ. ఇవి అన్నియు ఉక్తాదిషడ్వింశతిచ్ఛందంబులకును ద్వితీయాదిద్విగుణితంబు లై యొక్కొక్క ఛందంబునం బుట్టినసమవృత్తసంఖ్యలకు గణితశాస్త్రోక్తసంజ్ఞలు గావున జ్యోతిశ్శాస్త్రానుసారంబున కుడినుండి యెడమకు పద్యక్రమంబున ఆయాసంజ్ఞలు లెక్కలువైచి యుగ్గడించి వామాదిగాను దెలిసికొనునది. 137

ఉక్తాదిజవృత్తసంఖ్య.

తే. ఛందమున నొక్కటను వృత్తసంఖ్య మడపి, రెండు వెలియ నుక్తాదిజవృత్తసంఖ్య
యటుల నుత్కృతివృత్తసంఖ్యయును జేయ, సర్వసమవృత్తసంఖ్య భుజంగశయన.

టీ. ఉక్తాదిజవృత్తసంఖ్య అనఁగా ప్రథమచ్ఛందం బగునుక్త మొదలుకొని యిన్నవ ఛందమువద్దికి ఈవెనుకటిఛందము లన్నిటియందును పుట్టినవృత్తములు అన్నియు ఎన్నియాయెనని యడుగఁగా సరి చెప్పెడువిధము: వారు ఎన్నవఛందమువద్ది కడిగిన ఆఛందమునను బుట్టినసమవృత్తసంఖ్య యినుమడించి ఆలెక్కలో రెండు దీసివేయఁగా నెంత లెక్కనిలిచె నన్నిసమవృత్తములు మొదలిఛందమువద్దినుంచి వారడిగిన దానివద్దికి ఆయె నని చెప్పెడిది. ఉక్తాదిషడ్వింశతిచ్ఛందంబుల నన్నింటను పుట్టినసమవృత్తములన్నియు కలయఁ గూడ నెన్ని యయ్యె నని యడిగిన సరి చెప్పెడువిధము: మునుపటివలెనే కడపటిఛందమగు నుత్కృతియందుఁబుట్టిన సమవృ

1 బాహ (పూ. ము). 2 బ్రస్తరింప (ప).

త్తసంఖ్య రెట్టించి అందులోను రెండు కడమ దీయఁగా ఎన్ని నిలిచె నన్ని సమవృత్త
ములు ఇరువదాఱుఛందములయందును బుట్టిన వని చెప్పునది. 139

క. పదుమూఁడుగోటులును నలు,బదిరెండును లక్ష లవలఁ [1]బదియేడ్వేలున్
దుది నేడునూటిపై నిరు,వదియాఱు సమాంఘ్రివృత్తపద్యములు హరీ. 140

తే. అందులో నొకకొన్ని వేదాంగమైన,ఛందమునఁ బల్కఁబడి యుండె నందులోనఁ
గొన్ని తెనుఁగుగఁ జేసె భీమన్న మొదల, నవియె వెసఁ జెప్పుకొని రనంతాదికవులు.

2 ప్రస్తారప్రత్యయము.

సీ. పరఁగ నేఛందంబు ప్రస్తరింపు మటన్న నాఛందమునఁ బుట్టినట్టిసర్వ
సమవృత్తసంఖ్యకు సమ మగునందాఁక దొంతిగాఁ గ్రిందుక్రిందులను వ్రాయ
నగు మీఁదగురువును నాక్రింద లఘువును నొప్పారఁ దొలుబంతి నొక్కటొకటి
తరువాత నది మొద లద్దప్పక రెట్టించి ఛంద మెన్నవ దన్ని చాళ్లగాఁగఁ

తే. బాదమునకు నడ్డవరుసలు పొసఁగ నిలుప, నందనందన వేసినఛంద మగును
ధారుణీమండలమునఁ బ్రస్తారమనుచు, దీనినామంబు కవులచేఁ దేటపడియె. 142

టీక. ప్రస్తారప్రత్యయ మనఁగాను: ఇన్నవఛందంబునందు పుట్టినసమవృత్తంబులకు ఏయే
గణంబు లని యడుగఁగా సరి చెప్పెడువిధము. వారు ప్రస్తరింపుమన్నఛందమునందు
ఎన్నిసమవృత్తములు వుట్టె నన్ని గురులఘువులు దొంతరగా ఒకదానిక్రింద నొకటి
వ్రాయునది. అదియె ట్లనిన: తొలిదొంతరకు నొకగురువును నొకలఘువును, రెండవ
దానికి రెండుగురువులును రెండులఘువులును, మూఁడవదానికి నాలుగుగురువులును
నాలుగులఘువులును, ఇటువలెనే యినుమడించుచు ఎన్నవఛందమైన అన్ని నిడుద
చాళ్లగాను అడ్డవరుసలు సరిపోవునట్టుగాను పాదమునకును వ్రాసి వా రెన్నవసమవృత్త
మునకు నడిగిన అన్నవయడ్డవరుస నున్నగురులఘువులఁ గణములు చేసి అవృత్తమునకు
నొక్కొక్కచరణమునకు అగణంబు లని చెప్పునది.

ప్రస్తారద్విగుణము.

క. అందముగా నేఛందము, క్రింద మఱియు నదియె నిలిపి రెండర్ధములం
బొందుగ గురులఘువులకడి, బందునఁ జెఱిసగము వ్రాయఁ బైఛంద మగున్. 144

టీక. ఎదియేని యొకఛందము ప్రస్తరించి యాఛందమే దాని తరువాతిదిగాను బ్రస్త
రించు మనఁగాఁ బ్రస్తరించెడివిధము. ఆఛందము క్రిందను తిరిగి ఆఛందమే ప్రస్త
రించి కుడికడను మీఁదినుండి క్రిందుక్రిందులను నిడుపుగా సగముదనుక గురువులును
కడమ సగము లఘువులును వ్రాసిన ఆమీఁదటిఛంద మవును. 145

---

1 బదిహేడ్వేలున్ (ప. పె).

3. నష్టలబ్ధిప్రత్యయము.

సీ. జలజాక్ష యిన్నవఛందంబులోపల నిన్నవసమవృత్త మెట్టి దనిన
నావృత్తసంఖ్య దా నందంద యర్ధించి వ్రాయంగ దిగుదానివైపు దెలిసి
సరిలెక్క లెడనెడ సగము గావించువేళల నెల్ల నొక్కొక్కలఘువు నిలిపి
విషమంబులను [1]బాలు వెలయ మఱొక్కటి గలిపి యర్ధము సేయుకాలములను
తే. గురుశుభాకార యొక్కొక్కగురువు నిడుచు, నడిగి రెన్నవఛందమునందు వారు
దన్ను గురువులు లఘువులు నన్నియైన, మానగు నష్టలబ్ధి రమాసహాయ. 146

టీక. నష్టలబ్ధిప్రత్యయ మనఁగా: ఇన్నవఛందంబున ఇన్నవసమవృత్తమునకు నేయే గణంబు లని యడుగఁగా సరి చెప్పువిధము. వా రెన్నవసమవృత్త మడిగిన నన్నవ లెక్కనుండి తేపతేపకు నర్ధించుకొనుచును గురులఘువులు వ్రాయునది. అది యె ట్లన్నను: సరిలెక్క యర్ధించునప్పు డెల్లను ఒక్కొక్కలఘువు పెట్టునది. బేసిలెక్క యైనప్పు డర్ధించుటకుఁ బాలుపోదు గనుక మరియొక్కటి కలియఁ గూడి సరిగాఁ జేసి యర్ధించునది. ఒకటి కూడి యర్ధించునపుడెల్లను నొక్కొక్కగురువు పెట్టునది. తన్ను వా రెన్నవఛందములోనిసమవృత్త మడిగిన అన్నియగునట్టుగాను గురు లఘువులువ్రాసి అవి గణములు చేసి ఆఛందమున అన్నవసమవృత్తమునకు ఒక్కొక్క పాదమునకు అవి గణము లని చెప్పునది. 147

4. వృత్తోద్దిష్టప్రత్యయము.

సీ. తనయిచ్ఛ వచ్చినట్టును గురులఘువులు జగతిపై నడ్డచాలుగ లిఖించి
యేఛందమునఁ బుట్టె నెన్నవసమవృత్త మిది యన్న నొక్కఁడు మొదలుగాఁగ
రెట్టించుచును వానిక్రిందను లెక్కలు వరుస దప్పక యుండ వైచియందు
లఘువులక్రింది వెల్లను గూడి వెండియు నొక్కటి [2]గలుపుక యుగ్గళింప
ఆ. నైనవృత్తసంఖ్య మది గురులఘువుల, సంఖ్య ఛందమునకు సంఖ్య యిట్లు
దెలిసి చెప్పవలయు దీని వృత్తోద్దిష్ట, మండ్రు ప్రత్యయజ్ఞు లంబుజాక్ష. 148

టీక. ఉద్దిష్టప్రత్యయ మనఁగాఁ దనమనస్సునకు వచ్చినట్లు గురువులఘువులు అడ్డచాలుగా వ్రాసి యిది యేఛందమునఁ బుట్టినది, ఆఛందమునం దిది యెన్నవసమవృత్తము అనియడిగిన సరి చెప్పెడువిధము. అతఁడు వ్రాసినగురులఘువులక్రిందను వరుసకును ఒకటి మొదలుకొని లెక్క లినుమడించి వ్రాసి వానిలోపలను గురువులక్రిందివి అన్నియు విడిచిపెట్టి లఘువులక్రిందిలెక్క లన్నియుఁ గలయఁ గూడి అందులోప

---

1 బోలి (పూ. ము). 2 గలుపుకో (పె).

లను మఱి యొకటి కలిపిన నెన్ని అయెనో అన్నవవృత్త మనునది. అతఁడు వ్రాసిన గురులఘువు లెన్ని యైన అన్నవఛందమునఁ బుట్టినది యనునది. ఇరువదియాఱింటి లోపల నెన్ని గురులఘువులు వ్రాసినను ఇటువలెనే వ్రాసి సరిచెప్పునది. 149

5. లఘుగురుక్రియాప్రత్యయము.

సీ. రెండిండ్లు వ్రాసి యాక్రింద వెంబడి [1]నిరుమేల నొక్కొకయిల్లు మించి యుండ
మొదలనుంచియుం నిరువదియుంనాఅడ్డవీథు లమర్చి రెండుకోపులను గల్గు
గీముల నన్నింట సోముల నిడి మధ్యగృహములయందుఁ బైయిండ్లరెంట
నిలుచులెక్కలు గూడి విలిఖింప [2]నీ మేరుచక్రపార్శ్వద్వ్యంతసదనములను

తే. వెలయునవి సర్వగురులఘువృత్తసంఖ్య
లగు ద్వితీయాదిగృహములయందుఁ దనరు
సంఖ్య లేకాదిలఘువృత్తసంఖ్య లయ్యె
నన్నియును వానివృత్తసంఖ్య లగుఁ గృష్ణ. 150

టీక. మేరుచక్ర మనఁగా: ఇన్నవఛందమునందు ఎన్నేసిలఘువులవృత్తములు ఎన్ని? యని యడిగిన సరిచెప్పెడివిధము. మొదల అడ్డవీథిగా రెండిండ్లు వ్రాసి యాక్రిందను వెంబడిగాను రెండుపార్శ్వములయందును ఒక్కొక్కయిల్లు మించియుండునట్లుగా మొదటివీథితోఁగూడ నిరువదియాఅడ్డవీథులుగా గీటులు తివిచి యుభయపార్శ్వములయందు మించియున్నకడపటియిండ్లను మీఁదియిండ్లు మొదలుకొని యన్ని యిండ్లను దప్పకుండను ఒక్కట్లు పెట్టి మీఁదివీథి నున్న లెక్కలక్రిందను దిగువవీథి యందు నిడుపుగా ఒక్కొక్కయింటను ఆలెక్కలకుఁ గ్రింద నుండునట్టుగా వ్రాయునది. ఇటుల వ్రాయఁగా మీఁదివీథికంటెఁ గ్రిందివీథి ఒక్కొక్కయి ల్లెక్కువ అవుచును వచ్చును. ఈక్రమమున వ్రాయఁగా ఈమేరుచక్రమునందుఁ బైవీథిమొదలుగా అడ్డవీథు లన్నియు ఉక్త మొద లైనయిరువదియాఱు ఛందము లును గ్రమముననే యవును. ఆవీథులయందు మొదలియిండ్లనున్నయొక్కటొక్క టియు సర్వగురువృత్తములు.తుదియిండ్లనున్న ఒక్కొక్కటియు సర్వలఘువృత్తములు. రెండవయిండ్ల నెన్ని యుండిన అన్ని ఒంటిలఘువృత్తములు. మూఁడవయిండ్లవి రెండేసిలఘువులవి. నాలవయిండ్లవి మూఁడేసిలఘువులవి. ఈప్రకారముననే ముంద రను అన్నియిండ్లకు నని తెలిసికొనునది. ఆవీథినిమన్న లెక్క లన్నియుం గలయఁ గూడ ఆఛందమునఁ బుట్టినసమవృత్తసంఖ్య యవును. వా రెన్నవఛందమున కడిగిన

1 నిరుమైల (పె). 2 నిరుమైల (ప. పె.).

అన్నవయడ్డవీథి చూచి యిప్పుడు చెప్పినచొప్పున సరి చెప్పునది. ఏఛందముదనుకను
వ్రాయుమన్నను ఆఛందముదనుక వ్రాయ వచ్చును. 151

లగనిర్ణయశకటచక్రము

సీ. ఒకమందిరంబులో నొకలెక్క వైచి యాదిగువ నడ్డంబిండ్లు దిద్దుకొనుచుఁ
క్రమతఁ బైవీథిలెక్కలు ద్విగుణింపుచుఁ దొలుసారి యవి యెల్లఁ గలుపు వ్రాసి
రెండియుం రెట్టించువేళ నొక్కొక్కటి విడిచి వ్రాయుచు దాని వృత్తసంఖ్య
కెచ్చైన మానుచు నీరీతి నావృత్తసంఖ్యపఙ్క్తికిఁ దొలిసదనమునను

తే. నిలుచునందాఁక బంతు లెన్నన్ని వ్రాయ
శకటచక్రంబు నాఁగఁ బ్రశస్త మయ్యె
వరుస నాద్యంతములు సర్వగురులఘువులు
కడమ వేకాదిలఘునియుక్తంబు లిందు. 15

టీక. శకటచక్ర మనఁగా: ఇన్నవఛందమునందు ఒకలఘు వాదిగా ఎన్నేసిలఘువృత్త
ములు. ఎన్నవ వెన్నవయవి యని యడిగిన సరి చెప్పెడువిధము. వారడిగినఛందమ
వృత్తసంఖ్య నిర్ణయించుకొని ముందుగాను ఒకయిల్లు వ్రాసి యాయింట లెక్క
యొక్కటి వైచి దానిక్రిందనుండి యడ్డముగా ఇండ్లు వ్రాసికొంచు ఆయిండ్లలో
వానికి మీఁద నున్న యడ్డవీథియిండ్ల మొదలియిల్లు మొదలుకొని వరుస వెంబ
నొక్కొక్కయింట నున్న లెక్క సారెసారెకు నినుమడించుకొంచు వ్రాయుచువచ్చు
నది. అది యెట్లంటేని: తొలుసారి ద్విగుణించునపు డెంతలెక్క యైనను అంతయు
వ్రాయునది. అంతటనుంచి అవి యెన్నిమాఱు లినుమడించినను ఒక్కొటొక్క
కడకుం బుచ్చి చిక్కినలెక్క వేయునది. ఇటువలెను వ్రాయ నాఛందంబున
బుట్టినవృత్తసంఖ్య యెప్పుడు మించునో అప్పు డది విడిచి మీఁదివీథిని ఆతరువాత
ఇండ్లలెక్కలు ఒక్కొటొక్కటి యిప్పుడు వ్రాసినట్లే రెట్టించుచును వ్రాయున
ఏదియైనను వృత్తసంఖ్యకు నధిక మయ్యెనేని అది విడిచిపెట్టునది. పైవీథిలెక్క
లయ్యెనేని అంతటను ఆవీథిని వ్రాయక చాలించునది.ఇప్పుడు వ్రాసినబంతిలెక్క
మునుపటియట్లనే చేయునది. ఆక్రింద తిరుగాను ఇండ్లు వ్రాసి ఆయిండ్లల
నిప్పటివలెనే లెక్క నిలుపునది. ఇటువలెనే ఒక్కొక్కబంతి వ్రాసి అదిచూ
దానిదిగువను మఱొక్కబంతి వ్రాయుచునురాఁగా బంతికి మొదలియింట ఆఛం
మునఁ బుట్టినవృత్తసంఖ్య యెక్కడ వచ్చిన నక్కడనుండి వ్రాయక మానున
ఈతీరున వ్రాసిన ఏయింటనువచ్చినలెక్క[1]రాక వచ్చును. దీనిపేరు శకటచక్ర వ

---

1 రావచ్చును (వె. ప).

పించుకొనును. ఈచక్రమునందు మొదలిబంతిది సర్వగురువృత్తము. కడపటిబంతి యెంతయుండినను అన్నవయది సర్వలఘువృత్తము. రెండవబంతియిండ్లు ఎన్నియుండిన అన్నవయవి ఒంటిలఘువృత్తములు. మూఁడవయడ్డపీఁథిని నెన్నియుండిన అన్నవయవి రెండేసిలఘువులవృత్తములు. నాల్గవచాలున నెన్నియుండిన అన్నవయవి మూఁడు మాత్రలు గలవృత్తములు. ఈచక్రమునన ముందర ఎన్నిబంతు లున్నను రెండవ బంతి మొదలుగా బంతిబంతికి ఒక్కొక్కలఘు వెక్కువయని తెలిసికొనునది. ఇండ్లు అన్నియు లెక్కింప ఎన్ని అయినవో అన్నివృత్తము లాఛందమునం బుట్టిన వని యెఱుఁగునది. ఈరెండుచక్రంబులయందును జెప్పిన లఘుసంఖ్య ఛందస్సంఖ్యలో తివిసివేయఁగాను ఎన్ని మిగిలిన నన్నిగురువులు ఆయావృత్తములకు గలవు గాన ఈచక్రములురెండును లఘుగురుక్రియాచక్రములని యనంబడును. కొందఱు లగనిర్ణయచక్రమందురు. 153

6. అధ్వభాగప్రత్యయము.

క. నందసుత యధ్వభాగము
ఛందస్సంఖ్యయును వృత్తసంఖ్యయు రెంటిన్
బొందుగ గుణించి యొక్కటి
యందుఁ దిగియ నెన్ని యన్ని యంగుళములగున్. 154

టీ. అధ్వభాగప్రత్యయ మనఁగా: ఇన్నవఛందము ప్రస్తరించుటకు ఎన్నియంగుళములపొడవుభూమి కావలె నని అడిగిన సరిచెప్పెడువిధము. ఎన్నవఛందమున కడిగిన నంతయు లెక్కపెట్టి యందులో ఆఛందమునఁ బుట్టినవృత్తసంఖ్య గలియఁగూడి యినుమడించి యందులో ఒకటి తివిసి వేయఁగా నెంతయైనదో అన్నియంగుళములపొడవు భూమి ఆ ఛందమునకుఁ బ్రస్తరించుటకుఁ గావలె నని చెప్పునది. 155

సమవృత్తసంఖ్యాజ్ఞానము.

అయిదవఛందమునం దెన్నిసమవృత్తములు పుట్టిన వని యడిగిన సరిచెప్పెడువిధము.

∪∪∪∪∪

౧ ౨ ౪ ౮ ౧౬

ఈకడపలిలెక్క పదునాఱున రెట్టించిన ముప్పదిరెండు ఆయెను. అటుగనుక ఐదవ ఛందమునందు ముప్పదిరెండు సమవృత్తములు పుట్టిన వని చెప్పెడిది. ఏఛందమున కడిగినను ఇటువలెనే వ్రాయునది. ప్రస్తరించి చూచిన అన్నివృత్తములే పుట్టుచున్నవి.

పంచమచ్ఛందమునకుఁ బ్రస్తారము.

∪∪∪∪∪	౧	∪∪∪∪ |	౧౭
| ∪∪∪∪	౨	| ∪∪∪ |	౧౮
∪ | ∪∪∪	౩	∪ | ∪∪ |	౧౯
| | ∪∪∪	౪	| | ∪∪ |	౨౦
∪∪ | ∪∪	౫	∪∪ | ∪ |	౨౧
| ∪ | ∪∪	౬	| ∪ | ∪ |	౨౨
∪ | | ∪∪	౭	∪ | | ∪ |	౨౩
| | | ∪∪	౮	| | | ∪ |	౨౪
∪∪∪ | ∪	౯	∪∪∪ | |	౨౫
| ∪∪ | ∪	౧౦	| ∪∪ | |	౨౬
∪ | ∪ | ∪	౧౧	∪ | ∪ | |	౨౭
| | ∪ | ∪	౧౨	| | ∪ | |	౨౮
∪∪ | | ∪	౧౩	∪∪ | | |	౨౯
| ∪ | | ∪	౧౪	| ∪ | | |	౩౦
∪ | | | ∪	౧౫	∪ | | | |	౩౧
| | | | ∪	౧౬	| | | | |	౩౨

పంచమచ్ఛందము ప్రస్తరించినాను. ముప్పది రెండుసమవృత్తము లేపుట్ట

ఛందస్సంఖ్య.	సమవృత్తసంఖ్య.	ఛందస్సంఖ్య.	సమవృత్తసం
౧ ఉక్తయందు	౨	౧౪ శక్వరియందు	౧౬౩
౨ అత్యుక్త	౪	౧౫ అతిశక్వరి	౩౨౭
౩ మధ్య	౮	౧౬ అష్టి	౬౫౫
౪ ప్రతిష్ఠ	౧౬	౧౭ అత్యష్టి	౧౩౧౦
౫ సుప్రతిష్ఠ	౩౨	౧౮ ధృతి	౨౬౨౧
౬ గాయత్రి	౬౪	౧౯ అతిధృతి	౫౨౪౨
౭ ఉష్ణిక్కు	౧౨౮	౨౦ కృతి	౧౦౪౮౫
౮ అనుష్టుప్పు	౨౫౬	౨౧ ప్రకృతి	౨౦౯౭౧
౯ బృహతి	౫౧౨	౨౨ ఆకృతి	౪౧౯౪౩
౧౦ పఙ్క్తి	౧౦౨౪	౨౩ వికృతి	౮౩౮౮౬
౧౧ త్రిష్టుప్పు	౨౦౪౮	౨౪ సంకృతి	౧౬౭౭౭౨
౧౨ జగతి	౪౦౯౬	౨౫ అభికృతి	౩౩౫౫౪౪
౧౩ అతిజగతి	౮౧౯౨	౨౬ ఉత్కృతి	౬౭౧౦౮౮

ఇవి యన్నియుఁ గలియఁగూడిన సర్వసమవృత్తసంఖ్యయగును.

వెరసి ౧౩౪౨౧౭౭౨౬

ఉక్తాప్రభృతిచ్ఛందోజాత వృత్తసంఖ్యావివేకము.

ప్రథమచ్ఛందం బగునుక్తమొదలుకొని చతుర్థచ్ఛందమువద్దికి నీలాగుఛందముల యందుఁ బుట్టినసమవృత్తము లన్నియు నెన్నియాాయె నని యడిగిన సరిచెప్పెడువిధము.

నాలవఛందమువృత్తసంఖ్య.

UUUU

౧ ౨ ౪ ౮

[1]పదునాఱుసమవృత్తములు పుట్టెను.

ఈవృత్తసంఖ్య యినుమడించిన ముప్పదిరెండాయెను. అందులోను రెండు పుచ్చిన ముప్పది గనుక ఉక్తనుండి ప్రతిష్ఠవద్దికి నాలుగుఛందములయందును ౩౦ సమవృత్తములు పుట్టినవి. ఏఛందమువద్దికి అడిగిన నిటువలెనే చూచునది. వెరసివేసి కూడినను సరే. 158

సర్వవృత్తసంఖ్య.

[2]ఇరువదియాఱు ఛందములయందును ఎన్నిసమవృత్తములుపుట్టె నని సరిచెప్పెడు విధము. ఈఉత్కృతిచ్ఛందమువృత్తసంఖ్య మునుపటివలె ద్విగుణించి రెండు తివిచ్చివైచిన ౧౩౪౨౧౭౭౨౬ ఆయెను. కనుక ఇరువదాఱుఛందములయందును ఇన్ని సమవృత్తములు పుట్టెనని చెప్పునది వెరసివేసి కూడినను సరి. 159

వృత్తప్రస్తారవిధము.

నాలవఛందం బగుప్రతిష్ఠయందుఁ బుట్టినసమవృత్తంబుల కేయేగణంబు లని యడిగిన సరిచెప్పెడువిధము.

UUUU	౧ మగము	UUUI	౯ మలఘువు
IUUU	౨ యగము	IUUI	౧౦ యలము
UIUU	౩ రగము	UIUI	౧౧ రలము
IIUU	౪ సగము	IIUI	౧౨ సలము
UUIU	౫ తగము	UUII	౧౩ తలము
IUIU	౬ జగము	IUII	౧౪ జలము
UIIU	౭ భగము	UIII	౧౫ భలము
IIIU	౮ నగము	IIII	౧౬ నలము

ఇవియన్నియుం అడ్డబంతులుగాఁజేసి ఆయాబంతిసమవృత్తమునకు ఆయాగణంబు లనునది నాలుగుపాదములకును ఆగణములే యని చెప్పునది. ఏఛందమునకడిగినను ఇటువలెనే వ్రాయునది. 160

1 పదహారు (వా. పె. ప.). 2 ఇరువైయారు (వా. పె. ప.).

ద్విగుణప్రస్తారలేఖనక్రమము.

మూఁడవఛందమునకుఁ బ్రస్తారద్విగుణము.

◡◡◡	మగణము	౧	◡◡◡	మగణము	౧
। ◡◡	యగణము	౨	। ◡◡	యగణము	౨
◡ । ◡	రగణము	౩	◡ । ◡	రగణము	౩
। । ◡	సగణము	౪	। । ◡	సగణము	౪
◡◡ ।	తగణము	౫	◡◡ ।	తగణము	౫
। ◡ ।	జగణము	౬	। ◡ ।	జగణము	౬
◡ । ।	భగణము	౭	◡ । ।	భగణము	౭
। । ।	నగణము	౮	। । ।	నగణము	౮

ఈమూఁడవఛందము నాలవయదిగాఁ బ్రస్తరించువిధము. ఒకప్రతికడ గురువును లఘువును వ్రాయునది. ఏఛందమున కడిగినను ఇటువలెనే వ్రాయుఁనది. 161

౧		౨	
◡◡◡◡	◡◡ । ◡	◡◡◡ ।	◡◡ । ।
। ◡◡◡	। ◡ । ◡	। ◡◡ ।	। ◡ । ।
◡ । ◡◡	◡ । । ◡	◡ । ◡ ।	◡ । । ।
। । ◡◡	। । । ◡	। । ◡ ।	। । । ।

నష్టవృత్తప్రస్తారము.

ఆఱవఛందమున నలువదినాల్గవసమవృత్తమునకు నేయేగణము లని యడిగిన సరి చెప్పెడివిధము. వారు నలువదినాల్గవది యడిగిరి గనుక సరిలెక్క గనుక నవి యర్ధించి లఘువు పెట్టునది. నిలిచినయిరువదిరెండును సరిగనుక నవి యర్ధించి లఘువుంచునది. చిక్కిన పదునొకొండును బేసిగనుక మఱియొకటి కలియఁగూడి పండ్రెండు చేసి యర్ధించి గురువు పెట్టునది. మిగిలినయాఱును సరిగనుక నవి యర్ధించి లఘువు పెట్టునది. ఉన్న మూఁడును బేసిగనుక మఱియొకటి గూర్చి నాల్గుచేసి యవి యర్ధించి గురువు పెట్టునది. కడమరెండును సరిగనుక నవి యర్ధించి లఘువు పెట్టునది వా రాఱవఛందమున కడిగిరి గనుక గురులఘువు లాఱయినఁ జాలింపవలయు. ఏవృత్త మడిగినను నిటువలెనే సరి చెప్పవలయును. 162



ఆఱవఛందమునకుఁ బ్రస్తారము.

UUUUUU	౧	U||U|U	౨౩
|UUUUU	౨	|||U|U	౨౪
U|UUUU	౩	UUU|||	౨౫
||UUUU	౪	|UU||U	౨౬
UU|UUU	౫	U|U||U	౨౭
|U|UUU	౬	||U||U	౨౮
U||UUU	౭	UU|||U	౨౯
|||UUU	౮	|U|||U	౩౦
UUU|UU	౯	U||||U	౩౧
|UU|UU	౧౦	|||||U	౩౨
U|U|UU	౧౧	UUUUU|	౩౩
||U|UU	౧౨	|UUUU|	౩౪
UU||UU	౧౩	U|UUU|	౩౫
|U||UU	౧౪	||UUU|	౩౬
U|||UU	౧౫	UU|UU|	౩౭
||||UU	౧౬	|U|UU|	౩౮
UUUU|U	౧౭	U||UU|	౩౯
|UUU|U	౧౮	|||UU|	౪౦
U|UU|U	౧౯	UUU|U|	౪౧
||UU|U	౨౦	|UU|U|	౪౨
UU|U|U	౨౧	U|U|U|	౪౩
|U|U|U	౨౨	||U|U|	౪౪

ప్రస్తరించినను సగణజగణములే ఆయెను.

ఉద్దిష్టవృత్తనిర్ణయము.

<table>
<tr><td>U U | U U | U
౧ ౨ ౪ ౮ ౧౬ ౩౨ ౬౪
౪
౩౨
౩౬
౧
౩౭</td><td>| | U | U |
౧ ౨ ౪ ౮ ౧౬ ౩౨
౧
౨
౮
౩౨
౪౩
౧
౪౪</td></tr>
</table>

"ఇది యెన్నవఛందమునందుఁ బుట్టినది ? ఆఛందమునం దెన్నవసమవృత్తము?" అని యడిగిన సరిచెప్పెడు విధము. వారు వ్రాసిన గురులఘువులక్రిందను వరుస వెంబడిని ఏకాది ద్విగుణితముగా వ్రాసినలెక్కలలో లఘువులక్రింది లెక్కలన్నియుం వెరసు వేసి వానిక్రింద మఱొకటి పెట్టి కలయఁగూడ ముప్పదియేడాయెను. కనుక అన్నవ సమవృత్తమునది వారు వైచిన గురులఘువులు లెక్కపెట్టఁగా నేడు ఆయెను. గనుక నేడవఛందమునను బుట్టినది యనునది.

సప్తమచ్ఛందః ప్రస్తారము.

<table>
<tr><td>UUUUUUU</td><td>౧</td><td>||UU|UU</td><td>౨౦</td></tr>
<tr><td>|UUUUUU</td><td>౨</td><td>UU|U|UU</td><td>౨౧</td></tr>
<tr><td>U|UUUUU</td><td>౩</td><td>|U|U|UU</td><td>౨౨</td></tr>
<tr><td>||UUUUU</td><td>౪</td><td>U||U|UU</td><td>౨౩</td></tr>
<tr><td>UU|UUUU</td><td>౫</td><td>|||U|UU</td><td>౨౪</td></tr>
<tr><td>|U|UUUU</td><td>౬</td><td>UUU||UU</td><td>౨౫</td></tr>
<tr><td>U||UUUU</td><td>౭</td><td>|UU||UU</td><td>౨౬</td></tr>
<tr><td>|||UUUU</td><td>౮</td><td>U|U||UU</td><td>౨౭</td></tr>
<tr><td>UUU|UUU</td><td>౯</td><td>||U||UU</td><td>౨౮</td></tr>
<tr><td>|UU|UUU</td><td>౧౦</td><td>UU|||UU</td><td>౨౯</td></tr>
<tr><td>U|U|UUU</td><td>౧౧</td><td>|U|||UU</td><td>౩౦</td></tr>
<tr><td>||U|UUU</td><td>౧౨</td><td>U||||UU</td><td>౩౧</td></tr>
<tr><td>UU||UUU</td><td>౧౩</td><td>|||||UU</td><td>౩౨</td></tr>
<tr><td>|U||UUU</td><td>౧౪</td><td>UUUUU|U</td><td>౩౩</td></tr>
<tr><td>U|||UUU</td><td>౧౫</td><td>|UUUU|U</td><td>౩౪</td></tr>
<tr><td>||||UUU</td><td>౧౬</td><td>U|UUU|U</td><td>౩౫</td></tr>
<tr><td>UUUU|UU</td><td>౧౭</td><td>||UUU|U</td><td>౩౬</td></tr>
<tr><td>|UUU|UU</td><td>౧౮</td><td>UU|UU|U</td><td>౩౭</td></tr>
<tr><td>U|UU|UU</td><td>౧౯</td><td></td><td></td></tr>
</table>

మేరుచక్రోద్ధారము.

నాలవఛందమునకు ఎన్నేసిలఘువుల వృత్తములు ఎన్నెన్ని పుట్టెననఁగా సరి చెప్పెడువిధము. వీథివీథి ఒకొక్కక్క-ఛందము గనుక ఈచక్రమునకు నాలుగడ్డచాళ్లు గాన నాలవఛందము పర్యంతము ఆయెను. దీని నాలుగవబంతి చూచి చెప్పునది. 164

౧	౧			
౧	౨	౧		
౧	౩	౩	౧	
౧	౪	౬	౪	౧

నాలవబంతి మొదలింటి దొకటియుం సర్వగురువృత్తము. రెండవయింటి నాలుగును ఒంటి లఘువృత్తములు. మూఁడవయింటి యాఱును రెండేసి లఘువులవృత్తములు. నాలవ యింటి నాలుగును మూఁడేసి లఘువులవృత్తములు కడపలియింటి దొక్కటియుం నాలుగులఘువుల సర్వలఘువులవృత్తము. 165

శకటచక్రోద్ధారము.

ప్రతిష్ఠాఛందమునందు ఎన్నేసి లఘువులవృత్తములు ఎన్నవ యెన్నవయవి యని యడిగిన సరిచెప్పెడువిధము. 166

౧					
౨	౩	౫	౯		
౪	౭	౧౩	౬	౧౧	౧౦
౮	౧౫	౧౪	౧౨		
౧౬					

ఈ చక్రమునందు మీఁదియింటి దొకటియుం నాలుగు గురువుల సర్వ గురువృత్తము.

రెండవ యడ్డవీథినున్న ౨ వది, ౩ వది, ౫ వది, ౯ వది ఒంటి లఘువృత్తములు. మూఁడవచాలుననున్న ౪ వది, ౭ వది, ౧౩ వది, ౬ వది, ౧౧ వది, ౧౦ వదియును రెండేసి లఘువులవి. నాలుగవబంతినున్న ౮ వది, ౧౫ వది, ౧౪ వది, ౧౨ వది, మూఁడేసిలఘువుల వృత్తములు. కడపటి ౧౬ వది యొక్కటియు నాలుగు లఘువుల సర్వలఘువృత్తము. 167

పద్యలక్షణోపయోగిసంజ్ఞలు.

ఉక్తాఛందం బొక్క యక్షరంబుననుండి యొండొంటికివచ్చు నక్షరంబు షడ్వింశాక్షర పర్యంతంబుగా జరుగు నందు నుక్తకుఁ బ్రతిపాద మేకాక్షరం బౌను. 168

ఛందస్సంఖ్యలు.	వృత్తసంఖ్యలు.	ఛందస్సంఖ్యలు.	వృత్తసంఖ్యలు.
౧ శ్రీవృత్తము	౧	౭ లోల	౨౪
౨ స్త్రీవృత్తము	౨	హంసమాల	౨౫
౩ నారీవృత్తము	౩	మదరేఖ	౨౬
మృగి	౪	కుమారలలిత	౨౭
వినయ	౫	సరసిజము	౨౮
౪ కన్య	౬	విభూతి	౨౯
వ్రీడ	౭	మధుమతి	౩౦
సుకాంతి	౮	మదనవిలసిత	౩౧
బింబము	౯	౮ విద్యున్మాల	౩౨
౫ ప్రీతి	౧౦	వితానము	౩౩
ప్రగుణ	౧౧	విమానము	౩౪
సతి	౧౨	సింహరేఖ	౩౫
పంక్తి (సుందరి)	౧౩	చిత్రపదము	౩౬
నంద	౧౪	హంసరుతము	౩౭
అంబుజ	౧౫	నారాచము	౩౮
౬ సావిత్రి	౧౬	ప్రమాణి	౩౯
విచిత్ర	౧౭	నాగరము	౪౦
తనుమధ్య	౧౮	మాణవకము	౪౧
చంద్రవదన	౧౯	సమాని	౪౨
శశివదన	౨౦	౯ భుజంగశిశురతము	౪౩
సురలత	౨౧	ఉత్సుకము	౪౪
వసుధ	౨౨	భద్రకము	౪౫
వసుమతి	౨౩	హలముఖి	౪౬
		౧౦ పణవము	౪౭

	మయూరసారి (మయూరభాషిణి)	౪౮
	రసాలి	౪౯
	రుగ్మవతి	౫౦
	చంపకమాలి	౫౧
	మణిరంగము	౫౨
	మత్త (హంసశ్రేణి)	౫౩
	కౌముది	౫౪
	భోగివిలసితము (విలసితము)	౫౫
	మనోరమ	౫౬
	శుద్ధవిరాటి	౫౭
	నందిని	౫౮
	పఙ్క్తి	౫౯
౧౧	ఇంద్రవజ్ర	౬౦
	ఉపేంద్రవజ్ర	౬౧
	ఉపస్థిత	౬౨
	దోదకము	౬౩
	రథోద్ధత (పరాంతిక)	౬౪
	భద్రిక	౬౫
	స్వాగతము	౬౬
	శాంతి	౬౭
	శ్యేని	౬౮
	వాతోర్మి	౬౯
	కలితాంతము (గీతాలంబనము)	౭౦
	శాలిని	౭౧
	సుముఖి	౭౨
	భ్రమరవిలసితము	౭౩
	వృత్త	౭౪
	పృథ్వి	౭౫
	వృంత	౭౬
	మౌక్తికమాల	౭౭
	ఉపస్థితము (శిఖండిరుతము) (స్త్రీ)	౭౮
	ఏకరూప	౭౯
	చంద్రిక	౮౦
౧౨	స్రగ్విణి	౮౧
	భుజంగప్రయాతము	౮౨
	తోటకము	౮౩
	జలధరమాల	౮౪
	వంశస్థము	౮౫
	ఇంద్రవంశము	౮౬
	ద్రుతవిలంబితము	౮౭
	తోదకము (తామరసము)	౮౮
	ప్రియంవద	౮౯
	ప్రమితాక్షర	౯౦
	జలోద్ధతగతి	౯౧
	విశ్వదేవి	౯౨
	చంద్రవర్త్మ	౯౩
	ప్రహేయము	౯౪
	ప్రముదితవదన	౯౫
	కుసుమవిచిత్రము	౯౬
	మణిమాల	౯౭
	మేఘవిలసితము	౯౮
౧౩	మత్తమయూరము	౯౯
	ప్రహర్షిణి	౧౦౦
	ప్రభాతము	౧౦౧
	జలదము	౧౦౨
	మంజుభాషిణి	౧౦౩
	రుచిరము	౧౦౪
	క్షమ	౧౦౫
	క్షప	౧౦౬
	చంచరీకావళి	౧౦౭
	మత్తహంసిని	౧౦౮
	సుమంగలి	౧౦౯

౧౪ వనమయూరము ౧౧౦
వసంతతిలక
సింహోన్నత
ఉద్ధర్షిణి
శోభావతి
మధుమాధవి ౧౧౧
భూనుతము ౧౧౨
సుందరి ౧౧౩
ప్రహరణకలిత ౧౧౪
నవనందిని ౧౧౫
అపరాజితము ౧౧౬
అసంబాధ ౧౧౭
కమలవిలసితము ౧౧౮
౧౫ మాలిని ౧౧౯
సుకేసరము (భద్రకము) ౧౨౦
మనోజ్ఞ ౧౨౧
మణిభూషణము ౧౨౨
సుగంధి
(శాలిని)
(చామరము)
(ప్రశాంతి) ౧౨౩
ఇల ౧౨౪
చంద్రరేఖ ౧౨౫
నలిని ౧౨౬
అలసగతి ౧౨౭
మణిగణనికరము ౧౨౮
౧౬ ప్రియకాంత ౧౨౯
పంచచామరము ౧౩౦
పద్మకము ౧౩౧
చంద్రశ్రీ ౧౩౨
మేదిని
వాణి ౧౩౩
ఫలసదనము ౧౩౪

అశ్వగతి ౧౩౫
మదనదర్పణము ౧౩౬
గజవిలసితము ౧౩౭
౧౭ శిఖరిణి ౧౩౮
పృథ్వి ౧౩౯
హరిణి ౧౪౦
నర్కుటము (కోకిలకాకము) ౧౪౧
మందాక్రాంత ౧౪౨
పాలాశదళము (త్వరితగతి) ౧౪౩
వంశపత్రపతిత ౧౪౪
చంపకకేసరి ౧౪౫
౧౮ మత్తకోకిల ౧౪౬
కుసుమితలతావేల్లిత ౧౪౭
నిశ ౧౪౮
హరనర్తన ౧౪౯
క్ష్మాహారము ౧౫౦
౧౯ శార్దూలవిక్రీడిత ౧౫౧
తరళము ౧౫౨
మేఘవిస్ఫూర్జితము ౧౫౩
చంద్రకళ ౧౫౪
భూతిలకము ౧౫౫
కవికంఠభూషణము ౧౫౬
౨౦ మత్తేభవిక్రీడితము ౧౫౭
ఉత్పలమాల ౧౫౮
అంబురుహము ౧౫౯
ఖచరప్లుతము ౧౬౦
ప్రభాకలితము ౧౬౧
౨౧ చంపకమాల ౧౬
వనమంజరి ౧౬
లాటీవిటము ౧౬
మణిమాల ౧౬
కరిబృంహితము ౧౬
కనకలత ౧౬

౨౨	మహాస్రగ్ధర	౧౬౮	౨౪	సరసిజము	౧౭౮
	భద్రకము	౧౬౯		క్రౌంచపదము	౧౭౯
	మానిని	౧౭౦		తన్వి	౧౮౦
	విచికిలిత	౧౭౧		అష్టమూర్తి	౧౮౧
	తురగము	౧౭౨	౨౫	బంధురము	౧౮౨
	మద్రకము	౧౭౩		భాస్కరవిలసితము	౧౮౩
౨౩	కవిరాజవిరాజితము	౧౭౪		ధరణీధరగతి	౧౮౪
	అశ్వలలిత	౧౭౫	౨౬	భుజంగవిజృంభిత	౧౮౫
	పద్మనాభము	౧౭౬		వరాహ	౧౮౬
	మత్తాక్రీడ	౧౭౭		మంగళమహాశ్రీ	౧౮౭

క. యతిగణనామస్తోత్రము, వితతంబుగ సలిపి గురుల వినుతించి తగన్
యతిగణనామయుతంబుగఁ, బతగధ్వజ తేటపఱుతుఁ బద్యవిధంబుల్. 169

క. సమవిషమవృత్తమణులకు, సముద్రము లనంగఁ దనరి షడ్వింశతిభే
దము లై వేదములకుఁ బాదములై ఛందంబు లొప్పిదము లగు వరుసన్. 170

తే. జగతి సమవృత్త మెన్న వఛందమునను
సంభవము నొందు నన్నియక్షరము లమరుఁ
బదపదమునకు హెచ్చును గొదువ లేక
గణములను నొక్కభంగిని గానఁబడును. 171

ఆ. ఒంటికాలఁ గొంద ఱుండఁ జేసిరి పాద, యుంగముతోడఁ గొంద ఱుండఁ జేసి
రేను సకలవృత్తవృషముల నడిపింతు, నాల్గుపాదముల జనంబు వొగడ. 172

క. ఒకకాలను రెండడుగులఁ, బ్రకటంబుగ గ్రంథవిస్తరభయంబునఁ బూ
ర్వకవులవలెఁ జెప్పిన లే,ఖకుఁ డొకలిపి విడువఁ దప్పుఁ గనఁ దర మగునే. 173

క. నేను రచించినవృత్తవి,తానములో నొకట రెంటఁ ద ప్పుండిన వి
ద్యానిధులు కడమపదముల,లో నారసి యతులు గణములును దెలియఁ దగున్. 174

తే. అడుగులకు వర్ణములు గొంచె మగుటఁజేసి
యందు నుక్తాప్రభృతినవచ్ఛందములను
బొడము వృత్తములకు నెల్లవడులు లేవు
నాల్గుపదములఁ బ్రాసము ల్నడచుఁ గాని. 175

క. గురులఘుగణసంజ్ఞలయ,క్షరములు దీర్ఘంబు లైనఁ జను నవి రెం డై
పరువడి సంయుక్తము లై, పరఁగిన నవి రెండు నెన్నఁబడు వెంబడి గాన్. 176

I వ. ప్రథమచ్ఛందం బగునుక్తయందుఁ బ్రతిపాదంబునకు నొక్కొక్క యక్షరం బై రెండువృత్తంబులు పుట్టె నందు శ్రీ యనువృత్తము.

శ్రీవృత్తము. ౧-౧

U గ.

శ్రీ
గో
పా
లా

II ద్వితీయచ్ఛందంబగు నత్యుక్తయందుఁ బ్రతిపాదంబునకు రెండేసి యక్షరంబు లై నాల్గు వృత్తంబులు పుట్టె నందు:—

స్త్రీవృత్తము. ౨-౧

UU గగము.

స్త్రీ నా
గాసీ
త్స్నానిం
పూనున్.

III తృతీయచ్ఛందం బగుమధ్యయందుఁ బ్రతిపాదంబునకు మూఁడేసియక్షరంబు లై యెనిమిది వృత్తంబులు పుట్టె నందు:—

నారీ. ౩-౧

UUU మగణము.

శ్రీ నాథున్
నే నెంతున్
మా నొప్పం
గా నాకిన్.

మృగీ. ౩-౩

U I U రగణము.

భూమిలో
రా మహో
ద్దామ మాఁ

అందు వినయవృత్తము. ౩-౮

I I U సగణము.

వినయం
బనఁగాఁ
జను సా
ననఘా.

IV చతుర్థచ్ఛందం బగు ప్రతిష్ఠయందుఁ బ్రతిపాదంబునకు నాలుగేసియక్షరంబు లై ౧౬ వృత్తంబులు పుట్టె నందు:—

కన్య. ౪-౧

UUU మ U గ.

భావింప న్మా
గావాప్తి న్గ
న్యావృత్తంబీ
తేవన్బొల్చున్.

వ్రీడ. ౪-౨

I UU య U గ.

యగల్ చెప్పం
దగు వ్రీడన్
నగోద్ధర్తా
జగద్భర్తా.

సుకాంతి. ౪-౬

I U I జ U గ.

జకారమున్
గకారమున్
సుకాంతికిన్
శుకస్తుతా.

బింబ. ౪-౭

U I I భ U గ.

ఇమ్మహిలోఁ
గ్రమ్ము భగల్
బింబమునం

పంచమచ్ఛందం బగుసుప్రతిష్ఠయందుఁ బ్రతి పాదంబునకు నైదేసియక్షరంబుల ముప్ప దిరెండువృత్తంబులు పుట్టె నందు:—

ప్రీతి. ౫-౩

U I U ర U U గగ.

ప్రీతికి న్రేఫా
స్వీతగద్వంద్వం
బై తగుఁ దైత్యా
రాతివర్ణింపన్.

ప్రగుణ. ౫-౪

I I U స U U గగ.

ప్రగుణాఖ్యం బొ
ప్పగుఁ జెప్పంగా
సగగాసక్తిన్
నిగమస్తుత్యా.

సతి. ౫-౬

I U I జ U U గగము.

క్షితిం జగాసం
గతిం దనర్చున్
సతీసువృత్తం
బతిప్రసిద్ధా.

పఙ్క్తి (సుందరి). ౫-౭

U I I భ U U గగము.

ఏకభకారం
బేకగగంబున్
గైకొనుఁ బఙ్క్తిన్
శ్రీకమలాక్షా.

నంద. ౫-౧౩

U U I త I U వగణము.

దేవస్తుత నం
దావృత్తమునన్
తేవ న్నలుపం
గా వచ్చుఁ దనల్.

అంబుజము. ౫-౧౫

U I I భ I U లగము.

ఇమ్ముల భకా
రమ్ము లగయుం
క్తిం బరఁగుఁ దా
నంబుజమనన్.

వ. షష్ఠచ్ఛందం బగుగాయత్రియందుఁ బ్రతి పాదంబునకు నాఱేసియక్షరంబు లై యఱువదినాల్గువృత్తంబులు పుట్టెనందు:

సావిత్రి. ౬-౧

U U U మ U U U మ.

గోవిందస్తోత్రంబుల్
దైవారు న్మాయుక్తిన్
సావిత్రీవృత్తంబుల్
గావింపంగా నొప్పున్.

విచిత్ర. ౬-౧౦

I U U య I U U య.

తనర్చు న్విచిత్రం
బనంగా యయూక్తిన్
ఘనశ్యామగాత్రా
మునిస్తోత్రపాత్రా.

తనుమధ్య. ౬-౧౩

U U I త I U U యగణము.

కామేపలివాసున్
మే మెంతు మనంగన్
స్వామీ తనుమధ్యన్
భూమిన్ దయ లొప్పున్.

చంద్రవదన. ౬-౧౫

U I I భ I U U య.

చంద్రవదనన్ దే
వేంద్రవినుతా ని
స్తంద్ర తభయంబుల్
సాంద్రముగఁ జెప్పున్.

శశివదన. ౬-౧౬

। । । న । ∪∪ య.

శశివదనాఖ్యన్
విశదము లయ్యెన్
దిశల నయంబుల్
దశముఖవైరీ.

*సురలత. ౬-౧౬

। । । న । ∪∪ య.

మురహరుఁ డేవే
కురుకుచ నాఁగా
ధరణి నయంబుల్
సురలత కొప్పున్.

అందు వసుధావృత్తము.

వసుధ. ౬-౨౭

। । ∪ స । । ∪ స.

వసు దేవసుతున్
బొసఁగింపు మనన్
వసుధాహ్వయ మిం
పెసఁగున్ ససలన్.

వసుమతి. ౬-౨౯

∪∪ । త । । ∪ స.

బృందావనవిహా
రిం దర్శించెద నం
చందు వ్వసుమతిం
బొందింతురు తసల్

వ. సప్తమచ్ఛందం బగునుష్ణిక్కనందుఁ బ్రతిపాదంబునకు నేడేసియక్షరంబు లై నూట యిరువది యెనిమిది వృత్తములు పుట్టె నందు:—

లోల. ౭-౧౦

। ∪∪ య । ∪∪ య ∪ గ.

ధరిత్రీ సుతారాతిన్
సరోజాతపత్రాక్షున్
హరిన్ యాఁగలన్ లోలన్
గరం బొప్ప వర్ణింతున్.

హంసమాల. ౭-౨౦

। । ∪ స ∪ । ∪ ర ∪ గ.

సరగంబుల్ రచింపన్
బరఁగున్ హంసమాలా
నరసింహావతారా
సురవిద్విడ్విదారా

మదరేఖ ౭-౨౯

∪∪∪ మ । । ∪ స ∪ గ.

గోపాలాఖ్యుఁడు నిచ్చల్, మాపాలం గలఁ డంచున్
రూపింప న్మసగంబుల్, దీపించు న్మదరేఖన్.

కుమారలలిత ౭-౩౦

। ∪ । జ । । ∪ స ∪ గ.

సుమాయుంధనిభాంగా, రమాహృదయనాథా
కుమారలలితావృత్త మొప్పు జసగాప్తిన్.

* 'సురలత' కును, 'శశివదన'కును భేదములేదు. కాఁబట్టి లక్షణమును మరల జూప నవసరము.

సరసిజము ౭-౩౧

U I I భ I I U స U గ.

శౌరి సరసిజం బిం, పారు భసగయుక్తిక్
నారదనుతిపాత్రా, నీరదనిభగాత్రా.

విభూతి ౭-౪౩

U I U ర I U I జ U గ.

ఇమ్మహిన్ ద్విజంబులం, తమ్ముసం గకారముల్
గ్రమ్మి యుండునట్టివృ, త్తమ్ము దా విభూతి యౌ.

మధుమతి ౭-౬౪

I I I న U I I భ U గ.

కుధరవైరికడల్, విధుడు దా నమరుల్
మధుమతి న్నవమ,న్మథశరీర హరీ.

మదనవిలసితము ౭-౬౪

I I I న I I I న U గ.

పదపడి ననగల్, గదిసి వెలసినల్
మదనవిలసితం, బది యదుతిలకా.

వ. అష్టమచ్ఛందం బగునసుష్టుప్పునందుఁ బ్రతిపాదంబునకు నెనిమి దేసియక్షరంబు లై యిన్నూటయేఁబదాఱు వృత్తంబులు పుట్టె నందు:—

విద్యున్మాల ౮-౧

U U U మ U U U మ U U గగము.

శ్రీదేవీధాత్రీప్రాణేశా, యాదిత్యజ్యేష్ఠాదిస్తుత్యా
వేదోద్ధర్తా విద్యున్మాలం, బా దై మాగాప్రాప్తిం బొల్చున్.

వితాన ౮-౬

I U I జ U U U మ U U గగము.

క్షితి న్జగాయుక్తం బైనన్, వితానవృత్తం బై యొప్పున్
బితామహాద్యాదిత్యప్రస్తుతప్రభావా సర్వేశా.

విమానము ౮-౩౮

I U I జ U U I త U U గగము.

క్షమన్ జతాంతస్థగాయు, క్తమై రచింపం బొసంగున్
విమాన మంభోరుహాక్షా, రమాంగనావాసవక్షా.

సింహరేఖ ర-౮౩

U । U ర । U । జ U U గగము.

ద్వారకాపురీవిహారా, మేరుధీర పంచబాణా
కార సింహరేఖకుం బెం, పారు రేఫజల్ గగంబున్.

చిత్రపదము ర-౫౫

U । । భ U । । భ U U గగము.

చిత్రపదం బనువృత్తం, బత్రిమునిస్తుత శౌరిఁ
స్తోత్రము సేయఁగ నొప్పున్, ధాత్రిని భాగగయుక్తిన్.

హంసరుతము ర-౫౭

U U U మ । । । న U U గగము.

శ్రీవత్సాంకితసువక్షా, దేవా హంసరుత మెందుఁ
భావింప న్మనగ గాప్తిఁ, గావింపం దగు ధరిత్రిన్.

నారాచము ర-౬౫

U U । త U । U ర । U వగణము.

క్షీరాబ్ధికన్యకాపతిఁ, నారాయణుం ద్రవంబులన్
దోరంబుగా నుతించినన్, నారాచవృత్త మై చనున్.

† ప్రమాణి ర-౬౬

। U । జ U । U ర । U వగణము.

అమిత్రలోకసంహరా, సమగ్రకాంతి భాసు రా
క్షమన్ జరేభగంబులన్, ప్రమాణివృత్త మొప్పగన్.

నాగరము ర-౬౭

U । । భ U । U ర । U వగణము.

బా గమరున్ భరేఫసం, యోగలగంబుల న్మహా
యోగినుతు న్వినంబడున్, నాగరనామవృత్త మై.

మాణవకము ర-౧౦౩

U । । భ U U । త । U వగణము.

శోణమయూఖప్రవిభా, బాణసుపర్వారిహరా
వేణుధరా భత్వములన్, మాణవకం బై తనరున్.

---

† ఇది (పూ. ము.) లో లేదు. దీని పేరుమాత్రము సంజ్ఞలపట్టీలోనున్న ది (చ
ర. ౩౯.).

సమాని ౮-౧౦౭

U । U ర । U । జ । U వగణము.

నారదాదిమౌనివరుల్, చేరి శౌరిఁ గొల్తు రనఁగ
గోరి రేఫముం జవముల్, ధారుణి స్సమాని కగున్.

వ. నవమచ్ఛందం బగుబృహతియందుఁ బ్రతిపాదంబునకుఁ దొమ్మిదేసియక్షరంబు లై యేనూటపండ్రెండు వృత్తంబులు వుట్టె నందు:—

* భుజంగశిశురుతము ౯-౧౨౮

। । । న । । । న । U U యగణము.

నిజమున నయ లొప్పఁగ, భుజగశిశురుత మయ్యెఁగ
సుజనవినుతచరిత్రా, వృజినతృణఘనదాత్రా.

ఉత్సుకము ౯-౧౮౩

U । । భ U । । భ U । U రగణము.

వాసవముఖ్యసురస్తుతా, దాసమనోంబుజషట్పదా
వాసిగ భారము లొందినఁగ, భాసిలు నుత్సుకవృత్తముల్.

భద్రకము ౯-౧౮౭

U । U ర । । । న U । U రగణము.

కాద్రవేయశయనా సము, న్నిద్రదైత్యమదభంజనా
రుద్రమిత్ర రనరేఫముల్, భద్రకంబునకు భాసిలున్.

హాలముఖి ౯-౨౯౧

U । U ర । । । న । । U సగణము.

కింకరీకృతసురవరా, పంకజాతదళనయనా
పొంక మౌ రనసగణముల్, శంక లేక హాలముఖికిన్.

ఆ. పఙ్క్తినుంచి వృత్తపఙ్క్తి కిన్నవ్రాయి, వడి యటంచుఁ జెప్పఁబడియె నిచట
సంస్కృతంబునందుఁ జనుఁ బదవిచ్ఛేద, మదుగు మొదలివర్ణ మగుఁ దెనుఁగున. 177

క. ధర గణితశాస్త్రసంజ్ఞల, శరరసగిరివంతినిధిదిశాశంకరభా
స్కరవిశ్వమనుదినోర్వీ, శ్వరనామములు యతివర్ణసంఖ్యార్థంబుల్. 178

వ. దశమచ్ఛందం బగుపఙ్క్తియందుఁ బ్రతిపాదంబునకుఁ బదేసియక్షరంబు లై వేయు నిరువదినాల్గువృత్తములు పుట్టె నందు:— 1024

*సంజ్ఞలపట్టీలో 'భుజంగశిశు' అనియే యున్నది; గాని ఇచ్చట (పూ. ము) లో 'భుజంగశశి' అని తప్పుగనున్నది.

పణవము ౧౦-౧౨౧

UUU మ III న IUU య U గ.

ఉర్విన్ మన్యగ ♦ యుతపాదంబుల్, పర్వ న్నద్యతిఁ ♦ బణవం బయ్యెన్
గీర్వాణాహిత ♦ గిరినాకేశా, సర్వేశా రవి ♦ శతసంకాశా.

మయూరసారి (మయూరభాషిణి) ౧౦-౧౭౧

UIU ర IUI జ UIU ర U గ.

వెక్కసించె శైల ♦ విశ్రమంబు, లొక్కి రేఫజంబు♦లు న్రగంబుల్
చక్కఁగా మయూర♦సారి కొప్పున్, నిక్క మంబుజాత♦నేత్ర శౌరీ.

రసాలి ౧౦-౧౮౭

UIU ర III న UIU ర U గ.

గోత్రవిశ్రమము ♦ గూడి భక్తిన్, ధాత్రి రేఫనగ♦ణాంబు లాపైఁ
బోత్రిరూప రగ♦ము ల్రసాలం, జిత్రభంగి నుతి♦సేయు నిన్నున్.

రుగ్మవతి ౧౦-౧౯౯

UII భ UUU మ IIU స U గ.

అంగయతిం బొం♦దై భమస ల్పూర్వం గురుయుక్తి ♦ న్రుగ్మవతి న్న
త్యంగనకై తేఁ♦డా సురశాఖిం, బొంగుచు గోపీ♦పుత్రుఁ డనంగన్.

*చంపకమాలి ౧౦-౧౯౯

UII భ U U U మ IIU స U గ.

భూమిధరక్రాంతు ♦ ల్పొలుపారన్, బ్రేమ భమంబు ల్గో♦రి సగంబుల్
దామ నుతించు న్నం♦దసుతు న్నా, మామకరాంకుం జం♦పకమాలిన్.

మణిరంగము ౧౦-౨౧౯

UIU ర IIU స IIU స U గ.

అంగనామణి ♦ లంగయతుల్గా, సంగ మెచ్చ ర♦సాగురుయుక్తిన్
బొంగుచు న్యదు♦పుంగవు వేఁడన్, రంగగున్ మణి♦రంగ మనంగాన్.

మత్త (హంసశ్రేణి) ౧౦-౨౮౧

UUU మ UII భ IIU స U గ.

శైలక్రాంతి న్మభ♦సగ లొప్పం, గ్రాల న్మత్తాఖ్యను ♦ గనుపట్టున్
బాలించె న్యాదవ♦పతి యాపాం,చాలిం గౌరవ్యుల♦సభ నాఁగన్.

---

*రుగ్మవతికిని, చంపకమాలికిని గణములలో భేదములేదు; యతిస్థానమున మాత్రము భేదముగలదు గాన వేఱుగఁజెప్పఁబడినది.

కౌముది ౧౦-౭౯౬

। । । న ∪∪ । త ∪∪ । త ∪ గ.

మునినుతా కౌముదీవృత్త మెుప్పను నతాగంబులన్ షడ్యతిన్
దుని మెంచ బౌలస్త్య భూపుత్రికై కినుక రామక్షితీశుం డనన్.

భోగివిలసితము (విలసితము) ౧౦-౩౫౧

∪ । । భ । । ∪ స । ∪ । జ ∪ గ.

సాగభసములున్ జగంబులున్, జా గగు నగ శ్రమంబులన్
భోగివిలసితంబుఁ జెప్పఁగా, సాగరతనయా సమన్వితా.

మనోరమ ౧౦-౩౭౭

। । । న ∪ । ∪ ర । ∪ । జ ∪ గ.

నరజగంబుల న్మనోరమల్, సరవి శైలవిశ్రమంబులన్
దురితదూరు సింధుజాపతిన్, సొరిది సన్నుతించు నెంతయున్.

*శుద్ధవిరాటి ౧౦-౩౭౫

∪∪∪ మ । । ∪ స । ∪ । జ ∪ గ.

చా లొప్ప న్మసజ ల్గకారమున్, ప్రాలు న్శుద్ధవిరాటిన్ షడ్యతిన్
నీలాంగా రమణీమనోభవా, నాళీకాసన నందనస్తుతా.

నందిని ౧౦-౩౫౯

∪ । । భ ∪∪ । త । ∪ । జ ∪ గ.

శ్రీరమణా నిర్జితదానవా, సారసపత్రేక్షణ షడ్యతిన్
సారె భతంబుల్జగము ల్దగన్, ధీరులచే నందిని నాఁ జనున్.

పజ్ఝ్టికా ౧౦-౭౩౯

∪ । । భ ∪ । । భ ∪ । । భ ∪ గ.

ప్రావవిరామముగా విబుధుల్, భావజుతండ్రినిభాభగురుల్
గా వినుతించినఁ గావ్యముల, న్భావిరిఁ బజ్ఝ్టికయం బరఁగున్.

వ. ఏకాదశచ్ఛందం బగుత్రిష్టుప్పునందుఁ బ్రతిపాదంబునకుం బదునొకండేసియక్షరంబు
లై ౨౦౪౮ వృత్తంబులు వుట్టె నందు:—

* (పూ. ము.) సంజ్ఞలపట్టీలో 'వరాటి' అనియున్నది; (పె) లో విరాటి;
విరాట (ప).

ఇంద్రవజ్ర ౧౧-౩౫౭

U U I త U U I త I U I జ U U గగము.

ఇంతు ల్సదా పాదుదు • రింద్రవజ్రల్, స్వాంతంబున న్మోహము • సంధిలంగన్
దంతావళశ్రాంతిని•తా జకార, ప్రాంతంబునం గద్వయ • మంద మందన్.

ఉపేంద్రవజ్ర ౧౧-౩౫౮

I U I జ U U I త I U I జ U U గగము.

శ్వపాచరారు ల్జత•జ ల్గగంబుల్, బ్రపూర్ణ మై దంతివి•రామ మొప్పన్
ద్విపాధిపత్రాత ను•తింపఁ బేర్మై, యుపేంద్రవజ్ర ల్వెల•యుం ధ్ధరిత్రిన్.

ఉపస్థితము ౧౧-౩౬౫

U U I త I U I జ I U I జ U U గగము.

భక్తు ల్వారిమీఁద ను•పస్థితం బా, సక్తి న్విరతు ల్కృగి • సంఖ్య సాగన్
సూక్తు ల్గాని చెప్పెడు•చోఁ దజాగా, యుక్తం బగుచుం జెలు•వొందుచుండున్.

దోదకము ౧౧-౪౩౯

U I I భ U I I భ U I I భ U U గగము.

తోరపువేడుక • [1]దోదక మొప్పన్, భూరివిరామము • భూధరసంజ్ఞం
బారుచు భాభగ•గాన్విత మై లక్ష్మీరమణా విర•చింప నెసంగున్.

రథోద్ధతము (పరాంతిక) ౧౧-౬౯౯

U I U ర I I I న U I U ర I U వగము.

అంది రేఫనర•వాప్తి నొప్ప గోవింద భూమిధర•విశ్రమంబులన్
జెంది కబ్బములఁ • జిత్రభంగిఁ జెన్నొందు నెంతయు ర•థోద్ధతం బిలన్.

భద్రకము ౧౧-౭౦౪

I I I న I I I న U I U ర I U వగము.

నరకదమన • నారవంబులన్, సరగఁ గుధర • సమ్మితంబు లై
విరతు లమర • వేడ్కఁ జెప్పినం, బరఁగుఁ గృతుల • భద్రకం బనన్.[2]

స్వాగతము ౧౧-౪౪౩

U I U ర I I I న U I I భ U U గగము.

స్వాగతంబు దగు • శైలవిరామం, బైగజేంద్రవర•దా రనభంబుల్
పై గురుద్వయము • భాసిలఁ జెప్పన్, యోగిమానసప•యోజమిళిందా.

---

1 తోటక (పె. ప). 2 చూ. చంద్రిక.

కాంతి ౧౧-౮౭౭

∪∪ I త I ∪ I జ I ∪ I జ I ∪ లగము.

శ్రాంతు లక్కరిసంఖ్యను ♦ రాజిలఁగా, సంతోషముతోడఁ ద♦జాలగముల్
చింతింపఁ బదంబులఁ ♦ జెంద రమా, కాంతాహృదయేశ్వర ♦ కాంతి యగున్.

శ్యేని ౧౧-౬౮౩

∪ I ∪ ర I ∪ I జ ∪ I ∪ ర I ∪ వగణము.

మానితాద్రివిశ్ర♦మంబుఁ బూనఁగా, శ్యేనికి న్రజ ల్వ♦యి న్రవంబులున్
గాని యొండు గూర్పఁ ♦ గాదు రుక్మిణీ,ప్రాణనాథ కామె♦పల్లిమందిరా.

వాతోర్మి ౧౧-౮౧౬

∪∪∪ మ ∪ I I భ ∪∪ I త I ∪ వగణము.

ఆమోదం బొప్పఁగ ♦ వ్యాసాదికవుల్, భూమిన్ధ్రశ్రాంతులు ♦ పొంగార మహీ
భామాప్రాణేశ మ♦భంబుల్ తవలున్, దా మీవాతోర్మిని ♦ దాపింతు రొగిన్.

కలితాంతము (గీతాలంబనము) ౧౧-౮౭౭

∪ ∪ I త I ∪ I జ I ∪ I జ I ∪ లగము.

సామోద్భవవిశ్రమ♦సంయుత మై, వేమాఱు తజాలగ♦విస్తృత మై
దామోదరదేవుక♦థ ల్పలుకన్, భూమిం గలితాంతము ♦ పూర్ణ మగున్.

శాలిని ౧౧-౨౮౯

∪ ∪ ∪ మ ∪ ∪ I త ∪ ∪ I త ∪ ∪ గగము.

ధీరశ్రేష్ఠు ల్సన్ను♦తింపం గవీంద్రా,ధారం బైధాత్రి న్మ♦తాగాగణాప్తిన్
దోరం బై భూభృద్య♦తుల్ సంఘటింపన్, నీరేజాక్షా శాలి♦నీవృత్త మొప్పున్.

సుముఖి ౧౧-౮౮౦

I I I న I ∪ I జ I ∪ I జ I ∪ లగము.

ఖగపతివాహ ♦ కపర్దినుతా, మృగపతిమధ్య ♦ హితార్తిహరా
నగవిరమం బె♦నయంగ నజా, లగములచేఁ జె♦లఁగు న్సుముఖుల్.

భ్రమరవిలసితము ౧౧-౧౦౦౯

∪ ∪ ∪ మ ∪ I I భ I I I న I ∪ వగణము.

ఏయం ఘ్రిం బార♦యి మగణభన, ల్వాయొక్కం డవ్వా♦లను నెలకొనన్
మాయాతీతా భ్ర♦మరవిలసితం, బై యొప్పం దర్క♦యతుల నిలుచున్.

వృత్త ౧౧-౨౮౮

I I I న I I U స U U I త U U గగము.

అనయమును వే♦దాంగంబు నెప్పన్, దనుజహార న♦స్తంబు ల్గగంబున్
బెనఁగొని ధరా♦భృద్విశ్రమంబుల్, దనరునది వృ♦త్తావృత్త మంచున్.

పథ్వి ౧౧-౮౯౬

I I I న I I I న I U I జ I U వగము.

నలినభవనుత♦నాజలగం, బులు గలయతులఁ ♦ బొందుపడం
బెలుచఁ బలికినఁ♦బృథ్వి యనన్, వెలయు నొకసమ♦వృత్త మిలన్.

వృంత ౧౧-౨౫౬

I I I న I I I న I I U స U U గగము.

నగణయుగము సగ♦ణం బొందున్, గగ మొకటియు జత♦గాఁ గూడన్
ఖగవిరమములను ♦ గల్పింపన్, దగుఁ గవులకు వసు♦ధ న్వృంతల్.

మౌక్తికమాల ౧౧-౪౮౭

U I I భ U U I త I I I న U U గగము.

భక్తజనత్రాత ♦ భతనగాసం, యుక్తము లై మాని♦యుంతయతుల్ సు
వ్యక్తము లై సూక్తు♦లమరఁ జెప్పన్, మౌక్తికమాలాక్ర♦మము లెసంగున్.

ఉపస్థితము (శిఖండివిరుతము); (స్త్రీ) ౧౧-౨౮౬

I U I జ I I U స U U I త U U గగము.

ఉపస్థితమునం ♦ దొప్పారుచుండున్, దపస్వివిరతు ♦ ల్దాకం జకారం
బుపై సతగణం♦బు ల్గద్వయంబున్, గపిధ్వజసఖా ♦ కామేపలీశా.

ఏకరూప ౧౧-౩౯౬

U U U మ U I I భ I U I జ U U గగము.

ఏపారుం గావ్యముల ♦ నేకరూపల్, క్ష్మాపుత్రీశున్ మభజ♦గాగణంబుల్
బ్రాపించుం గుజరవి♦రామ మొప్పన్,బాపంబుల్ వాయుఁటకుఁ♦బ్రస్తుతింపన్.

చంద్రిక ౧౧-౭౦౪

I I I న I I I న U I U ర I U వగము.

అగవరధర నార♦వాన్వితం,బుగఁ గృతులను జెప్పఁ ♦ బొందికై
తగ నిధివిరమంబు ♦ దాఁకఁగా, జగతిని నెగ డొందుఁ ♦ జంద్రికల్.

XII

వ. ద్వాదశచ్ఛందం బగుజగతియందుఁ బ్రతిపాదంబునకుఁ బండ్రెండేసియక్షరంబు లై ౪౦౯౬ వృత్తంబులు వుట్టె నందు.

స్రగ్విణి ౧౨-౧౧౭౧

U I U ర U I U ర U I U ర U I U ర.

కామెపల్లీ మహా♦గ్రామమధ్యంబునన్
భూమిదేవోత్తము ♦ ల్బ్రాజ సేయంగ నా
స్వామియున్నాఁడనన్ ♦ స్రగ్విణిన్ శైలవి
శ్రామయుక్తిం జతు♦ష్కంబగున్ రేఫముల్.

భుజంగప్రయాతము ౧౨-౫౮౬

I U U య I U U య I U U య I U U య.

భజింతున్ సదా కామె♦పల్లీనివాసున్
వ్రజస్త్రీవిటున్ యాద♦వశ్రేష్ఠు నంచున్
భుజంగప్రయాతాఖ్య♦ము ల్నాల్గు యాలన్
గజవ్రాతవిశ్రాంతి♦గాఁ జెప్ప నొప్పున్.

తోటకము ౧౨-౧౭౫౬

I I U స I I U స I I U స I I U స.

తగుఁ దోటకవృత్తము ♦ ధాతృయతిన్, సగణంబులు నాలుగు ♦ సాగినఁ బ న్నగపుణ్యనదీసుర♦నాథదిశా, జగతీద్విజపట్టణ♦సంచరణా.

జలధరమాల ౧౨-౨౪౧

UUU మ U I I భ I I U స UUU మ.

ధీరుల్ మెచ్చం గృతుల న♦తిశ్రీదం బై, మారాకారా జలధర♦మాలావృత్తం బై రాజిల్లున్ భువిఁ జతు♦రాస్యశ్రాంతుల్, సారం జేరన్ మభసమ♦సంయుక్తంబై.

వంశస్థము ౧౨-౧౩౮౨

I U I జ UU I త I U I జ U I U ర.

జతల్ జరేఫంబులు ♦ సామజాతస, మ్మితాక్షరశ్రాంతుల ♦ మెప్పు వుట్టఁగాఁ బతంగరాజధ్వజుఁ ♦ బద్మలోచనున్, నుతింప వంశస్థ మ♦నూనమై చనున్.

ఇంద్రవంశము ౧౨-౧౩౮౧

UU I త UU I త I U I జ U I U ర.

ఇందీవరాక్షుల్ తగ ♦ నింద్రవంశ మా, నందంబునం బాడిరి ♦ నందసూతిపై డెందంబుల న్మోహము♦తేవ మీఱఁగాఁ, బొందైగజశ్రాంతులు ♦ పూనఁదాప్రజలన్.

ద్రుతవిలంబితము ౧౨-౧౪౬౪

I I I న U I I భ U I I భ U I U ర.

ద్రుతవిలంబిత•రూప మగుం గుభృ, ద్యుతి నభారయుం•తంబుగఁ జెప్పినన్
నతజనా_ర్తిప•నశ్వసనప్రి_యూ, వితతభూసుర•వీరపురాలయూ.

తోదకము (తామరసము) ౧౨-౮౮౦.

I I I న I U I జ I U I జ I U U య.

సలలితతోదక•సామజవిశ్రాం, తులను నజాయలఁ • దోదకవృత్తం
బలవడుఁ గేతవ•రాసురకాష్ఠో, జ్జ్వలనవకోశర•సాస్థలవాసా.

ప్రియంవద ౧౨-౧౪౦౦

I I I న U I I భ I U I జ U I U ర.

విభు శమీరపృథి•వీజరక్షభా,గభవనాలయునిఁ గామెపల్లికా
ప్రభు నభజ్రలను • బ్రస్తుతింప నౌ, నిభవిరామమున • నీప్రియంవదల్.

ప్రమితాక్షరము ౧౨-౧౭౭౨

I I U స I U I జ I I U స I I U స.

ప్రమితాక్షరం • బమరు బద్మజవి, శ్రమ మొప్పమీఱ • సజసాయుతమై
యమునానదీతటవి•హార పృథా, ప్రమదాకుమారసఖ • భద్రయశా.[1]

జలోద్ధతగతి ౧౨-౧౮౮౬

I U I జ I I U స I U I జ I I U స.

జలోద్ధతగతిం ది•శాగజయతిన్, మెలంగు నినుమాఱు • మెచ్చుగ జసల్
ఫలానుభవ కామె•పల్లినిలయా, ఖరాంబుదసమీర • కామజనకా.

విశ్వదేవి ౧౨-౫౭౭

U U U మ U U U మ I U U య I U U య.

శ్రీవత్సాంకా•పద్మాధ•రిత్రీకళత్రా, దేవేంద్రస్తోత్రా విశ్వ•దేవీసమాఖ్యం[జెప్పన్.
బైవిష్వెందు న్మాయాగ•ణావా_ప్తి దిక్సం, ఖ్యావిశ్రామంబుల్ చోద్య•మైయుండఁ

చంద్రవర్త్మ ౧౨-౧౯౭౯

U I U ర I I I న U I I భ I I U స.

ఇంద్రవంద్య జగ•దీశ ఘనయశ, స్సాంద్ర కామెపలి•సద్మ యదువరా
చంద్రవర్త్మ యగు • శైలవిరతి ని, స్తంద్ర మై రనభ•సంబు లమరినన్.

---

1 (ప. పె) లో ౧౭౭౨ అనియే ఉన్నది. (పూ. ము)లో ౧౭౪౦ ఉన్నది ఇదిచూచి యిటీవలివారు వ్రాతప్రతులలో సరిగానున్న సంఖ్యను తప్పుగాదిద్దుకొన్నారు

ప్రహేయము. ౧౨-౪౭౬

I I I న I I I న ∪ ∪ ∪ మ I ∪ ∪ య.

కరివిరమణముల్ • గా నామయంబుల్, బరఁగ నిలుపఁ జా•పట్టుం బ్రహేయం
బురగశయన భో•జోర్వీశపుత్రీ, వరపరమకృపా•వారాశి కృష్ణా.

ప్రముదితవదన ౧౨-౧౨౧౬

I I I న I I I న ∪ I ∪ ర ∪ I ∪ ర.

మమత నిభవిరా•మముల్ గూడఁగా, జమిలినరములన్ • సదా చెన్నగున్
బ్రముదితవదనల్ • రమానాయకా, సుమశరజనకా • సుపర్వస్తుతా.

కుసుమవిచిత్రము ౧౨-౯౭౬

I I I న I ∪ ∪ య I I I న I ∪ ∪ య.

కుతలములోనం • గుసుమవిచిత్రం, బతిశుభదం బై • యగయతు లన్నం
దతనయ యొప్పున్ • నయ లినుమా ఱై, సతతము విద్వ•జ్జనులు నుతింపన్.

మణిమాల ౧౨-౭౮౧

∪ ∪ I త I ∪ ∪ య ∪ ∪ I త I ∪ ∪ య.

శామేపలినామ•గ్రామస్థలవాసా, స్వామీ తయశార•ద్వంద్వంబు పొసంగున్
వేమాఱుమహీభృ•ద్విశ్రాంతులతోడన్, భూమండలిఁగూర్పం•బోల్చున్మణిమాలల్.

మేఘవిలసితము ౧౨-౨౦౪౧

∪ ∪ ∪ మ I I I న I I I న I I ∪ స.

కాళిందీముఖ•కమలమధుకరా, నాళీకాసన•నతరసవిరతు
ల్గాఁ జెల మేఘవి•లసితము దనరు, న్వాలాయంబు మ•ననసగణములన్.

వ. త్రయోదశచ్ఛందం బగునతిజగతియందుఁ బ్రతిపాదంబునకుఁ బదుమూఁడేసియక్షరంబు లై యెనిమిదివేలనూటతొంబదిరెండువృత్తములు పుట్టె నందు:—

మత్తమయూరము ౧౩-౧౬౩౩

∪ ∪ ∪ మ ∪ ∪ I త I ∪ ∪ య I I ∪ స ∪ గ.

శ్రీగోపాలా తంగెడ•సీమావనిగేహా
వాగీశాదిస్వర్గని•వాసస్తుతిపాత్రా
యోగిధ్యేయామత్తమ•యూరంబున గొప్పున్
నాగక్రాంతు ల్మత్యగ•ణంబు ల్సగమొందన్.

ప్రహర్షిణి ౧౩-౧౪౦౧

∪ ∪ ∪ మ | | | న | ∪ | జ ∪ | ∪ ర ∪ గ.

ధీరుల్ సింధురవిర•తిన్ మనజ్రగంబుల్,సారెంబాదములను•సంఘటించుచుండన్
గ్రూరారిప్రహరున•కుం బ్రహర్షణుల్పెం,పారంజెప్పుదురుమ•హాముదంబుతోడన్.

ప్రభాతము ౧౩-౧౩౯౨

| | | న | ∪ | జ | ∪ | జ ∪ | ∪ ర ∪ గ.

మొనసి నజారగ•ముల్ ప్రభాతవృత్తం, బునకు మదేభస•మూహవిశ్రమంబుల్
దనరఁగ నిల్చుఁ బృ•దాకురాజతల్పా, కనకమయాంశుక • కామెపల్లివాసా.

జలదము ౧౩-౩౫౪౩

∪ | | భ ∪ | ∪ ర | | | న ∪ | | భ ∪ గ.

బంగరుచుంగుపచ్చడము • పైఁ గలయా, తంగెడదేశవాసు జల•దంబులచే
తంగడు సన్నుతింతు నవ•తారయతిన్, బొంగుచు సారె భర్నభగ•ముల్ గదియన్

మంజుభాషిణి ౧౩-౨౭౯౬

| | ∪ స | ∪ | జ | | ∪ స | ∪ | జ ∪ గ.

ఉరగాపగాదిహరి•దుర్వారాలయా, కరుణాసముద్ర ముర•గర్వభంజనా
యిర వొందుచుండు సజ•లిబ్బడింపఁ బల్మరు గాప్తిథాత్ర్యయతి•మంజుభాషిణుల్.

రుచిరము ౧౩-౨౮౦౬

| ∪ | జ ∪ | | భ | | ∪ స | ∪ | జ ∪ గ.

గదాధరున్ జభసజ•గంబులన్ గవుల్, సదా పితామహయతి•సాగుచుండఁ గా
ముదంబుతోడ రుచిర•ము ల్రచింతు రి, ట్లుదారభక్తిఁ గృతుల • నుర్వరాస్థలిన్.

క్షమ (క్షప) ౧౩-౨౩౬౮

| | | న | | | న ∪ ∪ | త ∪ ∪ | త ∪ గ.

క్రమమున నిభవి•శ్రాంతి నాతాగయుం,క్తముగ సుకవిప•ద్యంబు లూహించినన్
క్షమ ననఁ బరఁగుం • గంజపత్రేక్షణా, సుమశరజనకా • శూరవంశోత్తమా.

చంచరీకావళి ౧౩-౧౧౫౩

∪ ∪ ∪ మ ∪ ∪ ∪ మ ∪ | ∪ ర ∪ | ∪ ర ∪ గ.

కంబుగ్రీవాసత్యా•కామినీప్రాణనాథా,బింబోష్ఠామారాగ•ల్పేర్చిభూభృద్యతుల్గా
ఛుంబాదంబైధాత్రిం•జంచరీకావళీనా,మంబొందుంగావ్యశ్రీ•మానినీభూషణంబై.

మత్తహంసిని ౧౩-౨౭౯౦

। ◡ । జ ◡ ◡ । త । । ◡ స । ◡ । జ ◡ గ.

మనోహరాకార ♦ మధుదైత్యసంహరా, వినాయకారూఢ ♦ విబుధేంద్రవందితా
జనార్దనా జత్స♦జగురుల్ శుభ్రద్యతిన్, దనర్చుంబద్యంబు♦దగు మత్తహంసినిన్.

సుమంగలి ౧౩-౧౭౭౨

। । ◡ స । ◡ । జ । । ◡ స । । ◡ స ◡ గ.

సారిదిన్ ధరిత్రిని ♦ సుమంగలివృత్తం, బరయంగ సామజ ♦ యతిన్ సజసాగల్
తిర మొంద నొప్పు వి♦ధిపూజితపాదాం, బురుహద్వయా ఖర♦మురాసురవైరీ.

వ. చతుర్దశచ్ఛందం బగుశక్వరియందుఁ బ్రతిపాదంబునకుఁ బదునాలుగేసియక్షరంబులై ౧౬౩౮౪ వృత్తములు పుట్టె నందు:—

వనమయూరము ౧౪-౩౮౨౩

◡ । । భ । ◡ । జ । । ◡ స । । । న ◡ ◡ గగము.

శ్రీకర ధరాధిధర♦జిష్ణునుత పుణ్యా, శ్లోక భజసన్నగగ♦లుండ్ ద్రుహిణసంఖ్యన్
సోఁకువిరమంబుగను♦చున్వనమయూరా, ఖ్యాకమనువృత్తమిల♦నుత్తమిలుచుండున్.

వసంతతిలక (సింహోన్నతము, ఔద్ధర్షిణి, శోభావతి, మధుమాధవి) ౧౪-౨౯౩౩

◡ ◡ । త ◡ । । భ । ◡ । జ । ◡ । జ ◡ ◡ గగము.

శ్రీమేదినీరమణ♦సింధుతరంగరంగ, ద్రామాహితల్ప విన♦తాసుతవాహ రాధా
కామా వసంతతిల♦కన్ దభజాగగంబుల్, సామప్రభూతయతి ♦ సాగిధరం జెలంగన్.

భూనుతము ౧౪-౩౫౧౫

। ◡ । ర । । । న ◡ । । భ ◡ । । భ ◡ ◡ గగము.

ముష్మరించి రనభాగగ♦ముల్ దశవిశ్రా, మంబుభూతలమునందున♦మానితమయ్యెన్
జాంబవత్యధిప కేశవ♦సారసనేత్రా, కంబునందకగదాధర♦ఖండితసాళ్వా.

సుందరి ౧౪-౫౮౧౫

◡ । । భ ◡ । । భ ◡ । ◡ ర । । ◡ స । ◡ వగణము.

సూరిజనప్రకరంబు ♦ సుందరి నెన్నఁగా
భారసవంబులు రత్న ♦ భాసితవిశ్రమా
ధారముగాఁ దనరారుఁ ♦ దార్క్ష్యతురంగమా
శౌరి ముకుందమునీంద్ర ♦ సన్నుతకేశవా.

ప్రహరణకలిత ౧౪-౮౧౨౮

I I I న I I I న U I I భ I I I న I U వగణము.

పనిగొను నెపుడుం బ్రహరణకలితన్, ననభనవలు మం దగజవిరమమున్
ఘనవిభఘనవిగ్రహ బకమురమ, ర్దన మధునరక ప్రహరణకలితా.

నవనందిని ౧౪-౩౮౨౦

I I U స I U I జ I I U స I I I న U U గగము.

నవనందినిన్ సజగణస్సగగ లాయెన్, నవవిశ్రమంబును దనర్చి చెలువొప్పన్
నవనీతచోరకు జనార్దనునుపేంద్రున్, భవదూరు నెంతురు సభాసదులుభక్తిన్.

అపరాజితము ౧౪-౫౮౨౪

I I I న I I I న U I U ర I I U స I U వగణము.

ననరసలగ లొందిన న్నవవిశ్రమం, బును గలిగి కవీంద్రభూషిత మై జనా
ర్దన నిగమసుగోచరా యపరాజితం, బనఁగఁ దనరు శ్రావ్యమై వినువారికిన్.

అసంబాధ ౧౪-౨౦౧౭

U U U మ U U I త I I I న I I U స U U గగము.

వాలాయంబున్ సత్కవిజనములు వార్తవ్వన్
వాలారున్ గోవింద వరద ధ్రువవాత్సల్యా
కాళిందీప్రాణేశ మతనసగగప్రాప్తిన్
జాలాభాస్వద్విశ్రమమునను నసంబాధల్.

కమలవిలసితము ౧౪-౪౦౯౬

I I I న I I I న I I I న I I I న U U గగము.

క్రమమున ననననగగములు గూడన్, గమలవిలసితము కమలజవిశ్రా
మము జగతిని నగుమహితచరిత్రా, కమలదళనయన కడుఁ బొగడొందున్.

వ. పంచదశచ్ఛందం బగునతిశక్వరియందుఁ బ్రతిపాదంబునకుఁ బదినేనేసి యక్షరంబు
లై ౩౨౭౬౮ వృత్తంబులు పుట్టె నందు.

మాలిని ౧౫-౪౬౭౨

I I I న I I I న U U U మ I U U య I U U య.

కనకకశిపుహర్తన్ గానలోలున్ శుభాంగున్
దనుజహరణదక్షున్ ధర్మమార్గానుసారిన్
మనసిజగురు నెంతున్ మాలినీవృత్త మందున్
ననమయయగణంబుల్ నందివిశ్రాంతి గూడన్.

సుకేసరము (భద్రకము) ౧౫-౧౧౧౮౪

| | | న | U | జ U | | భ | U | జ U | U ర.

సురుచిరధర్మమూల మయి•సొంపు మీఱు నా, గిరిధర నాభిపంకజసు•కేసరంబువై
ఖరి నజభ్రజము ల్గదియఁ•గల్పనంబునన్, గిరిశవిరామసంగతి సు•కేసరంబునన్.

మనోజ్ఞ ౧౫-౧౧౬౩౨

| | | న | U | జ | U | జ U | | భ U | U ర.

అజమృడవాసవసంత•తార్చితపాదపం
కజయుగళున్ హరి నిర్వి•కారు మనోజ్ఞ నా
బుజు వగువృత్తమునందుఁ • బ్రీతి నుతింపఁగా
నజజభరంబులు వొల్చు • నచ్చిన దిగ్యతిన్.

మణిభూషణము ౧౫-౧౧౭౦౭

U | U ర | | | న U | | భ U | | భ U | U ర.

వింత యైనమణిభూషణ•వృత్తమునందు న
త్యంత మోదమున నెన్నను • నద్దశవిశ్రమా
క్రాంత మయ్యు రనభారలఁ • గంజదళాక్షుఁ గం
సాంతకు న్నరకసంహరు • నార్యసమూహముల్.

సుగంధి(*శాలినీ, చామర, ప్రశాంతి) ౧౫-౧౧౯౨౩

U | U ర | U | జ U | U ర | U | జ U | U ర.

రంబు జంబు రంబు జంబు • రంబు చెన్నుమీఱఁగాఁ
దొమ్మిదింట విశ్రమంబు • తోర మై సుగంధికిన్
గ్రమ్మఁగా నుతింప నొప్పుఁ • గానలోలుఁ డచ్యుతుం
డంబుజాక్షుఁ డాదిదేవుఁ • డక్షరాఖ్యుఁ డెప్పుడున్.

ఇల ౧౫-౧౬౩౬౪

| | U స | U | జ | | | న | | | న | | U స.

గజవిశ్రమంబునఁ • గనలు నిల యనఁగా, సజనాస లుండిన•సకలకవికృత మై
భుజగాశనధ్వజు•భుజగపతిశయనున్, వ్రజసుందరీముఖ•వనజహితుఁ బొగడన్.

---

* ౧౧-వ ఛందములో మఱియొకశాలినీవృత్తము గలదు. (229 పుట).

చంద్రరేఖ ౧౫-౪౬౨౫

UUU మ U I U ర UUU మ I UU య I UU య.

మత్తేభశ్రాంతిచే ర•మ్యం బౌ మహిం జంద్రరేఖా
వృత్తం బౌ మ్రమ్యయంబుల్ • వేడ్కన్ హృషీకేశుఁ బార్థ
క్షత్త న్నారాయణు న్వి•శ్వామిత్రయాఁగారిదైత్య
చ్ఛేత్త న్దాశార్హు లక్ష్మీ•చిత్తాబ్జవాసు న్నుతింపన్.

నలిని ౧౫-౧౪౦౪౪

I I U స I I U స I I U స I I U స I I U స.

సససాసలచే దశవి•శ్రమయుక్తతచేఁ, బొసఁగ న్నలినిన్ మణికం•బు సుదర్శనహ
స్తసరోరుహు వామనుఁ గే•శవు శౌరి నజున్, వసుదేవనృపాలతనూ•భవుఁ బాడుదురా.

అలసగతి ౧౫-౭౬౪౮

I I I న I I U స I I I న U I I భ I U U య.

అలసగతి నాఁ జను స•భాంతరమునందు, న్విలసదవతారయతి • నిండి నసనభ్యల్
గలయ శకటాసురవి•ఘాతను విశిష్టున్, బలుమఱుఁగ వీశ్వరులు•ప్రార్థనలు సేయన్.

మణిగణనికరము ౧౫-౧౬౩౮౪

I I I న I I I న I I I న I I I న I I U స.

మణిగణనికరము•మను లఘుగురు వై, మణివిరమణ మయి • మధుదనుజహరున్
ఫణిపతిశయనునిఁ • బ్రమథితనరకు, న్ఘృణిమదయుతనిభు•ని బొగడఁ దనరున్.

వ. షోడశచ్ఛందం బగు అష్టియందుఁ బ్రతిపాదంబునకుఁ బదునాఱేసియక్షరంబు లై ౬౫౫౩౬ వృత్తములు పుట్టె నందు:—

ప్రియకాంత ౧౬-౧౩౨౬౪

I I I న I U U య I I I న I U U య I I U స U గ.

అమరులు భృత్యు ల్తనయ వి • యద్గంగ ధరిత్రీ
కమలలు [1]పెండ్లాములు రవి • కంజారులు గన్నుల్
శమితతృణావర్తున కని • చాటుం బ్రియకాంతా
ఖ్యము శివసంఖ్యావిరమణ • మై న్యన్యసగం బై.

పంచచామరము ౧౬-౨౧౮౪౬

I U I జ U I U ర I U I జ U I U ర I U I జ U గ.

జరజ్రజంబులున్ గముం బొ•సంగి తొమ్మిదింటిపై
విరామ మొంది సత్కవు ల్స•విస్తరంబు సేయఁగాఁ

1 పెంళాములు.

బరాత్పరుండు మాధవుండు ♦ పంచచామరంబునన్
బ్రరూఢగుంభనంబులందుఁ ♦ బాడ నొప్పు ధాత్రిలోన్.

పద్మకము ౧౬-౨౩౪౧౬

I I I న U I I భ I U I జ I U I జ I U I జ U గ.

నభజజాగగణయుక్తిఁ బి♦నాకివిరామక
ప్రభవమై కృతుల నొప్పును ♦ బద్మక మందమై
ప్రభుఁడు నక్రమును ద్రుంచి సు♦రక్షితుఁ జేయ సా
మభవపద్మకముచాడ్పున ♦ మానితమై ధరన్.

చంద్రశ్రీ ౧౬-౧౦౧౭౮

I U U య U U U మ I I I న I I U స U I U ర U గ.

క్షమం జంద్రశ్రీతోయమనసర♦గ ల్భానువిశ్రా
మముల్ సంబంధించు న్నరహరి ర♦మాచిత్తచోరా
శమీయామ్యాగారా శమనసహా♦జానాథకృష్ణా
ప్రమత్తక్రవ్యాదక్షణదళన ♦ రాధాభుజంగా.

మేదిని (వాణి) ౧౬-౧౧౧౮౪

I I I న I U I జ U I I భ I U I జ U I U ర U గ.

మృదయతి నజ్భజర్గములు ♦ మేదినీసమాఖ్యన్
దడబడుచుండఁగాఁ దనరు ♦ దంష్ట్రి పద్మనాభా
జడనిధితల్ప నందసుత ♦ సాళ్వరాట్కృతాంతా
కడు హితభక్తి నీకు నతి ♦ గావు మయ్య దేవా.

ఫలసదనము ౧౬-౧౬౩౮౪

I I I న I I I న I I I న I I I న I I U స U గ.

ననననసగములు ద♦నరఁగ దశవిశ్రాం
తిని ఫలసదనము ల♦లితయ మగుచొప్పన్
మునిజనహృదయములఁ ♦ బొలుచువానిన్ (?)
గొనబుగ ముదమొదవఁ ♦ గొలిచెద మటంచున్.

అశ్వగతి ౧౬-౨౮౦౮౭

U I I భ U I I భ U I I భ U I I భ U I I భ U గ.

అందములై నభకారము ♦ లైదును గాంతమునై
పొంది పదింట విరామముఁ ♦ బూనినయశ్వగతిం

గంధసమానమహోన్నత•గాత్రుని శౌరిని గో
విందునిఁ బ్రస్తుతి సేయఁగ • వేడుక యయ్యెఁ జుమీ.

మదనదర్పణము ౧౬-౨౧౮౫౫

U I I భ I I U స I U I జ U I U ర I U I జ U గ.

చారుమదనదర్పణంబు భ•స్జరజ్గము ల్దగుక్
మారవిమతవిశ్రమంబున • న్మహిం జెలంగు నా
భీరుల యమునాతటంబునం • బ్రియంబుఁ జేసి యా
ధీరవరుఁడు గూడె నంచు భ•క్తి సన్నుతింపఁగా.

గజవిలసితము ౧౬-౩౨౭౨౭

U I I భ U I U ర I I I న I I I న I I I న I I I న U గ.

బాలసరోజనాభ • వరద తనుమిళితజం, బాల దిగంబరా స•మసృణకబళకర లం
బాలక మంగళావ•హ గజవిలసితమున,న్గా)లు భరేఫనాన•నగము లిభవిరమ మై.

XVII వ. సప్తదశచ్ఛందం బగుఅత్యష్టియందుఁ బ్రతిపాదంబునకుఁ బదియేడేసియక్షరంబు
లై ౧౩౧౦౭౨ వృత్తంబులు పుట్టె నందు:—

శిఖరిణి ౧౭-౫౯౩౩౦

I U U య U U U మ I I I న I I U స U I I భ I U వగణము.

భజింతు న్నిత్యంబు న్మునిజనసదా•ప్రార్థనపరుక్
గజేంద్రార్తిధ్వంసిం గృతకలలనా•గ్రావు నజరుక్
ద్విజశ్రేష్ఠుల్ మెచ్చ న్యమనస భవల్ • విశ్వవిరతి
ప్రజాతాహ్లాదం బై శిఖరిణి యనా • భాసుర మగున్.

పృథ్వి ౧౭-౩౮౭౫౦

I U I జ I I U స I U I జ I I U స I U U య I U వగణము.

జసల్ జసయవంబు లుష్ణకర•సంఖ్యవిశ్రాంతులుక్
బొసంగి కవిపుంగవుల్ పలుక • భూమిలోఁ బృథ్వి నా
నసంశయ మగుం గళిందతన•యామనోవల్లభా
ప్రసన్నవదనాంబుజా ధృత•పరశ్వధా మాధవా.

హరిణి ౧౭-౪౬౧౧౨

I I I న I I U స U U U మ U I U ర I I U స I U వగణము.

హరిణి యనువృత్తం బొప్పు న్నభస్క•రాత్తవిరామ మై
సరి నసమరేఫస్వం బై షోడ•శప్రమదాసహ

స్త్రీరమణుఁ దృణావర్తక్రవ్యాద•సంహరు మస్తకో
పరిరుచిరపింఛాచూడుం బీత•వస్త్రు నుతింపఁగా.

నర్కుటము (కోకిలకాకము) ౧౭-౫౬౨౪౦

I I I న I U I జ U I I భ I U I జ I U I జ I U వగణము.

కొలిచెద నాదిదేవుపద•కోకనదంబులు నేఁ
దొలఁచెదఁ దొంటిబామునఁ గు•దుర్వదుపాపములం
దలఁచెద నామధేయ మతి•తత్పరత న్జభజా
వలఁ దగునర్కుటంబునకు • భర్గవిరామములన్.

మందాక్రాంత ౧౭-౧౮౯౨౭

U U U మ U I I భ I I I న U U I త U U I త U U గగము.

మందాక్రాంత న్గిరిశవిరతు • ల్మభ్నతాగాగణంబుల్
పొందె న్నాందీపునివలన సం•పూర్ణవిద్యాచయంబుల్
గ్రుందించె న్దారుణరణమునం • జాంద్రసాళ్వాదులం జే
యందెం జేరెం దడుకులకు నం•దాత్మజుం డంచుఁ జెప్పన్.

పాలాశదలము (త్వరితగతి) ౧౭-౩౨౭౬౮

I I I న I I I న I I I న I I I న I I I న U U గగము.

అదనదనున హరిసుతు • లమర ధరఁ బాలా
శదళ మనఁ దనరుఁ గవి•జనులు వచియింపన్
బదునొకఁ డగునెడ యతి • పదిలమునఁ జేరన్
గదియం నగణములయిదు • గగము తుద నొందన్.

వంశపత్త్రపతితము ౧౭-౬౪౯౮౩

U I I భ U I U ర I I I న U I I భ I I I న I U వగ.

బాగుగఁ జెప్ప నొప్పు వసుధన్ • భరనభనలగల్
సాగి పినాకివిశ్రమమమున్ • సఫలనుఁ గుదురై
రాగిలువంశపత్త్రపతిత • ల్రణమున నరకు
న్రాగతనంబునం దునిమె నం•దతనయుఁ డనిసన్.

చంపకకేసరి ౧౭-౪౬౮౨౮

।। U స । U । జ ।। U స ।। U స ।। U స । U వగ.

సనకాదియోగినుతు ♦ జాంబవతీప్రియుం నిర్విక
ల్పు నమేయు నక్షరు వి♦భు న్యమళార్జునభంజనున్
వనమాలిఁ గృష్ణు ముర♦భంజను నెంతురు వారిజా
సనవిక్రమంబు సజ♦సాస్వలు చంపకకేసరిన్.

వ. అష్టాదశచ్ఛందం బగుధృతియందుఁ బ్రతిపాదంబునకుఁ బదునెనిమిదియక్షరంబులై ౨౬౨౧౪౪ వృత్తములు పుట్టె నందు:—

మత్తకోకిల ౧౮-౯౩౦౧౯

U । U ర ।। U స । U । జ । U । జ U ।। భ U । U ర.

అత్తమిల్లు మహేశవిక్రమ ♦ మార్యసమ్మతి నొప్పఁగా
సత్తు తా రసజాభరేఫలు ♦ చొక్కళింపుచు నొందఁగా
మత్తకోకిలవృత్తపద్ధతి ♦ మక్కువం బొనరింపఁగా
హత్తి పూజ యొనర్ప వచ్చు జ♦నార్దనాహ్వయు నెప్పుడున్.

కుసుమితలతావేల్లిత ౧౮-౩౭౮౫౭

U U U మ U U । త ।।। న । U U య । U U య । U U య

వేమా ఱెన్నంగాఁ గుసుమితలతా♦వేల్లిత న్మత్నయాయల్
శ్రీమార్తండక్రాంతియుఁ గుదిరినం ♦ జెన్ను మీఱు న్ధరిత్రిన్
గామేపల్లీశుం గనకవసనుం ♦ గంజనేత్రున్ శుభాంగున్
గోమద్భాలుం గాలయవనహరుం ♦ గుంజరేంద్రార్తినాశున్.

నిశ ౧౮-౭౪౯౪౪

।।। న ।।। న U । U ర U । U ర U । U ర U । U ర.

ప్రబలు నిశను నార♦రారంబుల న్రత్నవిశ్రాంతియున్
గబళితదవపావ♦కాపూతనాజీవితాహారి కృ
ష్ణ బలసహజ పారి♦జాతాపహారా యదుశ్రేష్ఠ దే
వబలదమనవంద్య ♦ బంహిష్ఠ వార్ణేయ శైనేయకా.

హరనర్తనము ౧౮-౯౦౯౭౧

U । U ర ।। U స । U । జ । UU య U ।। భ U । U ర.

దావపావకఖాది మా♦ధవ దాశార్హా♦దనుజాంతకా
దేవకీ శి శుగానంద నా♦దివిషదింద్రా♦ ధు,వసన్ను తా

భావగోచర విశ్వరూ ప దగు స్వాత్మ వ్వ నవర్తుసం
ఖ్యావిరామము రేఫస జ్యభ రేఫంబుల్ వారన ర్తనన్.

క్ష్మాహారము ౧౮-౩౦౮౪౧

U U U మ I I I న I U U య U U I త I I I న U U U మ.

బాహాబాహిని దమలో భ్రాతల్ దొడ్డ పగలఁ బోరాడం
గా హంవీరుఁ డగుబుభు క్షాసూనుల్ జ గతిని గూలంగా
నాహా యేసిననరపా లా రత్నే షు యతులు పొందంగా
క్ష్మాహారంబు మనయుత న్మంబుల్ చెంది [1]మనును నందం బై.

వ. ఏకోనవింశతిచ్ఛందం బగునతిధృతియందుఁ బ్రతిపాదంబునకుఁ బందొమ్మిదేసి యక్ష
రంబు లై ౫౨౪౨౮౮ వృత్తములు పుట్టె నందు:—

శార్దూలవిక్రీడిత ౧౯-౧౪౯౩౩౭

U U U మ I I U స I U I జ I I U స U U I త U U I త U గము.

నీరేజాంచితలోచనాయ హరయే నీలాంబుదాంగాయ మా
యారాత్రించరఖండనాయ విభవే హర్యక్షవక్త్రాయ తా
ర్క్ష్యారూఢాయ యటంచుఁ గూర్తురు నిరీ హా విశ్వవిశ్రాంతి వి
స్తారింప న్మసజ స్తతంబులు గము శ్శార్దూలవిక్రీడితన్.

తరళ ౧౯-౧౮౬౦౪౦

I I I న U I I భ U I U ర I I U స I U I జ I U I జ U గము.

జలజలోచనుఁ గైటభాంతకు శంఖచక్రగదాధరున్
గలశజాదిమునీంద్ర సేవితుఁ గాళియాంతకు నచ్యుతున్
బలుకుచోఁ దరళంబు లందుల భానువిశ్రమపద్ధతిన్
గలియ నభ్రసజాగముల్ సమ కట్టి చెప్పుదు రుత్తముల్.

మేఘవిస్ఫూర్జితము ౧౯-౭౫౭౧౪

I U U య U U U మ I I I న I I U స U I U ర U I U ర U గ.

క్షమాలక్ష్మీనాథున్ విదురవరదున్ జాహ్నవీజాతపాదున్
సమామ్నాయ స్తవ్యున్ గరుడతురగున్ సామజప్రాణదాతన్
మిముం దాఁ జేరొ్కన్న న్శుభలఁ దనరు న్మేఘవిస్ఫూర్జితంబుల్
విమర్శం గూర్పన్ యమ్నసరరగము ల్విశ్వవిశ్రాంతిచేతన్.

---

1 కనలు.

చంద్రకళ ౧౯-౧౪౬౫౮౨

∪ | ∪ ర | | ∪ స | | ∪ స ∪ ∪ | త | ∪ | జ | ∪ | జ ∪ గ.

తానకంబుగఁ జంద్రకళావృ♦త్తంబు కవు ల్విరచించిరన్
వీనులార మనోజ్ఞపదంబుల్ ♦ పేర్చి కపర్దివిరామ మై
కాన వచ్చి రసస్తజజంబుల్ ♦ గంబు దనర్చి కళిందజా
మానినీరమణ స్తవగాథా ♦ మానితరత్నములం దగున్.

భూతిలకము ౧౯-౧౮౬౦౩౯

∪ | | భ ∪ | | భ ∪ | ∪ ర | | ∪ స | ∪ | జ | ∪ | జ ∪ గము.

భారసజాగగణంబులుం బఱ♦వంగ భానువిరామవి
స్ఫారత భూతిలకంబు పాండవ♦పక్ష దైవతవృష్ణి మిం
పార ధరిత్రికిఁ దెచ్చినట్టిమ♦హాత్మ యంచుఁ గవీశ్వరుల్
చారుపదంబులు గూర్చి చెప్పిన ♦ శ్రావ్య మా వినువారికిన్.

కవికంఠభూషణము ౧౯-౧౩౭౯౦౦

| | ∪ స | ∪ | జ | | ∪ స | | ∪ స | | ∪ స | ∪ | జ ∪ గ.

నవరత్నవిశ్రమము♦నన్ సజసాసజగంబులన్ గవుల్
గవికంఠభూషణము♦గా రచియింతురు మాటిమాటికి
శ్రవణిల్లుకబ్బమున ♦ నందకపాణి నుపేంద్రు రుక్మిణీ
ధవు సత్కథాసుధలఁ ♦ దత్పరు లై[1]న మహాత్ము లట్లుగాన్.

XX వ. వింశతిచ్ఛందం బగుకృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదేసియక్షరంబు ౧౦౪౮౫౭౬ వృత్తములు వుట్టె నందు:—

మత్తేభవిక్రీడిత ౨౦-౨౯౮౬౭౬

| | ∪ స ∪ | | భ ∪ | ∪ ర | | | న ∪ ∪ ∪ మ | ∪ ∪ య | ∪ వ గణః

మనువిశ్రాంతిని సభ్రనమ్యవములన్ ♦ మత్తేభవిక్రీడితా
హ్వాను వృత్తంబు చెలంగె మానవతులా♦రా వీఁడె యేతెంచె భ
క్తిని గాత్యాయనిఁ గొల్చునాఁడు యమునా♦తీరంబునం బొంది వే
డ్కను మాచీరలు దోఁచుకొన్న వెడదొం♦గం జూచినారా యనన్.

---

1 తనరారునట్లుగాన్.

ఉత్పలమాల ౨౦-౩౫౫౭౯౯

U I I భ U I U ర I I I న U I I భ U I I భ U I U ర I U వగణము.

పేరిన నేయిదుగ్ధములు ♦ పెర్గను మీఁగడయుం స్సదా వ్రజా
గారము సొచ్చి త్రాగి వెస♦గంతులు వైచుమురారి నెంచఁ గా
ధారుణి రూఢి కెక్కునవ♦తారవిరామముచే లసద్భరగ్
భారలగంబులుం గలయఁ♦బల్కిన నుత్పలమాల చెన్నగున్.

అంబురుహము ౨౦-౩౭౨౧౫౧

U I I భ U I I భ U I I భ U I I భ U I U ర I I U స I U వగము

చారుతమాలదళాసితవర్ణునిఁ ♦ జక్రహస్తుసనాతను
ద్వారితకంసముఖక్షితిపాలకు ♦ నందనందను నవ్యయుంగ్
శూరకులోద్భవుఁ గైటభభేదిని ♦ జోలి చేసి నుతింప భా
భారసవంబులు విశ్వవిరామముఁ ♦ బల్కు నంబురుహం బగున్.

ఖచరప్లుతము ౨౦-౩౭౩౧౭౬

I I I న U I I భ U I I భ U U U మ I I U స I I U స I U వగ.

యమునలోఁ జొర నోడినవానా ♦ ప్రాకృతజంతువులం బ్రమో
దమునఁ బ్రోచుట కై కలఁచంగా ♦ దర్పమునం జనుదెంచి ఘో
రముగఁ బుట్టినకాళియుఁ సంహా♦రం బొనరించినకృష్ణ య
*ర్యమవిరామముతోడ నభామ్నస్వల్ ♦ రాజిలనౌ ఖచరప్లుతన్.

ప్రభాకలిత ౨౦-౩౭౨౦౭౯

I I I న I U I జ I U I జ U I I భ U I U ర I I U స I U వగము.

వళి పదమూఁడవయక్కరంబుగ♦వాసి కెక్కు నజాభరే
ఫలు సలగంబు లమర్చి సొం పొద♦వం బ్రభాకలితాఖ్య మై
చెలు వగువృత్తమునందు సత్కవి♦శేఖరు ల్వినుతింతు రా
జలనిధిమీఁదను బవ్వళించిన♦జాంబవత్యధిపాలునిన్.

XXI వ. ఏకవింశతిచ్ఛందంబగు ప్రకృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదియొక్క యక్ష రంబులై ౨౦౯౭౧౫౨ వృత్తంబులు పుట్టె నందు:—

---

* ర్యమవిరామముతోడ నభామ్న♦స్వల్వేలయుంగ్ (పూ. ము.) ఇందు యతి తప్పినది; ర్యమవిరామముతోడ నభామ్నస్వల్ ♦ రాజిలనౌ (ప. ఓ. పె.)ఇందు గణము తప్పినది.

చంపకమాల ౨౧-౭౧౧౬౦౦

| | | న | U | జ U | | భ | U | జ | U | జ | U | జ U | U ర.

చపలమనీషతోఁడ నొక ♦ సంయమి వే మొఱ వెట్టుచుండఁగాఁ
గృపను దదీయపుత్త్రుఁ బ్రతి♦కించిన మేటివిభుండ వంచు నిన్
సపరిగణంబుతో నజభ♦జాజలు రేఫయుఁ గూర్చి సత్కవుల్
త్రిపురవిభేదనాఖ్యవిర♦తిం దగఁ జంపకమాలఁ గొల్తు రా.

వనమంజరి ౨౧-౭౪౪౩౦౪

| | | న | U | జ | U | జ | U | జ | U | జ U | | భ U | U ర.

మనువిరతు ల్నజజాజభర ల్వన♦మంజరిం గవిశేఖరుల్
దనరఁగ నాజయుఁడు న్విజయుం డను ♦ ద్వారపాలకు లిర్వురు
న్సనకునిశాపము దాఁకి నిశాటు ల♦నంగఁ బుట్టి సుపర్వులన్
జెనకినవాండ్రను జంపినకోలనృ♦సింహుని న్వినుతింతు రా.

*స్రగ్ధర ౨౧-౩౦౨౯౯౩

UUUమ U | U ర U | | భ | | | న | UU య | UU య | UU య.

మానొందున్ స్రగ్ధరాఖ్యన్ ♦ మరభనయయయల్ ♦ మత్తనాగాష్టవిశ్రా
మానూనప్రాప్తులైనన్ ♦ హరిముఖదివిజుల్ ♦ యాతుధానవ్రజంబుల్
సానందాసక్తితోఁ దో♦యధికడ నమృతం ♦ బారగింపంగ నచ్చో
మానిన్యాకారతన్ సం♦మ్మదమువొదలుఁ బ♦ద్మాధవానందపుత్త్రా!

లాటీవిటము ౨౧-౩౯౪౯౭౨

| | U స | | U స | | U స | | U స UUU మ UU | త | UUయ.

సగణంబులు నాల్గిట మత్యలవి♦శ్వవిశ్రాంతి న్లాటీవిటవృత్తం
బగు నంచుఁ గవీంద్రులు గొల్తురు సం♦మ్యక్ప్రీతి న్యాచించి యథేచ్ఛం
దగు నేర్పున మూఁడు పదంబులుగాఁ ♦ త్రైలోక్యంబు [1]గ్లొల్చి సురారుల్
వొగలం బలిదానవుఁ ద్రొక్కినయా♦పొట్టిం దిట్ట న్వామనుఁ గృష్ణున్.

మణిమాల ౨౧-౯౬౫౩౫౬

| | U స | U | జ | | U స | U | జ | | U స | U | జ | | U స.

అజహాత్ప్రయోదధిఘృతంబు ♦ లమ్ముచు మురారిఁ బాడి రెలమిన్
వజుఁగాఁ దదీయచరణా త్త♦నవ్యహృదయారవింద లగుచు

* ఇది (పూ.ము)ల లో లేదు. (ప) లో ఉన్నది. 1 (పూ. ము.)లలో-గొఁ గళూరుల్.

స్వ్రజసుందరీజనము లొక్క-నాఁడు మణిమాలయందుఁ బొసఁగ
స్రజము ల్త్రివారము సముం బినాకివిరమంబు పొందు దనరన్.

కరిబృంహితము ౨౧-౭౮౬౨౭౨౮౧

U I I భ I I I న U I I భ I I I న U I I భ I I I న U I U ర.

మూఁడు భనములు రేఫమును బదు మూఁట విరతియుఁ సొంపుగాఁ
గూడుకొనఁ గరిబృంహితము సమకూర్చి వసుమతి మండలా
పీడ మనుకరిబృంహితరవము వెల్లుగఁ బలుకుచుండఁగాఁ
గోడిగపు[1]చిననాఁడు శకటునిఁ గూల్చినహరి నుతించెదన్.

కనకలత ౨౧-౧౦౪౮౫౭౬

I I I న I I I న I I I న I I I న I I I న I I I న I I U స.

జవమున భగభగ యనుచు వ్రజజనములఁ బొదవినం
దవశిఖి నుడిపినమధుమథ నరకదమన యని పే
లవముగఁ బలుమఱు నిరువది లఘువులు గము పదుమూఁ
డవయెడ విరతిఁ బొసఁగిన బెడఁ గడరుఁ గనకలతన్.

వ. ద్వావింశచ్ఛందం బగునాకృతియందుఁ బ్రతిపాదంబున కిరువదిరెండేసి యక్షరం
బులై ౪౧౯౪౩౦౪ వృత్తములు పుట్టె నందు:—

మహాస్రగ్ధర ౨౨-౬౦౫౯౭౭

I I U స U U I త U U I త I I I న I I U స U I U ర U I U ర U గ.

స్తతనస్రాగ ల్విరించాష్టవిరతులు మహాస్రగ్ధరం జెప్ప నొప్పున్
గ్రతువిఘ్నుం బాపహిల్లం బ్రమదమున వ్రజవ్రాతదత్తాన్న మెల్లన్
క్షితిభృద్రూపంబున న్మెక్కిన రుష నమరాగ్రేసరుం డంప మ్రబ్బుల్
ధృతిమైఁ బాల్పానఁ [2]గూల్పన్ దివిరి కరుణతో [3]ధేనువృద్ధ్యద్రి మోఁచెన్.

భద్రకము ౨౨-౧౯౩౦౭౧౧

U I I భ U I U ర I I I న U I U ర I I I న U I U ర I I I న U గ.

భంబు రనత్రయంబు గము నొంది భానుయతి భద్రకంబు దనరున్
బంబినపిల్లగోల కరయుంగ్మ పాదములఁ బట్టి యూఁది పశువ
ర్గంబు నరణ్యమధ్యమథరిత్రిఁ గాచుసమయంబున న్వమున తీ
రంబున గొల్లలం గలసి యోగిరంబు దినెఁ గృష్ణుఁ డంచుఁ బలుకన్.

1 చిననాడుటకుసల. (పె). 2 గూల్పన్ (ఓ); గూల్యన్ (ప) గుర్వన్ (పూ. ము). 3 ధేనువర్ధాద్రి (పూ.ము).

మానిని ౨౨-౧౭౯౭౫౫౯

U I I భ U I I భ U I I భ U I I భ U I I భ U I I భ U I I భ U గ.

రాజిలు సప్తభము ల్గము విశ్వవి♦రామము మానినియందు భర
ద్వాజముఖప్రమునీశ్వరు లందఱు ♦ దైత్యగురుర్ భృగువాక్యమునర్
రా జలనాయకతల్పుని దైవత♦రాజు నజస్రము గొల్తురు వి
భ్రాజితమోక్షము చేకుఱఁ బుణ్యధ♦రాస్థలి నంచు వచించుటచేన్.

విచికిలిత ౨౨-౨౦౯౭౧౫౨

I I I న I I I న I I I న I I I న I I I న I I I న I I I న U గ.

ప్రవిలయసమయమునను బద♦పడి జలనిధినడుమ స
ద్భువనములు కడుపున నిడుక ♦ భుజగపతిశయనముపై
నవిరళమతిఁ గురుకువరదుఁ ♦ డని విచికిలితఁ బదుమూఁ
డవయెడ వడి యిరువదియొక♦లఘువు గము బలుక నగున్.

తురగము ౨౨-౧౪౯౦౯౪౪

I I I న I I I న I I I న I I I న I I U స I U I జ I U I జ U గ.

ననననసజజగలు తిథివిరమ♦ణం బగు స్తురగంబునర్
గనలుచు నగరముపయి విడిసిన ♦ గాంచి తా నొకరుం డెదు
ర్కొని దవులకుఁ గొని చని గిరిగుహఁ ♦ గూర్కొనాముచికుందుచే
తను యవనునిఁ బొరిగొని తని వసు♦ధ న్గణింతురు భూసురుల్.

[1]మద్రకము ౨౨-౧౯౪౭౦౯౫

U I I భ U I U ర I I I న U I U ర I I U స I I U స I I I న U గ.

అధ్వమునందు నడ్డమయి వా♦హనాకృతి నున్న బకాసురు మహా
సాధ్వసదు న్విజార్భకవినా♦శనక్షము వక్త్రముఁ జొచ్చి సురలున్
బ్రాధ్వగు లైనుతింపఁగఁ దదీ♦యదేహము వెళ్లినఁ గృష్ణునుతి న
క్రధ్వజమద్విరామము భర♦న్రసానగలుం దగుమద్రకమునన్.

XXIII వ. త్రయోవింశతిచ్ఛందం బగు వికృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదిమూఁ
డక్షరంబులై ౮౩౮౮౬౦౮ వృత్తంబులు పుట్టె నందు:—

---

1 ఇది (ప) లో మహాస్రగ్ధర తర్వాత ఉన్నది.

కవిరాజవిరాజితము ౨౩-౩౫౯౫౧౨౦

I I I న I U I జ I U I జ I U I జ I U I జ I U I జ I U I జ I U వగణము.

కలయఁగ నొక్క న•కారము నాఱుజ•కారములు న్వము • గాటముగా
నలరినచో ద్విర•దాచలశైలము • లై త్రివిరామము • లంది నిర
ర్గళకవిరాజవి•రాజితవృత్తము • రాణ జనార్దన రమ్యకథా
వళులఁ గవీశులు • వర్ణన సేయఁగ • వ్రాలు నజస్రము • వావిరిగన్.

అశ్వలలిత ౨౩-౩౮౬౧౪౨౪

I I I న I U I జ U I I భ I U I జ U I I భ I U I జ U I I భ I U వగ.

సలలితవిశ్వవిశ్రమము నజభ•జ ల్భజభవంబు లశ్వలలితన్
జెలువుగఁ గూర్చి సత్కృతులు తల్లి • చిన్నిసమయంబునందున నులూ
ఖలమునఁ గట్టి వైచినను నీడ్చు • [1]క న్దరలి మద్దిచెట్లు ధరణిం
గలపినకృష్ణుఁ గీర్తనము సేయఁ • గాఁ దనరు సర్వకాలము ధరన్.

పద్మనాభము ౨౩-౧౪౯౭౯౭

U U I త U U I త U U I త U U I త U U I త U U I త U U I త U U గగము.

వేమాఱు నప్పద్మనాభంబున న్విశ్వ•విశ్రాంతియుం న్సప్తతంబు ల్గగంబున్
గోమాఱుగా దేవరాత్రించరుల్ క్షీర•కూపారమధ్యంబున న్వీఁపుమీఁదన్
బ్రామంగ మంథాచలం బోపికం గచ్ఛ•పస్వామి యై మోచె నీకృష్ణుఁ డంచున్
గామించి విద్వాంసు లెల్ల న్వచింపంగఁ • గ్రాలు న్ధరిత్రి న్సదా మానితం బై.

మత్తాక్రీడ ౨౩-౪౧౯౪౦౪౯

U U U మ U U U మ U U I త I I I న I I I న I I I న I I I న I U వగ.

మత్తాక్రీడాఖ్యం బెంపారు • న్మమతననననవ • మహిత మగుచు ర
త్నాత్తబ్రహ్మాక్రాంతు ల్గ[illegible]ం బై • యమరగ రణమున • నధికబలు మదో
న్మత్తుం జాణూరక్రవ్యాదు • న్మధురవడుమఁ బెడ • మరలి పిడికిటన్
సత్తామాత్రుం డుర్విం గూల్చె • న్సకలవివిషదులు • సమతను బొగడన్.

వ. చతుర్వింశతిచ్ఛందం బగుసంకృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదినాలుగేసియక్షరంబు లై ౧౬౭౭౭౨౧౬ వృత్తంబులు పుట్టె నందు:—

---

1 (ప) లో పాఠము ఇందులకు భిన్నముగానున్నది కాని దానిపై గీతలు గీచియుండుటచే స్పష్టముగాలేదు. మఱికొన్ని తాటాకుపుస్తకములు చూడవలెను.

సరసిజము ౨౪-౮౩౭౮౮౧౯౩

U U U మ U U । త । U U య । । । న । । । న । । । న । । । న । । U స.

సంబంధించు న్మత్త్యలు నానా•సలు దశనిధియతి • సరసిజమునకుఁ
గంబూర న్బృందాటవిలోనం • [1]గవిసికొనినసుర•కరువలిదనుజుఁ
శంబాభీలం బై తగుముష్టిం • జదివినయదుపతి•స్తవములు ననురా
గం బూర న్శోభిల్లఁగఁ గ్రౌంచ•త్కవివరు లభినుతిఁ • గఁ ఱపుదు రవనిన్.

క్రౌంచపదము ౨౪-౪౧౯౩౪౭౯

U । । భ U U U మ । । U స U । । భ । । । న । । । న । । । న । U U య.

పంచమకేశుం డిచ్చినభాస్వ•ద్వరమున మనమున • బవరము గోరన్
వంచనతో బాణాసురుహస్త•వ్రజములు దరిగెను • వడి హరి యంచు
న్బ్రాంచితలీల న్వంకరనంది•ప్రకటితవిరతులు • భమసభనాన్యల్
క్రౌంచపదీవృత్తమ్మునఁ జెన్నా•రఁగఁ బలుకుదు రిల • గవివరు లెల్లన్.

తన్వి ౨౪-౪౧౫౫౩౬౭

U । । భ U U । త । । । న । । U స U । । భ U । । భ । । । న । U U య.

దూడలతోఁ గాపరులను గుహాలో • దొంగిలిదాచినవిధి నదలింపన్
గూడుక తద్రూపము లయి పసులుం • గోపవధూటులు మురిపము నొందన్
బాడి వినోదంబులు సలిపినగో•పాలుఁ డటంచును భతనసభాన్యల్
దాడి గొన న్విశ్వవిరమణముతోఁ • దన్విని జెప్పఁగఁ దనరుఁ గవీంద్రుల్.

అష్టమూర్తి ౨౪-౩౬౧౪౫౨౧

U U U మ । । । న U U । త । । U స U । U ర U । । భ । U । జ । U U య.

శ్రీకృష్ణుం గనకవస్త్రుం • జితతృణావర్తదైత్యు • న్సితకుశేశయనాభుఁ
వైకుంఠు న్వరదు బృందా•వనచరు న్వాసుదేవు • న్వసుమయుం బరముం బ
ద్మాకాంతు న్నిధినిధానా•మలవిరామంబు లొప్ప • న్మనతసర్భజయంబుల్
సోకం జెప్పుదురు విద్వాం•సు లిలలో నష్టమూర్తి•స్ఫ్రుతిభు లన్వృతచర్యల్.

వ. పంచవింశతిచ్ఛందం బగు నతికృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదియైదేసి యక్షరంబు లై ౩౩౫౫౪౪౩౨ వృత్తంబులు పుట్టె నందు:—

బంధురము ౨౫-౧౪౩౬౮౭౬౮

। । । న । । । న । । । న । । । న । । U స U । । భ U । । భ U । । భ U గ.

సౌరిది ననననసభభభగములతో • షోడశసంఖ్యావిరామముతో
బరువడి దినదినమును బుధజను లీ•బంధురవృత్తమునందు నుతిం

1 గవను (ప).

తురు హిమకరకుసుమము నొసటను గ్రన్న న్ఫణిహారయుం దాల్చినయా
దొరజడలనడుమనిలిచిన తెలుపుం ♦ దూకొనువాఁగుకుఁ దండ్రి యనన్.

భాస్కరవిలసితము ౨౫-౮౩౮౧౩౧౧

∪ I I భ I I I న I ∪ I జ I ∪ ∪ య ∪ I I భ I I I న I I I న I I ∪ స ∪ గ.

చెల్లెలి విజయున కిచ్చినవానిం ♦ జేరెడుపృథుకములు దినినవానిన్
గొల్లతలను వలపించినవానిం ♦ గొల్లతుఁ గొడు కనఁ బరఁగినవానిన్
మల్లుర రణమునఁ జంపినవాని ♦ న్భుజగయభనసగలు పదుమూఁటన్
బల్లిద మగువిరమంబు దలిర్ప ♦ న్భాస్కరవిలసితములు గొనియాడున్.

ధరణిధరగతి ౨౫-౧౬౭౭౭౨౧౬

I I I న I I I న I I I న I I I న I I I న I I I న I I I న I I I న ∪ గ.

వసునములు గము ♦ వసువసుయతులు ♦ వల నగు ధరణిధరగతిన్
గస రొదవి సుడి♦కరువలిపగిదిఁ ♦ గదసి యదుశిశుచయముతో
*మసలెడునెడ ముర♦మథన నినుఁ గొని ♦ మదిని నలరుచు నెగసి యా
కసమున నెగయఁ♦గ శకటదనుజు♦ఁడుఁ గలిపితి వని పలుకన్.

వ. షడ్వింశతిచ్ఛందం బగునుత్కృతియందుఁ బ్రతిపాదంబునకు నిరువదాఱేసి యక్షరంబు లై ౬౭౧౦౮౮౬౪ వృత్తంబులు పుట్టె నందు:—

భుజంగవిజృంభిత ౨౬-౨౩౮౫౪౮౮౪

∪∪∪ మ ∪∪∪ మ ∪∪ I త I I I న I I I న I I I న ∪ I ∪ ర I I ∪ స I ∪ వ గ.

వ్రాలు న్రత్నేశానక్రాంతు♦ల్వహి మమతననసరస♦వల్ భుజంగవిజృంభితన్
గాళిందీయోషం బెండ్లాడ ♦ న్ఖరదనుజుఁ దునిమెను శి♦ఖావలాంచితపింఛమున్
మౌళిం దాల్చె న్బండిం ద్రోచె ♦ న్మఱఁదికి రథముఁ గడపె♦[1]మద్దిచెట్టులు రెండు ని
ర్మూలించెద్దాలంబుల్గాల్చెన్ ♦ముగుదలు భ్రమయమురళి♦మ్రోయఁ జేసెవిభుండనన్.

వరాహము ౨౬-౩౨౮౮౬౦౧

∪∪∪ మ I I I న I I I న I I I న I I I న I I I న I I I న I I ∪ స ∪∪ గ గ.

రాజిల్లు న్గశకుధరవి♦రతులు మగణ♦రసనసగగలు వరాహాఖ్యన్
జేజే లందఱు పొగడ ను♦చితుఁ డని తలఁ♦చి భృగువు పలుకఁగ నిత్యంబున్
తేజశ్శ్రీ పెరుగఁగ మది♦[2]దృఢముగ నిడి♦తిమురుచుఁ గొలిచిరి దాశార్హున్
రాజీవాక్షుని నరహరి♦రవికులవరు♦రఘుపతి బలసహజున్ గృష్ణున్.

---

* ఇచ్చట గణభంగము. 1 మద్దిచెట్టులఁగూలిచెన్, దాలంబుల్గాల్చె న్వేగన్♦ముగ్ధలు భ్రమయఁగను♦మురళిదాలిచెన్ సువిభుండనన్. (పూ ము). 2 ధృవముగ (ప).

మంగళమహాశ్రీ ౨౬-౧౫౬౫౭౮౩౫

∪।।భ।∪।జ।।∪స।।।న∪।।భ।∪।జ।।∪స।।।న∪∪గగము.

పొత్తు లెడఁబాయఁటను♦బోరుసమయంబునను ♦ బొంగుచుఁ గురూద్వహుల నెల్లన్
దుత్తుమురు సేయఁగఁ గు♦దుర్చును మనీష నది♦దుష్టసమరావనిఁ గిరీటి
క్షత్త్రకు భజన్నభజ♦సానగలు మణ్యజుల ♦ శ్రాంతులును మంగళమహాశ్రీ
వృత్తములఁ జెన్నలర ♦ నిచ్చిరి సువాసినులు ♦ నిం పడర మంగళమహార్తుల్.

క. పొందుగ నిరువదియాఱగు, ఛందములం దుదయ మైన♦సమవృత్తము లా
నందమునఁ గవులు పొగడెదు, కందువల వచించినాఁడఁ ♦ గామెపలీశా. 178

వ. ఇవి సమవృత్తలక్షణంబు లింక ముఖ్యగౌణవృత్తలక్షణంబు లెఱింగించెద. 179

ముఖ్యగౌణవృత్తలక్షణము.

సీ. సమవృత్తపఙ్క్తి-స్వ♦స్థానార్ధసమములు స్వస్థానవిషమాఖ్యఁ ♦ జనునవియును
బృథివిపై సమవృత్త♦భేదంబు లీమూఁటి కక్షరంబులు సమం ♦ బన్నికాళ్ల
నివి వృత్తముఖ్యంబు ♦ లిఁకఁ బరస్థానార్ధసమవృత్తములు పర♦స్థానవిషమ
సంజ్ఞలఁ బద్యము♦ల్సర్వపరస్థానవిషమంబులును నివి ♦ విషమవృత్త

తే. భేదములు వీనినాలుగు♦పాదములను, సమముగాఁ జూపడవు వర్ణ♦సంఖ్య లెచ్చు
కడమ లై యుండు నీమూఁటి♦గౌణవృత్త, పద్యములటంద్రు శ్రీకామె♦పల్లినిలయ

సమవృత్తవివేకము.

గీ. జగతి సమవృత్త మెన్నవ♦ఛందమునను, సంభవము నొందె నన్ని య♦క్షరము లమర
బదపదంబున హెచ్చును♦గొదువ గాక, బ్రాసములు విరామంబులుఁ ♦ బరిఢవింప. 18

స్వస్థానార్ధసమవివేకము.

ఆ. అక్షరములు సమము♦లయ్యె స్వస్థానార్ధ, సమములందు నాల్గు♦చరణములను
విషమపదము లొక్క♦విధముగణంబులు, సమపదంబు లొక్క♦పరిగణములు. 1

క. సగ మొక్కవిధంబునఁ బెఱ, సగ మొక్క తెఱంగు గాఁగ ♦ సమకూర్పఁదగున్
జగతి నొకకా లొకకరణి, నొగి మూఁడుపదంబు లొక్క♦యోజం దనరున్. 1

తే. సాధుకవికృతగ్రంథసం♦జాత మెల్లఁ, వెదకి సకలోపజాతుల♦విచ్చలవిడిఁ
గాళిదాసుఁడు రఘువంశ♦కావ్యమునను, జెలఁగి రెండవసర్గలోఁ ♦ జెప్పినాఁడు. 1

వ. అటు గాన స్వస్థానార్ధసమవృత్తంబులం దుపజాతి యనువృత్తము.

ఉపజాతివృత్తము.

ఈపాటితో జేసుల ♦ నింద్రవజ్రం, బుపేంద్రవజ్రాహ్వయ ♦ మున్విసర్గం
దాపించినంతం గరు♦ణాసముద్రా, జపిష్ఠలోలా యుపజాతి యయ్యెన్.

వ. ఇది పదునొకండవ త్రిష్టుప్ఛందంబునందలి యింద్రవజ్రాచ్ఛాయను బేసిపాదాలును నుపేంద్రవజ్రాఛాయను సరిపాదాలును నడుచును. [1]దీనిపేరే నిశి. 187

మఱియు, వ్యత్యస్తోపజాతి

తలంబులై బేసి జ♦తజ్జగంబుల్, చాలొప్పసర్గందత♦జల్గగంబుఁ
జలంబుతోనిట్లు ♦ సాగినంతఁ, వాలారు వ్యత్యస్తము ♦ వాసుదేవా! 188

వ. ఇది ఉపేంద్రవజ్రచ్ఛాయను బేసిపాదములను, ఇంద్రవజ్రచ్ఛాయను సరిపాదములును నడుచును. మఱియు, 189

సమోపజాతి.

తాపింఛనీలాంగుఁ బృ♦దావనతల్పుఁ, గోపాలబాలు న్రవి♦కోటితేజుఁ
గృపాసముద్రు న్నుతి♦యించెద న్మత్ప్రయోధిఁ గాంక్షించి స♦మోపజాతిన్. 190

వ. ఇంద్రవజ్రాఛాయను మొదలిరెండు పాదములను నుపేంద్రవజ్రాఛాయను గడమ రెండుపాదములను నడుచును. మఱియు, 191

వ్యత్యస్తసమోపజాతి

తపంబుచేఁ గొల్తు వి♦ధాతృతాతఁ, గపాలికోదండవి♦ఖండనాఖ్యుఁ
గోపీభుజంగుఁ ధృత♦గోత్రు సన్మో, క్షోపాయు వ్యత్యస్త స♦మోపజాతిన్. 192

వ. ఇది యుపేంద్రవజ్రాచ్ఛాయను మొదలిరెండు పాదములును నింద్రవజ్రాచ్ఛాయను గడమ రెండుపాదములను నడుచును. మఱియు, 193

వైపరీత్యోపజాతి.

తాజ ల్గగంబొంట జ♦తజ్జగంబుల్, గజిక్కన మ్మూఁటను♦గంతువేయుఁ
వ్రజాంగనావల్లభ♦వైపరీత్యో,పజాతివృత్తంబు స♦భం జెలంగున్. 194

వ. ఇది యింద్రవజ్రాఛాయను మొదలిచరణమున నుపేంద్రవజ్రాఛాయను గడమ మూఁడుచరణములును నడుచును. దీనిపేరే[2]వాతాంగియు, మఱియుఁ నీవృత్తమున నే యింద్రవజ్రాచ్ఛాయను ఏదైన నొకచరణమును నుపేంద్రవజ్రాచ్ఛాయను ఏవైన మూఁడుచరణములును జెప్పినను తప్పులేదు. మఱియును, 195

ఉపచిత్ర.

భిదురంచిససావలు ♦ బేసులఁ, గాదిలి భాభగ♦గంబులు సర్లఁ
గుదురై రసికస్తుతి♦గూడినఁ, శ్రీదయితా యుప♦చిత్ర చెలంగున్. 196

---

1 ఈవాక్యము పూ. ము. లలో లేదు.

2 వాగాంగిని (పూ. ము); వారాంగి ముందు వచ్చును. (చూ. ఆ. 4. 207).

వ. ఇది త్రిష్టుప్ఛందమునందలి వృత్తచ్ఛాయను జేసిపాదములను దోదకవృత్తచ్ఛాయను సరిపాదములను నడుచును. మఱియు, 197

నారీనుతము.

పేరెంబు ల్వారోరి జేసి న్సతాగా, సారంబు సర్గక్ దత జ ల్గగంబుక్
ధీరోదాత్తుల్ సన్నుతింపక్ ధరిత్రిక్, నారీనుతం బయ్యె జనార్దనాఖ్యా. 198

వ. ఇది పదునొకొంటఁద్రిష్టుప్ఛందస్సునందలి శాలినీవృత్తచ్ఛాయను జేసిపాదములును నింద్రవజ్రాచ్ఛాయను సరిపాదములును నడుచును. మఱియు, 199

అజితప్రతాపము.

జలజాక్ష! జేసుల సజల్ ససలుక్, బలుమఱుక్ సరి నభజ్ర లొందఁగా
జలజోద్భవాబ్జవిశాలయతుల్, దళము లైన యజితప్రతాపమా. 200

వ. ఇది పండ్రెండవ జగతీచ్ఛందస్సునందలి ప్రమితాక్షరవృత్తచ్ఛాయను సరిపాదములను బ్రియంవదావృత్తచ్ఛాయను జేసిపాదములను నడుచును. మఱియు, 201

రతిప్రియము.

జేసి న్మజ్జరగలు పేర్చి సర్గ జంబుక్, భసల్జగల్గదిసిన పాదబద్ధ మై
యాఁసామోద్భవచతురాస్యవిశ్రమఖ్యాతి సన్నుతింపఁదగు రతిప్రియం బనన్. 20

వ. ఇది పదుమూఁడవ అతిజగతీచ్ఛందస్సునందలి ప్రహర్షిణీవృత్తచ్ఛాయను జేసిపాదములును రుచిరవృత్తచ్ఛాయను సరిపాదములును నడుచును. 20

ఇది స్వస్థానార్ధ సమవృత్తలక్షణం బింక స్వస్థానవిషమవృత్తంబు లెట్టి వనిన:—

స్వస్థానవిషమవృత్తవివేకము.

ఆ. చరణములను వర్ణసంజ్ఞలు దప్పక, నాల్గుపాదములగణములు నాల్గు
విధము లై చెలంగువృత్తముల్ స్వస్థాన, విషమవృత్తసంఖ్య వెలయుచుండు. 2

ధరణి.

రసపై సచతుష్కము రారసలుక్, నాససల్ మాససల్ నాటిన న్మణితా
పసనగరసపరిపక్వయతు, ల్రాసొం పారు న్వాలాయముగా ధరణుల్. 2

వ. ఇది జగతీచ్ఛందస్సునందలి తోటకవృత్తచ్ఛాయను మొదటిపాదమునను గడ మూఁడుచరణములును గవికల్పితము లై నడుచును. మఱియు, 2

వారాంగి.

తాజ ల్గయుగ్మంబు జతజ్గగంబుల్, తజాగగంబుల్ మభతల్లగంబుల్
రాజిల్లు నిభేంద్రవిరామయుక్తిక్, వాజిగ్రీవా హరివారాంగి దగున్. 2

వ. ఇది యింద్రవజ్రాచ్ఛాయను మొదటిచరణమునను నుపేంద్రవజ్రాచ్ఛాయను రెం
డవచరణమునను గీతాలంబనవృత్తచ్ఛాయను మూఁడవచరణమునను వాతోర్మివృత్త
చ్ఛాయను నాలవచరణమునను నడుచును. మఱియు, 208

అంగజాస్త్రము.

రంగు భమస్గల్ ♦ గ్రాలు మసజ్గల్, పొంగై మన్యగ♦ము ల్రజర్గ లో
ప్పంగా నార్త♦వగిరివ త్రైతే, నంగజాస్త్రవృత్త ♦ మందగించున్. 209

వ. ఇది రుగ్మవతీఛాయను మొదలిచరణమునను శుద్ధవిరాటిచ్ఛాయను రెండవచరణము
నను పణవచ్ఛాయను మూఁడవచరణమునను మయూరసారిచ్ఛాయను నాల్గవచరణ
మునను నడుచును. మఱియు, 210

నదీప్రఘోషము.

పోలిమై రారరం♦బుల్ జతర్జంబులున్
తలంచఁగా యూయయలున్ ♦ దతర్జలున్
విలాసాచలాష్టేభ♦విశ్రాంతితోడన్
దేలింప నొప్పారు న♦దీప్రఘోషముల్. 211

వ. స్రగ్విణీవృత్తచ్ఛాయను మొదలిచరణమునను వంశస్థచ్ఛాయను రెండవచరణము
నను భుజంగప్రయాతవృత్తచ్ఛాయను మూఁడవచరణమునను ఇంద్రవంశచ్ఛాయను
నాలవచరణమునను నడుచును. 212

ఇది స్వస్థానవిషమవృత్తవివేకం బింకఁ బరస్థానార్ధసమవృత్తవివేకం బెఱింగించెద:—

పరస్థానార్ధసమవృత్తవివేకము.

క. మానుగ సమాంఘ్రు లొకగతిఁ, బూనిక విషమాంఘ్రు లొక్క♦పోలికలిపు లై
హీనాధిక్యములు పరస్థానార్ధసమంబులందు ♦ సమవిషమములన్. 213

మనోహరవృత్తము.

పేరైనతజజ్వలు ♦ బేసియెడన్, సరులన్ సచతుష్కము ♦ సాగిన గం
భీరేభపితామహ♦విశ్రమముల్, పెరుగంగ మనోహర♦వృత్తము తా. 214

వ. ఇది కలితాంతవృత్తచ్ఛాయను బేసిచరణములును దోటకవృత్తచ్ఛాయను సరిచరణ
ములును నడుచును. 215

కేతుమతి.

జత బేసుల న్స♦జనగముల్, భాతి సరిన్ భరే♦ఫనగగంబుల్
యతిశైలసంఖ్య ♦ నమరఁగా, నాతత కేతుమ♦త్యభిధ మొప్పున్. 216

వేగవతి.

సగణత్రయగల్చను బేసిన్, బాగుగ సర్లను భత్రిగగంబుల్
నగవిశ్రమ మందము నొందన్, వేగవతీనుతవృత్తమునందున్. 217

వియోగిని.

ససజల్ గముసాగ బేసులన్, బసస్భ ల్గము భాసిలున్ సరిన్
రసశైలవిరామసంగతిన్, బొసఁగు న్వోగిని భూరమాధిపా. 218

పరావతి

ఓలి రజ్రజాంతగంబులుంచి బేసులం,దులన్ జరజ్రగంబులుం [1]గుదుర్పరింపన్
గ్రాలుచు న్నిధానదిగ్విరామ మొప్పఁగా,నిలం బరావతీసువృత్తమింపుగాంచున్.

ధృతమధ్య.

బారిగ బేసుల భాభగగంబుల్, సరుల నజాయలు సాగఁగమే ల
య్యారె శిలోచ్ఛయ హస్తివిరామో, [2]దారత నొప్పును దా ధృతమధ్యన్. 22

వ. ఇది దోదకవృత్తచ్ఛాయను బేసిచరణములును తోదకవృత్తచ్ఛాయను సరిచరణములును నడుచును. 22

ఇది పరస్థానార్ధసమవృత్తవివేకం బింకఁ బరస్థానవిషమవృత్తవివేకంబెఱింగించెద:—

పరస్థానవిషమవృత్తవివేకము.

క. దానవహార యొకచరణం, బైనను రెండడుగు లైన నక్షరగణసం
ధానములను బెఱతెఱ వగు, వీనికిఁ బేరు పరదేశవిషమము లయ్యెన్. 2

శరభక్రీడ.

ఘనాదిత్యక్రాంతి న్యమనసరగ ల్మూఁడుకాళ్లన్
గనద్ధాత్రుక్రాంతి న్మభసయజగద్వంద్వ మొందన్
దనర్పంగాఁ బౌరాణికకథలదాశార్హ్య వాక్రు
వ్వ నర్హుం బై చెన్నారు వనిశరభక్రీడసంజ్ఞన్. [3] 2

వ. ఇది చంద్రశ్రీఛాయను బ్రథమచరణమునను విశాలచ్ఛాయను మూఁడుచరణములను నడుచును.

---

1 గుదిరింపఁగా (పూ. ము.) ఛందోభంగము. 2 ఈచరణము రెండవచరణమువలెలేదు. అన్ని ప్రతులందును ఇది ఇట్లే ఉన్నది. 3 ఇందు నాలుగు చరణములు చంద్రశ్రీఛాయనే ఉన్నవి. రెండవచరణము గనద్ధామక్రాంతిన్మభనయజగద్వంద్వ మొందన్ (పూ. ము).

శ్రీరమణము.

ఆది భమస్గల్గా త్రిన నాపై, గాదిలి భాభగ♦గంబులు మూఁటన్
బాదుకొనం గవి♦పల్కినచో ల,క్ష్మీదయితా ధర♦శ్రీరమణం బౌ. 225

వ. ఇది రుక్మవతీఛాయను దొలిచరణమును, దోదకచ్ఛాయను మూఁడుచరణములును నడుచును. 226

రథగమనమనోహారము.

ప్రథితనయుంగర్లజ♦గంబులుంబొసంగం,బ్రథమతృతీయచతుర్థ♦పాదముల్వాచింపన్
విధిదశయతు లొండి♦వింతగానజార్యల్,రథగమనమనోహా♦రం బగున్ ధరిత్రిన్.

ఇది పరస్థానవిషమవృత్తవివేకం బింక సర్వపరస్థానవిషమవృత్తవివేకం బెట్టి దనిన:—

సర్వపరస్థానవిషమవృత్తవివేకము

క. ఉర్విని నాలుగుపదములఁ, బర్వినగణములను వర్ణ ♦ పఙ్క్తిగణనయున్
సర్వము విపరీతం బగు, సర్వపరస్థానవిషమ♦సంజ్ఞలను హరీ. 228

వీణారచనము.

దారిం దయసాగ ల్మఱితజ్ఞ భగాలు, న్సారించి తజ న్భసలు భ♦నాజనగంబుల్
జేర న్మణిదిగ్దశశశి♦శేఖరవళి వీ,ణారచన ధరఁ జెలఁగును ♦ నారదవినుతా. 229

[1]ఉద్ధతము.

అరుదార ను♦ద్ధత మయ్యె, న్మరి సజయలున్ ♦ నసజ్గలున్
జారుభనజగలు ♦ సజ్సలున్, ధర షణ్మహీధ్రగజ ♦ ధాతృయతిన్. 230

మధుర.

వెసమధురాఖ్యము ♦ విన్నజారగల్ నా
రసలగములు మీద ♦ రాగనమ్యాయల్
నసజజజగ లొందన్ ♦ దంతిరత్నాజది[2]
కృ)సరవిరమంబుజెంది♦రసందనరారజా! 231

వ. ఇది ప్రభాతచ్ఛాయను మొదటిచరణమునను, అపరాజితచ్ఛాయను రెండవచరణమునను,మాలినీఛాయను మూఁడవచరణమునను నడుచును. నాలవచరణముకవికల్పితము.

మణిదీపిక.

గురుపితామహముఖ్యులఁ గినిసి ♦ ఘోరరణములోఁ
జెరలిచె నరుఁ డని పలుక రత్న♦దీపిక ల్దనరును న

1 ఉద్ధతము (పూ. ము). 2 ఛందోభంగము-చివరగణము యగణమై యుండవలెను

క్షరనభభ్నభస ల్ననాసజ•కారభసలు నభర్సనసనసలు
న్భరసజాగలు భూపతు ల్విన•భానువిశ్రమయుక్తితోన్. 233

ఉ. ఈసమవృత్తరాజి నుద•యించువిరామములు న్గణంబులుం
బ్రాసము లెల్లఁ దప్పక న•మర్చి వచించిన నైదుత్రోవలై
భాసిలు వృత్తపద్యము ల•పారము లై విషమాహ్వయంబు లై
వాసికి నెక్కు శిష్టజన•పాలన దుష్టనిశాటచాలనా. 234

ఇది పంచవిధవృత్తవివేకం బింక వైతాళీయజాతివృత్తంబు లెఱింగించెద:—

మ. ప్రకటింతు న్ధర దక్షిణాంతికయు నౌ•పచ్ఛాందసంబుం బ్రవ
ర్తక యాపాతలికాపరాంతికలు వై•తాళీయము న్జారుహా
సిక ప్రాచ్యంబు నుదీచ్యవృత్తి యనఁగాఁ • జెన్నారువృత్తంబు లిం
దుకులశ్రేష్ఠ యనేకము ల్గలుగు నం•దుం గొన్ని వాక్రుచ్చెదన్. 235

క. ఖ్యాతిగను రగడలందును, వైతాళీయాఖ్యవృత్త•వారములందున్
బీతాంబరగురువునకు, శ్రీతిగఁ గృతుల న్లఘువులు • రెండేసి యగున్. 236

దక్షిణాంతిక.

ఊరుసాజగ • లుండు జేసులన్, సరులం దూఁకొను • సభ్రవంబులున్
దొర లేడిటఁ • దొమ్మిదింట రా, ధరలోఁ జెన్నగు•దక్షిణాంతికల్. 237

ఔపచ్ఛాందసము.

ఇమిడి సలఘు•లేడు తొమ్మిదింటన్, సమకూఱు న్యతి•షడ్ల రేఫయంబుల్
సమత న్వసుల•సహారేఫయంబుల్, క్షమలో నౌప•చ్ఛాందసంబు మించున్. 238

ప్రవర్తక (వర్తక).

స్థిర జేసి ను•దీచ్యవృత్తియున్, బరఁగు న్సర్ణను • బ్రాచ్యవృత్తియున్
గిరిమణియతి•కీలితంబుగన్, బరముఁ గొల్వఁ బ్ర•వర్తకాఖ్య మా. 239

ఆపాతలిక.

లము లాఱు వలున్భగగంబుల్, లము లెనిమిదిటికడన్భగగంబుల్
క్షమ గిరినవ•శ్రాంతులుం దగున్, బ్రమథితముర యా•పాతలికాఖ్యల్. 240

పరాంతిక.

ఇలవర్తక•వృత్తరీతితోఁ, దుల యై పాదచ•తుష్టయంబులన్
బల్లసినయది • పద్మనాభ చెన్నలరుం గృతులఁ బ•రాంతికాఖ్య చే. 241

వైతాలీయము.

ఋతులఘువులు ♦ రేఫవంబులుఙ్, ధృతవసులఘువులు ♦ రేఫవంబులుఙ్
జత సమకొన ♦ సారసాక్ష పా, లితశుక వైతా♦లీయవృత్తమా. 242

చారుహాసిక.

1ప్రమదమునను ♦ వర్తకాఖ్యవృ, త్తముచందంబున ♦ ధాత్రి సత్కవుల్
సమకూర్చిన♦శార్ఙ్గ కార్ముకా, సమతన్మీఱును ♦ జారుహాసికల్. 243

ప్రాచ్యవృత్తి.

తొలి నేడిటఁ ♦ దొమ్మిదింట శ్రాం, తులు పదునాలుగు♦నూఱు బేసులం
దులఁ బదాఱు♦తొంగలించు వర్ణలి న్మాధవ♦ప్రాచ్యవృత్తి యా. 244

ఉదీచ్యవృత్తి.

తమ కిర వగు♦దక్షిణాంతికా, ఖ్యము తేజంబున ♦ నందగించు మే
లిమికృతులఁ గ♦డింది వేలుపా, తిమురు ద్ధాత్రి ను♦దీచ్యవృత్తికల్. 245

ఇది వైతాలీయజాతివృత్తవివేకం బింక మాలికావృత్తవివేకంబు లెఱింగించెద:—

మాలికావృత్తవివేకము.

తే. మాలికావృత్తము లనంగ ♦ మఱియు నైదు
దనరు నిరువదియాఱు ఛం♦దముల మించి
యల లయగ్రాహి లయవిభా♦తి లయహారి
గదసహజత్రిభంగియుం దండ♦కంబు లనఁగ. 246

క. ముప్పదితొమ్మిదిమాత్రల, ముప్పదియక్కరములపద♦ములయంఘ్రులు నా
ల్గొప్పయతిప్రాసంబులు, గుప్ప లయగ్రాహి యనఁగఁ ♦ గొమ రొందు హరీ. 247

లయగ్రాహి.

ఇం బడరఁగా భజస♦నంబులతుద న్భజస♦నంబులపదంపడి భ♦యంబులు లయగ్రా
హింబరఁగుప్రాసవిర♦మంబునలుమాఱుగుదు♦రంబటు కవీశులు తి♦రంబుగ వచింపన్
నంబరముగా వలసి♦తొంబగలి దానవక♦దంబము సహాయముగఁ♦బంబి త్రిదశు
ల్దుగ్ధాంబునిధి ద్రచ్చి యమృ♦తంబు గొనఁజాలుసమ♦యంబు దొరకించితి ము♦దం
బునముకుందా. 248

క. ముప్పదితొమ్మిదిమాత్రల, ముప్పదినాల్గర్ణముపద♦ముతదంఘ్రులు నా
ల్గొప్ప యతిప్రాసంబులు, గుప్ప లయవిభాతి యనఁగఁ ♦ గొమరొందు హరీ. 249

1 ప్రథమ (పూ. ము.) ప్రాసభంగము.

లయవిభాతి.

పెనిమిటులు భార్యలును♦దనయులను గాంచిరటె♦మనమలర చొద్దతప♦మునసలదశ
స్యం,దనుఁడు మఱికోసలియుఁ♦దనకడుపులోపల భు♦వనము లఖిలంబు నిడు♦కొనిన
కొడుకుస్రా,ముఁననినసనద్వయము♦వెనుకనసగంబులును♦జొనిపియతులుండు నెడ ♦ లన
లుమఱి ప్రాసం,బునిలిపి కవీశ్వరులు♦మును లయవిభాతి నిటు♦నినువినుతి సేయుఁ
దురు♦వనజదళనేత్రా. 250

క. ముప్పదితొమ్మిదిమాత్రలు, ముప్పదియేడర్ణముపద♦ముతదంఘ్రులు నా
ల్గొప్ప యతిప్రాసంబులు, గుప్పిన లయహారి యనఁగఁ ♦ గొమరొందు హరీ. 251

లయహారి.

నగణములుపదునొకడు♦సగణమునుగురువునిడి♦మిగులనలుమఱియతులు♦దగులు లయ
హారిన్, బెగడిశతధృతిపరిప♦రిగతుల మొఱయిడినమ♦హిగిరుషతనువుఁ బొదివి♦నిగిడి
చనియంతన్, నిగమములు గొనివెసను♦జగము లద్రువఁబఱచి యొ♦దిగికడపలిజడధి
ము♦నిగిననభియూతిన్, బెగడుచునొడిసికరిచి♦ తెగఁగొనినతురగగళుఁ♦డగుహరివనఁగ
సుకవు♦లగణులిచెలంగున్. 252

క. ఇవి నేత్రాంబుధిలము మ్ముప్పదినాలుగువర్ణములను ♦ బాదం బగుఁ ద
త్పదచాతుర్థికములచే, నొదవుఁ ద్రిభంగి యనువృత్త ♦ ముర్వరలోనన్. 253

త్రిభంగివృత్తము.

విసువక[1]సుకవులు♦రసఁ బ్రతిపదమున ♦ హసగగమూఁడొకతీరై మఱివేఱైమూఁడొక
తీరై, రసనగణములును♦సభసగములును♦ పొసఁగినషడ్యతిసంగిన్రణితింగింజెల్లుఁద్రి
భంగిన్, మసలెడువ్రజమున♦ముసికిలి మధురతుఁ ♦గసికిసమృద్ధశుభాంగిందగుభంగిఁ
జేరిత్రిభంగిన్, వెసమనిచినవ♦బిసరుహనయనయు♦ని సఫలవేడ్కఁగురింతున్ విన
లింతున్ నిచ్చలుఁ గాంతున్. 254

క. ఇదినియమము లేనిమహా, పథమునఁ గావలసినంత ♦ [2]వక్కాణింపన్
గొదవ లేక నమరు దండక, ముదధీంద్రశయాన తావ♦కోత్తమనుతులన్. 255

దండకము.

విద్వాంసు లెల్లన్ హకారంబె కానీ నకారంబె కానీ సకారంబె కానీ వచి
పం దగున్ముందుగా నిందుఁ గాదేని యాదిం దకారంబు గల్పించి యామీఁ
వెల్లం దకారంబులే మెందుగా నిచ్చకు న్వచ్చునందాఁక నిర్మించి గుర్వంతముం జేసి
న్దండకం బండ్రు భక్తానుయాయీ భుజంగేంద్రశాయీ పయస్తక్రదధ్యాదికస్తేం

1 సుపలురసఁ (పూ. ము). ఛందోభంగము. 2 వఖ్యాణింపన్ (ప); వక్షిణింపన్ (ఓ).

నైర్మల్యతాపింఛగుచ్ఛ చ్ఛవిస్వచ్ఛ మాయూరపింఛావచూడా సదాపూతబృందాటవీ
మధ్యరథ్యాసమారాధ్యతథ్యార్భక క్రీడహేమేక్షణా ఖర్వదోర్గర్వసంభూతస్వరోర్వీర
రాభారనిర్వాహకార్థాంగితక్రోడ చండప్రభామండితానేక మార్తాండకోటిప్రతీకాశ
నానావిధస్తోకలోకేశ వైకుంఠసంవేశ ఘోషాంగనాలోల కాదంబినీనీల గోపాల
బాలా నమస్తే పునస్తే నమః. 256

క. దండిగనేకపదంబున, నుండెడివిక్ నాల్గడుగుల ♦ నుండెడివిక్ వే
దండావన దండకముల, పిండువు దనరారుఁ జండ♦వృష్ట్యాదికముల్. 257

దండకము. ధూర్తు ల్నకారంబులున్రెంటిపై సప్తరేఫంబులుం గూర్చినం జండవృష్ట్యాఖ్య
మయ్యె న్నకారంబులు న్రెంటిపై నష్టరేఫంబులుం గూర్ప నర్ణాఖ్య మయ్యె
న్నకారంబులు న్రెంటిపై రత్నసంఖ్యాకరేఫంబులుం గూర్చిన [1]న్నర్ణవం బయ్యె
నోలి న్నకారంబులు న్రెంటిమీఁదం దశఖ్యాతరేఫంబులుం జెప్పినన్ వ్యాళ
మయ్యె న్నకారంబులు న్రెంటిపైరుద్రసంఖ్యాక రేఫంబులు న్నిల్పజీమూత మయ్యె
న్నకారంబులు న్రెంటిపై నొప్పపండ్రెండురేఫంబులుం జెంది లీలాకరంబయ్యెఁ
బేర్మి న్నకారంబులు న్రెంటిపై మించు పద్మూఁడురేఫంబులు న్నంత నుద్దామ
మయ్యె న్నకారంబులు న్రెంటిపై రూఢిఁ బద్నాల్గురేఫంబుల న్శంఖమన్దండకం
బయ్యె నీరీతితోడ న్నకారంబులు న్రెంటితర్వాత నేడాదిగాఁగారకారంబు లొప్పా
రఁగా నంఘ్రి నొక్కొక్కటెక్కించి కావించినం జండవృష్ట్యాది నానాలసద్దండ
కంబు ల్విసాళించుఁ గాకుండె నాల్గంఘ్రులుం జేయఁగా వచ్చు [2]నీరీతి నేకోన
సాహస్రపర్యంతముంగూర్చి యిచ్ఛావిధింజెప్పఁగావచ్చు గాంతంబుగా రాధికా
జార శ్రీరుక్మిణీమానచోరా సుదంతాసునాథా కళిందాత్మజానాథవాఃకేళికాసక్త
గోపీజనోత్సృష్టవస్త్రాపహారా శుకాస్యోక్తవాక్యామృతాంభోధిచంద్రోదయాసాంద్ర
దేవా నమస్తే పునస్తే నమః. 258

జాత్యుపజాతినామములు.

క. జాతులు నుపజాతులు నన, భూతలమున రెండు భేద♦ములు జాతులలో
జాతులు కందాదిక ముప, జాతులు గీతాదికములు ♦ సరసిజనయనా. 259

సీ. కందభేదము లాఱు ♦ గాక నుత్సాహంబు తరువోజ మధ్యమా♦క్కరలు నైదు
దీపించుమంజరీ♦ద్విపదత్రిపదచతుష్పదపంచపాదిష♦ట్పదవిధములు
తొమ్మిదివిధముల♦తో నొప్పరగడలు కళికలు నుత్కళి♦కలును గూడ
జాతులు నవవిధ♦గీతంబులును సీసనప్తకంబును నుప♦జాతు లయ్యె

1 న్నర్ణ్వవం (పూ.ము.). 2 నీతీరు (ప).

తే. ననుచు నన్నయభట్టు భీమనయుఁ బెద్ద
సచివుఁడును మూర్తి తాత[1]నొజ్జలు ననంత
మంత్రియునుఁ దిమ్మరాజు నిమ్మాడిక్కఁ జెప్పి
రందముగఁ దాము చేసినఛందములను. 260

జాత్యుపజాతినిరూపణము.

క. గురులఘువులలో నెయ్యది
మురసంహార ప్రథమపాదముఖమున నిలిచెన్
ధర నుపజాతులు దక్కఁగఁ
బరఁగ నిలుచు నవియె నాల్గుపదముల మొదలన్. 261

మ. ధరణిన్ జాతుల కాదివర్ణ మొకఁడే తప్పంగరా దెల్లెడన్
హరి తజ్జాతిగణంబులైన సరి యిట్టట్లైనఁ గావచ్చు మం
దరధారీ యుపజాతులం బ్రథమవర్ణంబు న్యథేచ్ఛంబుగా
సొరదిం జెప్పఁగ వచ్చుఁ బ్రాసములు నిల్చు న్వళ్లకై యొక్కచోన్. 262

క. తెలియఁగ వినుమీ కామే, పలినామగ్రామధామ ప్రస్తుతపద్యం
బులు గీతకందసీసా, దులు విరతిగణనియమములతో వివరింతున్. 263

క. గురులఘువుల పేరిటియ, క్షరములు నష్టగణనామకము లగులిఘులున్
సురరిపుగర్వతమోభా, స్కర దీర్ఘము లైన రెండుగా నెన్నఁబడున్. 264

కందషట్కాభిధానంబులు

గీ. పరఁగఁ గందము పథ్యయుఁ మరి విపులయుఁ
జపలయుఁను ముఖచపలయుఁ జఘనచపల
లనఁగ గందపద్యంబు లీగీనూఁఱువిధము
లఖిలసుకవికృతులలోన నలరుచుండు. 265

సీ. నలగగభజసగణంబు లేనునె కాని కందంబునకు నొండుగణము సొరదు
[2]పీఁటిలోపల నొక మూఁటిచే వడి లేనిహీనపాదము ముందుఁ గానఁబడును
దరువాత దీర్ఘపాదము పంచగణములఁ దగుదాని మూఁడవతావునందు
నలజలు దక్కంగఁగలయ వామీఁదనే యతి దాఁకునిజపదాద్యక్షరంబు
తే. తుదినిగానలు దక్కంగఁ గదియ దొకటి, కొంచెపదుగుల బేసుల గొప్పకాల
సరుల జగణంబు గూడదీ చరణయుగము, భువిని నగమయ్యె రెట్టింపఁబూర్ణమయ్యె.

1 నొజ్ఝ (ప). 2 వ్రాతప్రతులన్నిటిలో 'పీఁటి' అనియే యున్నది.

ఇది సమస్తప్రబంధములందుఁ జెప్పెడుసహజకందపద్యలక్షణము:—

పథ్య.

ధరలోఁ బథ్యాకందము, హరి యగు నాఱవయెడ నల ♦ మాఱిటిపై
విరతియుఁ గూడఁగ మూఁటను, నెరయుఁ జతుర్గణములు గము ♦ నిలిచినచోన్.

విపుల.

క్షమ చేసికాలు సమపా, దములోఁ జొర శబ్ద మొకటి ♦ తనరింపక
సమధికపథ్యాకందము, గమనిక విపుల యన నలరు ♦ కంద మగున్. 268

చపల

[1]సమపదముల మొదలం జగ, ణముం గడయడుగునను ద్విగ ♦ ణలఘువుపై
[2]సమకొనువిరతియు పదిరేక, లముల్ ముకుంద చప ♦ లకు నమరున్. 269

ముఖచపల.

స్థిరఁ జపలాకందమువై, ఖరిక మొదలియడుగు చెప్పఁ♦గఁ గవులు పె
ట్టిరి ముఖచపల యనెడుపే, రరిదిగ వైకుంఠ వరద ♦ యఘుజైత్రా. 270

జఘనచపలాకందము.

క్షమఁ బథ్యరీతిఁ బూర్వా, ర్థము చపలాకందముక్రియఁ ♦ దగు నపరా
ర్థము జఘనచపలకు మునీం,ద్రమానసమరాళ ♦ దాశార్హా. 271

క. గురువొకటి రెండులఘువులు, సరియైనకతమున వృత్త♦చయములఁ దక్కక
బెరజాత్యుపజాతులు ని,బ్బరముగ నెవ్వైన నిలుప♦వచ్చుఁ గృతులన్. 272

ఉత్సాహలక్షణము.

[3]ఈహ మీఱ సూర్యగణము ♦ లేడు గాంత మైన ను
త్సాహవృత్త మనఁగఁ గృతులఁ ♦ బాగుచుండు సత్కవి
వ్యూహనుతులు గాంచి కృష్ణుఁ ♦ డొడిసి కాళ్లు వట్టి పెక
ద్రోహి చావు మనుచు ఖరునిఁ ♦ ద్రోచెఁ గాళ్లు మీఁదుగాన్. 273

తరువోజ.

శతమఖత్రితయంబు ♦ జలజాప్తుఁడొకఁడు శతమఖత్రయిమీఁదఁ ♦ జనువిశ్రమంబు
ప్రతిభ నీయడుగులో♦ప్పఁగ రెండుగూర్పఁ బ్రతిమీఱనొక్కొక్క ♦ పాదమైతనరుఁ

1 సమపదముల మొదలం జగ,ణముగడపాదమునను ద్విగ♦ణలఘువుపై (ప. ఓ.). ఇందు రెండవపాదమున మొదటిగణము జగణముకాదు. 2 సమకొనుయతియాఱవయది, లములముకుందచప♦లకునమరున్ (పూ. ము). 3 ఈహాకారశక్ర (ప. ఓ.).

జతురంఘ్రు లీరీతి • జత కూర్చి సుకవి చతురవాచారూఢి • జలజాక్షునుతులఁ
గృతులందుఁ దరువోజ • నీయోజ నెసఁగఁ గృతకృత్యుఁ డై చెప్పు • క్షితి నెల్లసభల.

పంచవిధాక్కరంబు లెట్టివనిన:—

క. మధుదమన పురందరధా, మధిచంద్రగణాలిచే క్షమ • మహామధ్యా
మధురాంతరాల్పపూర్వ, గ్రథితాక్కర లైదు దనరు • గ్రంథములందున్. 2

మహాక్కర

సూరుఁ డొకఁడును మున్నుగాఁ దర్వాత • సుత్రాము లేవురు పిఱుఁద నొక్క
తారకేశుండు జత యైన నిట్టిస • త్తగణంబు లొక్కపాదంబునకుఁ
జేరు రెండవచోట నాలవచోటఁ • జిత్రభానుగణంబు గదియుచుండు
నోరసిలు నాలవగణంబుపై శ్రాంతి • యుత్పలాంగ మహాక్కరంబునకు. 2

మధ్యాక్కర.

మునుపుగాఁ బ్రాసంబు గూర్చి • మూఁటిపై విరమంబు నిల్పి
చన నింద్రయుగళంబుమీఁద • జలజాప్తు నొక్కనిఁ జేర్చి
యినుమడించిన నాలుగణము • లెనసిన నొక్కపాదంబు
దనర వక్కాణించినంతఁ • దగు నిట్లు మధ్యాక్కరంబు.

మధురాక్కర.

మురనిశాటేంద్రసంహార • మూఁటిపై విరతు లుంచి
తరణిశక్రత్రయంబు సు • ధామయూఖునితోఁ గూర్చి
వరుసతో నేనుగణముల • పాద మొక్కటి యొనర్చి
దొరలఁ జెప్పిన నొప్పుఁ గృ • తుల మధురాక్కరంబు.

* అంతరాక్కర

[1]భానుఁ డిద్ద ఱాదిత్య • పతులు చంద్రుండు
పూని నాలుగుచరణ • ములఁ ద్రిగణాంత
మైనవర్ణంబు విరతి • నంతరాక్కరంబు
భానుశీతాంశునేత్ర • పద్మాకళత్ర.

---

1 భానుఁ డిద్ద రాదిత్య • పతులు తమిస్రాపతియు, జానుమీర నీనాలుగు ణములకు త్రిగణాంత, మైనవర్ణంబువిరతి • నంతరాక్కరంబు, భానుశీతాంశునే పద్మాకళత్ర (ప. ఓ.). *భానుఁ డిద్ద ఱాదిత్య • పతులు చంద్రుండు, పూని చరణ•ములఁ ద్రిగణాంత, మైనవర్ణంబువిరతి • నంతాక్కరంబు, భానుశీతాంశునే పద్మాకళత్ర. ఛందోభంగములేకుండ నిట్లు సవరణ చేయనగునేమో?

అల్పాక్కర.

విరమంబు రెంటిపై ♦ విస్తరిల్లి, సురపు లిద్దఱు నొక్క♦సోముండు రాఁ
జరణ మీమూఁటిచే ♦ సాగి యొప్ప, హరిపపర్యంక య♦ల్పాక్కరంబు. 280

మఱియు, మంజరి.

తుదమొదళ్లను [1]నంటి♦దూఁకు శబ్దంబు, వర్జించి యతి మాఱు♦ప్రాసంబు లిడక
ప్రాసంబులేనిద్వి♦పద యై చెలంగఁ, బ్రాసంబుతుదలందుఁ ♦ బవిలంబు చేసి
[2](సాగింపఁగాఁ జాల♦సత్కవీశ్వరులు, మోదంబు పెంపార ♦ భూమిలోపలను
బద్మాక్షుఁ డెపుడు చే♦పట్టు మంజరుల, చందాన నలరారు♦జగతి మంజరులు.) 281

ద్విపద.

సురపతిత్రితయంబు ♦ సూర్యుఁ డొక్కండు
విరమంబు రెంటిపై ♦ వెలయుం నొక్కటికి
క్షితిఁ దగ నీరెంటి♦చే నొప్పు ద్విపద
మితి లేక చెప్పిన♦ మే లంద్రు కవులు. 282

త్రిపద.

తొలుతను నల్వు రిం♦ద్రులు రెంట మూఁటను
బలభిద్ద్వయంబును రవియుం ♦ వళి లేక నలరారుఁ ద్రిపద. 283

చతుష్పద.

జలజాసనవిశ్రమ♦సంయుతమై, లలి షోడశమిత♦లఘువులతోడన్
గలసి చతుష్పద♦గతులను ధరలోన్, జెలు వగుఁ జౌపద ♦ సేవకసులభా. 284

వితాళచతుష్పద.

[3]భానుయుగము పై♦పయి నవల నిం, పూన మణివిరతి ♦ నొంది ధరలో
జా నలరుఁ జతు♦ష్పదవితాళా, ఖ్యానమున వినా♦యకతురంగా. 285

కర్ణాటచతుష్పద.

మొగిఁ బంచలఘుగణం♦బులు మూఁడు రవియుఁ
దగుతుదఁ బ్రాసంబు♦దాఁక రెంటిపయి
నగువిశ్రమమ్ము క♦ర్ణాటచౌపద యె
సఁగుఁ గృతుల సత్కవుల♦సమ్మతముతోడ. 286

---

1 నంటితూఁకు (ప); నంటుతూఁకు (ఓ.). 2 ఈరెండుచరణములు వ్రాఁతపుస్తకములందులేవు. పూ. ము. లలో 'బవిలంబుచేసి'తర్వాత కనఁబడుచున్నది. 3 ఈపాఠము పూ. ము. లోనిది(ప. ఓ.)లలో 'భానుగణయుగము♦పయినవలతిం' అని ఉన్నది. అర్థము విచార్యము.

పంచపద.

క. అవి సమవృత్తములలో, నైదంఘ్రుల నెద్ది యైన ♦ నార్యలు వలుకన్
బాదుకొని కృతులలోపల, నాదరమునఁ బంచపాది ♦ యనఁగా నలరున్. 287

ఉ. ధన్య సుశీల యన్వనిత ♦ తత్పరత న్నదియొడ్డునందు స
త్కన్యలు సేయుసువ్రతము ♦ తాను వేడుక నాచరించి స
న్మాన్యత గట్టినట్టినవ♦మండితతోరమసూయ చేసి పె
న్దైన్యము నొంది కానల వి♦ధాతృకృతంబున సంచరించుకొం
డిన్యమహామునీశ్వరుఁ గ♦డిందిగఁ బ్రోచినరుక్మిణీశ్వరా. 288

షట్పద.

ప్రాసము ల్మూఁడు ♦ వాసవు లాఱ్గురి♦పై సుధా దీధితితో నిర్యతి
భాసిల్లఁగాఁ బాద ♦ మీమూఁటితో నాల్గుఁ ♦ జేసిన కృతులందు షట్పదాఖ్య. 289

నవవిధరగడలు.

వ. మఱియు వైతాళీయభేదంబు లైనరగడ లనేకంబులు గల వందుఁ బ్రసిద్ధంబులైన హయప్రచారాదినవవిధంబులు ప్రబంధంబుల వర్తిల్లు నవి యెయ్యవి యనిన. 290

క. నరసఖ హయప్రచారము, వరుసఁ దురగవల్గనము వి♦జయమంగళమున్ (?)
ద్విరదగతి విజయభద్ర మ,ధురహరి హరిణవృషగతులు ♦ దొరలుం గృతులన్. 291

క. ఆద్యంతప్రాసంబు ల,భేద్యంబులు రెంటరెంటఁ ♦ బెనఁచి పదంబుల్
హృద్యంబులు గూర్చిన నన,వద్యంబులు రగడ లెల్ల ♦ వాలుం గృతులన్. 292

క. కొదలేనినైపుణులఁ జా,పదచే నుత్సాహవృత్త♦పదయుగ్మముచేఁ
దుద నాదిని బ్రాసంబుల, వదలక విరచింప వలయుఁ ♦ బ్రాజ్ఞులు రగడల్. 293

హయప్రచారము.

ఋతువిరామ ♦ మినులు నల్వ, రతుక నొక్క♦యంఘ్రి చెల్వ
దనర హయతఁ ♦ దార్క్ష్యుఁ డంచు, దనుజహరణ♦దక్షుఁ డంచు
మును శుకాది♦మునులు వొగడ, జను హయప్ర♦చారరగడ. 29

తురగవల్గనము.

ఇరవుల న్హయప్రచార ♦ మినుమడించి కృతులఁ జెప్ప
దురు విదూరితాగ్నివరణ ♦ తురగవల్గనాఖ్య మొప్పు. 29

విజయమంగళము.

తురగవల్గనంబు రెంటి♦తోడ విజయమంగళంబు
ధూర్తకంసతూలదహన ♦ తుహినహీరసదృశకీర్తి

పరఁగ దుగ్ధసింధుమధ్య ♦ భాసురాంతరీపవర్తి
వారివాహసదృశమూర్తి ♦ భక్తజనహృదబ్జపూర్తి. 297

ద్విరదగతి.

కర మొప్పఁ బంచలఘు ♦ గణచతుష్టయముచే
విరమంబు రెంటిపై ♦ ద్విరదగతి పేరిచే. 298

విజయభద్రము.

ద్విరదగతి రెట్టింప ♦ విజయభద్రము చెల్లు ♦
విదురపూజితపాద ♦ వేదసన్నుతనామ
దరచక్రకార్ముకగ ♦ దాఖడ్గధారణా ♦
తాపింఛసమగాత్ర ♦ దళితదైత్యస్తోమ. 299

మధురగతి.

[1]నాలుగుమాత్రలు ♦ నాటినగణములు, నాలుగు రెంటికి ♦ నలి విరమణములు
గలసి మధురగతి ♦ కనలును జగణము, తొలఁగిన ధృతకౌ♦స్తుభ కవిరమణము. 300

హరిగతి.

నలసభగగములలోపల నేవై♦నను సెనిమిది నాల్గిటిపై విరమము
గలసిన హరిగతి చెలు వగుఁ గృతులం ♦ గవివరులా నని చెప్పిననియమము. 301

హరిణగతి.

నరహరి పదియు ♦ నాలుగులఘులు, కరియతి హరిణ♦గతికి నెళవులు. 302

వృషభగతి

ఇరువదియెనిమిది లఘువులు [2]పది ♦ యేనిట విశ్రాంతియుఁ గూర్చిన
నిర వగు వృషగతి పద్మాధిప ♦ యిది విను మాదరమున ముదమున. 303

యక్షగానలక్షణము.

సీ. తుద నేడులఘువులు ♦ తొలఁగించి చదివినఁ ద్రిపుటకు వృషభగ♦తిపదయుగము
లలిఁ గడపల నొక్క♦లఘువు మానిన జంపె మనుద్విరదగతిస♦మపదయుగము
గురు తగురచ్చెర♦కుఁ దురగ వల్గనాహ్వయ మేకతాళియా♦మధురగతికి (?)
నంఘ్రి కిర్వదినాలుఁ ♦ గటతాళమున మాత్ర లోలి విశ్రాంతి పా♦ద్యాలుగింటఁ

తే. దెలియ నర్ధంబు నర్ధచం♦ద్రికలు పీన
యక్షగానప్రబంధంబు ♦ లతుక వచ్చు
రగడభేదంబు లివి యంద్రు ♦ రసఁ గవీంద్రు
లవితనిజసేవకస్తోమ ♦ యబ్ధిధామ. 304

---

1 నాలుగులఘువులు (ప). 2 పది♦హేనిట (ప).

ఉదాహరణలక్షణము.

సీ. సప్తవిభక్తులు ♦ సంబోధనంబును గూడ నెన్మిదివిభ♦క్తులు క్రమమునఁ
బతిపేరు దొరలంగఁ♦బద్య మొక్కటిఁ జెప్పి రగడభేదములు మా♦ర్గములుఁగాఁగఁ
గళికలు నెనిమిది ♦ దళములు గావించి దానిలో సగము ను♦త్కళికఁ జేసి
యవి యొక్కసమసనం ♦ బయ్యేడు దళము లెన్మిదిఁ గూర్చి వానికిఁ♦దుద విభక్తి
తే. బయలు పఱచి కట్టకడను ♦ బద్య మొకటి, పలుక వలయును సార్వవి♦భక్తికముగ
నిర్వదాఱుపద్యములందు ♦ నిడిన ధాత్రి, నివి యుదాహరణ మటందు ♦ రిద్ధచరిత.

సీ. సంబోధనమునకు ♦ సరసాళి జయపతి ప్రథమకు వాణి వి♦రావళియును
క్షితి ద్వితీయకు ఝట ♦ కీర్తిమతియుఁ దృతీయకుఁ గీర్తి సుభగయు ♦ నటఁ జతుర్థి
కిని దేవభాభిని ♦ యును భోగమాలిని పంచమికి నెసంగు ♦ వాణియును గ
ళావతి షష్ఠియు ♦ లలిత కాంతిమతియు సప్తమికిని ఘోణి ♦ సత్కమలయు
తే. నాదిసూక్తులనామధే♦యములు వెనుకఁ, బలికినది వేల్పు లష్టవి♦భక్తులకును
వారుతమశక్తికొలఁదిని ♦ వ్రాలుఫలము, లిత్రు నాయకద్వయమున ♦ కిందిరేశ.

సీ. సంబుద్ధి యెడలించి ♦ సప్తవిభక్తులు పలికిన భక్తిస♦ద్దలి యనంగ
సంబుద్ధితోఁ గూడ ♦ సప్తవిభక్తులు పలుక నొప్పారు బ♦ద్దలి యనంగ
సంబుద్ధితోడ వి♦షమవిభక్తులతోడఁ బలికినకృతియు వి♦ద్దళి యనంగఁ
గళిక లుత్కళికలు ♦ గమకింపఁ బలికిన కావ్యంబు నుత్ఫుల్ల♦కం బనంగ
తే. నవనిఁ జాటుప్రబంధంబు♦లందు మిగుల, నాటుకొనియొప్పుచుండునీ ♦ నాల్గుదెగలుఁ
గానఁబడు నుదాహరణము ♦ ల్గానలోల, కామెపల్లీశ వల్లవీ♦కామకృష్ణ. 307

ఉ. శ్రీవనితాసనాథుఁడు వ♦శీకృతభక్తమనోంబుజుండు వి
శ్వావసుఁ డుగ్రసేనుఁ డురు♦వైద్యుఁ డజేయుఁ డగణ్యసద్గుణ
ప్రావృతభూషణోజ్జ్వలుఁ డ♦హాళపతిక్కోటిమరీచి భద్రదా
తావళనాయకావనుఁ డు♦దారుఁడు కృష్ణుఁడు మమ్ముఁ బ్రోవుతన్. 308

కళిక.

మఱియుఁ దేవకీశౌర సేనికు♦మారనిర్మలరత్నరాజము
కఱకుటసురల నెల్లఁ దారుణ ♦ కదనధారుణి దునుము తేజము
బలిమి నందనవనములోపలి ♦ పారిజాతము ధరకుఁ దెచ్చెను
గోలఁది మీఱినసమ్మదంబునఁ ♦ గుండలంబులు తల్లి కిచ్చెను
జెలఁగి నరునకు సూతకృత్యము ♦ చేసి కౌరవులఁ బరిమార్చెను
దలఁపు మఱువనిదాసచయములఁ ♦ దవిలి తిరుగనిముక్తిఁ జేర్చెను

వెలఁదికొఱకును బాణుచేతులు ♦ వేయుం నఱికినవిక్రమోగ్రుఁడు
జలదములజిగి దెగడునొడలున ♦ జానుమీఱెడుశుభసమగ్రుఁడు. 309

ఉత్కళిక.

కమలనేత్రునిరాక రోయుచు ♦ యమునయొడ్డునఁ దపము సేయుచు
నున్న కాంతను జూచి రయమున ♦ నున్న సుద్ది వచించి ప్రియమున
నరుఁడు గూర్చినమిత్రునానతి ♦ కరము పట్టెడుదానిఁదానతి
విదళితాసురసార్వభౌముఁడు ♦ యదుకులాంబుధిపూర్ణ సోముఁడు. 310

ఉ. మానవులార రోగములు ♦ మానును లేములు లేవు సంపదల్
జా నగు దుఃఖము ల్దొలఁగు ♦ జాఱు నఘంబులు మందబుద్ధు లై
దీనత నొంద నేటికి న♦తిస్థిరభక్తినిఁ గొల్వుఁడీ పరా
ధీనులుగాక మీరు వసు♦దేవకుమారకు ముక్తికోస మై. 311

కళిక.

[1]మఱియుం ప్రేతల నెల్ల ♦ మరులుకొల్పినవాని
మెఱసి కానను బసుల ♦ మేపి తిరిగెడువాని
భామతో దూర్వాసు♦బండియీడ్చినవాని
వేమఱెదిరినమగధు ♦ విరగఁ దోచినవాని
బాలుఁడై ఱోలెక్కి ♦ పాలుద్రావినవాని
హేలతోఁ బదిరూపు ♦ లెలమిఁ దాల్చినవానిఁ
దాళవృక్షము లెల్ల ♦ ధరణిఁ గూల్చినవాని
గాలిరక్కసుఁ జావఁ ♦ గాలఁ దన్నినవాని
లీలఁ గొల్లును గడిఁది ♦ లేమిఁబాపెడివాని. 312

ఉత్కళిక.

మందుపావకుఁ గొల్చి ♦ కాండవాహుతి వ్రేల్చి
పార్థివేశ్వరుఁ గాంచి ♦ పార్థు నక్కడ నుంచి
దారకుం డమరించి ♦ చేరఁ దెచ్చినమంచి
యరద మె*క్కక పూని ♦ పురికి వచ్చినవాని. 313

---

1 ఇందు రెండవచరణము మొదలుకొని అయిదుపాదములు పూ. ము. ఉలూ. లేవు. (ప. ఓ.) ఉలూఁగలవు. (పూ. ము.) ఉలూ ఇందలి 1-7-8 పాదములును (ప. ఓ.) ఉలూ లేని 'లీలఁగొల్లును గడిఁది♦లేమిఁబాపెడివాని' అనుపాదమును ఇట్లు నాలుగుపదములు మాత్రమే కలవు. *'కొను' కుక.

చ. [1]పులకిల నేల మానవుల♦[2]పుట్టును పావన మయ్యె నెప్పుడున్
[3]గళవడ మేల రోగము ల♦కాలగతిం గడవట్టు నీతిబా
ధలును దరిద్రతావ్యథలు ♦ దవ్వుల కేఁగును వాంఛితార్థముల్
గలుగు నమేయుచేతఁ గమ♦లాధవుచే వటపత్రశాయిచేన్. 314

కళిక.

మఱియు బ్రహ్మమాయఁ గెల్చి ♦ మసలుమంత్రవాదిచేత
నెఱిఁగి సౌంభకునకు వరము ♦ లిచ్చి మెఱయుమోదిచేత
మృతతనయుని మరల గురున ♦ కిచ్చినట్టియమృతుచేత
నతులరాసకేళి సలిపి♦నట్టియాదినటునిచేతఁ
బిండి రుబ్బునాతిమోము ♦ పెరుగు దుడుచుకొంటెచేత
మండుచున్న కారుచిచ్చు ♦ మరిగి త్రావునమరుచేత
నెలుఁగుతోడఁ బోరి మణియు ♦ నింతిఁ గొనినయజరుచేతఁ
వెలయఁ దులసిపూసపేరు ♦ వేసికొనినజోగిచేత. 315

ఉత్కళిక.

గట్టిగశరపంజరంబు ♦ గట్టఁ దలఁచి వేగిరంబు
చవుటికడలిచెంతఁ జేరి ♦ పవనతనయుతోడఁ బోరి
తన్నుఁ జీరినంత వచ్చి ♦ చెన్ను గెలుపు నరున కిచ్చి
మహిమ మెఱయకృష్ణుచేత ♦ మిహిరకోటిదీప్తుచేత. 316

శా. ఓలం బాసకుఁ దేక మత్సరముతో ♦ సుప్పొంగి పెక్కండులా
భీలాకారమునం గొలంకు[4]నడుమన్ ♦ జేటాడునక్రంబుతోఁ
జాలం గయ్యము చేసి చిక్కనమద♦స్తంబేరమస్వామిపై
కేలం బట్టి నిమిర్చినట్టిహరికై ♦ కృష్ణాంబుభృన్మూర్తికై. 317

కళిక.

మఱియునుఁ గౌమోదకియును ఖడ్గము ♦ మణియును శంఖముఁ బట్టినహరికై
మెఱయఁగ విద్యుచ్చేలముఁ దాల్చక ♦ మెలఁగెడుదధికణపరిదిగ్ధునకై
పెలుచం గదిసిన[5]మల్లుల నిరువురఁ ♦ బిడికిటఁ బొడిచినబలుమల్లునకై
వెలయఁగ యమునానదిలోఁ గాళియ♦విషధరుఁ దోలినయదుసింహునకై
విజయునిరథసారథి యై గురుకృప♦భీష్మాదులఁ గెలిచినభూపతికై

---

1 పులసిల (ఓ. పూ. ము). 2 పుట్టువు. (ఓ. పూ. ము). 3 గళవళమేల (పూ ము). 4 నడువ♦న్మిట్టాడు (పూ.ము); నడుమన్ ♦ బేపాడు (ఓ.). 5 మల్లుర (పూ.ము.)

గజిగా యవనాభిధు ముచుకుందునిఁ ♦ గనుదృష్టినిఁ జంపినశ్రీపతికై
బలువిడి దేవకితండ్రిని మధురకుఁ ♦ బట్టము గట్టినగోవిందునకై
గెల దాల్చినవైఖరి గోవర్ధన♦గిరి మోఁచినమహదానందునకై. 318

ఉత్కళిక.

తొలిపుట్టువునోము[1]ఫలంబున వే,బలువిడి నగుపేదఱికంబున వే
సరి కొందల మందుచుఁ బైనంబై, పురికిం బరమానందమునం బై
కొని యుబ్బుచు వచ్చి కలిమిపనికిం, గని యడుకు లొసంగినబాపనికి
న్గలి మిచ్చినబాలస్నేహునకై, కలుములచే నేలినకృష్ణునకై. 319

మ. పురిటింటం బసిబిడ్డచందమున వా♦పోవంగ నాఁ డాత్మలో
మురు వొప్ప న్విషదుగ్ధయుగ్మకుచ యై ♦ ముద్దాడురాకాసి§చ
న్నిరుకేలంగొని బాలు ద్రావుమిషచే ♦ నిశ్శైనకాలంబునన్
ధరణిం గూల్చిననందపుత్త్రు వలనం ♦ దార్కాణధర్మస్థితుల్. 320

కళిక.

మఱియుం గీతామృతస♦మగ్రసింధునివలన, వఱలు భవపటుతిమిర♦వనజబంధునివలన
బొంకు టెయ్యెడ లేని♦భూరిసత్యునివలన, జంకు టెన్నఁడు లేని♦సమరనిత్యునివలన
ఖేదము ల్వెడబాపు♦[2]కేశిమర్దనువలన, నాదికారణమూర్తి ♦ యగుజనార్దనువలనఁ
గాన రానిపదముల♦ గాముపానుపువలనఁ,[3]బూని గొడ్రాలికిం ♦ బుట్టైకానుపువలన.

ఉత్కళిక.

[4]తను బిల్వ మిగురు గూర ♦ దిని పాక మింపారఁ
జేసి ద్రౌపదిచేత ♦ నాస దీరఁగ మేఁత
యడిగినమునీశులకు ♦ నిడఁ గల్గుదాసులకుఁ
గల్పించుహరివలనఁ ♦ గల్పస్థాయివలన. 322

1 ఫలంబున నే(పూ. ము.) అంత్యప్రాసనియమభంగము. 2 కేళి (పూ. ము.). 3 పూనిగొడ్రాలికిఁ♦బుట్టు కానుపువలన (పూ.ము.) ఛందోభంగము; బూని గొడ్డురాలికి (ఓ.ప). 4 తనుఁ బిల్వమిగుల(పూ. ము.) ఈచరణమున 21 మాత్రలున్నవి.

§ గుఱ్ఱైతెఁ గిష్టంబుగఁ......నిర్జైవనకాలంబునన్ (పూ. ము.) ఇది "క్త్వార్థేకారసంధి" ఇది యప్పకవి యుపయోగించి యుండఁడు. కాఁబట్టి దీనినిసవరించుట న్యాయ్యము. మహాలాక్షణికుఁ డైనయప్పకవియె యిట్టియశాస్త్రీయమైన సంధిని జేసినచో నాంధ్రభాషకు ముప్పువచ్చుననుట యతిశయోక్తిగాదు. మరియుం "నిర్జైవన" అను పదము మిక్కిలి కర్ణకఠోరముగనున్నది. తక్కినపద్యశైలినిచూడగా పదముల మార్దవము స్పష్టముగదా.

శా. [1]కారాగారమునందు వెల్వడి భుజం♦గస్వామి సుచ్ఛత్రమై
పై రాఁ దార్క్ష్యుఁడు వాకిట [2]ద్దెఱువ న♦భ్రస్తోమముల్ మీఱి శ్రీ
సూరోద్భ్యాతి పథం బొసంగఁ దనుఁ గొం♦చుం దండ్రి యేఁతెంచి [3]జా
ల్వారేపల్లెను నిల్పఁ బొల్చు[4]హరికి♦న్వాలార నేమ్రొక్కెదన్. 323

కళిక.

మఱియుఁ బెఱయ నెఱయ నుఱియు♦మధునిఁ గూల్చినట్టిహరికి
నఱిమి తఱిమి చఱిమి నుఱుము♦నక్రుఁ గెల్చినవితకరికిఁ
గఱచి చఱచి యఱచి పఱచుఁ♦గపినిఁ జంపినచ్యుతునకు
మఱిగి తిరిగి విఱిగి [5]సొరగు♦మద్దులీడ్చినయమితునకు
[6]సరలి కెరలి వరలి మరలి♦సాళ్వుఁ జంపినక్షరునకు
గరిమ మెరిమె యెరిమి నెరిమి♦కామెపల్లిమందిరునకు
నయముఁ బ్రియము రయము జయము♦నరుని కిడినకేశవునకు
వ్యయము భయము లయము క్షయము♦వైరి కొసఁగుమాధవునకు. 324

ఉత్కళిక.

[7]గొల్ల లెల్లఁ దల్లడిల్లఁ♦బెల్లుజల్లు లల్లి రాళ్ల
సోనవాన మాన పూని♦కాన రాని[8]కోనలోన
చుట్టి పట్టి గట్టి దిట్ట♦రొట్టు గట్టు మట్టు గుట్టు
నూఁచి లోచి నోచి మోఁచి♦[9]బ్రోచినట్టివామనునకు. 325

మ. పృథులావంతివరస్వయంవరమున♦న్విందానువిందాదులన్
బ్రథనక్షోణిని గెల్చి సద్గుణ సుభ♦ద్ర న్భద్రఁ దోకొంచు వ
చ్చి ధరాధీశునసుజ్ఞచే ననలసా♦క్షీకంబు గృహోక్త్యక్తస
ద్విధిఁ బెండ్లాడినకృష్ణునందు నిలిచె♦[10]స్థిరప్రతాపోన్నతుల్. 326

కళిక.

ముఱియు నుగ్రసేనా♦మాత్యునందు, నెఱి మీఱ లయకాల♦నిత్యునందు
విమరార్చితపదార♦విందునందు, విదళితఘోరారి♦బృందునందు

---

1 కారాగారమునుండి. (పూ. ము.) 2 ద్దెలియ (ప). 3 చెల్వారంబల్లెను (పూ.ము). 4 హరికీ♦వాలార (ప). 5 యొరగు (పూ.ము.). 6 సరలిమరలి కెరలివరలి సాల్వుఁ జదిపినక్షరునకు (ప. ఓ.). 7 ఇందు (పూ. ము) లలోను (ప.) లోను మూఁడ చరణములు మాత్రమే ఉన్నవి; (ఓ) లో నాల్గుచరణములున్నవి. 8 కాన(పూ. ము. 9 ద్రోచినట్టి వామనునకు (పూ.ము); బ్రోచినట్టి వామమునకు (ప). 10 దీర్ఘ (పూ.ము)

DONATED BY ...AMY NAIDU, M.A. ... Professor, S. V. College TIRUPATI

నాభీరువస్త్రాప॰హారునందు, బలిపట్టణద్వార॰పాలునందు,
జలగాదిదశతనూ॰చ్ఛాదునందు......... 327

ఉత్కళిక.

సజ్జరాగంబు, రజ్జునాగంబు, కంధియోగంబు, మందరాగంబు
రాపుతో నూఁచి, వీఁపుతో మోఁచి, వెలయుహరియందు, జలజాతునందు. 328

ఉ. ధర్మజుఁ డంపినం జరిగి ॰ దంతిపురంబున నాంబికేయుంతో
ధర్మముఁ జెప్పి దుష్కృతుల ॰ [1]దగ్గఱ శాంతనవాదిసజ్జనుల్
నిర్మలచిత్తు లెల్లఁ గను॰నేరుపున న్సభఁ దాల్చినట్టిని
న్నర్మవహాకృతిం దలఁతు ॰ నాదుమనంబున నందనందనా. 329

కళిక.

మఱియు జగన్మోహన॰మాయఁదాల్చినజాల, జిఱుముతఱి ద్రౌపదికిఁ॰జీరలిచ్చినకాల
సఖులతో నదిలోనఁ॰జల్లి గుడిచినబాల, విఖనసుం డెదలోన ॰ వేఁ దలిర్చినలోల
నరుతేరినొగలపై ॰ నాట్యమాడినవీర, సరకుగొని భీష్మపైఁ ॰ జక్ర మెత్తినశూర
తరిని సద్గురుసుతుల॰దాపరించినసదయ, పెరిమెనాగపురంబు॰పెక్కలించినవిజయ.

ఉత్కళిక.

గురుభీష్మరాధేయు ॰ లురుజన్యమున నేయు
శరవహ్ని బయ లెక్క ॰ యరద మెల్లను నెక్క
[2]తరి గొల్చునెడ పాండు॰వరుల నేగురి మెండు
బ్రతుకఁ జేసినపుణ్య॰వితత దీనశరణ్య. 331

శా. నీ వొక్కండవు నిన్ను నమ్మి కొలుతు ॰ న్నీచే సుఖం బబ్బె నీ
కై వే దండ మొనర్తు నీవలన ని॰ష్టావాప్తి చేకూఱె నీ
కే విశ్వాసముఁ [3]జేర్చి తింక మదిలో ॰ హెచ్చయ్యె నీయందు నా
కై వారంబులు శౌరసేనతనయా ॰ కామేపలీవల్లభా. 332

ఉ. నామన విచ్చగింపు మిట ॰ నన్నయభట్టకృతాంధ్రశబ్దచిం
తామణికల్పనోక్తికల॰నాచతురోపమ లుల్లసిల్ల ని
చ్ఛామతి నర్పణంబుగ నొ॰సంగితిఁ గామెపలీశ నీకు నై
రామయ మై తగ న్భవదు॰దాహరణంబు జగత్ప్రసిద్ధిగాన్. 333

---

1 దగ్గఱ (పూ. ము.) యతిభంగము. 2 తరుగాల్చునెడ పాండు॰తనయులేగురి మెండు(పూ.ము); తరిగొల్చు(ఓ.); తరుగొల్చు(ప.); మఱికొన్ని తాటాకుపుస్తకములు చూచినగాని సరియైనపాఠము నిర్ణయించుటకు సాధ్యముగాదు. 3 జేర్తునింక(పూ.ము.).

వ. సీసంబు లనునవి సమవిషమంబుల రెండుదెఱంగు లయ్యె వానివిశేషంబు లెట్టివనిన.

సీసమాలిక.

యతి సైనఁ బ్రాసంబు♦నందైన [1]నొకటితోఁ జెప్పి రేనియది సమ♦సీస మగును
నియమము ల్దీనిపై ♦ నిలిపిన సీసంబు లాఱుదెఱంగు లై ♦ యతిశయిల్లు
నెనిమిదంఘ్రులఁ బ్రాస♦ మెక్కింప వర్ణ్యకై సర్వతఃప్రాససీ♦సం బనంగఁ
బ్రాస మాఱంఘ్రులఁ♦ బదిలంబు గావింప నక్కులిప్రాససీ♦సాఖ్య మనఁగ
నాది నేవడి నిల్పి♦రావడే పద మెల్లఁ జేయ నయ్యాది వడి♦సీస మనఁగఁ
బదఖండములయందుఁ♦ బ్రత్యేకయతులుగా స్థిర నవకలివడి♦సీస మనఁగఁ
గుదురుగా నుత్సాహ♦ తుదయందు గీతంబు చెప్పిన విషమాఖ్య♦సీస మనఁగఁ
గడ వెల్ల లఘువులే♦ కల్పించి రెద్దాన సరవి సర్వలఘుసీ♦సంబు ననఁగ
తే. సప్తవిధము లివియ శబ్ద♦శాసనుండు, పంచమామ్నాయపఙ్క్తులఁ♦ బల్కెఁగాని
కడమకవు లాఱుసీసము♦ల్విడిచిపెట్టి, చెలఁగి సమసీసపద్యమే♦ చెప్పినారు. 335

అందు సీసలక్షణ మెట్టిదనిన:—

క. సురపతు లాఱ్గురిపై భా,స్కరు లిరువురు గూడ నొక్క♦చరణము పొల్పుం
బరఁగు నవి నాలుగడుగుల, విరమముపై రెంట రెంట♦ వెలయఁగ వలయున్. 336

క. వాసిఁ జరణములు నాలుగు, చేసి తుదిని గీత మొకటి♦ చెప్పఁగ నయ్యెన్
సీసము తంగెడదేశవి, భాసురశుభఖేల కామ♦పలిగోపాలా. 337

సమసీసము.

బ్రతికించె నెవ్వాఁడు♦ మృతగురుతనయుని మెలఁత వేఁడిన మెచ్చి♦ మేలు చేసెఁ
బోషించె నెవ్వాఁడు♦ పొదివినదారుణాపద లెల్లఁ దొలఁగించి♦ పాండుసుతుల
వెడలించె నెవ్వాఁడు♦ వెడపాడుబావిలో నూసరవెల్లి యై♦ యున్ననృగుని
మర్దించె నెవ్వాఁడు♦ మాసలంబున వృష్ణియదుభోజసైన్యాంధ♦కాదినృపుల
తే. ప్రేల్చె నెవాఁడు ఖాండవ♦విపిన మెల్ల, జాతవేదోర్ధ్వవిలసిత♦జ్వాలమీఁద
నతనిఁ గీర్తింతు మదిలోన♦ ననుదినంబు, ననఁగ నలరారు సమసీస♦మఖిలకృతుల.

సర్వతఃప్రాససీసము.

వేదండవరదుండు♦ వేధోండగాంగుండు కాదేనశయనుండు♦ యాదవేంద్రుఁ
డాదిత్యవంద్యుండు♦ నాదాససులభుండు వేదాంతవేద్యుండు♦ కాదనీలుఁ
డాదితేయుఁడు బిందు♦నాదకళాతీతుఁ డాదిత్యకులజుండు♦ బాధితారి
మేదినీశుండు♦ భూధరగాత్రుండు శ్రీదమిత్రసఖుండు♦ ద్వాదశాత్ముఁ

1 రెంటితోఁ (పూ. ము.).

తే. డాదిదేవుఁ డాశ్రితగంధ•మాదనుండు, చేదిసౌంభకవైదర్భ•సూదనుండు
మేదురమురళినాదవి•నోదుఁ డనుచుఁ, జెప్పినను సర్వతఃప్రాస•సీస మగును. 339

[1]వృత్తప్రాససీసము.

శిక్షించె నెవ్వాఁడు • [2]చేటుకై సభలోనఁ జెడుమాట లాడిన • చేదివిభుని
రక్షించె నెవ్వాఁడు • ద్రౌణిబాణముచేతఁ [3]జిదియకుండఁగఁ బరి•క్షిన్నృపాలు
భక్షించె నెవ్వాఁడు • పర్వతాకృతిచేత నాభీరు లప్పించు • నారగింపు
వీక్షించె నెవ్వాఁడు • వేడ్కతో సేవకుల్ బ్రతుకునట్లుగఁ గృపా•పాంగదృష్టి
తే. దాక్షిణాత్యుని సౌంభక•ధారుణీశుఁ, జంపె నెవ్వాఁడు పోరిలో • సాహసమునఁ
బక్షిరాజతురంగుఁ డే•వాఁ డనంగఁ, జెలఁగుచుండు వృత్తప్రాస•సీసము లిల. 340

వడిసీసము.

విజయసారథిఁ గాని•వినుతింపఁగా నొల్లఁ గిరినాయకునిఁ గాని • కీర్తిసేయ
యాదవేంద్రునిఁ గాని•యభినుతింపఁగ నొల్ల మధుసూదనునిఁ గాని • మదిని నిల్పఁ
బద్మనాభునిఁ గాని • ప్రణుతింపఁగా నొల్లఁ బాకీనపతిఁ గాని • ప్రస్తుతింప
బాణసంహరుఁ గాని • భజియింపఁగా నొల్లఁ బీతాంబరునిఁ గాని • ప్రీతిఁ దలఁప
తే. నవితవేదండపతిఁ గాని • యనుసరింప, ననుచు నినుఁ గూర్చి యనురక్తి•నాత్మ నెపుడు
పొగడుసత్కవి[4]వ్రజములఁ • బ్రోచి తనఁగఁ, దనరు వడిసీసభేదంబు • తాళభేది.

అవకలివడిసీసము.

సామజికాహిత•స్తోమంబు సామంబుగా మించి మైత్రికి • నామతింప
నభిమానధారుణీ•విభులు దానంబుచే నక్కఱ లన్నియుఁ • జక్కఁజేయ
నతిరుక్మపక్షమా•వతులు భేదంబుచే దినదినక్షీణత్వ•మునకుఁ జెడఁగఁ
బదిలింపుటుద్దండు • లాదిగి దండంబుచేఁ దనయాజ్ఞ యావల • నునిచి నడువ
తే. సంధియానాదిషాడ్గుణ్య•బంధురముగ, [5]నోమి శక్తిత్రయోపేతుఁ • డై మురారి
నేల ననురక్తి నీతితో • నేలె ననుచుఁ, జేయ నవకలివడినామ•సీస మగును. 342

విషమసీసము.

అంచితముగ భీమునకు స•హాయ మేగుదెంచి తా
నించు కెదిరి దురము సేయం • నేయునంకుశంబు తా
కించుకొనక కినుకవలనఁ • గెరలి నరకపుత్త్రు మ
ర్దించినట్టిసవ్యసాచి • తేరిఘోటకావలిం

---

1 దీనికే (పూ. ము.) లో అక్కిలిప్రాససీసమని పేరు. 2 చేట్కుయ్యె (ప).
3 చిక్కకుండఁగఁ (పూ. ము). 4 జనములఁ (ప). 5 నార (పూ. ము).

ఆ. దోలుకృష్ణ యంచుఁ•దోరంపుటుత్సాహ, మీఁద గీత మొకఁడు • మేలవింప
విషమసీస మనఁగ • వెలయుఁ గామెపలీశ, జమ్మిచెంత నున్న•చతురవచన. 343

*సర్వలఘుసీసము.

క. క్షమ షట్త్రింశల్లఘువులు, త్రిమహేశవిరామము గల•దీర్ఘపదచతు
ష్కముపై నొకగీతి మురప్రమథన సర్వలఘుసీస•పద్యమన కగున్. 344

సీ. చిఱుతయగు కొడుకున [1]కె•దరయి మృతికి మొదలగు
[2]టూరులవలన విని రుష•[3]వరుషుఁ డగుచు
చరమశరధిజలముల • తరణి మునుగక మునుపు
దురమున నురువడి బలు • దురుసుపరచి
కెరలి గొనయము దురిమి • మురిగుణము మొరయిడఁగ
నిరికిన శితశరములు • పరువ విడువ
జరిగి నెళవెతకఁ గొదిగి • మఱుఁగున నిలిచిన కురు
పతిమఱఁదిని నెరి నురు • మగను దలఁచి

తే. చేసినట్టిప్రతిజ్ఞ శా•సింపఁగోరి, సవ్యసాచిశతాంగంబు • సైంధవములఁ
దోలుగోవిందునుతులచేఁ • దొడరుఁగృతుల, సర్వలఘుసీసపద్యంబు•సాగుచుండు. 345

క. బలసోదరగీత్యాదికా,ర్యలు నా ల్గార్యాఖ్యగీతు • లాటవెలఁది తే
టులు రెండు సమము లెత్తుక, మలనాహ్వయ పదడలు విష•మంబులు మూఁడున్.

సమగీతి.

క్షమఁ బథ్యాకందముచం,దమునన్ రెండరలు దెలియఁ • దనరింపన్
సమ మనుగీతికృతులలోఁ, గమలాహృదయాబ్జవాస • కమలాక్షా. 347

---

* కరివరద పరమకృప • ధరణిధర సురవినుత కనకవసన నరహరి•గరుడగమన
నళినకరపదనయన•దళితఖరదనుజలయ నరసఖ పరగుణనిధి • శరధిశయన
పరమపదనిలయ హరి•పరమపురుష ప్రకృతికిఁ బరుఁడని నినునిగమని•వహముపలుకు
నిరతమునుహృదయమున•నినుఁ దలఁతునను మనుపు మనియనఘచరిత జల•దనిభతనువ
తే. సర్వలఘుసీస మీరీతి • సకలసుకవి,వరులు చెప్పుదు రిలమీఁద•వరుస నెల్ల
వారు మెచ్చంగ సర్వేశ • వారిజాక్ష, కామెపల్లీశ యచ్యుత • కామజనక. 345

ఈపద్యము (పూ. ము.) లో నున్నది. 1 కెదురయి (ప). 2 ఉరుల (ప).
3 వరుషుఁడనుచు (ఓ).

ఉద్గీతి.

మొదలిసగము చపలగతిం, దుద న్సగము పథ్యగతిని ♦ దొడరంగా
నిది యుద్గీతి యనం దగు, విదురాక్రూరాదివరద ♦ వేణుధరా. 348

ఉపగీతి.

ధరఁ జపలాకందమువై, ఖరి న్సగం బైనఁ ♦ గావ్యములన్
బరఁగు నుపగీతి పూర్వాపరవ్రజతమిత్ర ♦ మార్తాండా. 349

ఆర్యాగీతి.

సముదీరితపథ్యాకం, దముఁ గన్నను నొక్కగురువు ♦ దాకించినచో
క్షమ నార్యాగీతి యగు, న్గమలాప్రాణేశ సహజ♦కందం బదియే. 350

సమగీతులందు నాటవెలఁది.

మేలు మే లటంచు ♦ మిత్రులు ముగ్గురు, వింత వింత యనుచు ♦ విబుధు లిద్ద
అహహ యనుచు సూరు♦లయిదుగురును మెచ్చ, నాటవెలఁది మాఁట♦నలరు సగము.

తేటగీతి.

మిత్రుఁ డొక్కఁడు వీణియ♦మీఁటుచుండ, విబుధవరు లిద్ద అర్థంబు♦విప్పి చెప్ప
నినులు నిద్దఱు వినుచుండ♦నేకగతిని, దేటగీతంబు మాఁటను ♦ వాట మయ్యె. 352

విషమగీతులందు నెత్తుగీతి.

సురనాథుమీఁద♦సూరు లిరువురు, రెంట విరతి
ధరణిఁ బ్రాసంబు ♦ [1]దనరు హరి యెత్తుగీతియందు. 353

కమలనగీతి.

హగణ మైనఁ జాలు నగణ♦మైనఁ జాలు హగణ
నగణములును రెండు గలసి ♦ వాటి యంఘ్రి కేడు
తగినవిరతి నాలుగింటఁ ♦ దనరఁ బ్రాస మొదవి
మిగుల మెఱయుచుండుఁ ♦ గృతులఁ గమలనాఖ్యగీతి. 354

పవడగీతి.

అవని ముగురుభాను ♦ లాదిత్యపతు లిద్ద, అవల నేగు రర్కు ♦ లర్థమునకుఁ
బవడగీతియందుఁ ♦ బ్రాసముల్ సమకూఱు, నవియె యాటవెలఁది♦యందు లేవు.

వ. ఇది నవగీతివివేకం బింక బిరుదావళిలక్షణం బెఱింగించెద. 356

తే. క్షితి మహారాష్ట్రభాషచేఁ♦జెప్పఁబడెడు, భీకరోక్తులు బిరుదు లై♦పెక్కు దనరు
[2]వాటబిరుదావళియొనర్ప♦వలయునండ్రు, బుధులుసంబుద్ధి పదములఁ♦బొసఁగఁగూర్చి.

---

1 దనరు నెత్తుగీతియందు (పూ. ము) ఛందోభంగము. 2 వాని (పూ. ము). 'వాట' అని వ్రాఁతప్రతులలోనిపాఠము తప్పని దిద్దినయెడల 'వాన' అనియుండవలెను.

చ. అతిభుజవిక్రమోద్భవము ♦ లై రిపుకర్ణకఠోరకంబు లై
[1]యతులితవీరవాక్కు లయి ♦ యాదిమపార్థివలాంఛనంబు లై
ప్రతిపదనూతనంబు లయి ♦ భాసిలుసూక్తులు గూర్చి స్వస్తివా
క్యతతులఁ జెప్ప నొప్పు బిరు♦దావళి సార్వవిభక్తికంబుగాన్. 358

చ. సలలితవాక్యగుంభనల ♦ సర్వవిభక్తుల [2]దీవనంబులన్
జెలు వగుపద్య మొక్కటి ర♦చించినపిమ్మట గౌడరీతి సం
కలితచతుష్కషట్కదళ♦గద్యము లెన్మిదియుం బదాఱు నిం
పలరఁగఁ గూర్చి పేర్చి బిరు♦దావళిఁ జెప్పఁగ నొప్పు నెంతయున్. 359

చక్రవాళము.

క. ఒకపద్యముపిదప దళా, ష్టకసందర్భాష్టగద్య ♦ చతురం బగుఫ
క్కిఁ బేరు చక్రవాళం, బకట చతుర్భద్ర మదియె ♦ యచ్యుత మఱియున్. 360

క. తొలిసమసనాంత్యవర్ణయు,గళమే పునరుక్తిఁ గాఁగఁ ♦ గైకొని సామీ
ప్యలసత్సమాసము మొదల, నలరించినఁ జక్రవాళ ♦ మగు దాశార్హా. 361

తే. అవధరింపుము దేవ ది♦వ్యప్రభావ, భావనాతీత నిస్తుల♦[3]పరమపూత
పూతనాజైత్ర సుత్రామ♦పుత్త్రమిత్ర, మిత్రశశినేత్ర నిర్జర♦స్తోత్రపాత్ర. 362

చిత్రకవిత్వము

సీ. అనులోమము విలోమ♦ము నిరోష్ఠ్యమును దల,కట్టును గుడులు శృం♦గములు నక్ష
రవిలోపమును బద♦భ్రమకంబు పద్యభ్ర,మకమును సల్లెంట్లు ♦ మఱియు నేక
పదియు ద్విపదియుఁ ద్రి♦పదియును నేకవ,ర్ణంబును ద్వ్యక్షరి ♦ త్ర్యక్షరియును
సరవి నిచ్ఛావాక్య♦సంఘట్టనంబును, నాదిగాఁ గొన్ని ప♦ద్యంబు లెల్ల

తే. క్షితినిఁ జిత్రకవిత్వప్ర♦సిద్ధనామ, ధేయములచేతఁ బెం పొంది ♦ తెలివి మీఱు
[4]వానిఁ దెలియఁగ వచియింతు ♦ వాసుదేవ, నందగోపాంగనాపుత్త్ర♦నరకజైత్ర. 363

అనులోమము.

క. దామోదరసామతనధ, రామాసరసాకరదశ♦రథహారిరాధా
కామా సదయాతిపరమ, ధామా వరయాదవకుల♦దారకరాసా. 364

విలోమము.

సారాకరదాలకువద, యారవమాధామరపతి♦యాదసమా కా
ధారారిహాధరశదరక, సారసమారాధనతమ♦సారదమోదా. 365

---

1 యతులనిరుద్ధ (ప.ఓ.). 2 దీవనోక్తులన్ (ప.ఓ.). 3 పరమమూర్తి (పూ.ము
పునరుక్తి నియమభంగము. 4 వాఁటి యని తాటాకుపుస్తకములన్నిటను గలదు.

నిరోష్ఠ్యము

క. పావన పాఫాబాభా, మావా యనునాఱులిపులు ♦ మఱి పద్యములో
భావింప దొరల కుండిన, భూవలయమున న్నిరోష్ఠ్య♦ము పిసాళించున్. 366

క. నరహర్యక్ష దయాకర, కరిరక్షణ చక్రహస్త ♦ కాంచనచేలా
గరుడతురంగ జనార్దన, ఖరదైత్యనికృంతన హరి ♦ కంజదళాక్షా. 367

తలకట్లు.

క. హర కలశజ తపన పవన, శరభంగ మతంగ దక్ష ♦ సత్యావాసా
స్మరపదయుంగ గరుడధ్వజ, ధరధర మమ్మరయుం మనఁగఁ ♦ దలకట్టులగున్. 368

గుడులు.

క. విరివిని నిలిచిరి విని చి,క్కిరి దివి నిశిఁ దిరిగిరి తిరి♦గి మిడికి భీతి
ల్లిరి చింతిల్లిరి తివిరిరి, సిరికొఱకు ధనాఢ్యు లనఁగ ♦ క్షితి గుడుపు లగున్. 369

కొమ్ములు.

క. గురుఁడును శుక్రుఁడు నుగ్రుఁడు
పురుహూతుండును శుకుండు ♦ బుధుఁడును గుహుఁడున్
బురుకుత్సుండును గుత్సుఁడు
గురునుతు లొనరించి రనఁగఁ ♦ గొమ్ములు కృష్ణా. 370

అక్షరవిలోపము.

క. రవికన్యాసుందరకర, మవలంబన మోర్చి యూఁదె ♦ నచ్యుతుఁ డని యే
నవవర్ణవిలోపముగా, నవనిం బఱియింప వలయు ♦ నార్యులు నలరన్. 371

పదభ్రమకము.

క. ధీరానానారాధీ, ధారాకరతాతరళిత ♦ తారకరాధా
ధారాసుతతసురాధా, ధారితతరిధావ నాఁ బ♦దభ్రమక మగున్. 372

పద్యభ్రమకము.

క. రాధానాథా తరళిత, సాధకరథతావరసుత♦సగసనిధానా
నాధానిసరసతనురవ, తాధరకధసాతళిరత♦ధానాధారా. 373

నల్లెంట్లు.

క. నారదమునిశార్దూలము, కూరిమి నజినంబు గప్పు♦కొని వేడుకతో
నారాయణవాసమున క,నారత మేతెంచు ననఁగ ♦ నల్లెంటు లగున్. 374

ఏకపాది.

తే. మతివినాయకభరితస•మ్మదుఁ డనంగ, మతివినాయకభరితస•మ్మదుఁ డనంగ
మతివినాయకభరితస•మ్మదుఁ డనంగ, మతివినాయకభరితస•మ్మదుఁ డనంగ. 375

ద్విపద.

తే. సౌమ్యగురుకవుల్ నినుఁ బ్రీతి • సరసిజాక్ష
భోగిభోగాసనుం డని • [1]పొలుచు టరుదె
సౌమ్యగురుకవుల్ నినుఁ బ్రీతి • సరసిజాక్ష
భోగిభోగాసనుం డని • పొగడ ద్విపద. 376

త్రిపద.

తే. దేవమునివంద్య గోవింద • దితిజహరణ
పుండరీకాక్ష యవ్యక్త • పుణ్యపురుష
యమరసన్నుత గోపాల • హరి ముకుంద
దేవ యవ్యక్త హరియు నాఁ • ద్రిపదయయ్యె. 377

ఏకాక్షరి.

క. నానానననానున్నన, నూనను నిన్ననెను నేను•నున్నునినినసై
నానీననునానానును, నానూన యనంగ నొంటి•యక్షర మయ్యెన్. 378

ద్వ్యక్షరి.

క. మునినామా మమ్మును మన,మున నూనిన నేమమునను • మొనమానను న
న్మనుమని మననము మన్నన, ననుమానానామునిన [2]య•న ద్వ్యర్ణమగున్. 379

త్ర్యక్షరి.

క. మానితమతితో మమతను, నీనామము నేమమునను • నేను మనమునన్
నూనమున మతము మానను, దానకముగఁ దలఁతు ననఁగఁ • ద్ర్యక్షరి యయ్యెన్.

ఇచ్ఛావాక్యసంఘట్టనము.

క. తోఁటలు లెస్సైన యున్నవి, తాటాదూటములు గావు • తాపసు లుండన్
బేఁటలు దామోదరుచె, ల్లాటలకు న్శైశవులు మధు•రాపురిచెంతన్. 38

వ. ఈపద్యమునఁ దోఁట తాట పేఁట ఆట యనుమాట లర్థవంతముఁగాఁ గూర్చుట
జేసి దీనిపేరు ఇచ్ఛావాక్యసంఘట్టనము. 38

---

1 పోల్చు (పూ. ము); పొగడు (Ed.). 2 'యనం ద్వ్యర్ణమగున్' అ ఉండవలెను. 'యనద్వ్యర్ణ' ఇందు 'న' గురువుకాదు గనుక ఛందోభంగము.

బంధకవిత్వము.

సీ. గోమూత్రికాఛత్ర • గుచ్ఛకుండలినాగ, కంకణమర్దల • ఖడ్గచక్ర
పంకజసర్వతో • భద్రమాలాక్షరీ, ప్రముఖబంధంబు లే • ర్పడఁగఁ జెప్ప
వృత్తము ల్బంధక • విత్వవిశ్రుతము లై, కవులకుఁ జెవులపం • డువులు సేయఁ
బటుతరప్రౌఢిమఁ • బండితపామర, సాధారణంబుగా • జగతిలోన
తే. రాధికాకేళికాలోల • రమ్యశీల, భూరిగుణసాంద్ర యదుకులాం • భోధిచంద్ర
వల్లవీమానచోర దు • ర్వారశూర, పరమవాచాల రాజగో • పాలబాల. 383

తే. మొనసి యెద్దుచ్చరేఖల • మూలలందు
వలయఁ బద్యంబు నాలుగం • ఘ్రులను వ్రాసి
చదివిరేనియుఁ సుకవులు • సమ్మదమున
ధాత్రి గోమూత్రికాఖ్యబం • ధంబు దనరు. 384

గోమూత్రికాబంధము.



మాలిని. కనకనయనవైరీ • కాదపాహారవాహా
వనజనయనశౌరీ • వాదవాహారివాహా
వనధనదవిధిజ్ఞా • పాదసంభూతగంగా
వినయనరవిధిజ్ఞా • వేదసంభూతగంగా.



క. వితరణశారదయార్ణవ, ధృతచక్రధరనరసింహా • ధృవశోధిమహా
వితరణధీరనయార్ణవ, జితనక్రపరతరగాహా • జీవనధిగృహా.



ఛత్రబంధము.

క. పారదమదనకవసుధర
దారద సమసమసనాసఁదరవ
చారీమారవరాకా
కారాపరదారధసువఁకనదమ

గుచ్ఛబంధము.



మాణవకవృత్తము.—

గాదిలితో మాలదిగా, గాదిలకించెన్ బదిగా
గాదిబకృష్ణుం డదిగా, గాదిడవాచా లిదిగా.

కుండలినాగబంధము.

క. ఇలతో నెనబదినాలుగు, నిలయంబు లగుఁ బయోధ•నిభనీలాంగా
మెలిగొన్న పామువలె వెలు,పలగుఁ దలతోఁకనాగ•బంధంబునకుఁ.



చ. ద్యుతిధరదేవకీతనయ•తోయభవస్తుత భూరమేశ సం
మితగుణసారభూతిదయ•మేయబృహజ్జవపూరుషావనా
జితనరకాపురాతనయ•జేయసువిష్కరభారవాహశా
శ్వతపురుహూతపీతదవ•పావకశస్తపురాణకోవిదా.

కంకణబంధము.



సేవే గోపాలం కేశిఘ్నం, గోవృద్ధ్యైశ్రీధ్రుంకంశంభుం
శ్రీదం భూనాథం వీనార్యం, కందాభాసం నీరాగారం.

మద్దలబంధము.



రాజులు రాజశయానా, లాజలు చల్లినయానన్
పూజలు గావశవర్తిన్, రాజిలు రాజనవయా్యా.

ఖడ్గబంధము.

లక్షణము:—

క. చరణాంత్యవర్ణ మొక్కటి, చరణయుగాద్యంబు జేసి • సరసులు ముమ్మా
రిరుగడల మధ్య మొకటిగ, పరుజుల గదియింప • ఖడ్గబంధం బొనరున్.

లక్ష్యములు:—

క. శమదమసమధికచిత్తా, విమలాంభోజారిహస్త•విష్టరకర్ణా
యమళార్జునతరుభంజన, కమలాధరణీసనాథ • కంధరవర్ణా.



క. ధనదనవీనకనత్కన, కనకాంబరవాసుదేవ • కరుణాపాంగా
నివరద శుభకర దళ,త్కనకకశిపు పూర్వదేవ•కందనిభాంగా.

క. శూరవరద రఘువరమురమారణ చాణూరకంస • మధుపౌండ్రహరా
రారాజత్కనకాంబర, ఘోరగ్రాహారిరక్ష • గోపీజారా.

క. శారదరసారమణదర, పారదరజనీశకీర్తి • పావనచరితా
తారకరిపువినుతహరియ, పారదయార్ణవముకుంద • భావజతాతా.



సుగంధి:—

కోరితీరి వారిజాక్షు ♦ గోరఁజేరఁ జేరవే
వేరువడ్డదైత్యులోమ్ము ♦ వేగిలించి లెస్సగా
గారవించి యతనిపుత్రు ♦ గాంచి వేడ్కఁ బ్రోవవే
వేరువేర నింగినిల్చి ♦ వేల్పులెల్ల మ్రొక్కఁగన్.

చక్రబంధము.

లక్షణము:—

సీ. వర్తులాకృతులుగా పదిగీతులు లిఖించి యాతలితరమధ్యమాలయమున
నంటఁగడలెల్ల నారురేఖలు గీసి క్రిందిపందొమ్మిదో ఛందమునను
బ్రోదిపుట్టినవృత్త మేదైన మూడంఘ్రు లటువ్రాసి నడిమింటి నాదివర్ణ
మేది యయ్యోను నది యినుమారు రాఁజెప్పి మూఁట నారెట నామములరచించి

గీ. కడలు గలయంగ నాలవ ♦ కాలువలికి, చక్రబంధస్వరూపంబు ♦ సభ్యులెల్ల
వ్రాయఁదగుఁ గామెపల్లీశ ♦ వారిజాక్ష, జమ్మికడనున్న గోపాల ♦ చారుశీల.

చక్రబంధము.



లక్ష్యము:—

శా. భద్రాకాముకసోమసూర్యనయనా ♦ భ్రాజిష్ణశౌర్యక్రమా
క్షుద్రాక్రుద్ధ విమర్శితాంగనతతా♦స్తోకప్రసంపత్కరా
భద్రానూనజయావహావినయవా♦గ్భావిష్కృతాయక్షమా
మాద్రీశా భవతక్షుకా శుభకరా ♦ మాంగల్యరాసోద్యమా.

అష్టదళపద్మబంధము.



స్రగ్ధర. రాధాసక్తారసగ్రా♦వ్రజకులతిలకా♦త్రాతకృత్వాప్రియధేరా
రాధేయత్వాప్రకృతత్రా♦ప్రవిమలసుగుణా♦గ్రావవర్యాప్రధీరా
రాధీప్రర్యావవగ్రా♦ప్రకటదనుజజై♦త్రాపదప్రోద్ధధూరా
రాధూత్థప్రోదపత్రా♦ప్రరుచిరపృథుక♦గ్రాసరక్తాసధారా.

సర్వతోభద్రబంధము.

వం	దే	స	దా	దా	స	దే	వం
దే	వ	రం	ప	ప	రం	వ	దే
స	రం	గ	కం	కం	గ	రం	స
దా	ప	కం	త	త	కం	ప	దా
దా	ప	కం	త	త	కం	ప	దా
స	రం	గ	కం	కం	గ	రం	స
దే	వ	రం	ప	ప	రం	వ	దే
వం	దే	స	దా	దా	స	దే	వం

వందేసదా దాసదేవం, దేవరం పవరం వదే
సరంగకంకంగరసం, దాపకంతతకం పదా.

మాలికాబంధము. 1

అనంత నందనందనా సనాతనా జనార్దనా
ఘనాటరత్నరక్షరమ్యనాగనాథవాశనా.

మాలికాబంధము. 2

చ. ఖరహర ధీరదేవకన•క ప్రకటాంబరవీరసారదు
ర్ధరధరవార వేణురవ•రమ్యరమేశ మహామహామహీ
ధరగరహారసన్నుత కృ•తజ్ఞతశిష్టపరాపరాపరం
శరణ రజోరమావిశద•శస్తశమాత్మక శ్రీకళాకరా.

వ. ఇది బంధకవిత్వం బిఁక గర్భకవిత్వంబు వివరించెద. 385

గర్భకవిత్వము.

సీ. గాంగేయకౌశేయ♦ఘనకందగీతసద్గర్భచంపకమాలి♦కయుం వరిష్ఠ
కందపద్యద్వయ♦కమలవిలసితరుగ్మవతీకాగర్భిత♦క్రౌంచపదము
గీతమత్తేభవి♦క్రీడితాకందగర్భితసీసము నట షడ్వృత్తగర్భి
తోత్పలమాలిక♦యును సుకల్పితకల్పవల్లియుం సీసరూ♦పద్విపదయుం
స్రగ్విణీగర్భభు♦జంగప్రయాతంబు కందగర్భితమణి♦గణనికరము
[1]కలితచతుర్విధ♦కందపద్యము నష్టవిధకందమును బంచ♦విధసువృత్త
తే. మాదిగాఁ గలకొన్నిష♦ద్యములు పెక్కు, సరవిఁ బద్యము లిమిడి దో♦షములులేక
కాన వచ్చిన నవి యెల్ల ♦ గర్భకవిత, ధరణి నొప్పారు[2]సిరీతిఁ ♦ దనరి కృష్ణ. 386

కందగీతగర్భచంపకమాల.

చ. నరహరి కేశవా వనజ♦నాభ రమాధవ వంశహస్త బం
ధురసుగుణాకరా దురిత♦దూర జనార్దన దోర్బలాఢ్య గీ
[3]ర్వరగిరిశస్తుతా మురహ♦రా సురపూజితముఖ్యపాద సుం
దరపురుషాగ్రణీ భుజగ♦తల్ప శచీపతిపుత్త్రరక్షణా. 387

వ. ఇది భాషాపరిచ్ఛేదములోఁ దెలుపఁబడియె. 388

కందద్వయకమలవిలసితరుగ్మవతీగర్భక్రౌంచపదము.

ద్వారవతీనా♦థా సదుదారా తరుణధవళకర ♦ ధరనుతనామా
మారమణీధా♦మా సుకుమారా మరుదధిపతిరిపు♦మదగిరిశంబా
సారసనేత్రా ♦ సత్యవిచారా శరరుహభవముఖ♦సకలసురేశా
శూరకులా తే♦జోజితసూరా సురవరమణినిభ♦సురుచిరదేహా. 389

వ. ఇది వర్ణపరిచ్ఛేదములోఁ దెలియఁజేయఁబడియె. 390

మత్తేభవిక్రీడితాగీతకందగర్భసీసము.

వినయసంపన్నర♦విప్రభూతరమణీనాథా పయోజేక్షణా నరాప్త
విభయదాకార హ♦విర్భుగాయతరిపుప్రాణానిలాహీశ్వ♦రా రమేశ
విలయకాలానల♦విక్రమప్రథిత సాల్వగ్రావవృద్ధశ్ర♦వా వరేణ్య
విలయశీలా యదు♦వీర కౌస్తుభధరా చక్రీ యశోదాత్మజా ముకుంద
తే. కరివరద పూతనాంతక ♦ గరుడగమన, సత్వసహిత కామజనక ♦ శంకరసఖ
కనకవసన సుందరదేహ ♦ వనధిశయన, సనకమునివినుతచరణ♦సరసిజయుగ. 391

వ. ఇది వళిప్రాసపరిచ్ఛేదములోఁ దెలుపఁబడియె. 392

---

1 కనలు (ఓ). 2 విఖ్యాతి (ఓ). 3 ర్ధర (ప).

వాణీపద్మాంబారతిదరధ్వనితాళిమధురగర్భోత్పలమాలికావృత్తము.

ఉ. శారదశాసితప్రసవ•చాపవిఖండన సామసన్నుతా
తారణదాసపోషధవ • తాపసమండన ధర్మతత్పరా
వారణభాసురప్రభవ•ప్రాపకఖండన వాసవానుజా
పారద వాసుదేవ భవ•పాపవిదండన భర్గపూజితా. 293

ఇది యీపద్యపరిచ్ఛేదముతుదను దెలిపెదము.

కల్పితకల్పవల్లిప్రహారణకలిత

కరధృతకరుహం • కరిహితకరణం, కరుహాసఖరుచిం • గరుడఖగరథమ్
ఖరఘనకరవిం • ఖరతరకరగం, గరళముఖరిపుం • గరధరకరతమ్. 394

ఇది సంధిపరిచ్ఛేదములోఁ దెలిపెదము.

మఱియుఁ, గల్పితకల్పవల్లి భాస్కరవిలసితము.

అక్షరహారివిక•చాంబురుహాక్షా, యక్షపసఖనుత • యదుకులదక్షా
రక్షకసురవిదు•రద్విపరక్షా, రాక్షసవిదళన • ప్రరుచిరవక్షా
పక్షగపతిరథ • పౌండ్రవిపక్షా, భక్షితదవశిఖి • బహుసవదీక్షా
వృక్షగసహచర • ఋక్షసదృక్షా, ఋక్షపదుహితృప • ఋషిజనపక్షా. 395

గర్భప్రథమకందము.

అక్షరహారివికచాంబురు,హాక్షా యక్షపసఖనుత • యదుకులదక్షా
రక్షకసురవిదురద్విప,రక్షా రాక్షసవిదళన • ప్రరుచిరవక్షా. 396

గర్భద్వితీయకందము.

పక్షగపతిరథ పౌండ్రవి,పక్షా భక్షితదవశిఖి • బహుసవదీక్షా
వృక్షగసహచర ఋక్షస,దృక్షా ఋక్షపదుహితృప • ఋషిజనపక్షా. 397

గర్భద్విపద.

అక్షరహారివిక•చాంబురుహాక్ష, యక్షపసఖనుత • యదుకులదక్ష
రక్షకసురవిదు•రద్విపరక్ష, రాక్షసవిదళన • ప్రరుచిరవక్ష
పక్షగపతిరథ • పౌండ్రవిపక్ష, భక్షితదవశిఖి • బహుసవదీక్ష
వృక్షగసహచర • ఋక్షసదృక్ష, ఋక్షపదుహితృప • ఋషిజనపక్ష. 398

లాలిపాట.

అక్షరహారివిక•చాంబురుహాక్షా, యక్షపసఖనుత • యదుకులదక్షా
రక్షకసురవిదు•రద్విపరక్షా, రాక్షసవిదళన • ప్రరుచిరవక్షా. లాలి.

పక్షగపతిరథ ♦ పౌండ్రవిపక్షా, భక్షితదవశిఖి ♦ బహుసవదీక్షా
వృక్షగసహాచర ♦ ఋక్షసదృక్షా, ఋక్షపదుహితృప ♦ ఋషిజనపక్షా. లాలి. 399

పెండ్లిపాట.

అక్షరహారివిక♦చాంబురుహాక్షా, యక్షపసఖనుత ♦ యదుకులదక్షా
రక్షక సురవిదు♦రద్విపరక్షా,రాక్షసవిదళన♦ ప్రరుచిరవక్షా. [1]గౌరీకల్యాణవైభవమే.
పక్షగపతిరథ ♦ పౌండ్రవిపక్షా, భక్షితదవశిఖి ♦ బహుసవదీక్షా
వృక్షగసహాచర♦ఋక్షసదృక్షా, ఋక్షపదుహితృప♦ఋషిజనపక్షా. గౌరీకల్యాణ
[వైభవమే. 400

ధవళము.

అక్షరహారివికచాంబురు♦హాక్షా యక్షపసఖ
రక్షకసురవిదురద్విప♦రక్షా రాక్షసవిదళన
పక్షగపతిరథ పౌండ్రవి♦పక్షా భక్షితదవశిఖి
వృక్షగసహాచర ఋక్షస♦దృక్షా ఋక్షపదుహితృప. 401

[2]సువాల.

అక్షరహారివిక♦చాంబురుహాక్షా, యక్షపసఖనుత ♦ యదుకులదక్షా
రక్షకసురవిదు♦రద్విపరక్షా, రాక్షసవిదళన ♦ ప్రరుచిరవక్షా. సువ్వి సువ్వాలలే. ౧
పక్షగపతిరథ ♦ పౌండ్రవిపక్షా, భక్షితదవశిఖి ♦ బహుసవదీక్షా
వృక్షగసహాచర♦ఋక్షసదృక్షా,ఋక్షపదుహితృప♦ఋషిజనపక్షా. సువ్వి సువ్వాలలే.

అర్ధచంద్రికలు.

అక్షరహారివిక♦చాంబురుహాక్షున్. ౧
యక్షపసఖనుత ♦ యదుకులదక్షున్. ౨
రక్షకసురవిదు♦రద్విపరక్షున్. ౩
రాక్షసవిదళన ♦ ప్రరుచిరవక్షున్. ౪
పక్షగపతిరథ ♦ పౌండ్రవిపక్షున్. ౫
భక్షితదవశిఖి ♦ బహుసవదీక్షున్. ౬
వృక్షగసహాచర ♦ ఋక్షసదృక్షున్. ౭
ఋక్షపదుహితృప ♦ ఋషిజనపక్షున్. ౮

---

1 'గౌరీకల్యాణావైభావమే' అని (ఓ. ప.) లలో వ్రాసిఉన్నది.

2 సువ్వాలే; (పూ. ము.).

[1]కందగర్భసీసరూపద్విపద.

మకరకుండలకర్ణ • మహితాభ్రవర్ణ శకటదానవవిపక్ష • కమలజాక్ష
శుభికాలసత్ఫాల • సుయశోవిశాల యభిరమతస్నిగ్ధయా•పీతదుగ్ధ
శ్రితదేవతరుమూల • చేదీశకాల ధృతమణిధరగదారి • తపతికథిత
నివసితవైకుంఠ • నియతాబ్జకంఠర వికళాదశుభనేత్ర • విజయమిత్ర
తే. సతతసనకాదిసన్నుత • చతురచరిత, యాదవకుల సత్యనిరత • యచ్యుత మధు
విదళన హరిశాశ్వతకృష్ణ•విదురవరద, భవవిరించినుతా యంచుఁ • బ్రస్తుతింప. 41

గర్భద్విపద.

మకరకుండలకర్ణ • మహితాభ్రవర్ణ
శకటదానవవిప•క్షకమలజాక్ష
శుభికాలసత్ఫాల • సుయశోవిశాల
యభిరమతస్నిగ్ధ • యాపీతదుగ్ధ
శ్రితదేవతరుమూల • చేదీశకాల
ధృతమణిదరగదా•రితపతికథిత
నివసితవైకుంఠ • నియతాబ్జకంఠ
రవికళాదశుభనే•త్ర విజయమిత్ర. 4

గర్భకందము.

సతతసనకాదిసన్నుత, చతురచరిత యాదవకుల • సత్యనిరత య
చ్యుత మధువిదళన హరి శా,శ్వత కృష్ణ విదురవరద భ•వవిరించినుతా. 4

స్రగ్విణీగర్భభుజంగప్రయాతము.

నమో దాశకా వేణు • నాదప్రవీణో, ద్యమా యాశుషేణా మ•హాయావనారీ
రమాధీశ దామోద•రా దేవదేవో, త్తమా భేశమిత్రాక్ష•[2]యింద్రానుజాతే.

గర్భస్రగ్విణీవృత్తము.

దాశకా వేణునా•దప్రవీణోద్యమా
యాశుషేణామహా•యావనారీరమా
ధీశ దామోదరా • దేవదేవోత్తమా
భేశమిత్రాక్ష యిం•[3]ద్రానుజాతే నమో.

---

1 కందగర్భద్విపదరూపసీసము (ఓ). 2 తార్క్ష్యానుయాయీ-(పూ. ఇందును యతిభంగము. 3 ఈచరణమున (ప. ఓ.) లలోనిది పాఠము ఇందును భంగము.

కందగర్భమణిగణనికరము.

కరధృతజలజుని ♦ గరిపతివరదుఁ, వరతనురుచిజిత ♦ వనదుని బరముఁ
బరివృఢుఁ గొలిచెదఁ ♦ బరపదశరణుఁ, శరవణభవనుత ♦ చరితుని గరుణన్. 410

గర్భకందము.

కరధృతజలజుని గరిపతి, వరదుఁ వరతనురుచిజిత ♦ వనదుని బరముఁ
బరివృఢుఁ గొలిచెదఁ బరపద, శరణు న్శరవణభవనుత ♦ చరితుని గరుణన్. 411

చతుర్విధకందము.

రెండవచరణంబునకు, న్రెండవగణ మాది గాఁగ ♦ నిర్మించినచో
దండిఁ జతుర్విధకందము, పాండవపక్షా మెలంగుఁ ♦ బ్రాజ్ఞులసభలన్. 412

చతుర్విధకందము.

బలులేమిచేత వేసరు, చెలికిం జిపిటంబు లీయఁ ♦ జేకొని కృపతోఁ
గలి మిచ్చినావు కేరుచు, నెలమిం గృప జెంగితద్జ్ఞ ♦ హితవుగ విపులన్. 413

గర్భద్వితీయకందము.

చిపిటంబు లీయఁ జేకొని, కృపతోఁ గలి మిచ్చినావు ♦ కేరుచు నెలమిం
గృప జెంగితద్జ్ఞహితవుగ, విపులం బలులేమిచేత ♦ వేసరుచెలికిన్. 414

గర్భతృతీయకందము.

కలి మిచ్చినావు కేరుచు, నెలమిం గృప జెంగితద్జ్ఞ ♦ హితవుగ విపులన్
బలులేమిచేత వేసరు, చెలికిం జిపిటంబు లీయఁ ♦ జేకొని కృపతోన్. 415

గర్భచతుర్థకందము.

కృప జెంగితద్జ్ఞహితవుగ, విపులన్ బలులేమిచేత ♦ వేసరుచెలికిం
జిపిటంబు లీయఁ జేకొని, కృపతోఁ గలి మిచ్చినావు ♦ కేరుచు నెలమిన్. 416

మాలికాచతుర్విధకందము.

తరతర మవర్ణ మాదిగ, దొరలించిన మాలికాచ ♦ తుర్విధకందం
బరుదారును సత్కృతులం, దురగాధిపనవ్యతల్ప ♦ యుదధిశయానా. 417

క. శ్రీభూమీన వరద హరి, గోభూమానవవినుత సు ♦ గుణబుధ మధునా
శా భీమా నవకృష్ణఘు, నాభా మానవహరి దరి ♦ యభవకమలనా. 418

గర్భద్వితీయకందము.

భూమీన వరదహరి గో, భూమానవవినుత సుగుణ ♦ బుధ మధునాశా
భీమా నవకృష్ణఘనా, భామానవహరి దరి యభ♦సకమలనా శ్రీ. 41

గర్భతృతీయకందము.

మీనవరద హరిగోభూ, మానవవినుత సుగుణబుధ ♦ మధునాశా భీ
మా నవకృష్ణఘనా భా, మానవహరిదరియభవక ♦ మలనా శ్రీభూ. 42

గర్భచతుర్థకందము.

నవరద హరిగోభూమా, నవవినుత సుగుణబుధమధు♦నాశా భీమా
నవకృష్ణఘనాభామా, నవహరిదరియభవకమల ♦ నా శ్రీభూమీ. 4

అష్టవిధకందము.

రెండేసిగణంబులపై, నుండినగణ మాది గాఁగ ♦ నొనరఁగఁ జదువన్
ఖండితసౌంభకఘోటకి, తాండజ యష్టవిధకంద ♦ మనఁగాఁ బరఁగున్. 4

ప్రథమకందము.

తన కిరుగెలనను కనలుచుఁ, గొన బయి గిలిపెడుకనుగోలు♦కులఁ దగుఁ బెలుచ
ఘనులను గలయం బెనఁకువఁ, గనుచుం గలుములఁ దనిపెను♦ఖలశృంఖల మై.

ద్వితీయకందము.

కనలుచుఁ గొనబయి గిలిపెడు, కనుగోలుకులఁ దగుఁ బెలుచను ♦ ఘనులను గల
బెనఁకువఁ గనుచుం గలుములఁ, దనిపెను ఖలశృంఖల మయి ♦ తన కిరుగెలనన్

తృతీయకందము.

గిలిపెడుకనుగోలుకులఁ దగుఁ, బెలుచ ఘనులను గలయను ♦ బెనఁకువఁ గనుచు
గలుములఁ దనిపెను ఖలశృం, ఖల మయి తన కిరుగెలనను ♦ గనలుచుఁ గొన

చతుర్థకందము

కులదగుబెలుచ ఘనులను, గలయం బెనఁకువఁ గనుచును ♦ గలుములఁ దనిపెన్
ఖలశృంఖలమయి తనకిరు, గెలనను కనలుచు గొనబయి ♦ గిలిపెడుకనుకోల్.

పంచమకందము.

ఘనులను గలయం బెనఁకువఁ, గనుచుం గలుములఁ దనిపెను ♦ ఖలశృంఖల మై
తన కిరుగెలనను గనలుచుఁ, గొన బయి గిలిపెడు కనుకోలు♦కులఁ దగుఁ బెలు

షష్ఠకందము.

పెనఁకువఁ గనుచుం గలుములఁ, దనిపెను ఖలశృంఖల మయి ♦ తన కిరు గెలనన్
గనలుచుఁ గోనబయి గిలిపెడు, కనుగొలుకులఁ దగుఁ బెలుచను♦ఘనులనుగలయన్.

సప్తమకందము.

కలుములఁ దనిపెను ఖలశృం, ఖలమయి తన కిరు గెలనను ♦ గనలుచుఁ గోన బై
గిలిపెడుకనుగొలుకులఁ దగుఁ, బెలుచ న్ఘనులను గలయను ♦ బెనఁకువఁ గనుచున్.

అష్టమకందము.

ఖలశృంఖల మయి తన కిరు, గెలనను గనలుచుఁ గోన బయి ♦ గిలిపెడుకనుగొ
లుకులఁ దగుఁ బెలుచ న్ఘనులను, గలయం బెనఁకువఁగనుచును♦గలుములఁదనిపెన్.

కందద్వయనీలోత్పలమాలామణిగణనికరగర్భసరసిజవృత్తము.

శ్రీవర్ధిష్ణుం బావనజీవు ♦ న్జితభృగుతనయుని ♦ సిరి గలుగుటకై
భావింతు న్సంభావితభావుం ♦ బ్రతియుంగ సముదిత♦బహుతనుమహితున్
దేవేంద్రాదిప్రస్తుత దేవు ♦ న్దళితతనయతుహిన♦దినకరకిరణున్
ధీవిద్యాద్యోతు న్వసు దేవు ♦ న్ధృతిమదగుణయుతుఁ ♦ దృణితవిదురదున్. 431

గర్భప్రథమకందము.

శ్రీవర్ధిష్ణుం బావన, జీవు న్జితభృగుతనయుని ♦ సిరి గలుగుట కై
భావింతు న్సంభావిత, భావుం బ్రతియుంగసముదిత♦బహుతనుమహితున్. 432

గర్భద్వితీయకందము.

దేవేంద్రాదిప్రస్తుత, దేవు న్దళితతనయతుహిన♦దినకరకిరణున్
ధీవిద్యాద్యోతు న్వసు, దేవు న్ధృతిమదగుణయుతుఁ ♦ దృణితవిదురదున్. 433

గర్భనీలోత్పలమాల.

శ్రీవర్ధిష్ణుం బావనజీవున్ ♦ భావింతు న్సంభావితభావున్
దేవేంద్రాదిప్రస్తుతదేవున్ ♦ ధీవిద్యాద్యోతు న్వసుదేవున్. 434

గర్భమణిగణనికరము.

జితభృగుతనయుని ♦ సిరిగలుగుటకై, ప్రతియుఁగసముదిత♦బహుతనుమహితున్
దళితతనయతుహిన♦దినకరకిరణున్, ధృతిమదగుణయుతుఁ ♦ దృణితవిదురదున్. 435

వాణీపద్మాంబారతిదరధ్వనితాళమధురగతిగర్భోత్పలమాలికావృత్తము

శారదశాసితప్రసవ ♦ చాపవిఖండన సామసన్నుతా
తారణదాసపోషభవ ♦ తాపసమండన ధర్మతత్పరా
వారణభాసురప్రభవ ♦ ప్రాపకభండన వాసవానుజా
పారదవాసుదేవభవ ♦ పాపవిదండన భర్గపూజితా. 436

గర్భవాణీవృత్తము.

శాసితప్రసవ ♦ చాపవిఖండన ♦ సామసన్నుతా
దాసపోషభవ ♦ తాపసమండన ♦ ధర్మతత్పరా
భాసురప్రభవ ♦ ప్రాపకభండన ♦ వాసవానుజా
వాసుదేవభవ ♦ పాపవిదండన ♦ భర్గపూజితా. 437

గర్భపద్మావృత్తము.

సవచాపవిఖండన ♦ సామసన్నుతా, భవతాపసమండన ♦ ధర్మతత్పరా
భవప్రాపకభండన ♦ వాసవానుజా, భవపాపవిదండన ♦ భర్గపూజితా. 438

గర్భాంబావృత్తము.

చాపవిఖండన ♦ సామసన్నుతా, తాపసమండన ♦ ధర్మతత్పరా
ప్రాపకభండన ♦ వాసవానుజా, పాపవిదండన ♦ భర్గపూజితా. 439

గర్భరతీవృత్తము.

ఖండనసామసన్నుతా, మండనధర్మతత్పరా
భండనవాసవానుజా, దండన భర్గపూజితా. 440

గర్భదరధ్వనితాళము.

శాసితప్రసవ ♦ దాసపోషభవ
భాసురప్రభవ ♦ వాసుదేవభవ. 441

గర్భమధురగతిరగడ.

శాసితప్రసవ ♦ చాపవిఖండన, దాసపోషభవ ♦ తాపసమండన
భాసురప్రభవ ♦ ప్రాపకభండన, వాసుదేవభవ ♦ పాపవిదండన. 442

ఆశ్వాసాంతగద్యము.

ఇది. శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజగోత్ర కామెపల్లిపురమందిర నందనందనచరణా
విందవందనాభిలాష మనీషాప్రాభవవేంగళార్యతనూభవ విద్యావిశేషసురాచా
కాకునూర్యప్పకవివర్యవిరచితంబైనయాంధ్రశబ్దచింతామణి యనువ్యాకరణశాస్త్రం

నందు మూలసూత్రంబులును, ఛందఃప్రభావంబును, ఛందోవ్యాపక[1]సంప్రదాయంబును, ఛందస్స్వరూపంబును, నితిహాసాదిస్వరూపంబును, గద్యవచనంబులును, ప్రథమప్రత్యయోద్ధారణక్రమంబును, గణజననచ్ఛందంబులును, గురులఘువర్ణనిర్ణయంబును, సర్వగణలక్ష్యంబులును, గణాధిదేవతాఫలంబులును, అష్టగణలక్ష్యంబులును, దేవతానరాంకితనియమంబులును, నాయకగణకూటంబులును, గృత్యాదిగణద్వయకూటంబులును, ప్రశస్తకూటంబులును, దోషాదోషబాహుళ్యఫలంబులును, గణద్వయయోగఫలంబులును, గణనాథయోగఫలంబులును, షట్ప్రత్యయంబులును, బద్యలక్ష్యోపయోగిసంజ్ఞలును, షడ్వింశతిచ్ఛందోజాతసమవృత్తంబులును, ముఖ్యగౌణవృత్తంబులును, మాలికావృత్తవివేకంబును, జాత్యుపజాతులును, చిత్రబంధగర్భకవిత్వంబును గలచతుర్థాశ్వాసము సంపూర్ణము.

---

1 సాంప్రదాయకంబును (ప).

పంచమాశ్వాసము.

కృష్ణాపూర్వతట
ప్రాకారప్రాంతకుతల♦పరిశోభితవ
జ్రాకరకేతవరనగర
నాకారివిదిక్త్రియోజ♦నస్థితభవనా. 1

క. అవధారు శబ్దశాసనుఁ, డవనిఁ గలియుఁగమున కాది ♦ నారాజమహేం
ద్రవరంబునఁ జెప్పినయం, ధ్రవచోవ్యాకరణసూత్ర♦తతిఁ దెనుఁగింతున్. 2

ఆ. ఆంధ్రసంధు లెల్ల ♦ నష్టాదశార్యల, సుకవు లౌ నటంచుఁ ♦ జోద్య మంద
ఛత్రితాద్రినాథ ♦ శబ్దానుశాసనుఁ, డవనిఁ దేటపఱిచె ♦ నతిముదమున. 3

సంధిపరిచ్ఛేదము.

మూ. సూ. తిఙ్మధ్యశేషషష్ఠీసుస్కర్మప్రవచనీయజవిభక్తిః,
కిఞ్చిత్ప్రశంసనాద్భుతసన్తాపయదాతబాకిమే వాం శ్చ. 1
క్త్వాకిలతూష్ణీమాద్యా నభిదధతికలా ద్రుతో న యేషాం స్యాత్,
అన్యే ద్రుతప్రకృతయో యే స్యు ర్హ్యనుజీవితద్రుతా నిత్యమ్. 2
సర్వ త్రాజ్య త్కార్యం జ్ఞేయం యస్య ద్రుతప్రకృతికేభ్యః,
లుక్సంశ్లేషౌ నాచి ద్రుతస్య సర్వత్ర లుక్సమానేషు. 3
సన్ధిర్నాచో చ్యసుతో వాతో నాదిషు విభక్తిషూతో వా,
నిత్య మనుత్తమపురుషక్రియాస్వితగ పరిమితౌ సమస్తనామ్. 4
న స్యా త్తద్ధర్మోత శ్చే ర్వాస్యా ద్వర్తమానవిహితస్య,
తద్వత్తదాదిజస్య ప్రాయ స్తు స్యా త్కిమాదిక స్యైతః. 5
అపిశబ్దతో లుగ్వా స్యా దిచ్ఛు విభక్త్యన్తిమస్య జే రలిచ,
శబ్దా త్తచ్ఛబ్దాతో లు గ్దారార్థేత ఉదపి రేఫ స్నా స్యాత్. 6
సామానాధికరణ్యే షూదన్తానాం టుగాగమో చి స్యాత్,

ధాతుపదసమ్భవానాం విశేషణానాముత స్తథాను మచి 7
షష్ఠ్యా ఉతో చి ను మ్నేచాద్య స్స్యా న్మ్రేడితేఽన్త్యలోప శ్చ,
అహమాదీనాం ద్విత్వం లోపో నమ ఆదికే విసర్గ శ్చ. 8
బో రద్భుతశబ్దార్థే పో శ్చ తదాద్యర్థవాచకే షూతః,
వికృతిపదే లాటో రప్యుపధారే శ్చా వితశ్చలు గ్వా స్యాత్. 9
పదమధ్యనరలడానా ముత శ్చ పూర్వప్రయోగసిద్ధానామ్,
లోపో వా స్యా త్తేషా మిత శ్చ తద్వ త్త్రివిక్రమమతేన. 10
కవిభల్లటైగ క్రియాణాం నామ్నా ముల్లోప ఇష్యతే హ్యేషు,
ప్రథమైకవచనమాత్రే వికృతౌ నాన్తాదయోఽపి కథ్యన్తే. 11
ఔపవిభక్తికసంజ్ఞా వర్ణా ష్టింట్యాదయో భవన్తీహ,
రుల్యాదే ర్నామ్నాం స్యు స్తేహి విభక్తౌ సమాసే చ. 12
ప్రథమావైభక్తికమో ర్లుక్ పూర్ణో వా పతిక్రియార్థే తు,
తస్య సమాసే పుంపూ ను మ్వౌతో హల్యథర్వణార్యమతాత్. 13
శత్రర్థే తూత శ్చా నో స్తస్య స్యా చ్చ పూర్ణబిన్దు రపి,
వాత్మాస్థదో ర్ద్రుతస్య స్యా ల్లు గ్వా క్త్వా న్తగతపదానాం చ. 14
పరుషా ద్రుతప్రకృతికా త్సరళా స్స్యు స్తద్ద్రుతం చ బిన్దు స్స్యాత్,
అవికారగతే తస్మి న్నపి సరళా ఏవ సన్తి తే పరతః. 15
లుగ్వా న ప్రకృతిపదా త్పరత స్సరళే స్థిరే చ నస్య స్యాత్,
అలుకి చ సంశ్లేష స్స్యా ద్బిన్దుం ప్రవదన్తి తం క్వచి త్కేచిత్. 16
ప్రథమలు గపి ద్వినుల్వో ర్ద్రుతస్య సర్వత్ర లు క్సమాసేషు,
హేమో క్తేర్గ పరుషాణాం గసడదవా స్యుః పదాద్వన్యే. 17
గసడదవా స్స్యుః ప్రథమామాత్రా దాత్త్వాసనో ర్వినా పరుషాః,
న వికృతిశబ్దా త్పరత స్సంస్కృతికానాం భవన్తి గసడదవాః. 18

ఇతి సకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచితాన్ధ్రశబ్దచిన్తామణౌ
సన్ధిపరిచ్ఛేద స్తృతీయః.

వ. ఈశ్లోకంబులు పదునెనిమిదియును నలువదియెనిమిదిసూత్రంబు లయ్యెనవి యెల్ల
నిందు వివరించెద. 4

తే. హేమచంద్ర త్రివిక్రమ • నాము లాదిఁ
బ్రాకృతము త్రోవఁ జూపి రా • ప్రాకృతంబు
నందు భేదంబుగావున • నాంధ్రమునకుఁ
గలుగులక్షణ మెఱుఁగఁగ • వలయుఁ గవులు. 5

ఆ. తెలుఁగుబాస యెంత • దెలిసి యుండిన దీనిఁ, జదువకున్నఁ గవిత • చక్కఁగాదు
ఇంటిలోన హేమ • మెంత గల్గిన నేమి, తొడవు సేయ కున్నఁ • దొడుగ రాదు. 6

క. పదసంధులు చెడ నదికినఁ, బదపద్యము లార్యసభలఁ • బరువడి హాస్యా
స్పదము లగుఁ గాన వైకృత, పదసంధివిధములుఁ దేట • పఱిచెద వరుసన్. 7

క. [1]వసుధ విసంధియుఁ ను మహా, విసంధియుఁ గుసంధిదోష • విధమును దుస్సం
ధిసమాఖ్యయుఁ ననునాల్గును, బొసఁగింపరు సంధిదోష • ము లటంచుఁ గవుల్. 8

తే. హరి ముసలికిని అనుజుండు • అర్జునునకుఁ
జెలి యనుచు నిట్లు గుడుసుపై • శృంగముపయి
స్వరములకు సంధి గలుగక • సాగె నేని
దానిని విసంధి యండ్రు స • త్కవులు కృష్ణ. 9

తే. సాల్వభూమివరుఁ[2]యండ • జధ్వజుండు
ధరణిఁ గూల్చె సురల్ యద్భు • తంబు నొంద
ననుచుఁ బొల్లులవలపల • నచ్చు లున్న
జరుగును మహావిసంధిదో • షం బనంగ. 10

తే. మగు వొకతె సారె తెలనాకు • మడుపు లీయఁ
బోలఁ దొకతె తెల్లసవరంబు • బూని విసరఁ
జే డొకతె చక్రితో నెత్త • మాడె ననఁ గు
సంధి యగు నిట్లు గలయని • సంధు లదుక. 1

క. ఎందును దుస్సంధిసమా, ఖ్యం దిర మగు నందు నిందు • ననుచో నందు
న్నిందు న్నని పై నచ్చులు, పొంద సముచ్చయనకార • ములు కృతి నూఁదన్. 1

తే. తొలుత నీసంధిదోషచ • తుష్టయంబు, చెంద కుండఁగఁ గావ్యము • ల్చెప్పవలయుఁ
గానఁ దెలియంగ సంధిల • క్షణము లెల్ల, విన్నవించెద గోపాల • విమలశీల.

క. పుఱుములు ప్రథమైకోక్తికిఁ, గడఁ గూర్చిన యది విభక్తి • కం బనఁబడుఁ బొ
ల్పడి యవి చెందనినుడు లెప్పుడు నవిభక్తికము నామ • మును ననఁబరఁగున్.

1 ఎసఁగ (పూ. ము). 2. "వరున్నండజ" (పాఠాంతరము.)

క. తరు వన హరుఁ డనఁ బుర మనఁ, బరఁగ నివి విభక్తికములు ♦ బరువు [1]పురుడు సం
దరి దుర మనునివి యెల్లను, నరసభ యవిభక్తికములు ♦ నామములు నగున్. 15

ఆ. [2]వెనుక నున్నపదము ♦ కొనయక్షరంబుతోఁ, బైపదంబుమొదలి ♦ ప్రాణమునకు
సూత్రముననుసంధి♦చొప్పడకున్న న,ప్పట్ల బుధులు ప్రకృతి♦భావ మండ్రు. 16

క. తొలఁగి చనుఁ దొలఁగ కుండును, గలుగును లే కుండు నొకటఁ ♦ గా కుండును ని
చ్చలు వచ్చును రాకుండును, జెలువార వికల్ప మనుచుఁ ♦ జెప్పెడుచోటన్. 17

క. మొదలను జెప్పినవిధమున, కొదవు వికల్పంబు లేక ♦ యొక్క తెఱఁగునన్
బదపడి నిలిచినదానిని, యదుగోత్రపవిత్ర నిత్య ♦ మందురు ధీరుల్. 18

తే. పుడమిఁ దొల్లింటిరాజుల ♦ వెడల నొత్తి, వారినెళవులఁ దా ముండు♦వైరినృపుల
పగిది మునుపున్నవ్రాలను ♦ బాఱఁ దోలి, తా మచట నిల్చు నాదేశ♦నామకములు.

తే. వెండికొండను నెలకొన్న ♦ వేల్పుఱేని, చెంత నత్యంతమైత్రిమైఁ ♦ జేరి యుండు
యక్షుగతి శబ్దమునఁ గల్గు♦నక్షరంబు, పొంత నుక్తాగమము పొందుఁ ♦ బూనినిల్చు.

తే. పదములను మున్నుగలవ్రాల ♦ తుదినిదాము, నతికికొనినిల్చులిపులుప్ర♦త్యయములయ్యె
మున్నుపదములఁ గలవర్ణ♦ములునిలుపక, తొలఁగి చనుట లోపం బని♦పలుకఁబడును.

ద్రుతప్రకృతికసంజ్ఞ.

మూ. సూ. తిఙ్మధ్యశేషషష్ఠీసుప్కర్మప్రవచనీయజవిభక్తిః,
కిఞ్చిత్ప్రశంసనాద్భుతసన్తాపయదాతదాకిమేవాశ్చ.
క్త్వాకిలతూష్ణీమాద్యానభిదధతి కలాద్రుతోన యేషాంస్యాత్,
అన్యే ద్రుతప్రకృతయో యే స్యుర్హ్యనుజీవితద్రుతా నిత్యమ్.

క. వలసినచోఁ దుది ద్రుతములు, తలచూపెడుశబ్దములు ద్రు♦తప్రకృతు లనన్
వెలయుఁ నవి వొడమ కుండెడు, తెలుఁగుపదంబులు కళాప్ర♦దేశము లయ్యేన్. 22

తే. ధాత ధాతను భూపతి ♦ ధరణిపతిని
జనకు జనకుని గనియెఁ గ♦న్గొనియె ననుచుఁ
గడ ద్రుతము లిట్లు లోపము ♦ ల్గాంచి వలయుఁ
బట్లఁ గనుపట్టునవి ద్రుత♦ప్రకృతు లీశ. 23

క. వికృతిపదంబులలోపల, నకారములు వలయుఁచోఁ గొ♦నలఁ బొడమ ద్రుత
ప్రకృతు లసంఖ్యంబులు గొం,కక యవి యెన్నంగ నలవి♦గా దహిపతికిన్. 24

1 పురుఁడు (ఓ.). 2 వెనక (ప. ఓ.).

తే. గూను సెమ్మేను మెడ నాను♦మీను పేను, [1]మ్రానువఱిచేను బులిబోను♦మఱియు నిట్లు
భువి నకారంబుతోఁగూడఁ ♦ బుట్టుశబ్దములు ద్రుతప్రకృతులుగావు ♦ మునిశరణ్య.

తే. అన్ను బంగరుపొన్ను చా♦య యగుతెన్ను
చెన్ను పులిజున్ను దొరపన్ను ♦ జొన్నయెన్ను
మొదలుగా జడ్డలు నకార♦ములకుఁ దుదిని
దనరుపదములు గావు ద్రు♦తప్రకృతులు. 26

ఆ. తన్ను నిన్ను నన్ను ♦ విన్ను మున్నామిన్ను, చన్ను కన్ను వెన్ను♦శబ్దములకు
జడ్డ లుండుఁ బోవుఁ♦జర్చింప నివి ద్రుత, ప్రకృతు లెపుడు గావు ♦ భక్తసులభ. 27

కళాప్రదేశములు.

సీ. ఇనుఁడు గోత్రము గోవు జను లని యిబ్భంగిఁ బలికెడు ప్రథమావి♦భక్తులందు
రాముఁ గూర్చి రణోగ్ర♦భీముఁ గూర్చి యటంచుఁ దెలిపెడుకర్మద్వి♦తీయలందుఁ
గృష్ణునకై సురో♦చిష్ణునకై యని తొడిఁబడ నుడుగుచ♦తుర్థులందు
బలునిబట్టి మురారిఁ ♦ బట్టుండి యని పలికెడుపంచమీవిభ♦క్తితుదలందుఁ

తే. పద్మబాంధవసుతయొక్క♦భద్రయొక్క
జాంబవతియొక్క యనుశేష♦షష్ఠులందు
క్షితిసముచ్చయములఁ దక్క ♦ ద్రుతము గానఁ
బడదు [2]గావున నవిపల్కఁ♦బడుఁ గళ లని. 28

సీ. సుగ్రీవుఁడే వాయుఁ♦సూనుఁడే యనుచు నేవార్థము దెలుపువ్యా♦హారములును
నటియించెనఁట పాడె♦నఁట కూడెనఁట యను లలితకిలార్థాను♦లాపములును
వింటిమి కంటిమి ♦ వేఁడి రటంచు నీమాడ్కిని బలుకుతి♦ఙ్మధ్యములును
గాంచి విచారించి ♦ కరుణించి యనియెడుక్త్వాప్రత్యయాంతార్థ♦వాచకములు

తే. నుఱక మిన్నక సేయక ♦ యెఱుఁగక యను, నట్టితూష్ణింపదార్థవా♦క్యములు నాది
శబ్ద ముండుటచేతను ♦ జనియె సుమ్ము, కనియెఁ గద యనునవియును ♦ గళలుకృష్ణ.

తే. నవ్వుచున్నాఁడు వచ్చుచు♦న్నాఁడు వాఁడు
మనఁ గలఁడటన్న తిఙ్మధ్య♦మంబు లెందుఁ
గాకయును బ్రథమలలోనఁ ♦ గలసి సరసి
జాతనేత్ర కళాప్రదే♦శంబు లగును. 30

సీ. కటకట యక్కట ♦ కట్ట యయ్యో యని పరితాపమునఁ బల్కు ♦ భాషణములు
ఔర బళీ [3]మజ్జ ♦ యయ్యారె యంచుఁ బ్రశంసించునంధ్రభా♦షాపదములు

---

1 మానుపఱిచెను (పూ. ము). 2 గావునఁ బల్కఁగా (ప); గావున నివి (ఓ).
3 ఝూరె (ప).

నిది క్రొత్త యిది వింత ♦ యిది లెస్స యద్దిరా యోహో యనుమహోద్భు♦తోదితములు
నించుక గోరంత ♦ యిసుమంత చీమంత యావంత యనుకించి♦దర్థములును

తే. హరిహయాత్మజసఖయిప్పు ♦ డప్పుడెప్పు, డనియెడుయదాతదాద్య[1]శ♦బ్దాన్వయములు
సెద్ది యెయ్యది [2]యేటది ♦ యేమి యనుకి, మర్థములును గళాసంజ్ఞ ♦ లంగజపిత. 31

తే. ఇంతియే కావు తెలుఁగున ♦ నిట్టికళలు, మధునిషూదన వెదకిన ♦ మఱియుఁ గలవు
వీనికొనల ద్రుతంబులు ♦ గానఁబడవు, తాపసమనోనివేశ కా♦మేపలీశ. 32

సంధివివేకము.

క. [3]వెనుకటిశబ్దమునకుఁ దుదిఁ, దనరెడువర్ణమును బైప♦దమునకు మొదలం
గనుపట్టునక్షరంబును, సనకస్తుత కూర్చి పలుక ♦ సంధి యనఁ జనున్. 33

క. విను ప్రాణసంధులును వ్యం,జనసంధులు ననఁగ శబ్ద♦సంధులు కృతులన్
దనరారు నిరుదెఱంగుల, గొనకొని తద్విధము లెఱిఁగి ♦ కూర్పఁ దగు హరీ. 34

ఆ. మీఁదిశబ్దములకు ♦ నాదివర్ణంబులు, స్వరము లైనఁ బ్రాణ♦సంధు లయ్యె
హల్లు లయ్యెనేని ♦ వ్యంజనాక్షరసంధు, లయ్యె వాని తెఱఁగు ♦ లరయవలయు. 35

తే. [4]పొల్లలై హల్లు లెల్లను♦బుట్టి పిదపఁ, బ్రాణములఁ గూడుకొని బహు♦భంగు లైన
కతన హల్లులఁ గలతల♦కట్లుగుడులు, మొదలుగానిన్నియును స్వరం♦బులు నిజంబు. 36

ఆ. ఎచట సంధి గలుగు ♦ నచటఁ బూర్వపదాంత, హల్లుతోడఁ గూడి♦నట్టిస్వరము
లోపముగ నొనర్చి ♦ యా[4]పొల్లతో మీఁది, యక్షరంబు గూర్ప ♦ నయ్యె సంధి. 37

స్వరసంధిలక్షణము.

క. అరయ 'శకంధ్వాదిషు టేః, పరరూపం వాచ్య' మనుచుఁ ♦ బ్రక్రియలోనన్
వరరుచివాక్యముకలిమిని, బరరూపమె వికృతిఁ గానఁ♦బడు స్వరసంధిన్. 38

తే. కృష్ణుఁ డవ్యయుఁ డాద్యుఁ డి♦భేంద్రవరదుఁ
డీశ్వరుం డుత్తముం డూర్జి♦తేష్టఫలదుఁ
డేకపదుఁ డైంద్రసఖుఁ డోష♦ధీశుఁ డౌర్వ
శేయనుతుఁ డన సంధులు ♦ సెలఁగు నిట్లు. 39

ఆంధ్రపదాదియకారమునకు.

మూ. సూ. సర్వత్రాజ్వత్కార్యం జ్ఞేయం యస్య ద్రుతప్రకృతికేభ్యః.

---

1 శబ్దార్థములును (పూ. ము). 2 యెదియేది (పూ. ము). 3 వెనకటి (ప. ఓ)
4 పొల్లు (పూ. ము).

ఉ. ఆరయ వైకృతోక్తులఁ బ॥దాదులయందు యకార ముండ దా
తీరునఁ బల్కవ్రాఁత గణు॥తింపఁగ న చ్చగు దానిడాపలన్
నీరజనాభనాంతములు ॥ నిల్చిన నచ్చటఁ బ్రాణసంధి చె
న్నారు నితండు చైద్యవసు॥ధాధిపు నేపడఁగించె నేఁ డనన్. 40

వాక్యము. నాంతము లనఁగా ద్రుతప్రకృతులకు పేరు. 41

క. శృంగాంత్యవక్రయుగముల, సాంగత్యము వాకు నాంధ్ర॥సంస్కృతముల నా
దిం గలుగ దట్టివ్రాఁత ధ,రం గలయు ద్రుతాంతములను ॥ బ్రాణములట్లన్. 42

క. ముంగామురువులు నాలుగు, నుంగరములు మూఁడు నేడు ॥ నొడ్డాణంబుల్
పొంగుచు నొసంగి హరి యొక, యంగనను రమించె నన ను॥దాహరణంబుల్. 43

ద్రుతప్రకృతిస్వరసంధిలక్షణము.

మూ. సూ. లుక్సంశ్లేషౌ నాచి ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు.

తే. అచ్చు పరమైన నాంతప॥దాంతమునకు, సంయుతమును లోపంబును ॥ జగతి లేవు
సంయుతం బయ్యె నేని దు॥స్సంధి యగును, లోపమైన గ్రామ్యం బగు॥లోకవినుత.

ఆ. చూచె నింతి ననెడు ॥ చోటఁ జూచె న్నింతి
ననిన సంధిదోష ॥ మయ్యెఁ గృతులఁ
బొడిచె నర్కుఁ డనెడు ॥ నెడఁ బొడిచెర్కుండు
ప్రాచి ననఁగ గ్రామ్య॥భాష యయ్యె.

క. ధరణి ద్రుతప్రకృతులపై, స్వరపూర్వపదములు గదిసి ॥ సంధి గలయుచో
నరకాసురదమన ద్రుతా, క్షరములు లోపములు గాక ॥ కడపల నిలచున్.

క. అవిభక్తికతత్సమములు, భువి నటువలె నుండు నాంధ్ర॥ములు నచ్చులపైఁ
గవిసినను బ్రకృతిభావము, లవు శృంగాంతములు దక్క ॥ నహిపతిశయనా.

ఆ. హరి యొసంగు మోక్ష ॥ మాచక్రి యంగన
యందు భక్తి నిలుప ॥ నబ్బు సిరులు
నిక్క మనుచు దీని ॥ ముక్కంటి యెఱుఁగును
నలువ యెఱుఁగు గట్టు॥తులువ యెఱుఁగు.

తే. కుత్సనుత యవిభక్తిక॥తత్సమాంధ్ర, శబ్దముల రెంటికొమ్ముల ॥ స్వరము లదుకు
శీతరు క్కద్రిరా జింద్ర॥జిత్తనంగఁ, బచ్చవిలుదాలు పెక్కుడు॥బంట నంగ.

వ్యంజనసంధి.

క. పొల్లు లగుప్రాల కవతలి, హల్లులు ద్విత్వంబు లగుచు ॥ నసురాంతక సం
ధిల్లును వ్యంజనసంధులు, తెల్లముగాఁ దద్విధంబు ॥ తెలియఁగ వలయున్.

తే. ప్రాణపరుషాది సంజ్ఞలు • పలికి వాని, యందొకక్కరమునకు లతుష్యములు పలికి
దానితెలుఁగున నాసంజ్ఞ • దనరునట్టి, వ్రాల కెల్లను బట్టింప•వలయు నెందు. 51

అకారాదిసంధులు.

మూ. సూ. సంధి ర్నాచో౽ చ్యనుతః. 4

తే. పొల్ల యగుపూర్వశబ్దాంత•హల్లుమీఁదఁ, బరపదాద్యచ్చు నిలిచెడుఁ • బ్రాణసంధి
కొమ్ముపైఁదక్క నితరస్వ•రమ్ముమీఁద, నచ్చు గడిసిన నచట లే • దాంధ్రమునకు.

సీ. కడు లెస్స యగుపట్టు•కమ్మిపుట్టం బన జాళువాయొఱపుప•[1]చ్చడ మనంగ
సిరియన్నఁ బురణించు • చిన్ని నెమ్మో మన వలదు సుమీ యింత•వైర మనఁగ
జన్నెయావులపాల•చవి చెప్ప రా దన రేయెండ విరహంబు • రేఁపు ననఁగ
మైయొప్పు చూపట్టెఁ • బైయంట వెదకినఁ గలదొ యించుక లేదొ • కా ననంగ

తే. ధనమొకో యింతులకుఁ జక్కఁ•దన మనంగ
నలినము నివాసమా యెల•నాగ హరికి
దేవి యన నీపడింటిపైఁ • దెలుఁగులందు
స్వరము లెదిరినఁ బ్రకృతిభా•వంబె నిలుచు. 53

క. ఒ ప్పగుపేరెద నొప్పుల,తప్ప ననారతము నుంచు•కొని గోవిందుం
డెప్పుడు భోగించు ననం, దప్పక కొమ్ముపయిసంధి • దనరు రమేశా. 54

అదంతసంధి.

మూ. సూ. వాతః. 5

తే. నెట్టన వికల్పమునఁ దల•కట్టునకును, స్వరముపై నిల్చునప్పుడు • సంధి కలుగు
హరికి బలదేవుతల్లి పె•ద్దమ్మ యనఁగ, నల్లపాండునిసతి మేన•యత్త యనఁగ. 55

విభక్తిసంధి.

మూ. సూ అనాదిషు విభక్తిషూతో వా. 6

తే. ప్రథమఁ దక్కంగ నితరవి•భక్తులందు
దుదలఁ గొమ్ములు గలవిభ•క్తులకు షష్ఠిఁ
బలుకుకాఁగుడికిని వికల్పంబువలన
నిల ద్రుతప్రకృతిత్వంబు • గలుగుచుండు. 56

సీ. నిన్ను నే నెఱుఁగంగ • నే నెంతవాఁడను న న్నేలుకొనుము ఘృ•ణాసముద్ర
సారె నీకొఱకు నం•జలి మోడ్చి మ్రొక్కెద నిమ్ము నాకొఱ కైహి•కమ్ము లెల్ల

---

1 ఇట్టిమాటలలో 'చ్చ' కు బదులుగా 'త్స' కొన్నియెడల వ్రాతప్రతులలోఁ గనఁబడుచున్నది.

నీకు నాశ్రితులు వాణీనాథముఖ్యులు గణుతింప నా[1]కేదు♦గడయుం నీవె
నిలువఁ జేయుము నాకు ♦ నీయందు నతిభక్తి స్వజనులం దర్శిలి♦నిజము నీకు

తే. ద్రౌపదికి నక్షయాంబర♦దాన మిచ్చి, సవ్యసాచికా యోధన♦జయ మొసంగి
ప్రోచుపగిదిని మమ్మునె♦ప్పుడును గావు,మయ్య శ్రీకృష్ణ యనఁగ♦లక్ష్యంబులయ్యె.

తే. రాముఁ డధికుండు తారక♦ బ్రహ్మ మాశ్రి,తౌఘసురధేను వామేటి♦యనుజు లహిత
భంజను లటంచుఁ బ్రథమావి♦భక్తులందుఁ, గొమ్ములకు సంధి వచ్చు ని♦త్యమ్ముగాఁగ.

తే. కూర్చి విడిచి ద్వితీయఁ బ♦లుక్కనవి మూఁడు
నవతలివిభక్తిఁ దెలుపువా♦క్యములు నాల్గు
వలనఁ గంటె లోపల నను♦వచనములును
బదివిభక్తుల లో ద్రుత♦ప్రకృతు లయ్యె. 59

సీ. తాటక నొకకోల ♦ ధరణిపైఁ గూల్చెను మొక్కలపుసుబాహు♦ను క్కడంచె
మానుల నానంద♦మగ్నులఁ గావించె నారిచే నందె దీ♦వనలు పెక్క
జనకునిచేత న♦ర్చనములు గావించె ఘనతతో నధ్వరా♦గారమునను
వరశక్తితోడ నీ♦శ్వరువిల్లువిఱిచెను నరులకంటె నమర్త్య♦వరులు పొగడ

తే. వెస విదేహునివలన నూ♦ర్వీతనూజ
మిథిలలోపల నుద్వాహ♦విధిని జెందె
ద్యుమణికులుఁ డన నివి విభ♦క్తులు పదియును
ధరణి ద్రుతప్రకృతికలు ని♦త్యముగ నగును. 60

భూతార్థక్రియాసంధి.

మూ. సూ. నిత్యమనుత్తమపురుషక్రియాస్వితః.

తే. వసుధ నుత్తమపురుషైక♦వచనమునను
దక్క భూతక్రియాపదాం♦తములఁ గల్గు
నిత్తులకు మీఁద నచ్చులు ♦ హత్తునపుడు
నిత్యముగ సంధులు ఘటించు ♦ దైత్యదమన.

తే. పుడమి సూత్రోక్త ముత్తమ♦పురుష మనుచుఁ
దత్పురుష మెల్లఁ గొన రాదు ♦ తద్బహూక్తి
మున్ను లిఙ్మధ్యముల[2]తోడ ♦ నెన్నుకతన
నిత్యముగఁ బ్రాణసంధి దా♦నికి ఘటించు.

1 కేఁడుగడయుం (ప). 2 లోన (ప).

తే. వనిని దీవించిరఁట మునీశ్వరులు నిన్ను, రవిజు నేలితివఁట నీవు రామచంద్ర
మీరు గట్టితిరఁట కపులార జలధి, వింటి మీవార్త మేమన వెలయు నిట్లు. 63
క. విరచించెను శ్రీనాథుఁడు, ధరణిని శృంగారనైషధంబునఁ "గూర్చుం
డిరి యొండొరు"నని కానక, పరపురుషక్రియలఁ బ్రకృతిభావముఁ గలదే. 64
వ. నైషధంబున గుడిమీఁద విసంధిగా శ్రీనాథుఁడు చెప్పినపద్యము. 65
మ. బలభిద్వహ్నిపరేతరాజవరుణు ల్పర్యుత్సుకత్వంబు సం
ధిలఁ గూర్చుండిరి యొండొరుం గదిసి యర్థిం దత్ప్రదేశంబున
న్నలనాళీకమృణాళనాళలతికానవ్యప్రణాళీమిళ
ల్లలనాలాపకథాసుధానుభవలీలాలోలచేతస్కులై. 66
క. గరుడధ్వజ ప్రథమోత్తమ,పురుషైకవచనము లెల్ల భూతార్థమునన్
ధర నగును ద్రుతప్రకృతులు, భరియించె నుపేంద్రుఁ డేను బ్రతికితి ననఁగన్. 67

వర్తమానక్రియాసంధి

తే. వర్తమానత్రిపూరుషవచనములకు, జరుగుస్వరసంధు లని శబ్దశాసనుండు
చెప్పఁడయ్యెఁ గొమ్ములసంధిసిద్ధమగుటఁ, బ్రథమసూత్రంబుననకానఁబడుటఁజేసి.
మ. చనుచున్నాఁ డదె సీరి గోపకులు పజ్జం జీరుచున్నా రహో
యనుచున్నా వఘవైరి నీ వరుగు కార్యం బే మన స్త్రీలు
న్వినుచున్నా రెఱుఁగింపుఁ డెద్దియును దా నే చెప్పుచున్నా నికన్
జనులారా చోరనీయ మావ్రజము నిచ్చ ల్నిల్చుచున్నా మనన్. 69

భావిక్రియాసంధి.

తే. భావిపదములలో ద్రుత ప్రకృతి గాన, నోర్వఁ గల నను మత్తమోక్తి దక్కఁ
దక్కినవి శృంగములు తుదిఁ దాల్చుకతన,స్వరపరము లైన నిత్యమైసంధిఁ జెందు.70
తే. కావఁ గలఁ డచ్యుతుఁడు మెచ్చఁ గల రమరులు
తొడరఁ గల వర్కనందను తోడ నీవు
మెలఁగఁ గల రానరుపిఱుంద మీరు భూమి
కాంతులార మేమును జూడఁ గల మనంగ. 71

పరిమాణసంధి.

మూ. సూ. పరిమితౌ సమస్తానామ్. 8

సీ. కనిపెడు ద్రేలెడు కమికెడుజేనెడు మూరెడు చేతెడు బారె డనఁగఁ
జేటెడు పుడిసెడు చేరెడు దోసెడు గంపెడు పుటికెడు గాదె డనఁగఁ

జెంబెడు దుత్తెడు ♦ చెరవెడు బిందెడు పఱఁటెడు కుండెడు ♦ బానె డనఁగఁ
బారెడు చిట్టెడు ♦ పడెడు సోలెడు తవ్వె డామానకుంచెడు ♦ తూమె డనఁగఁ

తే. దక్కెడన వీసె డన నొక్క ♦ చిక్కె డనఁగఁ
వాటె డన మోసె డనఁ బెద్ద ♦ వామె డనఁగఁ
బరిమితార్థంబు తుది నిల్చు ♦ పట్ల నిట్లు
ప్రాణముల నెల్లఁ దఱిమి వ ♦ క్రములు బలయు. 72

తద్ధర్మార్థక్రియాసంధి

మూ. సూ న స్యా త్తద్ధర్మోతః 9

తే. ఉర్విఁ దద్ధర్మమునఁ బ్రథ ♦ మోత్తమాఖ్య, పురుషముల నేకవచనముల్ ♦ పోవవిడిచి
కడమ పదములు తిజ్మధ్య ♦ కములుఁ గానఁ, గొమ్ములను బ్రాణసంధులు ♦ గూర్చుటొప్పు.

క. కాంతు రజప్రభృతులు నిను, సంతతమును బ్రోతు పీవు ♦ సనకాదుల మ
ర్దింతు రభవుండు నీవును, బంతంబుల ఖలుల ననుచు ♦ భావింతు మెదన్. 74

క. వదలక తద్ధర్మములను, బొదలెడు ప్రథమోత్తమాఖ్య ♦ పురుషైకవచః
పదములు ద్రుతప్రకృతు లగుఁ, బదరును నతఁ డోర్తు నేను ♦ బలుమఱు ననఁగన్. 75

వర్తమానార్థద్రుతప్రకృతులు.

మూ సూ. చో ర్వా స్యా ద్వర్తమానవిహితస్య. 10

తే. పదపదార్థ మపేక్షింపఁ ♦ బడినయట్టి, వర్తమానార్థమున షష్ఠ ♦ వర్ణశృంగ
కంబుతుదిఁ గల్గుపదము వి ♦ కల్పమున ద్రుతప్రకృతి యగుఁ గైటభ ♦ దర్పదళన.

క. కేరుచు నొయ్యన డగ్గఱఁ, జేరుచు నురుముష్టిహతికిఁ ♦ జిక్కక వేగం
దారు చమత్కృతిఁ గ్రమ్మఱ, దూరు చధోక్షజుఁడు మల్లుఁ ♦ ద్రుంచె ననంగన్.

తదాదులు.

మూ. సూ. తద్వ త్తదాదిజస్య. 11

క. తుదిగుదుల నడుమనది యిది, మొద లగుపదముల వికల్ప ♦ మున స్వరసంధు
ల్పనదతి యదెవ్వతె చెపుమా, యది యిది యని నన్నుఁ బలుక ♦ నన లక్ష్యంబుల్.

కిమాదులు.

మూ. సూ ప్రాయ స్తు స్యా త్కిమాదిక స్యేతః. 12

క. కమలాక్ష యేమి యను వాక్యము మొద లగు వానితుదలఁ ♦ గలగుదులను బ్రా
ణము లదుకు వికల్పంబున, హిమగిరి యే మసియె నేమి ♦ యిచ్చె మన కనన్. 79

అపిశబ్దసంధి.

మూ॥ సూ॥ అపిశబ్దేఽతో లుగ్వా స్యాత్. 13

క. ఏని యనుమాటకడపలఁ, గానంబడు నిత్తుమీఁదఁ • గదిసినచోటన్
బ్రాణములు సంధి గాంచును, బూని వికల్పంబువలనఁ • బుణ్యచరిత్రా. 80

తే. [1]పలుకుచెలియేనుమాప్రాణ•భర్తయేని, వనజభవుఁడేని యహికుల•స్వామియేని
నీమహత్త్వంబు వర్ణింప • నేర్చు నెట్లు, నా నుదాహరణంబులు • దానవారి. 81

క్త్వా ప్రత్యయాంతార్థసంధి.

ఆ. వారిజాతనేత్ర • క్త్వాప్రత్యయాంతార్థ,ములు వచింతుఁ దెలుఁగు•పలుకులకును
బైస్వరంబు లుండు•పట్టులఁ బ్రకృతిభా,వంబు గాని సంధి • వాటపడదు. 82

ఆ. కాంచి యాలకించి • యెంచి యాలోకించి
యొరసి యాడి యోడి • యొరగి యెఱిఁగి
యంటి యెచ్చి యిచ్చి యని • యాడుకొని యొత్తి
యొనసి యేగి యూఁగి • యనఁగ వచ్చు. 83

ఇకారాదేశవిభక్తులు.

మూ॥ సూ॥ ఇ చ్చ విభక్త్యన్తిమస్య. 14

క. లలి నాదేశము లగుని,త్తులు సమసనములను జేత • తోడ వలన లో
పల ననునివి మొద లగుపలు,కులతుదిఁ దలకట్టులకు వి•కుంఠతనూజా. 84

ఆ. కృష్ణువలనిబలిమి • కేశవుతోడిస,ఖ్యంబు శకటదాన•వారిచేతి
ప్రోపు భాగవతుల•లోపలిగణనయుం, ధవళవాహనునకుఁ • దక్కఁ గలదె. 85

అల్యాదేశము.

మూ॥ సూ॥ జే రలిచ. 15

అ. కడవిభక్తులైన • నుడుగుల కలి యను, నాగమంబు వచ్చు • నంత్యములను
సమసనమున శేష•శాయియందలిభక్తి, వొడమునతఁడె లోక•పూజ్యుఁ డనఁగ. 86

ఆదిలోపము.

మూ॥ సూ॥ శబ్దాత్తచ్ఛబ్దాఽతో లుక్ 16

తే. శబ్దముతుదను నది యను • శబ్ద మదుకు, నప్పు డది యనుపదమున • కాది నుండు
నత్వము వికల్పమున లోప•మగునుగాన, నిది ప్రకృతిభావమున నుండు•నిందిరేశ.

తే. పొసఁగు లోపప్రకృతిభావ•ములను వరుస
బాపనది కోమిటిది మంచి•కాఁపది యన

---

1 "పలుకుచెలియను నాప్రాణభర్తయైన" అనవలెను.

మహిని బాపనయదియుఁ గోమటియదియును
గాఁపయదియును ననఁగ భక్తజనవరద. 88

ఉదాదేశరేఫాగమములు.

మూ. సూ. దారార్థే త ఉ దపి రః. 17

తే. కొనలఁ దలకట్లు గలసురోక్తులకు మీఁదఁ
గర్మధారయసమసనకల్పనమున
నా లనుత్రిలింగదేశవాక్యంబు గూర్ప
మహి నుదాదేశరేఫాగమములు వచ్చు. 89

ఆ. బుద్ధిమంతురాలు పుణ్యాత్మురాలు ద,యాసమగ్రురాలు దాసురాలు
వినుతశీలురాలు ఘనురాలు గంభీరు, రాలు విష్ణు పెద్దరాణి యనఁగ. 90

టుగాగమము.

మూ. సూ. సామానాధికరణ్యే షూదన్తానాం టుగాగమో౽చిస్యాత్.

క. శమితాఘ కర్మధారయ, సమసనమునఁ దుదిని గొమ్ము సంధిల్లెడుశ
బ్దములు వికృతిఁ బొల్లటకా,రము వెట్టుక సంధిఁ జెందుఁ బ్రాణముతోడన్. 91

ఆ. అక్కజంపుటడవి నలశూర్పణఖముక్కు, మెఱుఁగుటంపమొనను దఱిగి వైచెఁ
జిగురుటాకు గోటఁ జిదిమినచాడ్పునఁ, గఱకుటసుర లులుక గ్రహపతుఁడు. 92

విశేషణాంతద్రుతాగమము.

మూ. సూ. ధాతుపదసమ్భవానాం విశేషణానా ముత స్తథాన గచి.

తే. క్షితిని బైపదములకు విశేషణంబు, లగుక్రియాపదములతుది నమరుశృంగ
మునకు వచ్చు నాగమ మయిపొల్లద్రుతము,ప్రాణపర మైనఁ గర్మధారయమునందు.

క. అనుటయు నతండు కవ్వడి, కనుఁగొనియెడునతఁడు మాద్రికడపటికొడుకా
మొనసందునతఁడు వడముడి, వెనుసనునతఁ డర్కసుతుఁడు విరథుఁ డనంగన్. 94

షష్ఠీసమాసద్రుతాగమము.

మూ. సూ. షష్ఠ్యా ఉతో చి నుమ్నే చ. 20

తే. కొమ్ముమీఁద షష్ఠీసమాసమ్మునందు, న చ్చెదురఁ బొల్లద్రుత మగు నాగమంబు
కొడుకునాలు నేనుఁగునొడల్తొడవునొఅవు, రాజునానతి ధేనువునోజ యనఁగ. 95

ఆమ్రేడితసంధి.

మూ. సూ. ఆద్య స్యామ్రేడితే త్యలోప శ్చ. 21

తే. ఒక్కమాటయె రెండుమా • ర్లుచ్చరింపఁ, దానిపే రార్యు లామ్రేడితంబటండ్రు
పృథివిఁ దత్పదములలోనఁ • బ్రథమపదము, తుదిని సంధి ఘటించు న•చ్చెదిరినపుడు. 96

తే. అచ్చటచ్చట [1]నాడాడి • వచ్చు నొక్కఁ
డొక్కఁ డయ్యారయారె యో•హోహో నందు
పట్టి యనఁగ నామ్రేడిత•పదము లందు
మొదలిపదములతుద సంధి • గదియుఁ గృష్ణ. 97

అనుకారసంధులు.

మూ. సూ. అహమాదీనాం ద్విత్వం లోపో నమ ఆదికే విసర్గస్య.

సీ. అనుకరించెడుచోట • నహ్వయాదులకొనఁ గలబొట్టుగవకు దీ•ర్ఘంబులకును
వచ్చు లోపము శేశ•వాయ తుభ్యం నమ యనఁగ రామోఘుసం•హర్త యనఁగఁ
బూర్ణంబులకు నోష్ఠ • భూతానునాసికశృంగంబు జడ్డను • జెంది నిలుచు
నంబుజాక్ష తవ దా•సోహ మ్మనంగను బొల్లులకును ద్విత్వ•ములు ఘటించుఁ
ఆ. బండితోత్తములు కృ•పాసము ద్రో మురజి త్తటంచుఁ జదివి • చెప్ప వినుచు
నసురవైరి విడిచి • యన్యదైవతములఁ, గొలుచుమూఢమతులు•గలరె యనఁగ. 98

వ. ఇవ్వి స్వరసంధులనంబరఁగు నింక వ్యంజనసంధు లెట్టి వనిన. 99

అద్భుతశబ్దసంధి.

మూ. సూ. బో రద్భుతశబ్దార్థే. 23

ఆ. అద్భుతార్థవాచ•కాంధ్రశబ్దంబున, నడిమివ్రాఁతకొమ్ము • చెడును నిలుచు
హరి ధరించెఁ గేల • నబ్రంపుగిరి యనఁ, ద్రావె నబ్బురంపు•దవ మనంగ. 100

ఋకారసంధులు.

మూ. సూ. ఋ శ్చ తదాద్యర్థవాచకే ౠతః. 24

తే. అప్పు డెప్పుడు కప్పురం•బిప్పు డనుచుఁ, బలుకుచో వీనినడిమివ్రాఁ•తలకుఁ గలుగు
కొమ్ములుండును బోవును•గొమ్మ కప్ర, మప్డుగా కెప్డు మేనఁ బూ•యఁ గల దనఁగ.

ఌకారసంధులు.

మూ. సూ. వికృతిపదే ఌ టో రపి. 25

ఆ. అవని శృంగసహిత • మగుతృతీయాంతస్థ, మునకు డాపలించి • తెనుఁగులందుఁ
గలటకారశృంగ•ములు పోవు నుండు ని, ట్లనియె నిట్టు లనియె • ననఁగఁ గృష్ణ.

---

1 నాడాడ (పూ. ము).

రేఫసంధి.

మూ. సూ. ఉపధారే శ్చావిత శ్చ లు గ్వా స్యాత్. 26

క. కడవర్ణమునకు దాపలి, కడరేఫముగుదుసు లుక్కు♦గాంచును దనకున్
గుడిని [1]చకారము లుండెడు, నెడల వికల్పమునఁ బన్న♦గేశ్వరతల్పా. 103

క. పేర్చిరి పేరిచి రరిఁ బరి, మార్చిరి పరిమారిచిరి క్ర♦మంబున ధనముల్
గూర్చిరి గూరిచి రప్పలు, దీర్చిరి తీరిచిరి నాఁగఁ ♦ దెల్లం బయ్యెన్. 104

తే. మొదల రేఫాక్షరంబు నా♦పిదప దాని
జడ్డయును గూర్చి యొకటిగాఁ ♦ జదువుకొనుచు
ముందు జడ్డయుం వెస రేఫ♦మునకు బదులు
గిలుక విభజించియుం లిఖింతు ♦ రిలఁ గుమతులు. 105

క. అఱుటులఁ బఱుటులఁ బఱచేటెల,గఱచేటెల మొఱచేటెలను గలఱ♦కారము లెల్లన్
ధర నెఱసున్నలు నగు న,య్యఱుటులఁ బఱుటులను ద్రుతము♦లగువలసినచోన్.

నరలడశృంగసంధులు.

మూ. సూ. పదమధ్యనరలడానా ముత శ్చ, పూర్వప్రయోగసిద్ధా
నాం లోపో వా స్యాత్. 27

క. ధరఁ బదమధ్యనరలడా, క్షరములకొమ్ములు వికల్ప♦కంబున విద్యా
ధరసన్నుత లోపము లగుఁ, బురాతనకవిప్రయోగ♦ములఁ గొన్నింటన్. 107

ఆ. కాన్పు తూర్పు తెల్పు♦గాడ్పు కానుపు తూరు,పచ్చ తెలుపు గాడు♦పనుచు నిట్లు
కొమ్ము లడఁగు నుండుఁ ♦ గొన్నింటఁ దొల్లింటి, వారు కావ్యములను♦వాడుకతన.

క. [2]పద మూనుదుఁ బదరుదుఁ బొద,లుదుఁ బాడుదు ననుచు నిట్లు ♦ లోకంబున నొ
ప్పిదము లగుకొన్ని పదములఁ, గదలవు నడికొమ్ము లాది♦కవు లాడఁబడమిన్. 109

ఆ. వినుఁడు చోరుఁడు తలుఁడు ♦ విడుఁ డనుపలుకులు
చిఱుతబొట్లమీఁద ♦ జెందియునికి
సరసిజాతనేత్ర ♦ నరలడాక్షరముల
కొమ్ము లడఁచి సంధిఁ ♦ గూర్ప రాదు. 110

త్రివిక్రమమతసంధులు.

మూ. సూ. తేషా మిత శ్చ తద్వా త్రివిక్రమమతేన. 28

---

1 చికారము (పూ. ము). 2 మద మూనుదు (ప).

ఆ. నడిమినరలడలకు • గుడు లేగు నుండును, ధరఁ ద్రివిక్రమునిమ•తమునఁ గొన్ని
పూన్కి గూర్మి కల్కి•బుడ్పి పూనికి గూరి, మసదు కలికి బుడిపి•యనుచు నిట్లు.
చ. కొలఁదిగ మున్ను చెప్పెఁ జలి•కొండనృసింహుఁడు వెల్ల యంచు నీ
వల నగసాలరుద్ర పను•వాఁడును మొల్క లటంచుఁ గూరిచెం
దెలియక కొంద ఱిట్లు వికృ•తిం బదమధ్యమునన్ లకారరే
ఫలఁ దలపై యకారమును • బాపుదు రార్యులు నవ్వునట్లుగన్. 112
వ. ఇందునకు వినుకొండలోను గుంటిపల్లిభాస్కరయగారిసముఖమందుఁ గందుకూరి
రుద్రయగారు చెప్పినపద్యము. 113
చ. వెలగకు వెల్ల యంచు సర•విం జలికొండనృసింహుఁ డాడఁగా
మొలకకు మొల్క యంచుఁ గవి•ముఖ్యుఁడు రుద్రప పల్క దోసమే
భళిభళి మంచిమాటయె ప్ర•బంధము నా జలరాశి యందులో
పల నెరసు ల్గ్రహింతురె య•పారములౌ మణు లెల్ల నుండఁగన్. 114

కవిభల్లటమతసంధులు.

మూ. సూ. కవిభల్లటైః క్రియాణాంనామ్నాంచోల్లోపఇష్యతేహ్యేషు,
ప్రథమైకవచనమాత్రే వికృతౌ నాన్త్యాదయోపి కథ్యన్తే. 29

తే. ధాతుపదములకడపటఁ • దనరురేఫ, శృంగములకు లోపంబులు • చెల్లుచుండు
హల్లు పైకొన్నచోఁ గవి • భల్లటార్య, మతమున వికల్పనంబునఁ•బతగగమన. 115
తే. సర్వగతుఁ డని హరి నెన్ను•దు ర్విబుధులు
పరమపురుషుని గాఁ దలం•తురు తపసులు
[1]శ్రుతిమయుం డని చెప్పుదు • ర్భూమిసురులు
బ్రహ్మమనుచు నెఱుంగ లే • ర్దనుజవరులు. 116
సీ. భల్లటవిరచిత•ఫక్కిలో సూత్రంబువలనను బైహల్లు • నిలుచునపుడు
ప్రథమైకవచనము • ల్వలికెడుచోటను సమసనములు గూర్చు•సమయమునను
దెనుఁగునామంబుల • కొనల నుండెడునరలడలకొమ్ములు విక•ల్పంబువలనఁ
గాంచును లోపము•ల్గన్గొనెఁ గనుమానె గొర్నాటెఁ జెక్కుట • గోరు నాటె
తే. మరుఁడు వి ల్వానె విలు పూనె • మధుఁడు జాతి
నసల వీడ్కొనియెను వీడు•కొనియె ననఁగ
సాయపాన్వయ వేంకట•స్వామిదత్త
కామెపల్యగ్రహారస•గర్వధీశ. 117

---

1 శ్రుతిమయుండని చెప్పుదు ర్భూ•సురులనతని (పూ. ము).

తే. కాంతచన్నవ చనుగవ • కార్మెఱుఁగులు
కాఱుమెఱుఁగులు వాల్గంటి•కలికి వాలు
[1]గంటి చెడ్పాటు చెడుపాటు • గాంచె ననుచుఁ
దెలుఁగుసమసనముల నిట్లు • పలుక వచ్చు. 118

తే. చట్టుఁజాలికిఁ జట్రాయి•గట్టుఁజేని, పట్టి యనుచోట గట్రేని•పట్టి యనుచు
సమసనములట కారశ్రేం•గములు నడఁగు, నాదిశబ్దంబు సూత్రంబు•నందుఁ గలిమి.

ఔపవిభక్తికములు.

మూ. సూ. ఔపవిభక్తికసంజ్ఞా సన్తా ష్టింట్యాదయో భవన్తీహ, రుల్వాదే ర్నామ్నాం స్యుస్తే హి విభక్తౌ సమాసే చ.

సీ. అవిభక్తికము లగు•నాంధ్రనామములందుఁ బ్రథమావిభక్త్యేక•భాషణముల
కొన నుండురుల్వాదు•లను బాఱఁ దోలి విభక్తులందును సమా•సోక్తులందు
నవని నాదేశంబు • లగుచుఁ డింట్యాద్యక్షరంబులు నిలుచుప•దంబు లెల్ల
నౌపవిభక్తికా•హ్వయము లై కృతులను బహువిభక్తులను జూ•పట్టుచుండు.
తే. నిపుడు చెప్పినరుల్వాది•లిపులు కొన్ని, యందు నాదేశములు లేక•యప్పటట్లు
సమసనవిభక్తులను రెంట•నమరెనేని, యవియుఁ నౌపవిభక్తికా•హ్వయము లయ్యె.

సీ. రలవర్ణములశృంగ•ములకును గుడులకు డాలకొమ్ములకును • టీలువచ్చు
నీటికి [2]దాఁకపం•దిటికిఁ దోఁడేటి కంబటికిఁ గూటికి గుడి•పాటి కనఁగ
జడ్డలు గలనలా•క్షరశృంగములకును గొన్నిమాటలకు లా•గుడుసులకును
గట్టిబొట్టులకుడి•కడ డుకారములకుఁ బూర్ణయుక్తంబు లై • పొందుఁ డీలు
తే. చంటి కింటికి గొంగగు•ద్దంటి కఱఁటి
పంటికిఁ దుపాకిగుంటికి • రెంటి కనఁగ
*యిట్టులకుఁ డిట్టు లగునూఱి • కేటిమిత్తి
కనఁగ షష్ఠిని గొన్నింటి • కమరు నిట్లు. 121

---

1 గంటి చేడ్పాటు చేడుపాటు • గాంచెననుచు (పూ. ము); రెండును ఛందోభంగములని తెలియఁజేయుఁచిహ్నము కలదు. 2 డాక (ప. ఓ).

* నీటులకు (పూ. ము); 'నూయి' శబ్దము యొక్క 'యి' కారమునకు 'ఱి' రాగా 'నూఱికి' అగును. 'మిట్టు' శబ్దముయొక్క 'ట్టు' కారమునకు 'త్తి' రాగా 'ఏటిమిత్తి' అగును. కాబట్టి 'యిట్టులకు' అని యుండవలయును గాని 'నీటులకు' అనుట తప్పు.

సీ. పాలేటికాలువ ♦ పందిటిగుంజ తాఁ జేటినో రంబటి♦పిండికుండ
కాటిపాపఁడు [1]జుంటె♦గడ్డ యింటిమగండు గోడ్డంటెనరుకుడు♦గుంటకోవి
ముంజేతికంకణం♦బులు చేతిసొరకాయ కొత్తిపీరుఁడు పెద్ద♦గొత్తిచెక్క
నాఁపజొన్నలు కఱి♦వేఁపపూవులదండ లలపాఁపమేతరి♦యంప[2]ములుకు
తే. [3]ఇనుపపెనమునఁ బోసిన♦మినుపదోసె
లనుపపప్పును జొక్కంపు♦టెనుపనేయి
యనుచు నిట్లు సమాసంబు♦లందుఁ గొన్ని
పలుకులను నిల్చు నౌపవి♦భక్తికములు. 122

అనౌపవిభక్తికములు.

సీ. దూరు [4]పేరుబిడారు♦తొలకరి పుల్లరి చాలుపాలు రవాలు♦జగిలి మొగలి
యీడు జోడును గీడు♦నెన్ను పన్నును [5]చెన్ను కల్లు జల్లును పొల్లు♦గాలి జాలి
చెండు దిండును దండు♦చేదోయి ప్రోయి వేయి పాదు [6]వేదూదేడ♦గేదెముఁట్టు
గీము తొల్లిటిబాము♦మోము పున్నమనోము కొమ్మిమ్ము తలదిమ్ము ♦ ఱొమ్ము సొమ్ము
తే. మనుము మొదలగువికృతినా♦మంబు లొక్క
కొన్నితుదల రుల్వాదులఁ ♦ గూడుకొనియుఁ
లలి విభక్తులను సమాస♦ములను రెంట
భువి ననౌపవిభక్తికం♦బు లగుచుండు. 123

మువిభక్తిలోపము.

మూ. సూ. ప్రథమావైభక్తికమో ర్బిందు శ్చ మహా న్పతిక్రియార్థేతు 31

తే. పడియె ననుక్రియతుది నిల్పఁ ♦ బడియెడు నెడఁ
బ్రథమ యగుమూకు సమసన♦పదమునందుఁ
బెలుచ నాదేశ మగుఁ బూర్ణ♦బిందు వదియుఁ
లోపమును జెందును వికల్ప♦రూపములను. 124
క. పడఁతి ప్రియంపడియె భయం, పడియె సుఖంపడియె సంభ్ర♦మంపడియెఁ బదం
పడియెఁ బ్రియపడియెఁ గడుభయ,పడియె రమించి సుఖపడియె♦భ్రమపడియె ననన్.
తే. భ్రాంతిపడి చింతపడి యనఁ♦బట్లఁ బెద్ద
సున్న గలుగదు కొనను మూ♦సున్న యగుట

---

1 బోటికాల్వ (పూ. ము; ప.). 2 ములకు. (వె. ము.) 3 లినుప (పూ. ము).
4 పెను (పూ. ము). 5 వెన్ను (ఓ). 6 లేదూ (పూ. ము).

బలము పడియె మదేభము ♦ పడియె ననినఁ
జెడి చనదు మూ సమాసంబు ♦ నుడుగు గామి. 126

పువర్ణాదేశము.

మూ. సూ. తస్య సమాసే పుంపూ. 32

క. ఆదివిభక్తిముకారము, యాదవవర కర్మధార♦యసమాసమునన్
మేదినిపైఁ జెందుఁ బువ, ర్ణాదేశం బది సబిందు ♦ వగు వలసినచోన్. 127

తే. పడఁతి యబ్రపుటూరు ల♦బ్రంపుటూరు, లతివచోద్యపుటారు చో♦ద్యంపుటారు
మగువసూక్ష్మపుఁగౌనుసూ♦క్ష్మంపుఁగౌను, కలికిచొక్కపుమేను చొ♦క్కంపుమేను.

అథర్వణమతసంధులు.

మూ. సూ. నుమ్వోత్తో హాల్యథర్వణాచార్యమతాత్. 33

తే. సమసనమున నామాంతశృం♦గములకెల్ల, హల్లు గదియ స్వార్థంబునఁ♦బొల్లద్రుతము
వికృతి నాగమమై ద్రుత♦ప్రకృతిపగిదిఁ, గాంచు సంధి నథర్వణ♦కవిమతమున. 129

క. చనుగవకుఁ జనుంగవ యనఁ, దనరుఁ దలిరుజొంపమునకుఁ ♦ దలిరుంజొంపం
బన వచ్చు ననుఁగువెలఁదికి, ననుఁగున్వెలఁది యన శ్లిష్ట ♦ మగు స్థిరపరతన్. 130

పదమధ్యద్రుతలోపబింద్వాదేశములు.

మూ. సూ. శత్రర్థేతూత శ్చో నో స్తస్యస్యాచ్చ పూర్ణబిన్దురపి.

ఆ. తెలుఁగువర్తమాన♦ములషష్ఠవర్ణంబు, గొమ్ముపిఱుఁద ద్రుతము♦కొమ్మ మరినఁ
గొమ్ము లోప మగు ద్రు♦తమ్ము పూర్ణం బగు, తుమును గొన్నిటను వి♦కల్పమునను.

క. చనుచును బూనుచు నెన్నుచు, ననుకొన్నిటఁ దక్క నంచు ♦ ననుచును వించున్
వినుచును గనుఁగొంచును గనుఁ, గొనుచును దించుఁదిను చనఁగఁ♦గూడునుకృతులన్.

తే. ధాతుపదములనడుమను ♦ దటలపిఱుఁద
వెలయుద్రుతములు స్వరసమ♦న్వితము లగుచుఁ
దొలఁగి తమచోటఁ బూర్ణబిం♦దువులు [1]నిలుచుఁ
గొన్నిటను గనుఁగొందుఁ జే♦కొంటి ననఁగ. 133

ప్రథమైకవచనద్రుతప్రకృతులు.

మూ. సూ. వాత్తాస్తహో ద్రుతస్య స్యాల్లుక్. 35

క. శ్యామాంగి నేను దా నను, నీమాటలకొనద్రుతంబు ♦ లేగు నిలుచు హా
ల్లామీఁద నుండునప్పుడు, నే మనుదును నేను మనుదు ♦ నీకృప ననఁగన్. 134

1 నిలుపు (పూ. ము).

తే. తాను నేననుపలుకుల • లోని ద్రుతము, లడఁగుచో మీఁదఁబరుషంబు • లసురదమన
సరళలిపు లగుఁ దద్ద్రుతా • క్షరము లర్ధ, బిందు లగుఁ దాఁజనంగ నేఁ • [1]బిలిచితనఁగ.

పదాంతద్రుతలోపము.

మూ. సూ. వాక్యాన్తగతపదానాం చ. 36

క. పస గలసీసాదికముల, వసుమతి నొక్కొక్కపదము • వాక్య మనంగా
నెసఁగుఁ దదంత్యపదముతుదఁ, బొసఁగునకారంబు పొల్లు • పోవు న్నిలుచున్. 136

తే. దానవారాతికేళికో, ద్యానసీమ, నాకభూజంబు చెంతఁ గాం • తాలలామ
ననఘగుణధామ సత్యభా • మను బెరిమను, గలయుం నిచ్చలు ననఁగ ల • క్ష్యంబులయ్యె.

పదాంతప్రాణలోపము.

క. నాంతపదాంతద్రుతమున, కెంతయుఁ బ్రథమాబహూక్తి • కేతెంచుతృతీ
యాంతస్థంబునకుం బద్యాంతంబున స్వరము లోప • మగుఁ గొన్నింటన్. 138

క. నలినాక్ష తెలుఁగుపద్యం, బులకడపల నుండునలల • పొల్లులకు మహీ
స్థలి గుడుసులు శృంగములును, నిలుపరు చదువునెడ లాక్ష • ణికు లెచ్చోటన్. 139

ద్రుతప్రకృతికాంతబిందుసరళాదేశము.

మూ. సూ. పరుషా ద్రుతప్రకృతికా త్సరళా స్స్యు స్తద్ద్రుతం
చ బిన్దు స్స్యాత్. 37

సీ. ధర ద్రుతప్రకృతిశ • బ్దంబులపైఁ బరుషంబులు [2]సెడి సర • ళంబు లగును
ద్రుతములు ఖండబిం • దువు లగు నాపట్ల గాధేయమునివెంటఁ • గదలి నడచెఁ
జరణపంకజధూళిఁ • జట్టు నాతిగఁ జేసె వెసఁ డొక్క మనకుండ • విల్లు విఱిచె
ధాత్రీతనూభవఁ • దగ వివాహం బయ్యె గురువైభవంబునఁ • బురికి వచ్చె

ఆ. నినకులేంద్రుఁ డనఁగ • నివి యుదాహరణంబు, లిట్టిచిన్నిసున్న • లెల్లఁ గుఱుచ
లిపులమీఁద నుండు • నపుడు గొప్పలు నగుఁ, గడమవ్రాలమీఁదఁ • గావుగాని. 140

ఆ. ముంగమురువు దాలిఁ • చెం గాంత యన నిట్లు, గొప్పసున్న లగును • గుఱుచమీఁద
రాజె నగ్ని గాలిఁ • చేఁ జాల నన నిట్లు, నిడుదమీఁదఁ గావు • నిండుబొట్లు. 141

ద్రుతప్రకృత్యంతసరళాదేశము.

మూ. సూ. అవికారగతే తస్మిన్నపి సరళా ఏవ సన్తి తే పరతః.

సీ. అవని ద్రుతప్రకృ • త్యంతద్రుతంబులు చెడి బిందువులు గాని • యెడల వాని
వలపలిపరుషము • ల్వరుసతో సరళంబు లవుఁగాని యచట బిం • దువులు లేవు

---

1 బిలిచితి నన (ప). 2 నిజసరళంబు (పూ. ము; ఓ.).

తండ్రిపంపునను గాం◆తారంబునకు నేఁగి సమదవిరాధుని ◆ జావ మొత్తె
నతివతోడను డేకు◆టాకుటింట వసించెఁ గనకమృగంబును ◆ దునిమి వైచె

తే. భామినిని బట్టుకొనిపోవు◆పక్షికంతు
నంతకునిఁ జేర్చెఁ బుత్రమి◆త్రాన్వితముగ
నగరమునకు మహీజాత◆ను గొనివచ్చె
రాముఁ డర్కకులాంబుధి◆సోముఁ డనఁగ.

ద్రుతప్రకృతికాంతద్రుతలోపము

మూ. సూ. లుగ్వా ద్రుతప్రకృతికా త్పరత స్సరళే స్థిరే
స్య స్యాత్.

సీసమాలిక. సరళంబులును స్థిరా◆క్షరచయంబును ద్రుతప్రకృతిశబ్దంబుల ◆ పైని గది
నపుడు తదంతద్రు◆తాక్షరంబులు వికల్పమున లోపంబు లై ◆ పరఁగుచుండు
జనియించె గరుడకే◆తనుఁడు దేవకియందుఁ బెరిగెను గోపికి ◆ బిడ్డఁ డనఁగ
నతినుతిఁ గాంచె జం◆భారిముఖ్యులచేతఁ బూతనను జయించెఁ ◆ బురిటిలోన
ననుపమస్థితి డెంద◆మున భీతి నొందక చంపెను డింభుఁ డై ◆ శకటదైత్యు
నడఁచె దుష్టాత్ముఁ దృ◆ణావర్తు మెడఁ బట్టి తిగిచి ప్రేపల్లెను ◆ దిక్కు లద్రువ
గర్గుచే బహునామ◆కములు గాంచెను నెఱపెను బాలలీలలఁ ◆ బెక్కుగతులఁ
బొడచూపె ఖేచర◆భూచరావలిఁ దల్లి కాననంబునను ఖ◆గాలి మెచ్చఁ
గదలె ఘోషాంగనా◆సదనంబులకు వెన్న మ్రుచ్చిలియెను గంట ◆ మ్రోఁగ కుం
జేసె ఛిద్రంబులు ◆ క్షీరభాండంబులఁ బలికెను ఛలవాక్య◆ముల వనితలఁ
బడవైచె ఝంపాప్ర◆భంజనుం డన మద్దు లరిగెను ఝిల్లీర◆వాటవికిని
వదలక కాచె తే◆వలు మీఱఁ గ్రేపుల గోపకులను శీవిఁ ◆ గూడి మాడి
తునిమె ధక్కుడుఁ జర్మ◆మునకు నో యన వత్సదనుజుని ఢాకతోఁ ◆ దలఁక క
నిర్జించె ధీరుఁ డై ◆ నిలిచి బకాసురు నఘుని ధాత్రిని గూల్చె ◆ నద్భుతముగఁ
గల్పించె నీరజ◆గర్భుండు డాచిన వలను మీఱఁగ నూత్న◆వత్సములను
గ్రీడించె ఫలితశా◆ఖిచ్ఛాయలను మౌళిఁ జుట్టెను ఫుల్లప్ర◆సూనమాల
నవలీల భంజించె ◆ నావులఁ గాయుచు గర్దభాసురుని భీ◆కరశరీరుఁ
గాళియుం మర్దించి ◆ కాళింది వెడలించెఁ ద్రావెను మండెడు◆దావవహ్ని
సరసి యాదగకేళి ◆ సలుపుచుండంగఁ జేకొనియెను యువతుల◆కోక లెల్ల
భుజియించె రుచికరం◆బుగ విప్రవనితలచేతను రాజాన్న◆జాత మెలమి
రక్షించె లేఖభ◆ర్త నుతింప నెల్లర హస్తంబునను లీల ◆ నచల మెత్తి

శరమున వరుణకిం♦కరుఁ డెత్తికొనిపోవునందుని వెదకి పం♦తమునఁ దెచ్చెఁ
దాల్చె శయాంబుజా♦తంబున వేణువు పూరించెను శిరీష♦ములు చిగుర్పఁ
బాడె షడ్జస్వర♦ప్రభవగీతంబు విరాలిఁ బెట్టెను షట్ప♦దాలకలను
జలమున సుందరీ♦జనములఁ గికురించి చనియెను సూనవృ♦క్షములనడుమఁ

తే. గరుణ హేమాంబరంబుతోఁ ♦ గానవచ్చి, మాన మెల్లను హరియించి ♦ మరునికేళి
వారి నెల్లను దేల్చెను ♦ వరుసఁగొలఁది, నన ద్రుతప్రకృతుల కుదాహరణము లగు.

తే. ధేనుపాల తవర్గద్వి♦తీయ మొకఁడు, మొదలియనునాసికంబులు ♦ మూఁడులిఫులు
నాంధ్రసంస్కృతశబ్దాదు♦లందు లేమిఁ, జేసి వానికి లక్ష్యము ♦ లెప్ప నైతి. 144

ద్రుతప్రకృతికాంతద్రుతశ్లేషము.

మూ. సూ. అలుకి చ సంశ్లేష స్స్యాత్. 40

క. లలి సరళస్థిరములఁడా, పలినాంతపదంబు లూఁది♦పలికెడుచో సం
ధులు గాంచును డతవర్గం,బులు నాఙటిటిచెంతఁ దక్కఁ ♦ బొల్లు లయి హరీ. 145

క. టతవర్గంబులు రెంటను, సతతము సరళాక్షరములఁ ♦ సమలిఫులును ని
ర్జితమురనాంతపదాంత, ద్రుతములనుం గూడుకొనవు ♦ తుదిఁ గదిసినచోన్. 146

మాలినీవృత్తము.

నలువఁ గనినవేల్పు ♦ న్గంధవాహాదతల్పు
న్నలకలిభయహర్త ♦ జ్జాంబవత్యాత్మభర్త
న్నలినదళసమాక్షు ♦ న్బాణదైత్యేంద్రశిక్షుం
దలఁతు ననఁగ జెందుం ♦ దన్నుకారంబు లెందున్. 147

మహాస్రగ్ధర

నవఁత ల్పాయం దలంతు ♦ న్ఖగపతిగమను ♦ న్ఛత్రచిత్రధ్వజాంకు
న్నవకందర్పావతారు ♦ న్ఫణిపతిశయను ♦ న్ఘస్రనాథేందునేత్రు
న్నవరత్నాంచత్కిరీటు ♦ న్ఝషపదజనకు ♦ న్ఛర్మవస్త్రావిధాను
న్నవనీతక్షీరచోరు ♦ న్నతజనసులభు ♦ న్స్వానిహృత్పద్మవాసున్. 148

నరకపుష్పిణీవృత్తము.

నరకభయసంహరు ♦ న్యాదవాగ్రేసరు
న్నరకదనుజాంతకు ♦ న్రాహిణేయానుజు
న్నరముఖసురార్చితు ♦ న్లక్ష్మణావల్లభు
న్నరహరిఁ దలంచెద ♦ న్వాంఛితార్థాప్తికిన్. 149

స్రగ్విణీవృత్తము.

నీరజాతేక్షణు • న్శేషసింహాసను, న్నారదాదిస్తుతు • న్షట్పదశ్యామలు
న్నారకాపద్ధరు•న్నామజేంద్రావను, న్నే రహస్యంబున • న్హృద్గతుం జేసెదన్.

ద్రుతప్రకృతికాంతబింద్వాదేశము.

మూ. సూ. బిన్దుం ప్రవదన్తి తం క్వచి త్కేచిత్.

తే. కడుఁ దృతీయచతుర్థవ•ర్గములు గలుగు, సరళములు సమలిఘులును • బరము లై
తఱిని నాంతపదాంతద్రు•తంబుపొల్ల, బెఱికి యై నిత్యముగఁ బూర్ణ•బిందు వగు

క. నన్నయసూత్రమునఁ గ్వచి, త్తన్న దొకటిఁ దక్క బొల్లు • కక్షరనియమం
బెన్నుట లే దాదికవుల్, గొన్ని తెలుఁగు లరసి తెలిసి•కొంటిని వీనిన్.

అవి యెయ్యవి యనినఁ దృతీయవర్గసరళంబునకు రాచమల్లువారిషష్ఠస్కంధము ప్రయోగము చతుర్థవర్గసరళంబునకు రాఘవపాండవీయములోను భారతార్థము పింగలిసూరపరాజుప్రయోగము టవర్గద్వితీయమునకు త్రైశంకవోపాఖ్యానము కవిసింగరన్నప్రయోగము.

క. ఢుంఠీశు భైరవుని సితి, కంఠు విశాలాక్షి దండ•కరు జాహ్నవి వై
కుంఠపతి గుహుని లోలా,ర్కుం శేవలు మీఱ భూవ•రుఁడు పొడగనియెన్.

టవర్గచతుర్థంబునకు అథర్వణాచార్యులవిరాటపర్వమునందు:—

తే. ఢాంఢమిత భేరికాధ్వాన•[1]ముం ఢులీని, నాదమును మిన్ను ముట్ట న•నారతంబు
పెక్కుగంధర్వపతులు న•ల్దిక్కులందుఁ, గాచుసౌగంధికంబుఁ దేఁ•గలరె యొరులు

తవర్గంబునందు ద్వితీయవర్ణము సంస్కృతాంధ్రశబ్దాదులందు లేదు
ప్రయోగంబు గలుగ నేరదు చతుర్థాక్షరంబునకు అనంతుని
మునందు:—

తే. పేర్చి పొల్లనకారంబు • బిందు వగుచు
మీఁద నున్నథకారంబు • నూఁది ప్రాస
బంధ మగుఁ గృష్ణుఁ డుదయించి•నం ధరిత్రి
యంతయును నిరుపద్రవం • బయ్యె ననఁగ.

క. ముందర గజబమకారము, లొందినసాంతములతుదల • నుండుద్రుతములం
గ్రందుకొని వికల్పంబున, బిందువులుగఁ జేసి కృతులఁ • బెట్టుదు రొకచోన్.

సీ. అంగజకేళిఁ దేఁ•ల్చెం గోపకాంతల నగము హస్తంబున • న్గరిమఁ దాల్చెఁ
[2]గుంజి భోజధరావ•రుం జముకడఁ జేర్చె నరుఁ బ్రోచె రణమున • న్జగ మెఱు

1 ముంఢు నీని (పూ. ము.). 2 గెంజి (పూ. ము.); గ్రుంజి (ఓ.).

జాంబవంతుని గెలిచెం బంటుతనమున నఱికెఁ జక్రంబున న్బాణుపాణు
లమ్మకుండలము లిచ్చెం మహీసుతుఁ జంపి నాటె భూతలమున న్మఘువతరువు
తే. దైవమాత్రంబె దేవకీదేవిపట్టి, దేవదేవుఁడు శ్రీవాసుదేవుఁ డనఁగ
గజబమంబులడాపలఁ గదియునట్టి, నాంతపదముల కెల్ల లక్ష్యంబు లయ్యె. 158

సమకారద్విత్వమైత్రము

తే. తమకుఁ దాము ద్విత్వంబు లై యమరునవియుం
బిందువులు డాపలను వెలుఁగొందు నవియు
నొక్కరూ పయి పూర్వప్రయోగసరణి
నములు ప్రాసంబులకు నిల్చుఁ దమకుఁ దాము. 159

క. మిన్నే లుపాదమున ధాత న్నాభిని గుసుమశరు నెదం గాంచిననీ
సాన్నిధ్యము దొరకుటకై, సన్నుతి సేయుందురు నిన్ను సనకాదు లజా. 160

క. తమ్ములను మల్లికాకుసు,మమ్ముల మరువాదిపత్రమాలికలను భ
క్తి మ్మురసంహారుపూజలు, సమ్మదమున సలుపఁ గలుగు సకలార్థంబుల్. 161

పదాంతనులు కారద్విత్వలోపములు.

మూ. సూ. ప్రథమ లుగపి ద్వినులోప్వః. 42

క. సమయుంను వికల్పకంబున, శమితదనుజ తమకుఁ దాము జడ్డ లయి పదాం
తముల వెలింగెడినులువర్ణములను బ్రథమాక్షరములు రాజీవాక్షా. 162

తే. కన్ను మూసెను గను మూసెఁ జన్నుదోయి
గబ్బిచనుదోయి మిన్నువాఁక మినువాఁక
ముల్లు నాటెను ములు నాటెఁ బల్లుగంటి
తరుణి పలుగంటి కల్లుముంత కలుముంత. 163

ద్రుతలోపసమాసములు.

మూ. సూ. ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు. 43

తే. వనధితనయేశ యయినటువంటి యనుచుఁ
బరపదవిశేషణము తేటపఱుచుకొనుచుఁ
దొలుతటిపదంబుకొన నుండు ద్రుతము గుడియుం
సమసనమునందుఁ జెందు లోపములు కృతుల. 164

క. కడపలి ద్రుతమును గుడియును, బోడ వడఁగినఁ బయిని బరుషములు సరళము లౌఁ
జెడవు పెఱహల్లు లెల్లను, సడలక ప్రాణంబు లెల్ల సంధులు గాంచున్. 165

తే. జగతిఁ జప్పనికూరకుఁ ♦ జప్పగూర, చనును జక్కనిచాయకుఁ ♦ జక్కఁజాయ
హెచ్చు[1]పచ్చనిటోఁపికిఁ ♦ బచ్చడోఁపి, గరిమఁ గమ్మనితావికిఁ ♦ గమ్మదావి. 166

ఆ. చల్లగాలి తీయ ♦ విల్లు నా సరళస్థి♦ రాక్షరములు తొల్లి ♦ టట్ల నిలుచుఁ
బంచబాణజనక ♦ పచ్చావు నల్లావు, లనుచు నచ్చు లెల్ల ♦ నడుకు నిట్లు. 167

హేమాచార్యమతసంధులు.

మూ. సూ. హేమోక్తేః పరుషాణాం గసడదవాస్స్యుః పదాత్
ద్వన్ద్వే. 44

క. సుమనఃస్తుత ద్వంద్వసమాసమునను హేమోక్తిని బర♦శబ్దాదిమవ
ర్ణము లగుపరుషాక్షరములు, తమరూపులు విడిచి గసడ♦దవ లగు వరుసన్. 168

ఆ. కసవుగట్టెలనఁగఁ ♦ గాలుసేతు లనంగ, నిక్కు డెక్కు లితఁడు ♦ నేరఁ డనఁగ
నొప్పుదప్పు లనఁగ ♦ నూరువల్లె లనంగ, జరుగు నిట్లు ద్వంద్వ♦సమసనమున. 169

ప్రథమాంతగసడదవాదేశము.

మూ. సూ గసడదవాస్స్యుః ప్రథమామాత్రా దాత్తాన్తదో
ర్వినాపరుషాః. 45

సీ. శుకమునిస్తుత ద్రుత♦ప్రకృతు తా నేను దా ననురెండు దక్కంగ♦నవనిఁ గలుగు
ప్రథమావిభక్తుల ♦ పైని దత్తుల్యశబ్దములమీఁదను గను♦పట్టు నాంధ్ర
శబ్దాదిగతపరు♦షంబు లేనింటికిఁ గ్రమము దప్పక వచ్చు ♦ గసడదవలు
సిరి గలిగిననాఁడు ♦ పురుషుండు సెలరేఁగి నిక్కంబు డెక్కులు ♦ నెరపుఁ గాని

తే. ప్రియము దఱు గొత్త నర్థికిఁ ♦ బెట్ట లేఁడు
కలిమి వోయిన నీగికిఁ ♦ గాంక్ష సేయుం
నపుడు గలుగునె తనకుఁ గా ♦ సైన ననఁగ
నివి యుదాహరణము లయ్యె ♦ నెన్నిచూడ. 170

మూ. సూ. న వికృతిశబ్దాత్పరత స్సాంస్కృతికానాం భవన్తి
గసడదవాః. 46

సీ. పరమాత్మ ప్రథమావి♦భక్తులమీఁదను దత్సమాంధ్రశ♦బ్దములమీఁదఁ
గలసంస్కృతపదాది♦గతపరుషంబు లెల్లెడ నిజరూపము ♦ ల్చెడక నిలుచు
గాదిలిజవరాలు ♦ కమలనివాసిని చిఱుతముద్దులపట్టి ♦ చిత్తజాతుఁ
డనుఁగుఁజుట్టంబు టం♦కాయుధహస్తుండు మక్కువమఱఁది తా♦మరసవైరి

---

1 పచ్చనితోఁటకుఁ బచ్చదోఁట (పూ. ము); పచ్చనిటోఁపికిఁ బచ్చడోఁపి (ఓ); పచ్చనిపోటికిఁ బచ్చబోటి (ప).

తే. నిక్కమర్మిలి మామ పా♦నీయరాశి, యరసి చూడంగ నెవ్వని ♦ కట్టివేల్పు
నాఁడు కరుణించి నాకు స్వ♦ప్నమున వచ్చి, తెనుఁగు గావింపు మనియెను♦ నీవిననఁగ.

కల్పితకల్పవల్లీసమాసలక్షణసీసమాలిక.

[1]పంచదశవిధాంధ్ర♦పద్యగర్భితములై కరధృతకరుహాము♦ఖ్యంబు లగుచుఁ
బరఁగు ద్వితీయవి♦భక్త్యేకవచనాంతసంస్కృతభాషాష్ట♦సమసనములు
వాని కర్థ్యాహార్య ♦ మై నౌమి యనుధాతుపదము పైకొనునభి♦ప్రాయములకు
సమసనాంతస్థితా♦క్షరములపైఁ గలతలకట్టులకు శృంగ♦ములు ఘటించి
బొట్టులవలపలఁ ♦ బొదలువర్గాద్యక్షరము లెల్లఁ దత్సర♦శములు చేసి
యాదివర్గద్వితీ♦యములదాపల నుండుపూర్ణంబులకుఁ బద్య♦ములకుఁ దుదిని
దనరుసున్నలును బొ♦ల్లనకారములఁ జేసి పఠియింప నగునాంధ్ర♦పద్యవితతి
తరువాతఁ గందప♦ద్యముతోడఁ గులకమై తలచూపు దానికి ♦ ధాతుపదము
మదనవిలసితయం♦గ్మం బయ్యెఁ బదపదంబునకు సప్తాక్షరం♦బులుగఁ జదువ
నిపుడు చెప్పినవృత్త♦మే యంగవిధులచే మధుమతివృత్తనా♦మంబు గాంచుఁ
బాదపాదమునకుఁ ♦ బదునాల్గువర్ణము ల్గావింపఁ బ్రహరణ♦కలిత మయ్యెఁ
దొలుతటిసమసనం♦బుల ద్రుతప్రకృతు లై పై నొక్కసమసన♦పదముఁ గూడి
[2]పంచదశాక్షరో♦దంచితపదము లై మణిగణనికరస♦మాఖ్యఁ జెందు
నష్టమాత్రావృత్త♦యమళ మయ్యె ద్రుతాంతసమసనం బొకొక్క♦చరణ మైన
నాంతసమాసద్వ♦యం బొక్కపాద మై రగడలలో మధు♦రగతియు నగుఁ
దలపోయ నిటుల వ్య♦త్యయలేఖనక్రమవిధులు షోడశలఘు♦వృత్త మంద్రు
ద్విపదపాదం బయ్యె ♦ దీనికిఁ గడపలఁ జూపట్టు ద్రుత మర♦సున్న యైన
వెస ద్రుతాంతంబు లై ♦ నసమాసములు నాల్గు హరిగతి శేకాంఘ్రి ♦ యై తనర్చు
వేమఱు కడపల ♦ వెలయుసమాసంబు మొదలుగాఁ దుదయును♦ మొదలు గలయఁ
జదువువేళఁ దృతీయ♦సప్తమసమసనచరమబిందులు ద్రుతా♦క్షరము లైనఁ
గనుపట్టు నెనిమిది ♦ కందపద్యంబులు గణయతిప్రాసము ♦ లక్కడమ గాక

తే. నిట్టిగర్భకవిత్వంబు ♦ లెఱిఁగి నీకుఁ, గవిత రచియించు వానిభా♦గ్యంబు వొగడ
నమరనేతకు ధాతకు ♦ నైనఁ దరమె, [3]సహ్యాభూ(జా)దక్షిణైకయో♦జననివేశ 172

అవతారిక.

అథేదానీం కాకునూర్యప్పకవివర్యః పంచదశాన్ధ్రపద్యగర్భితాష్టసమాసాన్ ప్రహారణకలితవృత్తేన సంగృహ్ణాతి.

1 పంచాదశ (ఓ. ప; పూ. ము). 2 పంచాశద (పూ. ము). 3 సహ్యామా (పూ. ము).

కరధృతకరుహం ♦ కరిహితకరణం, కరుహసఖరుచిం ♦ గరుడఖగరథమ్
ఖరఘనకరవిం ♦ ఖరతరకరగం, గరళముఖరిపుం ♦ గరధరకరతమ్. 17

టీక. బాలానాం మందబుద్ధీనాం సుఖావబోధార్థ మేత దష్టసమాసాంతర్గత శబ్దానాం
క్రమేణార్థం దర్శయతి ప్రపంచయతి-కరధృతకరుహం కం జలం కం శిరోంబునో
రితి నానార్థాభిధానాత్-కే జలే రుహతి ప్రాదుర్భవతీతి - కరుహ మబ్జం శంఖ మిః
యావత్-రుహబీజచర్మణః ప్రాదుర్భావ ఇతి ధాతుః కరో హస్తః బలిహస్తాంశవ
కరా ఇత్యమరః-కరేణ ధృతం కరుహం శంఖం యేన తం కరధృతకరుహం శంః
ధారిణ మిత్యర్థః యద్వా కరేణ హస్తేన ధృతం కరుహమంబుజం యేన తం కరధృః
కరుహం పద్మస్యాంభోరుహత్వేన కరుహత్వస్య వక్తుంశక్యత్వాత్ తథాచ హః
ధృతాంభోరుహ మిత్యర్థః శంఖచక్రగదాపద్మధారిణం వనమాలిన మితి ధ్యాన
స్తరప్రసిద్ధేః.

కరిహితకరణం కరో హస్తో స్యాస్తీతి కరీ మతంగజః కుఞ్జరో వారః
కరీత్యమరః - కరిణో హితం మోక్షణం కరిహితం - కరిహితే కరణః సాధనభూత
తంకరిహితకరణం - అత్ర కరణాధికరణయో రితి కరణార్థే ల్యుట్ నచాస్య లః
డన్తస్య పుంస్త్వం శంకనీయం నారాయణ ఇత్యాదౌ పుంస్త్వస్యాపి ప్రసిః
విశిష్యం లోకాశ్రయత్వాల్లింగస్యేతి జనపదాదిషు పూర్వై రభిహితత్వాత్ పుః
కిల పాండ్యరా డిన్ద్రద్యుమ్నాఖ్యో రాజర్షి రగస్త్యశాపవశా ద్గజేన్ద్రతా ః
పన్నస్సన్ కదాచిత్తృష్ణావశాద్దుగ్ధోదధిమధ్యత్రికూటాచలాగ్రవారుణోద్యాన
తరసరోవరం సమాగత్య దేవలశాపాగతగ్రాహరూపిణా హూహూగంధర్వేః
గ్రస్తః ప్రాక్తనజన్మతపోవిశేష విజ్ఞానసంపన్న స్సన్ పరమేశ్వర ముద్ది
స్తోత్రం చకార వైకుంఠభవనస్థో వాసుదేవస్తత్సమీపం ప్రాప్య మోక్షయాః
సేతి సుప్రసిద్ధం భాగవతే.

కరుహసఖరుచిం కేజలే రుహన్తి కరుహాణ్యమ్భోజాని కరుహాణ్యంభోః
కరుహాణాం నీరజానాం సఖా హితః కరుహసఖ స్సూర్యః అత్ర రాజ
స్సఖిభ్య ష్టజితి టచ్ప్రత్యయః కరుహసఖస్య సూర్యస్య రుచి రివరుచి ర
తం కించ యథా భాస్వాన్ తమో నివర్తయన్ లోకం దీపయతేః
విష్ణు రప్యజ్ఞానరూపతమో నివర్తయన్ లోక దీపకత్వా త్తస్య భాస
తేజోవత్త్వం యుక్తం యద్వా కరుహాణ్యుత్పలాని తేషా మపి జలరుహత
వక్తుం శక్యత్వాత్ కరుహాణా ముత్పలానాం సఖా హితః కరుహసఖ శ్చంః
కరుహసఖస్య భూషణరుయచన్ద్రస్య రుచి ర్యస్య తం బాలభావే హారి
చన్ద్రా[1]కార భూషణధారణస్య కర్ణామృతే షూక్తత్వాత్ యద్వా 'సూర్యః

1 కారణభూ. (వె. ము.)

ప్రతీకాశం చన్ద్రకోటిసమప్రభ' మితి పద్మపురాణే భగవద్ధ్యానాంతరస్య సత్వా చ్చ అస్మిన్నర్థే కరుహాసఖేత్యత్ర బహువచనతయా సమాసో జ్ఞేయః బహుత్వస్య త్రిత్వాదిసాధారణత్వాత్ అథవా కరుహః ణీన్దీవరాణి తేషాం సఖా హృదయ భూతా తుల్యరూపిణీత్యర్థః-తాదృశీ రుచి ర్యస్య తం శైత్యం హి యత్సాప్రకృతి ర్జలస్యేత్యాదివ ద్భిన్నలింగానా మపి విశేషణవిశేష్య భావ స్సమ్పద్యతే. 3

గరుడ ఖగరథం-గరుడో గరుత్మాన్-గరుత్మా న్గరుడ స్తార్క్ష్య ఇత్యమరః గరుడ ఇతి ఖగః పక్షీ గరుడఖగః గరుడఖగ ఏవ రథో వాహనం యస్య తం యద్వా ఖే గచ్ఛన్తి చరన్తీతి ఖగా ఇతి వ్యుత్పత్త్యా ఖగశబ్దస్య దేవతావాచకత్వస్యాపి వక్తుం శక్యత్వాత్ గరుడఖగో గరుడదేవః స ఏవ రథో యస్య తం అథవా గరుడ ఏవ ఖగరథో వ్యోమసంచారణపటూ రథో యస్య తం కించ-ఖగ స్సూర్యః శరార్క విహగాః ఖగా ఇత్యమరః సూర్యశబ్దస్య శ్రేష్ఠవాచకత్వస్యాపి వక్తుం శక్యత్వాత్ గరుడానాం పక్షిణాం శ్రేష్ఠః గరుడఖగః స ఏవ రథో యస్య తం. 4

ఖరఘనకరవిం-ఖరః ఖరాసురః ధేనుకవనవాసీగర్దభాసురః-అథవాదండకారణ్య నివాసో రావణజ్ఞాతిః ఖరాసురః స ఏవ ఘనః మేఘః ఘనజీమూతముదిరా ఇత్య మరః కః వాయుః మారుతే వేధసి బ్రధ్నే పుంసి క ఇత్యమరః కానాం వాయూ నాం రవిః శ్రేష్ఠ శ్చణ్డమారుత ఇతి యావత్ ఖరఘనస్య కరవిః తం ఖరసమానఖరా సురస్య ప్రళయవాయుస్వరూపః అస్మిన్ పక్షే భాగవతరామాయణప్రసిద్ధి ర్ద్రష్టవ్యా. 5

ఖరతరకరగం-ఖరతరా స్తీక్ష్ణతరాః తిగ్మం తీక్ష్ణం ఖరం తద్వదిత్యమరః, కరా అంశవో యస్య సః ఖరతరకర స్సూర్యః తంగచ్ఛతీతి ఖరతరకరగః తం ధ్యేయ స్సదాసవితృమణ్డలమధ్యవర్తీతి ధ్యానశ్లోకప్రసిద్ధత్వాత్ యద్వా ఖరతరో దర్దురః కరో యస్య సః ఖరతరకరః కుంజరః స ఇవ గచ్ఛతీతి ఖరతరకరగః తం మత్త మాతంగవిక్రమమితి రామాయణే బాలకాండే వాల్మీకివచనప్రసిద్ధేః- నచాత్ర విక్రమపదస్య పరాక్రమార్థపరతాశ్రయణీయా తద్వ్యాఖ్యానే తత్పదస్య క్రము పాదవిక్షేపణ ఇత్యస్మాద్ధాతోర్గమనార్థకత్వ స్యోక్తత్వాత్. 6

గరళముఖరిపుం - గరళం విషం ముఖే యస్య సః గరళముఖః కాళియః తస్య రిపుః శత్రుః తం కాళియమర్దన మిత్యర్థః అత్ర భగవాన్ యమునాహ్రదస్థం కాళియాఖ్యం మహోరగం శిక్షితవా నితి పూర్వభాగవతప్రసిద్ధేః. 7

గరధరకరతం-ధరతీతిధరః డుధాఞ్ ధారణపోషణయో రితిధాతుః గరస్య కాల కూటస్య ధరో గరధరస్సదాశివః స ఏవ గరధరకః స్వార్థే కప్రత్యయః తస్మిన్రతం

ప్రీతిమంతం నారాయణప్రియ మనంగమదాపహార మితి స్తోత్రాత్ యద్వా క
స్య బ్రహ్మవాచకత్వాత్ గరధరశ్చ కశ్చ గరధరకౌ తయోః రతం ప్రీతిమంతం
ద్యపి నారాయణస్య సర్వసమత్వ మేవ వక్తవ్యం తథాచ లౌకికసామ్యా త్పుర
ప్రసిద్ధే శ్చ తద్వ దుక్తి రితి జ్ఞేయమ్ అత్ర నౌమీత్యాధ్యాహారేణ తథావిధం
పాలం నౌమీత్యర్థః యద్వా గరధరకరక మిత్యత్ర గరేతి ధరేతి కరత మితి
త్రయం ద్రష్టవ్యం తథాచ హేగర విష స్వరూపపాపిష్ఠేతి యావత్ కేబ్రహ్మ
రతం ప్రీతిమంతం పూర్వోక్తవిధం దేవం ధర హృది ధ్యాయస్వే త్యర్థః అ
కృష్ణస్య గరుడఖగరథమితి విశేషణద్వయసామర్థ్యాత్తద్భజనేనాస్య పాపరో
భవిష్యతీతి తథోక్తిరితి జ్ఞేయమ్.

వ. సప్తాక్షరైకపాదంబైన గర్భమదనవిలసితవృత్తద్వయము.

కరధృతకరుహలుఁ, గరిహితకరణుఁ, గరుహాసఖరుచిఁ, గరుడఖగరథున్. 1

గర్భద్వితీయమదనవిలసితవృత్తము.

ఖరఘనకరవిన్, ఖరతరకరగున్, గరళముఖరిపున్, గరధరకరతున్. 1

వ. కొందఱీరెండువృత్తములు మధుమతీవృత్త మందురు.

చతుర్దశాక్షరైకపాదంబైనగర్భప్రహారణకలితవృత్తము.

కరధృతకరుహలుఁ ♦ గరిహితకరణుఁ, గరుహాసఖరుచిఁ ♦ గరుడఖగరథుఁ
ఖరఘనకరవిఁ ♦ ఖరతరకరగుఁ, గరళముఖరిపుఁ ♦ గరధరకరతున్. 1

పంచదశాక్షరైకపాదంబైనగర్భమణిగణనికరవృత్తము.

కరధృతకరుహలుని, గరిహితకరణుఁ, గరుహాసఖరుచిని, గరుడఖగరథుఁ
ఖరఘనకరవిని ♦ ఖరతరకరగుఁ, గరళముఖరిపుని ♦ గరుడఖగరథున్. 1

అష్టాక్షరైకపాదంబైనయష్టమాత్రావృత్తద్వయము.

కరధృతకరుహలుని, గరిహితకరణుని, గరుహాసఖరుచిని, గరుడఖగరథుని. 1

గర్భద్వితీయాష్టమాత్రావృత్తము.

ఖరఘనకరవిని, ఖరతరకరగుని, గరళముఖరిపుని, గరధరకరతుని. 18

షోడశాక్షరైకపాదంబైనగర్భమధురగతిరగడ.

కరధృతకరుహలుని, గరిహితకరణుని, గరుహాసఖరుచిని, గరుడఖగరథుని
ఖరఘనకరవిని, ఖరతరకరగుని, గరళముఖరిపుని, గరధరకరతుని. 18

వ. కొందఱు దీనినె షోడశలఘువృత్తము నందురు.

పంచదశాక్షరైకపాదం బైనగర్భద్విపదము.

ృతకరుహుని, గరిహితకరణుఁ, గరుహాసఖరుచిని, గరుడఖగరఘుఁ
ంనకరవిని, ఖరతరకరగుఁ, గరళముఖరిపుని, గరధరకరతున్. 183

ద్వాత్రింశదక్షరైకపాదం బైనగర్భహరిణగతిరగడ.

ృతకరహుని ♦ గరిహితకరణుని, గరుహాసఖరుచిని ♦ గరుడఖగ[1]రఘుని
ునకరవిని ♦ ఖరతరకరగుని ♦ గరళముఖరిపుని ♦ గరధరకరతుని. 184

గర్భప్రథమకందము

ృతకరుహుఁ గరిహిత, కరణుఁ గరుహాసఖరుచిని♦గరుడఖగరఘుఁ
ునకరవిఁ ఖరతర, [2]కరగుఁ గరళముఖరిపుని♦గరధరకరతున్. 185

గర్భద్వితీయకందము

రకరతుఁ గరధృత, కరుహుఁ గరిహితకరణుని ♦ గరుహాసఖరుచిఁ
డఖగరఘుని ఖరఘున, కరవిఁ ఖరతరకరగుని ♦ గరళముఖరిపున్. 186

గర్భతృతీయకందము.

ముఖరిపుఁ గరధర, కరతుఁ గరధృతకరుహుని ♦ గరిహితకరణుఁ
హాసఖరుచిఁ గరుడఖ,గరఘుఁ ఖరఘునకరవిని ♦ ఖరతరకరగున్. 187

గర్భచతుర్థకందము.

కరకరగుఁ గరళము, ఖరిపుఁ గరధరకరతునిఁ ♦ గరధృతకరుహుఁ
ితకరణుఁ గరుహాస,ఖరుచిఁ గరుడఖగరఘుని ♦ ఖరఘునకరవిన్. 188

గర్భపంచమకందము.

ునకరవిఁ ఖరతర, కరగుఁ గరళముఖరిపునిఁ ♦ గరధరకరతుఁ
ృతకరుహుఁ గరిహిత, కరణుఁ గరుహాసఖరుచిని ♦ గరుడఖగరఘున్. 189

గర్భషష్ఠకందము.

డఖగరఘుఁ ఖరఘున, కరవిఁ ఖరతరకరగుని ♦ గరళముఖరిపుఁ
రకరతుఁ గరధృత, కరుహుఁ గరిహితకరణుని ♦ గరుహాసఖరుచిన్. 190

గర్భసప్తమకందము.

హాసఖరుచిఁ గరుడఖ,గరఘుఁ ఖరఘునకరవిని ♦ ఖరతరకరగుఁ
ళముఖరిపుఁ గరధర,కరతుఁ గరధృతకరహునిఁ ♦ గరిహితకరణున్. 191

గర్భాష్టమకందము.

ితకరణుఁ గరుహాస,ఖరుచిఁ గరుడఖగరఘుని ♦ ఖరఘునకరవిఁ
తరకరగుఁ గరళము,ఖరిపుఁ గరధరకరతుని ♦ గరధృతకరుహున్. 192

---

1 రఘుఁ...రవిఁ...రగుఁ...కరతుఁ. (వె. ము.) 2 కరతుఁ. (వె. ము.)

పదప్రకాశితకందము.

క. కామెపలినామపురిసు,త్రాము సరోజాప్తకోటి•ధాము జలధర
శ్యామము యదుసోము దనుజవి,రాము న్వ్రజస్త్రీమనోభి•రాముఁ దలంతున్. 1

ఆశ్వాసాంతగద్యము.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భరద్వాజగోత్ర కామెపల్లి పురమందిర నందనం చరణారవిందవందనాభిలాషమనీషాప్రాభవ వేంకటార్యతనూభవ విద్యావిశేషసు చార్య కాకునూర్యప్పకవివర్యవిరచితం బైనయాంధ్రశబ్దచింతామణి యనువ్యాక శాస్త్రంబునం దష్టాదశార్యావృత్తంబులు నష్టచత్వారింశత్సూత్రంబులుం గలప పరిచ్ఛేద మను పంచమాశ్వాసము.

అప్పకవీయము సంపూర్ణము.

37360

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1934.